శ్రీమద్రాజాధిరాజ మహారాజ యోగీంద్ర చంద్రులగు

శ్రీమద్ భాగవత కృష్ణ దేశికేంద్ర ప్రభు విరచిత

శక్తిద్వయ నిరాసకంబైన శుద్ధనిర్గుణ తత్వ

కందార్థదరువులు

ఓం ఓం





భావార్థ బోధకర్త

శ్రీ వివేకానంద బండారు సుబ్బయ్యాచార్యులు

లిపికర్త మరియు ప్రకాశకులు :

శ్రీ పూర్ణానంద వీరభద్రాచార్యులు, కర్నాటక



శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ

సేవా సామాఖ్య ప్రకటణ



శ్రీ లక్ష్మీసమేత వివేకానంద బండారు సుబ్బయ్యార్యులు
సభా సామ్రాట్, అచలబోధ వాచస్పతి బిరుదాంకితులు,
శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ
సేవా సామాఖ్య, ఆల్ ఇండియా అధ్యక్షులు

శక్తిద్వయ నిరాసకంబైన
శుద్ధ నిర్గుణ తత్వ

కందార్థములు

గ్రంథకర్త: శ్రీమద్రాజాధిరాజ మహారాజయోగీంద్ర చంద్రులగు

శ్రీ మద్భాగవత శ్రీ కృష్ణ దేశికేంద్రులు

వ్యాఖ్యాత : అచలబోధ వాచస్పతి సభా సామ్రాట్

శ్రీ వివేకానంద బండారు సుబ్బయ్యార్యులు

ధర్మావరం, ఆంధ్రప్రదేశ్

ప్రకాశకులు

పూర్ణానంద వీరభద్రార్యులు

ఎక్స్ మండల్ పంచాయత్ మెంబర్

నారాయణకెరె, కల్కుంటె పోస్ట్, కాడుగోడి రోడ్

హోసకోటె తాల్లూక, బెంగళూరు, కర్నాటక

ఫోన్: 8710912079

Shakthidwaya Nirasakambaina Shudda Nirguna Thatwa Kandarthamulu original in Telugu - Illustrated by Vivekananda Bandaru Subbayyaryulu, Dharmavaram, Andhra Pradesh

Printed & Published by :
Sri. N.V. Veerabhadraiah
Narayanakere, Hosakote Taluk, Bangalore

First Edition : 2015

Copies : 1000

Pages : 442

Price : Rs. 150/-

మొదటి కూర్పు : 2015

ప్రతులు : 1000

పేజిలు :

వెల : రూ. 150/-

పుస్తకములు వెలయువారు కర్నాటకలో :
Manjunath. M
No. 316/317, Muttappa Reddy Building
Cottonpet Main Road, Near Adinarayana Temple
Bangalore - 560 053
Mob : 8105691466

Ravichandra
Mob : 9845285154

ధర్మావరం, ఆంధ్రప్రదేశ్ :
Rajendra Prasad
Mob : 9494442224

శ్రీ సద్గురువే నమః

కృతజ్ఞతలు

శ్రీ శ్రీ మద్రామడ్గు శ్రీ శివరామదీక్షిత అచలగురు పరంపరలో మూడవతరం గురువుగారైన శ్రీమద్రాజాది రాజమహారాజయోగీంద్ర చంద్రులగు శ్రీమద్ భాగవతుల శ్రీ కృష్ణదేశికేంద్రులు క్రీస్తు శకం 1843 సంవత్సరం శక్తిద్వయ నిరానకంబగు శుద్ధనిర్గుణ తత్వ కందార్థములు రచించినారు. తరువాత 1862 సంవత్సరానికి క్షరాక్షరోపాది ద్వయదోషరహిత పరమతత్వ కందపద్యములు వ్రాసినారు కందార్థములకు కంద పద్యములకు 19 సంవత్సరములు జరిగినది సుధీర్గకాల అవధిలో పరిపూర్ణ బోధ అనుభవము పూర్ణముగ సాధించినారు అందుకే కంద పద్యములలో అధ్యాయములు లేవు, కంధార్థ ములలో 21 అధ్యాయములున్నవి కంధార్థముల రచన జరిగినప్పుడు ఆ అధ్యాయముల అవసరము గమనించివ్రాసినారు, కంధార్థరచన జరిగి 172 సంవత్సరములు జరిగినది. కంధపద్యరచనజరిగి 153 సంవత్సరములు అయినది, పీఠము లేకుండాకొన్ని సంవత్సరముల కాలంగడిచినందున పీఠ అధికారములు లేకుండా కేవల పాండిత్యముచేత అనుభవవాదములతో కొంతకాలం గడిచినది, తరువాత ఫీల్‌ఖానాలక్ష్మణరావు అచల గురు మందిర మేర్పడినాక శ్రీ **సచ్చిదానంద వెంకటేశ్వర అవధూత** స్వాములవారు తెలంగాణ ఆంధ్ర ఉత్తరాంధ్ర రాయల సీమ అన్ని ప్రాంతాలు పర్యటించి అచలబోధ ప్రచార కర్తగా ఎంతో కృషి చేసినారు, ఆయన భద్రాద్రి రామశతకానికి తాత్పర్యము వ్రాయడం కందార్థములకు సరిపడ భావములను తమసోదురులు శిష్యులు ప్రశిష్యులు తత్వములను. కంధార్థములు వ్రాసిదేశము నలు మూలల ఈ సాంప్రదాయ ప్రబోధములు విస్తరించినవి. ఈ రోజు ఆశ్రమాలు వందల సంఖ్యలో విస్తరించినవి, ఇన్నిటికి మూల పురుషులు **శ్రీశివరామదీక్షితులు**, దీక్షితుల సిద్ధాంతమునకు ప్రాణంపోసినవారు **శ్రీమద్ భాగవతుల కృష్ణదేశి కేంద్రులు** ఈ మహానుభావుని రచనలచేత లక్షలాదిమంది సందేహ రహితులై నిర్మలమగు

జీవితములు గడుపుచూ తమ శిష్య ప్రశిష్యులకు ఈ బోధను వినిపిస్తు ఎంతో సుఖశాంతులచే వున్నారు కంధార్ధములకు ఉపన్యాస రూపకంగా, భావార్ధాలు చెప్పి వుంటిని, ఆభావార్ధాలు సిడిలరూపంగ మెమరి కార్డ్ రూపంగా విన్నటువంటివారు ఈ బోధ, గ్రంథ రూపంగా వుంటే బాగుండునని చాలా మంది భక్తులుకోరడం వల్ల పూర్ణానంద వీరభద్రప్పగారు నారాయణ కేరెనివానులువీరికి తొడుగా మంజునాథ్ బెంగుళూరు నివానులు వీరుకలసి ఈ గ్రంథములు వ్రాసి రాత్రివగలు కష్టవడి అచ్చువేయించగలిగినారు ఈ గ్రంథ **ఆవిష్కరణ హైదరాబాద్ శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవానమాఖ్య కేంద్రపీఠం విశ్వేశ్వరనగర్ కార్వాన్ శ్రీమద్భాగవత కృష్ణదేశికేంద్రులవారి మందిర ప్రవేశం 18-11-2015 తేది బుధవారం తెల్లవారుఝాము 5-30 నిమిషాలకు ప్రారంబింపబడినది.** ఈ శుభ నందర్భములో శ్రీ పూర్ణానంద వీరభద్రయ్యగారు చేరచింపబడిన పీఠమూల గ్రంథము నూతనముగా ఆవిష్కరించడము అందరము నంతోషించ తగిన విషయము ఇటువంటి గ్రంథమునకు మనము పీఠిక ప్రాయడం అంతగొప్పకాదు ఇప్పుడు క్రొత్తగా వ్రాయవడిన గ్రంథాలయ పీటికి వ్రాయవచ్చు మన వరంవర మూల వురుషుల గ్రంథాలకు కృతజ్ఞత తెలువుకో వడమేకాని వేరే ఏమిలేదు.

ఇట్టి వరోవకార లోకోవకార గ్రంథములను శ్రమకూర్చి తయారు చేసిన వీరభద్రప్పకు మరియు మంజునాథకు, సద్గురు దేవులు సకలాభీష్టములు నెరవేర్చాలని కోరుకుంటూ ఇట్లు మొముక్షు జన శ్రేయోభిలాషి

శ్రీ వివేకానంద బండారు సుబ్బరాయులు
ధర్మావరం, ఆంధ్రప్రదేశ్
శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సే.వా. సమాఖ్య
అఖిల భారత అధ్యక్షులు

ఓం

శ్రీ గురుభ్యో నమః

విజ్ఞాపన

గురువే సర్వలోకానాం । బిషజే భవరోగిణాం ।
నిధయే సర్వ విద్యానాం॥ శ్రీ దక్షిణామూర్తయే నమః॥

ద్వయాత్మ రహిత సిద్ధాంతం పరమ పురుష ప్రబోధకం
శ్రీ వివెకానంద భండారు సుబ్బయ్యార్య సద్గురుభ్యో నమో నమః

ఎందరో మహానుభావులు అందరికి వందనములు.

శ్రీ శివరామదీక్షితులునుండి ఎంతోమంది మహాత్ములు ఈ అచల విద్యను భూమండలములో ప్రచురపరిస్తూ వచ్చినారు. ఈ మహానుభావులలో మా గురు సార్వభౌములైనటివంటి - సభా సామ్రాట్ అచల బోధ వాచస్పతి బిరుదాంకితులైన **శ్రీ బంఢారు వివేకానంద సుబ్బయ్యార్య స్వాములు** ఒకరు. వీరు దేశపర్యటన చేసి- ఈ మహావిద్యను- భారత దేశమునసలు మూలలలోవుండే ప్రతియొక్క పండితునుండి పామరనివరకూ అర్థమైయేటట్లుగా బోధ చేస్తూ సి.డి.లూ క్యాసెట్లు ద్వారా ఈ "నేను ఎవరు? నేను శాశ్వతమా యేది శాశ్వతము" అనేదాన్ని శ్రీమత్పరశురామ నరసింహ స్వాములు రచించిన భద్రాద్రి రామశతకము, భాగవత క్రిష్ణదేశికేంద్రులు రచియించిన శక్తిద్వయ నిరాసకంబైన శుద్ధ నిర్గుణ కందార్థ దరువులు, క్షరాక్షరోపాది ద్వయదోష రహిత పరమతత్వ కందములు, గురుగీత-వీటినన్నింటిని సామాన్య తెలుగు భాషలో మాలాంటి పామరలికి బాగుగా అర్థమైయేటట్లుగా - లేనిదియెరుకవున్నది పరిపూర్ణము ఒక్కటే. అని ధృఢపరిచేకొరకు- అనేక ఉపమానాలు, ఉపమేయాలు, యుక్తులు, సూక్తుల చేత సి.డి.లూ క్యాసెట్లు ద్వారా ఈ ఆత్మబోధను మరి పరిపూర్ణ బోధను తెలిపినారు.

ఈ మహాసముద్రములో ,వారి శిష్యుడైన పూర్ణానంద వీరభద్రయ్య అనే పేరుతో పిలువబడిన నేను ఒక బిందు మాత్రమే. ఆ సి.డి.లు క్యాసెట్లులో వున్నటివంటి బోధను నేను మా గురుగారినుండి

ఉపదేశము తీసుకోనియందునుండి 27-01-2006నుండి 12-11-2015 వరకూ గురు కరుణవల్ల గురువు ఆశీర్వాదమువల్ల క్యాసెట్లు విని పైన చెప్పిన గ్రంథాలన్ని రచించి ఈ ఒక్క చిన్న గురుసేవ చేసినాను. ఈ గ్రంథాలలో తప్పొప్పులువుంటె మీలాంటి పండితులు పెద్దలు, మేధావులు తీర్చి తిద్దాలని ప్రార్థిస్తున్నాను.

మా గురువుగారి పాదపద్మములకు మరియు పెద్దలందరికి నా ద్వాదశి సాష్టాంగ నమస్కారాలు అర్పిస్తూ ఈ గ్రంథ రచనకు మరియు ప్రూఫ్ సవరించేదానికి సహాయ బడిన మా సోదరుడు మంజునాథ్, బెంగళూరు, శ్రీ బండారు రాజేంద్ర ప్రసాద్, శ్రీ కరిబసవయ్యగారికి నా కృతజ్ఞతలును అర్పిస్తావుండాను.

మరియు ఈ గ్రంథములకు ద్రవ్య సహాయము చేసిన గురువులకు, గురుపుత్రులుకు భక్తులుకు కృతజ్ఞతలును అర్పిస్తున్నాను. ఈ గ్రంథమునకు డి.టి.పి. చేసిన దైవి సహోదరి బి.కె. అరుంధతి, శివసాయి ఫిలాసఫికల్ సెంటర్ వారికి అందముగా కవర్‌పేజ్ డిసైన్ చేసినటివంటి కుమార్‌గారికి, అందముగ గ్రంథములను ముద్రణ చేసిచ్చిన 'పద్మ ప్రింటర్స్ హెచ్. ఎల్. కె. మూర్తిగారికి, అందరికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

పాఠకులకు సవినయ విజ్ఞప్తి

ఈ గ్రంథములో కొన్ని స్థళాలలో ఠ మరి స లుండ వలసిన జోటు వ మరి న ఉన్నవి. పాఠకులు ఈ ముద్రణ దోషాలను గమనించ వలయను మరి ఇంకా టైపింగ్ మిస్టేక్‌లు ఇత్యాది ఏదైన దోషాలు కనపడితే మా అడ్రెస్‌కు వ్రాసి పంపవలసినదిగా కోరుకుంటున్నాము.

ఇట్లు
గురుపాదరేణువు
పూర్ణానంద వీరభద్రార్యులు
నారాయణకెరె, కర్ణాటక
మొ : 8710912079

18-11-2015
బెంగళూరు.

శ్రీగురుభ్యోనమః

విజ్ఞాపన

శ్రీమద్భాగవత కృష్ణ ప్రభువులువారు రచియించిన శక్తిద్వయ నిరాసకంబైన శుద్ధ నిర్గుణ తత్వ కందార్థ దరువులు, శ్రీమద్రామడుగు శివరామ దీక్షితులవారు సిద్ధాంతీకరించిన బృహద్వాసిష్ఠ సిద్ధాంత పరిపూర్ణ బోధకు అనుబంధముగా నున్నది, అదిగాక సిద్ధాంతాన్ని దృఢీకరించు చున్నది. వారు వ్రాసిన దరువులలోనొకటి ఇలాగున్నది.

వినము నేననుచు ఎరిగే తనువందునలేక
బయలు తానిండినదౌ కనుగొను మది కనుగొని
ఎరకను విడనాడు ఇంతే తడువేలనోయి
ఈ పనకింక గడువేలనోయి. అనుమాన ముంటే
నీవరయూము శివరాములను దీక్షితులు జేసే నచల
గ్రంథమునంత తడువేలనోయీ ఈ పనికింక గడువేలనోయీ

అని తన రచనలు దీక్షితీయానికి తగ్గట్టుగానేయున్నది. ఒక వేళ సందేహముంటే శివరామ దీక్షితుల అచల గ్రంథమును చూడుడి అని చెప్పుకున్నారు.

బృహద్వాసిష్ఠము షడ్రుచులతో కూడుకున్న మృష్టాన్నము వంటిది. ఆరగించి జీర్ణము చేసుకోవలసినది. [illegible] ర్థములు సుధారస పానము వంటిది. దీక్షి[illegible] దేశము పొందిన వారలనుండి పెద్దగురువులకు కూ[illegible] పడేటివంటిది. సులభముగా గ్రహింపదగినది. ఇటువంటి కందార్థములకు చాలా మంది గురువులు వ్యాఖ్యానము చేసియున్ననూ మద్గురు వరేణ్యలగు శ్రీ భండారు సుబ్బయార్యులవారు తమ విశిష్ట శైలితో వ్యాఖ్యానించియున్నారు. సాంప్రదాయకులు చదివి ప్రయోజనము పొందవచ్చును. దీనిని గ్రంథస్థము చేసి ముద్రింప జేసిన శ్రీ ఎన్.వి. వీరభద్రయ్యగారి శ్రమ ఇంతంతని జెప్ప శక్యముకాదు. వారికి గురువుల

మీదుగుల ప్రేమ, విశ్వాసము ఇంత పెద్ద కార్యమును బూను కొనుటకు ప్రేరేపించినది. వారి జీవితము ధన్యము. ఈ మహత్కార్యమునందు నాది కేవలము ఉడుత సేవ. అట్లనే గురుసేవ జేసేదానికి ఒక్క సందర్భము కలిగినది. దీనిని సద్వినియోగము జేసుకొంటిని. సాంప్రదాయకులు ప్రోత్సాహింతురని భావిస్తున్నాను.

ఇట్లు గురుపాదరేణువు
మంజునాథ ఎం.
శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ
సేవాసమాఖ్య ఉపాధ్యక్షులు
కర్ణాటక, బెంగళూరు

పద్య : సకల కార్యప్రయత్న జనకమగు వస్తువను బట్టి
నలచి వైచునదీ న్నొక్కసారి వినిన చదివిన
నికనింతకు యెక్కు వైన వేబోధలయా ॥

పద్య : నాబోతు రుచికి రుచినిడు నీబోధ నపేక్షచేత నేర్చినవారిన్
యేబాధలు బాధింపవు బాబూ యిది నీవునేర్చి
పఠియింపగదే॥

కం. : నామాట లెస్సవినుమా సామాన్యంబనుచు జూడజనదీబోధన్
ప్రేమాతి శయమున గని వేమారిది గురునినోట వినవలె
సుమ్మీ నిత్యము చదువుకొనవలె నమ్మి। నామరూపక్రియ
నటనలు గలిగిన దేమి వస్తువోదాన్ని యెటునిల్వ నివ్వదు.
వినవలె సుమ్మి నిత్యమూ చదువు కొనవలెనమ్మి॥

కం : గూడార్థమెరిగి సతతారూఢుండైనతడు గ్రంథ రుచినిగొనడు
భువిన్ గాఢతరజ్ఞానంబున మూఢుండైయున్నవాడు మొదటికే
వినడూ।
సుజనుల పొడు ముద మొప్పగనడూ వాడు వీడనరానివాడే
గ్రంథము వినేవాడు నిశ్చయ మిట్టివార్త వెరుగనివాడు మొదటికె
వినడూ సుజనుల పొడు ముదమొప్ప గనడూ

గురువే సర్వలోకానాం । బీషజే భవరోగిణాం ।
నిధయే సర్వవిద్యానాం । శ్రీ ధక్షిణామూర్తయే నమః॥

గురు ప్రార్థన

గురు బ్రహ్మ గురుర్విష్ణుః । గురుర్దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ । తస్మై శ్రీ గురువే నమః ॥

శ్రీ బ్రహ్మవిద్యా సిద్ధాంతం । అచల తత్త్వోపదేశిక।
శ్రీ నిర్మాలానంద నాగయార్య । సద్గురుభ్యో నమో నమః॥

ద్వయాత్మ రహిత సిద్ధాంతం । పరమపురుష ప్రబోధకం।
శ్రీ వివేకానంద సుబ్బయ్యార్య । సద్గురుభ్యో నమో నమః॥

కారణ కార్య ద్వయాతీతం । అచల బ్రహ్మోపదేశిక।
శ్రీ పూర్ణానంద వీరభద్రయ్యార్యా । సద్గురుభ్యో నమో నమః॥

అస్మద్గురు సమారంభాం । కృష్ణ సాంధీప మధ్యమాం
ఓంకార పీఠ పర్యంతం । వందేగురు పరంపరా ॥

సాంప్రదాయ గురుబంధు జనులారా!

శ్రీ మద్భాగవత కృష్ణ దేశికులు రచించిన శక్తి ద్వయ నిరాసంకబైన శుద్ధ నిర్గుణ తత్వకందార్థ దరువులను ప్రబోధించ పూనుకొన్నారు. ఈ ఒక్క గ్రంథమునకు ఎంతో మంది సాంప్రదాయక పద్ధతిలో కందార్థములు మరియు భావార్థములు రచించినారు. ఐనప్పటికి కూడ భక్తులయొక్క ప్రేరణచేత, భావర్థము ఉపన్యాసరూపముతో వుండిన బాగుండునని కోరడము వల్ల, ఆ కోరిక ప్రకారము ఇప్పుడు ఈ ఒక్క కార్యక్రమము ప్రారంభిస్తున్నాము.

ఈ సాంప్రాదాయమెందుకు ఆవిర్భవించినది, దీనియొక్క అవశ్యకత ఎందుకేర్పడినది అని బాగుగా విచారించి చూచిన, మోక్షమును గురించి పరమార్థమును గురించి ఎంతో మంది ప్రాచీన ఋషులు వారి వారి అనుభవాలకు తెలిసినట్లుగా ధ్యాన, అనుష్టాన, గ్రంథపఠన, వేదాధ్యయనము మొదలైనన్నినింటిని చేసి, సిద్ధాంత పరచిరి. అవి నిజ విచారణలో అవి పూర్వ పక్షమై పోవడమువల్ల; నిజబోధ యొక్క అవసరము ఏర్పడినది. అప్పటినుండి ఈ పరిపూర్ణ బోధ నిష్కర్షగా చెప్పవలసి వచ్చినది.

అత్మను గురించి అనేకులు అన్వేషణ చేసినారు. ఆత్మను రకరకాలుగా ఊహించినారు. ఆత్మనే, బ్రహ్మతత్త్వముగా భావించి అదే నిజమని నమ్మినారు. కాని, పరిపూర్ణమైనటువంటి వస్తు దర్శనము చేయుడముకాని, ఆత్మ కేవలము కలవలే, తోచినటువంటి పదార్థమే కాని సత్యముకాదు, అటువంటి నిర్ణయము తెలియక పోవడమువల్ల, ఈ పరిపూర్ణ బోధయొక్క అవశ్యకత ఏర్పడినది.

ఈ పరిపూర్ణ బోధను చక్కగా అర్థము చేసుకొనడానికి, ఆయన ఒక్క నిజగురువును, ఒక్క తీవ్ర మోక్షాపేక్ష కలిగిన సచ్ఛిష్యున్ని కల్పించి ఈ బోధను రచించినారు. దీన్ని గురించి చక్కగా అందరూ శ్రద్ధగా విని/చదవి తరించాలని చెప్పి కోరుకుంటూ, ఈ గ్రంథము **"సభా విజ్ఞాపనము"** అను తొలి అధ్యాయముతో ప్రారంభమవుతుంది. ఈ సభయందు కేవలము ఒక గురు-శిష్యులకు సంబంధించిన వారలుకాకుండ, అనేక రకాల సాధనలు చేసి, కవివర్యులతో, పండితులతో మరియు ఎంతో మంది అనుభవీ మూర్తులతో అలకరించియున్నట్లు తన ఊహనిచ్చుట చెప్పి, ఆయన విజ్ఞాపన చేస్తున్నాడు.

1.సభా విజ్ఞాపన-21

1.కం॥ జనులారా! జనన మరణములను దొలగన్ ద్రోయజాలు లక్షణయుతమై వినువారికి గనువారికి తనలాపెరిగించు దీన్ని తప్పొకావింటే అప్పుడెవార లెప్పూడుగంటే కనుకా విన బుద్ధితె వినుడీచదివేద మీకె కనుగొన మనసైతె కనుడీ పుస్తకమంత తప్పొకవింటే అప్పుడే వార లెప్పూడుగంటే॥ 1

భావార్థము: సభకు ఒక్క విజ్ఞాపన చేస్తున్నాడు. అయ్యా! ఇది **"జననమరణములను దొలగన ద్రోయజాలు"** ద్రోయుతుంది. జనన మరణములు వున్నావని ప్రతి ఒక్కరు భయపెట్టడము; చూడక పోయిన కల్పన చేయడము; దాన్ని లోకమంతా నమ్మడము అనేది జరిగి పోతున్నది.

అందరూ కూడా శరీరము మీద జనన-మరణాలని చెప్పుకుంటు వచ్చినారు. కాని, ఆత్మ మీద జనన-మరణాలు ఎవరికీ అంతూ పట్టలేదు. ఆత్మ పుట్టేది కాదు; చనిపోయేది కాదు; ఆత్మ అంతటా వున్నది. దానికి జనన మరణాలు లేవు అనే భావము మీద కేవలము జడమైన శరీరాలకే జనన మరణాలు వున్నావని చెప్పడమువల్ల,

ఇది సరియైన పద్ధతి కాదు. జనన-మరణములు వున్నావని భావించేది, జడమైన శరీరము మీద కాదు. ఈ సంకల్పములు చైతన్యమైన ఆత్మకే వస్తుంది. కాబట్టి, ఆ జనన-మరణములను తన మిదనే, ఆపాదించుకొని, ఆ రెండూ లేనటువంటి స్థితిని- ఏ నిజ బోధైతే చెప్పుతుందో, ఆ బోధకే ప్రాధాన్యము ఇస్తూ, దీన్ని వ్రాసినారు.

అందువల్ల, **"అహం"** పదార్థము మీద తోచేటివంటి జనన-మరణాలు **"తొలగన్ ద్రోయ జాలు".** ఎందుకంటే, జనన-మరణాలు శరీరానికే వుండేది లేనిది తెలియదు. **"ఆత్మకే జనన-మరణాలున్నావి"** అని తెలుస్తున్నావి. కాబట్టి, ఏ దానియందు జనన-మరణాలు వున్నావని భయ-భ్రాంతులకు లోనైతున్నారో అచ్చట, ఈ జనన-మరణాలు లేవని, తొలగదోస్తాది.

అనగా, భావము లోపలనుండి, ఈ భయాన్ని ఈ భ్రాంతిని తొలగన ద్రోయ జాలు. ఎవరికి? **"లక్షణయుతమై వినువారికి కనువారికి"**. లక్షణయుతులు అనగ ఎవరు? వున్నది వున్నట్లు విచారించే మనస్తత్త్వము కలిగినవారు. ఇంతకు ముందు పాత మతాలు మీద, పాత సంప్రదాయాల మీద మనస్సు పెట్టుకొని, దాన్ని ఘనముగా పెట్టుకొని, ఈ నిజ బోధను తూలనాడే వాడు లక్షణయుతుడు కాదు. నిష్పక్షమైన భావము చేత చెప్పేవాడే, నిజమైన లక్షణయుతుడు.

అందుకే, అటువంటివానికి, ఈ భావములో నుండి **"జనన మరణములను దొలగన్ ద్రోయ జాలు"**. ఎట్లు? **"వినువారికి-కనువారికి",** దీన్ని, పరిపూర్ణ బోధలో, వినేది-కనేది అను రెండు పద్ధతులు వుండును. వినేటివంటి మరియు కనేటివంటి లక్షణములు ఏవి? ముందు బోధను గురించి వినాలి. బోధ లోపలవుండే యదార్థమైనటువంటి తత్త్వాన్ని కనాలి. ఈ సిద్ధాంతము పరిపూర్ణాన్ని ప్రతిపాదిస్తాది. పరిపూర్ణమైన పరబయలును దర్శనము చేసే గుణము వుండాలి. అనగా, ఆ లక్షణము వుండాలి. ఎరుకను గురించి చెప్పుతుంది. యెరుక తానుగా భావము జేసి, దాన్ని అర్థము చేసుకొనేటివంటి పద్ధతి వుండాలి.

అట్లు, తన స్వరూపాన్ని పరిపూర్ణ స్వరూపాన్ని వినడము, గురువు యొక్క సూచన ద్వార, ఈ రెండింటిని కనడము, ఆ తర్వాత యెరుకను విడువడము, ఇది ఈ బోధలో వున్నటివంటి గొప్పతనము. **"తన లాపెరిగించు లక్షణయుతమై వినువారికి కనువారికి "**, ఈ బోధ తన గొప్పతనాన్ని వినిపించును. అందువలననే, మీకు ఈ బోధ వినమని-కనమని, మిమ్ములను నేను అడుగుతున్నాను.

"కనుకా విన బుద్ధైతే వినుడీ చదివెద " ఇందులో బలవంతమైన వేదాంతము కాని, నిర్బంధముగ పైన వేయడము కాని ఏమి వుండదు. నీకు బుద్ధి పుట్టినప్పుడే, నీకు కావాలని కోరిక కలిగనప్పుడే విన్నచో అది బాగుండును. అందుకే, వైద్య శాస్త్రము కూడ, నీ మనస్సుకు నచ్చినది తిన్నచో, నీకు అరోగ్యముగా ఉంటుంది, మనస్సుకు అయిష్టమైనది తిన్నచో అరోగ్యము వుండదన్నట్లుగా, ఈ మనస్సుకు ఇష్టము కలగిననే, ఈ బోధవినాలి-కనాలి.

అందుకు, రెండు పద్ధతులు ఉన్నావి. నన్ను చదువమని మిరు విన్నా, నేను చదవి చెప్పుతాను, అట్లుగాక ఈ ఒక్క ధర్మ-మర్మాలు మాకు తెలుసు, మేమే చదువుకుంటామంటే, మిరైనగాని, ఈ పుస్తకమంతా చదవండి. అక్కడొక్క మాట అక్కడొక్క మాట చూసి నిర్ణయాలకు రాకూడదు. యదార్థమైన తత్వాన్ని, ఇలా తెలుసుకోవలెనని చెప్పుతున్నాడు. అందువలన, వినజేసే-కనజేసే సాంప్రదాయమిది.

పరిపూర్ణ దర్శనము-యెరుక యొక్క దర్శనమును, పరిపూర్ణము నిర్ణయమైయ్యిన తర్వాత, యెరుకను విడవడము, ఈ లక్షణాలు, ఈ బోధయందు వుంటావి. కాబట్టి, అంతవరకూ, పరిపూర్ణము అనే పదముగాని, పరిపూర్ణ వస్తు దర్శనముగాని, ఎవరికీ కాదు. ఏ మతములో కూడ, పరిపూర్ణమైన వస్తువును నిర్ణయించే పద్ధతి వుండదు. **"ఆత్మను"** గురించి, అది భ్రూమధ్యములో వున్నది; త్రికూటములోఉంది; అది హృదయములో వున్నది; అది ముక్కు చివరలో వున్నది అని స్థానాలిని ఏర్పరిచి, అక్కడే చూడమని

చెప్పే పద్ధతులు వున్నాయి కాని, సర్వత్రా నిండి నిబిడీకృతమైన వస్తు దర్శనము చేయించడము వుండదు.

కాబట్టి, సభకు ఈయున,ఈ రీతిగ విజ్ఞాపనచేస్తున్నారు. ఇంకను గ్రంథకర్త తన భావాన్ని వ్యక్తపరచుతున్నారు:-

2.కం॥ వినవలెనని కనవలెనని మనసందున కోర్కెగల్గు మను జాలే వినుడీ వినజేశెద కనజేశెద ఘనమగుయీబోధవిన కనవొల్ల నట్టి మనుజాలుచనుడొచ్చిన త్రోవబట్టి తినుమంటె పులి వల్లదని లోకులనవింటి గనుకానె వినవలెనన నోరాడదు విన కనవొల్లానట్టి మనుజాలు చనుడొచ్చిన త్రోవబట్టి॥ 2

భావార్థము: "ఎందుకంటే, వినవలెనని కనవలెనని మనసందున కోర్కె" కలిగినవాళ్లే వినాలి. అలా విన్ననే, వినచేసెద కనచేసెద, ఈ ఘనమైన బోధ. ఈ శ్రేష్టమైన గొప్పబోధను, మీకు ఈ రీతిగా నేను వినిపిస్తాను.

మీకు అఇష్టమైన, వచ్చిన త్రోవనే వెళ్ళండి. వచ్చిన త్రోవ అనేదానికి, నానార్థాలు వున్నాయి. సరే ఎలా వచ్చారో అలానే వెళ్ళండి అని ఒక అర్థము, కాని, జనన-మరణ ప్రవాహ రూపముగా, నీ నడక నడస్తా వున్నది, కాబట్టి, ఆ రీతిగానే నీవు పో, జనన-మరణములను దాటే విధానము తెలుసుకొనే తత్త్వము లేనివారికి, ఆ రెండు మార్గాలే, కారణమై వుంటావి, కాబట్టి **"వచ్చిన త్రోవ చనుడి"** అని చెప్పి అంటున్నాడు. (ఇది రెండవ అర్థముగా తెలియవలెయును)

"తినుమంటె పులి వల్లదని లోకులనవింటి"-తిను అంటే, ఇష్టము లేనిదే పులి కూడ తినదంట. పులికి ఆవు(గోవు) కనపడితే, దాన్ని అసాంతముగ గొంతు కొరికి, రక్తము త్రాగి, దాన్ని తినే గుణము పులికి వున్నది. కాని, తనకు ఇష్టము లేనప్పుడు తినదు.

పులికి ఆకలేస్తేనే(ఇష్టమైననే) పరప్రాణిని చంపును. అలా అవసరమైనప్పుడు మాత్రమే చంపుట, దానికి పుట్టుకతో వచ్చిన గుణము.

అలానే, మీరు కూడ పులిలాంటి వారు. క్షాత్రము వుండే వారు. బోధ వినే శక్తి కలిగినవారు. ధర్మాన్ని అర్థము చేసుకొనేటి వారు. ఐన, మీకు ఇప్పుడు వినాలనేటివంటి బుద్ధి లేకున్న, మీకు ఇది ప్రయోజనము వుండదు. అనగా, తినమంటే పులివల్లదని అన్నట్లుగా, నేను బలవంతముగ మీరు వినండంటే, మీరు విననొల్లరు.

కనుక, దీన్ని ఆ రకముగా పాఠించకుండ, నిజముగా వినాలనే కోరిక చేతనే వినవలే అలా వింటేనే, బాగుండును, కాని, అలా వినకపోతే, చెప్పేకి బుద్ధి పుట్టదంటాడు. సరే, సభకు విజ్ఞాపన చేస్తున్నాడు. ఈ సభలో ఎటువంటివారు వుండాలో ముందుమందుకు చెప్పుతున్నాడు. ఇక మూడవదిగా చెప్పుతున్నాడు:-

3.కం॥ నను మిమునేగని పుస్తకమునుజేసితి దీన్ని మీరు ముదమున వినుడం చనుటయుమిమునను మీరలు గనుగొని వినుపించు మనుట కల యిట్టిమాటా బోధనుమేల్క గనలేదెచ్చోట

ఘనులార యిటవంటి కలలో ముచ్చటలాడి గొనకోని మీరు మేల్కొని మేల్కొల్పుడినన్ను కల యిట్టి మాట బోధను మేల్క గనలేదెచ్చోట॥ 3

భావార్థము: అయ్యా! నేను పుస్తకము చేసేదానికొక్క కారణమున్నది. నన్ను నేను యెరిగినాను. మిమ్మల్ని యెరిగినాను. నాకు ఈ పరిపూర్ణ బోధ ఏ విధముగా తృప్తిని ఇచ్చిందో, ఈ బోధ నీకు చెప్పి తృప్తిపరచాలనేటివంటి కోరిక చేతనే, నేను ఈ గ్రంథమును చేసినాను. దీన్ని మీరు ముదమున-సంతోషముగా వినుమనడమే, మీరు వినుపించు అనడము.

ఇవి నిజముగా కల ముచ్చట్లే, అయినగాని ఇట్టి కల, బోధ అనే మెల్కుచేత మేల్కొంటే, ఈ కల ఎక్కడ వుండదు. కాని, మేల్కోనే దానికి మీరు సాహసము చేయాలి. ఇటువంటి కలలో ముచ్చటలాడక, ఈ కల ముచ్చటలే, జీవితమంతా ఆడుకొనక మీరు మేల్కొని, నన్ను మేల్కొల్పుడంటున్నాడు. ఈ **"మీరు"** అనేటివంటి బహువచనము, **"నేను"** అనేటివంటి ఏకవచనము ఈ రెండింటికి ఒక్క అర్థముంది. ముందు బహురూపములనుండి మేల్కొని, ఏకరూపానికి రావాలి. ఆ తర్వాత ఏకరూపమును, పరిపూర్ణ దర్శనము చేత మేల్కొని, దాన్ని లేకుండ చేయాలి.

అందువలన, మీరు మేల్కొని, మేల్కొల్పుడి నన్ను. ముందు దేహేంద్రియాది ప్రపంచమునుండి మేల్కొండి. ఆ తర్వాత **"అహం"** పదార్థాన్ని మేల్కొల్పండి, అని చెప్పి. ఈ ఒక్క పద్ధతిని అనుసరించి, నేను గ్రంథమును ఎందుకు చేసినానంటే, ఇందుకు చేసినాను.

కాబట్టి, మీరు కలముచ్చటలోనే కాలము గడపకుండ, మిరు మేల్కొని నన్నూ కూడ మేల్కొల్పుడి. ఈ రకముగ మేల్కొంటే, ఈ గ్రంథమును చేసినందుకు ఫలితము, విన్నందుకు ఫలితము, అని చెప్పుతూ ఆయన, ఇక, ఈ పరిపూర్ణ నిరూపణ, యెరుక నిరూపణ, రెండూ చేసుకుంటూ, రెండు కందార్థములు చెప్పుతున్నాడు.

4.కం॥ ఒరులొరులు నేనునేనని యెరులను తననెన్న
డెరుగకున్న బయలులో నరుదెంచి తననుతాగని పరులను గని
లెస్స నేను పరులాని యనుచూ యెరిగే యెరుకే
బయలుండగనుచూ
నిరతాముతాసెందు నిలువాకుండుటకూసై విరచిస్తి దీన్నేరుకా
వినేనా నిల్వదు పరులానియనుచూ యెరిగే యెరుకే
బయలుండగనుచూ॥ 4

భావార్థము: ఎందుకంటే **"ఒరులోరులు నేనునేనని"**- ఇప్పుడు మనము నలుగురుము ఒక్క చోట కూర్చున్నామనుకొండి. మిమ్ముల‌ను యెరిగి, నన్ను యెరుగుతారు. మిమ్ములను **"మీరు"** అంటారు, నన్ను **"నేను"** అంటాను. ఇలా, ఈ రెండింటిని అనుకోకుండ వున్నదే పరిపూర్ణమైన తత్త్వము. అటువంటిదానిలో మనము అరుదెంచినాము ఇక్కడ. ఒరులోరులు(పరాయివారు) అనరు, నేను అని అనరు. అటువంటిదానిలో అరుదెంచి లెస్సగా పరులను తనను తాను గురుతెరుగుతుంది. ఈ రకముగా యెరిగేటివంటి లక్షణము, ఈ ఒక్క యెరుకకువున్నది. ఈ రెండును యెరుగే లక్షణము, పరిపూర్ణానికి లేదు.

అటువంటి బయలులో, నరుదెంచి, తనను తాగని, అంటే, పరులునుగని, తనను తాను తెలుసుకొనింది, పరులును తెలుసుకొనింది.**"లెస్స నేను పరులాని యనుచూ"**, నేను అని, పరులను అంటూ,**"యెరిగే యెరుకే బయలుండ గనుచూ"**, ఇటువంటి యెరుకే, ఈ తనను, పరులను యెరిగే తరమే కాకుండ, తనకంటే, అన్యమైన పరిపూర్ణబయలువున్నదని చూచి, **"నిరతాము తానెందు నిలువా కుండుటకూనై"**, నిరతమూ, అంటే, ఎల్లప్పుడూ, నేను/తాను పుట్టనే లేదు అనేటి భావాన్ని, తెలుసుకొన్నాను.

కాబట్టి, నేను ఈ గ్రంథాన్ని చేసినాను. ఇలా దాన్ని, తెలుసుకుంటే, ఇది నిలవదు. ఈ నిజ బోధను వింటే, ఈ **"అహం"**, పదార్థము నిలవదని చెప్పి, ఆయన నాల్గోకందార్థమును చెప్పి, ఇక ఐదో కందార్థా లక్షణాన్ని ప్రబోధిస్తున్నాడు:-

5.కం॥ ఎరుకను కలలోపలనే నరుదెంచితి మీరలట్లయరు దెంచితిరీ ఈ యెరుకజననేను మీరలు యెరుకతో జనువారమనుచు

యెరిగేటికోరకూ గ్రంథముజేస్తి నెరిగీ ఈవరకూ గురు బోధంచను

మేల్కు నరులారచేకొంటె యెరుకానెకలజోలి నెరిగున్న నిర్వేదం

చెరిగేటి కొరకూ గ్రంథముజేస్తి నెరిగీయీవరకూ ॥ 5

భావార్థము: ఎందుకంటే, నిజముగా ఎక్కడనుంచి వచ్చినావని చెప్పి, నీవు ఎక్కడనుంచి వచ్చినావు? నీవు ఎక్కడకి పోతావు? అని వేదాంతములో ప్రశలుంటావి. కాని, ఈయన చెప్పుతున్నాడు. యెరుక అనేటివంటి కల లోపల నేను అరుదెంచిన, నేను వచ్చినాను.

ఈ **"నేను"**, అని సర్వమునూ గుర్తురిగే జ్ఞాన శరీరము యెరుకస్వరూపమేగాని, అన్యము కాదు. అందువలన, ఈ **"యెరుకను కలలోపల నే నరుదెంచితి మీరలట్ల యరుదెంచితిరి ఈ యెరుకజన నేను మీరలు ఎరుకతో జనువారమనుచు యెరిగేటికోరకూ"**. ఈ యెరుక పోతే, నేను మీరు యెరుకతోనే పోతామని యెరిగేటి కొరకు గ్రంథము జేసినాను.

ఎరిగే వరకూ గురు బోధ అనేటివంటి మేల్కొద్వారనే, యెరుక పోతున్నది కాని, మనకు రాత్రి పూట వచ్చిన కలవలే, మెలుకువ వస్తే తనంతటతానే, కల పోతుందన్నట్లు కాదు. ఈ **"అహం"**, పదార్థమైనటువంటి, ఈ కల పోవాలంటే, గురు బోధనే మెలుకువ కావలిగాని, ప్రకృతి సంబంధమైనటువంటి మెలుకువతో ఇది పొయ్యేది కాదు.అందువలన "**గురు బోధం చను మేల్కొ నరులార చేకొంటే యెరుకానె కల జోలి సెరిగున్న నిల్వదు**",

ఇక యెరుక కల అని యెరిగివుంటే, అది ఎప్పటికీ కూడ నిల్వదు. దానియొక్క స్వరూపాన్ని, ఈ రకముగా తెలుసుకోవాలి. ఈ సభా విజ్ఞాపనలో, ఈ ఐదుకందార్థములను సభకు బోధించి మరి, ఈ బోధను ఎవరు చేసినారు, ఏ విధముగా ఇది అభివృద్ధి చెందింది? దీనియొక్క అవసరాన్ని, ఇప్పటికీ కూడ, వేలాదిమంది, లక్షలాది మంది గుర్తించి, ఈ సిద్ధాంతమును పాటిస్తున్నారు. అంటే, దీనియొక్క మూలపురుషుడెవరు? అని ప్రతిపాదించేదానికి ఈకందార్థమును చెప్పుతున్నాడు:

6.కం॥ శ్రీ మించునచలబోధను యే మహనీయుండుజేసి యెగజెల్లనొ యీ భూమిన్ సుజనులకొరకా రాముడు గన్వయజ శివ రామ దీక్షితులన్ తలచియప్పారావ్ గుణ తతులణ్ ప్రేమాతో బోగడీ సే భూమనిర్జరు పరశూరామా సీతారామ స్వామికి మ్రొక్కి శివరామ దీక్షితులన్ తలచియప్పారావ్ గుణతతులన్॥ 6

భావార్థము: ఇక"**శ్రీ మించునచలబోధను**", ఇక ఈ ప్రపంచములో, శ్రీ మించిన అచల బోధ అనేది పరిపూర్ణ బోధ ఒక్కటి తప్ప, ప్రతి ఒక్కరూ "**శ్రీ**" కి లోపలవుండే బోధలో చెప్పినారు. "**స్త్రీ**" అంటే "**ప్రకృతి**", "**శ్రీ**" అంటే "**ప్రకృతిలో వున్నటివంటి పరమాత్మ**". ఈ రెండును కలసి "**శ్రీ**" అనే పదానికి బాగవతాది గ్రంథములో కూడ, "**శ్రీ కైవల్య పదమును చేరుటకై చితించిదనంటు**", శ్రీ కైవల్యమును కోరినారేగాని, శ్రీమించినటువంటి బోధను చెప్పినటువంటివారు శివరామ

దీక్షితులు. అటువంటివారు, ఈ భూ మండలములో, చాల గొప్పవారు. ఇక మిగలిన బోధలయొక్క లక్షణాలను బాగ ఆలోచన చేసి చూస్తే,"**శ్రీ మించునచలబోధను యే మహనీయుండు జేసి యెగజెల్లనొ ఈ భూమిన్ సుజనుల కొరకు**".

ఈ సుజనులనేటివంటివారు జన్మరహితము పొందాలని, మోక్షము పొందాలని ఏ సుజనులైతే బాధ పడుతున్నారో, అటువంటి వారియొక్క ఆర్థిని తీర్చేదానికి, అటువంటివారి సందేహాలను పోగొట్టేదానికే, ఈ పరిపూర్ణ బోధను దీక్షితులవారు చేసినారు.

అందుకే, సుజనులకు మేలు చేసేదానికే, వేదశాస్త్ర పురాణాలన్నీ, అనేకమైన ఉపాసనాలన్నీ కూడ ఈ ప్రపంచములో ఉద్భవించినావి. అందులో ఉన్నత జాతికి చెందినవారు, పరిపూర్ణ బోధ అధికారము కలిగినటువంటివారికి, ఇక, యెరుక బోధలు కాని, భ్రాంతి కాని, మనస్సుకు పట్టని వారికి పరిపూర్ణ బోధ అవసరము.

కనుక, వారల కొరకు, ఈ శ్రీ మించిన బోధను చేసిన వారు, శివరామ దీక్షితులు. ఆయన శిష్యుడు అప్పయ్య మంత్రిగారు మరియు ఆయన శిష్యుడు పరశురామ సీతారామ స్వామి. ఈ విధంగా గురు పరంపరగా వచ్చిన ఈ బోధను, నేను మీకు తెలియ జేస్తానని చెప్పి కృష్ణప్రభులవారు గురుపరంపరను స్మరిస్తున్నారు.

అందువలన, ఈ బోధకు మూల పురుషుడు ఎవరంటే, శ్రీ శివరామ దీక్షితులవారు. ఆయన ఒక్కరే **"శ్రీ"** మించినటువంటి అచల బోధను చెప్పిన వారు. మిగతా వారలంతా, **"శ్రీ"** బోధను చెప్పిన వారలుకాని వేరే కాదు. ఈ ఒక్క లక్షణాలను మీరు ముందు ముందుకు తెలుసుకుందురు. ఇక:-

7.కం॥ శ్రీమత్సీతరామ స్వామి కృపన్ జెప్పనయ్యో సద సద్రహితం బేమిపదర్థమోదానిని యీమహికందార్థములుగా నివి వినరయ్యా ఓ జనులారా యిటుగనరయ్యా వేమారునేమిమ్ము వేడెదింతియే సుమ్మీ నా మీద కృపజేసి నను జదువుమని మీర లివి వినరయ్యా ఓ జనులారా! యిటు గనరయ్యా॥ 7

భావార్థము: నాయన! ఈ గ్రంథము విరచితము చేసిన రీతిని చెప్పుతున్నాను, వినుము. **"శ్రీమత్సీతరామ స్వామి కృపన్ జెప్పనయ్యో"**, **"సద సద్రహితం బేమిపదర్థమో"**, ఈ సృష్టిలో రెండు పదార్థాలుంటుంది. ఒక్కటి **"సత్"** పదార్థము, ఇంకొక్కటి **"అసత్"** పదార్థము, **"సత్"** పదార్థము **"పరమాత్మ"**గాను **"అసత్"** పదార్థము **"ప్రపంచము"**గాను చెప్పు లక్షణమున్నది. ఇవి రెండును లేని పదార్థముకే , ఈ **"సత్"** **"అసత్"** కానటువంటిది.

అదేమి పదార్థమో, అది ఈ కందార్థములుగా చెప్పుతాను. అటువంటి పరిపూర్ణమైన తత్త్వాన్ని కందార్థములుగా చెప్పుతాను నాయనా! అని దానిని **"ఈ మహికందార్థములుగా నివి**

వినరయ్యా ఓ జనులారా! యిటు గనరయ్యా పే మారు నే మిమ్ము వేడెదింతి" . నేను మిమ్మల్ని వేడుకుంటున్నాను, ఇవి వినమని చెప్పుతున్నాను. అంటే, ఇదే కారణము. **"నా మీద కృపజేసి నను జదువుమని మీరలివి వినరయ్యా"** చూడండి ఒక్క నిజబోధ, ప్రపంచానికి చాటి చెప్పాలంటే, తాను ముక్తుడై నిర్మలుడై వుండుట ఎవరికైన వర్తిస్తుంది.

కాని, తాను పొందినటువంటిది పది మందికి చెప్పాల అనే తపన చేత **"నేను పేమారు మిమ్మల్ని వేడుకుంటున్నానయ్యా", "నా మీద కృపజేసి మీరు వినండి"** అంటాడు. చూడండి , ప్రబోధకుడైన గురువే, వినేటివంటి భక్తులను, నా మీద కృపతో వినమని జెప్పి అడుగుతాడు. అంటే, ఆయనకు ఈ బోధమీదంత ఆసక్తి వున్నది.

కనుక, ఈ సభలో వున్నటివంటి పెద్దలంతాగొప్పవారని, వారు అనేక భావాలను తెలిసిన వారని చెప్పి, తెలిసిన వాడు, కనుక వాళ్లకు విన్నవించుకోవడములో, ఒక్కర్థము వున్నదని కృష్ణ ప్రభులవారు, వారలకు విజ్ఞాపన జేస్తూ, వేడుకుంటున్నారు. అదే గురుపరంపరగా. ఇంకా స్మరిస్తాడు ఒక్క సారి చూడండి:-

8.కం॥ శివరామ దీక్షిత శిష్యవరుండప్పయ్యమంత్రి
యతని శిష్యుడు్డీ భువి పరశురామ వంశో ద్భవ సీతారాములతని
భక్తుడ సుమ్మీ తద్బోధప్రయుక్తాడ సుమ్మీ స్తవనీయులగు మిరు
త్సాహముతో ఈ గాధ వినండీ నే కందార్థములచే వినిపింతు
భక్తాడ సుమ్మీ తద్బోధప్ర యుక్తాడ సుమ్మీ॥ 8

భావార్థము: శివరామ దీక్షితుల శిష్యుడు అప్పయ్య మంత్రి కంబాలూరి అప్పబ్రహ్మముగారు. **"యతని శిష్యుడు్డీ భువి పరశురామ వంశోద్భవలు".** పరశురామ వంశములో ఉద్భవించినటువంటి వారు, ఆ సీతారాములు. ఆ పరుశురామ సీతారామ స్వామి యొక్క భక్తుడను నేను.

"తద్బోధ ప్రయుక్తోడను", ఆ ఒక్క బోధయుక్తము, విశేషమైన పద్ధతిని అవలంభించిన వాడై, **"స్థవనీయులగు మీరూత్సాహముతో ఈ గాధ వినుడీ", "స్థవనీయులు",** అంటే, మంచి మంచి రచనలు చేసినవారు, భావాన్ని చక్కగా అర్థము చేసుకొనే వారు, నేను చెప్పగనే, అర్థము చేసుకొనే సత్తా కలిగిన వారు కాబట్టి, **"మీరూత్సాహముతో ఈ గాధ వినుడీ",** ఎంతో ఆనందముగా, ఈ గాధ వినమని చెప్పుతున్నాడు. ఇక, ఆయన విజ్ఞపములన్నియు అయిన తరువాత ఇప్పుడు సభకు, ఆయన చెప్పబోయే బోధను ఎలా వినవలెనని చెప్పుతున్నాడు:-

9.కం॥ మనసిచ్చివినుడి యికనొక మనవిది నా పాలిగురుని మది లోవలనే నునుచుకొని పెద్దలాజ్ఞను పని బూనుకచే స్తినిట్టి పద్యాములిన్నీ తప్పొప్పు లేర్పడ దిద్దుండన్నీ ఘనుమతిమంతూలు గనుకానే ప్రార్థిస్తి నను మీ కటాక్షిక్ష ణములు వీక్షింపూచు పద్యాములన్ని తప్పొప్పులేర్పడ దిద్దుండన్నీ॥ 9

భావార్థము: **"మనసిచ్చివినుడి యికనొక మనవిది నా పాలి గురుని మది లోపల నేనునుచుకొని",** ఇక, బోధవినే వారు, ధనమిచ్చిగాని, ధాన్యమిచ్చిగాని వింటేపట్టదుగాని, మనసిచ్చి వినాలి. మనసిచ్చి మనస్సును వికసింప జేసుకొని , మనస్సులో ఆనందము కలిగించుకొని, తప్పనిసరిగా ఈ బోధను విని తరించాలనే బుద్ధితో వినండి.

"యికనొక మనవిది మనసిచ్చివినుడి యికనొక మనవిది నా పాలి గురుని మది లోపల నేనునుచుకొని పెద్దలాజ్ఞను" పెద్దల ఒక్క ఆజ్ఞ చేత, పనిబూనుకొని చేస్తి. ఈ పని పట్టుకొని, ఈ ఒక్క పద్యములన్నీ వ్రాసినానయ్యా, మీరు ఊరకె వినకండి, ఇందు ఏర్పడియుండు తప్పొప్పులను తీర్చితిద్దండి. శ్రద్ధగా మనస్సు పెట్టి విన్నప్పుడే, దీనిలోని తప్పొప్పులు మీకు తెలుస్తావి.

మీరు నా మీద దయచూపి, తప్పులను ఒప్పులుగా సరిచేయండి. మీరు ఘనమతి మంతులు. కనుకనే, నేను ప్రార్థించుతున్నాను. ఘనమతిమంతులంటే, చాల గొప్పవారు. తెలంగాణ భాషలో, ఈ ఘనమతిమంతులకు ఎక్కువ ప్రాధాన్యముంటుంది. కనుకనే, ప్రార్థిస్తే, **"నను మీ కటాక్షేక్షణముల వీక్షింపుచు"**, ఈ కరుణా కటాక్ష వీక్షణములతో, నన్ను ఎప్పుడూ చూస్తూ, ఇదిగో, ఈ పని చేయండయ్యా అని చెప్పంటాడు. మరి, ఈ రకముగా వారలను వేడుకొని, మరి ఒక్క యుక్తి చేసి వారలతో మాట్లాడుతాడు;

10.కం॥ వినిమీరివి దిద్దుండని వని బడి పార్థించనేల పరసుము
నిను మిట్లను నే స్వర్ణముజైమని తన కైతానౌను సన్నిధానమందుంటే
తెల్పుడియను మానామిందుంటే మనవీజేసునే పాలిమ్మనిలేగ తల్లికి
తన కైతా నిచ్చ్వాను దయజేసి తా సన్నిధానామందుంటే
తెల్పుడియను మానా మిందుటే॥ 10

భావార్థము: **"వినిమీరివి దిద్దుండని పని బడి పార్థించనేల"** ఇవి మీరు తిద్దండయ్యా, మీరు ఇవి తప్పులని చెప్పి నేను మిమ్ముల ను ఎందుకు ప్రార్థించాలి? **"ప్రాథించనేల పరసుమునిను మిట్లను నే స్వర్ణము జైమని"** పరుసువేది దగ్గరికి పోయి, ఇనుము నన్ను బంగారు చేయుమని అడుగుతున్నదా? దాని సన్నిధానములో వుంటే అదే అవుతుంది.

"తన కైతానౌను సన్నిధానమందుంటే తెల్పుడియను మానామిందుంటే మనవి చేసునే పాలిమ్మనిలేగ తల్లికి", ఎప్పుడైన పరుసువేది దగ్గరికి పోయి, ఇనుము నన్ను బంగారు చేయుమని అడుగుతుందా? అడగదు. అలానే **"మనవి చేసునే పాలిమ్మనిలేగ తల్లికి"** దూడ వచ్చి ఆవుతో, నాకు పాలివ్వమని అడుగుతుందా!

అది తన సన్నిధానములోవుంటే పరసువేదియైన గోవు దగ్గర ఇనుమైన దూడ వుంటే తనంతకదే పాలు వస్తుంది. అలానే మీరు పరశువేదిలాంటివారు. నేను, మీ సన్నిధానములో నా కవిత్వమును పెట్టితే, అది తనకు తానే బంగారమగును.

నేను దూడలాంటివానిని, మీరు గోవులాంటివారు. మీ సన్నిధానములో వుంటే ఆవుదూడకు పాలు తనంతటకదే ఇచ్చినలాగ జ్ఞానమనే పాలు మీరే ఇవ్వగలుగుతారు. అందువలన, ఈ ధర్మాలను తెలిసి మిమ్ములను వేడుకుంటున్నానని చెప్పి అంటాడు.

అందువల్ల, ఈ ఒక్క లక్షణాలన్ని చక్కగా ఆకలింపు చేసుకుంటే, ఈయన ఎంత చమత్కారముగా, ఎంత విద్యను కూలంకుషముగా అర్థము చేసుకొని, సందేశము ఇవ్వగలుగుతున్నాడో మనకు అర్థమౌతున్నది.

11.కం॥ అప్పకవి య్యాద్యంధ్రము లొప్పగుమాఘాది కావ్య మొగి జదివి కృతిన్ తప్పనికవులకు సమముగతప్పులులేకుండ జెప్ప తరమౌనాకృతినీ ఊహనుజేస్తి మరి నేనీ కృతినీ గొప్ప పక్షుల తోటి కొదువా పక్షుల సాటె కుప్పార విధని కూడ్యాదేటందూ కు తరమౌనా కృతినీ ఊహను జేస్తి మరి నేనీ కృతినీ॥ 11

భావార్థము: ఈయ్యన,అప్పకవి మొదలైనటువంటివారు; కాళిదాసు మొదలైనటువంటివారు; సంస్కృత కావ్యాలు జేసి-తప్పులు లేకుండ రచించి లోకములో ఎంతో ఘనమైన రచయితలైన పెద్దలు వున్నారు. వారితో సమానముగా, నేను చెప్పగలనా! అట్లు చెప్పలేను. **"ఒప్పగు మాఘాది కావ్యమోగి చదివి కృతిని తప్పని కవులకు సముముగ- తప్పులు లేకుండ జెప్ప తరమౌనా ఊహను జేస్తి మరి నేనీ కృతినీ"** అయ్యా! నేను ఊహను జేస్తి- ఈ కృతి. **"గొప్ప పక్షుల తోటి కొదువా పక్షుల సాటి కుప్పార వీధిని కూడ్యాదేటందూ"** నాయనా గొప్ప పక్షులు వున్నావి; గరుడపక్షి

కన్నులకు కానరానాంత పైకి ఎగురుతుంది; హంసలు వున్నావి. దాని కంటే పైకి ఎగురుతావి. ఇలా ఎన్నో కన్నులకు కానరానాంత పైకి ఎగురు పక్షులలో, ఈ క్రింద తిరుగేటి-చిలుకలు; గోరంకలు; పిచ్చుకలు సమానమైతావా!

అలానే, సంస్కృత కావ్యములు మరియు ఎన్నో రచనలను రచించిన కవులకంటే, నేనంత గొప్పవాడును కాదని తన చిన్నతనాన్ని గొప్ప కవులకు వినయ విధేయతలతో పోల్చుకుంటూ, మీరంత గొప్పవారని తెలిసినా కూడ, తను కుప్పార వీధిలో ఆడేదానికి ప్రయత్నము చేస్తానని, అనగా రచన చేస్తానని చెప్పుతూ:-

12.కం॥ ఛందంబెరుగక పద్యము లెందుకు చేసెద వటంచు
యెందరనినన్ నే సందేహింపక చేసితి నిందుల తప్పుంటే
మీరలివి దిద్దేరనుచూ నే జదివితే చెవియొగ్గి వినుచూ అందముగా
చిత్తముందిట్లు తలపోశి కందార్థములను మీ ముందార బెట్టితి యివి
దిద్దేరనుచూ నే జదివితే చెవియొగ్గి వినుచూ॥ 12

భావార్థము: ఛందస్సు శాస్త్రాన్ని శ్రీ కృష్ణ ప్రభులవారు తన అనేక సద్రుష్టాంత ప్రకాశికలో- ఈ ఛందస్సు శాస్త్రము ఎన్ని రకాలుగా వున్నావని; దేవగణాలు-ఇంద్ర గణాలు ఎన్ని రకాలుగా వున్నావని; కంద పద్యములు, చంపకమాల, ఉత్పలమాల, ఆటవెలది, సీసపద్యము మరియు కందములను ఎట్లు వ్రాయాలనిచెప్పి ఛందో లక్షణాలను అన్ని కూడ తన గ్రంథములో ప్రకటించారు.

కాబట్టి, **"ఛందంబెరుగక పద్యము లెందుకు చేశదవి అని యందరనిన - నే సందేహింపక చేసితి".** అంటే , నేను ఒక్క హఠముతో/బలత్కారముగా జేసితినని కాదు. కాని ఇక్కడ ఒక్క చమత్కారము మళ్లీ, **"నిందుల తప్పుంటే మీరలివి దిద్దే రనుచూ"**, ఒక వేళతప్పు కనపడితే మీరందరు తిద్దుతారనే ఉద్దేశముతో చేసినాను గాని; నేను అహంకారముతో చేయలేదు.

"సే జదివితే చెవియొగ్గి వినుచూ - అందముగా చిత్తముందిట్లు - తలపోశి -కందార్థములను మీ ముందార బెట్టితి"– తప్పులువుంటే, తిద్దే పెద్దలున్నారని మనస్సున తలచుకొని, నిర్భయముతో, నేను జేసినాను. కనుక, మీరు ఈ పద్యాలను తిద్దాలని చెప్పి, వారలకు దిక్కారముగా మాట్లాడక, వారలకు కోపము తెప్పియక, వారల మనస్సు కరిగి, ఈ బోధను ఆసక్తిగా వినేటట్లూ; ఇందులో– తప్పులుంటే తిద్దేటట్లుగా, వారలను వినయ విధేయతులగా వేడుకుంటూ వస్తున్నాడు. ఇక, ఇందులో కావ్యాలను గూర్చి చెప్పుతున్నాడు:–

13.కం|| పునరుక్తి గలిగియుండిన విని కోపము శాయవలదు వేడుకొనియెదన్ వినువారు దూరపర్థము గనవలె దగ్గరనటంచు
గల్పించినానూ తెలియక కాదీ గ్రంథాములోనూ జననీజనకులు
తమతనయూల పునరుక్తి వినగోరుదురు తప్పంచనకా సే నది దెలిసి
కల్పించినానూ తెలియక కాదీ గ్రంథాము లోను|| 13

భావార్థము: ఈ వేదాంత గ్రంథములలో; పద్య కావ్యాలలో, పునరుక్తి దాన్నే, మల్లా చెప్పితే, అది పునరుక్తి దోషమంటారు. అలా, చెప్పినది, మల్లా ఎక్కడైన చెప్పినా,అది దోషముగా భావించవద్దని చెప్పుతూ, **"పునరుక్తి గలిగియుండిన - విని కోపము శాయవలదు"**–అయ్యా! కోప పడవద్దండి. **"వేడుకొనియదన్"**– నేను మిమ్ములను వేడుకుంటున్నాను.

"వినువారు దూరపర్థము గనవలె దగ్గరనటాంచు గల్పించినానూ తెలియక కాదీ గ్రంథాములోనూ జననీ జనకులు తమ తనయూల పునరుక్తి వినగోరుదురు" –

తల్లితండ్రులు తమ పసికంద వచ్చిరాని ముగ్ధమాటలతో **"నాన్నా నాన్నా అమ్మ అమ్మ అమ్మ"** అని ఎన్ని సార్లు వచ్చిరాని మాటలతో పిలచినను, ఆనందముగా తల్లి-తండ్రులు-ఆ పసివాని పునరుక్తిని ఇంపుగా వినెదరో, ఆ విధముగానే, మీరు కూడ, తల్లి-తండ్రి స్థానములోవుండి, నాయొక్క పునరుక్తిని గమనించి,దాన్ని తిద్దమని, ఈయన వేడుకుంటున్నాడు. అలాగే:

14.కం॥ ఇదియాంధ్ర కవిత్వంబని మదిరోయందుగదు దీని మర్మ మరయుడి పదియారువన్నెపసిడిని ముదమున తోల్పెట్టనుంచ ముట్టాకుండుదురా లోకులు చాత బట్టాకుండుదురా యిదిగాక కులహీనుడిచ్చీనద్రవ్యాము విదితాముగా యెంతపేత్తలైనను దాన్ని ముట్టాకుండుదురా లోకులు చాత బట్టాకుండుదురా॥ 14

భావార్థము: **"ఇదియాంధ్ర కవిత్వంబని మదిరోయందుగదు"** –ఇది ఒక్క చిన్న ప్రాంతీయ భాష అని, మీరు ఏమైన గాని, మదిలో చింతించకండి- తిరస్కార భావముగా చూడ వద్దండి.

"దీని మర్మమురయుడి – పదియారు వన్నె పసిడిని – ముదమున తోల్పెట్టనుంచ ముట్టాకుండదురా". "పదియారు వన్నె పసిడిని ముదమున తోల్పెట్టనుంచ ముట్టాకుండుదురా" – తోలు పెట్టలో పెట్టిన పదహారు వన్నె గల పసిమి బంగారాన్ని ముట్టుకోక వున్నదిరా! **"యిదిగాక కులహీనుడిచ్చీన ద్రవ్యాము –విదితాముగా యెంత పేత్తలైనను దాన్ని ముట్టాకుండుదురా"**– కులహీనుడిచ్చిన ద్రవ్యమును ఎవరైనా వద్దంటారా! అలానే తెలుగు భాష అనే ఒక్క చిన్న తోలు పెట్టలో, పరిపూర్ణ బోధనే బంగారాన్ని పెట్టినాను.వ్

కాబట్టి, దీన్ని తోలుపెట్టె దృష్టితో చూడకండి, బంగారు విలువతో చూడండి. అదేగాక కులహీనుడైన చండాలుడు ఇచ్చినాడని

అనుకోకండి. వాడిచ్చిన రొక్కపు ప్రాముఖ్యతను చూడండి, అంటూ, ఆంధ్ర కవిత్వానికి ప్రాణము బోసి, ఆంధ్ర కవిత్వమంటే, ఎవరూ అసూయపడకుండ, చక్కగా ఇందులో వుండు భావాన్ని తెలుసుకోమని చెప్పి కృష్ణ ప్రభులవారు సభకు చెప్పుతూ, మరి వారలకింకొక పని పెట్టుతున్నారు:

15.కం॥ ఆసాంతము యీ గ్రంథము ప్రాస యతుల్ శబ్ద గణము
భావముయుక్తుల్ జూచి సరిపడనా చోటును యీ సభలో పెద్దలెల్లా
యిదిదిద్దవలెనూ దిద్దియిదే నా మది కద్దవలెనో మీ సాటివారికి
వ్యాసటాలేదుంటే నా సాటి వారి బ్రత్కే సాటిగాకుండు నిది దిద్ధవలెనూ
దిద్ది ఇదే నా మది కద్దవలెనూ॥ 15

భావార్థము: "ఆసాంతము ఈ గ్రంథము"- మొదుటనుండి - తుదివరకు చూడండి, ఎక్కడైతే - యతిప్రాసలు,శబ్ద, గణము, భావము, యుక్తులు - ఈ లక్షణాలు ఎక్కడైనా సరిలేకుంటే, దాన్ని సరిచేయుండి. **"ఈసభలో పెద్దలెల్లా ఇది దిద్దవలెనూ దిద్ది ఇదే నా మది కద్దవలెనో"**-ఈ సిద్ధంతాము చెడకుండ, ఇది నా మదికి, అతికేలా చేయుండి.

మీలాంటి పెద్దలకు అలసట వుండదు. మీరు అలసట పడితే - **"నా సాటి వారి బ్రత్కే సాటిగాకుండు"**-కాబట్టి, మీరు దీన్ని చక్కగా పరిశీలించి, ఈ గ్రంథానికి మీరు జీవధారపోసి, దీన్ని గొప్పగా చేయుమని జెప్పి, ఆ సభలో వుండేటివంటి కవులను ప్రార్థిస్తున్నాడు. ఇక తప్పొప్పులు ఎరుగని వారు సభలో చాల మంది, లేనిపోని తప్పులన్నీ వెదకి తిరస్కారము చేయుదురు. అట్లు తిరస్కరించువారికి దిక్కారము చేయాలి. కవులను ప్రోత్సాహించాలి, కవులను వేడుకున్నాక . అలానే:

16.కం॥ తప్పొప్పులు రెంట్నరుగని తప్పు తనుందుండి దీన్ని తప్పని కూసే తప్పుడు నరునకు జెప్పెద చప్పుడు చాలించు మనుచు సభ వారు వినగా సరే సరేనాని సభవారిట్లనగా చెప్పిన వినకుంటె తప్పు వానిదే సుమ్మీ తప్పు గలిగన వెనుక గొప్పవాడెట్లౌను సభ వారు వినగా సరే సరేనాని సభవారిట్లనగా॥ 16

భావార్థము: "**తప్పొప్పులు రెంట్నరుగని తప్పు తనుందుండి దీన్ని తప్పని కూశే తప్పుడు నరునకు జెప్పెద చప్పుడు చాలించు**" నీ మాటలన్ని చెప్పి, నేను చెప్పుతున్నానంటే, దిక్కారముగా మాట్లాడుతున్నాను. నీకు పరిపూర్ణ బోధ తెలియదు; పరిపూర్ణ సూచన తెలియదు; వేదశాస్త్ర పురాణాలను నమ్మి, ఈ నిజ బోధను తప్పని కూయు గుణము వుండకూడదు.

దీన్ని అర్థము జేసుకొను శక్తి వున్నప్పుడే, దీంట్లో తప్పులు చూడాలి గాని, తప్పు–ఒప్పు రెంట్ని తెలియని వాడు – దీన్ని తప్పని కూతవేసిన, నేనెట్లు ఒప్పుకుంటాను. కాబట్టి, అలాంటివానికి, నేను ఖచ్చితముగా–చెప్పుడు చాలించమని చెప్పుతున్నాను. సరే సరేనని, సభవారు ఒప్పుకొనేటట్లు చెప్పుతాను.

అలా చెప్పినా –వినకుండ వాడు వాదిస్తే తప్పు వానిదే సుమ్మీ అలా, తప్పులు అడిగిన వెనుక – వాడు గొప్పవాడు కాలేడు. ఇలా–ఇన్ని రకాల మనస్తత్వాలు వుండేటివంటి సభలో ఆయన ప్రోత్సాహిస్తూ–అందరినీ సమన్వయము చేసుకుంటూ చెప్పుతూ వస్తున్నాడు.

17.కం॥ ఇలుజొచ్చి గ్రామ సింహాము కలదొంతల గూల్చు నింటి గరిత లొరుగు దొంతులు చక్కజేతురట్లనె యిల సుకవిజనోక్తి తప్పులెంచూ దుర్జనుడూ తప్పొప్పుగావించు సజ్జనుడూ తులలేని బుద్ధిమంతులు సర్వజ్ఞులు మీరు తెలుసూ నా తలపునే దెలెసేదేమిక తప్పులెంచూ దుర్జనుడూ తప్పొప్పుగావించు సజ్జనుడూ॥ 17

భావార్థము: ఇక– ఇంకొక్క ఉపమానము చెప్పుతున్నాడు. ఇంటి లోకి వచ్చి గ్రామ సింహము – అంటే కుక్కలు–దొంతి కుండలన్ని పాడు చేసి పోతావి. ఇంటి ఆడ మనిషి – ఆ దొంతి కుండలను చక్క చేసుకుంటుంది. అలానే **"యిల సుకవిజనోక్తి"**– అనేటి వంటియొక్క దొంతి కుండలును–ఈ దుష్టులైనటువంటి వారు పాడుచేస్తారు. సజ్జనులైనటువంటి వారు దాన్ని చక్కపడుతారు.

ఇవన్నీ, విషయాలు గ్రహించినటువంటి **"తులలేని బుద్ధి మంతులు"**– తుల అంటే–సమానము లేని గొప్పవారైనటువంటి మీకు – ఈ ధర్మాలన్నీ తెలుసు– నే తెలిపేదేమిక. ఈ విధముగా– తప్పులెంచుతాడు దుర్జనుడు– తప్పు ఒప్పుగా చేస్తాడు –సజ్జనుడు. ఈ దుర్జనులు – సజ్జనులుగా వుండేటివంటివారు – ఈ కవిత్వాన్ని; ఈ గ్రంథ సారాన్నివాడు కుక్కలాగ చేస్తే – వీడు మల్లా – ఇంటి గరితిలాగ చక్కపెడుతాడు అని చెప్పుతున్నాడు– అంటే:

18.కం॥ తనగొప్పసెంచరేమో జనులని తలపోసిసాధు జనకృతక వితల్ వినడి తరులు వినగోరిన వినకనరాదనుచు మనసు విరచూ దుర్జనుడూ వినివినిపించుపేడ్కా సజ్జనుడూ కనవొచ్చె ముంజేతి కంకాణులకు పేరు ఘన నిల్పుటాద్దాముగావాలెనా మనసు విరచూ దుర్జనుడూ వినివినిపించు పేడ్కా సజ్జనుడూ॥ 18

భావార్థము: తనగొప్పసెంచరేమో అని– పొగడరేమో అని చెప్పి సాధు జన కృతకవితలు–పెద్దలు చేసిన మంచి కవిత్వాన్ని వాడు వినడు ఎవరైనా వినాలనేటివంటి ఆసక్తి వుంటే– వార్ని వినవద్దు– అని చెప్పి– వార్ని మనస్సును విరుచుతాడు వీడు. అటువంటియొక్క లక్షణము – వానికి వుంటుంది.

మరి, **"పేడ్కా సజ్జనుడూ"** – మరి విని వినిపించి–దాన్ని బాగదృఢము చేస్తాడు సజ్జనుడు. వీనియొక్క లక్షణము ఏ

విధముగావుంటుంది అంటే-ముంజేతికంకణము చూసేవానికి -వేరే అద్దము అవసరము లేనట్లు - **"కనవొచ్చె ముంజేతికంకాణాలకు వేరే - ఘన నిల్వుటద్దముగావాలెనా"**-కాబట్టి, అటువంటియొక్క లక్షణాలు అవసరము లేనట్లుగా - మీకు ఇవన్నీ తెలుసు- ఈ కన వచ్చే ముంజేతి కంకణములాగనే - ఈ దుర్జనుడు కనబడతాడు- అనిచెప్పి-చెప్పుతున్నాడు.

సరే, ఈ రకముగా- కవులను; జ్ఞానులను; భక్తులను; విచారపరులును;అందరినీ కూడ, ఆయన సమజాయిస్తూ-అందరికీ విన్నపము జేసుకుంటూ - తన సభా విజ్ఞాపనను -సమీపానికి తెచ్చాడు- ఇక, దీంట్లో ఒక్క ముఖ్యమైనటువంటి లక్షణాలిని విషయాలిని - ఈ క్రింద రెండు కందార్థములలో చెప్పుతూ వున్నాడు:

19.కం॥ ఆగామి కథయెట్లన బాగుగా వివరింతు చెవుల పండువు
గాగన్ ఆగమ నిగమోపనిషత్సాగర మథితార్థమావల సాంగోపాంగము
గాన్ దయతో వినుడీ సాంగోపాంగముగాన్ ప్రాగార్థ చరమార్థ
యోగాములకును సంయోగాము గావించి నే గుర్తెరిగినదంత సాంగో
పాంగముగాన్ దయతో వినుడీ సాంగోపాంగముగాన్॥ 19

భావార్థము: "ఆగామి కథయెట్లన". నేను ఇప్పుడు చెప్పబోయే కథ ఎట్లనగా **"బాగుగా వివరింతు చెవుల పండువుగాగన్"**-నీకు వినేది ఎంత ఆసక్తిగా ఉంటున్నదో -అంత ఆనందాన్ని ఇస్తుంది. చెవుల పండుగులాగ కనబడతున్నది.

ఇది. ఎందుకు, అంటే, **"ఆగమ నిగమోపనిషత్సాగర మథితార్థమావల"**- ఆగమములు; నిగమములు; ఉపనిషత్తులు అనునట్టివి.

"ఆగమ శాస్త్రములు"అంటే సహజముగా – సనాతనమునుంటి వచ్చే ధర్మాలు; ఆచరణ ; గుడులు; ధ్వజస్తంభాలు; ఊరు దిగ్బంధన ; మొదలైనటువంటి ఆగమ శాస్త్రాలు.

"నిగమములు"–అంటే , ఋగ్యజుర్అధర్వణాది వేదములు

"ఉపనిషత్తులు"– అంటే, 1180 ఉపనిషత్తులు.

ఇవన్ని సాగరముగా ; ఒక్క సముద్రముగా చేసి–చిలుకితే – తేలిన సారము – **"నేను బ్రహ్మము"**అని ; నేనే సర్వాధిష్ఠానమును అని తెలుసుకుంటాడు. ఈ తెలుసుకొన్నటివంటిదే ఆత్మ బోధ, ఇదే చేతన బోధ ఇక దీనికి అవతలది– **"ఆగమ నిగమోపనిషత్సాగర మధితార్థమావల"** ఆ ఒక్క బోధను నేను సాంగోపాంగముగా వినిపిస్తాను. దయుతో వినుడీ సాంగోపాంగముగా ఎప్పుడైనాగాని, బోధ మొదలు పెట్టి–చివరవరకూ వింటేనే–అది క్రమము జరుపుతున్నది. కాని, అక్కడ కొంచము–ఇక్కడ కొంచము వింటే\చెప్పితే అది తెలిసేది కాదు.

ఇక– **"ప్రాగార్థ చరమార్థ యెూగాములకును సంయోగాము – గావించి నే గుర్తెరిగినదంత"**– ప్రాగార్థము–చరమార్థము అనేటివంటిది– రెండు పద్ధతులు మనకు – ఈ శరీరములో వుండును.

"ప్రాగార్థము"–అంటే–సృష్టికి పూర్వము వున్నటివంటి ఆత్మ తత్వము.

"చరమార్థము" అంటే –ప్రకృతి శరీరము.

ఇప్పుడు మన అనుభవములో వుండేటివంటిది. ప్రాగార్థము అంటే మొదుట అనుభవించినదంతా శరీరము; చిట్ట చివరిగా అనుభవించినదంతా ఆత్మ కాని, ఈ ప్రాగార్థమైనటువంటి– శరీరము; ఈ చరమార్థమైనటువంటి ఆత్మ– ఈ రెంటికీ సంయోగముగావించి చెప్పే బోధ– ఈ పరిపూర్ణ బోధ. ఈ రెంటినీ వేరు జేసి – శరీరము **"మాయ"**– **"నేను"** సత్యము అనేటువంటిది, ఆత్మ బోధ.

కాబట్టి, **"ప్రాగార్థ చరమార్థ యోగాములకును సంయోగాము - గావించి నే గుర్తెరిగినదంత"**- నేను ఎట్లైతే గుర్తెరిగినానో -అదంతా కూడ సాంగోపాంగముగా వినిపిస్తాను. **"దయతో వినుడీ సాంగో పాంగముగా"**- అందువలన, ఈ బోధను చాల నిర్మలమైన దృష్టితో నిష్పక్షపాతమైన దృష్టితో - విన్నప్పుడే ఈ బోధ యొక్క గొప్పతనము తెలుస్తున్నది. అందువలన, ప్రాగార్థ-చరమార్థముల ఒక్క పద్ధతిని చెప్పుతాను- అని చెప్పి; ఎందుకు అంటే, దీన్ని విడదీసి-చెప్పినంతవరకూ – అన్ని భ్రమలు మిగులుతావి- ఆత్మను విడదీసి -శరీరమును విడదీసి చెప్పితే – ఆత్మకు లోకాంతర గమనాలు; పుణ్య -పాప గమనాలు; జనన-మరణాల గమనాలు- ఆత్మయందున ఆపాదింప పడుతావి.

శరీరమేమో మరి జన్మకు వస్తాది అని- ఏ మతస్తుడు చెప్పుడు గాని; **"ఆత్మ"** మాత్రము జనన- మరణాలను ఎత్తుకుంటూ వస్తావి అని చెప్పుతారు. కాని, ప్రాగార్థ-చరమార్థములను సంయోగము జేసి; ఒక్కటిగా జేసి-రెండు ఒక్క సారే పోతావి నాయన! అనేటివంటి భావము చెప్పితే- ఇక, వానికి ఏ భ్రమలు; ఏ భ్రాంతులు పుట్టవు. అందువలన, ఆ రకముగా చెప్పుతాను అంటాడు ఈయన.

20.కం|| మోదమున బ్రొద్దు పోకకు వాది ప్రతివాదులగుచు వరగురు శిష్యుల్ వాదించిరనుచు నొక సంవాదము గల్పస్తిక లగా వదలకా వినుడీ మొదటినుండి తుదపెళ్ళాగనుడీ వేదాంతార్థ తీత వేత్తాలు మిరిందు యేదేదినవరించుడిదె నా విజ్ఞాపాన వదలకా వినుడీ మొదటినుంచి తుదపెళ్ళా గనుడీ|| 20

భావార్థము: నాయనా **"వేదాంతార్థాతీత"** – అతీతమైనటువంటి తత్వమును తెలిసినటువంటి వారు మీరు. నేను మోదమున ప్రొద్దు పోవాలి- వేదంతులకు మోదమంటే ఏమి పరమార్థమును విచారిస్తూ – పరమార్థ ఆనందమును అనుభవించడమే వారులకు గొప్ప సంగతి.

అందువలన, మోదమున ప్రద్దు పోయేకి- సంతోషముగా కాలము గడిసి పోయే దానికి- వాది ప్రతివాదులు-అంటే, గురుశిష్యావుభయముగా -వాదించేవారు- ప్రతివాదము చేసేటివంటి వారిని కల్పించి-ఒక కథగ జేసినాను నేను.

"కల్పిస్తి- కలగా వదలకా వినుడీ మొదటినుంచి తుదవెళ్ళా గనుడీ " అందువల్ల , " వేదాంతార్థాతీతా వేత్తాలు మీరు - ఇందు యేదేది సవరించుడిదే నా విజ్ఞాపన". నాయనా! మీరు సర్వమూ తెలిసినటువంటివారు మీరు యేదేది సవరించాలునో దాన్ని చక్కగా సవరించమని నేను విజ్ఞాపన చేస్తూ వున్నాను అని అంటాడు.

ఇది సభా విజ్ఞాపనలో -ఆయన, కథా ప్రారంభానికి మూలమైనటువంటి సూక్తులను - ఈ కందార్థములో చెప్పి- గురుశిష్యన్యాయముగా చెస్తాడు. కందార్థమును ముందుకు, చెప్పుతున్నాడు ఈయన.

21.కం॥ కొంచములో సరిపుచ్చక పెంచితివి గ్రంథమనుచు
పెద్దలుగకన్ మించిన వేడ్కతోవినుడీ పెంచిన యర్థంబు నే
దెల్పెద లోకులెల్లా అర్థము దెలశి మదినుల్లా సిల్లా పెంచీతిపెంచీతి
గొంచాము పెడలూపు వుంచుండేనదిలోతంచెంచీ నా మదిని
నే దెల్పెద లోకులెల్లా అర్థము దెలశి మదినుల్లా సిల్లా॥ 21

భావార్థము: ఇక-చూడండి, 292 కందార్థములు వ్రాసినందుకు, నీవింత పెద్ద గ్రంథమును ఏమిటికి చేసినావురాయని పెద్దలు- నా మిద కోపము పడవద్దండి; అలగొద్దండి- మరి 32000 శ్లోకాలు వ్రాసిన యోగవాశిష్టమును సముద్రములాగ పెంచిన కూడ ఈ మాట అనలేక పోయారు.

ఇక 700 ఏడువందల శ్లోకాలుండు భగవద్గీత, ఇలా అనేక శ్లోకాలతో వుండు ఏన్నో గ్రంథాలు-సంక్షిప్తముగా చెప్పుతున్నామన్నారు

కాని, సంపూర్ణముగా చెప్పుతున్నామని అనలేక పోయినారు. ఇప్పుడు, ఈయన కేవలము 292 కందార్థాలకే – పెద్దలు అలుగొద్దండి స్వామి! కోపము చేసుకోవద్దండి స్వామి! కొంచములో సరిపుచ్చక ఇంతగా ఏమిటికి పెంచినారని చాల మంది అడుగుతారు. ఎందుకంటే, పరిపూర్ణ బోధలో, బోధ పెరగదు భావము స్థిరముగా వుంటున్నది. కాబట్టి, అప్పుటకి అప్పుడు నిర్మలడ్డైతాడు.

కనుక, దీనికి ఇంత బోధ పెంచె అవసరము లేదు. కొంచములో **"పెద్దలుగగన్ – మించిన పేడ్కతో వినుడీ– మించిన పేడ్క కలిగినటువంటివారై వినండి"**–పెంచిన అర్థమును నేను తెలుపుతానయ్యా ! ఇది తెలిసి లోకులు సంతసిల్లాలి–ఆనంద పడాలి. **ఎందుకంటే " పెంచీతి పెంచీతి గొంచాము పెడాలూపు వుంచుండేనది లోతంచెంచీ నా మదిని".** కొంచము పెడెల్పు వుండే నది లోతు కూడ వుంటున్నది కదా!

ఆ రకముగానే, ఈ మాత్రము పెంచినానంటే, దాని లోతు కూడ మీరు గమనించగలరని చెప్పి, నేను చేసినానంటూ, సభా విజ్ఞాపనలో అనేక ఉపమాన ఉపమేయములను నొసగుతూ దుర్జనులను; సజ్జనులను; విద్యావంతులను; సర్వులను కూడ, ఆయన వేడుకుంటూ, వేదాంతర్థాతీతవేత్తలు మీరు అని చెప్పి, వాళ్ళను పొగడి మరి ఇక్కడనుండి, ఈ పరిపూర్ణ బోధ సాంగోపాంగముగా చెప్పే దానికి ఉపక్రమిస్తున్నాడు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే సభావిజ్ఞాపనన్నామ ప్రథమోధ్యాయః"

" సమాప్తి"

"ఇది సభా విజ్ఞాపనకావడంవల్ల అన్నీ భావాలు సహజముగా కూడివచ్చినది. మరి, ఇక సాంప్రాదాయ ప్రబోధమైన బోధ క్రమము, ఇందు **"గురుశిష్యాన్యోన్యదర్శనం"**–గురు–శిష్యులిద్దరూ కూడ–ఏకదర్శనము చేయువారు. అన్య దర్శనము ఎవరికీ వుండ కూడదు. గురువు మీద ఏకాగ్రత దృష్టి శిష్యునికి వుండాలి; శిష్యుని యొక్క మనోనిశ్చితను కోరి–ప్రభోధ చేసేటివంటి లక్షణము గురువుకు వుండాలి.

ఈ విధముగా వీరి భావము అన్యము కాకుండ–అనన్యముగా వుండే పద్ధతిలో – **"గురుశిష్యాన్యోన్యదర్శనం"**–అని ఈయన రెండవ అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాడు. ఇక్కడనుండి, మహత్తరమైనటువంటి సాంప్రదాయ ప్రబోధ క్రమాన్నందరూ కూడ చక్కగా ఆలకించాలని కోరుకుంటూ– **"గురుశిష్యాన్యోన్యదర్శనం"** గురించి ప్రారంభిస్తున్నాడు."

2. గురుశిష్యాన్యోన్యదర్శనం –10

22.కం|| సాధన సంపత్తియుగల సాధకుడొక నరుడు
ఘోర సంసారమునన్ బాధ పడలేక తన పుణ్యోదయమున
గురుని
గాంచి యురుతరభక్తిన్ శరణని మ్రొక్కి మరి మారి యుక్తిన్ బోధా
చేయుము పుణ్యపురుషా మాబోంట్లాకు సాధించ దగు ముఖ్య
సాధనాని
వల్కె నురుతర భక్తిన్ శరణని మ్రొక్కి మరి మరి యుక్తిన్ ||1

భావార్థము: "సాధన సంపత్తియుగల సాధకుడొక నరుడు ఘోర సంసారమునన్ బాధ పడలేక"– ఇక "సాధన సంపత్తి" అంటే, ఎటువంటిది? మనకు ఆత్మ బోధలో ప్రవేశించే వానికి– "నిత్యానిత్యవస్తు వివేకము"; "ఇహమూత్రార్థ ఫలభోగ విరాగము "; "శమాది శట్క సంపత్తి"; "ముముక్షత్వము"– అను "సాధన చతుష్టయ సంపత్తి" కలిగి; శ్రోత్రీయ బ్రహ్మ నిష్ఠుడైన సద్గురువును ఆశ్రయించి; ఆయన ప్రబోధను చక్కగా విని, "బ్రహ్మాస్థితిని" పొందు లక్షణము దీనికున్నది.

ఈ "సాధన సంపత్తి" –పరిపూర్ణ బోధ దగ్గరికి వచ్చినప్పుడు, ఈ సాధన సంపత్తి ఎటువంటిది? అంటే, వీడు వేదశాస్త్ర పురాణములను; సర్వమునూ గుర్తెరిగి, ఆ సాధనతో సంపాదించిన సంపదను తీసుకుని, గురువుగారి దగ్గరికి వస్తాడు. ఇక్కడ, ఈ సాధన–సంపత్తికి ఎక్కువ విలువవున్నది.

ఇక్కడున్న విలువను చక్కగా అర్థము చేసుకుంటే, నీవు సాధన చేసి సంపాదించిన సంపదను ఏమని అడిగిన ఆయన చెప్పుతాడు–

నాయన! తారకమనస్కాది యోగములను జేసినాను, ఆత్మ తత్వము నేను అని తెలుసుకున్నాను. ఋగ్వేదము పఠించినాను. **"ప్రజ్ఞానం బ్రహ్మ"** మని తెలుసుకున్నాను.

యజుర్వేదమును పఠించినాను.**"అహం బ్రహ్మాస్మి"-"నేను"** అని తెలుసుకున్నాను;సామవేదమును శ్రవణము జేసినాను. **"తత్వమసి"వాక్యాన్ని "నేను"** అని తెలుసుకున్నాను; అథర్వణవేదాన్ని పఠించినాను. **"అయమాత్మ బ్రహ్మమని"** తెలుసుకో గలిగినాను. ఉపనిషత్తులను చదువినాను. పంచకోశ విలక్షణముగా, నేనెట్లున్నానో, గ్రహించినాను. తర్వాత ప్రణవ పాద చతుష్టయమైన నాలుగు పాదాలతో వుండు, బ్రహ్మ తత్వాన్ని విచారించినాను. మండూక్యోపనిషత్తులో వున్న ధర్మాలను నేను తెలుసుకున్నాను. అట్లనే, అనేకమైన ఉపనిషత్తులను చదివి పంచ కోశాలకు విలక్షణముగా, సప్తధాతువులకు విలక్షణముగా; ఈ ప్రకృతికి విలక్షణముగా వున్నానని తెలుసుకుని వున్నాను.

మరి, **"నేనే"-"అహం బ్రహ్మాస్మి"**అని: **"నేనే"-"ఆత్మ స్వరూపాన్ని"**అని ఈ సమస్తమైనటువంటి, వేదశాస్త్ర పురాణాతీహాసములన్నీ గ్రహించి, ఆ సంపదను తీసుకుని, మీ దగ్గరికి వచ్చినానయ్యా! అని, ఈ సంపదంతా కూడ, **"అహం పదార్థము"** రహితము చేయకుండ, **"అహం పదార్థానికి"**-సృష్టినంతా ఆపాదించుకుని, దానియందు వున్న తత్వము నాది, అక్కడ నాకు ఘోర సంసారము కనిపించినప్పుడు, నేను **"జీవుడను"** అయ్యి వున్నప్పుడు, ఒక్క శరీర బాధే తెలిసేది.

నేను **"ఆత్మను"** అనిన తర్వాత, జీవేశ్వరుల రూపమే కాకుండ, సర్వసంపదలను నేనే అనుభవిస్తున్నాను, అనే లక్షణము తెలుసుకున్న తర్వాత, ఇక్కడ నాకు, ఈ ఘోర సంసారము అనే బాధ తప్పలేదు. కాబట్టి, ఈ ఘోర సంసార బాధ తప్పించు మహాత్ములు మీరని, మీ సన్నిధానానికి వచ్చినాను. కాబట్టి, ఈ ఒక్క ఘోర సంసార

బాధ,తప్పించుకొనుటకు ఏదైనా ముఖ్య సాధనున్న నాకు చెప్పండి. వేదాలు-పురాణాలన్ని తెలుసును, కాని, ఈ ఘోర సంసారాన్ని తప్పించుకొను విధానము తెలియలేదు. కాబట్టి, ఆయన, ఇప్పుడు, ఈ ఘోర సంసార బాధను తప్పించుకోవాలంటే, ఏ సాధన చేయాలని, ఆయన చేసిన సాధనలకు అలవాటుపడినవాడు కనుక- మళ్ళీ ఇక్కడికి వచ్చిన తర్వాత-ఇక్కడ కూడ ఏదైనా ఒక్క సాధనుంటుంది అనే భ్రాంతిచేత ఆయన అడుగుతున్నాడు.

"శరణని మ్రొక్కి మరి మరి యుక్తిన్ బోధా చేయుము పుణ్యపురుష"- గురువుకు పుణ్యపురుష అనే పద ప్రయోగము కెందుకు సూచింపబడియున్నదంటే, వేదంతములో **"పుణ్యము"** అంటే –అది చివరి మెట్టు. ఆ **"పుణ్యము"** తో వాడు పొందనది, ఇంకేమి వుండదు. వాడు పొందేటివంటి మోక్షము వాడు పొందే జన్మ-రహితమంతకూడ, ఈ **"పుణ్యము"** మీదనే ఆధారపడివున్నది.

శిష్యునికి తన పుణ్యోదయమై, గురువు దగ్గరికి వచ్చినాడు. అందువల్ల,ఈ ప్రబోధ చేయు మహానుభావున్ని కూడ,పుణ్యపురుష అని సంబోధిస్తూ, ఈ ఘోర సంసార బాధ దాటేదానికి తగిన సాధనను చెప్పుమని శిష్యుడు గురువు దర్శనమైన వెంటనే ప్రార్థేయపడుతున్నాడు. అన్ని ధర్మములు తెలసినవానికి ఇక సాధనలు వద్దని చెప్పి పరిపూర్ణబోధను గూర్చి చెప్పుతున్నాడు.

23.కం|| శరణాగతుడగు శిష్యుని కరుణామృత దృష్టిచాతగని
మోదము ముప్పిరి గొనమృదు వాక్యములను పరమదయాళుండు
గురుడు భక్తావినుమనెనూ సంశయమిక బాధింపదనెనూ పరిపూర్ణ
మొకటి లె నెరుకానెదొకటుండు పరిపూర్ణమెరు కాల నెరిగీ యెరుక
నుమాను భక్తావినుమనెనూ సంశయమిక బాధింపదనెనూ|| 23

భావార్థము: "శరణాగతుడగు శిష్యుని కరుణామృత దృష్టిచాత గని"– గురువుగారి దృష్టి ఎట్లుందంటే, ఆయన కరుణ, అమృతతత్వాన్ని ప్రసాదించేదిగా వుంటుంది శిష్యునికి. కాబట్టి, ఆయన కరుణామృత దృష్టిచేతగాని – ఆయన మోదము – ఆనందము ముప్పిరిగొని–అంటే మనసా; వాచా; కర్మణా; త్రికరణములు ఏకమై, వీడు ఈ బోధకు అధికారి అని భావించి, మృదు వాక్యములతో పలుకుతున్నాడు. **"పరమదయాళుండు గురుడు భక్తావినుమసెనూ సంశయమిక బాధింపదసెనూ "**– నీవు నిజ గురు సన్నిధానానికి వచ్చినావు. కాబట్టి, ఇక సంశయము, నిన్ను ఏ మాత్రము బాధించదు.

పరిపూర్ణమొకటి; లేని యెరుక అనేది ఒకటి; పరిపూర్ణ మెరుకాలనెరిగీ యెరుకను మానేది ఒకటి; ఇది ఈ బోధలో విమర్శించతగినది; తెలుసుకోదగినటువంటి విషయము. మనము చర్చించే అంశములో మూడే వస్తువులు మిగిలియున్నవి.

అవి:

1. **పరిపూర్ణము**
2. **లేనియెరుక**
3. **పరిపూర్ణ మెరుకాల నెరిగి యెరుకను మానేది.**

ఈ మూడు లక్షణములను సక్రమముగా తెలుసుకుంటే నిన్ను ఏ బాధలు బాధింపవు.

మరి, ఇంత చక్కగా, ఇన్ని కష్టాలు బడి అష్టాంగ యోగాలు జేసి, హఠయోగ రాజయోగాలు జేసి; సాంఖ్య తారక అమనస్క రాజయోగాలు జేసి; అనేక వేదశాస్త్రపురాణేతిహాసములన్నియు చదివి వచ్చినవానికి, వాన్నింక కష్టపెట్టడము ఇష్టములేక,గురువుగారు, ఈ బోధలో కష్టాలనేవి వుండదురా. ఇదిగో,ఈ నిజ స్థితిని తెలియుమని అభయమిస్తూ– సంశయము ఇక బాధించదు అని తెలియజేస్తూ.

24.కం॥ యే సాధన నీ కెందుకు వీసానికి పనికి రాదువినుమా యయ్యా నేసాధులచేవిన్నది యేసాధన లేని బోధ నెరిగింతు పోకూ సాధనలందు మరిగీతెరాకూ యసాధనల జోలియే నొల్లనని నీవు బాసాజెశితివేని పరిపూర్ణ బోధనే నెరిగింతుపోకూ సాధనలందు మరిగీ తెరాకూ॥ 3

భావార్థము: అని చెప్పుతున్నాడు కృష్ణప్రభువులు **"యే సాధన నీ కెందుకు"**– చూడండి, సాధనలు ఎంతవరకూ చేయాలన్నప్పుడు– **"నీవు"** ఎవరో అని నీవు తెలియనప్పుడు– **"నేను"** జీవుడును, నాకు కోరికలున్నావి అని నీకు బాధపెట్టినప్పుడు, ఈ కోరికల బాధ తట్టుకోలేక, నీవు అనేక సాధనలు జేస్తావు. అనేకమైన విషయాలను సంగ్రహించాలని చూస్తావు.

కాబట్టి, ఇక్కడ అదేమి లేదు నాయన ! సకల సాధనలు జేసి, పొందదగిన వస్తువు నీవే అయ్యి, ఆ వస్తువు **"నేనే"**– అనే నిశ్చయముతో, నీవు వచ్చినావు. కాబట్టి, ఇక **"నిన్ను"** దెలుసుకొనేకి, ఏ సాధన అక్కర లేదు. పరిపూర్ణమైన పర–బయలు గురుకరుణతో తెలుసుకోతగినదే, కాని అది కూడా నీవు సాధన జేసి– తెలుసుకొనడానికి వీలు కానటువంటిది.

కాబట్టి, పరిపూర్ణ బోధనుగాని; యెరుక బోధనుగాని; రెండూ– సాధన లేకుండ తెలుసుకోతగినటువంటివే, కాని సాధనతో కాదు– సాధనలన్ని– ఇంద్రియాల నిగ్రహము; మనోనిగ్రహముకేకాని; ఆత్మ వస్తువును పొందినాక, ఈ సాధనలు ఏమీ పనికిరావని చెప్పి, నీవట్లు ఏద్దైనా తిరిగి సాధనలు, నేను చేస్తాను అనే బుద్ధి నీకున్న నా దగ్గరికి రావద్దని చెప్పుతున్నాడు. ఎందుకంటే, నీ బుద్ధి ఒక దారిలో– నేను చెప్పే బోధ ఒక దారిలోపోతే, అది ఎప్పటికి కూడ కలువదు.

కాబట్టి, ఈ సాధనలను నీవు చేయునని, యే సాధనల నొల్లనని, నీవు బాస/ప్రతిజ్ఞ చేసిన,నేను పరిపూర్ణ బోధ చెప్పుతానని, శిష్యునికింత అభయమిస్తాడు, ఇచ్చిన తరువాత, వాడు తిరిగి సాధనలకు ఎందుకు పోతాడు? గురువు సాధన లేకానే, పరమార్థాన్ని కరతలామలకముగా చెప్పుతానని అభయము ఇచ్చిన తర్వాతవాడు ఇక సాధనకు పోక గురువు చెప్పినటువంటి తత్వాన్ని ప్రశ్న జేస్తున్నాడు.

25.కం॥ గురువరా పరిపూర్ణంబున
సెరుకననివిరెండుయెట్టి
యెరుకోద్భవమెందెరుకజన చోటుయెయ్యది యెరుకనుసే
సెట్లువిడిచే దెరిగించుమనెనూ అట్లైనగురుడెరిగింతుననెనూ
చరణా
ధూళిని రెండు కరమూలగిన తన శిరమూనధరియించి శరణాని
యా శిష్యుడెరిగించు మనెనూ అట్లనెగురు డెరిగింతు ననెనూ॥ 4

భావార్థము: గురువరా ! పరిపూర్ణంబన, యెరుకన, ఇవి రెండు ఎట్టివి? యెరుకోద్భవము ఎందు యెరుక జనుచోటు యెయ్యేది? యెరుకను నేను ఎట్ల విడచేది యెరిగించుమనెను. అలాగే, గురుడు యెరిగించినను, **"చరణా ధూళిని రెండు కరమూలగిన తన శిరమూనధరియించి"**–శరణాని–ఆ శిష్యుడు యెరిగించమనెను.

"చరణా ధూళిని రెండు కరమూలగిన తన శిరమూనధరియించి శరణానియాశిష్య డెరిగించుమనెనూ అట్లనగురు డెరిగింతు ననెనూ"అంటాడు.అందువలన, ఈ మూడు ప్రశ్నలు అడిగినాడు. కనుకనే–ఇక, ఈయన దీన్ని గురించి చెప్పబోతున్నాడు. ఆ చరణధూళిని తన శిరమున ధరియించి–భయభక్తి వినయ విధేయాలతో, ప్రశ్నించినటువంటి ప్రశ్నకు, గురుడట్లే చెప్పుతానని ప్రతిజ్ఞా పూర్వకముగా చెప్పుతున్నాడు ఈయన. అయ్యా!

26.కం॥ మొదలచలము సెరిగించెద విదితముగా లేని
యెరుక వివరింతువయిన్ తుదకెరుకనువిడిపించెద మదిలోనా
మాట నమ్మి మరివింటివేని చంచల బుద్ధి మానుంటివేనీ పదుగూరు
నిను జూచి భళిశాబాసీత్రోవ కెదురూ లేదసెటట్టు యిదుగో నే జేసెద
మరివింటివేని చంచల బుద్ధి మానుంటివేని॥ 26

భావార్థము: ఇక గురువుగారు ప్రతిజ్ఞ ఎట్లుంది చూడండి. **"మొదలచలము సెరిగించెద – విదితముగా లేని యెరుక వివరింతు వయిన్ – తుదకెరుకను విడిపించేద"**– ఈయన మూడు ప్రశ్నలికే సమాధానము చెప్పుతున్నాను అంటున్నాడు. మరి శిష్యుడు అడిగినటువంటి దానిని. ఐదు ప్రశ్నలుగా మనకు తెలియబడతున్నది. **"గురువరా ! పరిపూర్ణంబన, యెరుకన, ఇవి రెండు యెట్టివి ? యెరుకోద్భవము ఎందు? యెరుక జను చోటు యెయ్యేది? యెరుకను నేను ఎలా విడచేది?"** ఈ ఐదు ప్రశ్నలు శిష్యుడు అడిగినాడు.

కాని, ఈ ఐదు పశ్నల సారాంశము మూడు ప్రశ్నలె గనుక, గురువుగారు, ఆ మూడు నేను ఖచ్చితముగా చెప్పుతాను నాయన ! సృష్టికి పూర్వము, మొట్టమొదట వున్నటివంటి–పరిపూర్ణాన్ని చెప్పుతాను: దాని లోపల తోచినటువంటి యెరుకోద్భవము ఎట్లో చెప్పుతాను మరి యెరుక లక్షణాలని చెప్పుతాను. యెరుకను విడుపించేటివంటి లక్షణాన్ని చెప్పుతానని చెప్పి,ఈయన.

"పదుగూరు నిను జూచి – భళి శాబాసీ త్రోవకెదురూ లేదసెటట్టు – ఇదిగో నే జేసెద"–ఈ బోధను నీవు సక్రమముగా విని, దీన్ని అనుష్ఠాన పద్ధతిగా చేసినావంటే– ఈ లోకములో వుండే– పెద్దలు, మహాత్ములు అందరూ కూడ నిన్ను జూచి, భళి శభాశ్ నాయన! ఈ త్రోవ. ఏ రకముగా, ఇన్ని త్రోవలు ప్రపంచములో వుండగా ! ఇన్ని భ్రాంతులు మానువులను ముంచి లేపుతున్నా కూడ, వాటినన్నిటినీ విడచి పెట్టి \ వదలిపెట్టి, ఈ ఒక్క మార్గానికి వచ్చినావంటే, ఇది చాల గొప్ప విషయము.

కనుక, నీకు ఈ పదిమంది జూచి, నిన్ను మెచ్చుకొనేలా చేస్తానని గురువుగారంటున్నారన్న మాట. వెంటనే, శిష్యునికి ఆనందము పొంగి–గురువుగారిని చక్కనైనటువంటి పదజాలముతో పొగుడుతాడు:

27.కం॥ మీరంతవారు గనుకనే చేరితి మి పాదసేవ సిద్ధించుటకై
యెరింతవారు జగమున లేరని నా మదికి దోచే లెస్సగా వినుడీ
ఆజ్ఞకు మీర లేదు కనుగొనుడీ యే రీతి వినుమంటే నా రీతి వినియేద
మీరానతివ్వండితోరామా ఈ బోధ లెస్సగా వినుడు ఆజ్ఞకు మీర
లేదు కనుగొనుడీ॥ 27

భావార్థము: నిను జూచి–భళి శభాష్ అని చేస్తాను అన్నారు కదా! మీరు అంతటివారే! **"మీరంతవారు గనుకనే – చేరితి మీ పాదసేవ సిద్ధించుటకై – యెరింతవారు జగమున లేరని నామదికి దోచింది".**

ఇటువంటి నిజ ప్రభోదను చెప్పేటివంటి పెద్దలు, ఈ జగమున, ఇక లేరని, నా మదికి తోచిందయ్యా! **"లెస్సగా వినుడీ – ఆజ్ఞకు మీరలేదు కనుగొనుడీ"**–మీ ఆజ్ఞను ఇక, ఎట్టి పరిస్థితిలో కూడ, నేను మీరను. కాబట్టి, ఆ రకమైన పద్ధతిని– నాకు బోధించు **"యే రీతి వినుమంటే**

నా రీతి వినియెద"–వినే విధానము కూడ– గురువుగారే ప్రబోధించారు. ఏ రీతి వినమంటే ఆ రీతి సావదాన చిత్తుడై, చంచల బుద్ధిమాని, పరమాత్మ నిష్ఠ కలిగి ఆశయ సిద్ధి పూర్తయ్యేవరుకూ, మనస్సు చలించకుండ, వినుమని గురుడు చెప్పుతున్నాడు.

కాబట్టి, ఆ రీతిగానే నేను వింటాను **"మీరు ఏ రీతి వినుమంటే ఆ రీతి వింటాను తోరామా ఈ బోధ"** – మీరు ఆణతివ్వండి–తోరమౌ బోధ; శ్రేష్ఠమైన బోధ, ఘనమైన బోధ, అనేటివంటి పదాలు చేతనే. ఈ బోధయొక్క గొప్పతనాన్ని చెప్పుతా వస్తాడు. కాబట్టి, ఈ రకముగా గురువుగారిని పొగడి, మరి గురువుయొక్క సామార్థ్యాన్ని కూడ ఈయన వర్ణిస్తున్నాడు.

28.కం॥ మొద్దులసైనను దోల్తురు బద్ధుల బద్ధత్వమడవి పాల్జేతురు మీ వద్దకి వచ్చినగని పరిశుద్ధపు బోధ్యోక్తమైన సూక్తాలు గుప్పి అందుకు తగిన యుక్తాలు జెప్పి పెద్దలచే మీ ప్రసిద్ధిని వినివస్తి దిద్దాడే నే వట్టి బుద్ధిహీనుడనన్ను సూక్తాలు గుప్పి అందుకు తగిన యుక్తాలు జెప్పి॥ 28

భావార్థము: ఇక **"మొద్దులసైనను దోల్తురు"** – మొద్దులంటే ఎవరు? అంటే, సహజముగా– మనకు ఏమీ తెలియనివారు; చెప్పిన అర్థము చేసుకోలేనటువారు– మొద్దులని– అనుకుంటారు. కాని, తనువును మరచి; జగమును మరచి; లోకానికి గాని; తనకు గాని, ఉపయోగ పడుకుండ, యోగసాధనల చేత, మొద్దులవలె వున్నారు.

ఈ ప్రపంచములో, అదే నిజమైన మోక్షమని; అటువంటి మొద్దులయొక్క మొద్దుత్వాన్ని పోగుట్టుతారు. మరి, బద్ధులు సంసారము; భార్య; బిడ్డలు సత్యము అని నమ్మి–సంసారానికి బద్ధులైనవారు; మత దేవతలు; మత కర్తలు; నిజమని, మతానికి బద్ధులైనటువంటి వారు; యోగము సత్యమని– యోగానికి బద్ధులైనటువంటి వారు; భక్తికి బద్ధులై–విగ్రహారాధనలతో బద్ధులైనటువంటి వారు; ఎటువంటి వారైన సరే– **"మొద్దులసైనను దోల్తురు – బద్ధుల బద్ధత్వమడవి పాల్జేతురు – మీ వద్దకి వచ్చినగని –పరిశుద్ధపు బోధక్తమైన సూక్తులు గుప్పి అందుకు తగిన యుక్తులు జెప్పి"**– పరిశుద్ధమైన బోధ చెప్పి, ఎటువంటివారి మొద్దుతనాన్నైనా; బద్ధత్వాన్నైనా పోగొట్టగలరు. అందుకు తగిన యుక్తులు, ఉపమానాలు జెప్పి, వారల సందేహాలు తీరుస్తారు.

కాబట్టి, అటువంటి గొప్పవారని– పెద్దలచే, మీ ప్రసిద్ధిని విని వచ్చితిని. ఇటువంటి వారిని ఎన్నో ఏ నోళ్లతో మిమ్మలిని పొగడేటివంటి

పెద్దల వాక్యాలను విని- మీ సన్నిధానానికి వచ్చినాను స్వామి! నేను వట్టి బుద్ధి హీనుండును. కనుక నన్ను తీర్చి దిద్ది- ఈ ఒక్క స్థితిని కలిగించుమని చెప్పి, గురువును అడుగుతున్నాడు. అడుగుతానే, ఆయన గురువుగారు ఆనందపడి, సరే, నీకు అనుభవములో వుండేటివంటి- మేలైన మాటలడుగరా, వట్టి పాఠాలు ఏమిటికి అని చెప్పి, ఆయన ప్రోత్సాహించుతున్నాడు.

29.కం॥ సూటిగను బోధ నామది నాటినదిక చాలుచాలునని
నీకై నీ నోట నీవు బల్కు దాకను చాటువులను చెప్పుచుందు సరేనా
నా మాటా రాగోరూచు మరి నేనీ మాటా నూటి కొక్కటి శేలు
మాటాని
తెలియూాము మాటి మాటికి వట్టి పాటాలేమిటికింక సరేనా
నామాటా రాగోరూచు మరి నేనీ మాటా॥ 29

భావార్థము: నాయన ఒక్క విషయము చెప్పుతాను విను. **"సూటిగను బోధ నామది నాటినదిక చాలుచాలునని నీకై నీ నోట నీవు బల్కు దాకను"** - నేను అనేక ఉపమానాలు, ఉపమేయాల చేత, ఈ బోధ చెప్పుతానే వుంటాను ఇంకను.

కాబట్టి, నీవు ఏమైనగాని అడుగు? **"రాగోరూచు మరి నేనీ మాటా"**- ఇక, నీ మాట్ల, నేను రావాలని అడుగు తున్నానప్పా! **"నూటి కొక్కటి శేలు మాటాని తెలియూాము"**- నూటి మాటలకొక్క శేలు మాటాని తెలుసుకో - **"మాటి మాటికి వట్టి పాటాలేమిటికి"**- అనవసరమైన పాఠాలతో కాలయాపన చేయకుండ, శేలైనటువంటి మాటలడుగుము.

శేలైనటువంటి మాటలుకు, సమాధానము వినమని చెప్పి గురువుగారు అంటారు. అంటానే, ఈయన- ఆ మాటల అడుగుతున్నాడు, శేలు మాటలు ఎట్లుండునని.

30.కం॥ తానేననుకను నిండిన దానికి పేరేమి బయలు తానేనునుచున్ నేననియద నే నెవ్వరు లేనెరుకవు వుంటి వుంటే లేనే లేననుమీ అంటిని అంటె లేనే లేవు సుమ్మీ లేనే లేనని నేను లేక పోయిన పెనుక తానుండు గద వుంటే దాన్నెట్లెల్లరిగెద నీవు లేనే లేననుమీ అంటిని అంటే లేనే లేవు సుమ్మీ॥ 30

భావార్థము: **"తానేననుకను నిండిన దానికి పేరేమి"**- అని శిష్యుడు అడినాడు. గురువుగారు అంటున్నారు. అది **"బయలు"** అన్నారు; అంటే, **"తానేననుకను నిండిన దానికి పేరేమి"**అని అడుగగానే- అది **"బయలు"**అని గురువుగారు సమాధానము చెప్పినారు.

"తానేనునుచున్ నేననియద నే నెవ్వరు" -అని తనను అడిగినాడు, గురువుగారు అంటున్నారు. **"నీవు లేని యెరుకవు"**, **"వుంటి'**-అన్నాడు; లేని యరుక అంటూనే, శిష్యునికి అనుమానము వచ్చి నేను వుంటి అన్నాడు; **"వుంటేలేనే లేననుమీ"**- వుండాను అనే భ్రమ పుట్టింది.

కాబట్టి- లేనే లేననుమి; **"అంటిని"** అన్నాడు శిష్యుడు; **"అంటే లేనే లేవు సుమీ"**- అంటిని అంటే లేవు నాయన అన్నాడు;**"లేనే లేనని నేను లేక పోయిన పెనుక తానుండు గద"** - **"వుంటే దాన్నెట్లెరిగెద నీవు"**-**" లేనే లేనను మీ"**- అని చెప్పి గురువుగారు చెప్పుతున్నారు.

ఈ మాటలు-శేలు మాటలంటే- ఇవి నిజమైనటువంటి మాటలివి. పరిపూర్ణము ఎట్లుదంటే- ఇదిగో **"ఇది బయలు"** తానేనకుండ వున్నది. మరి, **"తానేననుచున్ నేననియద నే నెవ్వరు"** అంటే-నీవు లేని యెరుకవు **"వుంటి"** అన్నాడు.

"వుంటే" – లేసే లేవుసుమీ "అంటిని" అంటివి, ఇలా–
"లేసే లేనని సేను లేక పోయిన పెనుక – తానుండు గద – వుంటే దాన్నెట్లెల్లరిగెద నీవు" – అనిచెప్పి ఈ శేలైన మాటలకు–గురువుగారు సమాధానముచెప్పినారు. చెప్పితే–శిష్యునికి–అంతే వేగముగా(తక్షణము) భావము పట్టుతాదా! అలా, పట్టేకి వీలు లేదు.

కాబట్టి, శిష్యుడు వినయ విదేయతులగా, సాంగోపాంగముగా చెప్పండి స్వామి! ఇలా, ఒక్కొక్క మాటతో చెప్పితే నాకు అర్థము చేసుకొనే శక్తి లేదని చెప్పి, తిరిగి ప్రశ్నిస్తాడు.

31.కం॥ మీరాజ్ఞ ఇచ్చివుంటిరి సేరుపుతో బయలు సెరుక సెరుగించి పయిన్ పేరణతు యెరుకనని యిట్లారీతిన యెరుక పరచు మయ్యా మ్రొక్కేనూ అనుమానాము జెయ్యకియ్యేడనూ సారెకు మీ పాద జలజా యుగ్మము నా హృత్సారాసమున నిల్పి సల్పాచు పూజ నూ యయ్యా మ్రొక్కేనూ అనుమానాము జెయా కియ్యేడనూ॥ 31

భావార్థము: స్వామి! **"మీరాజ్ఞ ఇచ్చివుంటిరి – సేరుపుతో బయలు సెరుక సెరుగించి పయిన్ – పేరణతు యెరుకనని"**– తర్వాత యెరుకను విడిపిస్తానంటిరి–**"యిట్లారీతిన – యెరుక పరచు"** – అట్లనే, మీకు నమస్కారిస్తున్నాను; **"అనుమానాము జెయ్యకియ్యేడనూ సారెకు మీ పాదజలజా యుగ్మము నా హృత్సారాసమున నిల్పి సల్పాచు పూజ నూ యయ్యా మ్రొక్కేనూ"** –అని చెప్పి ఈ **గురుశిష్య అన్యోన్య దర్శనాన్ని**,ఈ కందార్థముతో ముగించెను,

మరియు,ఈ కందార్థము దగ్గర గురువుగారికి– షోడశోపచార పూజల చేతపూజ జేసి, అచల లక్షణాన్ని ప్రారభించాలని– కృష్ణ ప్రభులవారు–పెద్దలు చెప్పుతూ వుండిరి. అట్లనే–ఎప్పుడైతే–**"సారెకు మీ పాద జలజా యుగ్మము – నా హృత్సారాసమున నిల్పి**

సల్పూచు పూజ" - నా హృదయ కమలములో మీ పాదపద్మములను నిలిపి నేను పూజ జేస్తూ, మ్రొక్కి అడుగుతున్నాను స్వామి!

కాబట్టి, మీరు ఆ రకముగా - ప్రబోధించండి అని చెప్పి- ఈ గురుశిష్యాన్యాన్య దర్శనాన్ని సమాప్తి జేస్తున్నాము.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైతాద్వైత రహిత పరమ తత్వే గురుశిష్యాన్యోన్య దర్శనన్నామ ద్వితీయ్యాధాయః"-

సమాప్తి.

"గురుశిష్యాన్యోన్య దర్శనములో -సాధన సమ్పత్తి కలిగినవాడు ఎట్లాంటివాడు /

"అల చతుర్వేద మహావాక్యములయందు నీవే
బ్రహ్మవు బ్రహ్మ నీవే యనుచు
యుపనిషద్భాష్యంబు
లూహించి పెదకిన నీవే బ్రహ్మవు బ్రహ్మ నీవే
యనుచు
యోగ శాస్త్రములలో యుక్తి సాదించిన నీవే
బ్రహ్మవు బ్రహ్మ నీవే యనుచు మంత్ర శాస్త్రంబుల
మర్మముల్ దెలిసిన నీవే బ్రహ్మవు బ్రహ్మ నీవే
యనుచు నీ వేద వేదాంత సిద్ధాంతవేత్తలెల్ల
నిశ్చియింతురు నిత్యంబు నిగమ వినుత "

అని చెప్పి ఈ సకల ధర్మాలకు మూలపురుషుడైనటువంటి స్థానాన్ని, అధిరోహించి; ఇక్కడనే,సృష్టి; స్థితి; లయలన్ని, నా మీదనే ఆపాదింప పడుతున్నావని గుర్తెరిగినవాడు;

ఈ ఒక్క బంధనమును తప్పించుకొనేదానికి, ఎలా, ఎవరు తప్పిస్తారు అని చెప్పి పరితాపము చెందినటువంటివాడు; ఇంత వేదశాస్త్రపురాణేతిహాసములు- ఇంత కష్టపడి సంపాదించేటివంటిది,- తిరిగి నాకు బంధాన్నే ఇస్తావున్నదిగాని, బంధరహితాన్ని చేయులేదే అనే పరితాపము చెందినటువంటివాడు నిజ-గురువు దగ్గరికి పోయి తనయొక్క గోడు విన్నవించగా, ఆ మాహానుభావుడు, నీకు ఇక ఏ బాధలు బాధించవు నాయనా! ఏ సాధనలు లేనటువంటి బోధను చెప్పుతాను అని అభయము ఇవ్వడము, అట్లనే, **"మొదలచలము నెరిగించెద, విదితముగా లేని యెరుక వివరింతు పయిన్ తుదకెరుకను విడిపించెద"**-అని ప్రతిజ్ఞ చేసినటువంటి ప్రకారముగా **-"మొదలచలము నెరిగించెద"**- అనే తత్త్వాన్ని- గురుశిష్యాన్యోన్య దర్శనము రాగానే- అచల లక్షణాన్ని ప్రారంభిస్తున్నారు కృష్ణ ప్రభులవారు.

ఇక దీనికి, అద్వైతులు మధ్యలో తగలి, సర్వ నిషేద అవది కదా, పరిపూర్ణము- అచలము, అన్నీ నిరశించకనే మొట్ట మొదటునే-అచలము చెప్పుతానంటే, ఎలా అని చెప్పివారు ఆక్షేపణ చేసినారు. ఈ పరిపూర్ణ బోధను. పరిపూర్ణ బోధకూ,అద్వైత బోధకూ,వుండే తారాతమ్యము తెలియనటువంటివారు, ఈ రకముగా చేస్తూ వస్తే, ఆ విషయాలన్ని తెలిసినవాడు.

కాబట్టి కృష్ణ ప్రభు-సృష్టికి పూర్వము; సృష్టిలేనప్పుడు; సృష్టి పోయిన తర్వాత వుండే పదార్థమును నిర్ణయము చేసి చెప్పే నిమిత్తమై, అచల లక్షణాన్ని మొట్ట మొదట

ప్రారంభిస్తున్నాడు. ఆ లక్షణాన్ని ప్రబోధించి; ఆ లక్షణాన్ని అర్థము చేసుకుంటే,అది మొదటి చెప్పాలనో వెనుక చెప్పాలనో, అది అర్థమైతున్నది. కాబట్టి, మరియొక్క ఆక్షేపణకు గురి కాకుండ, తన పరిపూర్ణ సాంప్రదాయాన్ని కృష్ణ ప్రభువు ముందుకు కొనసాగిస్తున్నాడు.

అచల లక్షణము- అచలమంటే, నిరూపణ కాకుండ దాని లక్షణము-అంటే, దానికి- ముందే ఆ గుణాలు వుండాలి, అటువంటి దాన్ని ప్రతిపాదించేటివంటిది బోధ. మనము కల్పన జేసి, పదార్ధి-దాని మీద రుద్దడము కాకుండ- దానికి వుండే, లక్షణాన్ని విమర్శించి చెప్పడము సాంప్రదాయ ధర్మము.

అందుకే, కందార్థాల్లోలక్షణ పద్ధతులు ఎక్కువ వస్తావి. అట్లనే, అచల లక్షణము; యెరుక లక్షణము; యెరుకోత్పత్తి లక్షణము; యెరుకను విడపించుట; గురువు లక్షణము; శిష్యుని లక్షణము; ఇవన్నీ కూడ- లక్షణాలు అనే పేరుతోనే వస్తావి గనుక-అచలము ఎట్లుంటుందో, ఈయన చెప్పుతున్నాడు.”

3. అచల లక్షణము-13

32.కం॥ పుట్టుట గిట్టుట లేకను పుట్టేగిట్టేటి యెరుక పోడి మెరుగకన్ సట్టువలే కదల కుండును బట్టబయల్ యిట్టి దెరిగి భావింపదగనూ యెరుక లేక సేవింపదగూనూ వట్టియాశల చాత పట్టు బడక నోయి గుట్టు దేశికు నోట గట్టిగ దెలుసూక భావింపదగునూ యెరుక లేక సేవింపదగునూ ॥ 1

భావార్థము: అంటే, అచల లక్షణాలు ఎట్లుండునని చెప్పుతున్నాడు అయ్యా! అచల పరిపూర్ణ బ్రహ్మకు. పుట్టుట గిట్టుటా వుండదు. **"పుట్టుట గిట్టుట లేకను - పుట్టేగిట్టేటి యెరుక పోడి మెరుగన్"**- తన లోపల అండపిండ-బ్రహ్మాండాలుగా తోచుతూ- పుట్టినట్లు; వుండినట్లు;చచ్చినట్లు- కనబడేటివంటి యెరుక పోడి మెరుగక దాని లక్షణము యెరుగక; **"సట్టువలే కదల కుండును"** - ఎట్టి పరిస్థితిలో కూడ-చలనము అనేటిది, లేకుండ వుండను.

"బట్టబయలు యిట్టి దెరిగి-భావింపదగనూ"- **"బట్టబయలు"** అనే పదార్థము ముందు ఇట్టిదని భావించాలి. **"యెరుక లేక సేవింపదగూనూ"**- పరిపూర్ణాన్ని భావన చేయడము; యెరుకలేని దానిని సేవించడము; ఈ భావనా-సేవనా అనేటివంటిది- ఇది వట్టియాశాలచేత పట్టుబడేది కాదు. ఈ గుట్టు దేశికుని నోట గట్టిగా దెలుసుకొని భావించాలి. ఇది రాజ గుట్టు; ఇది గురు గుహ్యము- గొప్పదైనటువంటి రహస్యము కాబట్టి, ఈ ఒక్క పూర్ణ స్థితిని తెలుసుకోవాలన్న- ఖచ్చితముగా ఈ పద్ధతినే అనుసరించాలి.

ఇంతకు-ముందు కొందరు వాదించినారు-ఎట్ల నాయన! యెరుక

లేక సేవించేది? యెరుక లేకపోతే శవము కదా! శవాలు ఎవరినైనా సేవిస్తావా! యెరుక తోనే సేవించల కాని, యెరుక లేక సేవించేకి వీలు పడదని వాదించిన వారు ఎంతో మంది వున్నారు.కాని, అక్కడ క్రింద- ఒక్క రహస్యమైన పదము పెట్టినాడు. **"ఇది వట్టియాశల చేత పట్టు బడదు- ఈ గుట్టు దేశికు నోట గట్టిగ తెలుసుకో"** - ఇది వట్టియాశలకు చిక్కదు నాయన! గురువు ద్వార తెలుసుకోవాలంటాడు.

ఎందుకు అంటే-భావనా-సేవనా; రెండు కూడ మనకు ప్రత్యక్ష ప్రమాణాలే. ఎవరి మీద మనకు భావము వస్తే సేవ అటే వస్తుంది. మన ఇంటికి ఒక్క రాజు వచ్చినాడంటే, ఆ రాజుని ఎలా సేవించాలి; మన బంధువు వచ్చినాడంటే- బంధువును ఎలా సేవించాలి; గురువు వచ్చినాడంటే- ఆ గురువును ఎలా సేవించాలి;

అలానే, పరిపూర్ణ దైవ దర్శనము అయ్యిందంటే, మరి, ఆ తర్వాత దాన్ని ఎట్లా-సేవించాల; ఎలా భావించాల అనేది-ఒక్క రహస్యము- ఆ గురువుల ద్వారానే వినాలి అని చెప్పి-వీయనికి వట్టి ఆశలతో పట్టు బడదని ఈ గుట్టు దేసికు నోట గట్టిగా తెలుసుకోని భావించాలంటూ- బట్ట బయలు యొక్క రహస్యన్ని తెలియ జేస్తూ- ఇక దాన్ని చూసినావా! అనేవారు కొందరున్నారు కదా! వాళ్లకు ఒక్క రీతిగా చెప్పుతున్నాడు.

33.కం|| యెరుకైన రీతినుండును యెరుగనశక్యంబటంచు యెన్నిన యెరుకన్ యెరుగుదు ననినను యెరుకకే యెరుగుట దుర్లభము సుమ్మీ ఈ వుత్త బైలూ యెరుగనే యెరుగదేరుకానీ బైలూ వెరుగాదు విరగాదు పోరుగాదు తరుగాదు అరుగాదు కరుగాదు తిరుగాదు మెరుగాదు ఈ వుత్త బైలూ యెరుగనే యెరుగదేరుకానీ బైలూ|| 2

భావార్థము: "యెరుకైన రీతినుండును"-అంటే, తెలిసినట్లే వుంటుదంటే కాని, తెలియడానికి శక్యము గాదు అని మల్లా అంటుంది. యెరుగన శక్యము అంటుంది. అంటే, తెలిసినట్లు వుంటుందిఅంటుంది; తెలిసేకి సాధ్యపడదు అంటుంది. ఈ విధముగా"**యెన్నిన యెరుకను - యెరుగుదు నననను యెరుకకే -యెరుగుట దుర్లభము సుమ్మీ**"- ఇలా, నేను పరిపూర్ణమును యెరుగుదునని అంటే:- అది దుర్లభము నాయన! అది ఎప్పుడు కూడ నీతో తెలియపడేది కాదు.

ఎందుకంటే – **"పెరుగదు"**–అది ఒక్క వృక్షములాగ పెరిగేది కాదు; **"విరగదు"** – ఒక్క కర్రలాగ విరిగేది కాదు; ఆ రకముగానే **"తరిగేది"** కాదు–గంధపు చక్కలాగ తరగధీస్తే – తరగేది కాదు; **"అరిగేది"** కాదు, మరి **"తిరిగేది"** కాదు; **"మొరుగేది"** కాదు;

మరి మానవులు, భూమి, నవగ్రహాలు–తిరిగినట్లుతిరిగేది కాదు; మరి అనేక రకాలుగా- వేదశాస్త్ర పురాణములను అడ్డమేసి మొరిగేది కాదని పెద్దలు, ఈ లక్షణాలన్ని కూడ సాపేక్షమైనా; సాకారమైన; పరిచ్ఛిన్నమైన వస్తువులయందు వున్నవే కాని- ఈ లక్షణాలు అచల పరిపూర్ణమందు లేదని చెప్పి- ఆ పరిపూర్ణ దర్శనాన్ని- చేయించిన తర్వాత- ఈ మాట గురువు నోట రాకుండ- శిష్యుడే ఇవన్నీ చెప్పుగలుగుతాడు. ఎందుకంటే, అది పుట్టదు; గిట్టదు; సకల దేశాలలో, సర్వ కాలాలలో; సమస్తమైన వస్తువులలో; చలించకుండ వున్నదని- ఊరికే గురువు వర్ణిస్తే -శిష్యునికి ఎలా బోధ పడుతుంది.
ఆ వస్తువు ఇట్టిదని చూపించిన తర్వాత–ఆ శిష్యుడే అంటాడు– అయ్యా! ఇది సకల దేశాలలో వున్నది.

కాబట్టి, ఇది కేవలము గురుడు వర్ణించికుంటూ- పోయే దానికంటే ఆ వస్తువును శిష్యునికి సూచించగానే- శిష్యుని నోటినుండనే- ఆ అనుభవము వింటే- గురువుకు కూడ ఆనందముగా వుంటున్నది కనుక- ఈ ఒక్క అచల లక్షణాన్ని ఈ

విధముగాప్రభోధిస్తూ-సూచన చేయక పోయిన దాని లక్షణాన్ని వర్ణిస్తాడు ఈయన. ఇక, ఈ క్రింద కందార్థాలలో వస్తాది. ఇక :

34.కం॥ పలుకున బలుగక రాకను తలపోయొద మనిన మదికి దగులక యెపుడన్ ములుగృచ్ఛ సంధిలేకను కలిగున్నది బట్ట బయలు గదరామాయన్నా యిదిగో చూడు కదులాదోయన్నా పలు కన్న బలుకాక తలపన్నదెరుగాక చలియుండవానాల నలయాక నిల చుండు గదరా మాయన్నా ఇదిగో చూడు కదులాదోయన్నా॥ 3

భావార్థము: అంటూ, ఈయన చెప్పుతున్నాడు మనోవాక్కులకు అందనటువంటిది పరిపూర్ణము. **"పలుకున బలుగక రాకను - తలపోయుద మనిన మదికి దగులక యెపుడన్"**-సరి, మదికి- మనస్సులో తలంచుదాము అంటే- ఏ ఆకారము లేనిదాన్ని-ఎట్లాని తలంచుతాడు? ఏదైనా ఒక్క ఆకారాన్ని- ఇప్పుడు **"శాంతాకారం ; భుజగ శయనం; పద్మనాభం సురేశం; విశ్వాకారం; గగనసదృశ్యం; మేఘవర్ణం శుభాంగం; లక్ష్మికాంతం కమలనయనం; యెూగిహృధ్యాన గమ్యం;"** అని, ఈ రకమైనటువంటి పదాలుపలుకుతావుంటే- ఆ చింత కలుగుతున్నది వీనికి. ఓహో మేఘవర్ణము- ఈ విధముగా వున్నాడు; భుజగ శయనము-పాము మీద ఈ విధముగాపడుకున్నాడు; లక్షీకాంతుడు- లక్ష్మి ఇలా కాళ్లు ఒత్తుతా వున్నది అని- ఏదైనా ఒక్క వస్తువును పలికితే-ఆ వస్తువును ఊహించ గలుగుడుతాడుగాని; అలా ఏ ఆకారానికి చిక్కనటువంటి దానిని- పలుకు ఏమని పలుకుతుంది? మనస్సు ఏమని ఊహిస్తాది?

అందువల్ల, అటువంటియొక్క తత్వమది, అది **"పలుకున బలుగక రాకను - తలపోయుద మనిన మదికి దగులక యెపుడన్ - ములు గృచ్ఛ సంధిలేకను"-మరి,** పలుకున పలుకగ రాకను-తల పోయద మనిన మదికి దగులనటువంటి వస్తువు-

లెదా ! అది ఏమైన శూన్య పదార్థమా ! అంటే-అలా శూన్య పదార్థము\శూన్యమనవద్దు నాయన! **"ములుగ్చున్న సంధిలేకను - కలిగున్నది బట్టబయలు గదరా మాయన్నా - ఇదిగో చూడు కదులా దోయన్నా"**-దానియొక్క లక్షణాన్ని చెప్పుతున్నాడు

"ఇదిగో చూడు"-చూడరా! కదల లేదు అనిచెప్పి- కదలాదోయన్నా. **"పలుకన్న బలుకాక - తలపన్న దెరుగాక - చలియండ వానాల - నలయాక నిలచుండు"**-ఈ కాలములు ఎన్ని తిరిగినా; ఎన్ని-గాలి కాలము; చలికాలము; వానకాలము; యెండ కాలము-ఎన్ని వచ్చినా! అది నలయదు- బాధపడదు.

కాబట్టి, వాక్కు; మనస్సు;దృష్టి; - ఈ మూడు పరికరాలే గాని- స్వయంబూలు గాదు; ఆ పలుకు పరమాత్మని తెలుసుకోవాలి అని పలుకదు; దానికి తెలుసు కోవాలని – బుద్ధి వుండదు. కాని, ఈ మూడింటిని- ఉపయోగించుకుంటూ వుండేటి **"తెలివి"- "జ్ఞానము".**

అందువలన, నీవు పలుకులోకి పోతే పలుకు పలుకుతున్నది; కంటిలోకిపోతే – కన్ను చూస్తూన్నది; మనస్సులోకి పోతే –మనస్సు సంకల్పిస్తాది; ఇవి మూడు కరణాలు నీకు అంటె, నీకు పనిముట్లు- నీవు దీనికి కర్తవు; కాబట్టి- నీవు పరికరాల చేత- ప్రపంచాన్ని చూచేది-అలవాటు అయ్యితున్నది కాని; ప్రంపచాన్ని చూసేకి వున్నది కాని, పరమాత్మను చూసే దానికి పనిముట్లు పనికిరావు.

అందుకే, **"వాదేలా ! లేని యెరుకతో దీన్ని కనివెట్టు"**ము అన్నాడు కృష్ణ ప్రభువు. నాయన! నీవు ఈ విధముగా ఇంద్రియాలతో గోచరించేది కాదు. నీవే స్వయంబు యెరుకవైయ్యి వున్నావు. నీవే- ఇదిగో – ఈ పరిపూర్ణము ఈ విధముగా వున్నది అని- గురువాజ్ఞ ప్రకారము కనివెట్టు –అని చెప్పుతున్నాడు.

ఆ రకముగనే ఈ త్రికరణములకు **–"యథో వాచో నివర్తంతె అప్రాప్త్య మనసా సహ"**–ఎక్కడైతే, యథో వాచో; నివర్తంతే అప్రాప్య మనసా సహ ఇవన్ని కూడ వీలు లేనటువంటిదానిని – ఇదిగో అని చెప్పి గురుడు చూపించినప్పుడు–ఈయన దాన్ని చూచి – ఇది ఇంద్రియ గోచరము కాదు. ఇది ఆత్మ గోచరమే కాని– పరిపూర్ణము ఇంద్రియ గోచరము కాదు అనేటివంటిది గుర్తెరుగాలని చెప్పుతున్నాడు మరి ఎందుకు? కాక పోతే– ఇదిగో చూడు అనే పదము ఎందుకు వస్తుంది? చూపించాలి– కాని, అది ఏ దానితో చూడవలెనో– దాన్నే చూడాలి అది.

35.కం॥ సామర్థ్యమేమి జూపదు కామ క్రోధాదికమల
గలయద నిశమే బాము లెరుంగదు ఇతరులు యేమని నను మారు
బల్కాదీ బట్టబైలూ దీనికి మ్రొక్కే రీతరా జే జేలూ నామ రూపక్రియ
నటనాలన్నియు మీరి యేమాని యనరాక యేకమైయున్నాది
ఈ బట్టబైలూ దీనికి మ్రొక్కే రీతరా జేజేలూ ॥ 4

భావార్థము: **"సామర్థ్యమేమి జూపదు – కామ క్రోధాదికమల గలయద నిశమే – బాము లెరుంగదు – ఇతరులు యేమని నను – మారు బల్కాదీ బట్టబైలా – దీనికి మ్రొక్కే రీతరా జే జేలూ"**–కాబట్టి, ఇతరులు ఎవరు? ఇతరులు కానట్టి వారు ఎవరు? అనేటివంటి దాన్ని బాగ ఆలోచనచేసి చూస్తే– నాయన! **"సామర్థ్యమేమి జూపదు"**– పరిపూర్ణ పర బయలు–సామర్థ్యాలు ఏమి జూపదు యెరుకయందే సామార్థ్యాలన్నీ వున్నావి. నానా రకాల–సృష్టి; స్థితి; లయాలు వున్నావి.

కాని పరిపూర్ణము–సామర్థ్యము ఏమి జూపదు. **"కామక్రోదదికముల గలయదనిశము"**– కామముగాని; క్రోధముగాని; లోభామదమత్సరాలుగాని–అదు పొందదు. **"ఏ భాములు యెరుంగదు"**. దానికి ఏ కోరిక; ఏ సంకల్పము లేవు.

"యేమని నను - మారు బల్కాదీ బట్టబైలూ - దీనికి మ్రొక్కేరితరా జే జేలూ - నామ రూపక్రియు నటనాలన్నియు మీరి - యేమాని యునరాక - యేకమైయున్నాది - ఈ బట్టబైలూ"- ఇక పరిపూర్ణ దేవునికి- నామరూప క్రియలు లేవు; యెరుక దేవునికి- నామరూప క్రియలు అన్నీ వున్నావి. నామ రూప క్రియలు వుండేదానికి నిత్యత్వము లేదు. నామ రూప క్రియలు ఏమీ లేనట్టిదే- శాశ్వతముగా వుంటున్నది.

కాబట్టి, శాశ్వతముగా వున్న వస్తువును ప్రతిపాధించాలంటే- శాశ్వతానికి విరోధమైనటువంటి గుణాలన్నిటినీ తీసివేయాలి. అలా వున్న గుణాలు యెరుకయందున; అలా గుణాలు ఏమీ లేని పరిపూర్ణమందున- ఏమీ లేదనటువంటిది- ఎప్పుడైతే, రెండు వస్తువుల- నిష్కర్ష వున్నది- వున్నట్లు తెలుసుకో గలుగుతారో- అప్పుడు ఏ దానిమీద కూడ భ్రాంతి పుట్టదు.

అందువలన, ఈయన **"దీనికి మ్రొక్కేరు ఇతర జే జేలు"**. పరిపూర్ణమైనటువంటి నిజతత్వాన్ని తెలుసుకొన్నట్టివంటి వారు- అచల గురు సాంప్రదాయ తాతలు; ముత్తాతాలు- **"జే జేలూ"- "దక్షిణామూర్తినుండి - మన గురువుగారువరకు"- "సాక్షాత్ శివరామ దీక్షితులునుంటి-మనవరుకూ"**-ఇది ఎట్లైతే- నిర్ధారణ చేయుబడి వచ్చిందో- ఆ తత్వమును మ్రొక్కి - అది నిజమని నమ్మేటివంటి వాళ్లే - ఇతర జే జే లూ. ఇక :

36.కం॥ దానము ధర్మము సగుణ ద్యానము ప్రతిమూర్చనంబు తజ్జవ తీర్థ స్థానములివి ముక్తిదమని మానవులొనరించ బయులు మాటాడదేమి యెరుకే లేదు మాటాడేదేమి ఔనూ కాదనకానీవనకా

నేనన కొక్క మేనైన తాగాక మితిమీరి యున్నాది మాటాడదేమీ యెరుకే లేదు మాటాడేదేమీ॥ 5.

భావార్థము: "దానము ధర్మము సగుణ ద్యానము" – ఇప్పుడు మనకు ప్రపంచములో – జనన–మరణాలు వున్నావి అనేటివారే ప్రపంచములో అందరూ. అందుకే, ఆయన– " **జనులారా ! జనన మరణములను దొలగన్ ద్రోయ జాలు**"– 100 కి99 మంది (నూటికి తొంబై తొమ్మిది మంది) జనన– మరణాలు వున్నావని; పాప పుణ్యాలు వున్నావని; లోకా గమనము వున్నదని– ఈ రకముగా– జనన– మరణాలను కల్పించుకుంటు పోయినటువంటి, ఈ ప్రపంచములో –దీన్ని నిరశించేటివంటి బోధ ఒకే ఒక్కటి వున్నదని, తెలియ జేసినటువంటి పద్ధతి ఈ సాంప్రాదాయములో వున్నది.

కాబట్టి: ఇప్పుడు దానము; ధర్మము; సగుణ ధ్యనము చేస్తాము. దాన–ధర్మాలు, దానాలు అనేక రకాలుగా వున్నావి. షోడష దానాలు వుంటావి. భూ–దాన; గో–దాన; హిరణ్య దాన; వస్త్ర దాన; అన్నదాన; విద్యాదానాది దానాలు– ఎన్నో ప్రపంచములో వున్నావి అని; అవి సమాజానికి పనికి వస్తావే కాని; మోక్షానికి కావు. అట్లనే , ధర్మము వున్నది.

ఇప్పుడు, ఈ ప్రపంచము ధర్మాలు మీదనే ఆధారపడి వున్నది. గురువుగారి ధర్మము గురు–ధర్మము; శిష్యని యొక్క ఆచరణ– శిష్య ధర్మము; భార్యయొక్క ధర్మము – భార్య ధర్మము; రాజుయొక్క ధర్మము–రాజధర్మము; ఇట్లు, ప్రతియొక్కరూ కూడ, వారి వారి ధర్మాలను వారు ఆచరిస్తే–సమాజముగా బాగుంటుందనే పద్ధతి క్రింద ధర్మాలు పెట్టినారు.

ఇక ధ్యానము ప్రతిమార్చనంబు - సగుణాన్ని ధ్యానిస్తారు. భగవానుడు– భగవద్గీత–12 అధ్యాయములో నా నిరాకార భక్తులుకంటే – నన్ను సాకారముగా ఆరాధించే వాళ్లే –గొప్ప వారు అంటారు. అంటే, సాకారముగా ఆరాధింప చేసుకొనేవాడు గాని; సాకారముగా ఆరాధించే వాడుగాని; ఇద్దరూ శాశ్వతముగా వుండరు.

కనుక, ఆయన ఎందుకు అన్నాడు? – ఆ మాట అంటే– నిజముగా చూస్తే ఆయనికి సాకారము మీద; దేహము మీద–

భ్రాంతివున్నట్లుగా తోచుతా వున్నది. అలా- నిజముగా ఎప్పుడు కూడ రా కూడదు. ఎప్పుడైన సాకారము -రోజు కలవచ్చి పోయినట్లుగా- మధ్యలో కొంచము-తోచి పోయేదే కాని- సత్యముగా వుండేది కాదు.

అందువల్ల సాకారము నశిస్తుందని, నిరాకారము నిత్యముగా వుంటుందని- నిరాకారానికి నిజమైన దైవము- పరిపూర్ణ పరబయలు అని; సాకార ము- నిర్గుణానికి - కేవలము కారణము యెరుకేనని తెలుసుకోని-దీనిని తొలగజేసుకోని- దానిని నిత్యముగా పెట్టుకొన్నటివంటి వారే- నిజమైనటువంటి పద్ధతి తెలిసిన వారు.

అలా- **"ప్రతిమార్చనంబు"**- ఇక జడమైన ప్రతిమలు- విగ్రహములు-బొమ్మలు-దేవతలుగా ఆరాధించే స్వభావము మానువునికి వున్నది. నీవు చేతనమైయ్యి; నీవు జ్ఞాన స్వరూపము- జ్ఞానము లేనటువంటి- ఈ దేవతలు\దైవములు- నాకు ఏదో ఇస్తావి అనిచెప్పి-నీవు వాటిని ఆరాధింస్తావంటే, నిజముగా నీకు- ఇంకా ఆత్మయొక్క లక్షణము, జ్ఞానముయొక్క లక్షణము తెలియలేదు అనే అర్థమైతున్నది.

అలా- ఇచ్చేతట్లేవుంటే, ఈ వేళకు- మానవుడు ఏ పని చేయకుండ- అంతా ఆ దేవతా ప్రసాదముతోనే- అందరూ బ్రతికేవారు. మాటకి మాత్రమే-అంటున్నాడు కాని, చేసేదంతా మనమే చేయాలి. అలా **"ప్రతిమూర్చనంబు"**- ఆ ఒక్క దేవతా మంత్రాని జపము; తపము; తీర్థాటనము- ఇవన్ని, కూడ మనము సహజముగా-చేస్తా వుండాము.

"ప్రతిమూర్చనంబులు"- "తజ్జప తీర్థ స్నానములు"- "ఇవిముక్తిదమని-ఇవే మోక్షమని మానవులొనరించ బయలు మాటాడదేమి"-వున్న దేవుడు ఏమీ మాట్లాడడము లేదు. ఈ యెరుక దేవుడు అసలు కనబడడము లేదు.

"యెరుకే లేదు మాటాడేదేమి"- ఆ వస్తువుకు యెరిగే లక్షణము లేదు కాబట్టి- అది ఇక మాట్లాడదు. **"ఔనూ కాదనకా**

నీవనకా - నేనన కొక్క - మేనైన తాగాక"- ఔను అని అనదు; కాదు అని అనదు; నీవని అనదు; నేను-అని అనదు; మనకు వున్నటివంటి-స్థూల; సూక్ష్మ; కారణ; మహాకారణ; కైవల్య శరీరాలు- ఐదింట్లో- ఏ ఒక్క మేనో కూడ- తాను గాకుండ- ఈ మితములన్నీ మీరి వున్నది

ఇవన్నీ, మితములతో కూడుకొన్నటివంటివి కాబట్టి-ఈ మితములన్నీ మీరి వున్నది. సాకారము ఇంత మితము; స్థూల శరీరము ఇంత మితము; సూక్ష్మ శరీరము ఇంత మితములో వుంటుంది; కారణ శరీరము ఇంత వుంటుంది.

దాని కాలము ఇంత, మహాకారణ శరీరము ఇట్లే వుంటున్నది. కైవల్య శరీరము ఈ విధముగా వుంటున్నది, అని చెప్పి అన్నీ శరీరాలుకు ఒక మితము ఏర్పరిచి, ఒక అవస్థను ఏర్పరిచి, దానికి కొంచము టైమ్ ఏర్పరిచి; మన పెద్దలంత పెట్టి పోతే- ఈ విధముగాఒక్క మితానికీ కూడ తాను చిక్కకుండ అతీతముగా వున్నటివంటిదే- పరిపూర్ణము అనిచెప్పి- ఈ విధముగా గురువుగారు చెప్పుతున్నారు. ఇక:

37.కం॥ ఇంతంతని యనరానిది వింతలు శాయునిది
ఎన్ని విధముల గనినన్ చింత లెరుంగనిదీబయు లెంతని వినిపింతు
నే నికేమిర పృథుకా తెల్పుట వినుట మిక పెద్దకథకా సంతాతమొకరీతి
సకలా దేశములాయం దంతటానిండున్నదదుగో పరిపూర్ణాము
యేమిర పృథుకా తెల్పుట మినటు మిక పెద్ద కథకా॥ 6

భావార్థము:అదిగో, పరిపూర్ణమని చూపగానే అవధూతలగారికి సందేహము వచ్చిందంటె-ఏమి స్వామి ! ధ్యానము చేయి; తపస్సు చేయి; లోపల కనపడతున్నది-బైట కనపడతున్నది- అంటున్నారు-మరి, దీంట్లో చూస్తే అదిగో పరిపూర్ణము అని ప్రత్యక్షముగా చూపించినట్లు చెప్పుతూ వుండారు!

మీరు నాకు అలా ధర్మాలు చూపలేదే అని అడగినందుకు–శేషాచల స్వామి–ఏ గురువులు చెప్పినట్ల వినాలగాని, ప్రశ్నించ కూడదు అని కసరుకొని–అక్కడనుంచి పంపించినట్లుగా– మనకు జరిగినట్టు విషయమున్నది అందుకు, ఇంత అని జీవస్థానము గాని; అంత అని –ఈశ్వర స్థానముగాని; చెప్పేకి వీలు లేదు అటివంటిది. పిండాండము ఇంత వున్నది; బ్రహ్మాండము ఇంతవున్నది అని–చెప్పుటకు విలు లేనటువంటిది.

"వింతలు కాయనిది – ఎన్ని విధముల గనినన్ – చింత లెరుంగనిదీ బయు – లెంతని వినిపింతు నే నికేమిర వృథుకా"– ఏమీరా అబ్బాయి! ఎట్లని చెప్పుతు **"తెల్పుట మినట మిక పెద్ద కథకా"**– తెలిపేది–వినేది ఈ విధముగాకొనసాగేది వుంటుంది– **"సంతాత మొకరీతి సకల దేశాములయందు – అంతట నిండియున్నది–అదిగో"**–అని చెప్పి గురుడు సూచన చేస్తాడు.

అదిగో, పరిపూర్ణమని చెప్పి సూచన చేయగానే శిష్యుడు–కనుకొని, దానియొక్క లక్షణాన్ని, ఇట్టిదని బోధించిన తర్వాత– ఇక దానిలోపల జగత్తును తీసుకోని– ముందు ఇది– పరిపూర్ణమైన ధర్మాన్ని ప్రబోధించే విధానము – ఈ కందార్థములో చెప్పినారు ఇంతాంత అని అనరానిది అని. మరి యెరుకయొక్క లక్షణాన్ని దీంట్లో ఎలా వున్నది–ఎలా అంటకుండా వుండాది ? అనే విషయాన్ని, ఈ క్రింద కందార్థముతో చెప్పుతున్నాడు.

38.కం|| ఆకాశాదిక భూతానీకాత్మక మగుచు యెరుక యీ జగమయ్యున్ రాకడ పోకడ దీనికి ప్రాకటముగ దేనిలోనో బట్టా బయులదిరా కాదని యంటె వట్టీ పల్కిదిరా లోక త్రయము తనలోపల తిరుగాగ జోకాతోడు తదాని జోలెరుగనిదియేదో బట్టా బయులదిరా కాదని యంటె వట్టీ పల్కిదిరా|| 7

భావార్థము:"**ఆకాశాదిక భూతానీకాత్మక మగుచు యెరుక ఈ జగమయ్యెన్**"- ఆకాశాది పంచభూతములు- వాటికి ఆధారమైనటువంటి ఆత్మ కలిసి- ఈ జగత్తు అయ్యింది. ఈ జగత్తురాక-పోకలు ఎక్కడ జరుగుతున్నావో- అది పరిపూర్ణము. ఇలా లోక త్రయము- మూడు లోకాలు తన లోపల తిరుగగా- జోకాతోడు తదాని జోలెరుగనిది యేదో బట్టా బయలదిరా- అని చెప్పి; మరి, ఇంత పంచ-భూతాది ప్రపంచమును; అండ పిండాది బ్రహ్మాండములను- తీసుకోని వచ్చి - యెరుక ఎక్కడ దీని కాపురము పెట్టింది?-అంటే, ఈ పరిపూర్ణమైన పర పరబయలందే- దీని కాపురము పెట్టుకోవాల.

పెట్టుకుంటాది కాని-దానికీ-దీనికీ-ఏ సంబంధము వుండదు. అంటే, చేపలు- సముద్రమందే వుంటావి; కాని, సముద్రానికి సంబందముండదు-దానికి పుట్టవు, అవి వున్న లేకపోయినా- సముద్రానికి ఏమీ లోపము వుండదు. అట్లనే, ఆకాశాది పంచ-భూతాలైన- జగత్తుగా మార్చుకొని-దీని రాక పోకలు- ఈ పరి-పూర్ణమందు ఎంత కలిగి వుండినప్పటికీ కూడ-దాని జోలి కనదు-దానియొక్క లక్షణము- ఇది గుర్తెరుగదు. ఇలా, వుండేదే-అది బట్టబయలదిరా! "**కాదని యంటెవట్టీ పల్కిదిరా - లోక త్రయము తనలోపల తిరుగాగ - జోకాతోడు తదాని జోలెరుగనిది యేదో - బట్టా బయలదిరా - కాదని యంటెవట్టీ పల్కిదిరా**"- అది కాదంటే, నా మాట అపద్ధమని చెప్పి అంటాడు.

39.కం॥ తండోప తండములుగా దండిఝుషాదికములన్ని తన లోవల నుద్దండత నుండిన-పోయిన నుండు సముద్రంబు యెరుగా కుండూనెప్పటికీ పరిపూర్ణమిట్లుండూ నెప్పటికీ యండా మావుల రీతినుండేటి బ్రహ్మాండ ముండిన పోయిన రెండూ గుర్తెరుగాని దుండూ నెప్పటికీ పరిపూర్ణమిట్లుండూ నెప్పటికీ॥ 8

భావార్థము: ఇంకొక్క ఉపమానము చెప్పుతున్నాడు. అట్లే **"తండోప తండములగా"**- పెద్ద పెద్ద గుంపులుగా; చిన్న చిన్న గుంపులుగా ఈ జల చరాలైనటువంటి చేపలు-సముద్రములో ఎన్ని వుండిన-ఎన్ని పోయినా కూడ- వాటిని సముద్రము గుర్తెరుగదు.

అలా **"నుద్దండత నుండిన-పోయిన - నుండు సముద్రంబు యెరుగా కుండూ"**- ఈ చేపలయొక్క గుంపులను ఎరుగకుండ వుండు **"పరిపూర్ణమిట్లుండూ సెప్పటికీ"**- పరిపూర్ణమైనటువంటి వస్తువు ఇట్లు వుంటుంది నాయన! ఇక,

"యండామావుల రీతినుండేటి బ్రహ్మాండము"- నిజముగా చూడండి యండమావులయందు- నీళ్లు లేకనే, వున్నట్లు తోచుతావి. అట్లనే, పరిపూర్ణమైనటువంటి ఈ వస్తువుయందున, యండమావులుగా- తోచేటివంటి-ఈ పిండ- బ్రహ్మాండములన్నీ- వుండిన-పొయిన దాన్ని గుర్తెరుగుకుండ వుండేటివంటి వస్తువున్నది.

ఇప్పుడు ప్రపంచమంతా మనకు బైటవున్నట్లు తోచుతున్నది. బైట ప్రపంచము మనకు పెద్ద అనుభావానికి రాదు. అది భౌతికమే తప్ప- ఆధ్యాత్మికము కాదు.

నిజముగా మనకు శిరస్సు లోపలనుండి తోచేటివంటి పిండ- బ్రహ్మాండములన్నీ- యెరుక స్థానమందే తోయాలగాని, బైట కాదు. బైట నిజముగా ఏట్లూండాదంటే-ఎండమావుల నీళ్ళు-ఏట్లా వుండాయో-అలా వున్నది- ఈ బైట అంతకం టే సత్యముగా ఇది లేదు-అని చెప్పుతూ- ఇక:

40.కం|| యెరుకతో వచ్చిన విశ్వము యెరుకతో జనుగాని
నిల్వదీ బయలైతే యెరుకతో రాదెరుకతో బోదెరుక తనందేమి లేదు
ఇది నిశ్చయమురా వుండుంటెయీ యెరుకే తానౌరా యెరుకా
యెరిగిన వస్తు వెరుకాని తెలియూము యెరుకా యెరుగదు
బయలు నిట్టిదట్టిదియన నిది నిశ్చయమురా వుండుంటెయి
యెరుకే తానౌరా|| 9

భావార్థము: **"యెరుకతో వచ్చిన విశ్వము - యెరుకతో జనుగాని"**- ఇప్పుడు మీకు యెరుకతో వచ్చిన విశ్వము అంటే- ఇది అన్యోపదేశముగా- ఇంకొక్కరికి చెప్పినట్లు వుంటుందిగాని, నిజముగా యెరుకంటే- **"నేను"** అని అర్థము చేసుకోవాలి; నేను వస్తునే-విశ్వమంతా వస్తావున్నది; నేను పోగానే విశ్వమంతా పోతా వున్నది అని-అనుభావముగా చూస్తే- మనకు చక్కగా వున్నది వున్నట్లు తెలుస్తాది. అందుకు, **"యెరుకతో వచ్చిన విశ్వము - యెరుకతో జనుగాని నిల్వదు"**.

మరి, శిష్యుడు అంటాడు- ఈ **"బయలైతే"** అన్నాడు. అంటే, ఇది యెరుకతో రాదు- యెరుకతో పోదు, **"యెరుకతనందు ఏమి లేదు- ఇది నిశ్చయమురా! వుండుంటే ఈ యెరుకే తానౌరా"-"యెరుకా యెరిగిన వస్తు పేరుకాని తెలియుము"**. ఇప్పుడు, యెరక – మరుపులను- యెరిగే యెరుక ఇంకొక్కటి వున్నదని చెప్పి- ఇది నాకు మరుపు వచ్చింది; ఇప్పుడు జ్ఞాపకము వచ్చింది అని ఒక్క యెరుకే- తన మరుపునూ చెప్పుతున్నది; తన యెరుకనూ చెప్పుతావున్నది.

కాబట్టి- ఈ యెరుక- మరుపుల; రెంటినీ యెరుగేటివంటి- ఈ యెరుక- యెరుకేనని తెలియాలి కాని, యెరుక- మరుపుల రెంట్ని యెరిగేది పరిపూర్ణమని తెలియరాదు. ఎందుకు అంటే, యెరుకను కూడ, యెరిగిన వస్తువు నీవు కాబట్టి, నీవు **"సాక్షి స్వరూపము"** అని చెప్పి – నీవే **"అచల పరిపూర్ణమని"-** ఇవన్ని కదలుతావి. నీవు కదలవు అని చెప్పి ఈ రకముగా చెప్పడమువల్ల- కృష్ణ ప్రభువులవారు – నాయన! యెరుకతో వచ్చిన విశ్వము- యెరుకతో పోతున్నది- నిలువదు- ఈ బయలైతే, యెరుకతో రాదు- **"యెరుకతో పోదు. ఇది నిశ్చయమురా! వుండుంటే ఈ యెరుకే తానౌరా - యెరుకా యెరిగిన వస్తు పెరు కాని తెలియూము"**- యెరుకాని యెరిగినది- యెరుకే అని తెలుసుకో- పరిపూర్ణమని ఎప్పుడు కూడ అనుకోవద్దు.

"యెరుకా యెరుగదు బయలు - నిట్టిదట్టిది యననీది నిశ్చయమురా" – అని చెప్పుంటాడు.అంటే, నిజముగా బాగ ఆలోచించి చూసిన- యెరుకని యెరిగిన వస్తువు- యెరుకే కాని, పరిపూర్ణమని అనరాదు. కాని, అద్వైత బోధలో, యెరుకకుకూడ- నీవు విలక్షణుడువు- నీవే పరమాత్మ అని ప్రబోధిస్తారు. ఆ వాక్యాన్ని తీసివేసేదానికే- కృష్ణ ప్రభువు – ఈ కందార్థాన్ని వ్రాసినారు- ఇక, దానికీ దీనికి- విలక్షణాత్వాన్ని చెప్పుతాడు ఈయన:

41.కం॥ రవి తమసమున్న దెరుగునే ప్రమిమిల దావాగ్నిచదలు బట్టుటెరుగునా దివమును రాత్రి రాత్రినిదివమెరుగునే లేమి లక్ష్మిదేవి యెరుగునా అన్నమును భూదేవి యెరుగునా భవనాశ స్థితులు రాపాడేటి యెరుకాను భవనాశ స్థితిలేనిబయలట్లెరుగదు లక్ష్మిదేవి యెరుగునా అన్నమును భూదేవి యెరుగునా॥ 10

భావార్థము:"రవి తమసమున్న దెరుగునే"- సూర్యుడు ఎప్పుడైనాగాని, చీకటి వుండేది తెలుసుకొంటాడా! అంటే ఎప్పుడూ యెరుగడు. **"ప్రవిమిల దావాగ్ని చదలుబట్టుటెరుగునా"**–మరి, అగ్నికి చదులు పట్టింది ఎప్పుడైనా చూచేరా ! యెరుగదు కదా! **"దివమును రాత్రి - రాత్రిని దివమెరుగునే"**- పగులును రాత్రిగాని; రాత్రిని పగలుగాని; యెరుగునా! అంటే, యెరుగదు.

"లేమి లక్ష్మిదేవి యెరుగునా"–దరిద్ర్యాన్ని లక్ష్మిదేవి ఎప్పుడైనా చూశిందా ! **"అన్నమును భూదేవి యెరుగునా"**- అన్నమును ఎప్పుడైనా- భూదేవి చూచిందా! **"భవనాశ స్థితులు రాపాడేటి యెరుకాను –భవనాశ స్థితిలేని బయలట్లెరుగదు"**- ఇక, ఇది అదెరగదు–దాన్ని ఇదెరగదు– అనేదానికి- ఇన్ని ఉపమానాలు చెప్పినారు.

నాయన! సూర్యుడు–చీకటిని యెరుగడు; అగ్ని చెదులు పట్టేటిది యెరుగదు; పగులును రాత్రి యెరుగదు- రాత్రిని పగలు

యెరుగదు; లక్ష్మీదేవి దరిద్రాన్ని ఎప్పుడూ యెరుగదు; అట్లనే- అన్నమును - భూదేవి యెరుగదు- ఈ అన్నములు అన్నీ కూడ భూమిలో పుట్టుతున్నా- ఆ భూమి, ఎట్ల-ఈ అన్నమును యెరుగ లేదో-అట్లనే, **"భవనాశ స్థితులు రాపాడేటి యెరుకాను"-** చావు-పుట్టుకలు అనేటివంటి యొక్క-సృష్టి;స్థితి;లయాలును పొందేటివంటి యెరుకను- **"భవనాశ స్థితిలేని బయలు అట్లెరుగదు"** అని చెప్పి దీనికి-దానికి వున్నటివంటి విలక్షణత్వాన్ని- ఇన్ని ఉపమానాల చేత చెప్పినారు.

42.కం|| యెరుకైన భూతపంచక మెరుకకు చరణములు కటియు హృదయము గళమున్ శిరమును నయ్యేను క్రమమున ధరణి మొదల్ జేసి ఇట్లు తనయా గుర్తెరుగూ గగనము బయలం చనరాదీ మరుగూ యెరుగాకాకాశామే పరిపూర్ణ మనుచు కొందరు బల్కిరిది విని గురుదప్పి యుండేవు తనయా గుర్తెరుగూ గగనము బయలంచనరాదీ మరుగూ|| 11

భావార్థము: "యెరుకైన భూతపంచక మెరుకకు - చరణములు కటియు హృదయము గళమున్"-అయ్యింది. ఇప్పుడు యెరుక బ్రహ్మాండముయొక్క శరీరము. ఈ బ్రహ్మాండమంతా కలిసి శరీరముగా మారితే ఎట్లుంటాదంటే- భూమి పాదములుగాను; జలము కటిప్రదేశముగాను; అగ్ని హృదయముగాను; వాయువు కంఠ ప్రదేశముగాను; ఆకాశము శిరస్సుగాను వుండి ఈ బ్రహ్మాండ పురుషుడైనాడు. ఇది యెరుకయొక్క స్వరూపము; యెరుకయొక్క ఆకారము.

ఈ **"గగనము బయలంచనరాదు"-** ఈ ఆకాశమే, ఈ జ్ఞానమునే పరిపూర్ణము అని ఎప్పుడు కూడ అనరాదు. ఈ మరుగు యెరుగక, ఆకాశమే పరిపూర్ణము అని కొందరు పల్కినారు. ఆ ఒక్క విషయమునే గురితప్పి వుండేవు నాయన! అని అంటాడు. ఇప్పుడు, జ్ఞానమే సర్వమూ అయ్యింది.

కాబట్టి–పరిపూర్ణము కూడ జ్ఞానమే అవుతుంది అనే ఆశ చేత ఈ పెద్దలందరు కష్టపడి వున్నది. కాబట్టి, దాన్నినుండి ఆవిర్భవించి, దాంట్లోకి కలిసి పోతాదని చెప్పి –వాదము చేసేవారు ఎక్కువ వున్నారుగాని, నిజముగా విచారిస్తే– ఈ వాదము నిలిచేది కాదు. దాని లక్షణాలు దీనికి లేవు– దీని లక్షణాలు దానికి లేవు.

కాబట్టి, యెరుక ఆకాశ తత్వమే కాని, నిజ తత్వము కాదు.యెరుక శుద్ధ చైతన్యము–అవరణతో వుండేది కాని, నిరావరణలో వుండదు. కనుక కొందరు పలికినటువంటి మాటలకు కాదు– బయలు కాదు అని చెప్పి గురుడు ప్రబోధిస్తూ–ఇక అచల లక్షాణాన్ని–రెండు కందార్థాలతో, ఆయన ముగిస్తున్నాడు.

ఇలా, దీని లక్షణము దీనికి– దాని లక్షణము దానికి–వున్నది వున్నట్లే అర్థము చేసికొన్నవాడు– యెరుక బైలైతుంది అనిగాని; బయలు యెరుకైతుందనిగాని– ఎప్పటికీ పలకడు. ఈ రెండు లక్షణాలు–విమర్శలేనటువంటి వారికి–ఈ భ్రమలు పుట్టుతావి–అని కృష్ణ ప్రభువులవారు చెప్పుతూ:

43.కం॥ విత్తే చెట్టై పుట్టును విత్తైవిత్తనము రీతి వెలయును ధరపై విత్తుకుచెట్టుకి వేరే విత్తనమొకటున్న దనిన వినగూడదోయీ తనకుదా బుట్టునోయి వినవోయీ విత్తూ చెట్టుల రెంటివిధ మీ భూమెరు

గానట్లుత్తాబయలెరుగాదు సత్తూచిత్తులరెంట్ని వినగూడదోయీ తనకుదా బుట్టునువినవోయీ॥ 12

భావార్థము: ఇప్పుడు, మనము బీజ వృక్ష న్యాయముగా–ధర్మాన్ని ఆలోచన చేసి చూస్తే– విత్తనము మనకు చెట్టుగాపుట్టుతుంది. చెట్టుగా మారిన తర్వాత, విత్తనము ఎక్కడ వున్నదో– ఎవరికి తెలియదు– దానికి కూడ తెలియదు. మరి, చెట్టు పెద్దదైన తర్వాత–అది పూవులు పూసి; కాయలు కాసి– కాయలలో విత్తనాలు కోటాను కోట్లు–తీసుకొని వస్తాది.

అంటే, విత్తు చెట్టై పుట్టుతున్నది-చెట్టులోపల విత్తనము పుట్టుతున్నది. అంటే, ఆత్మ జగత్తుగా అవుతుంది. జగత్తునింక ఆత్మ ఉద్భవించు చున్నది. ఇవి మనకు ప్రత్యక్షప్రమాణము. అలా, లేకపోతె-సృష్టి నిలబడేకి కూడ వీలు లేదు. కనుక, విత్తే చెట్టైతుంది-చెట్టే విత్తైతుందప్ప-కాని, మనకు చెట్టు చివర విత్తనము మిగిలుతావున్నది. మల్లా, అది వృక్షమైతావున్నది.

అట్లనే, మానవులు సాధన జేసి- మొట్ట మొదట వుండేటివంటి-ఆత్మ తత్వాన్ని పొందుతాడు-తిరిగి మళ్ళీవాడు జగత్ రూపము ధరిస్తాడు. అందువల్ల, విత్తనము చెట్టుగా మారినచెట్టు విత్తనముగా మారిన- జనన-మరణాలు తప్పవు కదా! ఈ వాస్తవాన్ని -గుర్తెరిగినటువంటివారు -విత్తు, చెట్టు, విధము భూమి ఏట్టైల్లతే యెరుగదు.

అట్లనే, ఈ సత్తు-చిత్తులనేటివంటి యెరుక స్వరూపాన్ని-ఈ బయలు అలా యెరుగదు.అంటే ఇప్పుడు, విలక్షణమైన పదార్థాన్ని ఒక్కటి వేరే జేసి చెప్పుతున్నాడు. విత్తుకు చెట్టు-చెట్టుకు విత్తు పుట్టడము ఎట్లు సహజమో- ఇవి రెండుగా కలిసి -భూమికి ఎలాసంబంధము లేకుండ పెరుగుతున్నామో-ఆ రకముగానే-ఈ పరిపూర్ణమైన బయలుకు-అలా సంబంధము లేకుండ-**"నేను"**అనే **"విత్తనము"** -**"మేను"** అనే వృక్షము-రెండూ కూడ- దాని లోపల సంబంధము లేకుండా వుండాయి- అని చెప్పుతాడు.అట్లనే

44.కం॥ చెట్టే మూలము విత్తుకు చెట్టుకు మూలంబు విత్తుక్షితిపై రెండున్ పుట్టిన చచ్చిన రెంటిని ఘుట్టిగతాసెరుగకుండు

గదరా యీ నేలా నీ వీరీతిగనుగొనవేలా ఫూట్టుచూ గిట్టుచూ పొలుపొందు తనుపెరుక లిట్టివిచిత్రాములెన్నా డెరుగదు బయులూ గదరా యీనేలా నీవీరీతిగనుగొనవేలా॥ 13

భావార్థము: ఇంతకు ముందు కందార్థములో విత్తనానికి ప్రాముఖ్యము ఇచ్చి, ఈ కందార్థములో చెట్టుకు ప్రాముఖ్యము ఇస్తావుండాడు. **"చెట్టే మూలము విత్తుకు"**- నాయన! ఈ శరీరమే **"ఆత్మ"** అనే విత్తుకు మూలమైతావున్నది. **"చెట్టుకు మూలంబు విత్తు"** – ఈ చెట్టుకు, ఆ విత్తే మూలమైతావున్నది. ఇలా, చెట్టుకు మూలము విత్తు. **"ఈ క్షితిపై రెండున్"**- ఈ భూమిమీద- ఈ రెండూ పుట్టిన చచ్చిన; **"ఘుట్టిగతాసెరుగకుండు గదురా యూనేలా"**-నా యందు ఈ చెట్టు – ఈ విత్తనమౌ పుట్టుతా వున్నదని- భూమి ఎలాయెరుగలేదో- **"కదరా యూనేలా ! నీవి రీతి గనుగొనవేలా"**- నీవు ఈ రీతిగా- ఈ రకముగా తెలుసుకో, **"పుట్టుచు-గిట్టుచు పొలుపొందు తనుపెరుక - లిట్టిచిత్రాములెన్నా డెరుగదు బయులూ"**.

ఇలా, అచల లక్షణాన్ని తెలియ జేస్తూ- అచలమంటే ఇట్లుంటాది నాయన! యెరుకనేటివంటి బీజమునకు జగత్తనే వృక్షమునకు సంబంధము లేకుండ- అచల పరిపూర్ణము-ఎప్పటికీ స్వతః సిద్ధముగా వుంటుందని జెప్పి- అచల లక్షణాన్ని ప్రభోధించి- ఈ అధ్యాయమును ముగిసున్నారు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే సభావిజ్ఞాపనన్నామ ప్రథమోధ్యాయః"

సమాప్తి

"ఇక్కడనుండీ- యెరుక లక్షణము; యెరుకోత్పత్తి; యెరుకను విడపించుట అనేటివంటిది- ఈ బ్రహ్మాండమైనటువంటి విషయాలు- ఈ పరిపూర్ణ బోధ కేవలము 13 కందార్థాలే వున్నావి. ఇక, దీనియందు మనకు- చాల చక్కనైటివంటి విచారము వస్తాది.

ఇంతవరకూ- సభా విజ్ఞాపన; గురుశిష్యాన్యోన్య దర్శనము; తర్వాత అచల లక్షణము అనేటివంటి మూడు అధ్యాయములను చెప్పుకున్నాము.

అందులో, సంక్షిప్తముగా- రాబోయే ముందు అధ్యాయాలలో- బోధ విశేషముగా వుంటుందికాబట్టి మనము సభా విజ్ఞాపనను; గురుశిష్యాన్యోన్య దర్శానాన్ని ఆ రకముగా చెప్పినాము. గురుశిష్యాన్యోన్య దర్శనములో సాధన సంపత్తి కలిగిన వాడంటే ఎవరు? అనే దానికి సాధన చతుష్టయ సంపత్తి కలిగిన- ఆత్మ బోధ వేత్త సాధన సంపత్తిని పూర్తి చేసుకొన్నవాడు.

తాను **"అహం బ్రహ్మాస్మి"** అనే స్థితిని పొందిన తర్వాత- ఘోరసంసారమైన జనన-మరణములన్నీ- మల్లా తిరిగి తాను స్మరించడమువల్ల- దాన్ని, ఆయన నిజ-గురు సాంప్రదాయము దగ్గరికి వెళ్ళి; ఆ ఒక్క ధర్మాలిని విచారించేటివంటి పద్ధతిని అనుసరించి, అచల గురువు దగ్గరికి పోయినాడు.

గురువు దగ్గరికి వెళ్ళి ఈ ఘోర సంసార బాధను మాన్పమని అడగడము, దానికి ఈయన కొన్ని పద్ధతులు చెప్పడము,చంచల బుద్ధి మాని వినాలి- సాధనలలో అభిప్రాయముంటే- నాదగ్గరికి రావొద్దు-సాధనల జోలికి నేను వెళ్ళనునని ప్రమాణము జేయించికొన్నాడు.

చంచల బుద్ధిమాని వింటే- ఏ సాధన లేనట్టువంటి పరిపూర్ణ బోధను నెను చెప్పుతాను అని అనడము- శిష్యుడు చెప్పగా- నాయన! మొదలచలము నెరిగించెద అనె పద్ధతి క్రింద-అచల లక్షణాన్ని 13 కందార్థాల్లో చక్కగా చెప్పినారు

అచలమంటే, మనము నిరూపించేది కాదు- దానియొక్క లక్షణము ఇట్టిదని గ్రహించి చెప్పడమే- అచల లక్షణ బోధ; మరి , దాని లోపలనే-అచల పరిపూర్ణము ఎట్లుంటుందో- అనేక ఉపమాన, ఉపమేయాల చేత చెప్పినారు. ఇక- విదితముగా లేని యెరుక వివరింతునని చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ యెరుక లక్షణాన్ని నాల్గప అధ్యాయముగా ప్రారంభిస్తున్నాడు”

4. యెరుక లక్షణం–20

45.కం|| యెరుకే దేహేంద్రియములు యెరుకే వర్ణాశ్రమ ములు యెరుకే శృతులున్ యెరుకే నీవును నేనును యెరుకే సతిసోద రాదులెరుగుము వత్సా నేదీర్చెద నిదుగోనీయిచ్చా హరిహర బ్రహ్మాది సురనరగిరిసరి త్తరు మృగ ఖగ–చరాచరమూలు యెరుకాని యెరుగుము వత్సా నేదిర్చేద–నిదుగోనీయిచ్చా|| 1

భావార్థము: అని చెప్పి – ఇక్కడ ఈయనకు కలిగినటువంటి అనుభూతితో యెరుక సర్వ లక్షణ విలక్షణమని– యెరుకే ఇవన్నిటికీ అతీతముగా వున్నదని– యెరుక సన్నిధానమొలో– త్రిగుణాత్మకమైన మాయ–సృష్టి;స్థితి; లయాలు చేస్తావున్నది అని– ఈ బోధను విన్నటివంటి వాడు ఈ శిష్యుడు.

ఇక, ఆ బోధలకంటే, వ్యతిరేకముగా అంటే సృష్టి అంతా యెరుక ఎలా ధరించివున్నదో–సృష్టి స్వరూపము ఎలావున్నదో–దాన్ని కృష్ణ ప్రభులవారు చెప్పుతున్నారు.నాయన! **"యెరుకే దేహేంద్రియములు"**–యెరుకే దేహము– ఇంద్రియములు, ఇంద్రియ సమూహమంతా కలిసి దేహము. ఈ దేహము లోపల– అంతరింద్రియాలు; ప్రాణేంద్రియాలు; జ్ఞానేంద్రియాలు; విషయేంద్రియాలు; కర్మేంద్రియాలు అనేటి ఇంద్రియ సమూహమువున్నది. ఇదంతా కలిస్తే– మిగతా స్థూల దేహమవుతున్నది. కాబట్టి, యెరుకే వర్ణాలు; ఆశ్రమాలు. బ్రాహ్మణ; వైశ్య; క్షత్రియ; శూద్ర: అనేటివంటి నాలుగు వర్ణాలు–సృష్టి ఆదియందున నాతో కల్పింపబడినావి అని–**"చాతుర్వర్ణం మయా సృష్టం గుణ కర్మ విభాగషః"**– అని చెప్పి గీతయందున గీతాచార్యుడు చెప్పినట్లుగా, ఈ నాలుగు వర్ణములు నాతో పుట్టినావి.

అంటే, ఇది బ్రాహ్మణ; క్షత్రియ; వైశ్య; శూద్రాదులు కేవలము కులములే గాకుండ–వారు జేసేటివంటి పనులు కర్మలను పట్టి కూడ – వాళ్ళకు ఈ ఒక్క లక్షణాలన్ని చెప్పినారు.

వేదమును అధ్యయనము చేయడము; బ్రహ్మ విద్యను అధ్యయనము చేయడము; లోకములో పౌరోహిత్యము చేయడము; పంచాంగ శ్రవణము చేయడము; మరి వేదోపనిషత్తుల ధర్మాలను– తనను ఆశ్రయించినటువంటి శిష్యులకు ప్రబోధించడము, ఇవన్నీ బ్రాహ్మణ జాతి చేయువల్సినట్టువని చెప్పియున్నారు.

అట్లనే, ధర్మ సంరక్షణ; దుష్ట శిక్షణ; ప్రజల కరువు కాటకాల నుండి– బాధలు తప్పించుకొనడానికి తగిన సహకారము; దుర్మార్గాన్ని అదుపులో తెచ్చేటి శక్తి; ఇవన్నీ క్షత్రియ జాతికి కెటాయించి చెప్పినారు.

అట్లనే వాణిజ్య వ్యవస్థ– ఒక్క చోట ఉత్పన్నమైన వస్తువులను – ఇంకొక్క చోటుకి తీసుకోపోయి– వాణిజ్య దృష్టితో –వ్యాపార వృత్తిచేత ప్రపంచానికి సమాజానికి– సహాయ పడడము వైశ్య ధర్మమని చెప్పియున్నారు.

ఈ మూడు జాతులవారికి సేవలు చేయడము– శూద్రజాతి ధర్మమని జెప్పి– మనుస్మృతి ధర్మాలలో ఎన్నో చెప్పినారు.

అందుకే, ఈయన – యెరుకే వర్ణము; ఆశ్రమములు ఇక ఆశ్రమములు వున్నావి దీనిలో, మానవునికి నాలుగు ఆశ్రమాల ధర్మాలు స్వాభావికముగా వస్తావి.

బ్రహ్మచర్యము: మొట్టమొదటిది ఆశ్రమము;
గృహస్థము: రెండో ఆశ్రమము;
వానప్రస్థము: మూడో ఆశ్రమము; సన్యాసము.
నాల్గో ఆశ్రమము: సన్యాసము.

ఇది క్రమ పద్ధతిగా– క్రమ సన్యాసమని– వేదము చెప్పుతుంది.

బ్రహ్మాచర్యము విద్యను అభ్యసించేకే ఉపయోగించుకోవాలి; ఇక– జీవితమంతా తాను; తన కుటుంబము సుఖ–శాంతులుగా బ్రదికే దానికి– కావల్సినట్టు విద్యను సంపాదించుకోవాలి; బ్రహ్మాచర్యము విధ్యాభ్యాసమునకుగాను ఉపయోగించుకోవాలి.

గృహస్థము వంశాన్ని నిలపేదానికి, ప్రపంచములో తన యొక్క సంతతిని నిలిపేదానికి, గృహస్థ ధర్మాన్ని చేయాలి. ఈ గృహస్థ ధర్మము, ఇది రాజయోగము. ఇది అన్నీ ఆశ్రమాలవారిని పోషించే ధర్మమిది. తనతల్లి–తండ్రిని పోషించాలి; అతిథి అభ్యాగతులను పోషించాలి; రాజులను పోషించాలి; తన భార్య బిడ్డలను పోషించుకోవాలి; ఇంత మంది సంరక్షణ తన మీద వుండును,

కాబట్టి ఈ ఒక్క గృహస్థునికి, రాజయోగ ధర్మమని చెప్పి, అందరూ, ఈయన మీదనే ఆధారపడుతారు. కనుక, అందరినీ వీడే పోషించాలి కనుక– అన్నీ ఆశ్రమాలు పరాన్న భుక్కులై–వేరే వారి మీద ఆధారపడి జీవిస్తారు. గృహస్థుడు మాత్రము, తన స్వకష్టార్జితము మిదనే జీవిస్తాడని– రెండోది గృహస్థ ధర్మాన్ని చక్కగా ప్రబోధించారు.

ఆ తర్వాత– గృహస్థములో తనకు పిల్లలు పుట్టి పిల్లలు ప్రయోజకులైయ్యి, వారు సంసారానికి లోకములో చెడ్డ పేరు లేకుండ; దుర్మార్గము లేకుండ–వారి పని వారు చేసుకుని భార్య బిడ్డలను; తన తల్లిని; బాగ పోషించే యెాగ్యత వచ్చినప్పుడు, ఈయన గృహస్థమునుండి, శెలవు తీసుకోని, వానప్రస్థ ఆశ్రామానికి పెళ్ళాలి.

వానప్రస్థుడు అంటే, వనములో జీవించి ఒక సంవత్సరము; రెండు సంవత్సరాల కాలము తన పిల్లలయొక్క ప్రవర్తన జూసి, ఇక నా పిల్లలకు భయము లేదు, చక్కగా జీవించగలరు అనేటివంటి ధైర్యము వచ్చినప్పుడు, ఈయన దేశాటన చేయాలి. ఈ దేశాటన చేసి, తీర్థయాత్రలకు పెళ్ళడము, అక్కడ వున్నటివంటి ఆశ్రమాలలో పుణ్యాపురుషులను సందర్శించడము; అక్కడ జరిగేటివంటి బ్రహ్మా తత్వ విచారణ బాగ వినడము, అవగాహన చేసుకున్న, ఆయనికి అన్ని భ్రాంతులను సన్యసించే గుణము వస్తుంది.

సన్యాసము అంటే- విడువడము. ఈ విడువడము అనేటివంటిది- ఈ అచల సాంప్రదాయములో; అద్వైత సాంప్రదాయములో-సన్యాసము రెండు పద్ధతులుగా వుంటుంది.

ఎలాగంటే, **స్థూల సూక్ష్మ కారణ శరీరాలు** మాయేయని; ఈ మూడు శరీరాలుయొక్క ధర్మాలిని మేము వదలినాము అని; మేము సన్యాసులుమని-శంకరాచార్యులవారు అన్నారు. ఈ మూడు శరీరాలును వదలడము నిజమైనటువంటి సన్యాసము కాదు-ఆ **"అహం"** అనేటివంటి నాల్గో శరీరము-అట్లనే, మిగిలి వున్నది.

కనుక- అది సన్యాసము అని అనిపించుకోదు- నిజముగా "**అహంకారమును**" వదలినవాడే -"**నిజమైన సన్యాసి**" అని- శివరామ దీక్షితులు నిజమైన నిర్వచనముజేసి- ఇది **"సన్యాసము"**అంటే **"నిజముగా యెరుకను వదలినవాడే"- "సన్యాసి".**

ఈ విధముగావర్ణ ఆశ్రమాలను పూర్తి చేసుకొన్న తర్వాత- సమాజాన్ని నడిపేదానికి -స్మృతులు వచ్చినావి; శృతి ధర్మాలు-గౌతమ స్మృతి ధర్మమని; శంఖ లిఖిత విహిత స్మృతి ధర్మమని; పరాశర స్మృతి ధర్మాలను చెప్పి- ఒక్కొక్క యుగములో ఒక్కొక్క మహానుభావుడు-శృతులు జేసినారు.

బ్రాహ్మణులు ఏమి పని చేయాలి; వైశ్యులు ఏమి పని చేయాలి; క్షత్రియులు ఏమి పని చేయాలి; శూద్రులు ఏమి పని చేయాలి; అని చెప్పి స్వయంబూ మనువైనటువంటి వాడు-తొట్టతొలి బ్రహ్మకు పుట్టినవాడు-వాడు విశ్వాన్ని సృష్ఠి చేసిన తర్వాత- శాసనాలు చేసి- సమాజాన్ని నడిపేకి కావలసిన స్మృతులన్ని ఆయన కలిగించినాడు.

అందువలన, శృతి ధర్మాలన్నీ- రాజులకు ప్రబోధించి-రాజులచేత సమాజములోకి- విడుదల జేసి-సమాజమంతా- ఈ ధర్మాలాన్ని ఆచరించే తీరాలి-అలా ఆచరించక పోతే- రాజ దండనకు గుర్రైతారని చెప్పి ఈ శృతి ధర్మాలిని చెప్పించినారు.

అప్పుడు, గౌతమ స్మృతి ధర్మాలు, శంఖ లిఖిత విహిత స్మృతి ధర్మములు; పరాశర స్మృతి ధర్మములు, స్వయంబూ మను ధర్మాలు బాగ ఆలోచించి చూస్తే-శూద్రులను చాల హీనముగా చూసినంటివి అవి. ఏలాగా చూచినాడు శూద్రులనేటివంటి విషయము-వారు గౌతమ స్మృతి ధర్మము; పరాశర స్మృతి ధర్మములో-ఏమి చెప్పినారు బాగ ఆలోచన చేసి జూస్తే-శూద్రులను కేవలము సేవ జేసేదానికి మాత్రము బ్రహ్మ దేవుడు పుట్టించినాడు.

బ్రాహ్మణులు చెప్పినట్లు అందరూ పనులు చేయాలి; బ్రాహ్మణులకు సేవ చేయాలి; బ్రాహ్మణులు తినగా- పుచ్చిన జొన్నలు; పుచ్చిన గోగాకు; బక్కలుపడిన గోకాకు; అది(వారు) పారవేసినది తీసుకో పోయి శూద్రులు తినాలి; శూద్రులు ఊరు బైట ఇల్లుకట్టుకోవాలి; మాకు వారు పాడి పంటలు సమకూర్చి పెట్టాలని వారు స్మృతులు వ్రాసుకోవడము.

ఆడ పిల్లకు పది/పన్నెండు సంవత్సరాల లోపలనే వివాహము చేయాలి; అలా చేయక పోతే-పితృ లోకములో వుండేటివంటి-పితృదేవతలందరూ కూడ శాపమిస్తారని, అది మహా నరకము; కాబట్టి పెండ్లి పదేండ్లుకు, పండేండ్లుకు చేయాలని శాసనాలు జేసి, ఆ కాలములో అమాయక పిల్లలకు పెండ్లిండ్లు చేసేటివారు.

ఇక- తర్వాత శూద్రులు వేదము వినరాదు. ఒక వేళ విన్నారంటే-చెవులలో సీశము కాచి పోయాలి; ఆ తర్వాత ఒక వేళ వాడు నోటితో ఉచ్చరించాడంటే, వాని నాలుకను తెగ కోయాలి; ధిక్కారము జేసి,వాడు వేదము పలికినాడంటే వాని తల తీసేయాలి; అని, ఈ రకమైనటువంటి శాసనాలు జేసి, రాజులద్వార- ఈ స్మృతి ధర్మాలన్ని పెట్టినారు.

కాబట్టి, ఈ యెరుకే స్మృతి లన్నీ చేసిపెట్టింది నాయన! ఇది వర్ణాలు చేసింది; ఆశ్రమాలు చేసింది; స్మృతులు చేసింది. **"యెరుకే నీవును నేనను -యెరుకే సతిసోదరాదులు"**. ఇక, నీవు

అనేటివంటిది- నీవు నన్ను ఎలా గుర్తెరుగుతున్నావో- నేను నిన్ను అలా గుర్తెరుగుతా వున్నాను.కాబట్టి, ఇద్దరమూ యెరుక స్వరూపులమే - యెరుకంటే అన్యమైనవారు కాదు.

"యెరుగుము వత్సా - సేదిర్చేదనిదుగోనీయిచ్చా"- ఇది మన చుట్టు వుండేటివంటి సమాజమున మనము దేవతలను నిర్మించు కొన్నాము.త్రిమూర్తులు వున్నారు.

ఇక అష్ట-దిక్పాలాది దేవతలు, మిగిలిన దేవతలు అందరూ వున్నారు; అట్లనే, బ్రహ్మాండ నిర్ణయములో- సరస్సులు, పర్వాతాలు; నదులు; సముద్రాలు; ఇవన్ని కూడ యెరుక స్వరూపమే- యెరుకనింక వచ్చినావి- అని చెప్పి ఇదిగో సేదీర్చెద నీ యుచ్చ.

"హరిహర బ్రహ్మాది సురనరగిరిసరి - తరు మృగ ఖగ-చరాచరమూలు"- హరిహరలు బ్రహ్మ- ఈ త్రిమూర్తులను, సుర-అంటే దేవతలు; అష్టదిక్పాలకలు; నర అంటే మానవుల; గిరి అంటే పర్వాతాలు; సరి- అంటే సరస్సులు; తరువులు-అంటే వృక్షాలు; మృగములు అంటే- అడవి మృగాలు; ఖగములు అంటే - పైన తిరుగేటి పక్షులు; నాయన! ఇంత ఏల! ఈ చరములు అచరములు; కదలేటివి-కదలకుండా వుండేటివన్ని కూడ యెరుకే అని తెలియుము.

ఇప్పుడు, యెరుక నిర్వచనము- గురుశిష్యాన్యోన్య దర్శనములో ఏమి చెప్పినారు?- గురువుగారు ఆయన- **"తానేననకను నుండిన దాని కి పేరేమి ?''** అన్నప్పుడు - బయలు అన్నారు, మరి, **"తానేననుచున నేననియుద నేసెవ్వరు ?"** అన్నప్పుడు- లేని యెరుకవు అన్నాడు; ఇప్పుడు యెరుక నేను యెరుక నీవు- అని గురువు చెప్పుగానే- **"నేను యెరుకను"** అనేటివంటి అనుభూతి శిష్యునికి వచ్చినది.

ఇక, ఇప్పుడు ఈ సృష్టిని చెప్పుతున్నాడు- ఇదంతా యెరుకేరా అని. ఇప్పుడు ఏమని భావించాల వీడు. ఆ యెరుకను నేనే కనుక ఇవన్నీ నేనే. దేహేంద్రియములు, వర్ణాశ్రమములు,శృతులు;

ఇక ఇంతవరకూ చెప్పిన- హరిహర బ్రహ్మాది సుర నర గిరి తరుమృగ ఖగ- ఈ చరాచర జగత్తంతా **"నేనే"**-అనే భావము వచ్చినప్పుడు యెరుకే ఇవన్నీ అయ్యినావి. అన్నట్లు చెప్పితే- యెరుకకు పరోక్ష జ్ఞానము, నీకు పరోక్ష జ్ఞానమే కాని- ప్రత్యక్ష జ్ఞానము వుండదు.

ఆ యెరుకను నేనేనని అనుభవము కలిగినప్పుడు – ఈ చరాచర సృష్టింతా నేనేనటువంటి ఒక్క చక్కటి అనుభూతి వస్తాది. ఇక ఇప్పుడు నీకంటే వేరు ఏమీ లేదు అని చెప్పి- ఈ చెప్పేటివంటి బోధ నిజమైనటువంటి బోధ- నిజమైన అద్వైతము- నిజమైన బోధ. ఇక- ఇదంతా మాయతో పుట్టింది. అదంతా త్రిగుణాలతో పుట్టినది; ఇది పంచభూతాలతో పుట్టింది అని ఈ విధముగా చెప్పుతా పోయారు.

నీవు ఎవడో నీకు అర్థము చిక్కదు. నీ స్వరూపమే తెలియదు. ఈ ప్రపంచమంటే ఎమో తెలియదు. కాబట్టి, ఇప్పుడు ఇదంతా **"నేనని"**-స్థూలముగా కనబడేటివంటి ప్రపంచమంతా- ఈ కందార్థములో- ఇదంతా యెరుకే నాయన! అంటే, ఇదంతా నీవేనని అనేటివంటి భావము- స్థూల ధర్మము అయ్యిన తర్వాత సూక్ష్మముగా ప్రవేశిస్తున్నాడు.

46.కం॥ యెరుకే విద్యావిద్యలు యెరుకే ప్రణవంబు నాదమె రుకే కళయున్ యెరుకే బిందువు చిత్సత్తెరుకే ఆనందమివి నీవెరుగా

సద్బుద్ధి నీ నా మాటలెరుకేనిబద్ధీ యెరుకే నిర్గుణ సగుణాలెరు కే యెరుకకుయంత యెరుకో నేనిది యంత యెరుగ జేసితి నీ వట్లెరుగూ సద్బుద్ధి నీ నా మాటలెరుకే నిబద్ధీ॥ 2

భావార్థము: సర్వము తెలుసును అనేటివంటి సర్వజ్ఞుడు నీవే; నాకు ఏమీ తెలియదు; నేను మూర్ఖుడను; నేను అవివేకిని; నేను అజ్ఞానిని; అనేటివంటి కించజ్ఞుడు నీవే; అవిద్యా నీవే; విద్యా నీవే; **"యెరుకే విద్యావిద్యలు - యెరుకే ప్రణవంబు"**-ఇక, ఈ

ప్రణావాన్ని గురించి; ప్రణవోపనిషత్తు మొదలుకొని–ఎంతో మంది పెద్దలు **"శబ్ధ బ్రహ్మము"**; ఈ ప్రపంచములో వుండేటివంటి సకల విద్యలు తెలుసుకొనేదానికి– ఈ **"శబ్ధ బ్రహ్మమే"** మూలము; అదే **"ప్రణవము",** అదే– **"అ"**కార, **"ఉ"**కార; **"మ"** కార; అర్ధ మాత్రకల చేత– దేహ చతుష్టయమై– నాలుగు అవస్థలను అనుభవించుతూ వుండే వస్తువు అదేనని– మాండ్యోకపనిషత్తులో– ఒక్క **"ప్రణవానికి"** మాత్రమే అని చెప్పి– నిర్వచనము చేస్తాడు.

"అ"కార, **"ఉ"**కార; **"మ"** కారమనే మూడు మాత్రకలు వున్నావి.

"అ"కారము: **స్థూల శరీరము;**

"ఉ"కారము: **సూక్ష్మ శరీరము;**

"మ" కారము: **కారణ శరీరము;**

అర్ధ మాత్రకమైనటువంటిది– మహాకారణ శరీరమైనటువంటిది–**"ఆత్మ"**. ఈ మూడు అవస్థలును అనుభవించేటివంటి వాడు ఎవడు? –అంటే, ఈ ఒక్క **"ఆత్మ"**– 25 తత్వములుతో కూడుకుని; ముఖమును సింహాసనముగా చేసుకుని; విరాట్ స్వరూపము చేత–**"విశ్వుడు"** అనే పేరు చేత– ఈ **"వైశ్వానరుడు"**–అనే పేరు చేత– ఈ **"జాగ్రదావస్థను"** అనుభవిస్తా వుండేది **"నేనే"** –అంటే **"నీవే".**

ఆ రకముగానే– స్వప్నావాస్థలో– 17 తత్వాలతో కూడుకొని, కంఠ ప్రదేశాన్ని– పరిపాలనగా చేసుకోని– **"తైజసుడు"** అనే పేరు చేత–**"స్వప్నావస్థను"** అనుభవించుతుండే వాడు **"నీవే";** ఇంతకంటే అన్యము లేదు– అది**"నేనే".**

ఇక, అవిద్యతో మనస్సు కలిసి– ప్రపంచమును మరచిపోయి– కేవలము నిద్రావస్థగా **"ప్రాజ్ఞుడు"**– ప్రజ్ఞ లేనటువంటివాడు; ప్రజ్ఞ అజ్ఞత్వము కలిగినటువంటివాడు; ప్రాజ్ఞుడుగా వుండి; కారణ శరీరమును– **"సుషుప్తి"** అవస్థలో అనుభవిస్తా వుండేటివంటి

"ప్రాజ్ఞుడు"–"నేనే". ఈ మూడు శరీరాలుయొక్క–అనుభవాలను చెప్పుతూ– మూడు శరీరాలుయొక్క– అనుభవాలను చెప్పుతూ– మూడు శరీరాలకు సాక్షిగా వుండేటివంటి– మహాకారణ శరీరమైనటువంటి **"తెలివి"–"నేనే".** ఇలా, ఎప్పుడైతే– ఈ ప్రణవాన్ని– నాలుగు రకాలయొక్క అవస్థలను పొందుతావుండే వాడవు **"నీవే".**

ఇక ఈ **"ప్రణవము"** –సహస్రారమందున శుద్ధచైతన్యమై– అంటే, నీ స్థానములో పుట్టి –అది నోటిద్వార; చెవుల ద్వార– ప్రపంచములోకి వెళ్ళి ఈ వాంగ్మయమునంతా– ధన్యాత్మకము; వర్ణాత్మకము అనేటివంటిపద్ధతుల చేత– వైఖరి పలుకు చేత; మధ్యమ; పశ్యంతి; పరావాక్ రూపములో– ఈ ప్రణవము సూక్ష్మాతి సూక్ష్మముగాను; స్థూలాతి స్థూలముగాను పరిణమిస్తాది.

ఈ స్థూలాతి స్థూలముగా పరిణమించినప్పుడు బ్రహ్మాండమంతా వ్యాపించి– బ్రహ్మాండములో వుండే శబ్ద తరంగాలలో వుండే భావాలను తీసుకుని – సుఖామో–దుఃఖామో అనుభవిస్తాది– ఇట్లనుభవించి– ఈ **"ప్రణవము"**–తిరిగి సుషుప్తావస్థ రాగానే– తన స్వరూపమైనటువంటి ఆత్మయందు లీనమైతున్నది. ఈ విధముగా ప్రణవము ప్రతి రోజు– **"నాద బిందు కళాత్మకం దశనాద బేధ వినోదకం"**– ఈ దశ విధ నాదాలుచేత ఆనందిచేటివంటిదే– **"నాదము".**

ఇక–**"కళ"** వున్నది. ఇది స్వయం ప్రకాశ బ్రహ్మము. ఇది **"అణోరణీయాన్".** ఈ స్వయం ప్రకాశ బ్రహ్మము–అంతర్నాళ ముఖాంతరము లోపల వుండి– త్రైలోక్యములను తనలోప్రతిబింప చేసుకుంటూ– నేత్రముల ద్వార బ్రహ్మాండములోకి వచ్చి బ్రహ్మాండములో వుండే కళలు–అంటే, దీపాలు; సూర్యుడు;చంద్రుడు; నక్షత్రాలు– అన్నిటినీ చూచి–అన్నిటికీ, ఇది పలానిది; పలానిది. ఇది సూర్యుడు; ఇది చంద్రుడు; ఇవి నక్షత్రాలు; ఇవి దీపాలు; అని పేర్లు పెట్టుకుంటూ– అన్ని వెలుగులకూ వెలుగై తనే స్వయం వెలుగుగా– **"జ్యోతిషాం**

అపోజ్యోతిః"- ఈ జ్యోతులుకంతా తండ్రి అన్ని జ్యోతులను పుట్టించనటువంటి **"ఆత్మ"** పై, ఇది ప్రపంచములోకి వచ్చి; తిరిగి మళ్లా, తన స్వస్థానానికి వెళ్ళి, ఈ కళలన్నీ- ఉపసంహరిసికొనేటివంటి- ఈ వినోదమైన తర్వాత-దాన్ని ఉపసంహరిస్తాది.

ఇక **"బిందు"** వున్నది- ఇది జడరూపమైన గాలి; ఇది బుద్ధి రూపమైనటువంటి- అంత్రేంద్రియముతో కలిసి- ఈ శరీరములో నఖశిఖ పర్యంతమూ తిరుగుతూ-షట్ చక్రాల లోపల వుండి- కర్మయానము; పితృయానము; దేవయానము అనేటివంటి మార్గాలులో- ఈ ప్రాణాన్ని ప్రయాణింప జేసి-శరీర పోషణకూ; దేవతా పోషణకూ; తర్వాత- ఇది ధర్మపోషణకూ- ఇది కారణ భూతముగా వున్నది అనే పద్ధతిలో బిందువును చూస్తా వుండాడు- నాయన! ఇవన్నీ యెరుకే-అంటే **"నాద బిందు కళలన్నీ కూడ నీవే"**.

"యెరుకే బిందువు చిత్సత్తెరుకే ఆనందము"

"సత్తు" అంటే, మూడు అవస్థలుకూ లోపుల వుండి చెడకుండ- మూడు అవస్థలు – ఏ తరమిద తిరుగుతా వుండావో- ఆ **"తెరస్వరూపమైనటువంటిదే"**-"సత్" పదార్థము. **"చిత్తు"** అంటే, స్థాన బేధాలును పట్టి, ఎక్కడెక్కడ ఏమేమి- గుర్తెరుగాలునో- అదన్నీ యెరుగేటివంటి **"జ్ఞానాన్ని"**- **"చిత్తు"**-అని పేరు. ఇదే **"జీవుడు"-"ప్రత్యగాత్మ"**.

ఇక-దీని లక్షణమేమి లంటే-- నిజముగా **"ఆనందమే"**- దీనియొక్క లక్షణము ఏ పని జేసినా; ఏ వ్యవహారము జేసినా, **"ఆనందము"**- దానికి స్వరూపముగా వుండాలి. నీవు జేసే- సకల పనులలో- నీవు కోరే చివరి ఫలితము ఆనందము. నీవు సత్తుగా వున్న, చిత్తుగా వున్న; **"ఆనందమే లక్ష్యము"** అండ-పిండ- బ్రహ్మాండాలన్నీ-సృజించుకోని, దాంట్లో విహరించిన- నీకు ఆనందమే లక్ష్యము. కాబట్టి, **"ఆనందము వినీ పెరుగూ సద్బుద్ధీ నీ నామాటలెరుకే నిబద్ధీ"**- నీ మాటలు- నా మాటలు అంతాకూడ- "యెరుకే"-అంటే. **"నీస్వరూపమె" యెరుకే నిర్గుణ**

సగుణాలు". చూడండి సృష్టికి పూర్వము నిర్గుణముగాను, నిద్రావస్థలో నిర్గుణముగాను, జాగ్రదావస్థలో సగుణముగాను; సృష్టికి వచ్చినప్పుడు సగుణముగాను, ఒక వస్తువే పరిణామము చెందుతావున్నది.

అంటే, నీవు జాగ్రదావస్థలోకి వచ్చితే–**"విశ్వరూప"** మైతావు. నిద్రావస్థలోకి పోతే– **"అవ్యక్త"** రూపమైతావు. అంటే, నిర్గుణ – సగుణములు – నీవే నాయన! రెండోది లేదు.

"యెరుకే యెరుకకు యంత"– వరే. ఈ మొత్తము సేచప్పినదంతా– యెరుకకే–ఏమంటే, **"నీ స్వరూపానికే"**– ఇదంతా– ఈ రకముగా **"యెరుగూ సద్బుద్ధీ"**– నీవు ఈ రకముగా ఎప్పుడయితే **"సమస్తమూ నేనేననే భావము యెరుగుతావో"**– అప్పుడు, నీకు ఈ భేద బుద్ధులు మొత్తము నశించి పోతావి. అన్యమైన పదార్థము వున్నది అనడముగాని; అన్యమైన పదార్థము పొందాలనే భ్రాంతిగాని; ఏమి లేకుండ స్థితి కలుగుతుంది.

ఇక, కారణములోకి పోతున్నాడు–అది స్థూలమైయ్యినది; అది మధ్యమ సూక్ష్మమైయ్యినది; ఇప్పుడు, కారణ స్వరూపానికి ప్రయాణము చేస్తారు ఈయన – బోధలో:

47.కం|| యెరుకే ఇహపర సౌఖ్యము లెరుకే జ్ఞానంబు జ్ఞేయ మెరకే మోక్షం బెరుకే భక్తి విరక్తులు యెరుకే సంకల్పమని నీపెరుగూ సత్కీర్తి యెక్కడి కౌర యెరుకా సంపూర్తి యెరుకే జీవుండీశు డేరుకే తదేకత యెరుకే సర్వము నే గుర్తెరిగీ చెప్పితి ఈ కీలెరుగూ సత్కీర్తి యెక్కడికౌర యెరుకా సంపూర్తి || 3

భావార్థము: నాయన! యెరుకే ఇహపర సౌఖ్యములు; ఇహములో ఉన్నప్పుడు–సుఖము కొరకు– ప్రక్చందన వనితాది భోగములను, ధన ధాన్య సంపదలనూ, మరి, భార్య–బిడ్డలయొక్క ఆనందాన్ని; ఇహములో వున్నావారు– కావాలంటాది– మరి, ఈ ఇహమును వదలి పెట్టి పోతావు కదాంటే– నేను స్వర్గములో కూడ స్థానాన్ని సంపాదించుకుంటాను.

ఎట్లు సంపాదించు కుంటావు? దాన ధర్మాలు చేస్తా; యజ్ఞ-యాగాదుల జేస్తా; అన్న-చత్రాలు కట్టిస్తా; నాలుగు కూడల(నాలుగు రోడ్డులు కలిసే చోటు) దగ్గర బావులు తోడిస్తా; బాట సారులు నివసించేకి వనాతరాలు వేపిస్తా; గోదాన భూదాన హిరణ్యాదాన మున్నగు దానలు చేస్తా; ఇవన్నిటినింక కలుగుపుణ్యమును- పరలోకములో-సుఖము అనుభవించేదానికి ఉపయోగించుకుంటానంటే, ఇది ఎవరు కోరుతున్నారు?

ఇహములో సుఖమును అనుభవించిన నీవే కదా! లోకములో నీవు సుఖము కోరుతా వుండేది. అంటే, యెరుకే- ఇహ-సౌఖ్యములు – ఇహ సుఖముగాని; పరసుఖముగాని యెరుకే.

ఆ తర్వాత, నీకు "**యెరుకే జ్ఞానంబు జ్ఞేయము**"-జ్ఞానమంటే తెలుసుకొనేది; జ్ఞేయమంటే –తెలియబడేది. నీవు ఏ పరమాత్మను తెలుసుకోవాలన్నా- ఆ పరమాత్మ జ్ఞేయ స్థానములో వుంటుంది; ఏద్దైతే-తెలుసుకోవాలనే తపన జెందుతా వున్నదో, ఆ జ్ఞానము జ్ఞాన స్థానములో వుంటుంది. అంటే, నాయన! నీవు ఆ లోకాన్ని నీవే నిర్మించుకున్నావు కాని- ఆ లోకము ఇంకొక్కటి కాదు. పలాని చోట స్వర్గము వున్నది అంటే-దానికి పోయే మార్గము ఏదని-నీవు అన్వేషణ జేయవల్సిందే-అది ఇంకొక్కరు చేసి పెట్టేది కాదు. కాబట్టి **"జ్ఞానము నీవే"** అంటే తెలుసుకునే వాడు నీవే- పొంద బడే వాడువు నీవే.

ఇక మోక్షం- ఇక బంధమును గుర్తెరిగినాక మోక్షము కావాలని కోరుతున్నది. బంధము ఎక్కువైనప్పుడు నేను ఈ బంధనమును భరించలేను స్వామి! నాకు మోక్షము కావాలనే కోరిక ఎవరికి పుట్టుతున్నది. నీకే పుట్టుతున్నది.

యెరుకే భక్తి చేస్తాది. విరక్తి పొందుతున్నది. భక్తి ఏమీ దేవునితో ఏదో ఒక అనిర్వచనమైనా అవాంగ్మాన సగోచరమైనా-ఈ మానవ లోకములో పొందేకి వీలు లేనటువంటి సుఖము దేవుని దగ్గర వున్నది అని-దేవుని మీద భక్తి చేస్తారు. భక్తి అంటే, విభక్తముగానివంటిది. విడదీసేకి వీలు లేనటువంటిది.

అవిచ్ఛిన్న తైలధారవలే- మనము నీళ్లు పోస్తే-చుక్కలు చుక్కలు –బొట్లు బొట్లు వస్తాది- గాని; తైలాన్ని- నూనెనుగాని ధారగా పోస్తే-ఏట్లా చక్కగా- విచ్ఛిన్నముగాకుండ వుంటుందో- ఆ రకముగా భావమును దైవముతో జోత గలిపి-అవిచ్ఛిన్న ధారవలే అది భక్తి. భయముతో గూడిన ప్రేమ భక్తి. భయము వుండాలి. ప్రేమ వుండాలి.

దైవమును ఏమైనగాని అపరాధము జేస్తే, సర్వనాశనమై పోతాననే భయముండాలి; దైవమును మరిస్తే- నాకు గతులు లేవని ప్రేమవుండాలి. ఇలా, ప్రేమతో కూడినటువంటి యొక్క భయముతో కూడిన ప్రేమే- నిజమైన భక్తి- ఈ విధముగాభక్తి వచ్చిన తర్వాత-వానికి సుఖానికి నోచుకొనేటివి; సుఖము కాదనేటివి మీద విరక్తి వస్తాది. దైవము నిజమని తెలిసినాక వీనికి సంసారము మీద వైరాగ్యము వస్తాది కదా! రెండు భరించ లేడు విడు. రెండు మూటలు మోయలేడు. కాబట్టి వినికి భక్తిలో విరక్తి వస్తాది.

"యెరుకే సంకల్పమని నీపెరుగూ సత్కీర్తి"- నాయన! యెరుక సంకల్ప రూపము జేసే-సృష్టి చేస్తాది. సంకల్ప రూపము ధరించక పోతే- యెరుకకు సృష్టి చేసేకి రాదు. కాబట్టి, **"యెరుకే సంకల్పమని నీపెరుగూ సత్కీర్తి- యెక్కడికౌరా యెరుకా సంపూర్తి"**–మరి, ఏన్నాళ్ళు పుట్టిందో ఇది 125 దో కలియుగమని- యుగాలు లెక్కపెట్టేవారు చెప్పుతున్నారు.

అంటే, 500(ఐదు వందలు) యుగాలాయ్యినప్పటికీ కూడ- నీకు ఇప్పటికి కూడా- జననమరణాలు పొంది. శాంతి లేకుండ పరితపిస్తూ వున్నావంటే- ఇది ఎప్పుడు సంపూర్తి అయ్యితుంది? ఇది యెక్కడికి యెరుక సంపూర్తి అయ్యితుంది నాయన! అందవలన, యెరుకకు సంపూర్తి కావాలన్నప్పుడు-దానికి నిజమైనటువంటి స్థితి తెలియాలి.

"యెరుకే జీవుండీశుడేరుకే తదేకత"–చూడండి **"యెరుక"** అనేది ఒక్క పదార్థము. అదే చైతన్యమైన వస్తు అది నీ

నిజ స్వరూపము. ఆ స్వరూపము అవిద్య అనేటువంటి అద్దములో, ప్రతిభింబించి **"జీవుడు"** అయ్యినాడు.

జీవుడు అయ్యితానే నీకు ఆ జీవ గుణాలన్నీ వచ్చినావి- నేను అజ్ఞాని; నేను పాపిని; నేను దరిద్రుని; నేను రోగిని; నాకు సుఖము కావాల; నాకు ఇది కావాల: కామ క్రోధాదిలు చేత పీడింపబడుతావుండాను; ఆశ-పాశముల చేత బంధింపపడినాను; ఈ కలవరింపులు అన్నీ వస్తావి. ఎవరికి?

ఆ శుద్ధ చైతన్యమైన **"ఆత్మ"** అవిద్యేయందు ప్రతి ఫలించి జీవుడు అయ్యినాక- ఇక, వీడు కష్టపడుతాడు- ఇదంతా ఎవరునుండిఅన్వేషణ జరిగి; ఎవరు దీనికంతా కర్త; ఈ జగము ఎవరు పుట్టిస్తా వుండారు? ఎవురు పోషిస్తా వుండారు. **"నేను శుద్ధ చైతన్యమైనటువంటి పరమాత్మనే"**, నేను ఈ మాయయందు ప్రతిఫలించి, సర్వజ్ఞుడు అయ్యిన- ఈశ్వరుడయ్యినాను. సర్వజ్ఞుడు అంటే అర్థమేమి?

సర్వమును తెలుసుకోనేటివంటివాడు. ఇప్పుడు సర్వమును తెలుసుకొనేటివంటి- **"ఈశ్వర శక్తి"** ఎవరిది? **" నిజముగా నీదే"**. నీవు లోపల జరిగే గుణాలాన్ని తెలుసుకోవాలి. నీవే ఇంద్రియాలికి వచ్చి- చెవులలోకి వచ్చి శబ్దాలు వినాలి; కన్నులులోకి చూడాలి; నాలుకులోకి వచ్చి- రుచులు చూడాలి; సర్వేంద్రియముల లోపల **"నీవే వచ్చి చూడాలి"**

కాబట్టి, **"నీకంటే అన్యమైయ్యినటువంటి పదార్థము లేదు"**- అందువల్ల, ఈశ్వరుడు – జీవుడు నీవే అయ్యినావురా! ఈ జీవేశ్వర ఐక్యము కొరకు- యోగాలు; భక్తులు; మార్గాలు; దేవతలు అన్నీ- నీవే పుట్టించి కున్నావు. కాబట్టి, **"ఇవన్నీ కూడ యెరుకే"**- **"జీవుడు-యెరుకే; ఈశ్వరుడు- యెరుకే"** జీవేశ్వర ఐక్యము- ఇప్పుడు, వీనికి ఎంత ఆనందమాయ!

అవిద్య తీసివేస్తే – జీవుడు వెళ్ళి పోయి, మాయను తీసివేస్తే ఈశ్వరుడు–వెళ్ళిపోయ; **"వుండేది ఒక్క చైతన్యమే"**ఆ అద్దము తీస్తే – ఆ బొమ్మ పోయింది, ఈ అద్దము తీస్తే ఈ బొమ్మ పోయింది– వుండేది–**"నేనొక్కడే"**. అలా, **"శుద్ధ చైతన్యమైనటువంటి తత్వమును తెలుసుకొని"** ఆహా! జీవేశ్వర ఐక్యమైపోయింది అని – ఆనందపడేది– **"నీవే"**– ఇంకొక్క పదార్థము లేదు.

నాయన! ఇంత ఎందుకురా! **"యెరుకే సర్వము నే గుర్తెరిగీ చెప్పితి"–"ఈ కీలెరుగూ సత్కీర్తి –యెక్కడికౌర యెరుకా సంపూర్తి"**– ఈ కీలు యెరుగురా బిడ్డా! ఎందుకు నీవు– సంపూర్తిగా – ఆశా–పాశాల్లో పడిపోతావని– గురుడు ఎచ్చరిక–చేస్తే అప్పుడు, ఈ ఒక్క స్వరూపము యెట్టిదో– మనకు ధ్యానము చేస్తే కాదు. తపస్సు చేస్తే కాదు! నిజముగా విచారణ చేయాలి.

ఎట్లు నాకు జీవత్వము వచ్చింది; ఎట్లు నాకు ఈశ్వరత్వము వచ్చింది; ఎలా నాకు శుద్ధచైతన్యము వచ్చిందని –గురువు దగ్గర కూర్చొని విచారణ చేస్తే– జీవ బంధము తొలిగి పోతున్నది; ఈశ్వర బంధము తొలిగి పొతున్నది.

ఈ శుద్ధ చైతన్యమైన నీ స్వరూపము శిఖాపక్షము వీధిలో శింశుమార చక్రమునందు సహస్రారమందు– నీవు స్వయంప్రకాశ బ్రహ్మమై వున్నావు. ఇది వుత్త శుద్ధ చైతన్యమే– ఇక, ఇక్కడ ఏమీ వుండదు. అది బ్రాహ్మీమూహూర్థమందు– తెల్లవారు జామున ఈశ్వరనియందు ప్రతిఫలిస్తానే, ఒక్క సారి బ్రహ్మాండ కిరణాలాన్ని వచ్చేస్తావి. బ్రహ్మాండమంతా పుట్టుతున్నది.

ఆ తర్వాత నీవే హృదయ స్థానములో వుండే– జీవునితో ప్రతిఫలిస్తావు; జీవుడు నేను –అనే బుద్ధి వస్తాది. నీవే బ్రహ్మాండాన్ని సృష్ఠించుకుంటూ వుండావు. నీవే పరితాపము చెందుతా వున్నావు. ఔరా! ఇవి రెండు– నాయందే ఉత్పన్నమైయ్యీ– నాయందే లీనమైతా వున్నావి. నేను దీనికై ఎందుకు పరితపించాల– అనే యదార్థ జ్ఞానము

వస్తే- "నీవు అధిష్ఠాన చేతనము"- ఇక, నీవు దానికిగాను పరితపించేటివంటి పని వుండదు.

"యెక్కడికౌరా యెరుకా సంపూర్తి"- నీవు దాన్నీ- సంపూర్తి చేసే మార్గమును అవలంభించకుండ- ఎన్ని కష్టాలు పడ్డ - ఇది రాదు-అని ఈ మూడు కందర్థాలలో - బాహ్య ప్రపంచాన్ని; మధ్య ప్రపంచాన్ని; కారణ ప్రపంచాన్ని; జీవేశ్వరులను విచారించి; ఇక సహజముగా- నిన్ను ఎలా- ఈ యెరుక ప్రపంచ రూపముగా వచ్చి నిన్ను- నీవు ఎలాబంధింప చేసుకుంటూ వుండావో చెప్పుతున్నాడు.

48.కం|| చింతల తోటన నెరుకే వింతల పుట్టిల్లనంగ వెలశిన దెరుకే తంతుల ^ఏటన యెరుకే పంతములకు చూడ మూల బలమన్న నెరుకే జగజ్జనన స్థలమన్న నెరుకే భ్రాంతుల కెల్లాను పట్టాణమన జెల్లి కాంతాది రూపులు గల్పించుటకు మూల బలమన్న నెరుకే జగజ్జనన స్థలమన్న నెరుకే|| 4

భావార్థము: ఇక, **"భ్రాంతుల కెల్లాను పట్టాణమన జెల్లి కాంతాది రూపుల గల్పించుటకు మూల బలమన్న నెరుకే"**- ఇక ప్రపంచ రూపములో వున్నటివంటి యెరుక ఇది. **"చింతల తోట"**- చింతలను పండించేటివంటి తోట; వింతలకు పుట్టినిల్లు అయ్యినటువంటిది; తంతులకు పేట అయ్యినటువంటిది; వింతలకు పుట్టినిల్లు అయ్యినటువంటిది;

ఇప్పుడు రాజకీయ తంతులు ఎలానడుస్తావున్నావి చూడండి- అంటే, అనేక తంతులు- ఒకరిఒకరు జయించిలాని; ఒకరికొకరు మోసము చేయాలని ఒక తంతుల పేట యెరుకే. **"పంతములకు చూడ మూల బలమన్న నెరుకే"**- అనేక కారణాలు చేత యుద్ధాలు చేయడము- అనేకమైన విరోద తత్వాలు సమకూర్చ కోవడము- దీనికి మూల బలమన్న యెరుకే **"జగజ్జనన స్థలమన్న నెరుకే"**- జగత్తు పుట్టు చోటన్న నీవే- ఇంకొక చోట లేదు- యెరుకే

ఇక, **"భ్రాంతుల కెల్లను పట్టాణమున జెల్లి"**- భ్రాంతులన్నీ- ఈ పట్టణము లోపలనే వున్నావి-అన్నీ భ్రాంతులు. ఈ పట్టణము లోపలనే చలావణి అయ్యెతున్నది; **"కాంతాది రూపుల గల్పించుటకు మూల బలమన్న నెరుకే "**- ఇక పురుషులకు స్త్రీలుగాను, స్త్రీలుకు-పురుషులు గాను, మోహాన్ని పుట్టించేది- ఈ యెరుకే-అని చెప్పి ఈ యెరుకను చెప్పుతూ- ఇక, ఇక్కడికివచ్చి- అద్వైతము ఎలా చెప్పుతుందో- ఆ మాట చెప్పుతున్నాడు.

49.కం॥ అన్నియు తానై తనకవి పన్నుగ వేరనుచు నోట బలుకు
చు మరితా నన్నిటి నెరుగే యెరుకై యున్నానని యెరుకే యరుకనూ హింపుచుండూ తనలో తానే మోహింపు చుండూ యెన్నో విచిత్రాలీ యెరుక శాతలు వింటే వున్నాది లేదు లేకున్నాది కల దాని వూహింపు చుండూ తనలో తానే మోహింపుచుండూ॥ 5

భావార్థము: చూడండి అన్ని తానే ఇప్పుడు చెప్పినటువంటి దానిలో, ఏది కూడ తనకు కానదిలే- సృష్టంతా తానే: జీవేశ్వరులు తానే: త్రిమూర్తులు తానే; అండపిండ- బ్రహ్మాండాలు తానే; ఇన్నీ అయ్యా- ఇక్కడికి వచ్చి నాకు ఏమీ-చెప్పుతుందంటే- ఇవన్నీ నేను కాదు- ఇదంతా మాయ; నేను ఇవన్నిటినీ- యెరుగే యెరుకై వున్నాను; నేను ఆత్మనై వున్నాను;

నాకు జనన మరణాలు లేవు; నాకు ఈ వికారాలు లేవు అని చెప్పి- ఇది నోటా పలుకుతా కూర్చుంటాది- మళ్ళా, తనలో, తానే మోహించుతా వుంటుంది- ఇవన్నీ నేనే; ఇదంతా నేనే నటువంటిది పని చేస్తాది. ఈ విధముగావూహించడము మోహించడము; దీనికి పరిపార అయ్యెపోయింది.

కాబట్టి, **"యెన్నో విచిత్రాలీ యెరుక శాతలు వింటే"**- ఏన్నయ్యా! వున్నది లేదంటుంది- లేకున్నది కలదంటున్నది; ఇలా-

చిత్ర -విచిత్రాదియొక్క ప్రపంచాన్ని అంతా సృష్టించుకొని, ఆనందము దుఃఖము అనభవిస్తావుండేదంటే- ఈ యెరుకే-అంటే "నీవే"- అనేటివంటి విష్యాన్ని చెప్పుతూ- ఇక ఉపమానము ఈయన చెప్పుతున్నాడు.

50.కం॥ వినుమూర్ణ నాభి తా బుట్టిన మీదట సృజనజేయు దినముహరించున్ ఘనమగు పట శతకోట్లను తన లోపలి దారము నను తానట్టేచనునూ అట్లెనే యెరుక తా బుట్టి కనునూ పనిబూని బ్రహ్మాండ భాండనంతము లాను క్షణము లోపల ద్రుంచి కనరాక వే వేగ తానట్టే చనునూ అట్లెనే యెరుక తా బుట్టి కనునూ॥ 6

భావార్థము: పూర్ణనాభి అంటే సాలెపురుగు. ఈ సాలె పురుగు పటాలు అల్లుతున్నది. అంటే మంచి బట్టలు వలలాగ అల్లుతున్నది-ఆడ-ఈడ పెట్టి అ వలలాగ వుండె బట్టమీద పడినటువంటి- క్రిములను, పురుగులను తింటూ కూర్చుంటాది. మల్లా దాన్ని ఎత్తివేస్తాది. ఎత్తి వేసి మల్లా ఇంకొక చోటు పెట్టు కుంటాది నాయన!

ఈ సాలె పురుగు దృష్టాంతాన్ని నీవు ఎంత ప్రత్యక్షముగా చూస్తున్నావో- అట్లే నేను అనే యెరుక- సాలె పురుగు, పని బూని బ్రహ్మాండ భాండములను అల్లుతున్నది- మొత్తము అండ-పిండ బ్రహ్మాండములన్ని ఎక్కడ వుంటే అక్కడ అల్లుతున్నది.

ఇప్పుడు కన్ను తెరచి చూస్తే; ఇదంతా ఎవడో చేసినట్లు అనుకుంటూ వున్నది. మరి, రాత్రిపూటలో కన్ను మూసుకుని- కల రూపములో వచ్చేటివంటి బ్రహ్మాండాన్ని ఎవడు అల్లుతావున్నాడు- అట్లు నీవే అల్లుకోవాలి.

కాబట్టి, ఈ విధముగాపని బూని బ్రహ్మాండ భాండము- అనంతములను ఒక్కటి కాదు- అనంతమైనటువంటి బాంధములన్ని

అల్లి– క్షణము లోపలనే కనరాక– ఇప్పుడు పోయే వాళ్లకు టైము పట్టుతావున్నదా ! రెప్ప పాటులో లేకుండా పోతున్నదిరా ! దీనియొక్క లక్షణము ఇంతే; ఇంతకంటే–అధికము లేదు అని చెప్పి– చక్కని ఉపమానమిది.

దీక్షితులు వారు కూడ వూర్ణనాభి ఉపమానము సరిగావున్నది అన్నాడు ! ఇది సరియైనటువంటి ఉపమానము నీవు ఎలాసాలే పురుగువో– ఎలా ఈ బ్రహ్మాండ బాండములాన్నీ అల్లుకుంటూ వుండావో– అవన్నీ ప్రత్యక్ష ప్రమాణముగా చూడవచ్చంటూాడు.

ఇక, ఏ వస్తువు ఎట్లాయ్యితుందంటే ఏకము ద్వంద్వమయ్యే గుణము దీనికి వున్నది. ఒక పురుషునికే వాని బీజములో స్త్రీ పురుషులు– ఆ స్థానమునుండి –ఎలాతయారై వస్తున్నారో–ఏకములో ధ్వంధ్వము–ధ్వంధ్వములో ఏకము, ఏకము–అనేకము; అనేకము– ఏకమయ్యినటు లక్షణము దీనికున్నది.

కాబట్టి– ఆయన యెరుక ధ్వంధ్వ రూపముగా ఎలా కనబడతున్నది అనే దానికి అనేక ఉపమానాలతో చెప్పుతున్నాడు.

51.కం|| తల్లితండ్రులు జీవేశులు యిలవ్యోమము లేను మేను లెరుక మరువులున్ కలమేల్కలు శుక్లాశ్రమంబులు నీరాన్న ములు ప్రకృతి పురుషడాల్మగడూగానై యెరుక కెరుకే కానబడూ తెలశీ బయలున్నాది దెలశీ ఈ తెలివిని తెలివిచాతనే వట్టితీశి వేయుము ప్రకృతి పురుషుడాల్మగడూగానై యెరుక కెరుకే కానబడూ|| 7

భావార్థము: తల్లితండ్రులు; జీవేశులు; యిలవ్యోమము; నేను మేను; యెరుక మరువులు; కల–మేల్కలు; శుక్ల–శోణితములు; నీరు– అన్నములు; ప్రకృతి–పురుషుడు; ఆలు–మగడుగానై యెరుక – యెరుకే

కనబడు. ఈ ధ్వంధ్వాలాన్నీ కూడ–అదే అయ్యి కనబడతున్నది–ఇటువంటి దానితో–తెలిసి బయలు వున్నాది. తెలసి, ఈ తెలివిని – తెలివిచాతనే పట్టి తీసివేయుము – ప్రకృతి–పురుషుడు; ఆలు–మగడుగా కనబడుతున్నది.

నాయన! చూడారా ! ఈ ధ్వంధ్వంలన్ని చెప్పుతాను అని: తల్లితండ్రులుగా అవుతుంది; జీవుడు_ఈశ్వరుడుగా అవుతున్నది; భూమి–ఆకాశముగా అవుతున్నది; నేను– మేనుగా అవ్వుతున్నది; యెరుక–మరుపులుగా అవుతుంది; కల–మేల్కలు అవుతున్నది; శుక్లము–శోణితము అవుతున్నది; నీరు–అన్నము అవుతున్నది; ప్రకృతి–పురుషుడైతున్నది; ఆలు–మగాడుగా అవుతుంది; ఈ విధముగాధ్వంధ్వ రూపముధరిస్తాది కాబట్టి, ఈ యెరుక– ఈ రకముగా అవుతుంది నాయన!

ఇన్ని రూపాలుగా ధరించే, ఈ తెలివి చేత– పరిపూర్ణ పరబయలును వుండ జూసి; దీన్ని వదలిపెట్టు. అట్లైతే, ఈ తిప్పలు అన్నీ నీకు తొలగి పోతావని– యెరుక లక్షణములలో ఇవన్నీ కూడ చక్కగా ప్రబోధిస్తూ వున్నాడు.

ఇక– దీన్ని ఏకము చేసే దానికి –శిష్యునిలో ఇన్నాళ్ళ వేరుకపోయినటువంటి నేను వేరు; ఇంద్రియములు వేరు; దేహము వేరు; అనేటివంటి భావాన్ని ఏకము చేసే దానికి– ఇన్ని ఉపమానాలుతో ఆయన చెప్పుకుంటూ వస్తున్నాడు అట్లనే, ఇంకొక ఉపమానము ఈయన చెప్పుతున్నాడు:

52.కం|| నొక దేహదారి తనువున సకలావస్థలు జనించి చనిన విధమునన్ అకలంకమైన బయలులో ప్రకటంబై లేని యెరుక బయలుండ జూచీ తన ముచ్చట పరికించి లేచీ నొక కొంత శేపైన వుండేటందుకు లేక సకలాము తనవెంట జనుదేరుజను బట్టి బయలుండ జూచీ తన ముచ్చట పరికించి లేచీ|| 8

భావార్థము: ఇక- **"ఒక దేహదారి తనువున - సకలావస్థలు జనించి చనిన విధముగా"**-ఇప్పుడు మనము ఒక్కసారి దేహము ధరించినాము-దీనికి బాల్యము వచ్చింది; కౌమారము వచ్చింది; యౌవ్వనము వచ్చింది; వార్థికము వచ్చింది; బ్రహ్మచర్యము వచ్చింది; గృహస్థము వచ్చింది; వానప్రస్థము వచ్చింది; సన్యాసము వచ్చింది; అవధూత అయ్యింది; - ఒక దేహదారి తనువులోనే- బ్రాహ్మణ; క్షత్రియ; వైశ్య; శూద్రాదులు-అందరూ కూడ - ఈ దేహము మీదనే- పెట్టుకొన్నటివంటి పేరులు.

నాయన! ఒక్క దేహము మీదనే, ఇన్ని అవస్థలు జనించి పోతున్నావో- జనించి పోయిన విధమున- **"అకలంకమైన బయులులో"**-కళంకము లేనటువంటిది; కుంఠితము కానటువంటిది; సర్వకాల సర్వావాస్థలలో వున్నటివంటి ఆ బయలందున-**"ప్రకటంబై లేని యెరుక"**- ఇది లేని యెరుక అని-తనను తాను గుర్తెరిగుతాది.

"ప్రకటంబై లేని యెరుక బయులుండ జూచీ "-ఈ లేని యెరుక పరిపూర్ణమైనటువంటి- నిజ తత్వాన్ని జూచి- **"తన ముచ్చట పరికించి లేచీ"**- తన ముచ్చటను బాగ జూచి- ఆ తర్వాత లేచి- **"ఒక కొంత శేపైన వుండేటందుకు లేక"**- ఇక ఆ తర్వాత- రెప్ప పాటులో పోయేవాళ్లను చూస్తున్నా కూడ- మల్లా ఇది నిత్యము; సత్యము; శాశ్వతము అనే భ్రాంతికి- లోను కాకుండ వుండే నిమిత్తమైయ్యే- గురుడు బోధను దృఢము చేసేదానికి ఇవన్నీ చెప్పుతున్నాడు.

"తన ముచ్చట పరికించి లేచీ నొక కొంత శేపైన వుండేటందుకు లేక సకలాము తనవెంట జనుదేర"-అన్నీ దానివెంబడి పోతాయి. ఒక్క **"తెలివి"** వున్నప్పుడే సృష్టి అంతా వుంటుంది. ఆ ఒక్కటి తెలివి లేచి పోయిందంటే ఈ సృష్టి అంతా తన వెంటనే లేచి పోతున్నది.

"సకలాము తనవెంట జనుదేరజను"-మొత్తము లేపుకొని వెళ్ళి పోతున్నది. ఎప్పుడూ? బట్ట బయలుండ జూచీనప్పుడు. తన

మచ్చటను బాగ పరికించి లేచి పోయినప్పుడు ఈ రకముగా ఆయన చెప్పుతూ– ఇక, ఇది ఎలావచ్చింది–ఎలాపోతుంది, అనేటివంటి దానికీ కూడ– ఆయన ఒక్క మంచి ఉపమానము చెప్పుతున్నాడు.

53.కం|| మేలుక సుషుప్తి లోపల నేలేలింతనకు దాను యేతెం

చు నోగుర్తాలీల బయలు లోపల వాలాయము తనకుదానే వొచ్చునో

యన్నా వచ్చి హెచ్చి చచ్చునోయన్నా ఈ లోపలనే బట్ట బయలున్న

దెరిగితే యే లోకమున నిల్వజాలదు దెరుగకుంటే వొచ్చు నోయన్నా

వచ్చి హెచ్చి చచ్చునోయన్నా|| 9

భావార్థము: "మెలుక సుషుప్తి లోపల" – చూడండి యెరుక ఎలా పుట్టింది? ఎలా తోచింది? –అంటే. ఇది చక్కనయ్యేనటువంటి ఉపమానము. మరి, ఏమీ తని, ఈ తెలివి, నిద్రావాస్థలో కల తనకు తానే వస్తాది. ఎవరు పిలవనిది. ఎవరు సృజన చేయనిది–తనకు తానె వస్తాది. ఆ ఉపమానమునకు అర్థమైతే ఎట్లైతే–ఏది తోస్తావున్నదో– ఆ రకముగానే, గుర్తుకూడ, ఈ గుర్తెరిగే– యెరుక బయలు లోపల– **"వాలాయము తనకుదానే వచ్చును"** వాలాయము అంటే మొత్తము తోకంత వెంటపెట్టుకుని వస్తుంది– సృష్టినంతా వెంటపెట్టుకుని వస్తాది ఇది. **"వచ్చి–హెచ్చి–చచ్చునోయన్నా"**–వస్తాది–బాగ పెరుగుతున్నది. 70–80 యేండ్లు వున్నదని–అనిపించుకుంటుంది–తదనంతరము చనిపోతున్నది.

కాని, ఈ మూడు క్రియలు– జరిగే లోపాల –వచ్చి–హెచ్చి–చచ్చే లోపాల– ఈ మూడు పనులు జరిగేలోపల– ఈ లోపలనే–బట్టబయలు ఉన్నది అని యెరిగితే– ఈ వచ్చి–హెచ్చి–చచ్చే–లోపలనే ఈ పరిపూర్ణతత్వాన్ని – యెరిగితే– **"యేం లోకమున నిల్వజాలదు"**– యెరుగకుంటే–వస్తాది– హెచ్చుతున్నది–చచ్చుతున్నది– ఇవే తిప్పలు వుంటావి.

ఎందుకు అంటే- జన్మలు వుండావా- లేదంటే- తనకు తాను జన్మలేదు అని- తెలుసు కోనేవరకూ- కోటి మందిచెప్పినా- తాను ఒప్పుకోడు. తనకు తెలియాలి- నాకు ఈ విధముగా జన్మ లేదు- ఇదిగో, ఇది సత్యమైనటువంటి పదార్థము అని తనకు తెలియాలి గాని- నాకు తెలిసి, నీకు జన్మ లేదు-అంటే, అది పొయ్యేది కాదు. ఆ గురువునుగాని, విడిచి పెట్టుతాడు.

కాని వాడు వాని పద్ధతిని-వదలి పెట్టడు. కాబట్టి, ఈ రకముగా వచ్చి-హెచ్చి- చస్తాది ఈ వచ్చి-హెచ్చి-చచ్చే లోపలనే- ఈ నిజధర్మాన్ని- తెలుసుకోని పోతే- ఇక, ఏ లోకములో పుట్టడు. అలా తెలియకుండ పోతే- ఇక, వచ్చే గుణము దీనికి వున్నదని చెప్పుతున్నాడు. అట్లనే :

54.కం|| ఆటాడి యాడకుండను ఆటాడిన మేను బొమ్మ యాటాడకనే ఆటాడు నెరుక యనియెడి యాటాడించేటివాడు యతడేర కర్తా అంతటికీయా యచలామకర్తా చేటు పాటుల రెంటిచే

వచ్చు ఫలము ముమ్మాటికి కనుభవించి మరణ జననములొంద యతడేర కర్తా అంతటికీ ఈ యచలామకర్తా|| 11

భావార్థము: "ఆటాడి యాడకుండను - ఆటాడిన మేను బొమ్మ"-ఇప్పుడే జాగ్రదావస్థలో- ఈ మేను బొమ్మ- అన్ని ఆటలు ఆడుతా వున్నది రాజు అయ్యింది. మంత్రి అయ్యింది; సేవకుడు అయ్యింది; రకరకాలు బిక్షగాడు అయ్యింది; లక్షాధికారి అయ్యింది- ఈ బొమ్మ ఆటలన్ని ఆడించి. ఇది ఆడకుండా వుంటుంది.

ఎప్పుడు? పడుకుంటానే మరి, ఈ బొమ్మ ఆడి ఆడకనే- లోపల ఇంకొక ఆటాడుతున్నది. అది సూక్ష్మ శరీరము. స్వప్నావస్థ- ఆ ఆట. అది స్టార్ట్ చేస్తాది అది. అందుకు, **"ఆటాడి యాడకుండను - ఆటాడిన మేను బొమ్మ ఆటాడు నెరుక**

యనెడి - యాటాడించేటివాడు - యతడేర కర్తాఅన్నిటికీ - ఈ యచలామకర్తా - చేటు పాటుల రెంటిచే వచ్చు ఫలము - ముమ్మాటికి కనుభవించి మరణ జననములొంద - యతడేర కర్తా - అన్నిటికీ - ఈ యచలామకర్తా".

మరి, వేదములు, ఉపనిషత్తులు; శాస్త్రాలు; గురువులు ఏమి చెప్పుతున్నారు? ఆ యెరుక అకర్త-దేహేంద్రాయలకు ఈ బంధాలన్ని వున్నాని- ఈ ఒక్క సుఖ-దుఃఖాలన్ని దేహేంద్రియములకే కాని, ఆత్మనైన నాకు కాదు అన్నారు. అనుభవములో జూస్తే- అన్ని నేను జేసినాను; నేను చేసినాను అనే. అనుభవము చెప్పుతావున్నది.; నేర్చిన మాటల చేత-అవన్ని, దానివి- నేను ఈ విధముగా ప్రక్కన వున్నానంటాడు. అట్ల అనగూడదు అని చెప్పుతాడు **"యాటాడించేటివాడు - యతడేర కర్తా"**- అకర్త అంటే **"అచలమే"**- నీవు అకర్తవు కాదు- **"నీవు కర్తవు".**

అందువల్ల, ఈ **"అచలము అకర్త"** అంతటికి ఈ యచలమకర్తా - **"చేటూ-పాటుల రెంటిచే వచ్చు ఫలము"**- ఇప్పుడు మంచి పనులు చేస్తాది; చెడ్డపనులు చేస్తాది. ఈ వచ్చినటువంటి ఫలితాన్ని అనుభవించేది తానే. మరి, తాను ఫలితాన్ని అనుభవించే. కోరిక లేకపోతే - పనులేమిటికి చేస్తాది; కర్మలు ఎందుకు చేస్తాది. ఫలితాన్ని అనుభవించాలనే ఇచ్ఛ వున్నది.

కాబట్టి ఇదే కర్త. అచలము ఎప్పుడూ కూడ కర్త కాదు- అది అకర్త. అని చెప్పి _ ఈ కర్తృత్వాన్ని దేహేంద్రియాలికి అంటుకట్టి- నేను అకర్త అని తప్పించుకొన్నటివంటి ఆత్మ బోధను పరిపూర్ణ బోధలోకి వచ్చి- వరే, కర్తవు నీపై వుండగా- దానిలోని- జడపధార్థములైన దేహేంద్రియాల మీద ఎందుకు వేస్తావు?- నీవే కర్తృత్వము వహిస్తా వున్నావు.

కాబట్టి- చేటు-పాటు ఫలము అనుభవించేది **"నీవే"**- అని నిష్కర్షగా- ఎందుకంటే, వీడు అద్వైతాన్ని అంతా నేర్చుకుని

వచ్చిన శిష్యునికి– ఆ బంక వదలిపేయాలంటే– ఈయన, ఈ రకమైనటువంటి బోధంతా చెప్పాల్సి వచ్చింది. ఇక, సృష్టి మనకు నాలుగు ఖండాలుగా కనబడతున్నది. అందుకు.

55.కం|| దేహమును జూచు కన్నులు దేహమునకు పేరులేని తీరున యెరుకే కోహం కస్త్వం తవ దాసోహం సోహంబటంచు చూచుచుండు సుమీ తనకు తానే తో చూచుండు సుమీ దేహి దేహము లానే తెరగూన ప్రసరించి దేహము గాని విదెహిగా తనను తా జూచూ చుండు సుమీ తనకు తానే తోచూచుండు సుమీ|| 10

భావార్థము: దేహమును చూస్తుండే – మన కన్నులు– మన దేహాన్ని చూస్తున్నావి. కాని, దేహానికి వేరే అయ్యితావా! వేరుగా వున్నావా! అంటే, దేహమును చూసే కన్నులు దేహానికి ఎటా లెదనీ– ఆ రకముగానే ఈ దేహమును జూచే– ఈ దేహి కూడ వేరు లేదు. అయ్యినా– ఇవి మెరుగు వున్నట్లుగా మాటలాడుతుంది.

ఈ యెరుకే– కోహం నేను ఎవ్వడును? కస్త్వం– నీవు ఎవ్వడువు? తవ దాసోహం– నేను నీ దాసుడను; సోహం– నేనే దేవడను; అని కూస్తాది. ఇది– ఇది ఎన్ని రకాలుగా పిలుస్తాది– నేను ఎవ్వడునో తెలియదంటాది; నేను ఎవ్వడునంటాది, నీవు ఎవరు అంటుంది; నేను దేవుడను–నేను నీ సేవకుడు అని అంటుంది, నేను– నీ దాసుడని– నేను నీ సేవకుడు అని అంటుంది; నేను దేవుడను– అంటుంది; ఒక్కొక్క ఉపాధిలో ఒక్కొక్కటి చేసి కదా!

ఇప్పుడు , ఈ దేవతలంతా ఎక్కడనుండి వచ్చినారు– ఈ ఉపాధి గుణాలతోనే– ఈ దేవతలంతా పుట్టినారు. ఈ ఉపాధిలతోనే– భక్తులంతా తయారైవున్నారు. వాన్ని దేవుని చేసుకుంట– ఇది దిగదు– మల్లా నాకు ఏమి? తెలియదు స్వామి! నేను అజ్ఞాని స్వామి– నాకు నీ అనుగ్రహము

వుండాలి స్వామి అంటాడు. అంటే, ఈ అన్ని పనులు చేస్తుండేది ఒక్కటే! రెండో పదార్థము లేదు. బాగ చూడండి నాలుగు తరగతి

వాళ్లే వుంటారు. ఒక్కడు- నేనెవరు అనేవాడు; ఒక్కడు నీవెవరు అనేవాడు; ఒక్కడు నీ దాసుడు అనేవాడు; ఒక్కడు- నే దేవుడు అనేవాడు. ఈ నాలుగే ఈ నాటకలంతే ఈ సృష్టిలో వుండే దేవతా భక్తులందరూ కూడ; నేను దేవుడు అని ఎవుడు అంటాడు- ఎవుడు అనలేదు. పాపము-నీవు దేవుడని వీళ్లు వెంటపడి నారు పాపము- ఏమి చేస్తారు నేను దేవుడు అని ఒక్కరైనా అన్నరా!

ఎవరు అనలేదు, అందరూ, బాధ పడినారు-అందరూ, ఏడ్చినారు-కృష్ణుడు ఏడ్చినాడు; రాముడు ఏడ్చినాడు; బాబ ఏడ్చినాడు; అందరూ ఏడ్చినారు; కాని, మీరు ఏడ్చినాను-మేము వదలమని వీళ్లు వెంటపడినారు. వెంటపడి వారి మీదపడి- బాధలు పెట్టుకుంటున్నారు.

కాబట్టి, ఇదిగో నాయన! ఈ రకముగా వుంటుంది. **"తవ దాసోహం సోహం"**-నేను తన దాసుడను అంటుంది, నేనే దేవుడను అంటుంది. ఇలా-**"దేహ దేహములానే తెరగున ప్రస్రించి"** దేహై దేహములు దానితో పుట్టి- **"దేహము గాని - విదేహిగా"**- నేను దేహముగాదు,

నేను దేహము లేనివానిని, నేను ఆత్మను; నేను చైతన్యమని- అంటుంది నయన! ఈ రకముగ వినవద్దు. **"చూచుచుండు సుమీ - తనకు తానే తోచూచుండు సుమీ"**-ఇలా, చెప్పిన తర్వాత- ఈ మేలుక -సుషుప్తిల విషయము చెప్పినాము. కాబట్టి- ఇప్పుడు:

56.కం॥ పిండ బ్రహ్మాండబులురెండును యీ రెంటిలోని రెండహాములు _ ఈ ఖండాములు నాల్గు గూడి యుఖండంబగు
యెరుక రూపు గనరా మా తండ్రి ఇది దెల్పిన ఘనుడే తల్లిదండ్రీ
ఖండాఖండములూగ గనిపించె **యెరుకానే** దండీదనేటి యుద్ధం
డూల కలసైన గనరా మా తండ్రి ఇది దెల్పిన ఘనుడే తల్లితండ్రి ॥ 12

భావార్థము: ఇక సృష్టి మనకు నాలుగు ఖండాలుగా కనబడతున్నది. పిండాండము–బ్రహ్మాండము; బ్రహ్మాండాన్ని శాసించే కర్త; పిండాండాన్ని శాసించే కర్త; అనుభవించే కర్త ఈ నాలుగూ కూడిన కూడ– అఖండమైన యెరుక ఒక్కటే అని చెప్పడము వల్ల– అద్వైతము పరిపూర్తి అవుతుంది.

ఇక్కడ ఇక, ఇక్కడ ఎప్పుడు కూడ– ఇక ద్వైతాన్ని ప్రతిపాదించే దానికి వీలు లేదు– పిండ బ్రహ్మాండములు; బ్రహ్మాండము ఎలా ఏర్పడిందో మనకు భద్రాద్రి రామ శతకములో క్రింది విధముగా తెలిపియున్నది.

వసుధా జలంబగ్ని వాయు వాకాశంబులివి పంచ భూత
మల్వీటియందు రక్త శుభ్రాసీత యుక్త ధూమ్ర సునీల
ములు గంధ రస రూపములును స్పర్శ శబ్దంబులును
క్రియాశక్తి జ్ఞానేచ్ఛాది శక్తులు వరపరా శక్తి ల–వ–ర–యు
అ– అజవిష్ణు త్రయుంబకేశ్వర సదాశివులు నొండొం
టికి స్థిరముగాను వర్ణగుణశక్తి బీజ దేవతలు
నుండు నీకు నే గుణములు లేవు నిర్మలుడవు

అని బ్రహ్మాండ సృష్టి ఎలా అయ్యిందో– ఆ బ్రహ్మాండమును ప్రతి పాదిస్తూ–సదాశివుడు; సదాశివునికంటే స్థూలము. **"హం"** బీజము;

"హం" బీజముకంటే –స్థూలము పరాశక్తి; పరాశక్తికంటే స్థూలము శబ్ద తన్మాత్ర; శబ్ద తన్మాత్రకంటే –ఆకాశభూతమైయ్యి– ఆ తర్వాత దాని నించి– విడవబడినటువంటి శక్తి– సదాశివుడు నుండి **"ఈశ్వరుడు"**–విడువబ్డి– ఈశ్వరునికంటే స్థూలము

"యం" బీజము; **"యం"** బీజముకన్నా స్థూలము – ఆది శక్తి; ఆది శక్తి కన్నా స్థూలము– స్పర్శ తన్మాత్ర; స్పర్శ తన్మాత్రకన్నా స్థూలము –వాయు భూతమై– ఇవి రెండు భూతాలు తయారైనావి. తర్వాత, ఈశ్వరనుండి– రుద్రుడు ఏర్పడ్డాడు;

రుద్రునికన్నా స్థూలము - **"రం"** బీజము; **"రం"** బీజముకన్నా స్థూలము - జ్ఞాన శక్తి; జ్ఞాన శక్తి కన్నా స్థూలము- రూప తన్మాత్ర; రూప తన్మాత్రకన్నా స్థూలము - అగ్ని భూతము; అట్లనే రుద్రనుండి విడవబడిన దేవుడు విష్ణువు; విష్ణువు కన్నా స్థూలము.

"వం" బీజము; **"వం"** బీజముకన్నా స్థూలము - ఇచ్ఛా శక్తి; ఇచ్ఛా శక్తి కన్నా స్థూలము- రస తన్మాత్ర; రస తన్మాత్రకన్నా స్థూలము - జల భూతము; ఆ రకముగానే విష్ణువు నుంచి విడబడినవాడు బ్రహ్మ; ఈ బ్రహ్మ నిజముగా విచారించి చూస్తే- బ్రహ్మకంటేకంటే స్థూలము.

"లం" బీజము; **"లం"** బీజముకన్నా స్థూలము - క్రియా శక్తి; క్రియా శక్తి కన్నా స్థూలము- గంధ తన్మాత్ర; గంధ తన్మాత్రకన్నా స్థూలము - పృథ్వీ భూతము; ఇట్లుంది - ఈ స్వయం ప్రకాశమైన ఈ అఖండ యెరుకే.

పృథ్వి అధిష్ఠాన దేవతయగు- బ్రహ్మ స్వరూపమై; **"లం"** బీజము ప్రేరకత్వముతో క్రియాశక్తి స్వరూపుడవై; తర్వాత గంధ తన్మాత్ర ద్వార- పృథ్వి భూతము- 84 లక్షల జీవరాశులును సృష్టించి; ధరించు చున్నది. ఇది బ్రహ్మదేవుడు సృష్టి ఎలా చేస్తునాడనే దానికి పెద్దలు ప్రమాణము చెప్పి వుండేది.

అట్లనే, ఈ స్వయం ప్రకాశ అఖండ చేతన బ్రహ్మమే- జలాధిష్ఠాన దేవతయొగు - విష్ణు స్వరూపమై- **"వం"** బీజము ప్రేరకత్వముతో- ఇచ్ఛా శక్తి స్వరూపుడై- రస తన్మాత్ర ద్వార- జలభూతమై; నీరే ప్రాణాధారముగా- 84 లక్షలు జీవరాశులును పోషిస్తావున్నాడు. కాబట్టి, విష్ణువు పోషణకర్త అని పెద్దలు నిర్ణయించినారు.

అట్లనే, ఈ స్వయం ప్రకాశ బ్రహ్మమైన, ఈ అఖండ యెరుకే, ఆ చేతనమే- అగ్ని అధిష్ఠాన దేవతయగు- రుద్ర స్వరూపమై **"రం"** బీజము ప్రేరకత్వముచే- జ్ఞానశక్తి స్వరూపమై- రూప తన్మాత్ర ద్వార

అగ్ని జలభూతమై; సర్వమునూ ప్రకాశింప జేసి వెలిగించి; మార్పు జేసి; దహించి; లయము జేస్తావుండాడు. కాబట్టి, రుద్రుడు లయకారకుడు అని – నిర్ణయము చేసినారు.

అట్లనే, ఈ స్వయం ప్రకాశ బ్రహ్మమే– వాయు అధిష్ఠాన దేవతయగు – ఈశ్వర స్వరూపమై–"**యం**" బీజము ప్రేరకత్వముతో– ఆధిశక్తి స్వరూపుడై– స్పర్శ తన్మాత్ర ద్వార– వాయుభూతమై; సృష్టి అంత్యము కాకుండ– త్వగేంద్రియము ద్వార– సృష్టిని విస్తీర్ణము జేయు చున్నాడు. కాబట్టి, ఈశ్వరుడు విస్తీర్ణకర్త అని నిర్ణయమయ్యింది.

అట్లనే, ఈ స్వయం ప్రకాశ బ్రహ్మమే– ఆకాశ అధిష్ఠాన దేవతయగు – సదాశివ స్వరూపమై– ఈ స్వయం ప్రకాశ బ్రహ్మమే "**హం**" బీజము ప్రేరకత్వము చేత– పరాశక్తి స్వరూపుడై– శబ్ధ తన్మాత్ర ద్వార– ఆకాశ భూతమై –సర్వమును

తన వంకకు ఆకర్షిస్తూ– ఇలా, సృష్టి–స్థితి–లయ– విస్తీర్ణ ఆకర్షణములు అనేటివంటి పంచ కృత్యములను చేస్తూ– మాయను స్వాధీనము చేసుకొని– తాను స్వయం ప్రకాశముగా వుండేటివంటి ఈశ్వరుడై– బ్రహ్మాండాన్ని పోషిస్తున్నాడు.

అట్లనే, పిండాండములో జీవుడై– అవిద్యలో, ప్రతిఫలించి ఈ పంచ– భూతాలిని పంచీకరణ జేసి– 25 ఇంద్రియముల లోపల వుండి– ఈయన పిండాండకర్తగా వుండాడు. ఈ విధముగాపిండాండములో:

ఆకాశ పంచకమంతరింద్రియములు ప్రాణాదులను వాయు
పంచకంబు జ్ఞానేంద్రియములైదు వైశ్వానర పంచకము
అప్పు పంచకము శబ్దాదులైదు కర్మేంద్రియములైదు
కడు భూమి పంచకం బిట్లు లిరువదియైదింద్రియ
ములు యివి యాత్మ గాదని యిన్నింటిసెరిగేటి యెరుకయే
పరమాత్మయని యెరింగి సాంఖ్య యోగంబు సాధించి
సజ్జనుండు ముక్తి చెందును మి పాద భక్తితోను

ఇది పిండాండము. ఇక్కడ, ఈయన అనేక రకాలైనటువంటి కర్తృత్వాలు వహించి; సుఖ-దుఃఖాలు అనుభవించే లక్షణాలు దీనికి వున్నది. అందువల్ల - పిండ- బ్రహ్మాండములు రెండు- ఈ రెంటిలోపల అహం పదార్థాన్ని -అర్థము చేసుకొని; బ్రహ్మాండములో- ఈశ్వరుడు అహంగాను; పిండాండాములో జీవుడు అహంగాను; ఈ రెండు స్థానములో- **"నేనే అహం"**గా వున్నాను. కాబట్టి; ఈ నాలుగు ఖండములు- అఖండమైన, నా స్వరూపమే కాని, వేరుకాదని; ఎప్పుడైతే, అఖండ భావము వస్తుందో- భిన్నత్వము తొలిగిపోయి- ఏకత్వము వస్తుంది. **"ఇది తెలిపిన ఘనుడే తల్లితండ్రి"** కాని, ఈ విధముగా"**ఖండాఖండములుగా కనిపించే యెరుకసే- దండీదసేటి ఇదే గొప్పది అనే వారు యుద్ధండులు"**-వారు యుద్ధమునకు కాలు దువ్వే వారు; వారు కల అయ్యినవారుగా అని- గుర్తించు నాయన! అని చెప్పి శిష్యునికి-అఖండత్వాన్ని ఈ ఒక్కకం॥ దార్థము ద్వార బోధించి-శిష్యుని భ్రాంతి రహితము చేసినాడు. ఇక, ఒక్క మాట చెప్పుతున్నాడు- నిష్కర్షగా:

57.కం॥ పరిపూర్ణ మొకటి దక్క నితరమైన ప్రపంచమెల్ల తగ దెలియుము నీవెరుకేనని మది లోపల యెరుకే పరిపూర్ణ మెరిగే దెరుకానెరిగేది ఇంకొక్కటిలే దీరెంట్నేరిగేది యెరుకా పుట్టువు మూలమెరుగనిది యెరుకే యెరుకతాబుట్టినదెరుగ బోయితే లే దంట్బెరుకా నెరిగేది ఇంకొక్కటిలే దీరెంట్నేరిగేది॥ 13

భావార్థము:"పరిపూర్ణ మొకటి దక్క నితరమైన ప్రపంచమెల్ల తగ దెలియుము నీవెరుకేనని"- ఇక ఈ మాటకు ఎదురు వుండదు. ఇదే చిట్ట చివరిదైన-ఏకత్వమైన మాట.

ఇది 30 సంవత్సరాల క్రింద నందికొట్టలలో ఒక సారి చర్చకు వచ్చింది. ఆ నాడు గుండా ఈశ్వరయ్యగారు వుండిరి. ఈ యెరుక లక్షణాన్ని చెప్పిన తర్వాత- ఈ కందార్థము చెప్పితే ఎంతో ఆనందము అయ్యిపోయింది. వరే వరే ఇక మనము ఎందుకు భ్రమలు

పెట్టుతున్నాము– పెద్దలు ఇంత చక్కగా పెసలు కాయను విప్పి చేతిలో పెట్టినట్లు చెప్పినారు కదా!

"పరిపూర్ణ మొకటి దక్క నితరమైన ప్రపంచమెల్ల – తగ దెలియుము నీపెరుకేనని"–అంటే, ఇదంతా నీవేనని తెలుసుకోరా! ఇంకొక్కటి లేదు నిజముగా విచారిస్తే– మదిలోపల యెరుకే పరిపూర్ణమును యెరిగేది– యెరుకను యెరిగేది– ఇంకొక్కటేమైనా వున్నదా! పరిపూర్ణానికి యెరుకను యెరిగే అవసరము లేదు– యెరుకకే జనన– మరణాల ప్రవాహము కనబడతావున్నది.

కాబట్టి, ఇదే పరిపూర్ణాన్ని గుర్తెరిగి లేకపోవాలి. కాని, వేరే లేదు కాని, ఈ రకముగా వుండే, ధర్మాన్ని తెలియక ఎట్లా? అందరూ, భూమి ఎలాపుట్టింది? జలము ఎలాపుట్టింది? పంచ–భూతాలు ఎలా పుట్టింది? ప్రపంచము ఎలాపుట్టింది? అని అన్వేషణ చేస్తువున్నారు గాని; యెరుక పుట్టుట మూలము ఎవరు విచారించారు– అంటే నేను ఎలాపుట్టినాను అని విచారించకుండ అన్ని పుట్టినేవని విచారించకుండ– కూర్చోన్నాడు; అందుకు ఇది సరియైనటువంటి పద్ధతి కాదు అంటున్నాడు.

ఇక ఇక్కడికి వస్తే– **"యెరక పుట్టువ మూలమెరుగానిదీ యెరుకే"**-నేను దేనికి పుట్టినానో అని– దాని మూలము దానికి తెలియదు. యెరుక తాను అన్వేషణ చేస్తూ పోయింది– నేనెవరకు పుట్టినాను అని పోతూవుంటే చివరకు నేను అసలు పుట్టనే లేదు అని అర్థమైంది.

పుట్టనే లేదు అని– ఈ విధముగా తాను అర్థము చేసుకుంటే నేను పుట్టినాను అని– నేను తిరిగి మల్లా పుట్టుతాను అని– ఇట్లైతే పుట్టనని– ఇక ఈ విధముగా వ్యవహారలు ఇక, ఏమి వుండవు. ఎలావుండాలి? యెరుక పుట్టుక మూలము– అన్వేషణ జరిగితే, నేను పుట్టలేదు అనేది తెలుసుతున్నది అది నిజమైనటువంటి అప్పుడు యెరుకకు పరిసమాప్తి అయ్యిన పద్ధతి **"యెరుకె తా బుట్టీన్నదెరుగా బోయితే – లేదంచ్చెరుకా నెరిగేది"** –

ఇంకొక్కటి లేదు నాయన – ఈ రెంటిని యెరిగేది చూడండి, ఇది చక్కనైనటువంటి పద్ధతి.

దీంట్లో మతాలుగాని ఎవరి ప్రమేయము ఏమీ లేదు– ఒకరి దూషణగాని– ఒకరి భూషణగాని; తిరస్కారముగాని ఏమీ వుండదు. వున్నది వున్నట్లు విచారించే ధర్మము అంటే ఇదే. కాబట్టి, ఈ రకముగా– యెరుక పుట్టుకను విచారించాలి–అలా పుట్టితే–తాను పుట్టలేని సంగతి దానికే తెలుస్తాది. అప్పుడు, ఈ వేదాలు– పురాణాలు మరి, ఇన్నాళ్ళ జేసిన కష్టమంతా– ఏమైంది? ఇన్నాళ్ళ చేసిన యోగాలు, తపస్సులు అన్నీ ఏమైనావి? అన్నీ అడవికి మోసిన కట్టెల్లా అయ్యిపోయావి కదా! చేసిన భక్తికి సార్థకము లేక పోయ అని– అప్పుడు చింతించి; వున్నటివంటి విషయము.

ఈ విధముగావుంటే–ఎందుకురా! ఈ విధముగా భ్రమలో తిరుగుతారు జనాలు? అని చింత కలుగుతున్నది. అందువల్ల, యెరుక పుట్టుక మూలము ఈ రకముగా– యెరిగే దానికి పోవాలి– తనకు తాను బాగ గురువు దగ్గర విచారించి– నేను పుట్టలేదు అని– నిర్ణయము చేయాలి అప్పుడు. జన్మరహితుడు అయ్యిపోతాడు. ఇక, ఈ యెరుకను అభిమానించిన వానికి ఏమి వస్తాది– ఇది పుట్టలేదు అని తెలుసుకున్నవాడు– ఇక పుట్టదు అని తెలుసుకున్నాడు– మరి, యెరుకే నేను –సత్యము; యెరుకే బ్రహ్మము; ఆ బ్రహ్మము నేనేనని– అనేవానికి ఏమిఈ వస్తాదో ఈ క్రిందకందార్థములో–ఈయన చెప్పుతున్నాడు.

58.కం॥ పాపములుపుణ్యములు భువి బ్రాపించును యెరుక చాత భ్రమసిన వారిన్ ప్రాపింప పెరుకసెడబాశిన తాపసులను చిత్త మందు తగదెల్సుకొనుమి ఆగామిబోధను లెస్సావినుమి పాపాలలో శుద్ధ స్ఫటికా సన్నిభమైన ఆపోజ్యోతిని ప్రత్యగాత్మనీ మదిలోన తగదెల్సు కొనుమీ ఆగామి బోధను లెస్సావినుమీ॥ 14

భావార్థము:"పాపములు పుణ్యములు భువి బ్రాపించును యెరుక చాత భ్రమసిన వారిన్"- పాపపుణ్యాలు ఎవరిని వెంటపడతావి? ఎవరికి తగులుకుంటావని చెప్పుతున్నాడు- ఎవరు యెరుక చేత భ్రమిసి వున్నారో- నేను సర్వసాక్షిని; నేను యెరుకనని; నేను బ్రహ్మమని- ఎవరు వున్నాడో వానికి ఇవి పుట్టుకుంటావి.

పాప పుణ్యములే సృష్టి. ఇప్పుడు ఎవరైనగాని పాపాలుకు భయపడుతారు నీ పాపలు పోతావంటే, ఎంతైనా ఖర్చుపెడుతారు, నీ పాపాలు పోతావంటే హుండిలో ధనము వేస్తారు, ఏమి కావాలో-దాన్ని చేస్తారు. అరే, పాపము ఎలావచ్చింది? పాపమంటే, ఏమి తెలియదు పాపమంటే- దుఃఖము కలిగించే విషయము, పుణ్యమంటే, ఆనందమును కలిగించే విషయము.

ఈ పాపమనే దుఃఖము; పుణ్యమునే-ఆనందము ఎవరికి ప్రాప్తిస్తా వుంటావి. ఎవరి దగ్గర వున్నావి? –అంటే, ఈ ప్రత్యగాత్మ అనే యెరుకను నేను అనే వానికే ఇవన్ని అంటు కున్నావి. ఆ యెరుకను విడచిన వానికి-అంటుకోవు-అవి ఏవి పుట్టుకోవు- కాబట్టి, అటువంటి యెరుకను విడుచినటువంటి తాపసులను- **"నీవు చిత్తములో దెలుసుకొనమీ- ఆగామి బోధను లెస్సగా వినుమీ"**- ఇప్పుడు నేను చెప్పేటివంటి బోధను బాగ విను.

"పాపాలలో శుద్ధ స్ఫటిక సన్నిభమైనది- అపోజ్యోతి":- అదే అన్ని రూపాలు అదే పెట్టుకుని, దానిని ఎవరు అభిమానిస్తున్నారో- వాళ్లకేరా ఈ పాపపుణ్యాలన్నీ- అంటుకుంటూ వున్నావి. నిజముగా పాపపుణ్యాలు అంటకూడదు- జనన-మరణాలు వుండ కూడదు- అంటే యెరుకను విడువాలి. అందుకు, **"యెరుకను విడచిన తాపసులను చిత్త మందు దెల్సుకొనుమీ - ఆగామిబోధను లెస్సావినుమీ"**-ఇప్పుడు నేను చెప్పే బోధను లెస్సగా విను నాయన! ఈ రకముగా వుంటుందని

చెప్పుతాడు– ఇక, ఎన్ని పేర్లు పెట్టుకొన్న ఒకే పదార్థమని చెప్పి–దాన్ని నిరూపిస్తున్నాడు ఈయన.

59.కం|| యెరుకన్నను మరుపన్నను యెరుకకు యెరుకన్న దేహియన మాయయనన్ గురుతనసా క్షనజ్ఞప్త్యన స్ఫురణయు నన్ ద్రష్ట యనిన చూడూ మొక్కటిగా ఇది లేకుంటె చూడా మొక్కటిగా మరి చలాచలమూల మర్మ మెరిగేటిదన్న యెరిగి తాలే నాని యెగిరీ పొయ్యేటిదన్న చూడూమొక్కటిగాయిది లేకుంటే చూడ మొక్కటిగా|| 15

భావార్థము: ఇలా, ఇది యెగిరి పోయ్యేటిదన్న–అంటే, ఇది యెగరి పొయ్యేటి లక్షణము. చూడి ఎన్ని పేర్లుకున్నదో. యెరుక అంటే–**"ఆత్మ"** అయ్యీతున్నది; మరుపు–అంటే, **"జగత్తు"** అయ్యీతున్నది. ఇలా– యెరుకన్నా– జగత్తన్నా; రెండు ఒక్కటే. **"యెరుకకు యెరుకన్న"**– యెరుక–మరుపులు రెండింటి యెరిగే యెరుక నీపైయ్యీవుండాలన్నా; అదీ నీవే; మరుపు నీవే; యెరుక నీవే; యెరుక– మరుపులను యెరిగే దానివీ నీవే; మరువన్న– యెరుకే.

"గురుతన సాక్షన"–గుర్తెరిగే శరీరమన్నా; ఈ సర్వ సృష్టికి సాక్షియన్నా; జ్ఞప్తియనిన; జ్ఞానము–తెలివియన్న; స్మరణయనిన; ఇదే **"అహంస్ఫురణ"** – మొట్టమొదట పుట్టినటువంటిది– వసురామాత్ర ప్రమాణమై ఈ అహం స్మరణ తోచింది.

ఇదే, జీవేశ్వరులు అయ్యింది; ఇదే జగ్దరూపము ధరించింది కాబట్టి–**"ద్రష్టయనిన చూడ మొక్కటిగా"**– నాయన! ఇది అందరిని చూచే ద్రష్టగా వున్నదిరా సృష్టి అంతా ద్రష్టముగా వున్నది అనిన, ఆ వస్తువే. ఇది లేకుంటే, చూడమొక్కటిగా– ఈ యెరుక ఒక్కటి లేకపోతే– ఇవన్నీ, ఏ దాన్ని చూడము. మరి, చలాచలమూల మర్మ మెరిగేటిదన్న– చలము అంటే **"యెరుక"** అచలము అంటే– **"పరిపూర్ణము";** ఈ రెండింటి మర్మాన్ని యెరిగేటివంటివారెవరు.

ఈ **"నేను"** అనేటివంటి పదార్థమే తాలేనని యెగిరి పొయ్యేటిదన్న! ఈ విధముగా చలమును అచలమని గుర్తెరిగి– తర్వాత నేను లేనటువంటియొక్క యధార్థమును తెలుసుకొని లేకుండ పోయేటిదన్నా ఇదేరా! కాబట్టి యెరుక లక్షణమంటే ఎలాచూడండి– లేనేరుకాని అన్నాడు కాని, అది జగద్రూపము ధరించి; ఎన్ని పరిణామాలు చెందినదో ఎన్ని ప్రవర్తనలు చేస్తావున్నదో మనకు ఈ యెరుక లక్షణమనేటివంటి కందార్థములు వింటే చక్కగా అర్థమైతున్నది. ఇక, అంత కాకుండ– అంతరేంద్రియాలకు కూడ యెరుక ఎలావస్తావున్నదో చెప్పుతున్నాడు.

60.కం॥ అనుమానము మదినుంచక వినుమింకను యెరుక పేర్లు వివరించెద బుధ్యన చిత్తంబన మానస మనినహంకార మనిన నంతః కరణనినన్ సంకల్పమనినా ఇచ్ఛనినన్ తన ని తరులన్ తానని గుర్తెగేటిదన్న తననేకాని తురూల తననూ దెలిసేటి దన్న నంతఃకరణనినన్ సంకల్ప మంచనినా ఇచ్ఛనినన్ ॥ 16

భావార్థము: నేను ఇప్పుడువరకు–ఆ వేదములో చెప్పినటువంటి యెరుకన్నను మరుపన్నను; యెరుకకు యెరుకన్న– దేహియన మాయ యనని చెప్పినాను– అవన్నీ మీకు వేద సమ్మతమైనటువంటి పద్ధతులు సరే పిండములో నీకు నిత్యమూ అనుభవములో వుండేటివి కూడ యెరుక రూపము ఎట్లైయిందో చెప్పుతున్నాడు.

"అనుమానము మదినుంచక – వినుమింకను యెరకపేర్లు వివరించెద – బుధ్యన చిత్తంబన మానస మనిన హంకారమనిన నంతః కరణమనిన" – ఇవన్నీ ఒక్క యెరుకే. మరి తన **"నితురులన్ తానని గుర్తెగేటిదన్న"** – తనను; ఇతరులను ఇదంతా **"నేనని గుర్తెరిగేటిదన్న ; తననే కానితురూల తననూ దెలిశెదన్న– తననే గాని; ఇతరులను గాని"**– తనను

మొత్తమంతా తెలుసు కొనేటివంటిదన్న ఇదే నాయన! ఇంత కంటే అధికము లేదు. యెరుకయొక్క లక్షణాలను మొత్తమన్నిటిని కలిపి ఏక పదార్థముగా చెప్పి- అది నిన్నుగా ప్రబోధించి ఈ నేనువుంటేనే ఈ సృష్ఠి అంతా వున్నది అని ఈ అనుభవములో- నీవే పలికేటట్లుగా ప్రబోధించేటివంటి బోధ ఇది.

ఇక దీన్ని ఇతురలు-ఏమన్నారు? మనము ఏమంటున్నాము చెప్పుతున్నాడు. ఇతరులు అనేటివంటి పదానికి ఆత్మవెత్త అద్వైత బోధ- అంటే, అద్వైత బోధ మనదే -ఆత్మకు ఆ పరిపూర్ణ బోధకూడ మనదే- కాని, అద్వైతమే సత్యమని నమ్మ కుండ- అద్వైతము తెలిసి, పరిపూర్ణాన్ని తెలుసుకోని- ఆ ఒక్క తరగతిని పూర్తి చేసుకోవాలి చూడండి:

61.కం|| వినుమితరులు యెరుకను సాక్ష్యని పల్కిరి నేను సాక్షిసహమని నీతో వినచెప్పితినింతియే పేరన కూడదు రెంటినొక్క టని తెలుసుకోరా మాటల బేధమని కనుక్కోరా అనరాని వినరాని బయలందు తనకై తానరుదించి కనరానితనకై తాజనునీ సాక్ష్యని తెలుసుకోరా మాటల బేధ మనికనుక్కోరా|| 17

భావార్థము: "వినుమితరుల యెరుకను సాక్ష్యని పల్కిరి"-విరందరు ఎవరు-నేను సాక్షిని-సాక్షికి ఏ దోషము అంటదు- సాక్షికి ఎప్పుడూ అంటవు- నేను సాక్షి స్థానములో వుండానని చెప్పి- ఈ యెరుకను వీళ్లు సాక్షి చెప్పినారు. కాని, సాక్షి అహం అంటుంది. ఇది నేను ఖచ్చితముగా చెప్పుతున్నాను- నీవు ఎప్పుడు అంటున్నావు సాక్షి అని- నీకు అన్ని విషయాలు వచ్చి సుఖ-దుఃఖాలు అనుభవించినాక- నేను సాక్షిని అని అంటున్నావు. కాని, అదే నీవు చింత చేసే తపుడు- విషయాలిని గ్రహించే తపుడు- నేను సాక్షిని అంటావా! పడే బాధలన్ని పడినాక-వేదాంతము నేర్చికొన్నావు కనుక- నేను సాక్షిని అంటావు. అది ఈయన తీసివేస్తూన్నాడు.

వినుమితరులు సాక్షి- యెరుకను సాక్షి అని పల్కిరి- నేను **"సాక్షి"**-అహం అంటావుండానని- నేను నీతో వినజెప్పిన - నేను అన్యపదార్థమే అది- ఇంతే వేరన కూడదు. సాక్షన్న అహం అన్న రెండూ ఒక్కటే అని తెలుసుకో- మాటల బేధమని కనుక్కొనరాని, వినరాని కనరాని బయలందు - తనకై తానరుదెంచి- తనకైతా జనునీ - సాక్ష్యని తెలుసుకో అని చెప్పి మరి యెరుక యొక్క -ఏకత్వ ప్రతిపాదన-ఇంత చక్కగా ఉపమానాల చేత- ఎటువంటి అద్వైతగాని; ఎటువంటి భ్రాంతిపరుడైనగాని, దీని వింటే -ఖచ్చితముగా వస్తాది.

"యెరుక భ్రమ కలుగ శిష్యుని పరితాపము మాన్పునిట్టి పండితుడు యెతడో"- అని, దీంట్లో ఒక్క విషయముంది-మనస్సిచ్చి వినాలి; శ్రద్ధగా వినాలి; కావాలి అని వినాలి; అలా వానికి ఇది తప్పకుండా వస్తాది. కాబట్టి, ఈ రకముగా చెప్పుతూ:

62.కం॥ వన్నియలైదొక చోటను వన్నుగ గలసినది హృదయ పద్మంబనుచున్ యెన్నుదురు జనులు యెరుకం దున్నాదని శృతులు బల్కు చున్నావి సుమ్మీ తెలుసుటె మోక్ష మన్నావిసుమ్మీ వన్నలన్ని యు మీరి వున్నా వస్తువజాడ నెన్నడెరుంగాక యన్నోరీతుల బల్కు చున్నావి సుమ్మీ తెలుసుటె మోక్షమన్నావి సుమ్మీ॥ 18

భావార్థము: ఇక్కడ చెప్పుతున్నాడు- **"వన్నియలైదొక చోటను పన్నుగ గలసినది హృదయ పద్మము"**-ఇప్పుడు మనకు నేత్రములో చూస్తే ఎరుపు; తెలుపు; ధూమ్రము; సునీలము అనేటివంటి రంగులన్ని కనుబడతావి. దీని అన్నిటి లోపల సుషమ్న నాడి అనే చిన్న రంధ్రమున్నది.అక్కడ వుండి యెరుక సమస్త నాటకాలు ఆడుతున్నది. సృష్టి అంతా అక్కడే చేస్తాది. అందుకే, ఉత్తర గీతలో చెప్పిన ధర్మాన్ని- భద్రాద్రి రామశతకములో- సుషమ్న నాడి పద్ధతిలో చెప్పినాడు ఈయన

"ఇడయు పింగళయును కుడియెడమలనుండు నడుమ సూక్ష్మ సుషుమ్న నాడియుండు యా నాడి రంధ్ర మధ్య మునందు సూర్య సోమాగ్ని విద్యాక్షర మాయాత్మ సప్త-సముద్రముల్ సప్త పర్వతములు చతురాగమంబులు శాస్త్రములును పంచ-భూతములు సప్త ద్వీపములు లోకములు గుణంబులు మంత్రములను కళలు బిందు నాదము దిగ్వాయు బీజమాది సకల దృశ్య పదార్థముల్ సమతనుండు"

ఇప్పుడు సృష్టియంతా ఎక్కడ వున్నది చెప్పండి- అంతయు కూడా సుషుమ్న నాడిలోవున్నది- ఈ విధముగావన్నియులైదొక చోటును వన్నుగ గలిసినదే హృదయపద్మమని; హృదయ కమలమని జనులు యెన్నుదురు-చెప్పుతుండారు. అక్కడ యెరుక వున్నదని చెప్పి శృతులు పలుకుతావున్నావి. అన్నీ అక్కడే చెప్పుతున్నావి.

వీళ్లు జనులుగాని; శృతులుగాని; వన్నెలు లేని వస్తువు జాడ యెరుకగా పలుకుతున్నారు. అంటే **"వనెల్లనియు మీరి వున్న వస్తువు జాడ సెన్నడెరుంగాక- యన్నో రీతులు బల్కుచున్నావి సుమ్మీ తెలుసుటే మోక్షమన్నావి సుమ్మీ"**- చూడండి ఈయన ప్రతిపాదించిన పరిపూర్ణ బోధకు- ఈ యెరుకయందు-వీళ్లు నమ్ముకున్నటువంటి-స్థానానికి చక్కనైన భావాల చేత కృష్ణ ప్రభువులవారు దీన్ని చక్కగా- తెలియ జేసినారు.

మరి ఈ రకమైనటువంటి యొక్క బోధను చక్కగా ఆలకించి; అర్థము చేసుకొను వానికి-ఈ స్థితి కుదురుతున్నది. ఇక, ఎన్నో యుక్తిలు వున్నావి. చులకన యుక్తిగా చెప్పుతాను అంటాడు. చులకన యుక్తి అంటే-అందరికీ అర్థమైతున్నది- కఠినమైన యుక్తులు అంటే, కష్టము అందుకు:

63.కం॥ చులుకని యుక్తిగనొక్కటి తెలిపెద విను సంది యంబు దీరును దీనన్ పలుకన గలిగిన యర్థము పలుకును విడనాడి నిల్వ బడుచోటింకేదీ రెండుగ నొక్కపలుకే అయినాది తెలియుమీలాగున తెలివి దేహములయ్యే తెలివే తనువును బాసి తెలివి స్థిరముగ నిల్వబడుచోటింకేది రెండుగ నొక్కపలుకే అయినాది॥ 19

భావార్థము:**"తెలిపెద విను సందియంబు దీరును దీనన్ – పలుకన గలిగిన యర్థము – పలుకును విడనాడి నిల్వబడు చోటేది"–** మనము ఏ పలుకు పలికిన –ఆ అర్థము ఆ పలుకులో– ఇమిడి వుంటున్నదిగాని– పలుకును విడచి–అర్థము ప్రక్కకుపోదు. ఇది వాస్తవమే కదా! ఏ పలుకన్న పలుకు– అ అర్థము. ఆ పలుకులోనే వుంటుంది.

అట్లనే, **"తెలుయుమీలాగున తెలివి దేహములయ్యే"–** పలుకును విడిచి అర్థము; అర్థమును విడిచి– పలుకు ఎలాలేదో– అట్లే, దేహమును విడిచి–యెరుకగాని; యెరుకను విడచి–దేహముగాని వుండదు. కాబట్టి, **"తెలుయుమీ లాగున తెలివి దేహములయ్యే"– "తెలివి తనువును బాసి తెలివి స్థిరముగ నిల్వబడుచోటింకేది – రెండుగ నొక్క పలుకే అయినాది"–** కాబట్టి, తెలివి–దేహములు– ఈ రకముగా రెండు ఒక్కటే.

కాని,పరిపూర్ణ బోధ దేహము మీద రాకూడదు. దేహము వేరు; నేను వేరు అనేటివంటి పద్ధతి– ఆత్మ బోధలో వచ్చింది కాబట్టి, దాన్ని ఖడించే దానికి–చెప్పాల్సిందేగాని; దీక్షితులవారు అన్నట్లుగా– గుర్తెరిగే శరీరము మీదనే మాట్లాడాలి– గుర్తెరిగే శరీరమే– **"జన్మ హేతువు";** గుర్తెరిగే శరీరమే–"**సృష్టి కర్త; గుర్తెరిగే శరీరమును విడిచి– ఈ శరీరమును మాట్లాడము"–** ఇది ఎందుకంటే; ఈ దేహము నేను కాదు–నేను ఆత్మను అని వారు అనడమువల్ల– ఇవన్నీ అన్నారు.

గుర్తెరిగే శరీరము– ఈ దేహము నేను అంటే, ఈ దేహము చనిపోయేవరకు వానికి ముక్తికాదు; శాంతి వుండదు. గుర్తెరిగే శరీరము– యెరుక నేనని తెలుసుకొనిన వాడు–ఎప్పుడు వింటే మూలము లేని ఈ గుర్తెరిగె శరీరము **"నేను లేను"** అని ఎప్పుడంటే–అప్పుడే– ముక్తుడు; ఎప్పుడంటే అప్పుడే జన్మ రహితుడు; అట్లే సధ్యోముక్తి నీకు దగ్గర పెట్టుకుని– తెలివి దేహములు ఒకటే ఒకటే అని చెప్పి – ఇంక చనిపోయినపుడు. తెలివిపోతున్నది; దేహము పోతున్నది అని చెప్పుకుంటే– ఇక వానికి ఈ చావు వచ్చేవరకు వీనికి శాంతి వుండదు; ముక్తి వుండదు.

కాబట్టి నిజముగా విచారించి చూస్తే– యెరుక యందు తోచే జగత్తు యెరుక రహితమందే, రహితమైతుందే కాబట్టి, యెరుక లేదని, ఎప్పుడు తెలుసుకుంటే, అప్పుడే జన్మరహితుడుగాని– ఎప్పుడో చచ్చినాడు– జన్మ –రహితుడు అంటే, అది పరిపూర్ణ బోధ కాదు. యెరుక నీకు సర్వాకారణమైనప్పుడు–సర్వాకారణమైన యెరుకను వదలే విధానము గురువులు చెప్పినప్పుడు–అప్పుడే సధ్యోముక్తిని పొందాలగాని ; అప్పుడేలేదనే నిర్ణయానికి రావాల కాని; ఎప్పుడో వస్తుందనేది చెప్పకూడదు చెప్పుతున్నాడు.

మరి అందుకు, **"తెలుయుమీ లాగున తెలివి దేహములయ్యే – తెలిపే తనువును బాసి తెలివి స్థిరముగ నిల్వబడుచోటింకేది"**–రెండుగా ఒక తెలిపే అయినాది. ఇక అధ్యాయమును ఉపసంహరిస్తూ– ఇప్పుడు వాస్తవికముగ– రెండింటికి కనబడేటివంటి–ప్రపంచ రూపమైన యెరుకను చెప్పుతున్నాడు– ఆయన:

64.కం|| యెరుకైన భూతములనీ వెరుగుము ఆకసముగాడ్పు యింగలమును నీ ళ్ళిరవందనేలయనినే నెరిగిన పద్ధతిని నీకు నెరిగించినానూ ముజ్జగమూలయ్యోను వీట్లతోనూ పరిపూర్ణమందు **కన్పడుచు తమకుదామె మరికాన-రావిట్టి మార్గాముకల వీటి నెరిగించినానూ ముజ్జగ మూలయ్యోను వీట్లతోనూ|| 20**

భావార్థము: నాయన! **"యెరుకైన భూతముల నీపెరుగుము".** యెరుక పంచ భూతములుగా ఎలాపరిణమించిందో- నేను చెప్పుతాను విని. ఆకాశము; గాలి;అగ్ని నీరు; నేల- అని ఈ ఒక్క ఐదు భూతాలుగా పరిణమించింది- ఈ పంచ భూతాలతో- కలిసినటువంటి యెరుక అంటే నేను- పరిపూర్ణమందు - రెండుకలిసి- అంటే, పంచ-భూతాలు నేను కలిసి- పరిపూర్ణమందు కనుపడుతూ- మరి కానరావు- ఇలా, కనపడి; తోచి- లేకుండ పోయేటివంటివి- ఇదిగో. ఇది యెరుకయొక్క లక్షణము.

ఈ పరిపూర్ణమందు పంచ-భూతాలతో నిర్మింపబడి; కనపడి; అన్నిటినీ గుర్తెరుగుతూ- నేను అంతా ప్రపంచరూపకంబుగా- జడపదార్థమైన యెరుక- అన్నీ ఈ రూపకముగా వున్నది; కనపడి- లేకుండ పోతాము- అని చెప్పి-దీన్ని నేను యెరుగిన పద్ధతిలో నీకు యెరిగించినాను.

"ముజ్జగమూలయ్యును వీట్లతోను"-మూడు జగములు కూడ-వీటితోనే అయ్యునావప్ప- ఇలా, ఈ రకముగా వుండేటివంటి ఒక్క యెరుక లక్షణాన్ని- తెలియ జేసినాను అని చెప్పుతూ-

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైతాద్వైత రహిత పరమ తత్వే యెరుకలక్షణనామ చతుర్థాధ్యాయః

సమాప్తి

"ఇక, యెరుక లక్షణాన్ని చెప్పిన తర్వాత- యెరుకోత్పత్తి లక్షణాన్ని- తెలియజేస్తా వున్నారు. యెరుకోత్పత్తి లక్షణము ఎలా వుంటుంది? యెరుక అనే స్వరూప స్థితిని చక్కగా ఇంత వరకు విన్నారు.

యెరుకే, అంతా అయ్యిందని; ఆ యెరుక నేనే అయ్యేవుండానని; జగత్తు నాకంటే- భిన్నముగాదని- దానియొక్క వాస్తవ స్వరూపము విన్నారు.

కాబట్టి- ఇట్టి యెరుక- ఉత్పత్తి ఎట్లైయింది? దీన్ని ఎవరు పుట్టించినారు? ఎక్కడ పుట్టింది అనేదానికి- యెరుకోత్పత్తి లక్షణాన్ని ఐదో అధ్యాయంగా చెప్పడానికి ప్రారంభిస్తా వున్నారు"

5. యెరుకోత్పత్తి లక్షణం - 19

65.కం॥ యెరుకోత్పత్తిని దెలియగ సరసిజ గర్భాదులైన చాలరనెటిచో నరుడెంతవాడు వాడది యెరుగుదునన వట్టి మాటలివి వింతగాకా తప్పదు వానికి కికి రాక పోకా అరమర లేక సద్గురు మూర్తిచరణాపం క్కేరుహ ద్వయార్చన నెరుగని నరుమాట లివివింతగాకా తప్పుదు వానికి కికి రాక పోకా॥ 1

భావార్థము: ఇక- **"యెరుకోత్పత్తిని దెలియగ సరసిజ గర్భాదులైన చాలరని"**- అన్నారు పెద్దలు. ఎందుకంటే సరసిజ గర్భాదులంటే-బ్రహ్మ; విష్ణు; మహేశ్వరులు విళ్లు కూడ యెరుక ఉత్పత్తిని తెలియ లేదు- అన్నట్టివంటి గొప్ప పదాన్ని- ఈ నరులు నేనేరుగుదని అన్నారు.

౦యెరుగుదున అంటే అది నిజమా! అంటే అది నిజమైనటువంటి మాట కాదు- వానికి రాక-పోకలు తప్పవు అన్నారు. ఎవరు అన్నారు? ఈ మాట నేనెరుగుదునని- అరమర లేక-ఏ కొరత లేకుండ.

"సద్గురు మూర్తి చరణా పం క్కేరు హద్వయార్చన నెరుగనివాడు"- అరమర లేకుండ సద్గురు మూర్తి యొక్క పంకజ ద్వయార్చనము ఏమీ; గురుపాద పద్మములు అనగా ఏమి? అంటే, కేవలము- గురువుగారు స్థూల పద్ధతిగాన! అట్టువానికి- యెరుకోత్పత్తిని గురించి- అవసరమేముంటుంది? అది వుండని; ద్వాదశి-షోడశి-అనేవి రెండు పాదాలు. ఇవి గురుడు ప్రబోధించే ప్రబోధ. ఈ ద్వాదశి-షోడశి అనే రెండు పాదాలను చక్కగా సేవ జేసి;

అర్థము చేసుకోనినటువంటివాడే– యెరుకోత్పత్తిని నేను యెరుగుదును అంటాడు. ఈ రెండు పాదములను చక్కగా–అర్థము చేసుకోనినటువంటివాడు–పుట్టినటువంటి యెరుకను –పుట్టిందని ఎలా ఎరుగుతాడు? కాబట్టి, **"వాడు యెరుకోత్పత్తిని దెలియగ సరసిజ గర్భాదులే చాలరు"** అన్నప్పుడు – నరుడెంతవాడు?– వాడు ఎంత వానియొక్క లక్షణము ?

కాబట్టి, వాడది యెరుగుదునను మాట–అంటే, వట్టి మాట అనేదానికి కారణమేమంటే– వాడు అరమర లేకుండ సద్గురుమూర్తియొక్క– చరణా పంక్కేరుహ ద్వయార్చన యెరుగనివాడు. అంటే నిజమైనటువంటి పరిపూర్ణాన్ని– నిజమైనటువంటి యెరుకను చక్కగా తెలిసినటువంటి వాడు కాదు. ఆ మాట అనినవాడు. ఈ రెండు తెలిసనటువంటి వాడే– ఈ ఒక్క భావాన్ని తెలిసినటువంటివాడు. ఆ ద్వయార్చన నెరుగనటువంటి వానికి– ఈ బోధ తెలియదు.

ఇక సరసిజ గర్భాదులంటే – యెరుక పుట్టినాక–వీళ్లను పుట్టించినాడు కాని, వీళ్లు పుట్టినాక– యెరుక పుట్టలేదు కదా! అందువలన, విరి పుట్టుక మూలము ఎలా తెలుసుకుంటాడు? నన్నాయన పుట్టించినాడు. ఆ పరమాత్మ శక్తితో– నేను జీవించుతున్నానని–అంటున్నాడే కాని; ఆ పరమాత్మ ఎలా పుట్టినాడు అని ఎవరు ప్రశ్నించుతారు?

కాబట్టి, అటువంటి త్రిమూర్తులకు కూడ పుట్టుకనే వున్నటివంటి ఆ తోచినటువంటి యెరుకను వారు ఎలా గుర్తెగుతారు? కాబట్టి, ఈ మాట నేను– గుర్తెరుగుదును. యెరుకపుట్టుక నాకు తెలుసు–అనే వాడు– గురుసేవ చేయనివాడు; సాంప్రదాయము తెలియనివాడు.

66.కం॥ లేనెరుక బయల లోపల తానెట్లు జనించె ననిన తగవిను వంధ్యా సూనునిగతి వియదబ్జ విధానంబున యక్షరాజ ధాని విధమునన్ రజ్జువు సర్పమైనా విధమునన్ స్థాణుపురుషని చందాన మృగజల శశవిషాణమువలె స్వప్నానందముగ రాజధానీ విధమునన్ రజ్జువు సర్పమైనా విధమునన్॥ 2

భావార్థము: ఎలా పుట్టిందో చెప్పుతున్నాడు ఈయన- నిజముగా పేర్లు వుంటావిగాని; వస్తువు వుండదు. **"లేనెరుక బయల లోపల - తానెట్లు పుట్టిందో"**-చెప్పుతాను వినుమంటాడు ఈయన- తగవిను - వంధ్యా సూనునిగతి-వంధ్యా సూనుడు అంటే- గొడ్డురాలు బిడ్డ-అంటే, ఇక్కడ గొడ్డురాలు-అంటే, పరిపూర్ణబయలు. దానికి, ఈ యెరుక అనేటివంటి బిడ్డ ఎప్పుడూ పుట్టనే లేదు.

కాని, గొడ్డురాలు ఇంటిలో ఎలా బిడ్డవుంటాడో-సాకుడు బిడ్డ-ఆ రకముగా-పరిపూర్ణమందు ఇది లేక తోచిందే గాని, ఇది పుట్టినేది కాదు. పరిపూర్ణము ఒక్కరిని పుట్టించదు; తాను పుట్టదు.

"వియదబ్జ విధానంబున"-ఆకాశ పుష్పమువలే; **"యక్షరాజధాని విధమునన్"**-యక్షులయొక్క రాజధాని- ఎలా మేఘాలలో కనబడతాదో- ఆ రకముగా; **"రజ్జువు సర్పమైనా విధమునన్"**-త్రాడు పాములాగ కనబడినట్లుగా. **"స్థాణు పురుషని చందాన"**-మొద్దుమాను దొంగ మనిషిగా కనుపడినట్లు; **"మృగజలమట్లు"**-అంటే, ఎండమావుల నీళ్ళులాగ; **"శశవిషాణమువలె"**-కుందేలు కొమ్ములవలె; **"స్వప్నానందముగా"**-స్వప్నములో ఆనందములాగ; ఈ విధముగా లేనివే తోచి; లేకుండ పోయే స్వభావము కలిగిన యెరుక- పరిపూర్ణమందు- ఈ రకముగా కలిగిందిగాని; ఇది నిజముగా పుట్టినది కాదు.

నిజగురు సాంప్రదాయాన్ని విచారించితే, యెరుకయొక్క లక్షణము ఈ రకముగా తెలియాల్సిందే కాని; ఇక పుట్టింది;పెరిగింది అనేటివంటి లక్షణము దీనికి వర్తించదు.

67.కం॥ లేనెరుకన యెరుకనియన లేనరుకెట్లా యననిన లెస్సగా వినుమా లేని మృగజలము వంధ్యానూనులు గలిగుండి వెదకి చూడలేనట్లూ యీలేనెరుక యాడాలేదిట్లూ స్థాణుపురుషాడు శశవిషాణము గగన ప్రసూనాము నరునీ స్వప్నానందమివి వెదకి చూడలేనట్లూ యీలేనెరుక యాడాలేదిట్లూ॥ 3

భావార్థము: ఏమయ్యా లేని యెరుకని అంటున్నారు కదా! పేరు యెరుక వున్నది అంటే- వస్తు వున్నట్లే కదా! మరి ఆ వస్తువు లేకుండనే- యెరుకవున్నది అంటే, యెరుక ఎలా వున్నది? అని శిష్యుడు ప్రశ్నించినాడు-ఎవరైనా ప్రశ్నించుతారు. అప్పుడు ఈయన చెప్పుతున్నాడు- నాయన! పేర్లు వుండే వస్తువులు అనేటివంటివి చాల వున్నావిరా! అదిగో వాటిని నేను చెప్పుతాను వినరా అంటున్నాడు.

"లేని మృగజలము"-వున్నట్లు తోచుతావున్నది కదా! అది లేనిదే; వ్యంధానూనుడు-గొడ్డురాలు బిడ్డ లేనివాడు; వున్నట్లు పదాలు వున్నావి కదా ! అంటే వింటున్నాము; **"నీళ్లు కలిగి వుండి - వెదకి చూడా లేనట్లూ"- ఈ లేనెరుక యాడ లేదిట్లూ"**- పేర్లు మాత్రమే వున్నది -వస్తువులు లేనివి ఎట్లుండాయో- అలా, ఇది పేరు మాత్రమే వుండి నిజముగా వస్తువులు లేనటువంటి యెరుక ఈ విధముగా వున్నది.

ఈ విధముగా"**స్థాణు పురుషుడు**"- ఇవి లేకున్నా పేరువున్నది; **"శశవిషాణము"**- కుందేలు కొమ్ము లేకున్న- కుందేటి కొమ్ము అను పేరువున్నది; **"గగన ప్రసూనాము"**-ఆకాశ పుష్పము

లేదని తెలిసిన—పేరు మాత్రము వున్నది; "**సరసి స్వప్నానందమని**"- ఇవి పెదకి చూచిన, కానరాకపోయిన-పేరు వున్నది; ఇలా- లేనియెరుక బయలు లోపల పేరు మాత్రమే వుండి- విచారిస్తే లేనిది యెరుక అని; నీవు తెలుసుకో- ఈ విధముగాయెరుక పుట్టుకను గురించి చెప్పుతున్నాడు ఈయన ఇక సామన్యమైన అర్థములో ఈయన చెప్పుతున్నాడు:

68.కం॥ యెరుకోద్భవ మెట్లన్నను సరళంబగు నారికేళ సలిలముభంగిన్ యెరుకెట్ల బోవునన్నను కరిమ్రింగిన పెలగపండు కరణిగ సెరుగూ తిరిగి రాని కరణింకోటెరుగూ పరి పూర్ణమున్నాది యెరుకా తాసెరిగితే యెరుకే మ్రగ్గను భస్మాసురుడు మ్రగ్గిన నాటి కరిణిగ సెరుగూ తిరిగి రాని కరణింకోటెరుగూ॥ 4

భావార్థము: ఇక- మూడు ఉపమానాలు చెప్పుతున్నాడు. "**యెరుకోద్భవ మెట్లన్నను - సరళంబగు నారికేళ సలిలము భంగిన్**"-అయ్యా, నారికేళము/టెంకాయలోకి నీళ్ల ఎట్లు వచ్చినావో —అట్లు ఎరుక వచ్చింది- అంటాడు. మరి యెరుక ఎట్లు పోతుందంటే ఒక ఉపమానము చెప్పినాడు.

ఏనుగు మ్రింగిన పెలగపండులో గుజ్జు హరించుకోని పోయినట్లుగా- బైటికి మాత్రము- కాయి మాత్రమే వుంటుంది- లోపల వుండే గుజ్జు మాత్రము పోయి వుంటుంది. —అట్లు పోతుంది- ఇక, ఈ రెండు ఉపమాన ఉపమేయాలు; ఇలా వచ్చింది- ఇట్లు పోతుందన్నాడు కదా! సరి- ఇంకొక ద్రాష్టాంతాన్ని చెప్పుతున్నాడు.

పరిపూర్ణమున్నది- యెరుక తాసెరిగితే- యెరుకే మ్రగ్గను-

భస్మాసురుడు "**మ్రగ్గిన నాటి కరిణిగ**"- ఇక భస్మాసురిని ఎవరు ఏమీ చంపరు; కాని, వానికి ఒక్క యుక్తి చేసిన వాడు చస్తాడు. తన హస్తమును శిరస్సు మీద పెట్టితే-ప్రతి యొక్కరూ భస్మము కావాలని వరము తీసుకుని వున్నాడు.వాని శిరస్సు మీద పొయి చెయ్యి పెట్టేవాడు

ఎవ్వుడంటే, ఈ చేతులు పెట్టితే వాడు భస్మమవుతాడా! కాదు, నిజముగా వాని చేతిలోనే అందరు భస్మమవుతారు. ఆ భస్మము చేసేటి గుణము వాని చేతిలోనే వున్నది.

కాని, ఆ యుక్తి వానికి చెప్పాలి. అప్పుడు **"గురువు"** అనే, విష్ణువు నృత్యము చేస్తూ చేస్తూ, నాట్య భంగియైన తలపై చేయిపెట్టుకొనునట్లు ఒక భంగిమను చేసినప్పుడు, వీడును చేతిని తలపై పెట్టుకున్నాడు. వీడు నాట్య భంగిమలలో చేయాలి. కాబట్టి, భస్మాసురుడును పెట్టుకున్నాడు. విని వరము ప్రకారము తానే భస్మమాయెను. తనయొక్క సావుకు తానే కారకుడుకావాలి. ఎట్లు కావాలి? ఈ రకముగా **"గురుడు"** అను యుక్తితో, భస్మాసురుడు భస్మమగునని చెప్పి- యెరుక ఉత్పత్తికి- ఒక ఉపమానము; యెరుక రహితానికి ఒక ఉపమానము; నేనైనా యెరుక ఎట్లు పోతాను; ఒక ఉపమానము; ఇవి మూడు చెప్పి-ఈ ఒక్క కందార్థములో ప్రబోధిస్తూ వుండాడు.

69.కం|| సంతోషా సంతోషములంతా లోగన వచ్చి పిదప
నరుగు సెచటికోవింతైయున్నది చూచితె యింతియె సుమి యెరుక
వుట్టు వెక దెల్సుకోరా సంశయు మేల ఇది నమ్ముకోరా యెంతాని
దెలుపూదు యీ దేవ మార్గమందం తాట బహువన్నెలగు పడి
యుగుపడ వెక దెల్సుకోరా సంశయుమేల ఇదినమ్ముకోరా|| 5

భావార్థము: "సంతోషా సంతోషములంతా లోగన వచ్చి పిదప నరుగు సెచటికో" –జీవితమున సహజముగనే సంతోష-దుఃఖములు వచ్చుచుండును. చూస్తుండగనే సంతోషము మాయమైపోతున్నది; దుఃఖము మాయమై పోతున్నది; **"నరుగు సెచటికో"** – అది ఎక్కడ పుట్టుతుందో తెలియదు. ఇవి రెండు నీకు ప్రత్యక్షమే కదా!

సుఖ–దుఃఖాలు అప్పుడే వచ్చి, అప్పుడే లేకుండ పోతావి. **"ఇంతే సుమ్మీ యెరుక పుట్టు విక దెల్సుకోరా – సంశయమేల ఇది నమ్ముకోరా – యెంతాని దెలుపూదు ఈ దేవ మార్గము"**–ఈ దేవ రహస్యము –ఈ పరమ రహస్యము–ఇంత చిన్నగా యెరుకోత్పత్తిని తీసివేస్తే– ఇక, ఇంత ఘనముగా దాన్ని జయించాలాంటే కష్టమని– దానికై పరితపించి–అడవులకు పోయి; ఆకులు అలములు తిని దిగంబరులై; జటాదారులై; నానా రకాల తిప్పలు పడి, ఏమి సాధించినట్లు?

అందుకు, **"ఆగమ భోగము–రాగములెల్లను త్యాగము చేసిన తన్మయమేలను"**. ఇవన్నీ ఇలా అపద్ధమని తెలుసుకున్న, నీకు ఆ తిప్పలు పడే అవసరముండదు కదా! అని చెప్పి అంటున్నాడు,.

అందుకే **"సంతోషా సంతోషములంతా లోగన వచ్చి పిదప నరుగు సెచటికో వింతైయున్నది చూచితె ఇంతియే సుమి యెరుక పుట్టు విక దెల్సుకోరా సంశయ మేల ఇది నమ్ముకోరా యెంతాని దెలుపూదు ఈ దేవ మార్గ మందంతాట బహువన్నెలగు పడి యగుపడ"**–ఈ రకముగా – యదార్థమైన తత్వాన్ని చెప్పుతూ– ఇక రెంటియొక్క వస్తు నిశ్చయముగా– ప్రబోధిస్తాడు ఈయన.

70.కం|| రాకడ పోకడ లేకను యేక స్థితినుండు నట్టి యీ బయలందున్ రాకడపోకడ గలిగి యనేకముగా దోచులేని యెరుకా సుశీలా ప్రతిమలోలేని పెరుమాళ్ళ లీలా లేకా తోచిన యెరుక లేసే లేదనుచునీ కీకీలు గురునిచే యెరుకైతే చాలుళ్ళక్కెరుకా సుశీలా ప్రతిమలోలేని పెరుమాళ్ళ లీలా|| 6

భావార్థము:అంటే, **"రాకడ పోకడ లేకను యేక స్థితినుండు నట్టి యీ బయలందున్"**–చూపిస్తున్నాడు. ఈ బయలు; ఈ బయలందున; రాకడపోకడ లేదు, ఒక్కటిగానే వున్నది.

ఎక్కడైన సకల దేశాలలో; సర్వ కాలాలలో-సమస్తమైన వస్తువులయందు-రెండో ప్రకారము రాకుండ- ఒక్క తిరుగావున్నది-ఇదిగో, ఇదే రాక-పోకలు లేనిది.

"రాకడపోకడ గలిగి యనేకముగా దోచు లేని యెరుకా" . రాకడ-పోకడ కలిగి -వచ్చినట్లు-పోయినట్లు; నానా దేశాలలో పుట్టినట్లు; నానాజన్మలు ఎత్తినట్లు; ఈ కలలు గనేటివంటి యెరుక-ఇది అనేకముగా దోచు- ఇది **"లేని యెరుకా సుశీలా"**- ఓ మంచి శీలము గలిగినవాడా! మంచి ధర్మమును అర్థము చేసికొను వాడ అని-మంచి, శీలవంతుడుగా-శిష్యుని వర్ణిస్తున్నారు గురువుగారు.

"ప్రతిమలో లేని పెరుమాళ్ళ లీలా"-నిజముగా లేకపోయినా -ఆ ఒక్క శ్రీపతి-16 కళలతో వుండాడు; నన్ను కరుణామృత దృష్టి చూస్తున్నాడు; నేను కోరిన కోరికలన్ని ఇస్తున్నాడని ఆ ప్రతిమలో పెరుమాళు(బాలాజీ) లేకపోయిన ఊహించి, ఏట్లైతే, అందరూ, మ్రొక్కుతా వున్నారో, అలా, ఆ ప్రతిమలో లేని, పెరుమాళ్ళ లీలయ్యా! ఈ ప్రతిమ అనేటివంటిది పరిపూర్ణము; అందులో లేని **"పెరుమాళ్ళు నేను"**-కాబట్టి, ఈ లీలా! ఇది ఎట్ల తెలియాలి? ఈ లేని యెరుక లేనే లేదనుచు- ఈ కీలు నీకు గురునిచే యెరుకావాలి. గురునిచే యెరుకైతే చాలు. అప్పుడు నీకు వుళ్ళక్కి అనేటివంటియొక్క తత్త్వము వస్తాది. ఇక, ఈ ఒక్క స్థితి యెరుక నిజముగా- ఎలా ఇది పుట్టలేదు అనేదానికి ఇన్ని ఉపమానాలు సమకుర్చారో వారు. పెద్దలకి వాళ్లకే తెలుసు ఇది.

71.కం|| వనిగల్లు దకము లోపల తనకై తా వచ్చి తనకు తానే గు విధంబున పరిపూర్ణము లోపల తనకై తా వచ్చి యెరుక తనకై తా జనునూ అచలంబున్నదని తా నెరిగిననూ తనలేమి నిజమాని తనకే తోచును తోచి తన కల్మి మృషగా భావన జేసి నిలువాక తనకై తా జనునూ అచలంబున్నదని తా నెరిగిననూ|| 7

భావార్థము: వడగండ్లు వున్నావి- మనకు రాళ్ల వర్షము పడుతుంటుంది. అప్పుడప్పుడు. అవి ఆ ఉదకములో ఎక్కడ పుట్టకనే తయారై వస్తావి; వచ్చి పడుతావి- మళ్ళీ చూస్తూ వుండగనే లేకుండ పోతావి. కరిగి పోతావి వడగండ్లు ఎలా ఉదకము లోపల తనకై తా వచ్చి, తానేగు విధము ఎట్లైతే వున్నదో ఆ రకముగానే- ఈ పరిపూర్ణముందున, నాకై నేను లేని జగములో- యెరుక జగత్తును తీసుకుని వచ్చితిని

"తనకై తా వచ్చి యెరుక తనకై తా జనునూ"- "అచలంబున్నదని తానెరిగిననూ తనలేమి నిజమాని తనకే తోచును"-నేను లేనిది నిజమని; నేను పుట్ట లేదని తనకే తోచును; తోచి- **"తన కల్మి మృషగా భావన జేసి"**- ఇక నేను వుండడమే అపద్ధము అని బాగ భావించి- తనకై తాను పోతున్నది. ఈ రకముగా వుంటుంది. ఇక:

72.కం|| పరిపూర్ణములో దోచుచు యెరుకేచను తనకు దానే యేర్పడు వినుమీ తొరటలు తొమ్మిది గలదై తరితీపులనొందు చుండి తనువాన దగుచూ అచలంబున్నాదని తా లేననుచు మరుగిట్లెరకకు దెలియు యెరుకే నిల్వదుగాని పరిపూర్ణముండు దాన్నెరిగే దెట్టిక గుర్తు తనువానదగుచూ అచలంబున్నదని తా లేననుచూ|| 8

భావార్థము: **"పరిపూర్ణములో దోచుచు - యెరుకేచను తనకు దానే ఏర్పడు వినుమీ"**- ఎలా ఏర్పడతున్నది ఇది?- తొమ్మిది తొరల చేత ఏర్పడతున్నది. తొమ్మిది తొరటల చేత ఏర్పడి - అన్ని తరితీపులే- ఆ తొరటలు అన్నీ కూడ- దీనికి కోరెకల చేత నింపబడి వున్నది. కన్నులకు ఒక తరితీపి; నాలకకు ఒక తరితీపి; చర్మానికి ఒక తరితీపి; చెవులకు ఒక తరి తీపి; ముక్కుకు ఒక తరితీపి; ఈ తరితీపులన్ని- ఈ ఐదు తీపులు- ఇవన్నీ కోరుకుంటు, కోరుకుంటూ- **"తనువానదగుచూ అచలంబున్నదని తా లేననుచూ"**- ఈ అన్నీ అనుభావాలు అయ్యిన తర్వాత పరిపూర్ణము వున్నది.

నేను లేను అని ఎప్పుడైతే తెలుసు కుంటూ అలా తెలుసుకొని **"మరుగిట్లెరుకకు దెలియు యెరుకే నిల్వదు"**– ఈ రకమైనటువంటి–ఇన్ని అవస్థలు పొంది; ఇన్ని తిప్పులు పడిన తరాత–చిట్ట చివరికైన కాని– పరిపూర్ణమైన అచలము వున్నదని తెలుసుకుని–తాను లేననేటివంటి మరుగు తెలుసుకుంటే– తాను నిలువక– తనకైతా జనను.

ఇది దీనియొక్క లక్షణాన్ని తెలియ జేస్తూ ఇక దాన్ని ఎంత సులభముగా పుట్టుకనో– ఎట్లు పుట్టలేదనే విషయాన్ని – ఇక ఉపమానలుతో చెప్పుతున్నాడు:

73.కం|| తోలుకారు మెరుపు కైవడి పొలుపుగ నీళ్లందు దోచు బుగ్గల రీతిన్ అలసూర్య కిరణమందున గల నీళ్లంబలేనే యెరుక గనిపించునయ్యా అంతలోయచట గనిపించదయ్యా కలకాల మొక రీతి గలిగుండదీ యెరుక తిలకింప పవలు రాతిరి దిరుగు విధ మూన గనిపించునయ్యా అంతలో యచట గనిపించదయ్యా|| 9

భావార్థము: చూడండి **"తోలుకారు మెరుపు కైవడి"**– మనకు ముంగారు చినుకులలో\వాన కాలములో విపరీతమైనటువంటి మెరుపులు వస్తావి– అలా వస్తాది ఇది. మెరుపుకు స్థానము ఎక్కడో– మరి ఎక్కడ చేరివున్నదో కూడ తెలియదు– కనబడుతున్నది కాని, వుండదది.

"పొలుపుగ నీళ్లందు దోచు బుగ్గల రీతిన్"– నీళ్ల లోపల మనకు బుడగలు పుట్టుతావి; ఆ రకముగా వస్తాది. **"అలసూర్య కిరణమందున గల నీళ్లంబలేనే"**– ఎండమావుల్లో నీళ్లు– లేకనే ఎట్లా, కనబడతావో– అలా కనపడతావి.

"యెరుక గనిపించునయ్యా – అంతలో యచట గనిపించదయ్యా"– **"కలకాలమొక రీతి గలిగుండదు"**– ఈ యెరుక ఎప్పుడు కూడ– అన్నీ కాలాలు ఒక రీతిగా కలిగి వుండదు

"తిలకింప పవలు రాతిరి దిరుగు విధమూన"– మనకు ప్రత్యక్ష ప్రమాణముగా– యెరుకలో మార్పు తోచుతాదో– రాత్రి ఎలా తోచుతాదో– అదేమో సూర్యుడు పుట్టినట్లుగా– మునిగినట్లుగా మనకు కనబడతున్నది.

కాని– ఈ మూల సిద్ధాంతాని; ఈ మూల రహస్యాన్ని– ఎలా వచ్చింది?– మరి, బైట ఆ సూర్యుడు అలా పుట్టి– ఈ విధముగాపుట్టుతాడు. మరి, లోపల ఈ సూర్యుడు ఎలా పుట్టి – ఎలా అడుగుతున్నాడు? ఆ సూర్యుడు పుట్టి సృష్టి అంతా ఎలా వస్తాది? ఇవన్ని బాగవిచారించి చూస్తే **"అంతలో యుచట గనిపించదయ్యా"**– అద్భుతాలు అన్నిటినీ కన్నుల ముందర కనిపింప జేసి– గారడివానివలే అన్నీ కూడ ఎత్తుకొని లేకుండ పోతుంది నాయన! ఇంతే, దీని పని అని చెప్పుతూ:

74.కం|| కట్టెందు నిప్పు లేకనె కట్టియ నొక సమయమందు గనుపడి బహుగా మిట్టిపడి తుదకుగనుపడ దట్టిదే సుమీ యెరుక పుట్టవమల విచారా తనకు దానే యెరుదెంచెనౌరా పుట్టుగిట్టుటలా నేనట్టేట నిలచుండి బట్టబయలుపోడ గట్టిన గనుపాడదమలా విచారా తనకు దానే యెరుదెంచెనౌరా|| 10

భావార్థము: చూడు నాయన! **"కట్టెందు నిప్పు లేకనే"**– కట్టె ఎంతో కాలము వుంటుంది? నిప్పు లేనంత కాలము. ఆ కట్టెకు నిప్పు తగులుకుందనుకొండి–ఎట్లు వుంటుంది అది?

"బహుగా మిట్టిపడితున్నది"–బ్రహ్మాండముగా కాలుతున్నది. కట్టెను తీసుకోని తాను ఏమైపోతున్నది? కట్టెను పోతున్నది–తాను పోతున్నది.అట్లనే **"కట్టెందు నిప్పు లేకనే – కట్టియ నొక సమయ మందు గనుపడి – బహుగా మిట్టిపడి తుదకు గనుపడ దట్టిదే సుమి యెరుక పుట్టవమల విచారా"**–ఇప్పుడు సృష్టి–జగత్తు అనే సృష్టిని తీసుకుని–అందులో

అహం పదార్థం వచ్చింది- ఇది బాగ మిట్టుపడింది- తర్వాత ఈ కట్టెను కాల్చింది;తానూ లేకుండ పోతుంది.

ఈ విధముగాఈ శరీరము అనే దాన్ని- సృజింప జేసి- తర్వాత చిట్టచివురకి-తానే లేకుండ పోతున్నది. నాయన! అమల విచార- ఓ

మలినప ు లేని విచారము కలిగినటువంటివాడ! **"తనకు దానే యెరుదెంచెనౌరా"-** ఏమిరా? ఔనా కాద! తనకు తానే, వచ్చిందని చెప్పి-చెప్పుతాడు.

ఇది ఎట్లా? **"పుట్టుగిట్టుచలానే నట్టేట నిలచుండి"-** పుట్టేది ఒక వడ్డు-గిట్టేది ఒక వడ్డు. ఆ ధరణికి - ఈ ధరిణికి- మధ్యలో నిలిచి వున్నాము; ఇప్పుడు- మనకు పుట్టుక అయ్యిపోయింది; గిట్టు అనే వడ్డుకు సమీపములో వస్తు వున్నాము. ఇప్పుడు ఎక్కడ వున్నాము

మనము- మధ్యలో వున్నాము- నట్టేటిలో వున్నాము. ఈ నట్టేటిలో-బట్ట బయలు అనేది పడగంటే- ఇక మనకు ఎక్కడ పుట్టె అవసరము వుండదు- **"బట్టబయలు పోడ గట్టిన గనుపడదు- అమలా విచారా"-** నాయన! మలినము లేని విచారము చేసేవాడ అని చెప్పి ఇక- దీనియొక్క పరిధి:

75.కం|| తన మూలము తలితండ్రులు తనవలెనె వారువారి
తలిదండ్రులకున్ తనవలని గానియన్యము గన జననస్థానమొకటి
గలదాన తరమా బ్రహ్మాదుల కది దెలియు తరమా వినుము యీ
బ్రహ్మాండ జననాము నీ నాయం దునసైనదిదియు గాదని వేరే
ఇంకొక్కటి గలదన తరమా బ్రహ్మాదులకది దెలియు తరమా|| 11

భావార్థము: ఇక్కడ ఒక్క మాట చెప్పుతాడు- ఇప్పుడు మనందరికీ- మూలములేని శరీరము-అంటే మొదలు పుట్టుక తెలియు

లేదు. ఈ విధముగా స్థూల శరీరానికి తెలియదు. అలా మహాకారణ శరీరానికి పుట్టుక తెలియదు. కాని రెండు కలిసి-మధ్యలో వున్నట్లు కనబడతావి. ఇప్పుడు- ఇక్కడ స్థూలముగా చెప్పుతున్నాడు. **"తన మూలము తలితండ్రి"**- నీకు ఎవరు మూలము? మీ తల్లి తండ్రి- మళ్ళి వాళ్లకు; వారలతల్లి తండ్రి; వారుకు-వారలతల్లి తండ్రి- ఇట్లే చివరికి పోతే-మొట్టముదటికి పోతే- తల్లి-తండ్రులు ఎవరుండారు? ఎవరు లేకనే-వచ్చిందిరా! ఇది అలా చూస్తే వుండదు. – కాని, ఇక్కడ చూస్తే మాత్రము వున్నట్లు తోచుతున్నది; తన వలెనే వారివారివారి తల్లితండ్రులు తనవలెనెగాని అన్యము గన జనన స్థానము లేదు.

ఇక వేరే జన్మ స్థానము లేదు. ఆ రకముగా తెలియ జేస్తూ- **"వినుము ఈ బ్రహ్మాండ జననాము నీ- నాయందు అయ్యీనది ఇది గాదని- వేరే ఇంక్కొక్కటి గలదన తరమా"**- ఈ బహ్మాండము ఎప్పుడు తోచింది? నీవు- నేను ఎప్పుడు తోచినాము- అప్పుడు తోచింది. ఇంతేగాని, దీని మూలము పుట్టించినాడు అని ఎప్పుడు కూడ నీవు భ్రమ పడవద్దు.

కాబట్టి బ్రహ్మదేవునికి కూడ- బ్రహ్మాదులకు కూడ అది తెలియదు. నీ నాయందేయని మనము ఎప్పుడు తోచితే- అప్పుడు సృష్టి వచ్చింది. ఇక దానికి మూలము వున్నట్లు కథలు వ్రాసుకుని వున్నది- కాని వున్నది- ఇంకొక్కటి వున్నట్లు వ్రాసుకొని వున్నది- కాని, పట్టుకోవాల అని చూచితే –అది ఎవరికీ చిక్కలేదు. కాబట్టి, అది తరము కాదు నాయన అంటాడు. ఇక- పరిపూర్ణ విషయాన్ని తెలియ జేస్తాడు:

76.కం|| కనరాన్నిదాన్ని శూన్యంబని యనదగుగాని బయలు ననదగదు సుమీ కనవచ్చుచున్నదిందులో కనుగొనుటకు యెరుక లేదు కను గొనరాదా యెరుకనే శూన్యమనియనరాదా కననొచ్చెనా లేద- కనుగొంటిలేదాని యనరాదా భయమేమి యనుమానించకు మిదుగో కను గొనరాదా యెరుకనే శూన్యమని యనరాదా|| 12

భావార్థము: భయమేమి అనుమానించకు– ఇదిగో, చూపిస్తా వున్నాడు ఆయన– అనుమానము ఎందుకురా!

"కనరాన్నిదాన్ని శూన్యంబని యనదగుగాని –బయలు ననదగదు"– ఇప్పుడు యెరుక ఇంత కనబడతా వున్నది– ఇంత గొప్పగా వున్నది– ఇప్పుడుమూలము విచారిస్తే–లేదని తేలిపోయ– మూలము విచారిస్తే– తన మూలము–తల్లి–తండ్రులు అని– చిట్టచివరకు పోతే అక్కడ పుట్టలేదాయను.

ఇట్టి నీకు – పృథ్వికి– జలము; జలమునకు– అగ్ని; అగ్నికి– వాయువు; వాయువుకు–ఆకాశము; ఆకాశమునకు– ఆత్మ; ఆత్మకు– మూలము–దాన్ని విచారిస్తే–దానికి మూలము–విచారిస్తే–అది పుట్టలేదు అని– తేలిపోయ. ఇటు–చైతన్య రూపానికి మూలము కనరాదు; జడ రూపానికి మూలము కానరాదు. అంటే, ఇది లేదు అనేటివంటి విషయము తెలిసింది– కాని, పరిపూర్ణాన్ని గురించి– చెప్పుతాను విని– ఇది ఎలా చెప్పుతుంది?

"కనరానిదాన్ని శూన్యంబని యనదగును"– ఇప్పుడు , ఇవి కనరానివే కదా ఇవి! విచారిస్తే– ఇవి లేనివే కదా! దీన్ని **"శూన్యంబని యనదగును"**–ఇది కనవచ్చుచున్నది– పరిపూర్ణము. ఇందులో కనుగొనుటకు యెరుక లేదు – కనుగొనరాదా యెరుకనే శూన్యమని–యనరాదా ! కనవచ్చునా– లేదా! – కనవచ్చిందంటే– కనవచ్చిందని అను: లేదు అంటే–లేదు అను; అనుమానము నీకు అక్కర లేదు– ఇదిగో చూడు– మరి పరిపూర్ణాన్ని ఇంత ప్రత్యక్షముగా తెలియజేసినారు.

ఇక్కడ ఏమి అంటే–ఆత్మ బోధలో–శంకరాచార్యులు **"యదృశ్యం"**–తన్నశ్యం–అని; పరిపూర్ణం– కనవచ్చినదంటే– దృశ్యమైతున్నది–దృశ్యమైతే– నశించి పోతున్నది అనే భయము చేత– అది కానరానిది అన్నాడు– ఎవరికి కానరాదు? నిజగురు సాంప్రదాయము తెలియనివానికి. నిజ గురు సాంప్రదాయము తెలిసినవానికి అది ఎప్పుడు కూడ పత్యక్షముగా వున్నది.

"నీవు బయులు లోన వుంటివి"–నీయందు బయులు నిండియున్నది యెరుగపైతివి–నీవు బయలు సూచనైతే–నిమిష మాత్రము నిలువ లేవు– కేవలము నీకు– ఆవలివల స్థావరము పరిపూర్ణ మాయెను–ఏదిరా ఈ జనన–మరణము– ఈ రకముగా తెలుసుకుంటే– జనన – మరణాలు ఎక్కడ వున్నావి? అని చెప్పి ఆంటావుండాడు.

కాబట్టి, ఇది ఖచ్చితముగా కన వస్తాది. ఇక యెరుక లేదని ఎందుకు చెప్పవలసివచ్చిందో – ఈయన దృష్టాంత పూర్వకముగా చెప్పుతున్నాడు.

77.కం|| యెరుక బయలందు లేమిని యెరుకను శూన్యం బటంచు యెరిగించబడెన్ యెరుగుమదే ఆకాసంబిట్లెరిగితె యెరు గాకసములు యేకమౌగదరా ఆకసమూ బయులేకమేట్లౌరా పరి పూర్ణమిదుగో కన్పడు శూన్యమనరాదు యెరిగుండు మెదిరిస్తే యిక నా చైజూచేవు యేకమౌ గదరా ఆకసమూ బయులేకమేట్లౌరా|| 13

భావార్థము: నాయన ! **"యెరుక బయులందు లేమిని – యెరుకను శూన్యంబటంచు యెరిగించబడిన్"**– యెరుక బట్టబయులందు పుట్టలేదు కాబట్టి– యెరుక శూన్యమని తెలియజెయాల్సి వచ్చింది.**"యెరుగుమిదే"**– ఈ విధముగా యెరిగితే యెరుక– ఆకాశములు–ఏకమౌతావి. యెరుకన్న–ఆకాశమన్న రెండు ఒక్కటే.

ఆకాశము– బయులేకమెట్లౌరా?–యెరుకనై ఆకాశము; పరిపూర్ణమైన బయలు ఎప్పుడూ ఏకముగావు– నేను దాంట్లో కలిసి పోత–దాంట్లో నిలిసి పోత–అనే మాటలన్ని– అవివేకమైనటువంటి మాటలు అంటాడు. కాబట్టి, ఆ రకముగా అనకూడదు–ఈ విధముగాయెరిగితే?– యెరుక–ఆకసములు యేకమౌరా–ఆకసము– బయలేకమెట్లౌరా! పరిపూర్ణమైన బయలు ఇది కాదు.

కాబట్టి, పరిపూర్ణము ఇదిగో-కన్పడు శూన్యమనరాదు. ఆకాశము జ్ఞాన రూపముగా వున్నది అని; ఆకాశము ద్రష్ట స్థానములో వున్నదని గుర్తెరుగుకుండ-ఆకాశమంటే- ఒక నీలి రంగుదని- అది మానవుని చూపు ఎంత దూరముంటాదో-అక్కడ నల్లగ కనపడుతుందని- ఇదే ఆకాశాము పరిపూర్ణమైన ఆకాశామని- అద్వైతులకు ఈ పరిపూర్ణ పరబయలు తెలియదంటే- తెలుస్తాది. కాని, తెలిసిన వారు దానికి ఏమీ పెట్టుకుండారు? ఆకాశమని పేరు పెట్టుకున్నారు.

ఈ లేని యెరుక పరిపూర్ణమని – నేను పరిపూర్ణమని పేరు పెట్టుకొని వున్నారు. మరి, ఈ జ్ఞానాన్ని అజ్ఞానాన్ని ఎవరు తొలగించాలి? పరిపూర్ణమును- నిజమైన పరిపూర్ణముగా- నేనును ఆకాశముగా గుర్తెరిగి-అచల సాంప్రదాయములో చెప్పితే-వారు, ఈ లేని లేని పరిపూర్ణమని-ఆ వున్న బయలును ఆకాశమని పేరు పెట్టుకొని వారు- బాధపడుతున్నారు.

కాబట్టి, ఈయన అంటున్నాడు- యెరుక బయలందు లేమిని- యెరుక బయలులో పుట్టలేదు కాబట్టి- యెరుకను శూన్యంబని అనవలసి వచ్చిందయ్యా ! యెరుగు మిదె ఆకసము-ఇట్లు యెరిగితే- యెరుక- ఆకసములు-యేకము-యెరుకను శూన్యంబటంచు- యెరిగించబడన్- యెరుగుమిదే ఆకసం- ఇట్లెరిగితే యెరుక ఆకాశములు ఏకమౌ గదరా! ఆకాశము- యెరుక ఏకమైతున్నది నాయన! ఆకాశము-బయలు ఎప్పుడు ఏకము కావు- కాబట్టి, యెరుకను ఆకాశముగా గుర్తెరుగు- పరిపూర్ణ పరబయలును- పరిపూర్ణముగా గుర్తెరుగు- ఇదిగో పరిపూర్ణము కన్పడు- శూన్యం అనరాదు- యెరిగివుండుము బాగ – నీవు ఎదురుబడి-శాస్త్రాలు- మతాలను నమ్మి-వాదిస్తే- ఇక, నా చైచూస్తావు-అంటే, నిన్ను నేను దండిస్తానని చెప్పి అంటాడు.

78.కం॥ కనుపడెడి బయలు లోపల కనుగొన లేదయ్యె యెరుక గావున శూన్యంబనవలెసె దీన్నే ఆకసమనవలసెను దీన విశ్వ మాయానో యప్పా యింతకు పేరే మాయమే దప్పా కనుకానే యీ విశ్వమును లేనిదని లెస్స వినెప్పునాయెను కనుబోకుండని పోని మాయనో యప్పా యింతకు పేరె మాయయే దప్పా॥ 14

భావార్థము: ఇక **"కనుపడేడి బయలు లోపల - కనుగొన లేదయ్యె యెరుక - గావున శూన్యంబనవసేను"**- గురుడు సూచన చేసినటువంటి బయలు-ఎక్కడ చూసిన –దానికి యెరిగే గుణము లేదు. తనను తాను యెరుగదు- మనములను యెరుగదు. కాబట్టి, యెరిగే గుణము లేదు- కాబట్టి- ఈ యెరుకను శూన్యం అనవలసి వచ్చింది.

ఇది అది గాదు–అది ఇది గాదు. దీన్నే, ఆకాశము అనివలసి వచ్చింది.ఈ లేని యెరుకను ఆకసము అనివలసినది. దీనితోనే విశ్వమైయ్యింది- ఈ లేని యెరుకతోనే- ఈ విశ్వము జనించింది. ఆ రకముగానే, **"విశ్వమాయానో యప్పా - యింతకు పేరే- మాయమే దప్పా"**–ఇంతకంటే మాయ ఏదుంది?–మొదుటనుండి, ఏది దానికి కష్టమో ఏది తనకు అంతు చిక్కదో–దాన్ని మాయయని అనుకుంటూ వచ్చినాడు కాని- నేను మాయ అనేటివంటి గుణమువానికి తాలేక పోయ. అందువలన, ఇంతకు పేరేమాయె ఏదప్పా?- కనుకనే, ఈ విశ్వమును లేనిదని లెస్సగా వినచెప్పనాయెను కనుబోకుండని పోని – అనిచెప్పి ఈ మాయెను గురించి చక్కగా – ఆకాశము యెరుక రూపమై యొక జగద్రూపమై–వున్నటివంటి దాన్ని చక్కగా విచారించకా- ఇది సత్యమని భ్రమిస్తే- భ్రాంతి తెగదని ఈయన తెలియ చేస్తూ- ఇక, యెరుక పరిపూర్ణముల నిష్కర్షణను చెప్పుతున్నాడు:

79.కం|| అహమనదు గదా అచలము అహమున్నదో లేదో చూ డదది నిజమె కదా అహమునుబుట్టించదు గదా అహముదయించే టి వరకే అది వున్నది గదా అహమే విశ్వమై నిల్చిందిగదా అహమే యీ ముచ్చట్ల నన్నింట్నెరుగును గదా అహమే తా లేనాని యరిగితే సరి గదా అదివున్నది గదా అహమే విశ్వమై నిల్చింది గదా|| 15

భావార్థము: "అహమనదు గదా అచలము"– నాయన! నేను అని పరిపూర్ణము అనదుగదా! సూచన చేసినాడు కాబట్టి, శిష్యుడు కూడ– అది అహమని అనదు–అనదు గదా– అచలము; ఇవన్ని, చూడండి– **"ఒప్పిచ్చేమాటలుగా"**– కదాకదా అని ఆ శిష్యునికి భావాన్ని–దృఢపరిచే నిమిత్తమై– నాయన! అహమనదు గదా అచలము! నేను బ్రహ్మమును; నేను ఆత్మను; నేను బయలును; నేను పరిపూర్ణమును అని –అది **"అహం"** అనే పదము అనదు కదా బయలు !

"అహమున్నదో లేదో చూడదు నిజమే కదా!"–తన లోపల అహము వున్నాదో లేదో చూడదు– ఈ భావము కూడ నిజమే కదా! **"అహమును పుట్టించదు గదా"**– ఈ యెరుక అనేది పుట్టించదు కదా! **"అహముదయించేటి వరకే–అది వున్నది గదా!"**– ఈ **"అహం"** అనేటివంటి **"యెరుక"** పుట్టక పూర్వమే అది వున్నది కదా! ఇలా, అచలమును– నాలుగు పాదములయందున నిరూపణ చేసి– ఇక యెరుకను గురించి చెప్పుతున్నాడు.

"అహమే విశ్వమై నిల్చింది గదా – అహమే ఈ ముచ్చట్ల నన్నిట్నెరుగును గదా అహమే తా లేనాని యెరిగితే సరి గదా"!–ఇది గొప్పదైన విషయము–అహం అని అనదు; అహమును పుట్టించదు; అహము పుట్టుకతోనే– అది వున్నటివంటిది– ఆ వస్తువు యొక్క నిష్కర్షైన ధర్మము–వున్నది వున్నట్లు తెలిసి– ఇక **"అహం"** అనే పదార్థము–ఎట్లున్నది?

ఈ అన్ని ముచ్చట్లు-" **నేను ఎట్లు గుర్తెరుగుతున్నాను?"** ఇన్నీ గుర్తెరిగిన తర్వాత- **"నేను లేనని నా రహస్యము తెలిసి- నేనే ఎలా పోతాను?"** ఇవన్నీ కూడ ఈ ఏడు పద్ధతులుగా-ఈ కందార్థములో- తెలియ జేస్తాడు; అలా- తెలియజేసినటువంటియొక్క-యదార్థ బోధే ఇది. ఇక, ఆవరణము- నిరావరణము అనేటివంటి విషయాన్ని చెప్పుతున్నాడు.

80.కం॥ ఆవరణము నాకసము నిరావరణము నచలమను
చు అనిరి మాహాత్ముల్ ఆవరణము మితి గలిగిన దావరణములేంది
యమితమని తెలుసుకోరా ఈ రెంట్ని పేరని కనుక్కోరా ఆవరణము
ననే నిరావరణమును జూచి యావరణమెడలీన నావల మాట
లేదని కునుక్కోరా ఈ రెంట్ని పేరని కనుక్కోరా ॥ 16

భావార్థము: ఇది తెలియ జేస్తున్నాడు-ఆవరణము- ఆకాశము. ఆకాశమంటే- చిదాకాశాము-అంటే జ్ఞానాకాశాము. జ్ఞానమనేటివంటి-

ఈ ఆకాశ ఆవరణములోనే- ఈ సృష్టి;స్థితి; లయలు జరుగుతావి.

నిరావరణము- పరిపూర్ణము-అంటే ఇది ఏదానికీ ఆవరణము కాదు- కనుక ఆవరణము- నిరావరణమును చెప్పి- మహాత్ములు ఏమన్నారు? **"ఆవరణము నాకసము - నిరావరణము నచలమనుచు అనిరి మాహాత్ములు"**- నిరావరణమైన వస్తువే -అచల పరిపూర్ణమని పెద్దలు చెప్పినారు నాయన!

ఈ ఆవరణము మితి కలిగినది. అన్నీ ఆవరణముతో పుట్టినేటివి- అన్నీ మితముగానే వుంటావి. సూర్యుడు మితములో వుండాడు; చంద్రుడు మితములో వున్నాడు; వాయువు మితములో వున్నది; ఆకాశాము మితములో వున్నది; ఎలా ఆకాశము 40 కోట్ల యోజనాలని; వాయువు 30 కోట్ల యోజనాలని; అగ్ని 20 కోట్ల యోజనాలని; జలము 10 కోట్ల యోజనాలని; భూమి 1 కోటి యోజనాలని; వాటి కొలతలు జెప్పగలిగినారు.

అంటే, ఈ రకముగా - అవరణ కలిగిన యెరుక- జగత్తులో ఏ ఏ రూపములో-ఏ ఏ ఆవరణములో వుండవలెనో-ఆ రకముగా వున్నది. కాని, పరిపూర్ణమైనటువంటిది- ఎక్కడ కూడ -ఆవరణకు చిక్కకుండ-అన్నీ ఆవరణములకు-లోపల-వెలుపల నిండి నిబిడీ కృతముగా వుండేటి వంటిదే అచలమని- మహాత్ములు అన్నారు నాయన!

ఈ **"ఆవరణముననే నిరావరణమును జూచి"**-ఈ ఆవరణము లోపలనే నిరావరణామైన పరిపూర్ణ తత్వాన్ని జూచి; **"ఆవరణము ఎడలితే-ఆవలి మాట లేదురా!"**-కాబట్టి, ఈ అవరణమును వదలిపెట్టు-అని, ఆవరణ రహితమైనటువంటి పద్ధతిని సూచిస్తూ ఆవరణ రహితాన్ని ప్రబోధించారు. ఇలా, వున్నటివంటి విషయము వున్నంగ-పెద్దలంతా చెప్పినారట:

81.కం|| ఆకాశంబు శూన్యంబని లోకులు మొరబెట్టి దానిలో పవనాదుల్ ప్రాకటముగ బుట్టినవని చీకాకుగజెప్పినారు ఛీ వినరాదు వంధ్యాసంతీ క్షితిలోన లేదూ లేకుంటే విను చోద్యమౌ కుందేటి కొమ్ము లీ కామునన్ మేమేకంటి మను మాట ఛీ వినరాదూ వంధ్యాసంతీక్షితిలోన లేదూ|| 17

భావార్థము: ఆకాశంబు శూన్యమని చెప్పి-దాంట్లో వాయు; అగ్ని; జలము;భూమి;ఓషధులు; ప్రపంచము పుట్టినావి అని చెప్పినారు-శూన్యంబైన పదార్థములో ఎలా పుట్టిందని?-వీళ్లకు చెప్పేదానికి సిగ్గుకాలేదేమో అని చెప్పి-అంటూ ఇక ఇది ఎట్లుంటుందంటే- ఈ కుందేలి కొమ్ము- మేమే ఈ కాలములో చూచినాము అన్నట్లు వుంటుంది.

ఎందుకంటే- ఒక్క సారిశూన్యమని చెప్పినాక దానియందు-ఇంకొక్కటి పుట్టిందని చెప్పరాదు. కాని, ఈ శూన్యమని ఎవరు చెప్పినారు? అద్వైతులు చెప్పినారా! పరిపూర్ణులు చెప్పినారంటే-

పరిపూర్ణులే ఇది శూన్యమని చెప్పినారు–అద్వైతులు దీన్ని శూన్యమని చెప్పరు.

ఆకాశము జ్ఞానమై– ఆ జ్ఞానము తన స్వరూపముగా–భావించి, వారు 24 తత్త్వములనే–సాంఖ్యముగా చెప్పి–25 దో తత్త్వమును–తననుగా బోధించు కున్నారు. కాబట్టి– వారు ఆకాశమును శూన్యమని చెప్పే వారు కాదు. కాని, మన పెద్దలైన కాని–శూన్యమని చెప్పి–దానిలో ప్రపంచము మల్లా పుట్టిందని చెప్పకూడదు.

కాబట్టి, ఈ రకముగా చెప్పకుండా వుండే దానికి–దానిలో ప్రాకటముగ బుట్టినవని – చీకాకుగ చెప్పినారు – **"ఛీ వినరాదు – వంధ్యాసంతీ – క్షితిలోన లేదూ"**– గొడ్డురాలకు బిడ్డ –ఏ కాలములోను లేదు నాయన! కాకుంటే విను– **"చోద్యమా కుందేటి కొమ్ము లీ"**– ఈ కాలములో మేమే ఇప్పుడే చూస్తిమి–అని అంటే, ఎట్లావుంటాదో–ఆ రకముగా వుంటుంది–లేని దానియందు– కల్పన జేస్తే–అంటాడు.

82.కం|| లేసెరుకను బయలందున లేసే లేదనుక యితరులేల పలికిరో లేనిది కలదని పిదపను లేసే లేదనుచు సిగ్గు లేకా యీ లీలా ఛీ వినకీ చీకాకు నీకేలా మేనందాళుద్ధాము తానల్దుకొని మళ్లీ పూని కడిగిన రీతి నౌను సిగ్గొక యింత లేకా ఈ లీలా చీ వినకీ చీకాకు నీ కేలా || 18

భావార్థము: **"లేసెరుకను బయలందున లేసే లేదనక యితరులేల పలికిరో లేనిది కలదని పిదపను లేసే లేదనుచు సిగ్గు లేని మాట ఇది"** అంటున్నడు ఈయన– ఇక, ఇది ఎట్లుందంటే మేనందు– అశుద్ధము పూసుకుని–కడిగినట్లుగా వుంటుంది.

కాబట్టి–ఇటువంటి మాటలు వినకూడదు అంటాడు. అంటే, దీక్షితులవారు అన్నట్లుగా– బట్టబయలందు యెరుక పుట్టనే లేదు అనే నిర్ణయములోనే– వుండాలగాని– మళ్లా యెరుక – ఈ విధముగాపుట్టిందని– జగత్తైందని– ఈ విధముగామాటలలోకి– దిగజారి వస్తే– వానికి పరిపూర్ణ బోధ పట్టదు.

కనుక, వానికి నిజమైనటువంటి స్థితిలోనే వుండాలని–చెప్పి ఈ కాందార్థాన్ని వ్రాసినాడు ఆయన. మరి, ఇంత సిగ్గులేని మాట– అనడమెట్లా? అనిపించ కోవడము ఎలా ? అనే దాన్ని బాగ అర్థము చేసుకుంటే–సిద్ధాంతము–సిద్ధాంతముగానే వుండాల గాని–భ్రాంతిగా మారకూడదని; ఆయన అభిప్రాయము పూసుకోవడము– కడుగుకోవడము ఎందుకని. ఇక, ఈ యెరుక ఎలా ఉత్పత్తి అయ్యిందని–అనేటివంటి దాన్ని చెప్పుతూ వుండారు:

83.కం|| అన్నపు సూక్ష్మాంశము మన సెన్నగ నీరంబు ప్రాణ మెరుగుము ఈ రెండెన్నడు కలియువో నాడే సున్న సుమీ యెరుక మాట సుగుణ సంపన్నా కలసుటె యెరుక సుమీ యింతకన్నా వున్నా దెరుక మూల మన్నాది వినలేదు యెన్నాడు ఈ భ్రాంతి నిన్నంట ని వ్వకు సుగుణ సంపన్నా కలసుటె యెరుక సుమీ యింతకన్నా|| 19

భావార్థము: అన్నపు సూక్ష్మాంశము–మనస్సు; జలసూక్ష్మాంశము ప్రాణము; ఈ అన్నము – జలము ఈ రెండు సూక్ష్మాంశాలు కలిసి యెరుక రూపమైయింది. అట్లనే, అన్నపు మధ్య భాగము శుక్లము; జల మధ్యభాగము రక్తమై–ఈ శుక్ల శోణితాలు కలియుడమువల్ల శరీరమైయింది. అట్లనే, అన్నము యొక్క సూక్ష్మాంశము– జలముయొక్క సూక్ష్మాంశము–సూక్ష్మ రూపమైనటువంటి యెరుక అయ్యింది.

అంటే, ఈ రెండు మనకు పిండాండములో–సృష్టియ్యేదానికి ప్రత్యక్షముగ కనపడతావి. బ్రతుకునన్నాళ్లు–అన్నపానాలుతోనే జీవిస్తాది–

అన్నపానాలు లేకపోతే- ప్రాణము పోతాదన్నట్లుగా తణకలాడతున్నది కాబట్టి- ఇది అన్నప్రాణాలతో వచ్చినటువంటిది యెరుక. పిండాండములో- ఈ మాటను -సరిపుచ్చుకోవచ్చుగాని- బ్రహ్మాండములో- యెరుక పుట్టిందంటే-అన్నము జడపదార్థము.

కాబట్టి, అన్నముతో యెరుక ఎలా పుట్టుతున్నది బ్రహ్మాండములో- యెరుక పుట్టిందంటే-అన్నము జడపదార్థము అన్నముతో యెరుక ఎలా పుట్టుతున్నది? బ్రహ్మాండములో - యెరుకనుండి -అకాశము; ఆకాశామునుండి-వాయువు; వాయువునుండి-అగ్ని; అగ్నినుండి-జలము; జలమునుండి-పృధ్వి; పృథ్వినుండి-వొషధులు; వోషధులనుండి-అన్నము; అన్నమందునే- ఈ జీవులంతా పుట్టినావని చెప్పుతావున్నారు కనుక- బ్రహ్మాండములో - ఈ యెరుక, ఈ సృష్టికంతా కారణముగా తోచుతున్నది; పిండాండములో-అన్నపానాదులుతో జీవిస్తావున్నది.

కాబట్టి-అది లేకపోతే- యెరుక లేదు నాయన! **"యెన్నడు కలియవో- నాడె సున్న సుమీ"**-ఎన్నడు కలియవు అవి? ఎప్పుడు గురుముఖముతో విచారిస్తే- ఇవి అపద్ధమని -సృష్టితో కలియకుండ- సృష్టిని భ్రాంతి పడకుండ ఎప్పుడు మనసైతాదో- అప్పుడు మనకు యెరుక లేని స్థితి కలుగుతున్నది గాని- ప్రతిరోజు- అన్నరసమైనటువంటి- మనస్సు; జలరసమైనటువంటి ప్రాణము మనకు వేరే అయ్యితావి.

నిద్ర వచ్చినప్పుడు ప్రాణ-మనస్సులు- కలుస్తున్నావి కాబట్టి- యెరుక మళ్ళీ వస్తుంది. అట్లనే, యెరుక కలిసేదానికి-విడిపొయే దానికి- అన్న-పానాలు కేవలము- కార్య రూపమేగాని- కారణ రూపముగాదు.

అందువలన, నేను పంచ-భూతాలుతో జీవిస్తా వున్నాను; పంచ- భూతాలుకు నేను ఆధారముగా వున్నాను; అని గుర్తెరిగి ఈ పంచ- భూతములయొక్క సత్తా- నా సత్తా దాని మీద వున్నది గనుక- ఇవి

రెండు–ఎప్పుడు లేనివి అని– నేను గుర్తెరుగు తానో–అప్పుడు, ఈ యెరుక శూన్యమైతున్నది. భావములో, యెరుక సత్యమనేటివంటి భ్రమ తొలగి పోతాదాని; పెద్దలు తెలియ జేసి– ఇక, యెరుక ఉత్పత్తి లక్షణాన్ని– ఇంతటితో ముగిస్తా వున్నారు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైతాద్వైత రహిత పరమ తత్వే యెరుకోద్భవన్నామ పంచమాధ్యాయం"

సమాప్తి

6. యెరుకను విడిపించుట–22

84.కం॥ పిల్లలు తాట్యాకులతో పిల్లలు గావించి పెండ్లిపేరం టంబుల్ కొల్లలుగ జేయ వారల తల్లులుగని సత్యమనుచు తలచేరా మదినీ నిను నీ విట్లు దలచరా మదినీ కల్లా సంసారము గని మానవులు సంతశిల్లాగ గురుమంత్ర సిద్ధాలు నిజమాని తలచేరా మదినీ నిను నీవిట్లుదలచరా మదినీ॥ 1

భావార్థము: ఒక ఉపమానము చెప్పుతున్నాడు. ఇది యెరుకను విడిపించుట అనేది గురువాక్యము. యెరుకను విడుచుట అనేది శిష్యుని వాక్యము. గురుడు తన కర్తావ్యాన్ని–శిష్యునికి ప్రబోధిస్తూ– నాయన! ఒక ఉపమానము చెప్పుతాను విను.

"పిల్లలు తాట్యాకులతో – వారు పెండ్లి పేరంటాలు" చేస్తారు– ఆడపెండ్లిల్లు–మగపెండ్లివరుని – కాని, వారల తల్లి–తండ్రులు జూచి –అది నిజమని తెల్లుస్తారా! అది కేవలము పిల్లాట–కల్పితమని ఎట్లు తెలుస్తారో–ఆ రకముగానే– కల్ల సంసారముగని–మానవులు సంతసిల్లుతావుంటే , గురుమంత్ర సిద్ధిపొందినటువంటి మహాత్ములు– ఇవన్నీ సత్యమని తలుస్తారా!

ఇప్పుడు– మామూలుగా దేవతలకు వివాహము చేయడము; దేవతలకు అర్చనలు చేయడము– విగ్రాహాలు చేతనే– ఈ అన్నీ ఆటలు ఆడుతావుంటే– గురుమంత్ర సిద్ధి పొందినటువంటి వారు– అది సత్యమని ఎలా తెలుస్తారు? – అంటే, గురుమంత్రసిద్ధి అంటే ఏమి? అంటే, వున్నది–వున్నట్లు విచారించి–లేనిది లేనట్లు భ్రాంతి రహితము పొంది; నిర్మలముగా వుండేటివంటి వాళ్ళు–గురుమంత్రసిద్ధులు వీళ్లకు–వేరే రకమైన భ్రాంతులు ఉదయించవు

కాబట్టి- ఈ భ్రాంతులలో పడి-చేసే చేష్టలన్ని కూడ వారుకు పిల్లలాటవలే తోచుతావి. అందువలన, గురుమంత్రము సిద్ధి పొందినవారికి- ఈ సామాన్య మానువులు చేసే పనులు అన్నీ కూడ- పిల్లలాటవలే వుంటావి అంటాడు.

85.కం|| మేనెరుకల రెండింటిలో దానిని ఇది దీని నదియు తగసృజియించున్ మేనెరుకలివియు మూలము లేనిదే సృజ నయ్యేననుచు లేనే లేవంటి అంటే తప్పు లేనే లేదంటీ మే నెరుకలి ప్పుడు దేనందున్నవో చూచి లేని మేనెరుకల లేనివనుచు నమ్మ లేనే లేవంటి అంటే తప్పు లెనే లేదంటీ|| 2

భావార్థము: "మేనెరుకల రెండింటిలో"- శరీరము-జ్ఞానము రెండు కలిసి వున్నప్పుడు-దీన్ని అది సృజిస్తాది-దాన్ని ఇది సృజిస్తాది-ఎవిరెండు మేనుకు- యెరుకకు- ఒకదాన్ని-ఒకటి సృజింప చేసుకోనే శక్తి వున్నది.

కాబట్టి-ఏది కూడ గొప్పకాదు-ఏది కూడ తక్కవ కాదు. విత్తులో-చెట్టు; చెట్టులో-విత్తనము కలిసి వున్నావి. కాబట్టి-విత్తు ముందా-చెట్టుముందా - అనేదానికి ఎలా పరిష్కారము లేకుండా- ఒక వస్తువే రెండు రూపాలుగా వున్నది కనుక- ఏదాన్ని ముందు అని చెప్పకూడదు-ఏదాన్ని వెనక అని చెప్ప కూడదు. అట్లనే, తెలివి శరీరాలు రెండు కలిసి వున్నావి.

కాబట్టి, ఇది దాన్ని-అది దీన్ని సృజన చేస్తావున్నది. నిజముగా విచారించి చూస్తే- ఈ మేను- యెరుకలు-రెండు కూడ మూలము లేనివి-అంటే, పుట్టుక లేనంటివి. ఇప్పుడు, ఇవి దేనందున్నావో జూచి పరిపూర్ణమైనటువంటి వస్తువును దర్శించినావు కదా! ఇప్పుడు ఇవి దేనందు వున్నవి? మేనందు యెరుక-యెరుకయందు మేనే వున్నావి కాని- ఇవి పరిపూర్ణమందు లేవు కాబట్టి, ఈ రకముగా ఎప్పుడు అర్థము తెల్సుకుంటావో- అప్పుడు నీకు ఆ విషయము తెలుస్తాది.

అందుకు, **"మూలము లేనిదే సృజనయ్యేననుచు - లేనే లేవంటి"**-ఇవి మూలము లేకనే-సృజింపబడినావి కాబట్టి, నిజముగా ఇవి నిలచేటివి కాదు అని- **"లేనే లేవంటి-అంటే తప్పు లేనేలేదంటి"**- ఆ రకముగా అంటే- తప్పు కూడ లేదని నేను చెప్పగలుగుతున్నను. **"మేనెరుకలిప్పుడు దేనందున్నవో జూచి"**- ఈ మేనెరుకలయొుక్క జోలి విడువుమని చెప్పి- చెప్పుతున్నాడు ఆ రకముగానే:

86.కం॥ యెరుక పనిచేయదనకము యెరుగుట
మరచుటలు రెండు యెవ్వరి వనులో యెరిగింపుము నామ్రొలను
పెరువను తప్పితిపే దెబ్బ పేశేను చూడూ అట్లనకుండా చేశేను సేడూ
పెరపించూచే దెబ్బ పేశేనా తండ్రి యెరిగించి పై మర్మ మెరుకాను
సేదీశి పేశేను చూడూ అట్లనకుండా చేశేనుసేడూ॥ 3

భావార్థము: అని చెప్పుతాడు. అంటే, యెరుక పని జేయదని ఆత్మ సాక్షిగా వుంటుందని; యెరుక నిష్కర్మ స్వరూపమని; దేహేంద్రియాలే కర్మ స్వరూపమని; సురేశ్వరులు; శంకరులు- మొదలైనవారు-అందరూ నైష్కర్మ సిద్ధివ్రాసి- ఈ యెరుక పని చేయదు- యెరుక ఊరకనే ఉంటుంది-అది శుద్ధ చైతన్యముగానే వుంటున్నది అని చెప్పినారు.

కృష్ణప్రభు అంటున్నాడు-చేసేదంతా యెరుకేరా నాయన పని; మరుపన- జడమైన- శరీరము ఏమి చేస్తాది? అనిచెప్పి -**"యెరుక పనిచేయదనకము"**- విడు అన్నాడు శిష్యుడు. పని చేయదు స్వామి! యెరుక నైష్కర్మముగా వుంటాదని కదా! పెద్దలు చెప్పినారు అని; వరే అది సరియైన మాట కాదు.

"యెరుక పనిచేయదనకము"- "యెరుగుట మరచుటలు రెండు యెవ్వరి పనులు". తనను తాను మరిచి- జగద్రూపము ధరించడము; తనను తాను గుర్తెరిగి- నేను సాక్షిగా

వున్నాను అనడము; ఇవి ఎవ్వరి పనులు? ఈ పనులు ఎవ్వరు చేస్తున్నారు ఇవి? యెరుకే కదా చేస్తుండేది?

కాబట్టి, "యెరిగింపుము నా మ్రొలను - పెరువను తప్పితివే దెబ్బవేశేను చూడూ"- భయము లేకుండనట్లు మాట్లాడితే- నిన్ను దెబ్బ కొడుతాను చూడు-**"అట్లనకుండా చేశేను నేడూ"**-యెరుక పని చేయదు అని- నీవనకుండ - నేను జేస్తాను చూడు- ఏ రకముగా చేస్తానంటే- నీవు పెరపించుటే-దెబ్బ వేశేన నా తండ్రి- నీకు భయముండేదానికే -అంటున్నా కాని దెబ్బ వేస్తనేమిరా!

"యెరిగించి పై మర్మ మెరుకాను నేదీశి - వేశేను చూడూ"- అట్లనకుండ పైనవుండేటివంటి మర్మాన్ని; అంటే, యెరుకే సమస్త కర్మలు జేసి- యెరుకే రాక-పోకలు సాగించి- లేక పోతాదాని- ఈ పరిపూర్ణమైన- ఈ మరుగును దెలిపి యెరుక పనిచేయదు. శాశ్వతముగా వుంటుంది.అనే నీ మాటను అనుకుండా జేస్తా! అట్లనకుండ జేస్తానని చెప్పి-అంటాడు. దీనికి చక్కనైనా ఉపమానము చెప్పుతున్నాడు అయన:

87.కం॥ లేనికల కలిగినప్పుడు దానికి దశదిశల యందు తగ

మొదటకొనన్ తానంటకున్న మేల్కొను లేని కలే చూచెనేని

లేకా పోవు గదా కలతో మేల్కొ లేకా పోదు గదా లేసెరుక బయిలు లీలాగా

గనీ కెపుడు గాన వచ్చితె బోధగాద ననవపుడు లేకా పోవు గదా కలతో

మేల్కొ లెకా పొదుగదా॥ 4

భావార్థము: ఒక్క మంచి ఉపమానము చెప్పుతాను చూడు నాయన! లేనికల కలిగింది; మనకు నిజముగా కల లేనిదె. తనకు తానే వస్తాది-అది వచ్చిన తర్వాత-ఆ కలకు అంటకుండా వున్నటివంటి- ఆ పరిపూర్ణమైన బయిలు అనే మేల్కొ-దానికి దశదిశలలో వున్నది.

అంటే ఎనిమిది ప్రక్కల; లోపల–పైన కూడ– ఆ పరిపూర్ణపర బయలేవున్నది– ఇది మేల్కొ. ఆ మేల్కైనటువంటి బయలులో– ఈ లేకనే వచ్చినటువంటిది కల. దానికి దశదిశల యందు– **"తగ మొదటకొనను పది దిక్కుల"**–అది పుట్టక పూర్వము; అది పోయిన తర్వాత కూడ **"తానంటకున్న మేల్కను"**–అంటే, ఆ కల అంటుకోక వున్న ఆ పరిపూర్ణమైన మేల్కను– **"లేనికలే చూచేనని లేకా పోవు గదా"**– కల ఎప్పుడులేక పోతున్నది.

తాను మేల్కొనాలి అని పోయినప్పుడు–తాను లేకపోవడమే– మేల్కొ కాబట్టి, తానప్పుడే లేకుండ పోతున్నది. కాబట్టి **"లేని కలే చూచేనని లేకా పోవు గదా"– "కలతో మేల్కొ లేకా పోదు గదా"**–మేల్కైనటువంటి ఆ పరిపూర్ణ వస్తువు– ఈ కలలాగ వచ్చి పోయ్యేది కాదు గదా! లేక పోదు గదా! అని చెప్పి–అంటాడు. ఈ విధముగా"**లేసెరుక బయలు ఈ లాగున నీకు ఎపుడు గాన వస్తాదో"**– తెలుస్తుందో అప్పుడు నీవు – ఇక బోధ–కావాలని అనవు. ఎందుకు అంటే, నేనైనటువంటి కలను–నా దశదిశలయందున్న మేల్కను వుండ జూచి – నేను లేనని తెలిసినాక– ఇక బోధ ఎవరు వింటారు– ఎవరు చెప్పుతారు? కాబట్టి, అక్కడ ఏమి లేకుండా అయ్యిపోతుందని చెప్పి ఈ ఒక్కటి వుంటేనే– జగత్తు ఎట్లుంటుంది? అనే దానికి మంచి –ఒక్క ఇతిహాసముతో కూడుకొన్నటివంటి– ఉపమానమును చెప్పుతున్నాడు.

88.కం|| వొంటుకు దాపల బింద్వోంట్లంటించిన కొలది లెక్క
అధికంబుగు నా వొంటుకు వలపల బింద్వొకటంటించిన లెక్క
వుళ్ళ క్యాగదనోయీ వొంటుండి లేందౌగదనో యీ తంటా దీరును
చూడుదాని వలెనె యెరుక కంటె బయలును తాను గలిగుండి తన
కుళ్లకాదనోయీ వొంటుండి లేందౌగద నోయీ|| 5

భావార్థము: అంటాడు ఒకటి పెట్టి- దానికి మనకు కుడి ప్రక్కన సున్నలు ఎన్ని పెట్టితే-అంత లెక్క అధికమైతున్నది. దానికి ఎడమ ప్రక్కన ఒక్క సున్న పెట్టితే- ఆ ఒకటి వుండి వలికేకి విలు లేకుండ- పూరక వుంటుంది. అది లెక్కలు వేయు లక్షణము.

దీన్ని భాగవతములో శ్రీ కృష్ణపరమాత్ముడు ఆత్మను వర్ణిస్తూ- నీవు ఒక్కట్టయ్యా- ఇక ఈ ఎనిమిది ప్రకృతులు నీ ప్రక్కన సున్నాలై వున్నాయి. ఒక్కటి ప్రక్కన వుంటే-ఏమిలేని శూన్యమైన సున్నకు విలువ వస్తాది-అలానే, ఎనిమిది ప్రకృతులు నీ సన్నిధానములో సున్నలుగా వున్నావి కాబట్టి – కోట్టైల్లయింది అది- ఆ వోంటికి వలవల- బిందువును ఒక్కటి అంటిస్తే-లెక్క వుళ్లక్కి అయ్యితున్నది.

అలా, ఏట్టైల్లతే ఆత్మను ఒక్కటిగా జేసి- ఎనిమిది ప్రకృతులను సున్నాలుగా జేసీ ఆత్మ సన్నిధానములో జేరితే- ఈ ప్రపంచము అయ్యింది- ఆ రకముగా-కాకుండ- కుడి ప్రక్కన సున్న పెట్టితే ఆ ఒక్కటి వుండి- లేనిది అవుతున్నది అని చెప్పి-దీక్షితులవారు

ఈ **"అహం"** అనేటివంటి పదానికి- ఈ ప్రకృతులు కలిసేకొద్ది- భ్రాంతి రూపమైన-సృష్టి అంతా ముందరికి వచ్చి పడుతూవున్నది- అది లేనటువంటియొక్క స్థితి చేయాలంటే- ఇదిగో ముందర సున్న పెట్టాలి. అంటే, ప్రక్కన సున్నకు విలువ వచ్చి- ఈ సున్న ఒకటికి విలువ లేకుండ జేసేటివంటి శక్తి- ఈ సున్నకి వున్నది. ఎడమ ప్రక్కన పెట్టిన సున్న- ఒకటికి విలువ లేకుండ చేస్తాది. కాని, ఒకటికి- కుడిప్రక్కన పెట్టిన సున్నాలన్నిటికీ విలువను ఇస్తాది.

అల **"తంటా దీరును చూడు-దాని వలెనే యెరుక కంటే బయలును"**-ఈ యెరుక- నాకం॥ టే- **"పరిపూర్ణమైనటువంటి తత్వము"** వున్నదే వున్నది అని ఎప్పుడు-కనుతుందో; ఎప్పుడు చూస్తాదో-అప్పుడు తానువుండి లేనిదైతున్నది. ఈ రకముగ అయ్యితే దాని తంటా తెగిపోతున్నది అని అంటాదు. ఇక, దాన్ని, సదృష్టాంతముగా – మల్లా ప్రబోధిస్తాడు.

89.కం॥ యెరుకొక్కటుండెనేనియు యెరుకే ఈ విశ్వరూప మేర్పడ దాల్చున్ యెరుకకొక్కటి లేకుండిన యెరుకైన ప్రపంచమున్న దెవరెరిగేరికనూ లేదనసైన నెవరుండేరికనూ పరిపూర్ణమైనట్టి బయలుండగని వెట్టి గురునీ వాక్యము బట్టి గురుతు బోగోట్టితే యెవరెరిగేరికనూ లేదనసైన నెవరుండెరికనూ॥ 6

భావార్థము: ఇక ఆ పైన ఒకటిలు ఎట్లైతే బిందువులు అంటి- అధికమైందో- ఆ **"ఒకటి యెరుకే"- "ఆ ఒకటి యెరుక".** అందుకు, **"యెరుకొక్కటుండెనేనియు-యెరుకే ఈ విశ్వరూప మేర్పడ దాల్చున్ - యెరుకకొక్కటి లేకుండిన - యెరుకైన ప్రపంచమున్న - దెవరెరిగేరికనూ"**-ఇప్పుడు, నిద్రలో వున్నాము- యెరుక తనను తాను గుర్తెరిగలే ప్రపంచాన్ని గుర్తెరిగేలే. మరి, యెరుక చేసిన ప్రపంచమంతా వున్నది భార్య; బిడ్డలు;ఇల్లు; వాకలి;-అన్ని వున్నావి- కాని, యెరిగేది లేకపోతే- ఎవరును యెరుగుతాదది?

ఆ రకముగా యెరుక వుండంగానే- తనను తాను మరిచినప్పుడు-తాను జేసిన జగత్తును-తాను గుర్తెరిగనప్పుడు - మరి, పరిపూర్ణ దర్శనము జేసి తాను లేనని జ్ఞాన పద్ధతిలో తెలుసుకుంటే- నిజమైన పద్ధతిలో మల్లా వుండేదానికి విలు వున్నది.

అందుకు, యెరుకొక్కటుండెనేనియు- యెరుకే ఈ విశ్వరూప విశ్వరూప మేర్పడ దాల్చున్ - యెరుకొక్కటి లేకుండిన - యెరుకైన ప్రపంచమున్న - దెవరెరిగేరికనూ- లేదనసైన నెవరుండేరికనూ-లేదని చెప్పేదానికి ఎవరు వుండారు? ఎవరు లేరు.

అందుకు, **"పరిపూర్ణమైనట్టు బయలుండగని పెట్టి"**- పరిపూర్ణమైన నిజ తత్వాన్ని కనిపెట్టి- **"గురునీ వాక్యము బట్టి గురుతు బోగోట్టితే"**- ఇక, గురువాక్యము చేత **"మూలము లేని ఈ గుర్తెరిగే శరీరము ఏమి లేదని"**- ఆ గురుతు పోగొట్టితే- ఎవరుంటూరు నాయన- గుర్తెరిగేకి?

ఇలా- యెరుకను ఏ కోనములో కూడ-ఎక్కడ తోచుతాదో-అక్కడంతా దాన్ని విడుపించుకుంటూ వస్తావున్నారు అన్న మాట. ఇక- యెరుకయొక్క స్వభావ లక్షణాన్ని చెప్పుతున్నాడు ఈయన;

90.కం॥ తెలపు మృదుత్వము మధురముగల వస్తువు చక్కెర నుచు గనుగొన్నట్లా తెలివి శరీర జగంబులు గల వస్తువు బిందు వనుచు గను గోనరాదా నేదెల్పితె విని నమ్మరాదా తెలివిచే బయలుండ దెలశి ఈ తెలివిని తెలివి చాతనే పట్టి తీశి పెయ్యర పోని కను గోన రాదా నే దెల్పితె విని నమ్మరాదా॥ 7

భావార్థము: మనము చెక్కర చూస్తాము-అది ఎట్లుంటాది? తెల్లగా, మృదువుగా మరి మధురముగా వుంటుంది; ఈ మూడు పేర్లు వున్న వస్తువు ఒక్కటే కదా! ఈ మూడు కలిగినటువంటిది చెక్కర ఒక్కటె. ఆ రకముగానే యెరుక-జగత్తు-తెలివి అంటే ఎట్లాటిదంటే;

"తెలివి శరీర జగంబులు"-తెలివి వున్నదో; తెలివి నివశించేకి-శరీరముంది; శరీరమును-నివశించేకి జగమున్నది; ఈ మూడు కలిసి- యెరుకనే పదార్థమైయింది. **"తెలివి శరీర జగంబులు గల వస్తువు బిందువనుచు గను గోనరాదా"**-బిందువంటే- ఇక్కడ తెలివి; బిందువంటే-బుద్ధి; బిందువంటే-శ్వాస; అన్నీ కలిసి యెరుకను బిందువు అంటారు.

ఈమూడు రకాలుగా ప్రపంచములో-అంతా కనపడుతూ వున్నా ఈ బిందువే అని తెలుసుకో. **"నే దెల్పితె విని నమ్మరాదా"**-నాయన! ఈ రకముగా- దీనియొక్క గొప్పతనాన్ని; దీనియొక్క నిజార్థాన్ని నేను తెలిపితే- నీవు విని నమ్మరాదా! అందువలన, తెలిసి-బయల్లున్నది తెలిసి- ఈ తెలివిని తెలివి చాతనే పట్టి తీశి పెయ్యా-మల్లా, నీవు మొరుటుగా- నీవు తీసివేస్తే కుదరదు. బాగ విచారించి;

యెర్రిగా–ఈ రకముగా ఇది వున్నది; ఈ రకముగా ఇదిలేదని చెప్పి– లేనిదాన్ని తీశివేయి– అని చెప్పి అంటాడు.

91.కం॥ లేనెరుక బయలు లోపల తానై తనకేరుపడిన తన మూలమునే తానెరుగదలచి నప్పుడు తానే లేకుండు దృష్టాంతము వినుమిచటా కలదోచాదె తనకై తానెచటా తానై తోచిన కల తన మేల్కొ గనబోతె తానే తనకు లేదు తగియున్నది దృష్టాంతము వినుమిచటా కలదోచాదె తనకై తానెచటా॥ 8

భావార్థము: ఇది బ్రహ్మాండమైన దృష్టాంతము; గొప్పదైన విషయము. **"లేనెరుక బయలు లోపల తానై తనకేరుపడి"** బయలు లోపల తనకై తానేర్పడిన– **"తన మూలమునే తానెరుగదలచి నప్పుడు"**– నేను ఎక్కడ పుట్టినాను? నేను ఎక్కడ వున్నానని?

తాను యెరుగ దలచినప్పుడు– తానే తనకు లేదు; వరే నేనే పుట్టలేదే అనేటివంటి విషయము దానికి తెలుస్తాది. **"తగియున్నదీ దృష్టాంతము"**–అంటే, తనమూలమును విచారించేకి పోతే– తాను పుట్టలేదు అని తెలుసుకోనే దృష్టాంతము దీనికి తగియున్నది. ఇక, ఇంకొక ఉపమానము చెప్పుతున్నాడు.

"తానై తోచిన కల – తన మేల్కొగనబోతే – తానే తనకు లేదు". మరి, తోచినటువంటి ఈ కల– నామేల్కొను చూడాలని కల బయలుదేరి పోతే –ఎట్లైతే, తానే తనకు లేకుండా పోతుందో– అదే దృష్టాంతము తగియున్నది ఇక్కడ. అందుకు, నేనై తోచినటువంటి యెరుక– నా పుట్టుకను విచారించేకి పోతే– లేను అనేది ఒకటి; నేనుగా తోచిన కల– మేల్కొను చూడబోతే– నేనే లేకుండా పోతాననేటివంటిది–ఒకటి; ఈ రెండు ఉపమానాలు– ఈ ఒక్క కందార్థములో చెప్పినాడు. ఇక, దానికి–దీనికి వుండేటివంటి లక్షణాన్ని చెప్పుతావున్నాడు– యెరుకకు–పరిపూర్ణానికి

92.కం|| చచ్చుట పుట్టుట మేలుక వచ్చుట గాఢ సుషుప్తి వచ్చుట లీనాల్గచ్చముగ సహజ మెరుకకు పొచ్చము యీ యెరుక నిల్వబోదు మాయప్పా అచలముకిట్లు లేదు గదప్పా మచ్చికతో రెంటి మర్మమూనీ కిప్పుడెచూగ దెల్పితి సెరుగు మెరుక నిల్వబోదు మాయప్పా అచలముకిట్లు లేదు గదప్పా|| 9

భావార్థము: దీనికి ఎట్లుందంటే **"చచ్చుట పుట్టుట"– "మేలుక వచ్చుట - గాఢ సుషుప్తివచ్చుట"**–ఈ చావు పుట్టుకలు ఎట్లాంటివి అంటే– గాఢ సుషుప్తి అనే అవస్థ వచ్చినప్పుడు– చచ్చినట్లు; మేల్కొ వచ్చినప్పుడు–పుట్టినట్లు; ఇది రోజు మనకు చావు పుట్టుకలే–ఇవి.

అట్లనే, చచ్చేది–పుట్టేది–ఒక జొత; మేలుక వచ్చుట– గాఢ సుషుప్తి వచ్చుట– ఒక జొత; ఈ నాలుగు లక్షణాలు–ఈ యెరుకయందే వున్నవి. అంటే, శరీరముతో చచ్చి–పుట్టేది– ఒక జొత; అవస్థల రూపములో–చచ్చి పుట్టేది ఒక జొత; ఈ రెంట్ని చెప్పినాను గదా! **"చచ్చుట పుట్టుట"– "మేలుక వచ్చుట - గాఢ సుషుప్తివచ్చుట";** ఈ నాలుగు అచ్చమగా సహజము –యెరుకకు.

"పొచ్చము ఈ యెరుక నిల్వబోదు మాయప్పా - అచలముకిట్లు లేదు గదప్పా"– చచ్చేది;పుట్టేది; మేల్కొవచ్చుట; గాఢ సుషుప్తి వచ్చేది; అచలానికి లేదు గదప్పా!

కాబట్టి, **"మచ్చికతో రెంటి మర్మమూనీ కిప్పుడెచ్చాగ దెల్పితి"**– మచ్చికతో అంటే– నీ మీద వున్నటివంటి ప్రేమచేత; నీ మీద వుండే విశ్వాసము చేత; విటిని హెచ్చుగా; గొప్పగా చెప్పినాను.

"సెరుగు మెరుక నిల్వబోదు మాయప్పా - అచలముకిట్లు లేదు గదప్పా! అని చెప్పి" –దానియొక్క సంగతిని–దగ్గరిగా చావు పుట్టుకలంటే– ఇలానేనని అర్థము. చావు పుట్టుకలనేటివంటి–

నీ పుట్టుక నీకు తెలియులే; నీవు చచ్చేది నీకు తెలియదు. కాని, వేరే వాళ్లను చూచి తెలుసుకో వచ్చు మరి, గాఢ నిద్ర వచ్చేది; మేల్కొ వచ్చేది– మనందరికి తెలుసు కదా! నిన్ను నీవు గుర్తెరుగుకుండ పోవడము; మల్లి, నీవు జగత్తునంతా తీసుకోని వచ్చి చూడుము.

కాబట్టి, ఇది సాపేక్షముగా– ఒక్క ఉపమానముగా పెట్టుకుని– అయ్యా! మేల్కొ వచ్చుట–గాడ సుషుప్తి వచ్చు ఎట్లనో–చావు పుట్టుకలు వచ్చేదట్లే– ఈ నాలుగు కూడ యెరుకయందే తోచుతున్నది. కాబట్టి,దీనియొక్క యదార్థమును మచ్చికతో తెలిపినాను– ఇది యెరుగు– యెరుక నిల్వబోదు మాయప్ప అంటాడు

93.కం|| యెరుకను కలలో పురుషుని కెరుకే ఈ విశ్వమగుచు యేర్పడు కలగా యెరుక బయలుగని తా లెందెరిగిన నెరుకకది మేల్కొ

ఇది నమ్మ లెస్సా యెరుకతో పొందు వదులాదె పిస్సా యెరుకా నె కల నీకు ఎప్పుడు దోచితె యెరుకా లేందను మేల్కొ నెరుగు మప్పుడే చాలు ఇది నమ్మ లెస్సా యెరుకతో పొందు పొందు వదులాదె పిస్సా|| 10

భావార్థము: ఎక్కడ; ఏ సందున కూడ– యెరుకను నిల్వకుండ– చక్కగా ప్రతి కందార్థములోను– యెరుకను విడిపించే మార్గమే చెప్పుతా వస్తున్నాడు.**"యెరుకను కలలో పురుషుని – కెరుకే ఈ విశ్వమగుచు యేర్పడు కలగా"**– ఇప్పుడు యెరుక చూచేటివంటి పురుషుడు ఎవరు?

"నేను" మరి, ఈ యెరుకకు– ఈ జగత్తును ఎవరు చేసి పెట్టుతున్నారు? **"నేనే"** చేసి పెట్టుతున్నాను; నా సన్నిధానములోనే జరుగుతావుంది. అందుకు, **"యెరుకను కలలో పురుషుని – కెరుకే ఈ విశ్వమగుచు యేర్పడు కలగా".**

"యెరుక బయలుగని"- ఈ యెరుకే బయలు జూచి- **"తా లేందెరిగిన- సెరుకకది మేల్క"**- బయలును చూచి- నేను లేనని ఎప్పుడైతే తెలుసుకుంటాదో-అప్పుడే, అది **"యెరుకకు మేల్క"-"యిది నమ్మ లెస్సా"**-బాగ నమ్ము ఇది. **"యెరుకతో పొందు వదులాదె పిస్సా"**- యెరుకతో పొందు చేయవద్దు నాయన! వదులుకో దాన్ని.

ఎందుకంటే-ఎంతైనా అది నిలబడేది కాదు కాబట్టి- పొయ్యే దాని మీద భ్రాంతి పెట్టి- బాధ పడే దానికంటే- పొయ్యేది పోతుంది అని నమ్మితే- భ్రాంతి రహితమైతున్నది. మొదలు అది- యెరుకను కలలోకి ఎప్పుడు తోచితే- యెరుక సత్యమని భ్రమ-ఎప్పుడైన నీ మనస్సులోకి వస్తే -గురువాక్యమును మరిచిన సమయములో- నీకు భ్రాంతి తోస్తే-వెంటనే గురువాక్యమును తీసుకోవాలి.

"యెరుకా లేందను మేల్క - సెరుగుమప్పుడే చాలు"- ఇది లేదనే మేల్కను నీవు ఖచ్చితముగా ఈ విధముగాపొందని చెప్పి అంటాడు. ఇక చక్కనైనటువంటి ఇంకొక్క ఉపమానము చెప్పుతున్నాడు.

94.కం|| చిత్తరువు రంగు గోడల సెత్తెరగున దెలశినావో నీవిప్పుడు నీ చిత్తమున జగము సెరుకను వుత్త బయల నట్ల దెలియు మూహ తోడుతనూ తెలిసి విడువుమూహా జగములనూ అత్తెరగు న జేస్తే ఆవలి మాటాను యిత్తెరగని తెలియు సేవరుండేరటుమీద నూహ తోడుతనూ తెలిసి విడువుమూహా జగములనూ|| 11

భావార్థము: "చిత్తరువు రంగు గోడల"- ఒక్కగోడ మీద రంగుచేత- ఒక్క చిత్రాన్ని వ్రాసినారు. కాని, రంగనేటివంటిది- యెరుక- చిత్రమనేటివంటిది జగము-కాని, అది ఎక్కడ వ్రాయ గలిగినాము- ఒక్క గోడమీద వ్రాసినాము-అట్లే, చిత్తరువు; రంగు; గోడల- ఎత్తెరుగున తెలిసినావో- నీవు ఎలా తెలిసినావో- నీవు ఇప్పుడు- నీ

చిత్తములో జగము; యెరుక; బయలు; అలా తెలియుము;
బయలనేటివంటిది గోడలాగ ఎక్కడ జూసిన వున్నదని-
యెరుకనేటివంటిది- జగత్తనేటివంటి రచనను చేసిందని; దీనికి
ఎక్కడ చూసిన- ఆ గోడే వున్నదని చెప్పి ఎలా తెలుసుకొని వున్నావు.

ఎప్పుడైతే, ఈ రకముగా-తెలుసు కుంటామో- **"వుత్త బయలనట్లు దెలియుమూహ తోడుతనూ - తెలిసి విడువుమూహా జగములనూ"**-ఇక, తెలిసిన తర్వాత, ఈ వూహను, ఈ వూహతో రచించబడిన జగత్తును-విడువు **"అత్తెరగున జేస్తే ఆవలి మాట-యిత్తెరగని తెలియ నేవరుండే రటుమీద"** ఆ రకముగా నేను చెప్పినట్లు జేస్తే- ఎవరుండరిక అనే పద్ధతిలో యెరుకను వదలిస్తాడు ఈయన.

95.కం॥ పరిపూర్ణములో లేనిదే యెరుకొక్కటి దోచితనను
యెరిగిన మృషగా యెరుకే విడుచున దెట్లన కరములు తమ పనులు
తామెగడుపూ నట్లగనూ యిదిగాకుంటే కలదింక్కోటి వినూ మరి
కానిదామాట మంచీదీ మాటాని పరిపరి విధమూల పలుకే పలు
కుల పని గడుపూ నట్లుగనూ యిదిగాకుంటే కలదింక్కోటి వినూ ॥12

భావార్థము: ఇక, **"పరిపూర్ణములో లేనిదే- యెరుకొక్కటి దోచి యెరిగిన మృషగా"**-నేను అపద్ధమని- తనను తాను ఎప్పుడు యెరుగుతుందో-అప్పుడు యెరుకే విడుచు- అది ఎట్లా? మనము చేతులతో పని చేయాలని సంకల్పించకున్న- గిల్లు కోవడము; గీరుకోవడము-ఆ పని-ఈ పని ఎలా చేస్తాది

ఆ రకముగా తనకు లక్ష్యము లేకనే- అమ్మవారుకు- దున్నపోతునో- మేకపోతునో నరికి-దాని మూతి మీద రెండు నీళ్లు చల్లితే-అది నోరు తెరిస్తే-నాకు వరమిచ్చిందని అనుకుంటాడు వీడు- ఆ వరమిచ్చిందంటే నిజముగా దానికీ వరమిచ్చే గుణముందా! అని వీని పిచ్చి- వీడు అనవల్సిందేగాని- నాకి వరమిచ్చిందని- వానికి

ఎలా లేదో–ఆ రకముగానే– తనకు ఇచ్ఛ లేకనే –తాను జేసే పనులు– తల నరికి వేస్తే– మొండము కొంత దూరము నడిసినట్లు– యెరుక పోయిన తర్వత–ఇవి జేస్తావున్నాడంటే– ఈ రకముగా వుంటుందినాయన! అని చెప్పి అంటాడు.

అందుకు పరిపూర్ణములో లేనిదే ఒక్కటి తోచి–తనను మృషగా యెరుగుతుందో– అప్పుడు ఇది పోతున్నది–అంత వరకు ఇది పోదు. అది ఎట్లాంటే– ఇదిగో, తమ పనులు గడిపినట్లు ఇది మాట్లాడాలా– ఇది మాట్లాడ కూడదు–ఇది ఔను; ఇది కాదనుకుండ–ఊరికేనన– అలా ఆ పలుకులు ఇష్టా– ఇష్టములు లేకనే– ఎట్లు పలుకుతాదో– అలా! ఆ రకముగా వుంటుంది. అని చెప్పి అంటాడు.

96.కం॥ తలయెత్తిచూడ జాలునే అల చీకటి యెదుట నిల్చి యబ్జాప్తుకళన్ కలవచ్చి మేల్కయందున గల చేష్టలు మ్రోలనిచ్చి గనుగొనగలదా అట్లనే యెరుక కనుగొనగలదా యిలలో సద్గురుబోధ సెరిగిన నరునిచేష్టలు గంటె నుళ్ళక్కి సద్గురు బోధౌటా గనుగొన వలదా అట్లనే యెరుక కనుగొన గలదా॥ 13

భావార్థము: అలా– **"తలయెత్తి జూడ జాలునే – అల చికటి యెదుట నిల్చి యబ్జాప్తుకళన్ "**– సూర్యునియొక్క తేజస్సును చీకటి యెదుట నిల్చి–ఎప్పుడైన చూడగలుగుతాదా! చూడ లేదు కదా!

"కలవచ్చి మేల్కయెందున గల చేష్టలు మ్రోలనిచ్చి– గనుగొనగలదా"– కలలో వచ్చిఆది– మంచిగా బంధు బాంధవులంతా– మేల్కుంటే, వారు ఈ బైట వున్నటివంటి ప్రపంచాన్ని చుసేకీ నిలబడతారా! కల మేల్కోతానే– కల లేచి పోతున్నది– కాని; మళ్ళి, జాగ్రత్తలో వుండేటివి– అది చూచేకి–అది నిలబడేకి అవుతుందా!– అట్లనే కనుగొనగలదా! అట్లనే, యిలలో ఎవరైతే– ఈ

సద్గురు బోధను నెరిగినారో-అటువంటి నరుల చేష్టలు చూస్తే- ఈ రకముగా వుంటుంది.

ఆ గురు బోధానే తేజస్సును చూసేదానికి- ఈ **"అహం"-** పదార్థమనే చీకటి- నిలబడకుండ పోతుంది అనే విషయాన్ని తెలియజేస్తున్నాడు. ఇక:

97.కం|| అంటదు కలమేల్కను మేల్కంటదు కలనెన్నటికిని కడు నిశ్చయమీ రెంటి క్రియ గుర్తు బయలులరెంటిని రెండంటకుండు రెండ్రెంటిలోనూ కలయెరుకాలీ రెండూ మిధ్యేనూ దంటాగ మేల్క బయలుంటూ వెప్పటికెరగి గెంటూమ పై రెంటరెంటీ కలయెరుకాల రెండ్రెంటిలోనూ కలయెరుకాలీ రెండూ మిధ్యేనూ|| 14

భావార్థము: ఇక, **"అంటదు కలమేల్కను మేల్కంటదు కలనెన్నటికిని కడు నిశ్చయము"-** మేల్కను కల చూడలేదు- కలను మేల్క చూడలేదు. ఇవి మనకు ప్రత్యక్ష ప్రమాణము-**"కడు నిశ్చయము- ఈ రెంటి క్రియ గుర్తు బయలుల రెంటిని రెండంటకుండు"-**గుర్తు అని గుర్తెరిగే యెరుకను; బయలు- ఇవి రెండు కూడ- దీన్ని దాన్ని యెరుగదు; దాన్ని దీన్ని యెరుగదు. ఎప్పుడైనా యెరుగాలంటే- ఇది లేకుండా పోవాల అన్నప్పుడే- యెరుగాలి.

"జంటాగ మేల్క బయలుంటూ వెప్పటికెరగి"- మేల్క- బయలనే-ఎప్పటికి వుంటావి అని యెరిగి- కల యెరుక ఇవి ఎప్పటికీ లేని వని ఇవి రెండు వదలాలి. **"జంటాగ మేల్క బయలుంటూ వెప్పటికెరగి"**-మేల్క-బయలనే ఈ జంటా ఎప్పటికీ-వుంటావి అని గుర్తెరిగి; ఆ తర్వాత **"గెంటూమ పై రెంటరెంటీ - కలయెరుకాల - రెండ్రెంటిలోనూ కలయెరుకాలి - రెండూ మిధ్యేనూ"** అని చెప్పి తెలియజేస్తారు. ఇక

98.కం॥ యెరుగదు సుషుప్తిని జాగ్రత నిరవంద సుషుప్తి రెంటి నెరుగును మేల్కొట్లరయుగ బయలెరుకల రెంట్నెరుగదు బయలు యెరుక రెంటి నెరుగుచునుండూ గురుముఖమూన నెరిగి

యీా రెండూ తిరమూగ యెరుకాను తీశిపేశితె జాలు పరులూ

నేననియేటి పలుకే లేకుండు నిట్లెరుగూచు నుండూ గురుముఖమూన

నెరిగి ఈ రెండూ॥ 15

భావార్థము: అంటే, **"యెరుగదు సుషుప్తిని జాగ్రత"**- అంటే, సుషుప్తి వున్న చోట జాగ్రత వుండదు.; జాగ్రత వున్న చోట సుషుప్తి వుండదు- ఇవి రెండు భిన్న ధ్రువాలు. **"నిరవంద సుషుప్తి"**- ఆ రకముగానే జాగ్రతను సుషుప్తి యెరుగదు. **"రెంటి నెరుగును మేల్కొ"**- అంటే, జ్ఞానమనేటివంటి యెరుక- ఇది నిద్ర- ఇది మేల్కొ అని చెప్పి- ఇవి రెంటిని యెరుగుతున్నది- ఈ రెంట్ని యెరుగేటివంటిది యెరుక. అలా, **"బయులెరుకల రెంట్ని బయలెరుగదు"**-అంటే అవి రెంట్ని యెరుగదు. **"యెరుక రెంటి నెరుగుచునుండూ"**- ఇది బయలు; ఇది నేను; ఇది యెరుక అని చెప్పి యెరుగుచునుండు**ను.**

"గురుముఖమూన నెరిగి ఈ రెండూ"- గురుముఖముగా ఇవి రెంటియొక్క నిష్కర్ష ఈ విధముగాతెలిసి- **"తిరమూగ యెరుకాను తీశిపేశితె జాలు"**-శాశ్వతముగా యెరుకను నీ భావములోనుండి- తీశిపేశితే చాలు **"పరులూ నేననియేటి పలుకే లేకుండు"**- ఆ తర్వాత వారు వీరు అని వారు పరులని- నేను నేనను చెప్పి- పలుకే లేకుండ వుంటుంది-అని చెప్పి అంటాడు. ఇక:

99.కం॥ సంకల్పము లేనిదే నిస్సంకల్పములోన దోచుచను దోచుచనున్ సంకల్పమె తప్పున నిస్సంకల్పము సెరిగేసేనిచను తాలేననుచూ నిస్సంకల్పమును నిల్పేదనుచూ సంకల్పించుటకింక సంకల్పమేదినిస్సంకల్పమందిట్లు సంకల్ప మెరిగితె చనుతా లేననుచూ నిస్సంకల్పమును నిల్పేదనుచూ॥ 16

భావార్థము: "సంకల్పము లేనిదే"-ఎక్కడ నిస్సంకల్పము. ఆ **"నిస్సంకల్పములోన దోచుచను దోచుచనున్"**-వస్తాది పోతున్నది; తనకు తానే వస్తాది- తనకు తానే లేకపోతావూంటాది; **"సంకల్పము తప్పున"**-ఎప్పుడైన సంకల్పము నా వునికి నేను తెలుసుకోని- మరి, నేను ముక్తుడు కావాలనే-" **కోరికే ఎప్పుడుపుట్టుతుందో- "నిస్సంకల్పమును జూచి నేనీ"**- ఆ పరిపూర్ణ దర్శనము-చేసేనని; ఇక అది నిల్వదు.

"నిస్సంకల్పము సెరిగేసేనిచను తాలేననుచూ"- ఇక, నేను

లేనని అది-లేకపోతున్నది. **"నిస్సంకల్పమును నిల్పెదనుచూ"**- ఇక, సంకల్పము లేని తత్త్వమే నిలబడుతుంది అని చెప్పి అది తనను తాను గుర్తెరిగి పోతుంది.

"సంకల్పించుటకింక - సంకల్పమేది - నిస్సంకల్పమందిట్లు సంకల్ప మెరిగితే"- నిస్సంకల్పమైన పరిపూర్ణమందున; తనకు తానుగా తోచినటువంటి ఈ సంకల్పము- తన నిజ స్థితిని ఈ రకముగా తెలిస్తే- ఇక నిస్సంకల్పమే నిలుచును. నేను లేను అని; తాను లేను అని; తాను లేకుండ పోతున్నది. కాబట్టి, అట్లని చెప్పి-తనంతటట తానే పోతాది లే- అనుకొంటావేమో-అది అలా ఎప్పటికీ పోదు- అది గురు సూచన ద్వారానే పోవాల. అని, మళ్ళీ దీన్ని బలపరుస్తూ వున్నాడు.

100.కం॥ యెరుక తనకు దా విడిపో దెరుకను విడిపించలేరు యవ్వరుధాత్రీన్ గురుడొకడు దప్ప గురునకు పరిచర్యయొనర్చి బోధ పద్ధాతివినన్ తిరిగిరాని పద్ధాతిగనినన్ పరిపూర్ణ మెరుక యేర్పరుచ నెరుకలేక హరిని స్వప్నము గన్న కరిమగ్గినట్లొయీ పద్ధాతివినన్ తిరిగిరాని పద్ధాతిగనినన్॥ 17

భావార్థము: యెరుక తనకు – తా విడిపోదు నాయన! అలా విడునది దాని స్వరూపమే భ్రాంతి కాబట్టి; దానికి యదార్థ బోధ తెలిస్తే- వదులుతున్నది కాని, లేకపోతే వదలదు.

"దెరుకను విడిపించలేరు యవ్వరుధాత్రీన్"– హాలాహలమును మ్రింగినటువంటి శివునికి కూడ- యెరుకను విడిపించేకి కాలేదన్నమాట; సముద్రమును ఆపోషణబట్టినటువంటి- అగస్త్య మాహాఋషికి కూడ- ఈ యెరుకను జయించేకి సాధ్యము కాలేదన్నాడు; కార్చిచ్చుని కబళించిన కృష్ణ పరమాత్మకు కూడ- ఈ యెరుకను జయించేదానికి సాధ్యము కాలేదయ్యా! గురుకృప లేకపోతే- ఎంతటివాళ్ళకైన కూడ ఇది సాధ్యము కాదు; ఆ రకముగానే, గురుకృప కలిగినవారికి మాత్రమే, ఇది సులభముగా వుంటున్నది–ఎట్లాంటే- చెప్పుతున్నాడు.

"యెరుక తనకు దా విడిపో దెరుకను విడిపించలెరుయవ్వరు ధాత్రీన్ గురుడొకడు దప్ప"- నీవు చేయవలల్సిన పని ఏమి? – **"గురునకు పరిచర్యయొనర్చి బోధ పద్ధాతివినన్ తిరిగిరాని పద్ధాతిగనినన్"**- బోధ పద్ధతి వినాలి; తిరిగి రానిపద్ధతిలో- స్థిమితుడై వుండాలి–నిలకడ కలిగి వుండాలి. ఇలా, వుంటే, ఎలా వుంటాదంటే- **"హరినీ స్వప్నము గన్న"–** సింహామును ఏనుగ స్వప్నములో జూస్తే-

ఇక, తనకు తానే- మ్రగ్గి పోతుందంట బైట ప్రక్కన–ఎన్ని సార్లు చూసిన చావదు గాని; అది ఆ లక్షణము. ఏనుగ- కలలో వచ్చి- దాని పంజాతో–దాని కుంభస్థళాన్ని పగలు కొట్టినట్లుగా–అది

సింహము చేతులో-చచ్చిపోయినట్లుగా, ఎప్పుడు కలగంటాడో-అప్పుడు తాను ఆహారమునంతా కూడ, తినడము మానవేసి-ఇక, నేను లేను కదా! నా శత్రువు-నన్ను తినవేసినాడు కదా! అనేటివంటియొక్క పద్ధతిలో -అది నిరసించి చెడిపోతాడో-అట్లనే ఈ యదార్థము తెలియజేసి- ఈ పరిపూర్ణమైన తత్వమే వున్నది;

నీవు పుట్టనే లేదు- నీవు లేదని- గురుడు చెప్పిన మాటను-పదే పదే నెమరు(మననము) చేయడమువల్ల- తనకు-దానికి ఆ రకముగా- **"హరినీ స్వప్నము గన్నా కరిమృగ్గినట్లొ"**- ఏనుగ స్వప్నములో సింహాన్ని చూస్తే- ఎలా లేకుండ పోతుందో- ఆ రకముగానే గురువాక్యము చేత-లేక పోతాడు.

ఈ విధముగాపోవాల్సినదే గాని; యెరుక తనకు తాను-పోదు

అంటాడు. ఇక, యెరుక పోయే విషయము తెలిసినాక - వున్న వస్తువును నిరూపణ చేయాలి కదా! దానికి చెప్పుతున్నాడు ఈయన:

101.కం|| అపరోక్షమౌనె మనుజులకు పరోక్షంబైన బయలు గురుకృˇఎలెకన్ అపరోక్షమౌన మనుజులకు పరోక్షంబైన బయలు గురుకృప గలుగా కీలిదెలెని యెరుకతా తొలుగా విపరీతమౌ బుద్ధి విడచి నీవెప్పుడు ఉపచారములు జేయుచుండూము గురునీకి గురుకృప గలుగా కీలిదెలేని యెరుకతా తొలుగా|| 18

భావార్థము:"అపరోక్షమౌనె మనుజులకు"- దేవుడు అంటే, ఏక్కడో వున్నాడని-అణురూపములో వున్నాడని; రకరకాలుగా సాధనలు జేసి; తపస్సు జేసి; సత్యలోకములోవుండే దేవున్ని ప్రత్యక్షము చేసుకోవాలని; వైకుంటములో వుండే దేవున్ని ప్రత్యక్షము చేసుకోవాలని; కైలాసములోవుండే దేవున్ని ప్రత్యక్షము చేసుకోవాలాని,; వేల సంవత్సరాలు శరీరము పుట్టలు పెరిగిన-చేసినారని; వాళ్ళు అప్పుడు వచ్చి కనపడిరని చెప్పి- మనకు చెప్పుతారు.

అంటే, వీళ్ళు ఎక్కడ వున్నారు? ఎక్కడనుండి వస్తారు? — అంటే, మన శరీరము లోపలనే —ఎక్కడెక్కడ ఈ దేవుడు వుండాడో- దాన్ని మనకు వేదము చెప్పింది. ఆ శాస్త్రమును అనుసరించి వుపాసన చేసేవానికి అది సిద్ధించింది-ఆ దేవతలతో నీవేదో పొందాలని జెప్పి- భావించడము-అది భావ్యము కాదు అని పెద్దలు చెప్పుతువున్నారు

అందువల్ల, బయలను విషయములో చూస్తే, ఎక్కడోవున్నది అని చెప్పి-అంతు చిక్కక-కొండ గుహలలో కొందరు దాగివుండారు; దానియొక్క విలువ తెలియలేక- ఆకులు అలములు తిని అడవులలో కొందరు వుండారు; దిగంబరులై కొందరు వుండారు. కాని, ఇది దైవము- ఇది కాదు అనేటివంటి నిష్కర్ష తెలియక; సందేహము తెగక- నానా రకాలైనటువంటి పద్ధతులో వుండారు.

కాబట్టి, అటువంటిదంతా కూడ కాదు. **"అపరోక్షమౌనె మనుజులకు"–** ప్రత్యక్షముగా పరిపూర్ణము ఎలా తెలియబడతున్నది- గురుకృప లేక? **"అపరోక్షమౌనె మనుజులకు పరోక్షంబైన బయలు గురుకృప గలుగా"–** మనకు తెలియకుండ వున్నటువంటిది; **"వద్దనే వున్నది-గుద్దుకున్న తెలియదని"–** ఎక్కడ చూచిన వున్నటివంటి వస్తువును-సాధనలు చేస్తే- కనపడతావని-కొందరు సాధనల మీద భ్రాంతి వదల లేక- సాధనలు చేస్తూనే కూర్చుండారు.

అందువలన, ఈ యదార్థము తెలియక పోతే-ఈ విధముగాతిప్పలు పెట్టుతున్నది. కాబట్టి, ఇదిగో, ఈ రకముగా చెప్పుతున్నాను- నాయన! నీకు తెలియనటువంటిది-గురుకృప కలిగితే తెలుస్తాది.

"అపరోక్షమౌనె మనుజులకు పరోక్షంబైన బయలు గురుకృప గలుగా"-గురుకృప కలుగుతానే-నీకు ఎక్కడ చూచిన- అదే వుంటాదయ్యా! ఎక్కడ చూచిన అదే- నీకు లోపల; బైట; క్రింద-మీద;అదే వుంటుంది- అది ఎప్పటికీ వుంటుంది-దానికి మృత్యువు లేదు; జన్మము లేదు; మరి, మృత్యు-జన్మములుతో

కూడుకొన్నటివంటి దాన్ని- నీవు నమ్ముకొని వుండావు-అని వద్దలు చెప్పితే- విని; దాన్ని పరోక్షముపేరు- చేస్తే, ప్రత్యక్షము కావాల.

"కీలిదె లేని యెరుకతా తొలుగా"- గురుకృప కలిగితే అపరోక్షమౌతున్నది. అపరోక్షమైన బయలును ఎప్పుడైతే అనుసంధానము చేసి- విడు దానియొక్క గొప్ప తనాన్ని-అర్థము చేసుకుంటాడో- అప్పుడే తాను లేను అనేటివంటి పద్ధతి తెలుస్తాది. కీలు ఇదే- లేని యెరుక-తా తొలుగా-కాబట్టి, నీకు శాస్త్రాలు; పురాణాలు చదివి- విపరీత ప్రశ్నలు వేసుకుంటూ-విపరీత అర్థాలు చేయువద్దు నాయన! **"విపరీతమౌ బుద్ధి విడచి; "నీ పెప్పుడు ఉపచారములు జేయుచుండూము గురునీకి"**-ఆ రకముగా జేస్తే- నీకు ఈ పరోక్షమైనటువంటిది-ప్రత్యక్షమౌతున్నది-బంధము తొలగిపోతాదని చెప్పి అంటాడు.

ఇక, వున్న యదార్థము ఇలావుంటే- జీవేశ్వర-జగత్తులు అనేదాన్నే అందరూ ఆధారపడి- జీవుడు-జగత్తు-ఈ రకముగా వున్నది- మనము ఈ జీవున్ని పరమార్థములో కలపాలని-రకరకాలుగా అంటూ వస్తారు. అలా జీవేశ్వరులయొక్క పద్ధతిని కూడ ఈయన నిరశించుతా వుండాడు;

102.కం॥ నేనెవ్వడనను జీవుడు నేన్ నేననును శివుడు యీ రెండనకన్ తానుండు నచలమి విటిని నేనెరిగరిగినను పైది నేనెట్లనీనీ నేననకున్న తానెట్లనీనీ నేనన్నుందాంట్లోనే నీనా ప్రసంగాము తానన్నాదాంట్లోనె తలపోయ వలెనినట్లు నేనెట్ల నీనీ నేననకున్న తానెట్ల నీనీ॥ 19

భావార్థము: ఇక **"నేనెవ్వడని జీవుడు"-"జీవుడు"** అంటే తనను తాను మరచినవాడు- మరచి- విషయాలయొక్క సుఖాన్ని అనుభవించాలని-పరితాపము జెందేవాడు జీవుడు-అందుకు, జీవునికి కోరికలు మెండు; ఆశాపాశాలు ఎక్కువ; భ్రాంతులు ఎక్కువ; శరీరము పోతాదని వినకుండ- భ్రమలు చెందుతాడు;

కాబట్టి- ఇది జీవుని లక్షణము- అంటే, **"నేను నేనను శివుడు"-**

ఇక ఈశ్వరుని లక్షణాలు ఏమి? మొత్తమంతా- ఈ సృష్టికంతా ఆధారముగా వుండేటివంటివాడు నేనే అంటాడు. **"నేను నేనను శివుడు యీ రెండనక తాను వున్నది అచలము".** నేను ఎప్పుడుననుగాని; నేనే నేనేనని చెప్పిగాని; నేను తెలియనివాడు జీవుడనుగాని; నేను అన్నిటినీ తెలిసినవాడు- ఈశ్వరునుగాని; ఇవి రెండు అనుకుండ తాను వున్నది అచలము.

"వీటిని నేను యెరిగి అరిగినను"- ఈ ఒక్క లక్షణాలిని నేను యెరిగి లేకుండ పోయినాక, **"తానెట్లనేని"** -అది నేను అనదు- నీవనదు. నేననకుంటె తాను ఏమీ అనదు. సర్వమూ నేనే అనాలి. అందుకే, **"సెనన్నందాంట్లో దెనీనా ప్రసంగాము"**-ఈ బోధ; ఈ సంసారము; ఈ ప్రపంచము; ఈ జనన-మరణాలు; ఇవన్నీ కూడ- **"నేన్నదాంట్లోనే"** మరి, తాననే దాన్ని- ఈ రకముగా- తలపోస్తే- ఈ **"సేననే"** భ్రమ ఎలా తొలగి పోతున్నది-అందుకు, **"తానన్నాదాంట్లోనె తలపోయు వలెనినట్లు"**-అని అంటావున్నాడు. ఇక, ఇది శరీరము లోపలవుండి, అనేక రకాల పురాణాలు; శాస్త్రాలు వ్రాసుకొని-వున్నటివంటి తత్వాన్ని చెప్పుతున్నాడు.

103.కం|| తొర్రలు తొమ్మిదిగలమెన్మర్రకి యొక రెంటిలోన మర్రలు నాల్గుండెర్రది తెల్లది నల్లది కర్రది దానగ్రమందు గల దొక్క తూటూ అది యెరుకానే పులుగుండెచోటూ కుర్రా గురుబోధానె గొడ్డాలి చే బూని మర్రీ పులుగల రెంట్నీ మలచి కొట్టర పోనీ కలదొక్క తూటూ అది యెరుకానె పులుగుండే చోటూ|| 20

భావార్థము: ఇది దాని పూర్తి చిరునామ. యెరుక ఎక్కడవున్నది అంటే-చూడు నాయన! తొర్రలు తొమ్మిదిగలిగిన-ఈ

మేను అనే మర్రి చెట్టువున్నది. ఈ మేను అనే- మర్రి చెట్టుకు- ఈ తొమ్మిది తొర్రలు వున్నవి. అందులో, ఒక రెండు తొర్రల లోపల- అక్కడ ఎర్రది; తెల్లది;నల్లది;కర్రది; అనేటివంటి రంగులు వున్నావి; దాని అగ్రమందున- ఒకే తూటువున్నది; అదే సుషుమ్న నాడి; అదే బ్రహ్మనాళము; అదే జగత్ సృష్టి; అదే జగత్ యోని; ఈ ప్రపంచమునంతా పుట్టించే చోట అక్కడే-అక్కడ వున్నది చూడరా ఇది పులుగు.

పులుగు అంటే- **"పక్షి"** ఈ హంస పక్షి అనేటివంటి యొక్క పక్షి- ఈ శరీరము లోపల అది ఈ విధముగానిగూఢముగా దాగి వున్నది. ఇక్కడ, కుర్రా! **"గురుబోధానె గొడ్డలి చే బూని - మర్రి పులుగల రెంట్ని మలచి కొట్టర పోనీ"**- నీవు **"పులుగు సత్యము-మర్రి మాను అసత్యము అబద్ధము"** అంటావుండావేమో అది వద్దుర-దీని సంగతి విచారించి; దాని సంగతి విచారించి; గురుమంత్రము అనేటివంటి గొడ్డలి చేత దీన్ని బాగ కొట్టివేయుము.

అలా చేస్తానే నీకు భ్రమలు తొలుగు తావి గాని; లేకపోతే- లేదు అని చెప్పి- అంటాడు అది దానియొక్క అద్రుస్సు. ఇక్కడనే, సర్వము వర్ణించినావి- ఉపనిషత్తులు వేదాలంత కూడ – నీ స్వరూపమే స్వామి అని- విష్ణుసహస్ర నామాలు; లలిత సహస్ర నామాలు; అనేకమైనటువంటి దేవతలందరిని కూడ,

అందుకు **"స బ్రహ్మ; సద్ శివాః స హరిః సో ఇంద్రః పరమస్మరాట్- ఈ రాజాది రాజాయు పహస్య సాహిని"**- ఇవన్నిటికీ కూడ అది శుద్ధమైనటువంటి స్థానము; యెరుక నివాస స్థళము. దాన్ని కొట్టి మనము కడ తేరాలి.

ఇలా- యెరుకను ప్రతి కందార్థములో ఎన్ని కోణములనుండి-దాన్ని విచారించాలో-అన్ని కోణములనుండి విచారిస్తా వున్నాడు.

కాబట్టి- ఇది జీవుని లక్షణము- అంటే, **"నేను నేనను శివుడు"-**

ఇక ఈశ్వరుని లక్షణాలు ఏమి? మొత్తమంతా- ఈ సృష్టికంతా ఆధారముగా వుండేటివంటివాడు నేనే అంటాడు. **"నేను నేనను శివుడు యీ రెండనక తాను వున్నది అచలము".** నేను ఎప్పుడుననుగాని; నేనే నేనేనని చెప్పిగాని; నేను తెలియనివాడు జీవుడనుగాని; నేను అన్నిటినీ తెలిసినవాడు- ఈశ్వరునుగాని; ఇవి రెండు అనుకుండ తాను వున్నది అచలము.

"వీటిని నేను యెరిగి అరిగినను"- ఈ ఒక్క లక్షణాలిని నేను యెరిగి లేకుండ పోయినాక, **"తానెట్లనేని"** -అది నేను అనదు- నీవనదు. నేననకుంటె తాను ఏమీ అనదు. సర్వమూ నేనే అనాలి. అందుకే, **"సెనన్నందాంట్లో దెనీనా ప్రసంగాము"**-ఈ బోధ; ఈ సంసారము; ఈ ప్రపంచము; ఈ జనన-మరణాలు; ఇవన్నీ కూడ- **"నేన్నదాంట్లోనే"** మరి, తాననే దాన్ని- ఈ రకముగా- తలపోస్తే- ఈ **"నేననే"** భ్రమ ఎలా తొలగి పోతున్నది-అందుకు, **"తానన్నాదాంట్లోనె తలపోయు వలెనినట్లు"**-అని అంటూవున్నాడు. ఇక, ఇది శరీరము లోపలవుండి, అనేక రకాల పురాణాలు; శాస్త్రాలు వ్రాసుకొని-వున్నటివంటి తత్వాన్ని చెప్పుతున్నాడు.

103.కం|| తొర్రలు తొమ్మిదిగలమెన్మర్రకి యొక రెంటిలోన మర్రలు నాల్గుండెర్రది తెల్లది నల్లది కర్రది దానగ్రమందు గల దొక్క తూటూ అది యెరుకానే వులుగుండెచోటూ కుర్రా గురుబోధానె గొడ్డాలి చే బూని మర్రీ వులుగల రెంట్నె మలచి కొట్టర పోనీ కలదొక్క తూటూ అది యెరుకానె వులుగుండే చోటూ|| 20

భావార్థము: ఇది దాని పూర్తి చిరునామ. యెరుక ఎక్కడవున్నది అంటే-చూడు నాయన! తొర్రలు తొమ్మిదిగలిగిన-ఈ

మేను అనే మర్రి చెట్టువున్నది. ఈ మేను అనే- మర్రి చెట్టుకు- ఈ తొమ్మిది తొర్రలు వున్నవి. అందులో, ఒక రెండు తొర్రల లోపల- అక్కడ ఎర్రది; తెల్లది;నల్లది;కర్రది; అనేటివంటి రంగులు వున్నావి; దాని అగ్రమందున- ఒకే తూటువున్నది; అదే సుషమ్న నాడి; అదే బ్రహ్మనాళము; అదే జగత్ సృష్టి; అదే జగత్ యోని; ఈ ప్రపంచమునంతా పుట్టించే చోట అక్కడే-అక్కడ వున్నది చూడరా ఇది పులుగు.

పులుగు అంటే- **"పక్షి"** ఈ హంస పక్షి అనేటివంటి యొక్క పక్షి- ఈ శరీరము లోపల అది ఈ విధముగానిగూఢముగా దాగి వున్నది. ఇక్కడ, కుర్రా! **"గురుబోధానె గొడ్డాలి చే బూని - మర్రి పులుగల రెంట్ని మలచి కొట్టర పోనీ"**- నీవు **"పులుగు సత్యము-మర్రి మాను అసత్యము అబద్ధము"** అంటావుండావేమో అది వద్దుర-దీని సంగతి విచారించి; దాని సంగతి విచారించి; గురుమంత్రము అనేటివంటి గొడ్డలి చేత దీన్ని బాగ కొట్టివేయుము.

అలా చేస్తానే నీకు భ్రమలు తొలుగు తావి గాని; లేకపోతే- లేదు అని చెప్పి- అంటాడు అది దానియొక్క అద్రుస్స. ఇక్కడనే, సర్వము వర్ణించినావి- ఉపనిషత్తులు వేదాలంత కూడ – నీ స్వరూపమే స్వామి అని- విష్ణుసహస్ర నామాలు; లలిత సహస్ర నామాలు; అనేకమైనటువంటి దేవతలందరిని కూడ,

అందుకు **"స బ్రహ్మ; సద్ శివాః స హరిః సో ఇంద్రః పరమస్మరాట్- ఈ రాజాది రాజాయు పహస్య సాహిని"**- ఇవన్నిటికీ కూడ అది శుద్ధమైనటువంటి స్థానము; యెరుక నివాస స్థళము. దాన్ని కొట్టి మనము కడ తేరాలి.

ఇలా- యెరుకను ప్రతి కందార్థములో ఎన్ని కోణములనుండి-దాన్ని విచారించాలో-అన్ని కోణములనుండి విచారిస్తా వున్నాడు.

104.కం॥ తనువుతో వచ్చిన యెరుకే తనువును తనువనుచు తనను తానని యెరుగున్ తనువును బాసిన మీదట తన నా దేహమును రెంట్ని తానెరుగదపుడూ అదిగనుక తా లేసే లేదెపుడూ అనుమాన రహితా మిందచలామున్నదికంటే తనమాట తలపోయ తనకే సిగ్గయి తనను తానెరుగదపుడూ అది గనకా తా లేసే లేదెపుడూ॥ 21

భావార్థము: నాయన! ఒక మాట చెప్పుతాను విను **"తనువుతో వచ్చిన యెరుకే"**–తనువును తనువు అంటుంది; తనను తానంటాది. తనువులో కాకోకుంటే గన–దానికి బాగ వుండినేమో–పాపము–అలా వుండే దానికి చోటు లేక తనువును పట్టుకుని వస్తాది.

మరి తనువును– తనువు అంటుంది; నేనును– నేను అంటుంది; తానని యెరుగన్. మరి, **"తనువును బాసిన మీదట"**– తనను యెరుగదు దేహాన్ని యెరుగదు. **"తన నా దేహమును రెంట్ని – తానెరుగదపుడూ – అది గనుక విచారిస్తే తాను లేసే లేదెపుడూ"**. మరి ఇక ఏమీ లేకపోతే– ఎలా స్వామి!

అంటే, **"అనుమాన రహితా మింద చలామున్నదికంటే"**– ఏ అనుమానము లేనటువంటియొక్క– ఈ పరిపూర్ణమైనటువంటి– ఈ పరబయలు వున్నది. అలా– తెలుసుకుంటే– నేను బ్రహ్మమని; నేను ఆత్మనని; నేను సత్యమని; **"తన మాట తలపోయ"** – తనకే సిగ్గైతున్నది అప్పుడు. అన్నీ అపద్ధాలిని అల్లుకొని కూర్చోండానని–చెప్పి– **"తానెరుగదపుడు"**– ఆ యదార్థము తెలిస్తే– **"తనమాట తలపోసేకి– తనకే సిగ్గై తనను తానెరుగదపుడు–అది గనుక తాలేసే లేదపుడు"** ఇలా– ఈ రకముగా యెరుకను విడిపించి:

105.కం|| ఉప్పెనచే జెడు తరవు వొక్కప్పుడు విత్తనము పుచ్చు నా రెంటికి ఈ తిప్పలు దప్పవు ధరయే తిప్పలు తా నెరుగ దిట్లు తెలుసు గదోయీ తను పెరుకా బయలునట్లెరుగోయీ గొప్పైన గురు బోధ చొప్పూనసెరిగి పై తిప్పాలుగలవాట్ని తప్పా దీశితె చాలు తెలుసుగదోయీ తనుపెరుకా బయలులనట్లెరుగోయీ || 22

భావార్థము: **"ఉప్పెనచే జెడు తరవు"**- ఉప్పన గాలి(బిరుగాలి) వచ్చినప్పుడుఒక సారి చెట్లు కూలిపోతావి. వాతావరణము మారిపోయినప్పుడు-చెట్టును పుట్టించే విత్తనము- పుచ్చిపోతున్నది. అంటే, చెట్టు పోయేకి కారణముంది; విత్తు పాడై పోయేకి కారణముంది. ఇవి రెంటికి ఆ తిప్పలు వున్నావి.- భూమికి ఏ తిప్పలు లేవు. ఇలా తెలుసుకొన్నావు కదా!

అట్లనే **"తను పెరుకా బయలునట్లెరుగోయీ"**- తనువు చచ్చి పోతది; ఒక సారి యెరుక లేకుండ పోతున్నది- వాతవరణము చెడిపోతే- విత్తనము పుచ్చి పోతే- విత్తనము ఎలా పోతాదో అలా!

కాబట్టి, ఆ విత్తు చెట్టులు-వున్నా-పోయిన; భూమి ఎట్టైతే, యెరుగదో-ఆ రకముగానే నీవు నీ తనువు-పోయిన -వున్నా కూడ ఈ పరిపూర్ణమైన బయలు అట్లే వుంటుందిరా! దాన్ని గుర్తురుగు- గొప్పైన గురుబోధ-చొప్పూన సెరిగి- **"ఈ తిప్పాలుగల వాట్ని తప్పా దీసితే చాలు"**- ఇవి రెండు తిప్పలు-అంటే, ఉప్పనచే తరువు చెడి- వాతావారణముతో- విత్తనము పుచ్చేది- ఈ రెండు తిప్పలు గలిగినటువంటి దాంట్లును తప్ప తీయి- ఇక, వాటిని - నీ మనస్సులోనుంటి తీసి వేయి అని చెప్పి యెరుకను విడిపించే లక్షణాన్ని చెప్పినారు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్త్వే యెరుక మోక్షన్నామ షష్టోధ్యాయ :"

సమాప్తి

"ఇక, పరిపూర్ణ బోధ ఎలా సంగముగా తీసుకొని రావాలనో- అలా ఇంతవరకూ తెచ్చినారు గురుశిష్య అన్యోన్య దర్శనమైతానే-అచల లక్షణము; యెరుక లక్షణము; యెరుకోత్పత్తి లక్షణము; యెరుకను విడిపించుట; మరి వున్న యదార్థ బోధ ఈ విధముగావుండంగ- ఇక మతాలవారు; మిగిత సాధకలు; ఈ మోక్షమును గురించి; పరమార్థాన్ని గురించి; వారు పడే పాట్లను కూడ-ఈయన మతాల లక్షణములో చెప్పుతున్నాడు.

ఎందుకంటే, తన శిష్యునికి-సర్వభ్రాంతి రహితాన్ని కలిగించాలి. కాబట్టి, ఆ మాటల్ని గురించి శిష్యునికి చెప్పి- నాయన! ఆ మతాలు ఇంతవరకు వున్నది- అది సత్యమైనటువంటిది కాదు- దాన్ని ఎప్పుడూ నీవు నమ్మ వద్దు అని చెప్పుతాడు. మరి, మతాల లక్షణము చెప్పినప్పుడు- పరిపూర్ణ బోధ యదార్థ విచారణే కాని; ఒక మతము; ఒక కట్టు; ఒక బట్టు; ఒక అచారము దీనికి లేదు.

నీవు ఏ ఆచారములో వున్న; ఏ కట్టు కట్టుకొన్న; ఏ బొట్టు పెట్టుకున్న; ఇది మిమ్మల్ని ఏమి అనదు. నిన్ను నేను పొడుచేస్తానన్నను ఏమి అనడు; కాల్చేస్తానని అన్నను ఏమి అనదు.

ఇది తెలుసుకో దగినది తెలుసుకోవాలి అని చెప్పేదే- పరిపూర్ణ బోధగాని; మత లక్షణాలు మత కట్టుబాటులు ఏమి దీనికి వుండవు. కాబట్టి, నాయన! నీవు ఒక మతమని కట్టుకు చిక్కవద్దు- నీవు స్వేచ్ఛగా- పరమార్థాన్ని విచారించుమని చెప్పి- చెప్పేటివంటి యొక్క బోధ ఇది. ఇక, మతాలయొక్క లక్షణాన్ని చెప్పుతూ వుండారు."

మతాల లక్షణం- 29

106.కం|| మతముల వారలు తమ సమ్మతమైనటువంటి శాస్త్ర మర్యాదలచే మితమేరు పరచుకొని బహు గతులను కలపింతూ రట్టి గతినీకేమిటికీ చపలత జెందె స్థితి నీకేమిటికి ప్రతిలేని యీ బట్ట బయలుండ జూచి సంతతములే సెరుకలేదని నమ్ము మిక వారి గతి నీకేమిటికీ చపలత జెందె స్థితికేమిటికీ|| 1

భావార్థము: ఇక, మతములు ఎన్ని ఒకటి, రెండు అనేవి కాదు. అనాడు ద్వైతాద్వైత; విశిష్టాద్వైత; శాక్తేయ; గాణపత్య; సౌర; కటిచక; కాపాలికాది మతములు; ఆ రకముగానే, ఎన్నో రకాలుగా శైవమతము; శాక్తేయ మతము; గాణపత్య మతము;సౌర మతము; ఎన్నో కొన్ని అంతరించి పోయినావి; కాపాలికాది మతములు అనేవిప్పుడు- కాల గర్భములో కలిసిపోయినావి;

కొత్తమతాలు పుట్టుకుని వస్తున్నావి- ఇవన్నీ కూడ- ఒక మతమనే వున్నది వున్నట్లు-విచారించి- యదార్థము తెలుసుకొనేది కాదురా! కాబట్టి, వాళ్లకు సమ్మతమైనటువంటి శాస్త్రాలు, ఆచారాలు వ్రాసుకుని వున్నారు; ఆ పద్ధతులును అనుసరిస్తా పోతున్నారు.

కాని, నీవు ఏ దానికి- నీవు అయ్యో వారు బాగ స్నానాలు జేస్తావుండారు; బొట్లు పెట్టుకుంటున్నారు; పట్టెలు పెట్టుకుంటున్నారు; గుడులకు తిరుగుతున్నారు; అర్ధ రాత్రిలో నదులలో స్నానము చేస్తున్నారు- అని నీవేమి బాధ పడువద్దు అవి మనకు నీవు తెలుసుకోనే పరమార్థానికి- పైన వుండే ఆచారాలాకు సత్యము కాదు అంటాడు. అందుకు ఆయన:

తన్ను తాను యెరుగని మాయలేరా । సర్వమును ఢంబమని నిజము కనుగొనెపేరా । తన్ను తాను యెరుగని మాయలేరా ॥

మెదుక తినక యా మానియున్నా । నురివి మేకల చందంబు ఆకలు తిన్నా । క్షితి కందమూలములు తిన్నా । తాను మిథము గల ఫల క్షీరములు పుచ్చుకున్నా । తన్ను తాను యెరుగని మాయలేరా ॥

కొండ బిలముల దూరియున్నా । ఘోర దండకారణ్యమైన తపస్వి అయ్యివున్నా । మిందు జడలును దాల్చుకున్నా । తాను సేటి దండ-కమండాల దారియై యున్నా । తన్ను తాను యెరు గని మాయలేరా ॥

తలను బోడిగా చేసుకున్నా । కాయ వలుపులు కౌపీన కంబుల్లు పేశికున్నా । యిలలో దిగంబర అయ్యియున్నా । బూది నలది లింగములు రుద్రాక్షులు దాల్చుకున్నా । తన్ను తాను యెరుగని మాయలేరా ॥

పట్టే తిరుమను పెట్టుకున్నా । పట్టు పుట్టములు । తుళసి సరములు కట్టుకున్నా । దట్టి కృష్ణాజీన ములు వున్నా । తాను ఇష్టా బట్టి భూ శయను పవ శించు చున్నా । తన్ను తాను యెరుగని మాయలేరా ॥

క్షితి-నిరంబూల పైన కూర్చొన్నా । రాను సతతము గగన సంచారి అయ్యివున్నా । అతియాచదములు సల్పు చున్నా । సతి-సుతలనేడ బాసి సాన్యాసినన్నా । తన్ను తాను యెరుగని మాయలేరా ॥

వర-శేషాచల గురునిగన్నా । ధాత్రి నరసింహకృష్ణావాక్య సరళిని విన్నా । మరి యే మాయలు నిల్వవన్నా । ఇక పరమాత్మ గన లేని భ్రమలెందుకన్నా ॥

తన్ను తాను యెరుగని మాయలేరా ॥ సర్వమును ఢంబమని నిజము కనుగొనెపేరా ।

ఈ రకముగా మతములవారు ఎన్నో భాహ్యాచారాలు చేసుకుంటూ- ఆత్మ తత్వాన్ని దర్శించ కుండ- ఈ ఆచారలచే తనే- గ్రూపులుగా ఏర్పరుచుకోని; పీఠాలను ఏర్పర్చుకోని; అనేక మందితో చందాలు విప్పించుకుని-సుఖ జీవనము చేస్తున్నారే గాని; వాడు మోక్షము పొందడము లేదు; వాని దగ్గర వచ్చినవానికి మోక్షము లేదు. వీడు బద్ధ సంసారి; వాన్ని కూడ బద్ధ సంసారిగా మారుస్తాడు.

కాబట్టి, నాయన! మతములవారు- వాళ్లకుసమ్మతమైనటువంటి శాస్త్రాలను కల్పించుకొని- ఆచారాలు ఏర్పరిచికొని వున్నారు. అలా గతి నీకు వద్దురా! చపలత చెందే స్థితి నీకు వస్తే; చపలత చెంద వద్దు నీకు **"ప్రతిలేని - ఈ బట్ట బయలుండ జూచి"**-దీనికి సమానమైన దైవముగాని; దీనికంటే మించిన శాశ్వతమైన ఇంకొక్కటి వస్తువు లేదు.

కాబట్టి, ఇక, ఈ ప్రతి లేనటువంటి పరిపూర్ణాన్ని దర్శించి; ఈ పిచ్చి మానుకో నాయన ! ఈ మతములయొక్క జోలికి పోవద్దు అంటారు. అందుకు, వున్నది, వున్నట్లు చెప్పి- అన్ని భ్రాంతులను వదలించి- నిర్మలంగ చేసేవాడే గురువుగాని; భ్రమలు దోచేవాడు కాదు. అట్లనే:

107.కం॥ ద్వైతాద్వైత విశిష్టులు సైతురు విని సైసరె పుడు సైసక పిదపన్ సైతురు క్రమమున పేరన నా తతమతి జీవ శివుల నవి వినబోకూ నే బోధించి నది విడబోకూ పూతామౌ బయలును పొడ

జూచి గురునిచే ద్వైతాద్వైత విశిష్టద్వైతామూలను మాను మవి వినబోకూ నే బోధించి నది విడబోకూ॥ 2

భావార్థము: ఇక ఈయన-ద్వైతా; అద్వైత; విశిష్టాద్వైత మతములు మూడు ప్రసిద్ధి పొందిన మతాలు- మన దేశములో- ఇక, ద్వైతమన్నది- ఇది అందరికీ వున్నది. దీన్ని మద్వాచార్యులు స్థాపించినారు. ద్వైత మతాన్ని; వారుకు ఈశ్వరుడు జగత్తు; జీవుడు ముగ్గురు వుండారు.

పరమేశ్వరుడు మన బోగాలు కోరకే- 14 లోకాలు నిర్మించినాడు అని; మనము చేసే- పాప పుణ్యా కర్మలే- మనకు ఫలితాలు ఇస్తావుంటావి గాని; ఇందులో ఏ జీవుడు కూడా ముక్తి పొందేకి విలు లేదు. ముక్తి పొందుకూడ- సృష్టి చేసిన పరమాత్మ అనుమతి లేనిది ఎవడు ముక్తుడైతాడు?

కాబట్టి బ్రహ్మ ప్రళయము వచ్చేవరకు- ఈ సృష్ఠిలో జీవుడు పుట్టుతా - చచ్చుతా వుండవల్సిందే. సమస్త లోకాలున్నావి- అక్కడికి పోతాము; వస్తాము- జీవుడు సత్యము; ఈ ప్రపంచము సత్యము; ఈ ప్రపంచాన్ని; జీవున్ని పోషిస్తావుండే దేవుడు సత్యమని చెప్పి- ఈ మూడు రకాలుగా వాదించేవారు ద్వైత మతస్తులు.

ఇక, అద్వైత మతమనేది-అంతా ఒక పరమాత్మలోనే జరుగుతా వున్నావి కదా! సృష్ఠి;స్థితి; లయాలు; అందువలన- బ్రహ్మ, విష్ణు, ఈశ్వరులు- ముగ్గురు కూడ- ఇ సృష్ఠికి సంబంధించిన వారే- ఇందులో బేధము పెట్టుకోరాడు- అంతా ఒక్కటేనన్లై చెప్పేటివంటిది- అద్వైత మతము. ఆ ఒక వస్తువు నేనేనని, నేనే బ్రహ్మామునునని; నేనే సృష్ఠికి

మూల కారణ వస్తువును అని; శంకరుడు చెప్పితే దాన్ని రామాజునులు ప్రతిభటించినారు.

నీవు దేవుడా! నీవు ఆత్మవా! నీవు మరి, నీ తలకు ప్రక్కన- ఇంకొక్క తలను పుట్టిప్వు; నీ చేతికి ప్రక్కన ఇంకొక్క చైయ్యి పుట్టిప్వు; నీవు సహ పంక్తి భోజనము చేయి; ఇవన్ని అనుభవములో లేనటువంటివి ఏమిటికి చెప్పినావు; వుండేది ఒక్కటే- నిజమైన అద్వైతము.అదే విశిష్ఠము.

అదే విష్ణువు- ఒక్కడే దేవుడు-ఆయన్ని ఆరాధించి ఆయనయొక్క కృపకు పాత్రులమై జీవించేదేగాని; నేను బ్రహ్మ మనేది కాదు అని- అద్వైతానికి-ద్వైతానికి మధ్యలో-విశిష్ఠము శ్రేష్ఠమైన అద్వైతము మాది; ఒకే దేవున్ని నమ్ముతాము; ఒక్కడే విష్ణువు అని చెప్పి- ఈ రకముగా ఈయన స్థాపించినాడు.

కాని, వీళ్ల దాంట్లో-**"జీవుడు-శివుడు"** ఎప్పుడూ వుంటారు. జీవుడు-శివుడు-శంకరాచార్యుల అద్వైతములో వున్నా ఈ జీవున్ని- ఈశ్వరునిలో ఐక్యపరిచే మార్గము చెప్పి- అద్వైతమన్నాడు ఆయన- ఇక- జీవులకు ఇద్దరు కూడ- కొంచము అటు-ఇటు ద్వైతము-విశిష్టాద్వైతము;

జీవులకు కావల్సినటువంటి సౌకర్యాలు దేవుడే చేస్తావున్నాడు- మనము దేవున్ని ప్రశ్నించ కూడదు. దేవున్ని ఏమీ అడగ కూడదు. ఆయన, సృష్ఠిలో పుట్టిన మనము- మనకు ఏమి కావలనో- ఆయనకు తెలియనట్లు చేయగూడదు- మనకు ఏమి కావలెనో-అవన్నీ ఆయన తెలిసేవున్నాడు; మన ప్రాప్తములో వుండేటివి- ఆయన ధన-దాన్య సంపదలను అడగడముకాని చేయరాదు. అని చెప్పి- సర్వార్పణ భావనగా-కరన్యాసము చేసి- మా భారమంతా మీదే స్వామి! అని చెప్పి-విష్ణువు మీద వేచి జీవించేటివంటి మతాలు.

అంటే,ఇవన్నీ కూడ ఇంచు మించు అడవి మార్గాలేకాని; నేనెవ్వుడును సంపూర్ణముగా తెలియలే: **"దేవుడు"** అంటే ఏమో

సంపూర్ణముగా తెలియలే. ఈ విధముగాఊహించినట్టువే దేవతలుగా భావించినటువంటి లక్షణాలును వీళ్ళు చేసుకొన్నారయ్యా.

కాబట్టి, ఇలాంటివి దగ్గరికి నీవు పోవద్దు. అని శిష్యునికి శాసన బద్ధముగా– యదార్థమును తెలియ జేసినారు. ఇక వీళ్ళు వున్నంగ –సాధకులు వున్నారు. వీళ్ళు మతాలు కాదు సాధకులుకు యోగ మార్గాలు.

108.కం॥ కొందరు దశవిధ నాదములందున నభ పంచకంబు నందున చక్రాలందున లక్ష్య ధ్యానంబందున హంసందుబుద్ధి నాటింతురోయీ యోగములందు నటియింతు రోయీ అంది సిద్ధులచాతనానందింతురు కోదరందారు మనసీ బోధందే నీ వుంచూమూ నాటింతురోయీ యోగుములందు నటియింతు రోయీ॥3

భావార్థము: కొందరు దశవిధ నాదాలు చూడాలని ఎప్పుడూ– చెవులులో వేళ్ళు పెట్టుకొని– బైట శబ్దాలు వినకుండ– నాదాలు వింటూ వుండారు; కొందరు **"నభ పంచకంబు నందున"**– ఆకాశ పంచకము వున్నదని; దహరకాశాములో; నిర్వయాకాశాములో; సూర్యాకాశాములో; భూతాకాశాములో ఈ ఆకాశముల్లో దృష్టి పెట్టి– శూన్యాని చూసుకుంటూ కూర్చొనివున్నవారు కొందరు వుండారు; కొందరు షట్చక్ర సంచారిణిగా– ఈ చక్రాలులో తిరుగేటివంటి హంసే– ఈ జగత్తుకు; జీవునికి ఆధారము అని చెప్పి– ఆ **"హంసందు"**– బుద్ధి పెట్టుకోని –**"సోహం"** భాము చేత–వున్నారు; ఇంకా కొందరు ఒక లక్ష్యాన్ని– నిర్దేశించి కొని– భ్రూమధ్యములోను మనస్సు పెట్టుకొని– లక్ష్యము అక్కడ పెట్టుకొని–ధ్యానించి వుండారు;

ఈ రకముగా యోగములందు నటిస్తారప్పా– ఎందుకయ్యా– ఇవి చేస్తావుండారు అంటే– **"అంది సిద్ధులచాతనానందింతరు కొందరు"** –కొందరికి శాపానుగ్రహము వచ్చిందని; కొందరు అన్నట్లు–

జరుగుతుంది అని; కొందరు ఆశీర్వదిస్తే- జరుగుతుంది అని; కొందరు అనుకున్నది నెరవేరుతుంది అని; ఈ రకముగా -సిద్ధుల చేతనానందిస్తారు.

ఇలాంటివి అన్నీ కూడ, నీకు యదార్థములో నిలవకుండా చేసే-చపల గుణాలే కాని; సత్యము కాదు- **"కాబట్టి నీవు అందరిని మనసి"** విళ్లందరనూ వడాసి పెట్టి- ఈ బోధందే వుండప్పా! అని చెప్పి- ఈ యోగ భ్రాంతులలో వుండేది వాళ్లందరనూ కూడ తగ్గిస్తాడు.

నిజముగా సిద్ధులు ఎవరూ లేరు- ఎవరికీ కాలే—అవుతుంది అని ఆశ పెట్టుకొని వుండారు. ఇది మనకు జానపద చిత్రాలు వస్తావుండే చూడండి.అప్పుడు విఠలాచారివి-తొండవికులు మాట్లాడేది; మొసళ్లు మాట్లాడేది; కుక్కలు మాట్లాడేది; ఏనగులు మాట్లాడేది చెప్పి వాడు సిద్ధులు-మంత్రాలు చేసినట్లా అది కలిగినట్లుగా-అవన్నీ ఊహా జనితమే కాని, బైట కలిగేటివి కాదు.

వాడు ఊహిస్తాడు-ఇట్లే అయ్యుంటే బాగవుండును; వాన్నీ ఇట్లే నరికింటే-బాగవుండును, వాన్ని ఈ విధముగాచేసివుంటే బాగవుండును; అని ఊహిస్తాడె ఆ ఊహకు వాడు కార్యరూపము ఇస్తాడు వాడు; కాని, వాస్తవములో అవన్ని ఎప్పటికీ కూడ వుండవు. కనుక- నాయన! **"అందరూ మనసి బోధందే నీవుండుము"** -అటువంటి జోలికి నీవు పోవద్దు అని చెప్పుతాడు.

109.కం॥ కొందరు ముద్రులు గనవెలె నందురు మరికొందరధిక మందురు ద్రష్టన్ కొందరు భజనే లెస్సాని యందురివియన్ని యెరుకే నని తెలసుకోనుమీ నీకివి ఏల పనిలేదు వినుమీ ముందూగ పరిపూర్ణమున్నాది గని గుర్తు నెందుండ కుండ దాన్నెగరా గొట్టితె జాలు నని తెల్సుకోనుమీ నీకివి యాల పని లేదు వినుమీ॥ 4

భావార్థము: కాబట్టి, ఈ రకముగా-కొందరు ముద్రలు గనవలెనని-ఖేచరి; భూచరి;శాంభవి;షణ్ముఖి; ఈ ముద్రలును చూస్తారు. ఈ ముద్రలు అనేటివంటివి ఏమీ అంటే- ఇవన్నీ **"అక్షివిద్య"**- కంటి లోపల చూపించేటివి. ఈ కంటి లోపల విద్యలుకు చాలమంది లోబడతారని- మొట్టమొదుట ఏ గురువులు కాని; కన్నులువత్తి- ముద్రులును చూపించుతారు.

ఖేచరియంటే-పై బాగన్ని చూడడము; భూచరి-అంటే క్రింద చూపుతో ధ్యానము చేయడము; మధ్యమ అంటె- పైన-క్రింద కాకుండ- ముక్కు కొనమీద చూపు పెట్టి చూడడము; శాంభవి-అనేటివంటి దన్ని-చూడంగ చూడంగ; పక్షులు-గిక్షులు-ఏమైతే అడ్డమైతా- వస్తావున్నా- అవన్నీ ఏమీ కానరాకున్న - అయ్యిపోతావి.

అంటే, గ్రుడ్డులు జడమైయ్యి పొతావి. ఇక-**"షణ్ముఖి"** ఆంటే గుద-గుహ్యములను- కాలుమిడిమితో మూసి; ఈ ఒక్క అంగుష్టములు, తర్జనులు మధ్యము చేత- ఈ నోరు; ముక్కు; చెవులు మూసి; ఆ లోపల వున్నటివంటి- ఆ చిత్కళలును దర్శిస్తే- పుణ్యము అని-పంచముద్రలలో-షణ్ముకి చాల గొప్పదని కొందరు; శాంభావి గొప్పదాని- ఈ రకముగా - ముద్రలు చూచే వారు వుండారు.

అందువల్ల, మరి **"కొందరధిక మందురు ద్రష్టన్"** - ఇక నాయన! అవన్నీ కనపడేటివి; అవి వచ్చి పోయేటివి-చూచేవాడు నిజముగా వుంటాడు. కాబట్టి, ద్రష్టే నిజము-వచ్చి పోయే గుణములు సత్యములు కాదాని; కొందరు ఆ ముద్రులుకంటే- దాన్ని **"చూచేటివంటి చూచినటువంటి ఆత్మమే"** గొప్పదని కొందరు అంటారు.

"కొందరు భజనే లెస్సా అంటారు". మనకు ఎప్పుడూ ఆనందముగా వుంటుంది-భజన చేసుకుంటూ వుంటే-చాలు అని; చాల మంది వుండారు- మాకి ఇవి ప్రొద్దుటూరులో అప్పుడప్పుడు ఎదుర్రైతుంటారు. కొంచము ఎక్కువసేపు ఉపన్యాసము చేస్తే-ఎత్తి పారేస్తారు అక్కడ- మేము భజనే చేయాలంటారు- ఆ రకముగా వుంటారు అన్న మాట.

ఇవన్నీ యెరుకేర! ఇవన్నీ నీ చేష్టలే; నీ సంకల్పాలే: కాబట్టి, **"యెరుకేనని తెలసుకోనుమీనీకివి యాల పనిలేదు వినుమీ"**– అందుకు, **"ముందూగ పరిపూరణమున్నాది గని గుర్తు సెందుండ కుండ దాన్నెగరా గొట్టితె జాలు"**– ముందుగా వున్నటివంటి పరిపూర్ణ తత్వాన్ని దర్శించి; గుర్తును పోగొట్టుకో నాయన! అని చెప్పి అంటాడు. ఇక:

110.కం॥ దేవుణ్ణి నిన్ను యెరుగవు నిప్పటికికెట్టి వారో సేదెల్పెద నీకే పెర్రి బోధలెందుకు కావున దేవుణ్ణి యిదుగో కనుగొనవోయీ నామరూప కర్మాలేవోయీ నీవా దేవునిలోన నిను లెస్స పెదకి నన్నావాలి ముచ్చాట నడుగోయి తెల్పెద కనుగొన వోయీ నామ రూప కర్మలేవోయీ॥ 5

భావార్థము: మరి, సాధన సంపత్తి గలిగి–ఈయన దేవుడు– ఆయన దేవుడు ఈశ్వరుడు దేవుడు; బ్రహ్మాదేవుడు అనుకుంటూ పోయినటువంటి వానికీ కూడ ఈ మహానుభావుడు–నీకు **"దేవుణ్ణి నిన్ను యెరుగవు ఇప్పటికే"** – అంటే నీ స్వరూపమేమో నీకు తెలియదు, నిజముగా దేవుని స్వరూపమేమో అంటే నీకు తెలియదు;

కాబట్టి ఆ రెండు తెలుపనటువంటి– ఆ పెర్రి బోధలు నీకెందుకు? ఆ రెండు నీకు తెలుసునటువంటి– ఆ పెర్రిబోధలలో ఎందుకు పడిపోతావు? కాబట్టి, ఇదిగో–దేవుణ్ణి కనుగొనవోయి–సూచన చేస్తూన్నాడు.

"నామరూప కర్మాలేవోయీ" – వేదము–ఉపనిషత్తులు దేవున్ని నిర్వచనము ఎలా చేసినావి? నిరాకారుడు, నిత్యుడు, సర్వవ్యాపకుడు, నిర్గుణుడు, నామరూప కర్మలు లేనివాడు; అని– అటివంటి దాన్ని–ఎట్లైతే వేదము వర్ణించిందో–అదిగో ఆ దేవుడు– ఇదిగో–ఈ విధముగావుండాడు చూడి– ఆ నామ రూపములు లేనటువంటి దేవుడు–

ఇదిగో **"దేవునికనుగొన వోయీ నామ రూప-కర్మలేవోయీ" - "నీవా దేవునిలోన నిను లెస్స పెదకినన్నావాలి ముచ్చాట నడుగోయి తెల్పెద"** - ఆ దేవునిలో నీవు ఎవరో బాగ తిరుగు నేననే పదార్థము ఎక్కడవున్నదో ఆవలి నేను వున్నాను అనే భావము వుంటేనన్ను అడుగు చెప్పుతాను- నేను పుట్టలేదు అని సమాధానపడితివా సరిపోతున్నది-అని చెప్పి- ఆ దేవునియొక్క సంగతిని తెలియ జేస్తున్నాడు.

ఈ రకముగా దైవముయొక్క నిర్ణయము అయ్యిన తర్వాత; చూడండి, మనకు ఇన్నీ శాస్త్రాలు; ఈ శాస్త్రాల వారు ఎటువంటివారు అంటే-పైత్య గుణమున్నటివంటి వారు- పావల భాగము; పైసా బాగము వచ్చినటువంటి కవులంతా- వాని క్షేత్ర గుణములోనుండి పుట్టిన-గుణాలాన్ని గ్రంథాలు వ్రాసి; ఈ చదువు వారికి బాగ నెత్తినేచి పులుముతారు.

ఈ అల్ప బుద్ధితో పుట్టినటువంటి ఈ గ్రంథాలాన్నీ చదువి చదువి -విళ్లుకూడ అల్పబుద్ధులే అవుతారు. ఇదిగో దేవుడు-అదిగో దేవుడు అని చెప్పి- ఈనాడు అందరూ దేవున్ని చూసినట్లు వుండారు

కాని,ఒక్కరికి కూడ- అయ్యప్ప స్వామి అనిరి; బాబ అనిరి; ఈ బాబ అనిరి; ఇద్దరు తెచ్చికొని వుండారా! అంతా వీడే అనుకుంటాడు విడే ఆచారాలు పెట్టుకుంటాడు; విడే స్నానాలు చేస్తాడు; వీడే బట్లు పెట్టుకొంటాడు; విడే తిరుగులాడుకొని వస్తాడు.

అంటే, ఈ విధముగాపెర్రి బోధలెందుకురా? **"కావున దేవుణ్ణి ఇదుగో** కనుగొనవోయీ - నామరూప కర్మాలేవోయీ"- నిన్ను ఆ దేవునిలో బాగ పెదుకు **"వున్నది ఒకే దేవుడు"- "నేను లేను అని తెలుసుకుంటే సరిపాయు"-** లేదు నేను ఇంకా వుండాననే-సందేహమువస్తే-అడుగు నేను చెప్పుతాను-అవతల మాట నీకు అని చెప్పుతాడు ఈయన అందుకు.

111.కం॥ మానవుడు చేయ బూనిన దానిని లోతెరిగి చేయదగు
నని మదిలో నేనెరిగి నీకు చెప్పితి పూనుమురుచి బుట్టదేని
పోనీ
నీ మనుసూ రుచి పుట్టితే పూనూ నీ మనసూ నేనేమి యనబోతే
నీ కేమిదోచునో లేని నిష్ఠూరాము లేకుండటే లెస్స పోనీనీ
మనుసూ
రుచి పుట్టితే పూనూ నీ మనసూ॥ 6

భావార్థము: నాయన! దేవుని విషయముగాని; యోగ విషయముగాని;గురుశిష్య న్యాయముగాని; నీవు ఏమీ పని చేయాలి అని- అనుకున్నావో అది బాగ లోతెరిగి చేయాలి- లోతెరిగి చేస్తేనే- అది నీకు తృప్తిని ఇస్తాది- తొందరపడి చేసిన- వెనకల బాధబడేది ఎవుడు? వాడే నీవు కాబట్టి, లోతెరిగి చేయాలి.

అందుకు, నేను ఈ రకముగా తెలిసి నేను నీకు చెప్పుతున్నాను- నీవుకూడ- ఇప్పుడు నేను చెప్పేటివంటి పద్దతిని-రుచి పుట్టితేనే వినులెక పోతే పెళ్ళి పో. **"నేనేమి యనబోతే నీ కేమి దోచునో"** – అది విపరీతా అర్థాలు ప్రతి ఒక్కరికి వుంటాయి. అది కొంచము అంటే దాన్ని పెద్దగాచేస్తారు. ఏమీ బాగవుండావని అడగినాడనుకో; ఏమి నేను బాగవుండ కూడదు అని కోరుకుంటా- అని దానికి విపరీత అర్థము తీసేది

మీరంతా వచ్చినారాప్పా-బాగుంది సంతొషమప్ప అనిన-అనగా రాకుండిన- బాగుండెనని అనుకున్నావేమో నీవు- అని ఒకడు నన్నాడు ఎందుకంటే, వరే మంచి మాటలలో కూడ- ఈ విధముగాఅర్థాలు వుండావా! ఇలాభావాలు వుండావాని- నాకు ఆశ్చర్యమైయ్యింది. అందువల్ల, **"నేనేమి యనబోతే – నీ కేమిదోచునో – లేని నిష్ఠూరాము లేకుండుటే లెస్స"** – అని చెప్పి అంటాడు.

112.కం॥ పంచాశదక్షరముల ప్రపంచము తానుద్భావించే ప్రణవాక్షర మందంచు శృతులెన్నే దాన్నెరుకంచని నీపెరిగియరుగు మచలాము దీనన్ నిల్పకుమెరుక నచాలము లోనన్ చంచాలమతి చాతు చతురాక్షరెక్కూ వంచెంచేద పెందుకు యిది నమ్మ కెరుగూమీ యచలాము దీనన్ నిల్పకు మెరుక నచలాములోనన్॥ 7

భావార్థము: పంచాశదక్షరములు ముందు ప్రణవాక్షరము ఒక్కటి పుట్టింది. పంచాశదక్షరములు–అంటే 50 అని; ఈ అక్షరములు మన భాషకు తెలుగు భాషకు 50 అక్షరాలు వున్నవి; కన్నడ భాషకు కూడా 50 అక్షరాలు, సరి, ఇంగ్లీషు భాషకు 26 అక్షరాలు; ఇక తమళు భాషకు 22 అక్షరాలు; ఈ విధముగాతక్కువ తక్కువ అక్షరాలు; ఎక్కువ ఎక్కువ అక్షరాలు వున్నావి; ఇవన్నీ పుట్టే దానికి కారణము–ప్రణవాక్షరము.

అందుకు పంచాశదక్షరముల – ప్రపంచము తానుద్భావించే ఎట్లాపంచాశదక్షరములు అంటే పృథ్వికి–శబ్ధ; స్పర్శ; రూప, రస. గంధములు– అనేటివంటివి–5 గుణములు; జలమునకు–శబ్ధ, స్పర్శ, రూప అనే 3 గుణాములు; వాయువికి–శబ్ధ స్పర్శ అనే రెండుగుణాములు, ఆకాశమునకు–శబ్ధము అనే 1 ఒక గుణము; అంటే, మొత్తము–15 అక్షరములు వాటి గుణాలు కాబట్టి వున్నావి.

ఇక, 50 అక్షరములు అనేటివంటివి వున్నావి చూడి –50 అక్షరములు అనేటివి ఇవన్నీ కూడ వర్ణములు.అంటే భారత, భాగవత పురాణాది గ్రంథాలు వ్రాయాలంటే శబ్ధము అనేక మెలకవలు తిరుగాలి; అనేక మెలుపులు తిరిగాలి. ఒక మాటకి ఎన్ని అక్షరములో–అనేక మాటలుకు ఎన్నో అక్షరములు వుంటావి.

కాబట్టి, ఇవన్నీ కూడ అక్షరసంపూటిక ఏర్పరచికొన్నప్పుడు, **"పంచాశదక్షరముల ప్రపంచము తానుద్భవించిందని"–** ఈ పంచాశదక్షరములు–ప్రణవాక్షరమందు పుట్టినావి అని అంటున్నారు

కదా! కాబట్టి, ప్రణవాక్షరమందు ఉద్భవించి-దీన్ని నీవు యెరుకను యెరిగి అడుగు ఇది యెరుకరా! ఇదే ప్రణవాక్షరము; ఇదే అన్నీ అక్షరాలు; ఇదే ప్రపంచము.

"యెరుగు యచలాము దీనన్ - నిల్వకు మెరుక నచలాము లోనన్"- దాని-దీనియొక్క తారతమ్యమును గుర్తెరిగి ఈ ఒక్క యెరుకను అచలముతో నిలుపవద్దు వుండే యదార్థము ఈ విధముగావుంటే మళ్ళీ- **"చంచాల మతి చాత చతురాక్షర ఎక్కువని"**- ఆ అక్షర ఎక్కువని; సప్తకోటి మంత్రాలయొక్క భ్రాంతికి పోవద్దు-అని చెప్పి. ఆ ఒక్క ప్రణవాక్షర మీద; ప్రపంచము మీద వున్నటివంటియొక్క భ్రాంతిని తీసి, పరిపూర్ణ తత్వాన్ని ప్రబోధిస్తావున్నాడు ఈయన.

113.కం॥ యెరుక జడజడమీ జగమరయగ పరిపూర్ణమేమి
యనరానిది యా యెరుక జగముల స్థిరములు పరిపూర్ణము
శాశ్వతవుది పాటించి కనరా కావారెండీపాటీవి వినరా గురుముఖ
మున విట్నే నరుడూ గుర్తెరుగూనో తిరిగి పుట్టడు వాడీ ధరపై
మునుపటివలె పాటించి కనరా కావారెండీ పాటీవి వినరా॥ 8

భావార్థము: "యెరుక అజడము; జగము"- జడము; అన్నిటిని గుర్తెరుగుతావుండే యెరుక అజడము-చైతన్యముగా వున్నది; ఈ జగద్రూపముగా వుండేదంతా జడరూపముగా వున్నది. ఇవి రెండు అస్థిరములు అందుకు, యెరుక అస్థిరమే; జగమూ- అస్థిరమే.అందుకే **"యెరుక జడజడమీ జగమరయగ పరిపూర్ణమేమి యనరానిది"**- ఇలా, యెరుకను గాని; జగమును- జడమనిగాని; అజడమనుగాని; అనరానటువంటిది పరిపూర్ణము; **"యా యెరుక జగములో స్థిరములు - పరిపూర్ణము శాశ్వతవుది పాటించి కనరా"**- ఇవి ఈ రకముగా చూడి **"కావారెండీ పాటీవి"**.

"నేను చెప్పినట్లు ఇవి రెండు వున్నవా-లేదా"-పాటివి గనరా **"గురుముఖమన విట్నే నరుడూ గుర్తెరుగును"**-ఈ రకముగా యెరుక- జగములు కానిదని; ఇవి **"గురుముఖమన విట్నే నరుడూ గుర్తెరుగూనో తిరిగి పుట్టడు వాడీ ధరపై"** ఇన్నాళ్లు , నాకు జనన మరణాలు వున్నావి అనే-భ్రమ చేత ఎలా పుట్టుతా చచ్చినారో ఇక వానికి ఆ భ్రమ తీరిందిగాని-పుట్టే అవసరము వుండదు. ఇంకా, అంతే కాకుండ:

114.కం|| కొందరు భూతముల్లైదిటియందున చిత్తంబునుంతు రధికములనుచున్ కొందరు యేమియూ లేదనియందురు గుర్తెరుగుమిన్ని యప శబ్ధములేరా ఇవి నిలువాని వని తెలియవలెరా యెందారెన్నన్నానీ కెందూకు బయలూను ముందూగా గని గుర్తు నందుండ ని వ్వకవి యప శబ్ధములేరా ఇవి నిలువాని వని తెలియవలెరా|| 9

భావార్థము: కొందరు పంచ భూతములని- ఇప్పుడు జైన మతస్తులు వుండారు; వీరందరూ కూడ పంచ భూతాలనే ఆరాధిస్తారు. ఎందుకంటే, ఒక నిఘంటు ఏర్పడతున్నది. మనకు తెలివి తక్కవున్నప్పుడు ఒక తెలివిపరుడు- ఏమి చెప్పుతాడో దాన్నే వింటా పోతారు.

అలానే, మతాలు ఏర్పడినావి. ఒక్క మేధావి ఏర్పరచడము దానికి కావల్సిన- నిబంధనలు, అంగబలము, అర్ధబలము సంపాదించుకోవడము; ఒక్క కట్టుపాటులో \అదుబస్తులో పెట్టుకోవడము అట్లనే, ఈ నాటికీ కూడ- ఆ పంచ-భూతాలు దైవాలని ఆరాందించేటివంటి వారు వుండారు. ఇక, దాంట్లో చిత్తము పెట్టుతారు. అది అధికమని **"కొందరు యేమియూ లేదనియందుకు"**-శూన్య వాదము అంటారు ఇలా, ఈ రకముగా కొందరు శూన్యవాదము చెప్పడము. ఏమి లేదు అని అనడము, ఈ విధముగాఅంటారయ్యా! ఇవన్నీ, అపశబ్దాలు-అంటే, తెలిసి చెప్పినటువంటి శబ్ధాలు కాదు- నిజమైఅనటువంటి భావాలు కాదు ఇవి. అని చెప్పి ఈయన చెప్పుతాడు.

అందుకే, దైవవిషయములో శిష్యుడు ఒక్కడు సందేహపడి- గురువుగారిని అడుగుతా వస్తే- గురువు సమాధానము చెప్పుతావస్తాడు: అడుగుతాడు శిష్యుడు:

గురుశిష్య యెరుక విమర్శ:

శిష్యుడు: పరగ దైవముబ్రహ్మాయిల పాక శాసనడోయిలన్ । పరమ శివుడో- విష్ణువో యది బాగుగా నెరిగింపుమా- గురువరా గురువరా

ఈ దేవతలంతా అంటున్నారు కదా! పరమ శివుడు విష్ణువా; పాక శాసనుడా; బ్రహ్మదేవుడా! ఎవరు స్వామి అన్నాడు; ఈయన అంటున్నడు గురువుగారు.

గురువు:

హరి గణేలుగారు । అజుడాయ అమరనాథులుగారుహో । హరడుగాడే హవగాడిక అల్లగాడు తలంపకా ॥

శిష్యుడా॥ శిష్యుడా॥

నాయన! వీళ్లెవరూ దేవతలు కాదురా! విల్లు-వారు తనువులను తీసుకోని వచ్చి-వచ్చి పోయినా వాళ్లేరా-అన్నాడు

శిష్యుడు: మరి

కనులకును ప్రత్యక్షముగా ఈ జగతి కన్పడు చుండినా హిమ సుధాకర పంచ । భూతములిపెగదాదైవముల్

గురువరా॥ గురువరా॥

ఆ పురాణ దేవతలు కాకుంటే- మనకు స్వామి! కన్నులకు ప్రత్యక్షముగా- సూర్యుడు; చంద్రుడు; పంచ-భూతములు- ఇవైనా దైవములా! అని అడుగుతాడు. గురువుగారు అవి కూడ కాదని చెప్పుతాడు.

గురువు:

ప్రాణులకునాధారముగా నీ పంచ ।భూతములా యను క్షోని పెలుగులు- సూర్య చంద్రులు చూడ నంతయూ దబ్బరే

శిష్యుడా॥ శిష్యుడా॥

ఇది ప్రపంచము వ్యవహారమునకు గాని; దైవము మాత్రము కాదురా! విళ్లంతా దబ్బర్లైయ్యిన వారు; సూర్య-చంద్రుడుగాని; పంచ-భూతాలుగాని- అని గురువుగారు చెప్తుతారు. మళ్లి శిష్యుడు అడుగుతాడు.

శిష్యుడు:

వరుసుగా విరందరనూ దైవములుగాకేయున్ననూ గురుతరంబుగా ప్రజెలు వారల గొల్చనిమిక హేతువో

గురువరా॥ గురువరా॥

మళ్లీ, వీళ్లు దేవతులు కాదంటివిని స్వామి! మరి సౌరమతము కొందరు వుండారు; చంద్రమతము కొందరు వుండారు. జైన మతము కోదరు

వుండారు; పీఠాలు ఏర్పరుచుకొని ; మతగురువులంతే- దాన్నే పూజిస్తావుండారే- దేవతలు కాకపోతే –ఎందుకు పూజిస్తారు స్వామి! అని అంటారు; ఆయన మల్లా చెప్పుతున్నాడు.

గురువు:

ప్రజలు అజ్ఞానందమున సంబంధుల మరనగుటను నిజము తెలియక నిట్టి దబ్బర నియతులన్నుబాయేను

శిష్యుడా॥ శిష్యుడా॥

ఇక, నేను చెప్పినోళ్ళంతా కాకపోయిన–దేవుడు ఎవరు చెప్పు స్వామి అంటాడు;

శిష్యుడు:

వారలందర బద్ధమైఅను పేరే దైవంబు పెవ్వరగా
కొరుమతనది వినగ నాకునుకొరకైయ్యెను చెప్పుమా—
చెప్పుమా
గురువరా॥ గురువరా॥

గురువు:

పట్టుగా న్జుడాది జగములు పుట్టుటకు ముందుండిన
బట్టబయులే బ్రహ్మమింతకు పరములేదికనందునా
శిష్యుడా॥ శిష్యుడా॥

శిష్యుడు:

ధరణిలో నా కట్టి గోప్యము దాపక దయజేయుమా
పరగ శేషాచల గురోత్తమ ప్రమ పురుష పరాత్పరా
గురువరా॥ గురువరా॥

అది చూపియ్యి స్వామి అంటాడు.

గురువు:

పరమ పదమిదే గంచి మాయా భ్రమలు సర్వమూ
బాయుమా స్థిరపరంబుగా కీలకం నరసింహకవి
వర శిష్యుడా॥ శిష్యుడా॥

ఈ రకముగా–దైవము అంటే–ఎవరో అన్వేషణ గురువు దగ్గర జేసి–ఆ గురువు చేసినటువంటి– నిజమైన దైవాన్ని నమ్ముకొని గడిపినవాడే సచ్ఛిష్యుడుగాని– ఈ విధముగా వేసిన రాయిల కెల్ల పోయి దేవుడని నమ్మి– చూసినటివంతా దేవుడని నమ్ముతా పోతే– ఈ ప్రపంచములో మన జీవితలు ఎన్నయినను చాలవు.

115.కం|| కొందరు కర్మమునే బాగందురు మరి కొంద రెక్కువెందురు తనువున్ కొందరు ప్రాణములధికము లందురు నీ కిట్టివట్టి యాశ లేమిటికీ వారితో పొందు జేశేవేమిటికీ యెందారి మాటలసెన్నిన యీ బోధ కిందీ పే కాని పైకెక్కవి గావిట్టి యాశా లేమిటికీ వారితో పొందు జేశేవేమిటికీ|| 10

భావార్థము: కొందరు కర్మమే బాగుందని – కర్మ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినారు. తోతాచారి; సురేశ్వరులు–విరందరూ, ముందు కర్మ సిద్ధాంతములో–వున్నటివంటి వాళ్లే; జగత్తు కర్మతోనే నిర్మింపపడుతావున్నది; కర్మతోనే జీవిస్తావున్నది– కర్మతోనే నశిస్తావున్నది కాబట్టి, కర్మమే దేవుడు– కర్మకు మించిన దేవుడు లేడు అని; వారు బాగ నమ్మినారు.

మరి, **"కొందరెక్కువెందురు తనువున్"**–ఎన్ని వుంటే ఏమిరా? ఈ తనువువుంటే కదా అనుభావించేది– కాబట్టి, ఈప్రపంచములో వుండే అన్నివాట్లకంటే ఈ తనువే గొప్పదని–కొందురు అన్నారు.

వరే వరే తనువు జడముగా–దాన్ని నమ్మితే ఎట్లా? ఈ తనువును నడిపిస్తావుండేది ప్రాణము కాబట్టి, ప్రాణమే గొప్పదని కొందరు అన్నారు– నీకి ఇవన్నీ వట్టి ఆశెలారా_ ఇవన్నీ నిలబడేవి కాదు– ఏది నిలబడదు. ఏది నిలబడదు. **"వారితో పొందు**

జేశవేమిటికి"–వారితో సహవాసము ఏమిటికి పెట్టుకుంటావు? నీ మతి చెడుపోతున్నది.

"యెందారి మాటలనెన్నిన"– ఎందరుఎంత గొప్ప గొప్పగా చెప్పిన– ఈ బోధకు క్రింద ప్రక్కనే వుంటాయి గాని– పైకెక్కేవు గావు. కాబట్టి, గొప్పదైన దాన్ని పట్టుకోవాల కాని; తక్కువ దాన్ని ఎందుకు పట్టుకుంటావురా! అలా ఆశలు వద్దు– వారితో పొందు చేసేది వద్దు అని చెప్పిబోధిస్తాడు ఈయన.

116.కం|| తనుపెరుకలు రెండొక్కటియని యనరాదనుచు కొందరందురు భువిలో తనుపెరుకలలో నొక్కటి గనరాకుంటేను రెండు– గనరా వోయన్నా రెండొక్కాటె వినరా మాయన్నా అనుమాన మిక యాల అందారి మాటలు వినబోకుసే బోధించిన రీతి సెప్పుడు గనరా వోయన్నా రెండొక్కాటె వినరా మాయన్నా|| 11

భావార్థము: ఎప్పుడూ గనరా మాయన్నా! **"తను పెరుకలు ఒక్కటిగాదంటారు"**– మరి, నీవు అనుభవించేది– తనువుతో కలిసి యెరుక అనుభవిస్తా వున్నదా! ఊరికే స్వంతము అనుభవిస్తాదా! జడమైన శరీరానికే అనుభావము లేదు– తెలివికే అన్నీ అనుభవాలు వుంటావి– కాని, ఈ అనుభావాల కొరకె, ఈ తెలివి– ఈ శారీరాన్ని చేసుకోని వచ్చింది– కాబట్టి, రెండూ ఒక్కటే– ఈ విధముగా పెర్రి మాటలుకు పోతే– నీకు మళ్లి బంధాలు ఎప్పటికీ వస్తావి. శంకరులు మదలైనటువంటి సకల మతాలు; శరీరము వేరే అని– జీవుడు వేరే అని _ ఈ జీవుడు జేసిన పాపాపుణ్యాలకు పరలోకాలికి పోతాడు అని– ఈ రకముగా భ్రాంతి పెట్టుతావుండారు.

తను పెరకలు రెండూ ఒక్కటే అంటే– వాడు ఇక ఏ లోకానికి పోతాడు వాడు ఎప్పుడు యెరుక లేకపోతే–అప్పుడు జగత్తు– తనువు రెండు తనతోనే పోతా వున్నావి కదా! అనే భావము తెలియక– ఇలాంటివన్ని చేసుకుంటూ వుండారు నాయన! ఆ మాటలన్నిటికీ

పోకనే బోధించిన రీతే- ఈ ధర్మాన్ని తెలుసుకో అని చెప్పుతాడు ఇంకా సాధనలు చెప్పేవారు వుండరు.

117.కం॥ కన్నుల ప్రక్కల ప్రేళ్ళిడి తిన్నగ భ్రూ మధ్యమందు దృష్టి నిలిపి యందున్నది వెన్నెలలో బయలన్నా కనుమందు రెరుకె అది నిలువ దోయీ తనువుతో బోయ్యేదని దెలియుమోయీ ఎన్ని తనువుల వచ్చి యేగీన ఝణకాక వున్నా బయలిది జూచి వుళ్ళక్కెరుకనుమాను మది నిలువ దోయీ తనువుతో బోయ్యేదని దెలియుమోయీ॥ 12

భావార్థము: "కన్నుల ప్రక్కల ప్రేళ్ళిడి - తిన్నగ భ్రూ మధ్యమందు"-చూడరా అంటే ఈ చిత్కళలంతా పుట్టి-పుట్టికి గాఢాందకారము వచ్చి, ఆ తర్వాత- పున్నమి వెన్నెలలాగా- ఒక వెలుగు వస్తాది చూడగా చూడగా ఒక ఐదు నిమిషాలు. అది నిద్ర మేల్కొనప్పుడు- అది ఇంకా తక్షణము కనబడతున్నది. బాగ నిద్రపోయి చూస్తే- కానరాదు; నిద్ర మోల్కొని గన చూసిన- కలలు కన్నుల ముందుముందే పారాడుతా వుంటావి.- ఆ వెన్నెలలో వున్నదిరా అది అబయలు బయలు అని కొందరు అంటారు.

అంటే ఈ విధముగా కన్నుల ప్రక్కల- తనువులోపల చూచేది- తనవుతోనే పోతున్నది కదా తనువు శాశ్వతముగా వుంటే- అది కూడ ఒక్కటున్నదేమో మూలది అనుకోవచ్చు తనువే పోతావుంటే- ఇక తనువులో చూసేది ఏదిరా! అని చెప్పి **"యెన్ని తనువులు వచ్చి- యేగీన ఝణకాక వున్నా బయలిది జూచి - వుళ్ళక్కెరుకునుమాను -మది నిలువ దోయీ - తనువుతో బోయ్యేదని - దెలియుమాయీ"-**

ఈ విధముగాపెన్నల వున్నాదని-అలా వున్నదని; ఈ విధముగావున్నాదని చెప్పి-యోగులు; భోగులు; చేత కానోళ్లు; చేతనైన వారు; అందరు కూడ ఆ భ్రాంతిలోనే- ఇప్పటికి కూడ వున్నారు.

ఇంత విజ్ఞానము వచ్చిన కూడ ఇది ప్రత్యక్షముగా పోతాదని తెలిసిన- ఇప్పుడు కూడ భ్రమలు చెందే వారు వున్నారు.

ఇక, అట్లగాక – ఈ మతాలవాళ్ల- ఇంకా ఆత్మానుభవమని- తనను తాను తెలుసుకుంటే- మోక్షమని; ఇవన్నిటిని కూడ- ఈయన- శిష్యుని యొక్క భావములో తొలిగిస్తూ- పరిపూర్ణ బోధయందే- భావ సిద్ధి కలిగేటుగా- ఆశీర్వదిస్తూ ఆయన- బోధ చేస్తూ వున్నాడు.

118.కం॥ జనులాత్మనుభవంబై న ను ముక్త్యని పల్కిరిట్లు నమ్మకు మెరుకె కన రాదెచ్చట గురుకృప ననుభవమెవ్వరికి పైన ఆ మాట నిజమా అనుభవముళ్ళక్కేమాట నిజమా విన జెప్పు మీ రెండు వివరించి పై మాట విని నే ముందరి బోధ వినిపింతు పేపేగా

మాట నిజమా అనుభవ ముళ్ళక్కి మాట నిజమా॥ 13

భావార్థము: ఆత్మానుభావము నాయన! **"నేను ఆత్మ"** నని అనుభవము బాగరావాలి; అలా వస్తే వాడు ముక్తుడైయ్యే - వుంటాడు- దేహేంద్రియము బంధములో నుండి- విడువ బడి వుంటాది- అని జనులు పల్కించి పల్కిరి.

అది నమ్మవద్దు నీవు అంటాడు-అది నమ్మకుమీ- గురుకృప యెరుక ఎక్కడా కనిపించదు- ఇక యెరుకే- కనురాక పొతే- అనుభవము ఎవరికి? కాబట్టి, **"అనుభవము నిజమని- ఆ మాట నిజమా! – అనుభవముళ్ళక్కే అనే నా మాట నిజమా ఇవి రెండు విన చెప్పుము విని నే ముందరి బోధ వినిపిస్తానంటాడు"**- అని చెప్పుతాడు ఈయన.

అందువల్ల, ఆత్మానుభవమైనటువంటి దాన్నీ కూడ- నీవు పట్టుకోవద్దప్పా- అది నమ్మకు-**"యెరుకే కన రాదెచ్చట- గురుకృప"**- యెరుకే మూలము-అనుభవించేటివంటి యెరుకే- నిజముగా లేదాని- గురుకృప చేత-తెలిసిన తర్వాత-అనుభవము

వున్నది అంటే- ఆ మాట ఎలా నమ్ముతావు?అనుభవము లేదనేటివంటి మాట- నేను అంటూవున్నాను.

కనుక - ఆ మాటనూ- ఈ మాటనూ- నీవు బాగ తెలుసుకొని చెప్పు ఈ మాట నిజమా- **"వినచెప్పు మీరెండు వివరించి పై మాటా విని నే ముందరి బోధ తెలుపుతా"**- అక్కడ ఆ మాట చెప్పిన తర్వాత గురువుగారు దగ్గర, శిష్యుడు విచారించి. ఔ గదరా! ఆత్మే లేదనప్పుడు అనుభవము ఎవరికి- అనుభావము పొందేదానికి వస్తువు ఏడ వున్నది? మరి, ఈ మాట సత్యమైనది కాదు అని- వాడు విజ్ఞాన దృష్టితో చూచుకోవాలి. ఇక:

119.కం|| తనను తా గనిన మోక్షంబని పల్కిరిగాని జనులు అది నమ్మకుమీ తానను తా బట్టబైటను గన బోయితే తనకు తానే కానరాదోయీ విశ్వము తనకు కానరాదోయీ తననుంచైనది గనుగ తాను విశ్వము రెండు గనిపించుటుళ్ళక్కి గావున తనకు దా కానరాదోయీ విశ్వము తనకు కానరాదోయీ|| 14

భావార్థము: ఇక-**"తనను తా గనిన మోక్షంబని - పల్కిరిగాని జనులు అది నమ్మకుమీ"**- ఇక, తానను తా కలిస్తే మోక్షమన్నారు.

ఇక తనను తాను యెరుగమంటే- నేను ఇప్పుడు జీవుడు అనుకున్నావు; ఇప్పుడు దేవుడు అనుకున్నావు; ఇక కొన్నాళ్ళు పోతే- బ్రహ్మమను కుంటావు. ఈ విధముగానీవు అనుకోవడామే వున్నది గాని; నిజముగా పరిపూర్ణ దర్శనానికి పోయినప్పుడు ఈ వస్తువు ఏమైనా నిలబడతావున్నదా! లేదు కదా!

అందువల్ల, **"అది నమ్మకుమీ - తానను తా బట్టబైటను - గన బోయితే"**-బట్టబయలులో-తాను-వున్నానా-లేద అని కనబోతే, తానే తనకులేదు. కాబట్టి, ఈ రకముగా-విశ్వము కూడ-

తనకు కానరాదు మరి, **"తననుంచైనది గనుగ- తాను- విశ్వము రెండు పుట్టుట వుళ్ళక్కి"**- ఇవి రెండు కూడ వుళ్ళక్కి నాయన! నిజమైనటువంటిది కాదు.

కనుక, తనను తానుగానే భ్రాంతికి కూడ నీవు పోవద్దు. ఆత్మానుభవమైయుందన్న పోవద్దు. ఇక, పంచ ముద్రులు; మిగితా సాధనలు; కర్మములన్నా- నీవు ఏ దానికి కూడ మనస్సు ఇవ్వవద్దు అని చెప్పి- ఇక, నిష్కర్షమైనటువంటి మాటలు చెప్పుతాడు ఇక్కడ:

120.కం|| మాయగదా లేనియహం బాయ గదా తనకు దానె
అచలమునేర్పాటాయ గదా మాయనె లేందాయగదా మాయ చిత్ర
మాయాగదోయీ సంశయమంత పాయగదోయీ మాయా స
మూలము మాయ జూస్తుండంగ - మాయమై పాయెను
మాయకే యిది చిత్రమాయాగదోయీ సంశయమంత
పాయగదోయీ|| 15

భావార్థము: "మాయగదా లేనియహంబాయ గదా"- ఇన్నాళ్ళు ఏమీ మాయ అంటున్నాడు వీడు- జగము-మాయ;పంచ -భూతాలు మాయ; అది మాయ; ఇది మాయ అంటూ వున్నాడు. ఇప్పుడు మాయ ఏదైయున్నది లేని ఈ **"అహమే మాయైయుంది"**-అంటే, **"నేనే"** మాయైయుంది. **"తనకు దానే అచలము యేర్పాటాయ గదా"**- ఎప్పటికీ పరిపూర్ణ తత్త్వము వున్నట్లే కనబడతా వున్నది కదా!

"మాయనే లేందాయ గదా"- మాయ అనే పదము అర్థమేమి? అంటే **"లేని దానికే- మాయ అని పదము"**.**"మాయ చిత్రమాయా గదోయీ"**- ఈ మాయ చేసినటువంటి అండ-పిండ బ్రహ్మాండములన్ని - మాయ చిత్రమాయాగదోయీ- ఇక **"సంశయమంత పాయగదోయీ"**-

ఇక ఇటువంటి ప్రపంచము ఇటువంటి ఎరుక **"సత్యమైనటువంటి-భ్రాంతి పాయగదోయీ"- "మాయ సమూలము- మాయ చూస్తుండగ- నా సమూలము- నేను చూస్తుండగనే-మాయపై పాయను - మాయకే యిది చిత్రమాయాగదోయీ"**-అందువలన, ఈ రకముగా- మాయను కూడ ప్రత్యక్ష ప్రమాణాముగా- ఇదిగో, అది చూపించినట్లుగా- ఈ సమస్తమూ తనతో ఎలా వచ్చింది? ఎలా పోతుంది? అనేది కూడ ఖచ్చితముగా చెప్పినటువంటిది ఇది. అందువలన:

121.కం|| లేని యహమున్న బయలును లేని ప్రపంచమును తనను లెస్సగ తనలో తాను విమర్శించిన యా లేనివి లేకుండన వల లేదో యే మాటా యిట్లనసైన లేదు యేమాట లేని యహమీ బైటలేనే లేనిది జేచీ లేనీది కలదాని లేని మాటాడేవు లేదో యే మాటా యిట్లనసైన లేదు యే మాటా || 16

భావార్థము: నాయనా! లేని ఈ అహము-వున్న బయలునూ రెంటిని చెప్పుతున్నాడు. వున్నది ఇది లేనిది ఇది. **"లేని ప్రపంచమును తనను"**- లేని ప్రపంచమును. నన్నూ, **"లెస్సగ తనలో తాను విమర్శించిన"**-బాగ ఆలోచించి చూస్తే-తనలో తానే యా లేనివి లేకుండ పోతాది.

"ఆ లేనివి లేకుండ అట్లా లేదు యే మాటా యిట్లనసైన లేదు యేమాట"- ఈ విధముగాఅనేటివంటి విధానము తెలుసుకుంటే- లేదు యే మాటా-**"లేని యహమీ బైటలేనే లేనిది జేచీ - లేనీ కలదాని లేని మాటాడేవు"**- లేని అహంకారము-ఈ పరిపూర్ణమందు లేదు- అయ్యినా- ఇది జూచి- లేనిది కలదని-లేని మాట ఆడుతున్నామే కాని; నిజముగ నీవు చెప్పలేదు కదా! అని చెప్పి ఆ ఒక్క లక్షణాన్ని చెప్పుతున్నాడు అందుకు.

122.కం|| పరిపూర్ణ యెరుకలెట్టివో గురు ముఖమున రెంట్ని లెస్స గురుతెరిగెరుకన్ సరి పుచ్చుకొన్న మృషయని పరి-శుద్ధపు బోధ యిది పాటించి కనరా శివరామూల పద్ధాతి యిదెరా నరులు కొందరు బల్కి రెరుకానుమ్రింగి పరిపూర్ణమయ్యే మంచెరుగాక చెడుటకై పాటించి కనరా శివరామూల పద్ధాతి యిదేరా|| 17

భావార్థము: ఈయన అంటున్నాడు- **"పరిపూర్ణ యెరుకలెట్టివో గురు ముఖమున రెంట్ని లెస్స గురుతెరిగెరుకన్ సరి పుచ్చుకొన్న మృషయని"**- ఎలా సరిపుచ్చుకోవాల? **"యెరుక మృషయని సరిపుచ్చు కోవాల"**- అది పరిశుద్ధమైన బోధ.

ఈ బోధనే, శివరామ దీక్షితులు వారు- చేసినటువంటి బోధ- **"పరిపూర్ణ బోధ పాటించి కనరా - శివరామూల పద్ధాతి యిదేరా"**- మరి వున్నది ఈ విధముగావుంటే, **"నరులు కొందరు పల్కిరి- యెరుకాను మ్రింగి"**-ఈ **"పరిపూర్ణమయ్యే మంచెరుగాక చెడుటకై"**- నేను యెరుకను-నేను లేకుండ పోయినాను అని విడిచి పెట్టి- యెరుకను మ్రింగి పరిపూర్ణమైతారట వీళ్ళు.

కాబట్టి, ఇటువంటి మాటలు ఎట్లుంటావి? అంటే, శివరామ దీక్షితులు చెప్పిన పరిశుద్ధబోధకు- ఇది వ్యతిరేకమైన బోధ. కాబట్టి, విళ్లు చెడుపోయే- మార్గమే కాని- వేరే కాదు అంటాడు అందుకు:

123.కం|| బిందువు తనువున బుట్టును బిందువుతను వింద్రియముల బృందంబసువుల్ అందముగ గలుగు నివిదే నందున బుట్టినవొ తెలియ నజునికి తరమా మూలము లేని వని తెలుసుకొనుమా అందూకే బయలున్నదరసి మూలము లేని బింద్వాదికంబూల పేరూదల్పకు తెలియ నజునికి తరమా మూలము లేనివని తెలుసుకొనుమా|| 18

భావార్థము: ఇప్పుడు మామూలుగా కొంతమంది పెద్దలంతా– ఎప్పుడు జీవుడు వచ్చి చేరుకుంటాడు.అంటే, 9 నెలల పడినాక– జీవుడు తిరుగుకుంటూ వస్తాడు–ఏ శరీరము ఖాళి వుంటే–దాంట్లో పోయి చేరుకుంటాడు, పుట్టుతాడు అని చెప్పుతున్నారు. అది అనుభవ విరుద్ధము వాస్తవము కాదు.

అందుకు, **"బిందువు తనువున బుట్టును"**– ఈ తనువు లోపల– ఆ శుక్లము పుట్టుతావున్నది– ఆ శుక్లము లోపలనే– మల్లా శరీరము ఇంద్రియములు; బృందంబసువుల్ అన్ని – మొత్తము ప్రాణములు సహ–అన్నీ దాంట్లోనే కలుగుతున్నావి.

"ఇవి దేనందున బుట్టినవో తెలియ నజానికి తరమా". ఈ బిందువు తనువులో పుట్టుతావున్నది. తనువులో బిందువు పుట్టుతావున్నది. ఈ రెండు ఎక్కడ పుట్టినావి అని **"తెలిసే దానికి అజానికి తరమా మూలము లేనివని తెలుసుకొనుమా"**–ఇవి పుట్టలేదు అని తెలుసుకోరా!

అందుకే **"మూలము లేనివని తెలుసుకొనుమా అందూకే బయలున్నదరసి–మూలము లేని బింద్వాదికంబూల – పేరూదల్పకు"**–కాబట్టి, ఇక పరిపూర్ణమైనటువంటి తత్వాన్ని తెలుసుకొని– ఈ తనువు ఇంద్రియములుతో పుట్టేటివంటి–దీని పేరు సత్యమని– తలచవద్దు. ఈ విషయాన్ని తెలియ జేస్తూ– ఇక:

124.కం|| జనులనిరి దేవుడెవరికి కనరాడన నామరూప
కర్మ జననముల్ గన నతనికి లేవని యా జనవాక్యము బయలు
కెపుడు సహజ మౌ వినరా అనుమానము చాలించి కనరా కని నామ
రూపాదికములున్న యెరుకాను వినబోకుకన బోకు విడిచి పెట్టర
పోని
సహజ మౌ వినరా అనుమానము చాలించి కనరా|| 19

భావార్థము: జనులు అన్నారంటే- దేవుడెవరెవరికి కనబడతాడయ్యా! దేవుడు చూచినవారు ఎవరుండారయ్యా- వారు ఇక్కడ యాడుంటారు? ఎక్కడో? వుంటారు అని **"దేవుడెవరికి కనరాడని - నామరూప కర్మ జననముల్ - గన నతనికి లేవని"**–అంటావుండారు.కాని, ఆ జనవాక్యము నిజముగా విచారించి చూస్తే. ఈ బయలుకే సహజముగా సరిపోతావుంది.

ఆ జనులు చెప్పినటువంటి వాక్యము ఈ నిజ దేవునికి సరిపోతున్నది. **"సహజ మౌ వినరా - అనుమానము చాలించి కనరా"**–ఇక అనుమానము పెట్టుకో వద్దు- అనుమానము వదలి పెట్టి- ఈ నిజాన్ని చూడరా!

"కని నామ రూపాదికములున్న యెరుకాను"- నామ రూపములు వున్నటివంటి యెరుకను **"వినబోకకన బోక విడిచి పెట్టర"**–వాటిని నీవు వినేది–కనేది ఇక వద్దు నాయన! ఇదిగో, ఈ రకముగా- నీవు సత్యాన్ని నమ్ముమని చెప్పి చెప్పుతూ:

125.కం|| అంతటగలదీ యెరుకని యెంతో వాదింపుచుందురె
రుగని వారల్ ఇంతటనంతట గనుపడు నంతటిదే కాని యెరుక
అంతట గలదా అది నిజమైతే అగుపడవలదా అంతాటగల దొక్క
అచలామే కానెరుక నంతాటగలదాని యనరాదు వినరాదు
అంతట గలదా అది నిజమైతే అగుపడవలదా|| 20

భావార్థము: చూడండి- మరి అందరు కూడ–అంతటా వున్నది; అది అంతట వున్నది అన్నారు. మరి, ఎక్కడ వున్నది? ఇప్పుడు శరీరములో **"నివార శూక వత్స్వన్వి"** అని–సుషుమ్న నాడిలో వున్న తెలివి- నఖశిఖ పర్యంతము పారాడి వస్తాదే కాని– అంతట అక్కడ వుంటుందా!

ఇప్పుడు, సూర్యుడు ఒక్క చోట వుండి–బ్రహ్మాండమంతా వ్యాపించాల కాని; అంతట ఎట్లుంటాడు సూర్యుడు? అంటే,

ఏకదేశీయా ప్రకాశామే గాని- యెరుక అంతట లేదు. సూర్యుడు- ఒక్క చోట గగనములోనే వుంటాడు కాని-అంతట ఎలా వుండడో- వాని కిరణాలు మాత్రమే.అంతటా వున్నట్లుగా ఈ ఆత్మ ఒక్క చోట వుండి- అంతటా వ్యాపించే గుణముందేఆని పరిపూర్ణమువలే-అంతటా ఒకే పద్ధతిగా వుండే గుణము దీనికి లేదు.

కాబట్టి, **"అంతటగలదు ఈ యెరుక అని - యెంతో వాదింపు చుందురు"**-ఎవరు వారు?- యెరుగని వారే కాని, దాన్ని సంపూర్ణముగా తెలిసిన వారు కాదు. **"ఇంతటనంతట కనువడు"**- అంతట వుండేదానికి- ఇన్ని ఉపాదులు ఎందుకు?- ఒక్కటే, ఉపాదిని పెద్దలుపెట్టుకోని- దాంట్లో కూర్చోవచ్చు కదా!

ఇలా, 84 లక్షల జీవరాశులు యొక్క ఉపాదులును తాను ఎందుకు

ఆవరించుకోని కూర్చోటుంది. కాబట్టి, ఇది అలా ఆవరణాల పద్ధతిలో వుండేదే గాని- అంతటా వుండేది కాదు. అంతటా వుండేది ఏది అంటే, అచలము ఒక్కటే- ఇంతటనంతట గనుపడు నంతటిదే కాని యెరుక - అంతట గలదా -**"అది నిజమైతే అగుపడవలదా"**-అంతటా గలదొక్క అచలమే-గాని యెరుక **"అంతాటగలదొక్క - అచలమే కానెరుక - నంతాటగలదాని యనరాదు -వినరాదు"**- ఈ మాటలు సిద్ధాంత మైనటువంటి మాటలుగా - ఆయన చెప్పుతున్నాడు ఆయన:

126.కం॥ బయులాకసమని కొందరు బయు పెట్టెదరందు వలన భయుపడకు సుమీ బయులందు శబ్ధమున్నను బయులాకసమను చు నమ్మ బడని నీ చేతా శబ్ధము లేదీ భ్రమయెందు చేతా బయలా కాశము గాదు పరిపూర్ణమని నమ్మి నయమూగ యెరుకాను నమ్మాక విడిచి పో నమ్మ బడని నీ చాతా శబ్ధము లేదీ భ్రమయెందుచాతా॥ 21

భావార్థము: ఈ మధ్యన ఎలా వచ్చినారు? – ఇది భూతాకాశాము, దీంట్లో అన్ని వున్నావి; పంచ భూతాలు వున్నావి; ప్రపంచము వున్నది; ఇది బయలు గాదు; నీవు లేకుండ పోయేదే బయలు- అంటే, నీవు వుంటే, ఆ బయలు దాసిపెట్టుకుంటాదా ఎక్కడైన పోయి – అది ఎక్కడైన వుంటుంది- నీవు వున్నావుండాలి; నీవు పోయిన వుండాలగాని- నీవు లేనిదే బయలు; ఇది భూతాకాశము- ఈ విధముగా పిచ్చి పిచ్చి బోధలన్ని వచ్చినావి. ఆ మాటలు నీవు భయపడవద్దు నాయన!

"బయలాకసమని కొందరు – బయ పెట్టరందు వలన భయపడకు సుమీ – బయలందు శబ్దమున్నను – బయలాకసమనుచు నమ్మ బడను"– శబ్దముగన వుండి- శబ్దగుణము వుండి-అది మిగితాదాన్ని సృష్టి చేస్తావుంటే-అది ఆకాశమని నమ్మ బడను. శబ్దములేదు- ఈ భ్రమయందు చాత శబ్దము లేదు కాబట్టి, ఇక ఆకాశమని నమ్మవద్దురా- బయలాకాశము గాదు పరిపూర్ణ మని నమ్మి –నయమూగ యెరుకాను నమ్మాక విడిచి పో ఇక, యురుకను నమ్మకుండ విడచి వెళ్ళి పో–ఈ మాట నిజమని చెప్పి చెప్పుతున్నాడు ఆయన

127.కం॥ కలమేల్క లెరక బయలుల కిల సామ్యము జేసి చూడు నీ భ్రమ దొలగున్ ఫలమేమి పెక్కు చదువుల వలనను జ పయోగ యోగ వ్రతముల వలనన్ శమదమముఖ శతమూల కల నన్ తలక్రిందుగా బడ్డ తనువుసే గానన్న కల మేల్కగని తానెక్కడ నిల్వనట్లొనే వ్రతముల వలనన్ శమదమముఖ శతమూలకలనన్॥ 22

భావార్థము: చూడండి–కలను– మేల్కొను– యెరుకకు– బయలుకు సామ్యము జేసి చూడు– బయలు మేల్క–యెరుక కల **"ఫలమేమి పెక్కు చదువుల వలనను"**– పెక్కు చదువులుతో ఏమి పనిరా! జపయాగ యోగ – వ్రతముల వలన –ఏమి జేసి నీవు ఎక్కడ పోతావు? **"తలక్రిందుగా బడ్డ తనువునే గానన్న–మరి, బయలును గని– తాను లేనట్లౌనే– కలమేల్కని తాను లేనట్లౌనే".**

కాబట్టి, ఈ యథార్థమైనటువంటి తత్వాన్ని తెలుసుకోవడమే తప్ప – నీవు దానితో–భ్రాంతి పడవద్దు. **"శమదమముఖ – శతమూల వలనన్"**–శమ దమాది షడ్గుణములు; అనేక యజ్ఞ–యాగాదులు,ఎన్ని జేసిన కాని, తల–క్రిందికి పెట్టి– కాళ్లు పైనపెట్టి–నేను పరమాత్మనని– ఈ తనువు నేను కాదన్న గాని –అది ఎప్పుడు కూడ–**"కల మేల్కగని తానెక్కడ నిల్వనట్లౌనే"**– కల మేల్కట్లౌనే అయితాద– ఇవన్ని కల చేష్టలేగాని– మేల్కకాదు అని చెప్పి అంటాడు.

128.కం|| నీ కలలోనినునన్నును లోకుల లోకముల జూచిలో వరిభ్రమచే నాకరుణ బడసి మేలుక చేకొని కలకల్ల జేసి చేరెద వెటకో సర్వము నీతో చేరీనియటకో ప్రాకటముగ బట్ట బయ లెరుకలీ రీతి నీకు దెలిసిన మీదనిలువాక వేవేగ చేరెదవెటాకో సర్వము నీతో చేరీనియటకో|| 23

భావార్థము: నీ కలలో నిను నన్ను లోకుల లోకముల జూచినాను. ఇప్పుడు మనమందరము కూడ– ఈ కలలోనే వున్నాము. నిన్ను చూస్తూ వున్నావు; లోకుల చూస్తూ వున్నావు. లోకాన్ని చూస్తూ వున్నావు; నీకు ఒక భ్రమ పుట్టింది లోపల– నేను జన్మ రహితము కావాలని; అప్పుడు గురువుగారు నా కరణ వచ్చింది; నా కరుణ వడసి– మెలుక చేకోని – మేల్కను పొందిన తర్వాత– కల కల్ల జేసి

– ఈ కల అబద్ధమని కల్ల జేసి–**"చేరి దవెచటకో – సర్వము నీతో చేరినియుటకో"**–నీతో వచ్చిన జగత్తంతా –అట్లే వెళ్ళి పోతున్నది నాయన.

"ప్రాకటముగ బట్ట బయులెరుకలీ రీతి నిక దెలిసిన మీద నిలువాక వేవేగ"–బట్ట బయులులేనిది; యెరుక అనేటివంటిది; రెంటియొక్క నిష్కర్ష తెలిసిన తర్వాత– ఇక భ్రాంతి నిలువదు– –ఈ రకముగా పోతున్నది అని చెప్పి–అంటాడు.

మరి, పరిపూర్ణ బోధ– మన భాషలో; మన మాతృ భాషలో– తెలుగు పదాలల్లో; దైవ తత్వాన్ని; మాయా తత్వాన్ని–వున్నది వున్నట్లు విచారించి చెప్పితే–దీన్ని తెలుసుకోకుండ– భ్రాంతి మార్గానికి ఎందుకు పోతావుండారు జనాలు? అంటే, దానికి ఒక్క ఉపమానము చెప్పుతా వుండాడు ఈయన.

129.కం|| హరికర నఖముఖ విదళిత కరి మస్తకగళితమైన ఘన మౌక్తికముల్ దోరికిన సెరుకలు గురిజలె ధరియింతురురెంటి విలువ తమరెరుగకసెకా అట్లనే బోధ క్రమమెరుగక సెకా పరి పూర్ణ బోధాను యెరిగింపు చుండీన యెరుకాకె కొందారు మరిగేరీ మర్మము తమరెరుగకసెకా అట్లనే బోధ క్రమమెరుగకసెకా|| 24

భావార్థము: "హరికర నఖముఖ విదళిత"–అంటాడు. హరి అంటే–సింహము; కరము అంటే– దాని చై; నఖములు అంటే– దాని వాడైన గోళ్ళు; అట్లే పంజ విసరి– కరి మస్తకాన్ని పగలుకొట్టుతున్నది–ఏనుగు కుంభ స్థళాన్ని పగలకొట్టితే– ఆ ఏనుగు తలలో వున్నటివంటి ఆణిముత్యాలు చిట్లి అడవిలో పడుతావి; అడవిలో పడితే ఆ యెరుకలు– ఆ అడవి చంచులు(మనుషులు)–అలా దాన్ని విలువ తెలియక–గురిగింజులే విడు తలకాయికి\గొంతుకు పుచ్చుకోని వేసుకుంటాడు. అంటే, ఇంత గొప్పదైనటువంటి ఆణి ముత్యాలు చిక్కిన, దాని విలువ తెలియకనే కదా– వాడు గురుజులు ధరించితా వుండేది.

అట్లనే, ఇంత గొప్పది- హరి కర నఖముఖ విదళిత- ఇప్పుడు **"అహం బ్రహ్మాస్మి"**-అని మదించినటువంటి- ఈ ఏనుగ కుంభ స్థలాన్ని- ఈ పరిపూర్ణ బోధ అనేటివంటి సింహము తన పంజాతో అందులో నుంటి విడువబడినటువంటి- ఈ పరిపూర్ణ బోధ సూక్తులు అనేటివంటి. ఈ ఆణిముత్యాలు దొరికిన కూడ- ఈ యెరుకను నమ్మినటువంటి యెరుక జాతివారు-గురుగింజలునే ధరించినట్లు ధరిస్తా వుండారప్ప- వారుకు దీని విలువ తెలియదు.

అందువల్ల, పరిపూర్ణ బోధను- యెరిగింపు చుండిన- యెరుకకె కొందరు మరిగేరు మర్మము - తమరెరుగనెకా- అట్లనే **"బోధ క్రమమెరుగకనెకా"**-అని చెప్పుతున్నడు. ఎంత చక్కటి ఉపమానము చూడండి. అటువంటి, ఉపమానము చేత చెప్పిన కూడ- ఈ నాటికో కూడ వారుకు అది తొలగదు.

130.కం॥ తనువో బహిరింద్రియములో మనసో ప్రాణములో విషయుమమతో నేనంచని నీవని యన నిదియని యనుమానించెద వేల అదిత్రోవగాదు నీ వెన్నాడు ఇది వినలే:సూ వినుమీ పరిపూర్ణముగని లేనియా మీది తనువాదికమును లేందని గురునిచే దెలియు మదిత్రోవగాదూ నీ వెన్నాడు ఇది వినలేదూ ॥25

భావార్థము: మనము ఏమనుకుంటాము అంటె- కొంత కాలము తనువు అని; కొంత కాలము బహిరింద్రియములని; కొంత కాలము మనస్సని; కొంత కాలము ప్రాణము అధికమని; ఆ మనస్సు కోరేటువంటి విషయాలులో వుండే మమతే గొప్పదని; నేనని; నీవని; ఈ విధముగాఅనుమాన పదాలుతోనే ఎందుకు పోతావురా? కాలమంతా ఎందుకు అలా గడుపుతావు? అది త్రోవ కాదు నాయన!

నీవు ఎన్నడు ఇది వినలేదు- **"కనుక వినుమీ- పరిపూర్ణముగని-లేనియూ మీది - తనువాదికమును - లేందని గురునిచే దెలియు"**- నీవు అని అనుకొన్నటివంటి-

మనస్సని; ప్రాణమని; విషయమని; ఏమేమి అనుకుంటూ వున్నావో- అవన్నీ కూడా తలవద్దు- ఇవి ఎన్ని అనుకొన్న కూడ పోయేటివే.

కాబట్టి,పరిపూర్ణమునువుండ జూచి, దీన్ని వదలు-అంటాడు.

131.కం॥ నిను నను ప్రపంచమును జగమని యెరిగే యెరుక చాత నచలమును గనుంగొని నిను నను జగమును జగమని యెరిగే యెరుకమాను మమలా వివేకా చాలు నీవీ క్రమమెరిగి న్యా నిను నన్ను పైరెండింటిని విశ్వ మనక బయలనకుండెదు న్నాదంచనల గుర్తులేకుండు మమలా వివేకా చాలు నీవీ క్రమమెరిగిన్యాక॥ 26

భావార్థము: "నిను నను ప్రపంచమును జగమని - యెరిగే యెరుక చాత నచలమును గనుగొని"- చూడండి, ఏ దానితో యెరుగుమంటున్నాడు- నిను నను ప్రపంచమును జగమని యెరిగే యెరుక చాతనే అచలమును కనుకోవాలి.

"గనుగొని నిను నను జగమును జగమని యెరిగే యెరుకమాను మమలా వివేకా"- "చాలు నీవి క్రమమెరిగి నాక"- నాయన! నిను నను జగముని ఏ తెలివి చేత; ఏ జ్ఞానము చేత యెరిగినావో- ఆ జ్ఞానము చేతనే- పరిపూర్ణమును యెరిగి- దీన్ని వదలి పెట్టు-**"అమల వివేకా! – చాలు నీవు ఈ క్రమమెరిగి నాక"**- నిను నన్ను, పైరెండింటిని-విశ్వమనక; బయలనక-వుండేది వున్నాదంటే-సరి పోతున్నది.

ఇక, ఇది తెలిసిన తర్వాత- నిను నను ప్రపంచమును యెరిగే యెరుక చేత- బయలును యెరిగిన తర్వాత- ఇక బయలని అనడముగాని; యెరుక అని అనడముగాని; ఇది వున్నది అని గాని; ఇది లేదు అని గాని; అనుకుండ-వుండేది వున్నదని ఒక నిర్ణయము జరిగి పొయిందంటే- ఇక, లేనివి లేకుండా వుంటావి. ఈ స్థితి కుదరించుకోమని చెప్పి అంటున్నాడు.

మరి, ఇది రావాలంటే– ఈ స్థితి నీకి కుదరాలంటే–విషయము తెలియు బడతున్నది– మల్లా మరుపు వస్తాది; మల్లా భ్రాంతి వస్తాది; మల్లి దాన్ని మరిచి పోతాము; కాబట్టి ఇది దృఢమైవరకు ఎప్పుడు కూడ పెట్టుకోవాలి అందుకే:

132.కం॥ ప్రొద్దున నిద్దుర మేల్కొని వద్దికి యే తెంచి గురుని వక్త్ర జనితమౌ సుద్దులు మ్రొక్కి వినుము యే ప్రొద్దిదిబహు ముద్దు సుమ్మీ పుట్టినందులకూ గురుచరణామూ పట్టినందులకూ నిద్ధామౌ భక్తిచే నీవిట్లు జేసితె దిద్దీతీరిచి బోధ తెరువూ జూపును నీవు

పుట్టినందులకూ గురుచరణామూ పట్టినందూలకూ ॥ 27

భావార్థము: ఒక చక్కని మార్గాన్ని చెప్పుతున్నాడు– ఆచరణయుక్తమైన మార్గాన్ని– **"ప్రొద్దున నిద్దుర మేల్కొని – వద్దకు యే తెంచి"**– మనము గురువుగారి పోటోకాని; గురువుగారు సమీపములో–వున్నప్పుడు–గురువుగారు దగ్గరికి యే తెంచి; **"గురుని వక్త్ర జనితమౌ సుద్దులు"**–ఆయన నోటనుంటి వెలవ బడేటివంటి సుద్ధులు–లేదా ఆయన మనకు ఉపదేశము జేసినటువంటియొక్క మంత్రాలు; అనుష్ఠానము; అది రోజా కూడ మనము అట్ల చేస్తే– మనకి ఈ ఒక్క భ్రాంతి రహిత విధానము తెలియబడతున్నది.

అందుకు, **"మ్రొక్కి వినుము యే ప్రొద్ధది –బహు ముద్దు సుమ్మి– పుట్టినందులకూ"–"గురుచరణమూ పట్టినందూలకూ"**–కాబట్టి, **"ప్రొద్దున నిద్దుర మేల్కొని"**– గురు సన్నిధానానికి పోయి– ఆయన వక్త్ర జనితమైనటువంటి సుద్ధులును మ్రొక్కి విను– ఇది యే ప్రొద్దు– బహు ముద్దు సుమి పుట్టినందులకూ గురుచరణమూ పట్టినందూలకూ – నిద్ధమౌ– నిజమైనటువంటి_ఈ భక్తిని నీవు సలుపితివి అని; దిద్ది తీరిచి బోధ–

తెరువు జూపును-దిద్ది తీర్చియూ క్రమపద్ధతిగా- బోధ తెరువు నీకు చూపుతాడప్ప; కాబట్టి, ఆ రకముగా పునీతుడు కావాలి- ఆ రకముగా- నిష్ఠాతుడపై పరమార్థము తెలుసుకోవాలి- అని చెప్పి అంటాడు.

133.కం॥ గురుడు పరిపూర్ణమును జూపెరుకను లేందనుచు దెల్పి యికదల్పకు మంచెరిగించక విడిపోవునే యెరుక నరుల్ సాధనములు యెన్నిజేసిననూ లక్ష్యముద్ర లెన్ని జూచిననూ హర హరి బ్రహ్మ మరా సుర ముఖులైన ధరణీ సురాద్యష్ట దశజాత్యు ద్భవులాను యెన్ని జేసిననూ లక్ష్యముద్ర లెన్ని జూచిననూ॥ 28

భావార్థము: ఇక, ఇది ఏ యుగములో గాని; ఏ జాతివాడైనగాని; తెలుసుకోవాల్సిన పద్ధతి ఇదే . నేను శ్రేష్ఠ కులములో పుట్టినాను-నాకు తెలుస్తాది అంటే తెలియదు; నేను పరమేశ్వరుడు అయ్యిండానంటే- అది గురుముఖముగా తెలియాలి- లేకపోతే తెలియదు. నేను హరినిగా-విష్ణువుగా వుండానన్న తెలియదయ్య అది.

దశజాత్య-అష్టదశ జాతిలు లోపల పుట్టిన వాళ్ళకైన- ఈ గురుడు చెప్పే పద్ధతిలో తెలుసుకోవల్సినది కాని; వేరే రీతిగా\వేరే రకముగా తెలుసుకోనెకి విలు కాదు. ఎలా చెప్పాలి గురుడు-"**గురుడు పరిపూర్ణమును జూపి- యెరుకను లేందనుచు దెలిపి**"- ఇక దల్పపోకు అని యెరిగించిన- విడిపోవునే యెరుక-నరులు సాధనములు యెన్నిజేసిన- లక్ష్యముద్ర లెన్ని జూచిన; అందుకు, ఇవన్ని కూడ పనికిరావు నాయన! కాబట్టి, ఇది నిజముగా- గురుముఖముగ విచారించే దగినదే కాని, ఇంకొక్కటి కాదు-అని చెప్పుతూ- ఇక మతాల లక్షణాన్ని ముగిస్తు చెప్పుతున్నాడు ఆయన:

134.కం॥ బలధన విద్యాధైర్యంబులు చక్క ధనంబు సత్వబుధ్యాద్యుతులన్ కలలో ఇవి లేని మనుష్యుల జగమును తనను తాను జూచి మానవుడు మేల్కనెనేని చూడాలేడొకడూ కలమేల్క లెరుక బయలుల కట్లజతగూర్చి కల యెరుకలను దేశికులచే వీడితె జాలు చూచి మానవుడూ మేల్కనె నేని చూడాలేడొకడూ॥ 29

భావార్థము: ఇక,బలము;ధనము; విద్యా; ధైర్యములు; చక్కదనము; చక్క బుధ్యాదులు; సత్వ గుణము; మొదలైనటువంటియన్నీ కూడ- కలలో వచ్చినావి; మేల్కొంటే- అన్ని కూడ పోతావి-కాబట్టి, నీకు ఈ ప్రపంచములో; ఈ ప్రపంచమనే కలలోపల- ఇవన్నీ ఎన్ని కనపడినప్పటికీ కూడ- గురువాక్యమనే మేల్కతో మేల్కుంటే-వుండవివి. **"జగమును తనను తాను జూచి - మానవుడు మేల్కనెనేని చూడాలేడొకడూ"- "కలమేల్క లెరుక బయలు కట్లజతగూర్చి"**-కల; మేల్క;యెరుక;బయలకు- అలా జతగూర్చి; కలనుండి మేల్కొంటే- ఎలా వుంటుందో-అలా పరిపూర్ణమైనటువంటి బయలులో-యెరుక లేదని మేల్కొంటే-అలా జతగూర్చి-ఎప్పుడైతే **"కల యెరుకలను దేశికులచె విడితె జాలు"-** ఈ కలను; యెరుకను;గురుకృప చేత విడితే చాలు నాయన! అలా మేల్కొంటే-ఒక్కడూ లేరు అని చెప్పి- ఈ మతాలయొక్క లక్షణాన్ని-అన్నిటిని చెప్పుతూ- ఇక పరిపూర్ణ బోధలో ప్రవేశిస్తాడు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్త్వే సకలమతలక్షణన్నామ సప్తమోధ్యాయ "

సమాప్తి

8. పరిపూర్ణ బోధ–26

135.కం|| ఈ ఉత్త బట్ట బయలును నీవిప్పుడు వుండ జూచి నిజముగ యెరుకన్ నీవని నేనని జగమని భావింపుము పిదప దీన్ని బాయూమనిశమున్ నిజముగ దీన్ని బాయక నిశమున్ శ్రీవని తేశ రాజీవ సంభవభవ దేవేంద్రాదుదుల నింక సేవించు తలుపేల బాయూమనిశమున్ నిజముగ బాయక నిశమున్|| 1

భావార్థము: ఇక పరిపూర్ణ బోధ రెండే పద్ధతిలో నడస్తాది – ఒక్కటి పరిపుర్ణమైన పరబయలు అనే దేవుడు; రెండోది జగత్తుకు మూలకారణమైనటువంటి– యెరుక యెరుక అనిత్యమనేటివంటిది తెలిసింది కాబట్టి–దాని మీద భ్రాంతి వదలి–పరిపూర్ణమైన దేవుడు– నిజమైనటువంటిదని తెలిసింది.

కనుక– దాన్ని ఎప్పుడూ మానవద్దు–అని చెప్పి **"ఈ ఉత్త బట్ట బయలును నీవిప్పుడు వుండ జూచి"**– ఎప్పటికీ వుంటుందనేటివంటి భావము క్రింద జూచి; ఇది నిజమైనటువంటిదని భావించి; **"ఇంక యెరుకను – నీవని నేనని జగమని భావింపుము"**–యెరుకనే వస్తువు ఏ రూపములో వున్నది నీవు; నేనుగా; జగముగా వున్నది. కాబట్టి, ఈ విధముగాభావించి–దీన్ని **"బాయూమనిశమున్"**– ఇక, అనిత్యముగా తోచింది కాబట్టి – దీన్ని విడిచి వెట్టుము.

ఇక, **"శ్రీవని తేశరాజీవ సంభవభవ – దేవేంద్రాదుదుల నింక సేవించుతలపేల"**– విళ్లు నిజముగా లేనివారే–అయ్యినప్పటికీ కూడ–మొదటనుంచి, వారును వున్నారు అనేటివంటి భావము చేయడమువల్ల–వారి మిద సహజముగా మమకారము వుంటుంది.

కాని, గురువాక్యముఅయ్యినాక; గురు బోధ అయ్యిన తర్వాత–గురుడు చూపించినటువంటిదే సత్యమనేటివంటిదని–ఇక ఈ **"నేను"** అనేటివంటి–**"అహం పదార్థము; జగత్తు–అసత్యము"**–అని తెలిసి– ఇక, ఏ దేవతా భ్రాంతిలేకుండా– నీవు ఈ పరిపూర్ణ బోధను భావించు అంటాడు.

136.కం॥ లేదనకు మున్నదదుగో నే దెలసి తిననకు దీన్ని నీ పెరిగేవా కాదది నీచే దెలియను యేదిర తన్మాత్ర సమితి యీ బట్టబైటా దీనికి సాటి దేది యెచ్చోటా వాదేల లేసెరుకతో దీన్ని కని పెట్టి పోదొట్టు యెరుక నింకేది బట్టదు చాలు యీ బట్టబైటా దీనికి సాటి దేది–యెచ్చోటా॥ 2

భావార్థము: నాయన! లేదనకు– వున్నది అదిగో–చూడు– **"నే దెలసి తిననకు"**– అది నీవు తెలియలేవు– నీవు తెలిసేది కాదు. **"కాదది నీచే దెలియును – యేదిరతన్మాత్ర సమితి"**– నీచే తెలిసేది అయ్యితుందంటే–ఏదో ఒక తన్మాత్రవుంటే– నీవు తెలుసుకుంటావు– తన్మాత్రులు లేని వస్తువును– నీకు తెలుసుకొనెకు సాధ్యపడదు.

శబ్దరూపముగా వున్నది పరి పూర్ణమంటె– చెవులుతో తెలుసుకోవచ్చు; స్పర్శ రూపముతో వున్నది పరిపూర్ణము అంటే చర్మముతో తెలుసుకోవచ్చు; రూపాలాకారముగా వున్నది. పరిపూర్ణమంటే– కన్నులతో తెలుసుకోవచ్చు; షడ్ రుచులు పద్ధతిలో– రుచిగా వున్నది పరిపూర్ణము అంటే– నాలుకతో తెలుసుకోవచ్చు; గంధము– వాసనగా వుండాది పరి–పూర్ణం అంటే– ముక్కుతో తెలుసుకోవచ్చు;

ఇది నీవు జన్మ–జన్మాంతరాలు– ఈ ఐదు ఇంద్రియాలకు విషయాలని తెలుసుకో కలిగినావు గాని; పరి–పూర్ణమైనటువంటి

వస్తువును ఇంతవరకూ తెలుసుకోలేదు. కాబట్టి, నీవు ఇంద్రియాలుతో తెలుసుకోకుండ- నీవుగా తెలుసుకోవాలి. అంటె, లేని యెరుకతో దీనిని కనిపెట్టుము.

అంటే, లేనెరుకంటే **"నేను" "నీవు"** అనేటివంటి భావము క్రింద- ఏ వస్తువైతే నిరూపింపబడివున్నదో-ఆ వస్తువు చేతనే- ఇది అంతట వున్నది- అని జ్ఞానము ద్వారానే తెలుసుకోవాలి. నీకు ముందర; వెనుక; క్రింద; మీద; సకల దేశాలులో, సర్వకాలాలలో; సమస్తమైన వస్తువులయందు- ఇవి ఇంద్రియాలు తెల్సుకో లేవు- ఈ భావము, ఇవి\వీటిని జ్ఞానమే తెలుసుకో కలుగుతుంది. అందువలన, జ్ఞానమువలనే\జ్ఞానము చేతనే ఇవి తెలుసుకోవలెను. అందుకు:

137.కం|| కనవచ్చి ఇట్టిదట్టిదియని యని యనరాకుండు బయలునదే కనుగొనుమి కనరాక పోతే శూన్యంబను మిట్టిది యట్టిదనుచు పలుక వచ్చిననూ యెరుక దాంట్లో పలికీ జొచ్చి ననూ వినుమా బయలును నీవే మనినా వొప్పెదగా నొప్పెను నీ మాటను నే జెప్పిన రీతి గనవస్తె పలుక వచ్చిననూ యెరుక దాంట్లో పలికీ జొచ్చి ననూ || 3

భావార్థము: ఇట్టిది-అట్టిది అని పలుకువచ్చిన -యెరుక దాంట్లోపలికి చొచ్చితున్నది- పోతుంది అనిచెప్పిన- ఆ మాటలు నేను నమ్మను. కన వచ్చి- ఇట్టిదని- యట్టిదని అని అనురాదు అంటే- ఇట్టిది లేదు ఒక్క చెట్టులాగ వున్నది; ఒక్క పుట్టలాగవున్నది; ఒక్క గుట్టలాగ వున్నది అని చెప్పేదానికి వీలు లేదు. అందువలన, దాన్ని ఏ ఆకారముతో కూడ వర్ణించేదానికి వీలు లేదు. **"బయలునదె కనుగొనుమీ"**- సూచనైనటువంటి వారికి- ఈ మాట చెప్తావుండంగనే, అదే అనేటివంటి విషయము తెలుస్తాది. కనుగొనుము.

"ఇట్టి- దట్టియనుచు- పలుక వచ్చిననూ -యెరుక దాంట్లో - పలికీ జొచ్చిననూ"-అది ఇట్టిది-యట్టిదని పలుకేకి

వచ్చిన; యెరుక పరిపూర్ణములో లీనమైపోతుందన్న —ఆ మాట నేను ఒప్పను నాయన! **"వినుమా బయలును - నీపే మనినా వొప్పెదగాని"**–ఇట్టిది–యట్టిదని పలుకుతూ పలుకువచ్చును అని; గాని; దాంట్లోపలికి పోతుందని గాని; నీవు అన్నా వంటే నేను ఒప్పను– కాబట్టి, నేను చెప్పిన రీతిగానే– దాన్ని గుర్తెరుగు అంటాడు.

138.కం॥ కనవొచ్చు బయలు లేదని యనవచ్చునే ఇట్టి దట్టి దనవచ్చునే ఛీ యనరాదు యెరుక కెన్నడు కనుకనే యీ బయలు యెల్ల కాలాముంచుందీ దీనందెరుకే కాలాము లేందీ వినుమీ లేనెరుకాను వివరించ శూన్యమౌ అనుమానమే మెరుక గను విశ్వ మట్టిదే కాలాముంచుందీ దీనందెరుకే కాలాము లేందీ॥ 4

భావార్థము: **"కనువొచ్చు బయలు లేదని యనవచ్చునే"**–అంటే నిజముగ బయలును లేదని అనకూడదు. బయలులో కనపడిన అండ–పిండ బ్రహ్మాండములన్నీ– ఒక సారి కనబడితే– ఒక సారి కనబడవు కాబట్టి వాటిని లేవని అనువొచ్చు. **"ఇట్టిదట్టిదనవచ్చునే"**– ఇది జీవరూపములో వున్నదని అనువచ్చునా! అలా అనకూడదు.

"ఛీ యనరాదు యెరుక కెన్నడు - కనుకనే ఈ బయలు - యెల్ల కాలాముంచుందీ -దీనందెరుకే కాలాము లేందీ - వినుమీ లేనెరుకాను వివరించ శూన్యమౌ"–బాగ వివరించి చూస్తే– లేని యెరుక–

ఈ యెరుకే శూన్యమైతుంది **"అనుమానమే యెరుక"**– ఎప్పుడు కూడ అనుమానల చేతనే– యెరుక తన జీవనాన్ని సాగిస్తాది. ఎటువంటి బోధన్నా వినని; ఎటువంటి ధనికుడైనగాని; ఎటువంటి రాజన్నాకాని; వానికి ఈ ప్రొద్దు– తృప్తిని ఇస్తే– మల్లా ఇకొక్క గంటకే అనుమానము బయలుదేరుతున్నది.ఇలా, ప్రతియొక్కటి–అనుమాన రూపములో వ్యవహారము చేస్తాది కాబట్టి– యెరుక అనుమాన

రూపమే; విశ్వము అనుమాన రూపమే; ఇటువంటిది కాదు పరిపూర్ణము.

139.కం॥ పరిపూర్ణమనిన యెట్టిదో యెరిగెదనని యెరుక బైటికేగిన యెరుకే యెరుకకు శూన్యంబయ్యెను యెరుకను జన్మించినట్టి ఈ విశ్వమంత యెరుకవలెనే యేమిలేదంతా యెరుకా వుండంగానె యెరుకా విశ్వములు లేవెరుకాకె ఇది జూడ యెంతోవింతై తోచే ఈ విశ్వమంత- యెరుకవలెనే యేమిలే దంతా॥ 5

భావార్థము: ఎందుకంటే, పరిపూర్ణమంటే యెట్టిదో-దాన్ని చూచుకొని వచ్చి- దాంట్లో కలిసి పోదామని- ప్రయాణమైతాదంట- ప్రయాణమైతే. పోతా పోతా వుంటే- తనకు తానే శూన్యమైతా వస్తాది. ఈ విచారణలో, తనకు తానే లేనట్లుఘా పుట్టనట్లుగా; అర్థమైతా వస్తాది.

"ఇది యెరుకాని జన్మించినట్టి - ఈ విశ్వమంత"- మల్లా యెరుక ఆ రకముగ అయ్యిపోతా వుంటే ఈ విశ్వమంతే కూడా ఎట్లుంటుంది?- అంటే, దానిలాగే శూన్యమైతా వస్తాది. **"యెరుకవలెనే యేమిలేదంతా"**-అది ఎలా పోతూందో- ఈ ప్రపంచము కూడ అట్లే పోతుంది.

"యెరుకా వుండగానే - యెరుకా విశ్వములు లేవు"-ఇప్పుడు యెరుక వుండాము- మనమందరము; కాని, మనము విచారిస్తావుంటే- మన భావనేత్రానికి- ఈ విశ్వము ఎలా లేదని తెలియబడతావున్నది. అంటే, ఎలా లేదు-విశ్వమంటే- ఇదిగో, ఈ రకముగ విచారిస్తే లేదు.

కాబట్టి, **"యెరుకకే ఇది జూడ-యెంతో వింతై తోచే"**-ఔరా! నేను ఇది సత్యమని నమ్ముకొని వుంటిని కదా! విచారించితే ఎంత

బాగ అసత్యమైతా వున్నదని- తనకు తానే-అది ఎంతగా తోచుతుందంట అది,అట్లనే:

140.కం॥ గురుమూర్తి జూపకున్నను పరిపూర్ణంబెట్లు తనకు ప్రత్యక్షమగున్ గురుమూర్తి జూపెనే నియు పరిపూర్ణము తనకు లెస్స
ప్రత్యక్షమౌరా చూస్తూనే యెరుక పారి పోవునురా యెరుకా బోయిన
వెనుక యెవరా ప్రత్యక్షాన్ని యెరిగిట్టిదట్టి దంచెరిగే వారటు మీద
ప్రత్యక్షమౌరా చూస్తూనే యెరుక పారి పోవునురా॥ 6

భావార్థము: గురుమూర్తి చూపకున్నా- పరిపూర్ణంబెట్లు తనకు ప్రత్యక్షమైతున్నది? ఎన్ని రకాలుగా జేసిన వాడు జపాలు-తపాలు; యజ్ఞ-యాగాదులు జేసిన-సర్వత్ర వుండే పరిపూర్ణ దైవాన్ని దర్శించదాము అనే బుద్ధి వానికి రాదు. వాడు ఏద్దైన భ్రూమధ్యమలో కనపడతాదేమో; హృదయములో కనపడతాదేమో అని- ఇక్కడ పరిశీలిస్తాడె గాని; పరిపూర్ణాన్ని చూడలేడు.

అందువల్ల, **"గురుమూర్తి జూపనేనియు - పరిపూర్ణము తనకు లెస్స - ప్రత్యక్షమౌరా"**-బాగ- ఇక ఎప్పుడు కూడ అదృఢమైనది లేకుండ-ఎప్పుడూ దృఢమైయ్యేటట్లుగా ప్రత్యకమైతున్నది.

"చూస్తూనే యెరుక పారి పోవునురా"-ఇక అది ఎట్లావుంటుంది? చూస్తానే పారిపోతున్నది.ఎట్లా? వెలుగును చేసేకి పోతే-చీకటి ఎలా లేకుండ పోతాదో; దైవాన్ని చూడాలానే కోరిక- ఆ దైవ దర్శనమైన వెంటనే- లేకోకుండ పోతున్నది-ఇక, నాకు దైవ దర్శనము అయ్యింది కదా అని చెప్పి-తనకు ఆ కోరిక- ఇక అంతరించ పోతున్నది.

గురువు తనకు తాను లెస్స ప్రత్యక్షమౌరా –చూస్తునే యెరుక **పా**రిపోనురా– ఇక, యెరుక పోయిన వెనుక– ఎవరు ఆ ప్రత్యక్షాన్ని యెరిగి– ఇట్టిదట్టిదనుచు యెరిగే వారు. ఇక **"నేను"** అనేటివంటిది– తనకు తానే దృఢమైనప్పుడు– **"ఇంక దాన్ని గురించి మాట్లాడేదిగాని; దాన్ని గురించి చెప్పేదిగాని; ఇంక, ఏ వస్తువుపుండదు"**.అలా –ఆ రకముగా పారిపోతున్నది నాయన!

ఇప్పుడు– మనము గురువుగారిని చూడాలనుకుండాము. లేదు. ఏదో ఒక్కటి చూడాలానుకున్నాము; అక్కడికి వెళ్ళి జూస్తానే– ఇక, ఆ కోరిక వుంటాదా! చూడగానే, ఆ కోరిక పారి పోతున్నది. ఆ రకముగానే, దైవదర్శనముకోసము– పరితాపము చెందేవానికి– దైవమును దర్శింప చేస్తానే– ఇక వానికి– ఆ కోరిక పోతున్నది.

అది సత్యమని దృఢమైతున్నది; ఇది అసత్యమనేది దృఢమైతున్నది. ఇక– ఈ విధముగా పారిపోయిన వెనుక ఎవరు– ఆ ప్రత్యక్షాన్ని జూసి– ఇట్టిది–అనేవారు– కనుక, ఇది కేవలము పరిపూర్ణ దర్శనము మాటలే–వుంటాయి ఈ అధ్యాయములో:

141.కం|| పరమ పదమనిన బయలన గురు గుహ్యామనంత మనిన గోప్యంబనినన్ పరిపూర్ణ మచలమనినను తిరమనగా బట్ట బయలు తెలియు మాయప్పా యీా తెలిసిన తెలివి మానప్పా యెరుకా సెరుగనిదన్నసెరుక మీరినదన్న యెరుకా మరుపులు లేని పరవస్తువన బయిలె తెలియు మాయప్పా ఈ తెలిసిన తెలివి మానప్పా|| 7

భావార్థము: ఇక పరిపూర్ణానికి ఎన్ని పేర్లు వున్నావి అని చెప్పుతున్నాడు ఈయన. **"పరమ పదమనిన"**– పరమ పదమంటే– ఒక్కటి పొందదగినదే కదా!అంటే, దాని కొరుకే–విడు పరితాపము చేసినాడు, దానియందు లేకుండా పోయినా కూడ– అది పరమ పదమే వానికి.

"బయలన"-అది బయలనిన; **"గురు గుహ్యమంటే"**- అంటే, గోప్ప రహస్యమనిన అనంతమనిన-అంత్యము లేని వస్తువనిన; గోప్యంబనిన రహస్యమనిన'; పరిపూర్ణామనిన; అచలమనిన; పరిపూర్ణము అచలము జంటపదాలు. అచలమనే దానికి-అందరూ పెట్టుకోవచ్చు కాని; పరిపూర్ణానికి అచలమనేటివంటిది ఒక్క వస్తువుకే వర్తిస్తాది.

ఎందుకంటే, పరిపూర్ణమైనటువంటి వస్తువే చలనము లేకుండా వుంటుంది. ముల్లు కుచ్చేకి సందు లేకుండవుంటుంది. కాబట్టి-అది చలించేకి విలు వుండదు. కేవలము వుత్త అచలమే అంటే- అది రాయికి వర్తిస్తాది. కొండకు వర్తిస్తాది. ఇంకొక్క దానికి వర్తిస్తాది.

పరిపుర్ణముగాని అచలము జడముగాను; వస్తు రూపముగాను వుంటుంది. పరిపూర్ణమైనటువంటి అచలము- నిండుగా చలనము లేకుండ

వుంటుంది. కాబట్టి, **"తిరమనగా బట్ట బయులు తెలియు మాయప్పా"**- తిరము శాశ్వతముగా వుండేది. **"బట్టబయులు తెలియు మాయప్పా"**. **"ఈ తెలిసిన తెలివి మానప్పా"** – ఈ తెలిసినటువంటి తెలివి – ఇక మానుకో.

"యెరుకా నెరుగనిదన్న నెరుక మీరినదన్న"- యెరుకనుయెరుగదు- యెరుకన్న అతీతముగా ఎప్పుడు యెరుకను మీరి వున్నది. **"యెరుకా మరుపులు లెని పరవస్తువన బయలే"**- యెరుక- మరుపులు అనేటివంటి లక్షణాలు లేనివి.

యెరుకకు-యెరుకా- మరుపులుగా వుండడము గుణముండిగాని; పరిపూర్ణమునకు-అలా లేదు కాబట్టి, యెరుక- మరుపులు లేని వస్తువన్న కూడ-పరిపూర్ణమే- ఈ రకముగా తెలియాలి నాయన!ఈ విధముగాతెలిసితే నీకి- యదార్థామైతున్నది అని. ఇక, ఇన్ని పేర్లు పెట్టినాక మొట్టముదట ఈ పేర్లన్ని వున్నావ అంటే, దాన్ని తొలగజేస్తున్నాడు.

142.కం॥ బట్టబయలనుచు దీనికి మొట్ట మొదలే పేరు లేదు ముదమున యెరుకే పుట్టి పేర్పెట్టి దీనిని పట్టుకలవ్వాడలేక పారిపోవునురా కనరాదిందు దూరానేరదురా పుట్టి చచ్చుచు మళ్ళి బుట్టి గిట్టుచు బుట్టు నిట్టి తిప్పలనొందు యెరుకే బయలును జూస్తే పారిపోవునురా కనరాదిందు దొరనేరదురా॥ 8

భావార్థము: బట్టబయలని దీనికి పేరు లేదు.ఎందుకంటె, బట్టబయలును పుట్టించిన తల్లితండ్రులు లేరు. బట్టబయలుకు పేర్లు పెట్టుకొనేటివంటి అవసరము లేదు. అది యదార్థముగా-ఎక్కడ జూచిన

వున్నదని చెప్పి- నేను అంతా యదార్థముగ- లేను అనేటివంటి భావము తెలుసుకొన్న యెరుకే- బట్టబయలుకు పేరుపెట్టుకొనివున్నది. ఎందుకు? దీనికి మొట్టమొదట పేరు లేదు. యెరుకే పుట్టి ఇదిగో- నేను మూల రహస్యముగా వున్నాను-అది యదార్థముగా వున్నదని - బట్టబయలని పేరు పెట్టింది.

పేరుపెట్టి ఆ తరువాత, ఆ బట్ట బయలును పట్టుకోని- దానితో నిలబడాలని చెప్పి-ప్రయత్నము చేసింది-అక్కడ లేక పారిపోయింది. ఏ బయలుకైతే- పరిపూర్ణము; సర్వవ్యాపకము; సచ్చిదానంద రహితము; మరి-జీవేశ్వర రహితము; ఆత్మానాత్మ రహితము అని-ఈ రకముగా పేర్లు పెట్టుకున్న తర్వాత; దానియందు స్థిర నివాసము ఏర్పరుచుకొవాలాన్నట్లేగా-దాన్ని పొందాలని ప్రయత్నము చేసింది.

కాని, విచారణలో-"**అక్కడ అది నిలబడేకి చోటు లేక పారి పోవునురా- కనరాదిందు దోరానేరదురా**" పరిపూర్ణమందు- ఇది దూరనేరదు. దీనియొక్క పని ఎట్లా? "**పుట్టి చచ్చుచు మళ్ళి- బుట్టి గిట్టుచు బుట్టు**"-దీని పని ఎప్పుడు కూడ- శరీరముతో, ఒక సారి పుట్టి- ఒక సారి చచ్చిన-భావ రీతిగా; సంకల్ప

రీతిగా–ప్రతి క్షణము–పుట్టుతా–చచ్చుట; పుట్టుట–చచ్చుట; పుట్టుట–చచ్చుటతానే వుంటుందిఅది.

"నిట్టి తిప్పలనొందు యెరుకే బయలను జూస్తే – పారిపోవునురా"–ఈ విధముగా–పుట్టి గిట్టులనే–తిప్పలుపడేటివంటి –ఈ యెరుక ఆ బయలును జూస్తే పారిపోతున్నది. **"కనరాదిందు దూరానేరదురా"**– అని, ఇక ఆ వస్తువును నిర్ధారణ చేస్తాడు–దీక్షితుల మాటలో:

143.కం|| వినుము నేననుచు యెరిగే తనువందున లేక బయలు తానిండినదౌ కనుగొను మది కనుగొని యీ తనువును విడనాడుమింతే తడుపేలనోయీ ఈ పనికింక గడుపేల నోయీ అనుమానముంటే నీవరయాము శివరాములను దీక్షితులు జేసె నచలాగ్రంధమునంత తడుపేల నోయీ ఈ పనికింక గడుపేలనోయీ|| 9

భావార్థము:నాయన! దీనికి తడుపేల ఈ పనికి–గడుపేల చూడు చెప్పుతాను అని– " **వినుము నేననుచు యెరిగే తనువు**"– నేననుచు యెరిగే తనువేది? అదే మహాకారణ శరీరము–కైవల్య శరీరము. **"ఈ తనువందున లేక"**–అంటే, పరిపూర్ణపరబయలందు లేకనే–" **బయలు తానిండినదౌ"**–అది నిండుగా వున్నది.

కనుగొనునది–అలానిండుయున్నటివంటి పరిపూర్ణాణాన్ని కనుగొని– ఈ తనువును అంటే **"నేననే తననెరిగే ఈ తనువును విడనాడుము"**– ఇంతే–దీని తడువు చేయువద్దు; ఆలస్యము చేయువద్దు–ఈ పనికి గడువు పెట్టువద్దు.

నేను ఈ రకముగా చెప్పినటువంటి మాటలో నీకి ఏమైనఅనుమానము వుంటే–శివరాముల దీక్షితులువారు జేసినటువంటి

బృహద్వాశిష్టమనే అచల గ్రంథమును చూడుం-అక్కడ నీకి అనుమానము - ఏ మాత్రము లేకుండ తొలగి పోతుందని చెప్పి-తన మూలపురుషుడు నిరూపిస్తూ వున్నాడు. కృష్ణప్రభులవారు.

144.కం॥ దేహాకారముగానిది యాహంభావంబు లేని దఖిల జనులు దాసోహం సోహంబనినను మోహము జెందనిది బైలు మొదలెరుగవలెరా యెరిగిన యెరుక తుదకరుగవలెరా కోహంకస్త్వంబాని కూతాలు గూసేటి దేహి దేహములాను తెలియాని ఈ బైలు మొదలెరుగవలెరా యెరిగిన యెరుక తుదకరుగువలెరా॥ 10

భావార్థము: ఇక **"దేహాకారముగానిది"**- ఐదు దేహములుగా యెరుక వుండాది. యెరుకయొక్క పరిణామము- కైవల్య శరీరము; మహాకారణ శరీరము; కారణ శరీరము; సూక్ష్మ శరీరము; స్థూల శరీరముగా వున్నది. అట్లే- బ్రహ్మాండములో- విరాట్; హిరణ్యగర్భ; అవ్యాకృత; పరమాత్మలుగా వున్నది. ఇలా-పిండ-బ్రహ్మాండములో-ఇన్ని వికారులుగా వుండేటివంటి దీన్ని, ఈ ఐదు ఆకారాలుగ వుండే శరీరము-దేహాకారము గానిది.

ఈ పరిపూర్ణ వస్తువు చెప్పుతావుండాను విను నాయన! ఇది దేహాకారముకాదు. **"అహంభావము లేదు"**-నేను; నేను-అనే భావము దీనికి లేదు. **"అఖిల జనులు - దాసోహం సోహంబనినను"**-ఈ అఖిల జనులు దేవతలను పట్టుకొని- నేను దాసుడను- నన్ను రక్షించని-దేవతల వెంబడి పడిపోయేటువంటి- ఈ దాసులు కాదు అది. **"సోహం"**- నేను మీ అందరి కష్టాలు తీర్చుతాను- నేను దేవుడును అనేది లేదు.

"యాహంభావంబు లేని"-సోహం సోహం-అనిననూ **"మోహము జెందనిది బైలు"**- **"మొదలెరుగువలెరా -**

యెరిగిన యెరుక- తుదకరుగువలెరా"-ఇలా, మోహము చెందనటువంటి- ఈ పరిపూర్ణము- నేను జీవుడను అని గాని; నేను దేవుడనసై గాని; నేను నీ దాసుడని గాని : ఏమి అనుకుండ వుండేటివంటి వస్తువును ముందు ఈ విధముగాచూడు-అలా మోహాలు అది చెందదు. ఆ **"యెరిగిన యెరుక - తుదకరుగువలెరా - కోహం కస్త్వంబని"**-నేను ఎవడు? నీవు ఎవరు? అని ఎప్పుడూ కూతలు కూసేటి- ఈ దేహి దేహములు యెరుగనటువంటి ఈ బయలును మొట్ట మొదట- ఈ రకముగా తెలుసుకో-అని చెప్పి అంటున్నారు. ఇక, సృష్టి కారణ వస్తువును నిరూపిస్తా వున్నారు.

145.కం॥ యే-వస్తువు చాతను తానావిర్భవ మొందు దేహమను తరువరయున్ ఆ వస్తువే దానికి విత్తె పెలయును దాన్నే సాక్షి ద్రష్టాని కనుమీ యెరుక ఇదే స్పష్టాము వినుమీ భావించి చూడు మీ బట్టా బయలను భూమి యావిత్తు చెట్టున్నద రయాద విత్తూనే ద్రష్టాని కనుము యెరుక ఇదే స్పష్టాము వినుమీ॥ 11

భావార్థము: "యే-వస్తువు చాతను దానావిర్భవ మొందు దేహమను తరువరయున్"-ఈ దేహమనే వృక్షము- ఏ వస్తువు చేత పుట్టుతా వున్నదో- ఆ వస్తువు దానికి విత్తనము. దాన్ని వేదములు; శాస్త్రములు; పురాణాలు; పెద్దలందరూ- సాక్షి ద్రష్టాని చెప్పినారు. ఈ వస్తువే, యెరుకని నేను స్పష్టముగ విన జెప్పుతా వుండా- ఇది స్పష్టము వినుమి.

ఇక **"భావించి చూడు మీ బట్టా బయలను భూమి"**- నీవు విత్తనమైనావు-శరీరము వృక్షమైయింది. ఈ శరీరమనే వృక్షము- నేననే విత్తనము నివశించేకి భూమి- ఎలా ఆధారముగా ఉందో- ఆ భూమికి ఈ రెంటి సంబంధము ఎలా లేదో- ఆ రకముగానే, **"భావించి**

చూడు మీ బట్టా బయలను భూమి - యూవిత్తు చెట్టున్నదరయూదు”-

విత్తుండేది తెలియదు; దానికి చెట్టుండేది తెలియదు. ఈ రకముగా– నీ లక్షణాలుకు–విలక్షణముగా పరిపూర్ణాన్ని వుండ జూచి– నీతిప్పలను– నీవు అర్థము జేసుకోని; నీవు లేకుండా పోవాలి.ఇక పరిపూర్ణ స్థితిని చెప్పుతున్నారు. యెరుక స్థితిని చెప్పినాడు–శరీరమనే వృక్షము– యెరుకానే విత్తనము ఎలా వున్నదో–ఇక పరిపూర్ణ ధర్మాన్ని చెప్పుతాడు:

146.కం॥ యేపరిపూర్ణము మేనికి లోపల వెలినిండి యుండు లోపము లేకన్ ఆ పరిపూర్ణమే జగతికి లోపలవెలినుండు దాని లోనే వున్నవిరా పై రెండెవ్వి లేని పెన్నకురా ఈ పూర్ణ బోధచే పై ప్రపంచ శరీర రూపము లెడ బాపు మిపట్లనే దానిలోనే వున్నవిరా పై రెండెవ్వి లేనిపెన్నకురా॥ 12

భావార్థము: చూడు నాయన! **“యేపరిపూర్ణము మేనికి – లోపల వెలినిండియుండు”–** ఈ శరీరానికి లోపల; వెలుపుల ఎలా నిండి వున్నదో– ఆ పరిపూర్ణమే నీకు కనపడే– ఈ అండ– పిండబ్రహ్మాండాలుగా వున్నటివంటి– ఈ జగత్తుకు; లోపుల–వెలుపుల నిండి యున్నది. **“దానిలోనే వున్నవిరా”–**ఈ శరీరము ఈ జగత్తంతా కూడ ఆ పరిపూర్ణములోనే వున్నవిరా.

“పై రెండెవ్వి లేని పెన్నకురా”–ఈ శరీరము– జగమనేటివి ఎప్పుడూ లేని పెన్నకురా –ఈ పూర్ణ బోధచే– **“ఈ పూర్ణ బోధచే– పై ప్రపంచ శరీర రూపము – లెడ బాపు”–** ప్రపంచము శరీరములు రెండూ కూడ– అశాశ్వతము– లేనివని–వాటిని లెడబాపు. దీని లోనే వున్నవిరా–పైరెండివ్వి లేనివెన్నకురా–అని చెప్పి అంటాడు ఆయన.

147.కం॥ యెరుకనగా యెరిగేటిది మరుపనగా యెరుక తననుమరచుట మీరెంట్నెరుగనిదే బయలివి నీపెరిగి గెరుకను మరుపు నిప్పుడెరుకాచే విడరా విడితే పై మాటెరిగెదెవ్వడురా యెరుకే పరిపూర్ణామంచెదిరించి వది రేవు పరిపూర్ణమైతే చూపర బయలందున దాన్ని యెరుకాచె విడరా విడితే పై మాటెరిగె దెవ్వడురా॥ 13

భావార్థము: ఇక, **"యెరుకనుగా యెరిగేటిది"**– యెరుకనగా–సమస్తాన్ని యెరిగేది. మీకు వెనుకల అధ్యాయములో– దానియొక్క లక్షణాలాన్ని చెప్పుతూ వస్తాడు. **"మరుపనగా యెరుక తననుమరచుట"**–మరపు అనేటివంటిది వేరే పదార్థము కాదు– తానెవ్వరో, తానెట్ల వుండానో–అది మరచి పోయేదే– మరుపు. బొమ్మ–బురుసులాగ– ఒక నాణ్యానికి ఎలా వుంటాదో– ఒకే వస్తువుకు– అట్లనే–సమస్తమును గుర్తెరిగేటపుడు యెరుకైతావున్నది; తనను తాను మరచి పోయేటపుడు– మరుపైతావున్నది.

అందువలన, ఇవి రెండు ఒక్కటే. యెరుకనగా–యెరిగేటిది; మరుపనగా–యెరుక తనను మరచుట **"ఈ రెంట్ని యెరుగనిదే బయలు"**– **"ఇవి నీపెరిగి యెరుకను – మరుపు నెప్పుడెరుకాచే విడరా"**– యెరుక–మరుపును రెండు తెలిసి విడవరా– **"విడితే పై మాటెరిగెదెవ్వడురా"**– ఇక, ఆ తర్వాత, ఈ యెరుకను వీడచినాక– ఈ పై దాన్ని యెరిగేది ఎవ్వడురా?

"యెరుకే పరిపూర్ణామంచెదిరించి వదిరేవు"–ఈ యెరుకే పరిపూర్ణమని –వేద శాస్త్ర పురాణాలన్ని నమ్ముకొని ఈ అణురూపమై–రెప్ప పాటులో లేక పొయ్యేది–పరిపూర్ణమైతాదని భ్రాంతి పెట్టుకొని– నీవు యెదిరించి వదురుతావేమో– అది మంచిది కాదు **"యెరుకే పరిపూర్ణామంచెదిరించి వదిరేవు"**–

"పరిపూర్ణమైతే –చూపర బయులందున దాన్ని"– పరిపూర్ణమైతే–పరిపూర్ణ బయలుగానే వుండాలగాని; దేహాలు ధరించుకొని–సుఖ–దుఃఖాలు పడి– చావు పుట్టుకలు ఏమిటికి పొందుతున్నది; పరిపూర్ణము అలా చేస్తావున్నదా! నీవు ఆ రకముగా అయ్యేకి.

నీవు ఎట్ల చేసిన స్థూల శరీరానివే; ఎట్ల చేసిన భ్రాంతికుడువే; ఎట్ల చేసిన ఆకలి– దప్పికలు చేత బాధ పడేవాడవే; ఎట్ల చెప్పిన–సుఖ–దుఃఖాలుతో పీడింపబడేవాడువే; నీవు రాజువుగా; నీవు మంత్రివిగా; సన్యాసిగా; యోగిగా; భోగిగా– నీకు సహజముగా తెచ్చుకొన్న తిప్పలన్ని నీకి వున్నావి– ఈ విధముగాతిప్పలన్ని పరిపూర్ణానికి లేవు అని చెప్పి–చెప్పుతున్నాడు, ఆయన:

148.కం॥ లేదన్నను కనపడుగద నేదెలసితి ననిన బైట నే నిల్వగదా నే దీని పెనక గద నాకేదో మూలంబు ఇదిగాదిక లేదెచ్చోటా కనుకనే వుళ్ళక్కేనన్మాటా యేది లేదిది దప్పనే దెలియునిది యని తా దెలుసుకొని యొరుకే తనను వీడితే జాలు ఇక లేదేచ్చోటా కనుకనే వుళ్ళక్కేనన్మాటా॥ 14

భావార్థము: "లేదన్నను కనపడుగద" – ఎక్కడ వుండాడయ్యా దేవుడంటే ఎక్కడ చూచిన వాడే వుంటాడు. చూడనివాడు ప్రశ్నిస్తాడు–ఎక్కడ వుండాడు అని; ఎక్కడ లేడో నీవు చెప్పరాని వీడు అన్నాడు; లేని చోట నీవు చూపియ్యి అని; అంటే, చూచినవానికి ముల్లుకుచ్చేకి సందు లేకుండా వున్నది. లేదన్నను కనపడదుగద–వెంటనే వున్నది. **"నెదెలిసితి**

ననిన బైట నే నిల్వగదా–నే దీని పెనక గదా"– నేను తెలుసుకుంటానంటే– నీవు ఆ బైట నీవు నిలబడవు కదా! **"నే దీని పెనక గదా"**– దీని తర్వాత కదా– నేను వచ్చినది.

"నా కేదో మూలంబు"- నేనుఎక్కడ పుట్టినానో నాకే తెలియదు. **"ఇది కాదు"** ఇది నన్ని పుట్టిఅయ్యు లేదు. **"నా కేదో మూలంబు- ఇదిగాదిక లేదెచ్చోటా -కనుకనే వుళ్ళుక్కినేనన్మాటా"**-ఇన్ని ప్రశ్నించినాక- నేనువుళ్ళుక్కి అని అనుగలుగుతాడు.

ఎలా పరిశీలించినాడు లేదంటె, కనబడతావున్నది. **"నే దెలిసితినంటే"**- బైట నేను నిలువలేకుండ పోతావుండాను. నేను నిజముగా విచారిస్తే-దీని వెనుక వచ్చిన దాన్ని- నాకేదో పుట్టుక - నాకు మూలము తెలియదు. ఈ వున్న పరిపూర్ణము- నాకు పుట్టుక కాదు. ఇన్ని రకాలుగా విచారించినాను- కాబట్టి నేను అనే మాట అపద్ధమ్.

"యేది లేదిది దప్పనే దెలియనిది యని - తా దెలుసుకొని యెరుకే తనను వీడితే జాలు"- చూడి ఏది లేదు- ఇది తప్పు- నే తెలియనిది ఇదే- అని తెలుస్కొని- యెరుకే తనను విడితే చాలు. గురువాక్యము చేత- తనను వదలి పెట్టితే చాలు నాయన! అని చెప్పి అంటాడు. ఇక:

149.కం|| సత్యమగు బట్ట బయలున సత్యంబగు యెరుక సెరిగి సద్గురు కృపచే సత్యము గాదని యెరుకను సత్యముగా నమ్మివుంటే చాలు చాలన్నా వాని తోటి సాటెవ్వరన్నా నిత్యానిత్యములానే నిర్ణాయమెరుగాక నిత్యుడై యుండేటి నిజ బోధ గలిగితె చాలు చాలన్నా వాని తోటినాటెవ్వరన్నా|| 15

భావార్థము: సత్యా సత్య నిర్ణయము చేస్తాడు. సత్యమైనటువంటిది బట్ట బయలైన పరిపూర్ణము. అసత్యము యెరుక. ఈ రెంటిన్ని యెరిగి సద్గురు కృపచే-సత్యముగాదని- యెరుకనే సత్యముగా నమ్మి వుండాలి మళ్ళి- ఎవరు కొరకో-నిజమే లే స్వామి-

మాయ అది- లేనిదని చెప్పి-ఎవరు కొరకో-
మాట్లాడి- లోపల మల్లా దాన్నే పెట్టుకొని- మల్లా విగ్రహాలను పెట్టుకొని- వేరే పోటోలను పెట్టుకొని- మల్లా అదే కాపాడుతాదని- ఈ రకముగా చేసుకొనేటివంటి వారు వున్నారు.

కాబట్టి, ఇక్కడ ప్రమాణము చేపిస్తా వుండాడు-సత్యముగా నమ్మాలి. **"సత్యముగా నమ్మివుంటే -చాలు చాలన్నా - వాని తోటి సాటెవ్వరన్నా"**-ఇక, **"నిత్యానిత్యములా నే నిర్ణయుమెరుగాక"**- ఇది నిత్యము, ఇది అనిత్యము అని- నిర్ణయము చేయకుండ-ఎప్పుడూ నిత్యముగా పరిపూర్ణము ఎట్లుట్టుందో ఆ రకముగా- ఏ కదలిక లేకుండ: భావ చలనము లేకోకుండా-వుండేటివంటి వాడు కావాలి. అది ఈ పరిపూర్ణ బోధ తెలుసుకొన్నందకు పద్ధతి. ఇక:

150.కంll పరిపూర్ణములో దోచిన యెరుకే
కల లేనియెరుక నెరిగి మృషని ఈ మరుగెరుక కెరుక దెల్పిన యెరుగుటమె మేల్క సుమ్మీ ఇది యామారకుమీ సద్గురు వాజ్ఞ కెదిరీ మీరకుమీ యెరుక ఈ రీతిగా యెగిరీ పోయిన పెనక పరిపూర్ణమొకటుండు పలుకారాదెట్లందు నిది యామారు కుమీ సద్గురు వాజ్ఞకెదిరి మీరకుమీll 16

భావార్థము: "పరిపూర్ణములో దోచిన యెరుకే కల"- ఇప్పుడు ఏమని అనుకోవాల మనము- పరిపూర్ణములో దోచిన సమస్తమును

గుర్తెరుగుతా వుండే-యెరుకైన నేనే కల **"యెరుక నెరిగి మృషని"**- నేను అపద్ధమని యెరిగి; **"ఈ మరుగెరుక కెరుక దెల్పిన"**- ఈ మరుగు దెలిసిన గురుడు-తెలుసుకొనేటివంటి శిష్యునికి-యెరిగే

తట్లు తెలిపిన-"**యెరుగుటమే మేల్కు సుమీ**"-అలా యెరుగుటేమో మేల్కొ నాయన! "**ఇది యామారుకు మీ**"- ఇది అశ్రద్ధ చేయవద్దు-"**సద్గురు వాజ్ఞకెదిరీ మీరకుమీ - యెరుక ఈ రీతిగా యెగరీ పోయిన పెనక - పరిపూర్ణమొకటుండు -పలుకరాదెట్లందు**"- ఈ రకమైనటువంటి పూర్ణ భావాన్ని - స్థితిగా పొందుము అని చెప్పి- అంటున్నాడు.

151.కం|| తిప్పలగు రాకపోకల సెప్పుడు తాసెరుగ నట్టి యీ బయలందున్ తప్పక తనకై తానే తప్పున గన వచ్చి యెరుక తా గానరాదూ బయలున్నాది తనకెరుక లేదూ యెప్పూడూ బయలున్న దెరిగి తాలేనట్టి చొప్పూ సద్గురు బోధ చోప్పూన దెలసీతే తా గానరాదూ బయలున్నాది తనకెరుక లేదూ || 17

భావార్థము: "**తిప్పలగు రాకపోకల సెప్పుడు - తాసెరుగ నట్టు ఈ బయలందున్**"-రాక-పోకలు అనే తిప్పలు ఎన్నడు యెరుగనటువంటిది ఈ బయలు ఈ బయలందున- తప్పక తనకై తానే తప్పున గన వచ్చి యెరుక తా గానరాదూ ఎవరు పిలవనిది- అవాంతర దొరతనముగా నాకైనేనే వచ్చి- మరి చూస్తూ వుండగానే- తా గానరాదూ- బయలున్నది - తనకెరుక లేదూ యెప్పూడూ బయలున్న దెరిగితాలేనట్టు -యెప్పుడు కూడ- ఈ పరిపూర్ణమే వున్నది- రాక-పోకలుకు అతీతముగా-అని;

"**ఆ లేనట్టి బోధ చొప్పూ సద్గురు బోధ చోప్పున దెలసీతే**"- ఆ బయలు వుండాడము- తాను లేను అనేటివంటి- విషయాన్ని సద్గురు బోధద్వార తెలిసితే- ఇక, "**తా గానరాదూ**"- ఇక బయలున్నదని- తనకు యెరుక లేదు అని చెప్పుతున్నాడు ఆయన:

152.కం॥ అన్నము శుక్లంబగు రస మున్నతిగా రక్తమగును
నొకచో రెండున్ పన్నుగ గలిసిన మేనని యెన్న బడున్ యెరుక గల్గి
ఇదే మాయ సుమ్మీ మూలము లెని దిదే నీవు నమ్మి యున్నావు
పరిపూర్ణామున్నాది గని లేనిదే న్నడు లేదని యెరిగితే చాలు
గుర్తదె మాయ సుమ్మీ మూలము లేని దిదే నీవు నమ్మి॥ 18

భావార్థము: అన్నము శుక్లమైతావున్నది–అంటే పురుషునిలో వీర్యమైతావున్నది; రసము రక్తమైతావుంది; స్త్రీలో శోణితమైతావున్నది; ఈరెండు– **"పన్నుగ గలిసిన ఈ మేనై పుట్టుతావున్నది"**– నిజముగా మాయంటే ఇదేరా! ఇంతకంటే, మాయ సృష్టిలో లేనే లేదు– ఈ రకముగా చిన్న–అన్న రసము; జలరసము కలిగి– ఇంత శరీరము పుట్టి– ఈ వ్యవహారము చేసి పోతావున్నది.

ఇదే మాయ–**"గుర్తిదే సుమ్మీ – మూలము లెని దిదే నీవు నమ్మి యున్నావు"**– ఇది పుట్టినది; నిలబడనది; ఎప్పుడు ఏ రెప్ప పాటులో పోతుందో కూడా తెలియనిది; దీన్ని నీవు నమ్మి వున్నావు– పరి–పూర్ణమునై నది.– ఇలాంటిది ఇది అని నమ్మకుండ **"పరిపూర్ణమున్నదని గని– పరిపూర్ణమున్నది గని – లేనిదేన్నడు లేదని యెరిగితే చాలు"**–ఇక, **"లేనిది–ఎప్పటికీ–లేదని యెరిగితే చాలు"**– ఇంక లేనిది– ఎప్పటికీ లేదని యెరిగితే– నీవు జన్మరహితమౌతావు.

జన్మ రహితమైతుంది నాయన! అని చెప్పుతన్నా. ఇక, అన్నీ కూడ తత్వాలుతో నిండి విన్నది గాని– ఇది ఒక వస్తు రూపము కాదని, ఇంక రెండు కందార్థాల్లో చెప్పుతున్నాడు ఈయన.

153.కం|| కనకమన భూషణంబులు యినుమన శస్త్రాదికంబు లిత్తడియనినన్ గను గొన పాత్రలు గను పడు తనువన నవయవములన్ని తగదొంతియని నా కుండలు భూత తతి జగత్తనినా వినుమట్ల యెరుకన్న వివరించ తత్వాలు మనుసందు గట్టీగ మరువాకు మి మాట తగదొంతి యని నా కుండలు భూత తతి జగత్తనినా|| 19

భావార్థము: "కనక మన భూషణంబులు" –బంగారము ఆభరణ రూపములో వున్నది; ఇనుము అస్త్ర–శస్త్రాల రూపములో వున్నది; ఇత్తడి పాత్రల రూపములో వున్నది; **"గను గొన పాత్రలుగను పడు"** – తనువన నవయవములు తనువు ఇలా 96 తత్వాలతో నిండి నిబిడి కృతమైయింది.

"తనువన నవయములు" –తగదొంతియని నా కుండలు – మనము దొంతి కుండలు అంటాము–దొంతి ఎక్కడ వున్నది? అన్ని తీసితే కుండలే–**"భూత తతి జగత్తనినా"** – జగత్తంటే ఏమి వున్నది? పంచభూతాల మిశ్రణమే– ఇక వేరే కాదు.అందువల్ల, తత్వతతి యెరుకంచనిన– **"వినుమట్ల యెరుకన్న వివరించ తత్వాలు"** – **"మనుసందుగట్టీగ మరువాకు మీ మాట"** – ఇక ఏ వస్తువుకు–ఆ వస్తువు తీసి వేస్తే అది ఆ వస్తువు పేరు వుండదు.

ఒక చోట జ్ఞానులు ఇద్దరు కూర్చుంటారు. బండి వస్తావున్నది. ఎద్దుల బండి– అరే బండి వస్తావున్నది అని ఒక్కడు అన్నాడు. నాకు బండి కానరాలేదురా అని అన్నాడు ఇంకొక్కడు. అదేమిరా ఇంత బాగ వస్తావుంటే– కానరాలేదు అంటావు. అయ్యితే చూడమని చెప్పి– అక్కడికి వచ్చిన తర్వాత– ఎద్దులు విప్పి ప్రక్కన కట్టివేసినాడు; కాడిమాను తీసి ప్రక్కకు వేసినాడు. చక్రాలు తీసి ప్రక్కకు పెట్టినాడు; అచ్చు ఒక ప్రక్కన తీసివేసినాడు– బండి ఎక్కడవున్నదో చూపియ్యిరా

అన్నాడు. అంటే, బండి అనేటివంటిది–అన్నీ కలియకకే; పేరువున్నది గాని; బండి అనే వస్తువు లేదు.

ఏ వస్తువుకు– ఆ వస్తువు విడ తీస్తే– ఎలా బండి లేదో– ఈ తనువు లోపల ఇది ఆకాశ తత్వము; ఇది వాయు తత్వము; ఇది అగ్ని తత్వము; ఇది జల తత్వము; ఇది భూతత్వము; ఇది త్రిగుణాలు; ఇవి అష్టమదాలు; ఇవి అరిషడ్వర్గాలు అని– ఏ వస్తువుకు–ఆ వస్తువు తీశి వేస్తే– ఇక, తనువు అనేటివంటి పధార్థము ఎక్కడనుంటి వస్తాది? కాబట్టి, కలిపితే– ఇవన్ని అయ్యినవి కాని– నిజముగా లేదు. అట్లే, **"తత్వ తతి యెరుకంచనిన"**– యెరుకనిపేరన్నా– ఇవన్ని కలిసే వున్నది గాని; వేరుగ లేదు అని చెప్పి–అంటాడు అట్లనే:

154.కం॥ పోరలరటి దుంపయునినను తరువులు
వనమనిన రవలు ధారుణి యనినన్ గిరి యనిన రాళ్ళు బట్టలు
ధర ముళ్ళియనిన తత్వ తతి యెరుకంచనినా లేనిదే యెరుక
స్థితి లెస్స కనినా యెరుకా జేసిన విశ్వమె రుక వంటిదె బయలు
నెరుకా గుర్తెరిగి తా నేగీతె సరి తత్వతతి యెరుకంచనినా
లేనిదే యెరుక
స్థితి లెస్స కనినా॥ 20

భావార్థము: ఇక, దీనికి ఒక్క నిర్ధారణ చేస్తూ వున్నారు.. అవి కాకుండ **"పోరలరటి దుంపయునినను"**– అరటి దుంపయునిన–ఏ పొరకు–ఆ పొర తీసివేస్తే–దుంప అనేదే లేదు– అన్ని కలైస్తే దుంపైయింది. **"తరువులు వనమనిన"** ఒక వందో– రెండు వందలో– మానులు ఒక చోటే వుంటే– అది వనమంటారు కాని– ఏ మానికి –ఆ మాను విడదిస్తే– వనమనే పేరు లేదు.

"రవలు ధారుణి యనినన్"– భూమి అంటే–అన్ని ఇసుక రాళ్లు; సన్న–సన్న రాళ్లే కాని; నిజముగా భూమి అనే పదార్థము

లేదు. **"గిరి యనిన రాళ్ళు"**-గిరి అంటే కొండలు. కొండలంటే, అర్థమేమి?-అన్నీ రాళ్లే గుట్టలే. **"బట్టలుధర ముళ్ళియనిన"**- మనము బట్టల మూట అంటాము- మూటాని పేరు ఎలా **వ**చ్చింది అది- అంటే, బట్టలాన్ని కలిపి-కట్టితే వచ్చింది.అలాగే **"తత్వ తతి యెరుకంచనినా"**- నాయన! యెరుకంటే ఈ విధముగాతత్వాలేరా! **"లేనిదేయెరుక స్థితి లెస్స కనినా"**- ఏ వస్తువుకు ఆ వస్తువు- తీసివేస్తే-ఎట్లాఅవన్నీలేవో ఏ నాబుకు ఆ మాను తీసివేస్తే- వనమనే పేరు లేదు. ఏ బట్టకు-ఆ బట్ట తీసివేస్తే- బట్టల మూట- లేదు.

ఏ రాయికి-ఆ రాయి తీసివేస్తే కొండ లేనట్లుగా- ఈ రకముగా-దీనియొక్క తత్వాలే- తప్ప వేరే లేదని చెప్పి- తెలుసుకో- అందువలనదీని యొక్క **"లేనిదేయెరుక స్థితి లెస్స కనినా"**- బాగ విచారిస్తే లెనిదే. **"యెరుకా జేసిన విశ్వమేరుక వంటిదే"**- యెరుకా జేసిన విశ్వము ఆ యెరుక ఎట్లైతే-లేనిదిగా తోచి వున్నదో- లేనిదనిగా అర్థమైయ్యిందో దానినుండి పుట్టినటివంటి జగత్తు- కూడ లేనిదె- ఈ రకముగా- **"యెరుక"**- గుర్తెరిగి తానేగీ తే సరి ఈ రకముగా- గుర్తెరిగి-తాను పోతే చాలు నాయన! అని చెప్పి అంటాడు.

155.కం|| పెను మాయను జూడము ఇదే జనకుని
జఠరంబు వలన జననీ గర్భంబున జొచ్చి మూరు రూపున
జనయించును నవయువములు జనితాపై భువినీ విను కను తిను
మూర్ఖోను వచ్చును చనీ దిన దినమభివృద్ధ్యా దీనిచే బయ
లును గని యా మాయల మల్లి కథ మాయించుము పోని
జనితా పై భువినీ విను కను తిను మూర్ఖోను వచ్చును చనీ||21

భావార్థము: **"పెను మాయను జూడుము ఇదే"**- బాగ శిష్యుని శరీరాన్ని పట్టి-వప బాబు- పెను మాయను జూడము ఇదే- పెను మాయ అంటే- పెద్ద మాయయని. ఇక ప్రపంచములో

వుండే మాయాలాన్నిటికీ- ఇదే మూల మాయ- ఆ మాయలన్ని జూచి-వినోదించేది; విషాద పడేది ఈ మాయ-అందుకు-పెను మాయను జూడము ఇదే ఈ రకముగా - నాయన! పెను మాయను జూడము ఇదే ఇది జనకుని గర్భములోనుండి- జననీ గర్భంబునకు పరకాయ ప్రవేశము చేసిన తర్వాత- మారు రూపము ధరించింది- కనుకోకుండ- మారు రాపము ధరించి- జనించింది- పుట్టింది- ఎలా అవయవలన్ని వెంటా పెట్టుకోని వచ్చింది- ఇక- వింటాది; తింటాది; కంటాది; ఊరు కుంటాది; చూస్తాది- లేకుండా పోతాది- ఈ రకముగా వుంటుంది.

ఈ రకముగా దిన దినమభివృద్ధొదీనిచే - బయలును గని - **"యవా మాయులమల్లి కథ మాయించు"** - ఈ మాయులయెుక్క ఈ మల్లిని కథను జయించుమని-దీన్ని వదలిపెట్టుమని చెప్పి- చెప్పుతున్నాడు- ఇక, ఇంకా దగ్గరిగా చెప్పుతున్నాడు.

156.కం|| పెట్టియ లోపలి గారడి చెట్టువయిన్ గాన వచ్చి
చెట్టున జూడన్ గట్టువయి దోచు నిది కనకట్టు సుమి దీనివలెనే
గనుపించు నెరుకా అంతలో యెచట గనుపించదెరుకా దిట్టా
మా బోధా చే పట్టీ యెరుకను తిరిగి పుట్టాకుండ గదానీ పుట్టీ
ముంచుము లేందె గనుపించు నెరుకా అంతలో యెచట
గని పించదెరుకా|| 22

భావార్థము: నాయన! **"పెట్టియ లోపలి గారడి"**- మనము గారడి విద్య చూస్తాము ఎప్పుడ్డైనా పెట్టి లోపల వుంటాడు- చూస్తూండుగానే-చెట్టుపై కనపడతాడు; మల్లా అలా చూస్తానే- గట్టుపైన కనుపడుతాడు- ఈ రకముగా- తోచేటివంటి కనకట్టురా ఇది- ఈ రకముగా కనబడతావున్నది అంటున్నాడు.

అట్లనే, ఈ గారడివాడు ఎలా వున్నాడంటే: **"పెట్టియ లోపల"**- తండ్రి పెట్టలోనుండి- తల్లి పెట్టేలోపలికి పోతాడు; ఆ తల్లి పెట్టిలోనుండి- విశ్వమనే చెట్టుమిదకి వస్తాడు; ఈ విశ్వమనే చెట్టు మీద- ఇది చూస్తావుండంగనే- బొందలు గడ్డాలనే- గట్టు మీదకు పోతాడు-అంటే, ఇది ఈ రకముగా-అంతా కంటికి కనపడే కనుకట్టే ఇది.

కనికట్టు అనేటివంటియొక్క పద్ధతి దీనికి వున్నదిరా నాయన! అంతలో- **"యెచట గనుపించదెరుకా"-** కాబట్టి దిట్టామౌ బోధా చే పట్టీ ఈ దిట్టమైన పరిపూర్ణ బోధను చే పట్టి- యెరుకను తిరిగి పుట్టకుండ-దాన్నీ పుట్టి ముంచు- దానియొక్క స్టీమర్రును సముద్రములో ముంచు వేయి- ఇక పారాడె పద్ధతి లేకోకుండ-లేందె గనుపించు నెరుకా అని చెప్పి అంటాడు: ఇక:

157.కం|| నేననని బ్రహ్మ లోపల లేనిదే సంభవము నొంది
లీల తనకు దా మేను జగముల్లై పెలెసెను నే నదిమృగజలము రీతి
నిజము గాదనుచూ లోకుల నేటి గజిబిజి వినుచూ
మానాసమున వారి మాట కామోదించి దానికీ బోధాకు
తగునంచు విన జేస్తి నిజము గాదనుచూ లోకులనేటి
గజి బిజి వినుచూ|| 23

భావార్థము:నిజము గాదనుచూ లోకులనేటి గజి బిజి వినుచు నాయన! **"నేననని బ్రహ్మ లోపల"**- ఈ పరిపూర్ణమైన పర బ్రహ్మము ఎప్పుడూ నేననదు- అలా **"బ్రహ్మ లోపల సంభవమునొంది లేకుండానే సంభవించేది- రీతి తనకు దా మేను జగముల్లై పెలిశెను"**- ఈ సంభవము పొందినటువంటి ఈ యెరుక లీలాకారముగా జగత్తును; మేను- శరీరముగాను వెలసింది.

“నే నదిమృగజలము రీతి - నిజము గాదనుచూ”- అలా, తోచినటువంటి-దీన్ని మృగజలమురా- ఎండమావుల నీళ్ళని; నిజము గాదనుచు-చేసినారు **“లోకులనేటి గజిబిజి విన్నాను”**- లోకులు అనేకము అన్నారు- ఒక్కొక్క మహానుభావుడు- ఒక్కొక్క రకమైన- పూనిక పూని; ఒక్కొక్క రకమైన నిర్ణయాలు జేసినారు.

“ఈ మానసమున” అన్నీ విన్నాను; వాళ్లకు సరియైఅన బోధ ఇదే యని-వారల మానసమున వారి **“మాటకామోదించి- దానికి ఈ బోధకు తగునంచు వినజేసి”** వారికి ఈ బోధే సైయనటువంటిదని చెప్పి- నేను వినజేసినాను నాయన! అని చెప్పి అన్నాడు.

158.కంll కలనెడ బాసిన మనుజులు కలలోపలి పనులు చేయ కలవారిన నాకలవారు గారు వారల వలే యెరుకను గురుని చేత వదలెరుకలోనా గల పని చేయు వలదెరుక లోనా కలవారంచని నోట పలుకూట మరయూక పలికీన వారీకి తొలగాదు పాపాము వదలెరుకలోనాగల పని చేయ వలదెరుక లోనాll 24

భావార్థము: “కలనెడ బాసిన మనుజులు కలలోపలి పనులు చేయ కలవారన”- ఇప్పుడు మనము గురోపదేశము తీసుకొని వున్నాము; పరిపూర్ణ దర్శనము జేసినాము; లేని యెరుకనన్నై వదలినాము; కాని, బ్రదుకు కొరకు- జీవనాలు ఏ దానికి ఎక్కడ జేయాల పనులు? ఈ కలలోనే చేయాలనా! వినికి ఇంకొక్క లోకము- ఇంకొక్క ప్యాక్టరీలు ఏమైనా వుండావా!

అన్నీ అక్కడే చేయాల. వాడు కల లోపల- వాడేమైన- మనతో పాటు- పనులు జేసి బ్రదుకుతా వుండాడాని- వీళ్లు పలుకుతారు లోకులు. అంటే, కలవారంటే- వారు వాళ్లే కలవారు కాదు కదా! గురుడు చేత యెరుకను వదలి-చేస్తున్నారు పని-చేయవాల కదా!

గురుడు చేత యెరుకను వదలి- చేస్తున్నబు పని-చేయవాల కదా! చేసి వాల్లు **"కలవారంచనినోట - పలుకూట మరయాక - పలికిన"-** తెలియక పలికినటువంటి వారికి- నరకము తప్పదయ్యా!

అది- ఆ యొక్క సంగతి వారికే తెలు సునని చెప్పి-కలనెడ బాసిన వానికి- కలలోపల పనులు జేసినప్పటికీ కూడ- ఆ కలకి అంటాకుండా వుండేయొక్క స్థితి-వారుకు మాత్రమే- తెలుసునుగాని; ఇంకొక్కరికి తెలియదని జెప్పి -అలా ఎవరైనా తెలియకుండ- వాళ్లు భ్రాంతికులే; విళ్లు గలవారేనని పలికితే-వానికి పాపము తప్పదు. వాడు తప్పకుండ- ఆ ధూషణకు వాడు గురియై పోతాడు-అంటాడు. ఇక:

159.కం|| గుడమే మధురము మధురమే గుడమాగుడ మధురముల గొన కొని తొలుతన్ బోడమినదే దన సరిగా బోడమిమందొకటేగ రెండు పోయినట్టె కదరా తనుపేరుకాలిట్లైనట్టె కదరా పొడ జూచి బయలు నిప్పుడే మీసెరుకల జోలి విడరా లేనిపే రెండు పెడచౌ బెట్టక విను పోయినట్టె కదరా తనుపేరుక లిట్లైనట్టే కదరా|| 25

భావార్థము: అంటే, **"విడరా- లేనిపే రెండు పెడచౌ బెట్టకను"-** నీవు అజాగ్రత్తగా వినవద్దు- పెడచెవి పెట్టి వినవద్దు. **"గుడమే మధురము"-** బెల్లమే తీపూ; తీపే బెల్లము; ఈ గుడ మధురములల-ఒక్కటి పోయ్యిందంటే రెండూ పోతావి-తీపి పోయి బెల్లముండదు; బెల్లము పోయి తీపు వుండదు;

"బొడమినదే దన సరిగా- బోడమిందొకటేగ రెండు పోతాయి"- "తనుపేరుకాలిట్లైనట్టే కదరా" తనువు- యెరుక రెండుకూడ గుడ-మధురములు ఎట్లున్నావో ఆ రకముగా నే వుండాయి. కాబట్టి, ఈ రకముగా లేనట్టే కదరా! **"పొడజూచి బయలు నిప్పుడే - మనెరుకల జోలి విడరా"-"లేనిపే"-** ఇవి లేనిపే అని చెప్పి -

నీవు శరీరాన్ని మాత్రము వదలి- నేను శాశ్వతముగా వుంటాను. నేను బ్రహ్మమని అంటావేమో- ఈ విధముగాపరిపూర్ణ బయలే శాశ్వతమని తెలిసి- ఈ రెంటి వదలు- అని చెప్పుతూ- ఇక పరిపూర్ణ బోధను ఉపసంహారము చేస్తున్నాడు.

160.కం॥ ఇది వున్నది యిదివున్నది యిదివున్నది యనుచు బయలు నెరిగి యెరుకచే యిది లేనిది యిది లేనిది యిది లేనిది యనుచు నెరుక నెరిగితే సరిరా ఆ పైనుండే దెట్లందు వినరా వుదయాస్తమానాములుడు గాక ఇది నీ నెమ్మదిలోన నమ్ము నా మాట నిశ్చయమిట్లు యెరిగితే సరిరా ఆ పైనుండె దెట్లందు వినరా॥ 26

భావార్థము: **"ఇది వున్నది ఇదివున్నది ఇదివున్నది"** - యనుచు -**"బయలును యెరుగి యెరుకచే - ఇది లేనిది ఇది లేనిది- ఇది లేనిది యనుచు నెరుక - నెరిగితే సరిరా"**- ముమ్మాటికి-అది వున్నదని నమ్ము; ముమ్మాటికి- ఇది లేదని నమ్ము; **"ఆ పైనుండే దెట్లందు వినరా"**- ఇక నాయన! ఎక్కువ మాటలతో ఏమి పని? **"ఉదయాస్తమానాములు"**- ఇది వుడుగొద్దు రాత్రి- పగలు- వేమారుకుండ- ఇ సత్యము- ఈ ధర్మములోనేవుండు.

ఈ విధముగా యెరిగితే సరి నాయన! ఆ పైనుండే దెట్లందు వినరా ! అని చెప్పి- పరిపూర్ణ అనేటివంటి అధ్యాయాన్ని- ఆయన పరిసమాప్తి చేస్తున్నాడు.

ఇతి॥ "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైతాద్వైత రహిత పరమ తత్వే పరిపూర్ణ బోధోన్నామ మష్టమోధ్యాయః॥"

సమాప్తి

"ఇక గురుమంత్రం ప్రతాపము- 9 వ అధ్యాయము ఇది పెద్ద అధ్యాయము- 27 కందార్థములు వుంటాయి. ఇది చాల ఆత్మబోధ తెలిసినవారికి; అద్వైత సిద్ధి కలిగినవారికి- అర్థమైయ్యేటివంటి బోధ ఇది- ఈ బోధను గురించి చెప్పుతున్నారు."

9. గురుమంత్ర ప్రతాపం –27

161.కం॥ యెరుగననేటిది యెరుకే యెరుగుదు నని
తనను పరుల నెరిగేదెరుకే యెరుగ నెరుంగుదునను దాన్నెరుగు
చు నుండేటి దెరుకే నిరుపామ బుద్ధీ నేపెరు గిది నిగమ ప్రసిద్ధీ
గురుమంత్రమని యేటి గృద్ధాలి తోటి యీా యెరుకా కూకుడు పేరు
నెరిగి తవ్వితే చాలు నిరుపామ బుద్ధీ నీపెరు గిది నిగమ ప్రసిద్ధీ॥ 1

భావార్థము: నాయన! **"నిరుపామ బుద్ధీ"**– అంటే, నీకు సమానమైన ఉపము లేని వాడువి– – నీ సమానమైన బుద్ధివాడు– ఇంకెవరు లేరు– కాబట్టి, నిరుపమైనట్లు బుద్ధి గలిగిన వాడా! **"నిగమప్రసిద్ధీ"**–వేదముల చేత ప్రసిద్ధి చెందినవాడా!

వేదములు ఎవరిని వర్ణిస్తావి? ఎవడైతే– పరమార్థ ధర్మాన్ని చక్కగా– ఆచరించినాడో–వానిని వేదములు వర్ణిస్తావి. కాబట్టి, ఈ విధముగానిగముల చేత వర్ణింపదగిన వాడువి– నిరుపమైనటువంటి బుద్ధి కలిగినటువంటి– ఓ శిష్యా! చెప్పుతా వినుమని చెప్పి:

"యెరుగననేది యెరుకే"– మొట్ట ముదుట యెరుక– ఏ స్థానములో వుంటాడి? నాకు ఏమి తెలియదు– నేను అజ్ఞానిని– నాకు అసలు తెలియుదు అంటుంది. అంటే, నాకు తెలియదనేటివంటిది యెరుకే. ఆ తెలియదనేది నీవు తెలుసుకొని అంటున్నావు కదా ! నాకు తెలియదు అనేటివంటి విషయము తెలిస్తేనే అంటాడు కాని– లేకపోతే ఎలా అంటాడు– కాబట్టి, నాకి తెలియదు అనేది యెరుకే.

"యెరుగుదు నని తనను పరుల నెరిగెదెరుకే"- నేను బాగ యెరుగుదును-అని , నన్ను యెరుగుతాను; పరులను యెరిగేటివంటిది

యెరుకే. **"యెరుగ నెరుంగుదునన దాన్నెరుగుచు నుండేటి దెరుకే"**-నాకు తెలియదు అనే అజ్ఞానాన్ని; నాకి అన్నీ తెలుసుననే జ్ఞానాన్ని; రెంటిని యెరుగుతావుండేది యెరుకే నీయొక్క తత్త్వము ఎట్లావున్నది? ఇప్పుడు నాకు కొన్ని విషయాలు తెలియవు అంటావు- దాన్ని గుర్తెరుగుతావు- తెలియని తనము నాకి అన్ని తెలుసునంటావు.దాన్ని గుర్తెరుగుతావు ఈ విధముగా"యెరుగను-నెరుంగుదునను-దాన్నెరుగుతా వుండేదే యెరుక.

నిజముగా- నీ స్వరూపము ఎంత లోపల వున్నది అంటే – దేహము అజ్ఞానము; తెలివి జ్ఞానము; ఈ రెంటికి-సాక్షి స్థానములోవుండి- నిబిడి కృతముగా-లోపల వుండావు నీవు-అది నీయొక్క స్వస్థానము.

నాయన! **"నిరుపామ బుద్ధీ – నేపెరు గిది నిగమప్రసిద్ధీ – గురుమంత్రమని యేటి – గృద్దాలి తోటి ఈ యెరుకా కూకుడు పేరు నెరిగి తవ్వితే చాలు"**. ఇంతకు ముందు అధ్యాయములో విన్నారు.

"తొర్రలు తొమ్మిదిగల మెన్మర్రకి యొకరెంటిలోన
మర్రలు నాల్గుండు ఎర్రది తెల్లది నల్లది కర్రది దాన
గ్రమందు గల దొక్క తూటూ అదే యెరుక అనే పులు
గుండే చోటు కుర్రా గురుబోధానె గ్రొడ్డాలి
చేబూని మర్రి పులుగల రెంట్ని దులచి కొట్టర పోనీ "

అని విన్నారు. అంటే, అప్పుడు వృక్షాన్ని; వృక్షములో వుండే పక్షిని కొట్టమన్నారు. అంటే, దానికి గ్రొడ్డలైతే సరి పోతున్నది. ఇప్పుడు

ఇది–లోపల– అంతరాంతములలో–సృష్టికి ఎంతో– నిగూడముగా– సముద్రము ఎంత లోతు ఎలా వుంటాదో–అంత లోపల వుండేటివంటి తత్వాన్ని– పెలిగి తీయవాలంటే ఏమి చేయవాలి?– గ్ర్రుద్ధలి తీసుకోవాల.అంటే, భూమిని త్రొగివేరును పైకి తీసేటివంటి గ్ర్రుద్ధలి కావాలి.

అందుకే, ఇక్కడ **"గురుమంత్రమని యేటి గృద్ధాలి తోటి ఈ యెరుకా కూకుడు వేరు నెరిగి త్రవ్వితే చాలు"**– వృక్షము ఎన్ని సార్లు కొట్టివేసినా– కూకుడు వేరు వుంటున్నది.కాబట్టి తిరిగి మల్లి చిగిరిస్తాది– కూకుడు వేరును కొట్టిన తర్వాత వృక్షము అదంతకదే–చచ్చి పోతుంది.

అట్లనే– ఈ శరీరము మాయ; ఇంద్రియాలు మాయ; భార్య మాయ; పిల్లలు మాయ యని– ఇవి ఎన్ని సార్లు కొట్టివేసినా– లోపల– ఆ వేరు అట్లే వుంటుంది. ఇక– ఇప్పుడు– " **అహం"**– అనేటివంటి పదార్థాన్ని పెలిగి తీసి– గురుమంత్రముతో దాన్ని నరికితే మొత్తము వృక్షమంతా వాడిపోతున్నది. ఈ రకముగా వున్నది నాయనా! అని చెప్పి అంటున్నాడు– అలా– నెరిగి తవ్వితే చాలు.

162.కం|| యెరుకే చదువుల జేసును యెరుకే విను చదువు
నెరుక నెరుకే తిరమంచెరిగించును శంకించును యెరుకే
కొన కేమిలేక యేగూనో యన్నా బయులే చదువు
యెరుగాదోయన్నా
యెరుకే యెన్నటికైన పరిపూర్ణమున్నాదంచెరిగి తా లేనాని
యెరిగితే నిలువాక యేగునో యన్నా బయులే చదువు
యెరుగాదోయన్నా|| 2

భావార్థము: ఇక రెండు పద్ధతులంటే- ఇది గురుమంత్రప్రతాపము గురుమంత్రము- ఏమి ప్రతాపము చెస్తూందంటే- ఈ సృష్టికంతా ఆధారమైనటివంటి- **"అహం పదార్థాన్ని"** ఎలా పెకలించి తీసి వేస్తాదో- ఆ విధానము చెప్పుతుంది కాబట్టి- ఈ అధ్యాయానికి గురుమంత్ర ప్రతాపమని- పేరు పెట్టారు. కనుక, ఈ రకముగా **"యెరుకే చదువల జేసును"**- ఈ చదువలన్నీ ఎవరు చేసినారు?- వాల్మీకి రూపములో రామాయణము వ్రాసి వుండేది- యెరుకే; వశిష్టునిరూపములో- యోగవాశిష్ఠము వ్రాసి వుండేది- యెరుకే; మరి వేదవ్యాసుని రూపములో- భారతము; అష్టాదశపురాణాలు వ్రాసివుండేదంతా యెరుకే;

అంటే, ఇవన్ని- ఈ ప్రపంచములో వుండెటివంటి చదువలన్నీ కూడ- యెరుకే చేయాలి. యెరుకే దానికి- నిజమని యెరిగించాలి; యెరుకే వినాలి; యెరుకే చదవాలి; యెరుకే శంకించాలి; బాధ పడతాది- మరి సందేహ పడతున్నది.

కాబట్టి, బాగ ఆలోచించి చూస్తే- ఈ **"నేను"** అనేటివంటి పదము- **"ప్రజ్ఞానం బ్రహ్మ"**- **"అహం బ్రహ్మాస్మి"** –అనేటి వంటి వాక్యాలును వాడిన తర్వాత; పండితారాధ్యుడు ఒక్క మాట అంటాడు- ఏమని అంటాడంటే- వరే- ఈ మహావాక్యాలు ఎవరు వ్రాసినారు అంటాడు.

అంటే, వేదము **"బ్రహ్మ నిశ్వస్తతోవేదాహ"**–చతుర్ముఖ బ్రహ్మయొక్క- ఉచ్వాస – నిశ్వాసలనుండి వేదము పుట్టింది స్వామి అంటాడుఅంటే – చతుర్ముఖ బ్రహ్మయందున; నీ యందున చైతన్యము ఒక్కటా–రెండా అన్నాడు–చైతన్యము ఒక్కటే అన్నప్పుడు- నేనే వ్రాసినాను అని అనవచ్చును కదా నీవు, చతుర్ముఖుని మీద ఏమిటికి వేసినావు నీవు అన్నాడు? అహ్వా నిజమే- నేనే వ్రాసినాను అంటాడు.

మరి, ఎవరికిది ప్రమాణము? అయ్యా! నాకే ఇది ప్రమాణము. అంటే నీవు వ్రాసికొని వుండేది– నీవు ప్రమాణముగ పెట్టుకొని– ఇది సత్యమని నమ్ముతున్నావు. ; ఆ ఉపాధి చేస్తే గొప్పది; ఈ ఉపాధి చేస్తే తక్కవని అనుకుంటావు– అని చెప్పి ఈయన దాన్ని ఖండిస్తాడు. ఖండిస్తే అప్పుడు అంటాడు అయ్యా నా కాళ్ళకు నేనే మ్రొక్కుకొని– నేనే 100 ఏండ్లు ఆయుష్యని దీవించు కొన్నట్లు వున్నది– నేను వారురాసినటువంటి వేద శాస్త్ర పురాణాలాన్ని– నేనే నమ్ముకొని వుండాను– నిజము విచారించి చూస్తే– నాసత్తా ఈ రకముగా వున్నది అని:

"యెరుకే చదువల జేసును – యెరుకే విను చదువునెరుక నెరుకే – తిరమంచెరిగించును"– ఈ యెరుకే శాశ్వతము ఈ యెరుకే అవతారాలాని చెప్పి యెరుగించు. **"శంకించును"–**మల్లా సందేహిస్తాది ఏమి అట్లా వుంటే– నాకి కనపరాలేదే–అలా శాశ్వతముగా– ఎక్కడ ఉందో– నాకు స్థానము తెలియక పోయ– వస్తువు కనపరాక పోయనేనని– మల్లా సందేహ పడతున్నది. శంకించును

ఈ విధముగా **"యెరుకే కొన కేమిలేక యేగూనో యన్నా"**– చివరికి ఏమి లేక పోతాదురా! **"యెరుగాదోయన్నా"– "బయలే చదువు యెరుగాదోయన్నా"–"యెరుకే యెన్నటికైన –పరిపూర్ణ మున్నాదంచెరిగి – తా లేనాని యిరిగితే నిలువాక – యేగునో యన్నా"**–ఇది యెరుక పోయే పద్ధతి– ఊరికే ఆ రకముగా శంకించుకోని–సందేహాలుతో చచ్చి పోయి– మల్లా పుట్టేదానికంటే– వున్నది ఈ రకముగా వున్నదని గుర్తెరిగి– యేగితే సరే నాయన అంటాడు.

ఇక యెరుక-అంటే, మీ స్వరూపము ఎలా వున్నది? త్రిపుటిగా వున్నది- ద్రష్ట; దృక్కు; దృశ్యము- ఇది జగత్తు. యెరుకయొక్క పరిణామమనా ఎట్లావున్నది దాని ప్రథ అంటే- అది లోపల సహస్రారమందున; హృదయ కమలమందున; అన్నిటికీ ద్రష్టగా వున్నది.

బైట ప్రపంచము చూసేదానికి- మధ్యలో కన్నులనేటివంటి దృక్కులు వుండాయి; ఈ కన్నులకు ముందర దృశ్యమనే ప్రపంచముంది; ఈ మూడు రూపాలుతో వుంటుంది- ఒక్కటి ద్రష్ట; ఒక్కటి దృక్కు; ఒక్కటి దృశ్యము; ఈ రూపము- నీస్వరూపము. దానికి చెప్పుతున్నాడు ఈయన:

163.కం॥ చూపులలో గల వస్తువు చూపుల గను వస్తువులును చూపులు గూడన్ తేపకు యెరుకయని తెలియము చూపులు లేనట్టి బయలు చూచేదింకేమి యెరుకే లేదు తోచేదింకేమీ దీపామువలె కను పాపాలో కలవస్తువే పరమాత్మని చూపితే యెరుకాయ చూచేదింకేమి యెరుకే లేదు తోచే దింకేమి॥ 3

భావార్థము: "చూపులలో గల వస్తువు" చూపులకు లోపల వుండేటి వస్తువు ద్రష్ట; **"చూపుల గను వస్తువులును"** చూపులకు కనపడు- ఈ ప్రపంచమంతా; చూపులు కూడా ఈ చూపులు- ఈ మూడు కలసి-యెరుకని తెలుసుకో. ఈ అన్నీ కలసి- **"నేను"** అని తెలుసుకో- తెలియుము.

"చూపులు లేనట్టి బయలు- చూచేదింకేమి - యెరుకే లేదు తోచేదింకేమీ"-ఇక, ఈ యెరుకయొక్క స్వరూపము- దీపము వలె కను పాపాలో కల వస్తువు"-దీపమువలే- కను పాపలో ఇది వుంటుంది. ఇదిగో నాయన- ఇది యెరుకంటే- నీకి తెలియబడి వున్నది. మరి ఎక్కడో వున్నదియని- వెదకనేలా! మరి, ద్రష్ట; దృక్కు; దృశ్యము- మూడు కూడా ఒకే చోట నీవయ్యే

వున్నప్పుడు–దీని యదార్థము తెలియకుండ– ఎక్కడెక్కడో వెదికితే ఏమీ ప్రయోజనము వస్తాది.

అందువలన **"దీపము వలె కను పాపాలో కల వస్తువు పరమాత్మని చూపితే"**– అది నీకు తెలిసింది. యెరుకాయు– అంటే తెలియ బడివున్నది– ఇక–

"యెరుకాయు – చూచేదింకేమి – యెరుకే లేదు – తోచే దింకేమి".అట్లనే:

164.కం|| శతపత్రాప్తుని పొడగని యతి రయమునతిమిరమ ణగి యగుపడదెట్ల ట్లతు లిత గురుకృపగలిగిన మతిమంతుల జూచి యెరుక మరి నిల్వబోదూ సంశయము నీ మది నిల్వరాదూ శృతులందు స్మృతులందు ఇతిహాసములయందు సతతాము శ్రమపడి వేదకీన ఈ యెరుక మరి నిల్వబోదూ సంశయము నీ మది నిల్వరాదూ|| 4

భావార్థము: "శతపత్రాప్తుడు"–అంటే, సూర్యుడు. సూర్యుని పొడగంటూనే తిమిరము ఎట్లా– చీకటి లేకోకుండ పోతావున్నదో–అట్లనే, గురుకృప కలిగినటువంటి– ఈ గురువు అనే సూర్యున్ని– ఆ పెద్దలను చూస్తూనే– **"అతులిత గురుకృపగలిగిన మతిమంతుల జూచి"**–నిజ గురుకృప చేత– పరిపూర్ణ బోధ స్థిరపడుకున్నటివంటి; స్థిరపడినటువంటి వారియొక్క దర్శనము జేసి– వాళ్లయొక్క సంభాషణ వింటే– ఈ యెరుక అలా పారి పోతున్నదిరా!

"యెరుక మరి నిల్వబోదూ –సంశయము నీ మది నిల్వరాదూ"– సంశయము నీ మదిలో– నీవు నిల్వకూడదు. **"శృతులందు స్మృతులందు ఇతిహాసములయందు –**

సతతాము శ్రమపడి పెదకీన - ఈ యెరుక మరి నిల్వబోదూ"-

"శృతులంటే"-అతీంద్రియ ద్రష్టలైయ్యి; ధ్యానము జేసి; నిష్ఠ జేసి; వారలభావానికి సత్యమని గోచరించినటువంటి దాంట్లును ప్రమాణబద్ధముగా -వ్రాసే దాంట్లును శృతులు అంటారు.

"స్మృతులంటే"- గురువు గారు దగ్గర- బోధలు విని; మల్లా తాను ఎవరికైన శిష్యులుకు చెప్పేటపుడు- ఆ గురువులు చెప్పినటువంటిబోధలను- జ్ఞాపకము చేసుకొని చెప్పినటివంటివిని **"స్మృతులంటారు".**

జ్ఞాపకము చేసుకొని చెప్పేటివంటి **"స్మృతులుగాని"**; స్వంతము కని పెట్టిన **"శృతులుగాని"**- **" ఇతిహాసములు"** – ఇప్పుడు మహా భారతము జరిగిందా! ఇతి- ఈ రకముగా; ఇతిహాసము- ఒక్కప్పుడు జరిగి వున్నది; ఇప్పుడు మాహా భారతము వింటాము; రామాయణము వింటాము- ఇవన్నీ ఒక్కప్పుడు జరిగి వున్నాయి.

ఈ ప్రపంచములో ఎన్నో జరుగుతావి; ఎన్నో కవిశ్వరులు కల్పన జేసి కూడ వ్రాస్తారు. ఈ అన్నిటి లోపల- పెతికి- యెరుక నిలబడివున్నదేమో అని చూస్తే-ఎక్కడా నిలబడ లేదు; ఎక్కడ చిక్కలేదు.

"శృతులందు"; "స్మృతులండు"; " ఇతిహాసములయందు"; ఒక్క క్షణము తీరికే లేకోకుండా- సతతము శ్రమపడి వెదికిన- ఈ యెరుక మరి నిల్వబోదురా! సంశయము నీ మది- నిల్పవద్దని చెప్పి; చూడండి ఈ యెరుక తత్వాన్ని-చక్కగా ఎప్పుడు చెప్పిన-దాని ఆకలింపు చేసుకుంటూ రావాలి.

ఈ విధముగా **"సర్వాధిష్ఠాము నేనే"**- నేను ఈ రకముగా-సత్యమును భ్రమించినాను- వున్న యదార్థము ఇట్లా యని- మీలో మీరు ఎప్పుడు కూడ- మీరు దిన్ని విచారము చేస్తా రావాలి. ఇక, మనకు ప్రపంచములో- వుండేటివన్ని ఏమి అవసరము లేదు. చూడండి.

165.కంll యెరుకే కోశములైదెరు గెరుకే భూతముల నెరుగు
నెరుగును సర్వంబెరుకే యెరుక నెరుంగును యెరుకను
గుర్తెరుగ వేరె
యెరుకా వున్నాదా వున్నాదంటె నరకామె కాదా నిరతాము
గురు సేవ వర
తంత్రులగుచు తత్కరుణాకు పాత్రులై యెరుక మాలినవారి
కెరుకా వున్నాదా వున్నాదంటే నరకామే కాదాll 5

భావార్థము: చూడండి ఎటువంటి బోధో- ఈ ఒక్క కందార్థము చెప్పుతా వున్నది. **"యెరుకే కోశములైదెరుగు"**- కోశములు ఎక్కడ వుండాయి? పిండాండములో వున్నావి. ఈ శరీరము లోపల- అన్నమయు; ప్రాణమయు;మనోమయు;విజ్ఞానమయు; ఆనందమయు; అనేటివంటి కోశములు వున్నావి.

ఇక్కడ పంచకోశ వివేచన చేస్తే- అన్నరసముతో పుట్టి అన్నరసముతోనే జీవించి-అన్నరూపమైన భూమిలోపల- తిరిగి మట్టిగా మారి పోయే- ఈ స్థూల శరీరమంతా- మనకు అన్నమయ కోశము . ఇది- కోశమంటే కోశము ఆత్మను కప్పిపెట్టుకొన్నటివంటి- ఒక్క వరా- అంటే, ఆత్మకు ఇది బైట కనపడేటివంటి పెద్ద కోశము ఈ అన్నమయ కోశము-కర్మేంద్రియాలు; ప్రాణము కలిసి- ఈ కోశమునడిపిస్తాది. శరీరము ఒక్కటి కనపడి ఇది నడిపిస్తాది.

ఇక ప్రాణమయ కోశముంది. ఈ అన్నమయ కోశము జడము కాబట్టి అన్నమయ కోశమును నడిపించేకి -కదలించేకి- ప్రాణమయ కోశము కావాలి. ఈ అన్నమయ కోశము లోపల- శక్తివంతమైనటువంటిది- ప్రాణమయ కోశము. ఆ ప్రాణమయ కోశము- కర్మేంద్రియాలు; పంచ-ప్రాణాలు కలిసి నడిపిస్తాది. కాని, ఇవి రెండు కూడ మనకు నిద్రావస్థలో జడముగా మారి పోతావి- అన్నమయ కోశము జడమే; ప్రాణమయ

కోశము జడమే- తెలివి లేని కోశాలివి.

దీంట్లోపల - మనోమయ కోశము అనేటివంటిది ఒక్కటి వున్నది. ఈ మనోమయ కోశము- జ్ఞానేంద్రియాలు మనస్సు కలిసి- ఈ కోశమైతున్నది. ఈ కోశముంటేనే – ఈ శరీరాన్ని పనిపాటలు చేపించేకి; వ్యవహారము నడపించేకి వుంటాది.

ఇక బుద్ధి; జ్ఞానేంద్రియాలు కలిస్తే విజ్ఞానమయ కోశము మానవులికి ఎక్కువ వుంటుంది; మానవుడే, ఈ విజ్ఞానమయ కోశమును ఎక్కువ వాడుకొంటాడు. ఈ నాడు మన కంటికి కనపడే ఈ సౌకర్యాలు; ఈ యొక్క టెక్ నిక్ అంతా కూడ విజ్ఞానమయ కోశముదే. దీనికి లోపల ఆనందమయ కోశముంది. అంటే మనము ఏమి చేసిన; ఏమి చూసిన ఆనందమే మనకు లక్ష్యము. నీవు సంపాదిస్తావో నీవు రాజైతావో; నీవు మంత్రైతావో; ఏమన్నగా- నీకు చివరిదే ఆనందము.

ఆనందము కొరకే- ఇన్ని రకాలుగా బాధలు పడుతారు. సరే ఆనందమయ కోశము –అవిద్యతో మనస్సు కలిస్తే- ఆనందమయ కోశము వస్తాది. ఇక నీవు ఎవరు? అంటే, ఈ **"నేను"** అనేటివంటి ఈ **"ఆత్మకు"**- ఈ ఐదు కోశాలిని ఏద్దైతే-గుర్తెరుగుతావున్నదో- అదే **"నీవు"**అన్నిటిని-అన్నికోశాలును గుర్తెరుగేటివంటి-**"ఆత్మవు నీవు"**

కాబట్టి, **"యెరుకే కోశములైదెరుగు - గెరుకే భూతముల నెరుగు"**- యెరుకే పంచ భూతాలిని యెరుగుతున్నది. ఇది ఆకాశము; ఇది వాయువు; ఇది అగ్ని; ఇది జలము; ఇది పృథ్వి; ఇది సూర్యుడు; ఇది చంద్రుడు; ఇవి గ్రహాలు; ఇవి నక్షత్రాలు; ఇవి అష్ట దిక్పాలుకులు అని ఎవరు గుర్తెరుగుతావున్నారు.? యెరుకే గుర్తెరుగుతావున్నది.అందువల్ల బ్రహ్మాండాన్ని యెరిగే చోటా- పంచ భూతాలిని యెరిగే యెరుక నీవే; పిండాండమును యెరిగే చోట- పంచకోశాలను యెరిగేటివంటి యెరుకవు నీవే.

కాబట్టి, ఈ రెండింటిని గుర్తెరిగే-వేరే యెరుక వున్నదా! ఈ యెరుక కాకుండ- ఇంకొక్క యెరుక ఏమైన వున్నదంటే- వానికి నరకమే. వున్నది ఒకే యెరుక-అది నీవెయ్యే వుండావు. వున్నదంటే నరకమే కదా!

ఆ తర్వాత నిరతము గురుసేవా పరతంత్రులగుచు- ఎప్పుడూ గురువాక్కుకూ బద్ధులై; గురువాజ్ఞ ప్రకారము జీవించేటి వానికి; ఆయన కరుణకు పాత్రులై- యెరుక మాలిన వారికి- యెరుక వున్నదా! ఇట్లా, రెండో యెరుక వున్నది అంటే- పాపము; గురుసేవ చేసి- గురు సేవ పర తంత్రులై - యెరుకను విడిచి పెట్టినవానికి- యెరుక వున్నదంటే- పాపము. ఈ రెండు ఈ రకముగా వుంటాయి. అని చెప్పి-అంటాడు ఈయన ఇక:

166.కం|| గురుమంత్రముచే నిలవని యెరుకను

పరిపూర్ణ మనుచు నెరిగి నిరతమున్ యెరుకై యుండిన వారల

తెరువిక నీకేల వట్టిదీ జోలీ మానూ యెరుక లెని యా జోలిబూనూ

గురునిచె పరిపూర్ణ మరసి యీ తెలసీన యెరుక నెన్నటికీ నీ పెరుగాకు

మిది వట్టిదీ జోలిమానూ యెరుకలెని యా జోలి బూనూ|| 6

భావార్థము: **"గురుమంత్రముచే నిలవని - యెరుకను"**- మూలము లేని- ఈ గుర్తెరిగె శరీరము ఏమీ లేదని- గురుమంత్రము చెప్పితే- ఆ మంత్రము చేతనే తాను లేకుండ పోయేటివంటి- ఈ యెరుకను- పరిపూర్ణమని నమ్మి- నిరతమూ పడింటూరంటు కొంతమంది. ఇప్పుడు మన సంప్రదాయములోనే -అక్కడక్కడా- ఈ తత్వము వుండే వాళ్ళు ఎక్కువ అయ్యిపోయినారు. అటువంటి వారల తెరువిక నీకేల ఆ తెరపు నీకు వద్దు. నాయన వట్టిదని – **"ఈ జోలి మానూ - యెరుక లెని యా జోలిబూనూ"**-యెరుక లేనిదనె జోలితోనే వుండుగాని- యెరుక పరిపూణమైయ్యి- పరిపూర్ణములోనే వుంటానని అనవద్దు. మాయను నిజములో- నిజమును మాయలో- కలిపేకి ఎవరుతోకూడ కాదు- నీకేమైన భ్రాంతి వుంటే- కలవాలాని ఊరికే అనుకోవల్సిందే కాని: కలిసేది మాత్రము వుండదు.

"గురునిచే పరిపూర్ణ మరసి తెలిసీన - యెరుక సెన్నటికీనీ పెరుగాకు మిది వట్టిది"-గురునిచే పరిపూర్ణము బాగ తెలుసుకోని- ఈ యెరుకను ఎన్నటికీ- ఇక నమ్మవద్దు. ఈ రకముగా- గురుమంత్రముచే- నిలవుదాన్ని నమ్మి- వాళ్ళ జోలికి పోవద్దు అని చెప్పి అంటున్నాడు ఆయన.

167.కం॥ లేని కలదోచినప్పుడు లేని విచిత్రంబులన్ని లేకనే తోచున్ లేని కల మేలుకొన్నను లేని విచిత్రములు తాను లెక పోవునరా అనుమానాము లేదిందు వినరా లే సెరుక ఈ రీతిగా నే బయలును జూస్తే తాను తన చిత్రములు పోసెందు నిలచుండ లేకా పోవుగదా అను

మానాము లేదిందు వినరా ॥ 7

భావార్థము: చూడండి మనకు లేకనే కల దోచుతున్నది. ఎక్కడ నుంటి వస్తాదో-అది ఎవరికీ తెలియదు. అది యాడపుట్టుతుందో- ఏ దార్లో వస్తుందో-ఎవరికీ తెలియదు-వస్తాది; మల్లా- లేస్తానే పోతున్నది-అది ఎక్కడికి పోతుందో – ఆ అడ్రస్సు ఎవరికీ తెలియదు- లేకపోతే దాని అడ్రస్సే తెలిసివుంటే- అది సుఖముగా వుంటే- అక్కడే పోయి కాపురము పెట్టుకొనే వారు. లేని కల గలిగనప్పుడు దానికి లేని-విచిత్రములన్ని తోచుతావి-అన్నీ విచిత్రాలే తోచున్-

"లేని కల మేలుకొన్నను -లేని విచిత్రములు తాను లెక పోవునుగదా"- ఆ రకముగానే-అది పోయినప్పుడు-దాని విచిత్రాలాన్ని- దానితోనే పోతావి. **"అనుమానాము లేదిందు వినరా"**- ఇప్పుడు నేను చెప్పిన దాంట్లో- మికేమైన అనుమానము వున్నదా! అనుమానము లేదిందు వినరా! ఈ రీతిగానే బయలును జూస్తే- **"తాను తన చిత్రములు పోసెందు నిలచుండవు"**- ఇక్కడనేటటువంటి- ఈ కల; బయలనేటివంటి- మేల్కొను జూస్తే- నేను- నా విచిత్రములన్నీ కూడ- పూనియందు నిలుచుండవు- ఈ విధముగాగుర్తెరుగు.

168.కం|| మరణ సుషుప్తుల చెందిన పురుషుడు మేల్కొనిన వాడు భువితది తరుడౌ పురుషుడు కలగనువాడని యెరిగుండుము మొదటియ తడెరుగాడీ రెంట్నీ రెండో పురుషుడెరుగూ నీ రెంట్నీ యిరువురొక్కటే సుమ్మి తిరిగీ పుడుదురు వీరే గురునీచే మేల్కొంటె తిరిగీ పుట్టనేపుట్టడెరుగాడీ రెంట్నీ రెండో పురుష డెరుగూ నీ రెంట్నీ|| 8

భావార్థము: "మరణ సుషుప్తుల చెందిన - పురుషుడు మేల్కొనిన వాడు"-అంటే,వాడు తనను తాను గుర్తెరుగడు-జగత్తును గుర్తెరుగడు; తన దేహమును గుర్తెరుగడు-ఎవరు? మరణాము-

సుషుప్తి పొందినవాడు-విళ్ళు మేల్కొన్నారు. **"భువితది తరుడా"-** అంటే, మరణము చెందకుండా వుండేటివారందరూ కూడ- కలగనువారు-వీల్లు కలలో వున్నారు.

"యెరిగుండము - మొదటియతడెరుగాడీ రెంట్ని"- యెరిగివుండు నాయన!

వీడు కలగన్న వాడు; వీడు మేల్కొన్న వాడని- అట్లే మొదట మరణ సుషుప్తిలు చెందినవాడు- ఈ రెంట్ని యెరుగడు- రెండో పురుషుడు యెరుగుతా వుంటాడు-వీడు చచ్చి పోయినాడు; వీడు నిద్రపోయినాడు; నేను మేల్కొన్నాను అని- అయ్యితే నేమి? వానికి జన్మము వున్నది; వీనికి జన్మమున్నది; **"యిరువురొక్కటే సుమ్మీ తిరిగీ పుడుదురు"-** వాడు నిద్రపోయిన వాడు- మోల్కొంటున్నాడు- చచ్చిపోయినవాడు జన్మకు వస్తున్నాడు.

వానికి జన్మ రాదాని కాని; వీడు మోల్కోడని- ఎలా గ్యారంటి చెప్ప లేమో- ఆ రకముగానే గురునిచే మేల్కొని- ఆ అవస్తలు పొందితే- వాడు తిరిగి రాడు- గురునిచే మేల్కొంటే- తిరిగి పుట్టనే పుట్టుడు- అని ఈ రకముగా- సాపేక్షముగా- మేల్కొన్న వాడు ఎవడు? కలగన్న వాడు ఎవడు? అనేటివంటి దాన్ని- తెలియు జేస్తున్నాడు.

169.కం|| యెరుకే యెరుకకు కొడుకులు యెరుకే తలి తండ్రీ
యెరుక కెరుకే యితరుల్ యెరుకే యెరుకకు మూలము యెరుకకు
మూలంబు బయలంచెట్లందు నోయీ యెరుకే యెరుక
కేమి లేదోయీ యెరుకేలేని ఈ వుత్తపరిపూర్ణమును జూచి యెరుకే
తా లే నాని యెగిరి పోయితే పై మాటెట్లందు నోయీ యెరుకే
యెరుక కేమి లేదోయీ|| 9

భావార్థము: ఎవరయ్యా కొడుకులు తల్లితండ్రులంటే- **"ఆత్మావైపుత్ర నామాసి"**- ఉపనిషత్తు ఏమి చెప్పుతా వున్నది? నీ ఆత్మమే నీకు పుత్రుడై పుట్టుతున్నాడు- అందుకే, నీకంటే- నీ పుత్రుని మీదనే- నీకు ఎక్కువ ప్రేమవుంటుంది.

కాబట్టి, నీవే పుత్రుడై పుట్టాలి; నీవే తల్లితండ్రిగా వుండాలి- ఎవరు వున్నారు? ఎక్కడ వున్నారు? ఎక్కడ పుట్టుతున్నాడో- అక్కడే ఆశిస్తున్నాడు; ఎక్కడనుండి పుట్టినాడో-అక్కడే పుట్టించుకుంటూ వున్నాడు; ఎక్కడ భ్రమవున్నదో అక్కడే భ్రమ పొందుతున్నాడు.

అందువలన, యెరుకకు యెరుకే కొడుకులు; యెరుకే తలి తండ్రి; యెరుక కెరుకే యితరులు; చుట్టాలు; యెరుకే కొడకలు; ఎవరు పుట్టుతున్నారంటే- జ్ఞానానికి- ఈ సృష్టి అంతా పుట్టుతా వున్నది- అదే కొడుకులైతున్నది; అదే భార్య బిడ్డలైతున్నది; అదే తల్లి-తండ్రులైతున్నది. అదే బంధు-బాంధవులైతున్నది.

"యెరుకే యితరులు - యెరుకే యెరుకకు మూలము"- అంటే, యెరుకను పుట్టించేదానికి- యెరుకే మూలముగాని; **"యెరుకకు మూలము పరిపూర్ణము కాదు. యెరుకకు మూలంబు బయులంచెట్లందు నోయీ"**-ఇదే ఇది పుట్టించుకుంటావుండేది కనబడతావుంటే- ఇంకొక్క దానికి పుట్టిందంటే- నేను ఎట్లందు నోయీ. **"యెరుకే యెరుకకేమి లేదోయీ"**- ఇదే నిజముగా చివరకు ఏమీ లేకుండ పోతున్నది.

"యెరుకలేని ఈ వుత్త పరిపూర్ణమును జూచి - యెరుకే తా లేనాని - యెగిరి పోయితే పై మాటెట్లందు నోయీ"- యెరుక లేనటువంటి- ఈ పరిపూర్ణ దైవాన్ని దర్శించి- యెరుక లేకుండ పోతే- ఇక పై మాట-అనేదేమి వుంటుంది- అంటున్నాడు. అట్లనే:

170.కం॥ గురుతను కలలో నారీ నరులూరికే వచ్చిపొంది నయముగ సుతులన్ వరకన్నియలను గాంచియు గురువరుచే మేలుకొంటే గురుతుండదన్నా ఆ పై మాట నెరిగేదేదన్నా యెరుకొక్క టుంటేనే యేర్పాటులుండును యెరుకొక్కటేగీతె ఏర్పాటు జేసేటి గురుతుండ దన్నా ఆ పై మాట నెరిగేదేదన్నా॥ 10

భావార్థము: చూడు- గుర్తెరిగే జ్ఞానమనేటివంటి- ఈ కలలోనే **"నారి నరులూరికే వచ్చి"**-స్త్రీలు-పురుషుల వివాహము; తర్వాత సంతానమని కనడము; సుతులును- కన్నెయలను కనడము; ఆ తర్వత-వానికి పుణ్యోదయము అధికమైనప్పుడు- గురువు దగ్గరికి పోయి మేల్కోంటే ఇన్నిటికీ మూలకారణమైనటువంటి ఈ గురుతు- అంటే, గుర్తెరిగే జ్ఞానమైన నేను వుండదు.

"ఆ పై మాట నెరిగేదేదన్నా"-ఇక- ఆపైన యెరిగేదానికి ఎవరువున్నారు? **"నేను"** లేక పోతే. **"యెరుకొక్క టుంటేనే - ఏర్పాటులుండును"**- యెరుక ఎన్ని ఏర్పాటులు చేస్తాదో చూడి- ప్రపంచమునంత తలకిందులుగా వ్యవహారము మార్చుతా వున్నది. యెరుకవుంటే అన్నీ చేస్తాది. **"యెరుకొక్కటేగీతె - ఏర్పాటు జేసేటి గురుతుండదన్నా"**- ఆ తర్వాత ఏమి వుండదు బాబు అని చెప్పి ఈయన అంటున్నాడు.

171.కం॥ నిను నను నీవు కలగాంతువు నిను నను కలలోన గాంతు నే నొకవేళ్లన్ నినునను నీవు నే నను నీవు గనుగొనగా గలమె మేలు కొనినా మీదటనూ గురుబోధట్ల వినినా మీదటనూ మునుపు గలిగిన యెరుక మొదటికె నిలువాదు నిను నన్ను నే నన్ను నిను నీ పెరుగుట మెట్లు కనినా మీదటనూ గురుబోధట్ల వినినా మీదటనూ॥ 11

భావార్థము: ఒక్క వేళనిను- నను- నీవు కలలో చూస్తావు- గురువు గారిని- నిన్ను; నిన్ను-నన్ను-నేను కూడ కలలో ఒక్కసారి చూస్తాను.

"నిను నను నీవు నే నను నీవు - గనుగొనగా గలమే"- అంటే, మేల్కొన్న తర్వాత; నాకు నీవుగాని; నీకు నేనుగాని; కనపడతామా-గనుగొగ గలమే-అందువలన- **"మేలు కనినా మీదటనూ"- "గురుబోధట్ల వినిన మీదటనూ - మునుపు గలిగిన యెరుక మొదటికె నిలువాదు"**- ఇది ఒక్క ఉపమానము చెప్పినాడు ఆయన.

నాయన! నిన్ను-నేను-నా కలలో చూస్తాను; నన్ను-నీవు-నీవు కలలో చూస్తావు; ఈ ఇద్దరము కలలో మాట్లాడికొనిన మీదట తర్వాత- మేల్క వస్తాది- మేల్క వస్తే- నీ కలలో నీవు- నేను కూడ లేము. ఇది ఒక్క ఉపమానము చెప్పి- దాన్ని ఇక్కడ ప్రత్యక్షముగా కనపడే చోటున- ఇది కలగా మార్చి చెప్పుతున్నాడు.

172.కం॥ నిను నీవు నన్ను నేనును నను నీవు నే నిన్ను యెరిగి నదే కల ఇది తా తన నెరుగని దానిని గని తన కలిమి మృషమనుచు దెలిసి తానేగె నేనీ అది మేల్కవలి దాన్నెవ్వాడెరిగినీ నను నీవు నే నిన్ను బోధ వినిపించు వినుమాని యనుటాకిద్దరి కిపుడు మునపున్న యెరుకేది తా నేగె నేనీ అది మేల్కపలి దాన్నెవ్వ డెరిగినీ॥ 12

భావార్థము: అలా కలలో ఒకరి నొకరిని సందర్శించి- ఎట్లామోల్కొచి ఎలా లేకుండ పోయినామొ-ఆ రకముగానే- ఇది కూడ కలేనే బాబు! నిన్ను నేను ప్రత్యక్షంబుగా జూసేది- నన్ను నీవు ప్రత్యక్షంబుగా జూసేది; **"తా తన నెరుగని - దానిని గని"**- ఈ విధముగా మనము ఒక్కొరినొకరు యెరిగేటివంటి స్వభావము మనది.

కాని, తనను తాను యెరిగినటువంటి లక్షణము కలిగినటువంటిది- పరిపూర్ణము; **"దాన్ని చూసి"- "తన కలిమి మృషయనుచు"**-ఇక, నేను వుండడమే అపద్ధమని తెలిసి **"తానేగె నేనీ"-** అది **"మేల్కొ"**. ఈ రకముగా వున్న మేల్కొ!

ఇక- అది మేల్కోవాలి-దాన్నెవ్వడెరిగిని-నను నీవు-నే నిన్ను బోధ - విని పించు వినుమాని-యనుటాకిద్దరి కిపుడు-మునవున్న యెరుకేది?-ఇక, ఇద్దరికీ కూడ- యెరుక లేని- నిర్ణయము అయ్యింది కాబట్టి – ఇక, ఈ కల మేల్కొన్న వానికి- వినుపించుమని; వినుమనేది- ఏమి వుండదు అంటాడు.

173.కం|| తిమిరారియందు లేనిదే తిమిరము తను దానే వచ్చి తే జో నిధియౌ తిమిరారి ఉనికి గనుగొని తిమిరము తా నిలువనట్లు తెలుసుకోరాదా బయలెరుకాల తెలిసి యా మీదా భ్రమ రూపమైనట్టి బ్రహ్మాండ మెరుకాల భ్రమదీసి వేసీతె భ్రాంతి బుట్టదు మళ్ళీ తెలుసుకోరాదా బయు లెరుకాల తెలిసే యా మీదా|| 13

భావార్థము: నాయన! **"తిమిరారియందు లేనిదే - తిమిరము తను దానే వచ్చి తేజో నిధయౌ - తిమిరాది ఉనికి గనుగొని"-** సూర్యునియందు లేకనే-చీకటి; తనకు తానే వచ్చి- ఆ తేజో నిధియైనటువంటి- ఆ సూర్యుని పొడగనేదానికి పోయి తిమిరము నిలువదు.

"తిమిరము తా నిలువనట్లు - తెలుసుకోరాదా - బయలేరుకాల తెలిసి యా మీదా"-ఈ రకముగా -బయలేరుకల తెలిసి-ఆ మీద-భ్రమ రూపమైనట్టు బ్రహ్మాండ మెరుకాల- **"భ్రమదీసి వేసీతె భ్రాంతి బుట్టదు మళ్ళీ"**- ఈ బ్రహ్మాండ మెరుకలు-భ్రమ రూపమైనటువంటివి అంటున్నాడు. మనకు భ్రమ రూపమైనటువంటివి స్థితి కలగాలంటే ఎంత కష్టమౌతున్నది!

నిజమని నమ్ముకున్నాము మనము. ఎంతో విచారించినవానికి– ఆ రకముగా తోచుతున్నది. అందువలన, బ్రహ్మాండము ఎక్కడనుంటి పుట్టుతావున్నది మనకు అన్నప్పుడు– మన శిరస్సు లోపల– ఈ సమస్త సృష్టిని– ఈ శ్రీ నంతా కూడ– అక్కడ నిలబెట్టుకొని– అక్కడనుండే, ఉత్పత్తైతా వున్నదని– కృష్ణ పరమాత్మ ఉత్తర గీతలో– చెప్పినాడు– దానికి భద్రాద్రి రామ శతకములో – ఈ రకముగా వున్నదని:

"ఇడయు పింగళయును కుడియెడమలనుండు నడుమ సూక్ష్మ సుషుమ్న నాడియుండు యా నాడి రంధ్ర మధ్య మునందు సూర్య సోమాగ్ని విద్యాక్షర మాయాత్మ సప్త–సముద్రముల్ సప్త పర్వతములు చతురాగమంబులు శాస్త్రములును పంచ–భూతములు సప్త ద్వీపములు లోక ములు గుణంబులు మంత్రములును కళలు బిందు నాదము దిగ్వాయు బీజమాది సకల దృశ్య పదార్థముల్ సమతనుండు"

ఇప్పుడు–బ్రహ్మాండమంతా ఎక్కడనుండి వస్తావున్నది.–పెద్దలు చెప్పుతూ వున్నారు.. నాయన! అంతా– ఈ సుషుమ్న నాడి అంతర్గతములో వున్నది– అదే **"పరమాత్మ స్వరూపమని"**–సర్వ వేదములు కూడ చెప్పుకుంటూ వున్నావి; అని చెప్పి తోచేటివంటి– ఈ బ్రహ్మాండమెరుకలన్ని కూడ– భ్రమరూపమే–అంటే– నా నుంటి ఉద్భవించిన భ్రమే– నాకు పిండ బ్రహ్మాండాలన్ని కూడ–ఆకృతిగా కనబడతావి–అని తెలిసి– ఆ **"భ్రమ తీశివేసితే చాలు"**– మళ్లా భ్రాంతి పుట్టదు.

174.కం॥ లేదు లేదనుచు యెందురు వాదించిన లేక పోదు పరిపూర్ణము దా పోదు పోదనుచు నిల్పిన పోదని యనుకోకు యెరుక పోసే పోచుందీ గట్టిగ లేచి పోసే పోచుందీ వాదబేధము లేని వారిచే యెరుకాది పాదు పెకలించేటి పద్ధాతి సెరిగీతె పోసే పోచుందీ గట్టిగలేచి పోసే పోతుందీ॥ 14

భావార్థము: లేదు లేదని యెందరన్నా కూడ-పరిపూర్ణము ఎక్కడా పోదు-అది ఎప్పటికీ వుంటుంది. పోదు పోదని నిల్పుకోవాలని చూస్తే- ఎంత జేసిన కూడ- ఇది పోసే పోతున్నది

ఈ **"అహం పదార్థము-యెరుక".** చూడండి మొట్టమొదటునుండి-సృష్టి ఆరంభమైనప్పటినుండి-ఈ శరీరానిని నిలుపుకోవాలని; దీనికి ముసలితనము-వృధ్యాపము- రాకూడదని- అనేక రకమైనటువంటి-ఔషధాలు జేసుకోని-దీన్ని నిలుపుకోనేకి జూసినారు- కాని, ఒక ముసలితనాన్ని కూడ- రాకుండ చేసుకోలేక పోయినారు.

ఇవి చావు రాకూడదని చెప్పి- ఎన్నో యోగాభ్యాసాలు చేసినారు. కాని, ఒక్కడు కూడ- బ్రదుకలేడు-చావకుండ, ఇక- ఇన్ని ప్రయత్నాలు చేసిన- వీనికి ఆశ పోలేదంటే- ఇక ఇంతకంటే ఇక ముందన్నా- మంచి గట్టితనముగా వుంటావుండిరి.

నూరేండ్లైనా కూడ- ఇప్పుడు 50 ఏండ్లలకే- తోలులంతా ముడుతాపడు పోవడము; బక్కచిక్కిపోవడము; వికారాలుగా మారడము; దిక్కులేనటువంటి మసాలాన్ని మోకానికి(ముఖమునకు) పూయుడము-ఈ రకముగా చేసుకోవడము వల్ల-ఏమి చేస్తావున్నారు.

దీన్ని- పోదని యనుకోకు - యెరుక పోసే పోచుంది - గట్టిగలేచి - పోసే పోచుందీ.ఈ విధముగా పోయేదనకుంటే:"**వాదబేధము లేని వారిచే యెరుకాది - పాదో**

పెకలించేటి పద్ధాతి నెరిగీతె"– ఇక, వాదబేధము లేనటువంటి–పరిపూర్ణ భావము తెలిసిన పెద్దల చేత –దీన్ని ఆదిని–దీని మూలాన్ని–పెకలించే పద్ధతిని ఎప్పుడైతే తెలుసుకుంటామో–అప్పుడు గట్టిగ–నీవు వుండంగనే–నీపోకడ ఎట్లో– నీకు బాగ తెలుస్తుంది నాయన–అని చెప్పి అంటున్నాడు.

175.కం|| మేనేరుకల రెంట్లోనొక దానిని యెడ బాసి చేయ
తరమా పనులన్ మేనికి యెరుకకు గావున మేనన యెరుకెరుక
యనిన మేనాని యెరుగూం ఈ రెంట్ని నీవు నేనాని యెరుగూ యెరిగి
వీట్లతో బయల నెరిగీ మేనెరుకాల తిరిగి చూడకు చూస్తే గురుని
పాదములాణ మేనాని యెరుగూ ఈ రెంట్ని నీవు నేనాని యెరుగూ||15

భావార్థము: అయ్యా! **"మేనేరుకల రెంట్లోనొక – దానిని యెడ బాసిచేయ తరమా పనులన్"**– శరీరముగాని; ఆత్మగాని ఒకదాని విడిచి– ఒకటి ఏ పనులు చేయ లేదు గదా! మేనుకి చేతగాదు; ఎరుకకు చేతగాదు. కావున, మేనంటేయెరుక; యెరుకంటే– నేనని తెలుసుకో–రెండూ కలిసే వున్నావి. ఊరకే, అది వేరు; నేను వేరు; అది వేరు; ఇది వేరు; ఇది మాయ; అది మాయ– అనుకుంటూ–సన్యాసి గుడ్డలు వేసుకొని– అబద్ధాలు చెప్పుకుంటూ తిరిగితే–ప్రయోజనమేమి వుండదని చెప్పుతున్నాడు ఆయన.

"యెరుక అనిన – మేనాని యెరుగు –ఈ రెంట్ని నీవు నేనాని యెరుగు"–ఈ మొత్తము రెండు నేనేననుకో. **"యెరిగి వీట్లతో బయల నెరిగీ – మేనెరుకాల తిరిగి చూడకు చూస్తే గురుని పాదములాణ"**– ఒట్టు పెట్టుతున్నాడు శిష్యునికి. వరే, ఇంత బోధ చెప్పినా కూడ– నీవు మల్లా భ్రాంతికి లోనైతే– నీకు గురుపాదమాణరా– మళ్లి, నీవు దానితో – సర్వ నాశనము అయ్యిపోతావని చెప్పి– దీన్ని తప్పకుండ ఈ రకముగా పట్టుకో–తిరిగి చూడకు– ఈ భ్రాంతిని–అని చెప్పి–ప్రమాణము చేపిస్తున్నాడు.

176.కం|| మరపు–సుషుప్తియు మూర్ఛయు మరణంబు సమాధియనుచు మానవులెరుకన్ దొరిగిననొరుని శరీరము సెరిగెదరా నరుడు మేనుసెరుగాడోయన్నా తనసైన తా సెరుగాడో యన్నా యెరుగా కుండితే యేమీ తిరిగి పుట్టుచునుండు తిరిగి పుట్టడు వాడె గురుబోధ గలిగితే యెరుగాడోయన్నా తనసైన తా సెరుగాడోయన్నా|| 16

భావార్థము: చూడి– మానవుడు యెరుకలేని స్థితి పొందేదానికి కొన్ని అవస్థలుండావి. మరుపు;సుషుప్తియు;మూర్ఛ; మరణము;సమాధి; ఈ ఐదు రకాలుగా– యెరుకలేని స్థితిని అనుభవించుతాడు– యెరుక లేని స్థితిలోవుంటాడు.

ఆ రకముగానే– **"సమాధియనుచు మానవులెరుకన్ – దొరిగిన నొరుని శరీరము – సెరిగెదరు"**–అని వానికి పేరు పెట్టుతారు– వీడు మూర్ఛలో వుండాడు; వీడు సమాధిలో వుండాడు; వీడు చచ్చిపోయి వుండాడు; వీడు సుషుప్తిలో వుండాడని–పేరు పెట్టుతారు; కాని, వానికి– ఆ పేర్లు తెలియదు– మునిగి పోయిన వానికి ఏమి తెలియదు.

"యెరుకన్ దొరిగిన నరుని శరీరము – సెరిగెదరు"– " ఆ నరుడు–మేను సెరుగాడోయన్నా"– వాడు శరీరాన్ని యెరుగడు– **"తన సైనతా సెరుగడు"**– నేను ఆత్మ నని; నేను బ్రహ్మనని కూడ– తాను యెరుగడు.

"యెరుగా కుండితే యేమి – తిరిగి పుట్టుచు నుండు"– యెరుగకుంటే ఏమి– వాడు పుట్టుతున్నాడు– సుషుప్తిలోనుండి– మేల్కలోకి వస్తూ వున్నడు; మూర్ఛలో నుండి – జ్ఞప్తికి వస్తూ వున్నాడు; సమాధినుండి– బయటికి వస్తూన్నాడు;

మరుపునుండి- బైటికి వస్తూ వున్నాడు; మరణమునుండి- జన్మకు వస్తూ వున్నాడు; వానికి ఆపోజిట్(వ్యతిరేకమైన) అవస్థలు వుండాయి. ప్రతిదానికీ కూడ- ఒక అవస్థ పొందుతే- దానికి ఆపోజిట్ వుండకూడదు.

అందుకే, కృష్ణ ప్రభులవారు- **"జనన -మరణములను దొలగన్-ద్రోయ జాలు"**- జననాన్ని- తొలగ చేస్తాది; మరణాన్ని- తొలగ జేస్తాది; నేను పుట్టినాను; నేను చచ్చినాను; అనేటివంటి వార్త లేకోకుండ చెప్పే బోధ ఇది- కాబట్టి, జననముందని; మరణముందని;- భయపడేటివంటివారికి ఇది పట్టదు- ఇదిగో, ఈ నిజబోధను- ఈ రకముగా - తెలుసుకోమని- **"జనులారా- జనన -మరణములను తొలగన్-ద్రోయ జాలు"**- జనన-మరణములనే బ్రాంతి-రెండూ లేకుండా చేసేటివంటి- ఘన బోధ నాయన ఇది తనయొక్క లాపెరింగిచుతాదని- ఆయన చెప్పినాడు.

ఆ రకముగానే- ఈ అన్నీ అవస్థలలో కూడ- యెరుక లేదని; యెరుక లేని స్థితి పొందాలాని; ఎన్నో రోజులు- యోగాభ్యాసము జేసి- సమాధి స్థితిలోకి పోయినాము అన్నారు- ఎంతో మంది గురువులు సమాధిలో వుండారని- ఇంతకు ముందు అంటూ వుండిరి.

ఇప్పుడు సమాధిలో లేరు- ఎక్కడ లేరు- మామూలుగానే జనాలులోకి వచ్చి- కాలేజులు కట్టుకుంటూ; ఆశ్రమాలు పెంచుకుంటూ వుండారే గాని- ఎవరూ సమాధిలోకి పోవడము లేదు.

అయ్యినా- వీటియన్నిటికీ కూడ- తిరిగి మళ్లా పునరుత్తానము వున్నదిరా! తిరిగి జన్మము వున్నది- వీడు గురునిచే మేల్కోటే- తిరిగి పుట్టడు అని- చెప్పినారు. ఇక:

177.కం|| పరిపూర్ణ మెరకలివియని యెరుగని బయలందు లేని యెరుక తనకు దానరుదెంచిట గురు శిష్యుల తెరుగున మాట్లాడి రెంట్ని దెలిసీ తా జనునూ ఆ పై మాట పలికేదేదికనూ అరమార లేకసే - సెరిగించినట్టి ఈ గురుబోధ పాత్రులసెరుగాక తెలిపేవు తెలిసీ తా జనునూ ఆ పై మాట పలికేదేది కనూ || 17

భావార్థము: నాయన! **"పరిపూర్ణ మెరకలివియని - యెరుగని బయలంధు"**- మనము ఇద్దరము వచ్చినాము; గురువు-శిష్యుడు అనేటివంటియొక్క పేరు పెట్టుకొని- ఈ బోధను మాట్లాడినాము. మాట్లాడిన తర్వాత-**"తెలిసి- తా జనునూ - మాట్లాడి రెంట్ని తెలిసినాడు"**-వున్నది-వున్నట్లు; లేనిది-లేనట్లు; **"తా జనునూ - ఆ పైన మాటను పలికేదేదికనూ"**- ఇక ఇద్దరము- ఈ రకముగా యదార్థము తెలిసి- లేకుండ పోతే- ఆపై మాట ఎవరు- పలుకుతారు?.

"అరమార లేకసే - సెరిగించినట్లు ఈ గురుబోధ - పాత్రులసెరుగాక చెప్పవద్దు"- దీనికి పాత్రులు కావాలి; ఎవరు దీనికి పాత్రలు? అంటే, నిజముగా నమ్మేటివంటి ధర్మము రావాలి. ఆ పాత్రాపాత్రాను గుర్తెరిగే దానికి దీక్షితులువారు- భక్తి భ్రాంతి వున్నవానికి చెప్పవద్దు-అన్నారు; మత భ్రాంతి వున్నవానికి చెప్పవద్దు- అన్నారు;

నేను అది కావాలి అనే ఇచ్ఛ వున్నవానికి చెప్పవద్దు అన్నారు; నేను అయ్యీతిని- అది అయ్యీతిని అనేవారికి చెప్పవద్దు అన్నారు; స్త్రీల భ్రాంతి వున్నవారికి చెప్పవద్దు అన్నారు; మోక్ష భ్రాంతి వున్నవానికి చెప్పవద్దు-అన్నారు; అంటే, వీరందరు పాత్రులు కాదు- ఈ బోధకు మరి ఎవరు పాత్రులు?-ఎవరు సూచన జేసేరాని-చెప్పి పరితాపము

చెందేవాడు; సూచన చేయుగానే కనుకొనువాడు; గురుసేవ నిరంతరమూ చేసేటివంటి వాన్ని- పాత్రత గుర్తెరిగి చెప్పు- వానికి, ఈ బోధ పలిస్తాది- అని చెప్పి అంటాడు. కాబట్టి, నాయన! నీవు పాత్రాపాత్రా గుర్తెరిగి-చెప్పు;

జ్ఞాన; వైరాగ్య; భక్తి సమాధి; నది స్నాన; దేవమంత్ర పఠన; తధ్యాన మక తంత్రములు పరమని- నిరతి కోరినట్టు- మనుజ సంగముకు- బోధన తెలుపుమను వారులకు- తాను బోధించితే- తాను- నేననే భ్రాంతి కలిగేది యేలాగు-అట్టి మనుజ సంగమునకు అని- కృష్ణప్రభులవులవారు-అదే దీక్షితులవారు మాటలకు-కందార్థ రూపములో వ్రాసినారు. అందువలన, తగిన-పాత్రులుకు చెప్పితే- బాగుంటుంది.

క్షేత్రము మంచిగా చేద్యము చేసి- విత్తనము వేస్తే- పంట బాగవస్తుందిగాని- చౌటి నేలలో-విత్తనము వేస్తే- ఆ విత్తనాలే మలచవు- విత్తనాలికే ఊనముగాని- పంట వచ్చేది అసలు వుండదు. అందువలన- ఈ రకముగా తగిన పాత్రులుకే చెప్పు.

178.కం|| మరుపు సుషుప్తి మరణముల్ పరిపూర్ణంబున కు సాటి పరచి యెరుకకున్ మరి యాది మేల్కొ పుట్టువు
నిరుదెరుగల నెరిగి యెరుక నెగరా జిమ్మోయీ ఆ పైనుండె దెరిగె
దెట్లో యీ గురుమంత్రమిదే సుమ్మీ మరువాక యే ప్రొద్దు స్మరణ జేసితివేని తిరిగి పుట్టవు నీవిట్లేగర జిమ్మోయీ ఆ పైనుండె దెరిగె దెట్లోయీ|| 18

భావార్థము: "**మరుపు సుషుప్తి మరణముల్ - పరిపూర్ణంబునకు సాటి పరచాలి**"-అంటే, మరుపే పరిపూర్ణము; సుషుప్తే పరిపూర్ణము అని కాదు. మరుపు సుషుప్తి మరణములు-

యెరుక లేని స్థితి; అంటే, తాను లేని స్థితి; పరిపూర్ణము తాను లేని స్థితిలో వుంటుంది–అనే పద్ధతి ప్రకారముగా–దీన్ని పరిపూర్ణమునకు

"సాటి పరచి యెరుకకున్ – మరి యాది మేల్కు పుట్టువు –నిరుదెరుగల నెరిగి – యెరుక నెగరా జిమ్మోయీ"–మరి ఆది అంటే– జ్ఞాపకము రావడము; పుట్టుక రావడము; ఇవి యెరుక లక్షణాలుగా చెప్పి– **"నెగరా జిమ్మోయీ"**– మరి అది అంటే– ఈ రెండు తెరగలు యెరుగు; ఇది పరిపూర్ణము ఈ విధముగావుంటుంది;

ఇదిగో యెరుక ఈ విధముగావుంటాదని; **"ఆ పైనుండే దెరిగెదెట్లోయీ – గురుమంత్రమిదే సుమ్మీ – మరువాక యే ప్రొద్దు – స్మరణ జేసితివేని – తిరిగి పుట్టవు – నీవట్లెగర జిమ్మోయీ"**– ఈ రకముగా– ఇరుతెరుగల నెరిగి– ఇప్పుడు మనము రెండు–రోడ్ల మధ్యలో పోతాము చూడండి–అర్ధము ఆ ప్రక్కన చూడాల– ఇరుతెరుగలను చూచి– ఆవతలికి దాటుకొని పోవాల– ఆ రకముగానే–దీన్ని యెగర జిమ్మోయీ అంటాడు– ఈ బోధ వినినవాడు ఎలా వుంటాడు? అనే దానికి;

1.||అన్ని బోధల వలెను గాదన్నా పరిపూర్ణ బోధ
యెన్న శక్యము కాదు కాదన్నా||

2.పన్నగేంద్రశయన ప్రముఖులు తిన్నగా ఈ బోధ మర్మము
కన్న దేశికుచే నెరింగియూ పన్నుగా పరిపుర్ణులైరట
||అన్ని బోధల వలెను గాదన్నా పరిపూర్ణ బోధ
యెన్న శక్యము కాదు కాదన్నా||

3.యెన్ని విధముల నైన బయలును కన్నులతో గనుకున్న జన్మము వున్నవని బుధులు యెన్ని విధముల విన్నవించిన విధమెరుంగక తన్ను తాగను గొన్న తనకన్నా మోక్షంబు గలదనుచున్నవారుల మాటవినకన్నా మతవాదులందరూ వున్న వస్తువు చూడ-లేకన్నా బహుగతుల బలకుచుచున్నవారుల జోలి మానన్నా తన్ను నమ్మదరంచు శాస్త్రములెన్నియెా గల్పించి యెరుకే తన్ను తా పరిపూర్ణమందున యెన్న బోవగా సున్నయౌన్

||అన్ని బోధలవలెను గాదన్నా పరిపూర్ణ బోధ
యెన్న శక్యముకాదు కాదన్నా ||

4.ఖండాఖండముగాక నంతట నిండియుండిన నిజపదంబును దండి సద్గురు నండ జేరియు నుండ జూడక మొండి మనుజులు బండలను పూజింపుతారన్నా ఉష్ణమును కూర్చి ఎండ్లలో పడి పోరులుతారన్నా నదినదులు తిరుగుచునుండు వారులు మెండు గలరన్నా ఇదిగాక కొందరు కొండ-గుహలలో నుండిరాన్నా కొండలారింటికిని పైగా నిండు మేడలనుండు పడితిని అండ బాయక నిండు మతితో మెండు రతులుచే మెలుగుచుందురు

||అన్ని బోధలవలను గాదన్నా పరిపూర్ణ బోధ
యెన్న శక్యము కాదు కాదన్నా||

5.దిక్కు-దిక్కులు వెదకి చూచిన పిక్కటిల్లుచు నక్కజంబై ఒక్క రీతిగా నున్న బయలును నిక్కముగా గనలేక కొందరు మ్రొక్కెదరు మతదేవతలకన్నా షట్కమలముల పైకెక్కి దహరము జేరుతారన్నా త్రైలక్షములచే ముక్కు చివరును జూజుతారన్నా మృత్యువుకు భయపడి దిక్కు దెలియక దాగినారన్నా చక్కగా

భ్రూమధ్యమందున దృక్కు నిలిపియు అక్కడుండిన ఠక్కులాడిని
మక్కువతొగని నిక్కుచుందురు నిజమదనికొని
॥అన్ని బోధలవలెను గాదన్నా పరిపూర్ణ బోధ
యెన్న శక్యము కాదు కాదన్నా॥

6.బంధ- మోక్షంబేమి లేకను క్రిందుమీదుగ ముందు వెనకను
యెందుగన - బయలందే యుండగ పొంద లేకను మంద
మతులై సంధియములుచే సమసినారన్నా సంసార వారధి
యందు బడి కామాంధులైరన్నా సన్యాసమనుచును సుంద
రాంగుల పొందు విడరన్నా అమనస్క యోగానందమే మేలందు
రోయన్నా ఎందరెన్ని విధంబులను భ్రమచెందినను ప్రియమెుంద
బోదని ముందు సనక-సనందనాది మునింద్రులేల్ల
పసందు జేసిరి
॥అన్ని భోధలవలెను గాదన్నా పరిపూర్ణ బోధ
యెన్న శక్యము కాదు కాదన్నా॥

7.ఆది-మధ్యాంతములు లేక నానదియై బ్రహ్మండమంతట
నూది మోపను సందు లేకను పొదుకొన్నియునట్టిగో
ప్యము సాధనములకు సాధ్యపడుదన్నా సద్గురుడు దెల్పె బో
ధలకు బహు సులభమాయన్నా శ్రీ విరయ్యార్యుల పాదములు
మది నమ్మికొని యున్నా భవలయములనియెడి బంధము
లన్నియు తొలగునోయన్నా ఖేద-మోదము వీడి గురుని ప్రసా
దమున ఈ బోధగైకొని వాద బేధ వికార గుణములు
వదులుమనే తిరునగరి కృష్ణయా
॥అన్ని బోధలవలెను గాదన్నా పరిపూర్ణ బోధ
యెన్న శక్యము కాదు కాదన్నా॥

ఇలా- ఈ రకముగా- పరిపూర్ణ తత్వాన్ని- సందేహరహితముగా- యదార్థ తత్వముగా- తెలుసుక్కొన్నట్టివాడు యెరుకను వదలినటువంటివాడు- ఎలా వుంటాడో- ఈ కందార్థము చెప్పుతాడు ఈయన:

179.కంll క్షితిలోన నరుడు పక్వాన్న తతిని దిని కక్కి
మరల నాకునే యతి సంసృతి విడిచి తిరిగి పూనునే వితరణ
శాలిచ్చినిట్టి విత్తామడిగీనే సత్యవాది సత్యాముడిగీనే ప్రతిలేని గురుబోధ
స్థితి జెంది యెరుకాని గతి సంగ్రహించాడు కృత కృతుడిచ్చీన
విత్తామడిగీనే సత్యవాది సత్యాముడిగీనే‖ 19

భావార్థము: నాయన! **"క్షితిలోన నరుడు పక్వాన్న - తతిని దిని"**- భువిలో నరుడు- బాగ పక్వాన్నములు తిని-కక్కి- మరల నాకుతాడ దాన్ని! **"యతి సంసృతి విడిచి"**- సన్యాసి సంసారాన్ని విడిచి పెట్టి- మల్లా సంసారము కావాలనికోరుతాడ! వితరణశాలియైనటువంటి రాజుగారు-విత్తము-ధనమును- దానమిచ్చినాక తిరిగి- మల్లా అడుగుతాడ!

"సత్యవాది సత్యాముడిగీనే"- సత్యము చెప్పేవాడు- సత్యమును విడిచి పెడతాడ! అట్లనే, **"ప్రతిలేని గురుబోధ - స్థితి జెంది యెరుకాని - గతి సంగ్రహించాడు"**- ఆ రకముగా- కక్కిన అన్నమును ఎలా నాకడో-వదలిన యెరుకను అలా వదలుతాడయ్యా! **"యతి సంసృతి విడిచి తిరిగి ఎలా పూనడో"**- ఆ రకముగానే- యెరుకను విడచి- తిరుగి దాన్ని మల్లా కావాలని అడగడప్పా; **"వితరణ శాలిచ్చినట్టు విత్తామడిగీనే"**- అట్లనే, గురువుగారికి- తను మనధనాలు- యెరుకను ధారపోసినవాడు- తిరిగి-దాన్ని మల్లా అడుగుతాడ! అట్లనే, **"ప్రతిలేని గురుబోధ- స్థితి జెందినటువంటివాడు"**- **"సత్యవాది"**- సత్యమును

తెలిసినటువంటివాడు- మల్లా దాన్ని విడుస్తాడ నాయన! ఆ రకముగా వుంటారప్ప- ఈ నిజబోధ తెలిసినటువంటివారు- అని చెప్పి – ఈ గురుమంత్ర ప్రతాపములో చెప్పుకొంటు-వస్తూ:

180.కం|| మరుపన తొలి మేనులు మూడెరుకన నాల్గవ శరీర మిరెండొకటే పరిపూర్ణమవలిదీ వలి యెరుకను గురువాక్కు చేత యెగరా జిమ్మిననూ పోవును లేని దెరిగేదేగిననూ యెరిగేది లేకుండు యేమొ ఆవలి జాడ నెరిగేవారెవరింక ఇంతే చాలెరుకాను యెగరా జిమ్మిననూ పోవును లేని దెరిగెదేగిననూ|| 20

భావార్థము: మరుపన తొలి మేనులు- మూడు; యెరుక తనను తాను మరచి స్థూల; సూక్ష్మ; కారణములె సత్యమని-అనంత కోటి యుగాలు బ్రదికినాడు- ఇవి మరుపు- మరుపు శరీరాలు.

అంటే, యెరుక తనను మరస్తే- ఏ శరీరాలు కనబడతావి? స్థూల; సూక్ష్మ; కారణ శరీరాలు; జాగ్రత, స్వప్న; సుషుప్తిలు అను అవస్థల విశ్వుడు, తేజస్సుడు; ప్రాజ్ఞుడు- అనే అభిమానులు; ఇవన్నీ యెరుక- తన్ను తాను మరచినప్పుడు- మరుపు శరీరాలుగా అనుభవించేటివి. ఇవి.

అందుకు, **"మరుపన తొలి మేనులు - మూడెరుకన నాల్గోవ శరీరము"-** ఈ మహాకారణ శరీరమైన గుర్తెరిగే- జ్ఞానమే- నాల్గో శరీరము- ఈ రెండు- ఒక్కటే. ఈ మరుపు శరీరాలు; యెరుక శరీరము రెండూ ఒక్కటే నాయన- ఇందులో పరిపూర్ణమైయ్యేది ఏమీ లేదు.

"పరిపూర్ణము ఆవలిది"- ఈ నాలుగు శరీరాలుకు- ఆవలవుండేటివంటిదే పరిపూర్ణము. అలా దాన్ని గెర్తెరిగి-యెరుకను

గురువాక్కు చేత **"యెగరా జిమ్మినసూ"-"పోవును లేని దెరిగెదేగిననూ"-** ఆ తర్వాత పోవునయ్యా - యెరిగేది- పోయ్యిన తరువాత; **"యెరిగేదే లేకుంటే - యేమి ఆవలి జాడ".**

ఇక యెరుగేదాని లక్షణము లేకపోతే- ఇక యేమి ఆవలి జాడ- యెరిగేవారు ఎవరు ఇక- ఇంతే చాలు- చూడు బోధ- ఇక్కడికి సరి పొతాదప్ప- సరిపోయిందన్నట్లుగా- ఇంతే చాలప్ప- ఈ రకముగా వుంటె- నీకు ఈ ధర్మము స్థిరముగా వుంటుంది. ఇక దానికి- దీనికివుండే సాపేక్షాలు- ఇక తెలియ జేస్తున్నాడు:

181.కం|| నానా విధావయవములు నానా విధ నామరూప నటనలు మాయల్ నానా విధాల ఊహలు నేనను యెరుకందే యిన్ని నిబిడాపైయుండూ బయలునుగన తా నిలువ లేకుండూ నేను మేనీ రెండు నేనే నే లేకుంటే మేనులేదిదీ దిలేక నే నిల్చెదెట్లన్నిటిన్ని నిబిడాపై

యుండూ బయలును గన తా నిలువా లేకుండూ|| 21

భావార్థము: "నానా విధావయవములు"-ఎన్నో రకాల అవయవములు-దీని లోపల-డాక్టర్లు పేరు పెట్టినేటివి- బాగ లెక్కవేసికొంటే-ఎన్ని వుండాయో- ఆ శరీరము లోపల అవయవములు; **"నానా విధ నామ రూప నటనలు"**-; మాయలు; అనేక ఊహలు; అనేక మాయ చేష్టలు; నానా రూపాలైనటువంటి నటనలు వున్నావి; నానా విధాల ఊహలు; ఎన్నో రకాల ఆలోచనలు;

"నేనను యెరుకందే ఇన్ని - నిబిడాపైయుండు"- ఈ అన్నిటికీ ఎవడు కర్తై అనుభావిస్తా వుండాడు?- **" ఈ అన్నిటికి నేనే"-** నా ఆలోచన ఈ విధముగావున్నది; నా ఊహలు ఇట్లుండావి; నాతంతులు ఇట్లుండావి; నామాటలింట్లుండావి; అని చెప్పి-అన్నిటికీ నేనే కర్తగా- మాట్లాడుతాది కాని; దానిని విడిచి పెట్టి మాట్లాడదు.

"నేనను యెరుకందే ఇన్ని - నిబిడామైయుండూ - బయలునుగన తా నిలువ లేకుండూ - నేను మేనీ రెండు నేసే"- "నేసే సే లేకుంటే - మేను లేదు-ఇది లేకపోతే- నేను లేను":- కాబట్టి, ఇన్ని నిబిడ మై వుంటాయి అని-సృష్టియంతా నాయందే వున్నది. **"ఈ సృష్టి యావత్తు కూడ- నేననే తెలివి లోపలనే- నేననే జ్ఞానము లోపలనే"-** వున్నదని చెప్పుతూ- ఇక దాన్ని- ఇంకా దగ్గరిగా చెప్పుతున్నాడు:

182.కం॥ జగము వలన సంకల్పము జగమా సంకల్పముననుజనియించును వేరగు పడదు జన్మ మందిరమగు పడ దెడ బాసి నిల్వ వారెండెన్నటికీ బయలును గని- నీ వీరెంట్నెన్నటికీ ఇక దల్పబోకూము ఇవి బుట్టుటు ళ్లక్కి మృగజలమగు పడ్డ మిధ్యంబెరిగిన మాడ్కి యూ రెండెన్నటికీ బయలును గని నీవీ రెంట్నెన్నటికీ॥ 22

భావార్థము: ఇక- ఉపాయము చెప్పుతున్నాడు ఈయన. నాయన! జగమువలన సంకల్పము పుట్టుతాఉంది; జగము ఆ సంకల్పమునుండే పుట్టుతావున్నది- ఇక, **"వేరగు పడదు జన్మ మందిరమట్లు"**-వేరుగా అగుపడి- నిలబడదు; అది-ఇది వేరుగావుంటే- జగము నిలబడదు-సంకల్పము నిలబడదు- ఈ రెండు ఒక్కటిగానే- నిలబడతావి.

"అగు పడదెడ బాసి నిల్వ - వారెండెన్నటికీ"- ఆ తర్వాత బయలునుగని – ఈ రెండు నీవు- ఎప్పటికీ తలచవద్దప్ప- ఎట్లుండాలి? **"బయలును గని- నీవిరెంట్నెన్నటికీ ఇక దల్పబోకూము ఇవి బుట్టుటుళ్ళక్కి"-** జగముగాని- సంకల్పముగాని- ఇవి సత్యపదార్థాలు గాదు; ఇవి పుట్టుట వుళ్ళక్కి.

ఎలా భావిస్తావు నీవు-**"మృగజలమగు పడ్డ మిధ్యంజెరిగిన మాడ్కి"**- యెండమావుల్లో- నీళ్ళు కనబడినప్పుడు- నీవు అపద్ధమని తెలుసుకుంటావు; ఎలా ఎండామావులు- మనము దప్పికకొన్నప్పుడు- ఎండలో పోయేటపుడు- మనకు బాగ-అలలు అలలుగా బాగ తెరలు- తెరలుగా నీళ్ళు కనబడతాయి; నీళ్ళు కనబడతే నీళ్ళు కన్నబడ్డాయి అని- ఆశతో పోతాడు; పోయి పరిశీలించి చూస్తాడు; సరే, ఇవి నీళ్ళువలే- కనపడేటివే గాని- నీళ్ళు కాదని-ఎండమావులు అపద్ధమని- తెలుసుకొని వస్తాడు- వచ్చినకూడ- మళ్ళి అవి కనబడతావి- అవి; మళ్ళి ఏమి కనపడకుండా పోవు- కాని, మళ్ళి కనపడతే వీడు ఎలా వుంటాడు? మళ్ళి అవి నీళ్ళు అని పోతాడా అక్కడికి! వెళ్ళడు. ఎందుకంటే- అది అపద్ధమని తెలుసుకోని వచ్చినాడు. కాబట్టి- అవి మల్లా కనబడిన-అది సత్యమని భ్రమ కాదు వానికి.

అందుకే, ఈ **"మృగజలమగు పడ్డ మిధ్యంచెరిగిన మాడ్కి"**-. ఆ ఎండమావుల నీళ్ళు కనపడితే-అపద్ధమని ఎలా తెలుసుకోని వుండామో-అట్లనే, సంకల్ప- జగత్తులు-రెండు కూడ- ఎండమావులు నీళ్ళుగా-అపద్ధముగా తెలుసుకో-అని చెప్పుతున్నాడు.

183.కం|| పరిపూర్ణమనేటి పల్కె యెరుకను బల్పాక్షర ముల కెచ్చుట గనినన్ తిరమైయున్నది కనుకొని యెరుకను బల్పాక్షరములనిక కట్టి పెట్టూ యెవరికి దెలియదిది మూల గుట్టూ గురుమూర్తి కరుణాచే యెరిగి తెల్పితి నేని పరిపూర్ణ బోధాను పరులు జెప్పిన బోధ నిక గట్టి పెట్టూ యెవరికి దెలియ దిది మూలగుట్టూ|| 23

భావార్థము: నాయన! ఒక ఉపమానము చెప్పుతా విను. పరిపూర్ణ మనేటివంటిది పలక; యెరుకనెటివంటిది బళపము; అక్షరములు అనేటివంటిది జగత్తు; ఈ యెరుక రచించినటువంటి-

ఈ అక్షరములు అనే జగత్తుకు– ఎక్కడ చూచిన ఈ పరిపూర్ణమనే పలక తిరముగావున్నది– ఎక్కడ కూడ సందు లేకుండ వున్నది.

అలా యెరిగి **"యెరుకను బల్పాక్షరములనిక కట్టి పెట్టూ"**–

యెరుక అనే బళపాన్ని; అది రచించినటువంటి– ఈ ఒక్క అక్షరాలినే జగత్తును కట్టి పెట్టు. **"యెవరికి దెలియ దిది మూలగుట్టూ"**– ఈ రహస్యము ఎవరికి తెలియదయ్యా!

"గురుమూర్తి కరుణాచే యెరిగి తెల్విత సేని – పరిపూర్ణ బోధను– పరులు జెప్పిన బోధ నిక గట్టి పెట్టూ"– ఇక– పరులంటే–ఎంతో మంది చెప్పినారు–ఎన్నో గ్రంథాలు– వ్యాగ్మయములు వున్నావి– కాని, ఆ బోధలన్ని – నీకు భ్రాంతి తీర్చవు.

కాబట్టి, **"ఇదిగో దైవము– ఈ రకముగ వున్నది"– "ఇదిగో యెరుక ఇలావున్నది"– "ఇదిగో ఈ జగత్తు–** ఈ విధముగావున్నది"; ఈ నిజముని తెలుసుకొని కట్టిపెట్ట చెప్పి– తెలియ చెప్పినారు. ఇక–అధికారుణుని గురించి చెప్పుతున్నాడు.

184.కం॥ చూపించి చూపరానిది చూపించితి దాన్ని వుండ జూచినవు గదా చూపించ జూచెనది దీన్నే ప్రోద్దిక దల్చ బోకూ మిదే గురు బోధా నిన్నంటాదు నితరమే బాధా నా పాప నాకూన నాచిన్ని నాయన్న నా పెన్నిధానమా నా రత్నముల కొండ ఇదె గురు బోధా నిన్నంటాదు నితరమే బాధా ॥ 24

భావార్థము: "చూపించ చూపరానిది"– ఇది ఎవరికి చూపించాలంటే పూర్ణాధికారికి మాత్రమే చూపాలి; ఇక మిగితా వారు– ఎంత చెప్పితే గాని; వాడు ఇంతే గదా! అంతే గదాని– నిర్లక్షభావము

జేసీ–ఇంత కష్టపడి సంపాదించిన బ్రహ్మ విద్యను వాడు అవహేళనగా చేసుకొని–పాడై పోతాడు.

కాబట్టి–సామాన్యులకు– ఇక, ఎవరికీ కూడ– ఇది చూపరాదు. కాబట్టి– అట్లా పవిత్రమైన దాన్ని– చూపించినానప్పు; దాన్ని వుండ జూచినావు కదా! అది వున్నట్లు నీకు అర్థమైయింది కదా! దాన్ని బాగ అర్థము చేసి గలిగినావు కదా!

ఇక, **"దీన్నే ప్రొద్దిక దల్చబోకు"**– దీన్ని ఇక ఏ ప్రొద్దు కూడ దల్చ బోకు. **"చూపించ చూపరానిది"**– ఆ పరిపూర్ణమును చూచిన దానిని–**"ఏ ప్రద్దు ఇక దల్చబోకు"**– **"ఇదే గురుబోధ– నిన్నంటాదు ఇతరము ఏ భాధ"**

ఇక శిష్యుని సంబోధిస్తాడు **"నా పావ ; నాకూన ; నాచిన్ని నాయన్న: నా పెన్నిదానమ – నా రత్న ములకొండ"** ఈ బోధకు – నీ వేరా సరియైన అర్హుడువని చెప్పి– ఈ విధముగా పవిత్రమైనటువంటియొక్క– భావాన్ని చూపించేకి– తగిన అధికారివి– నీవేనని చెప్పి– ఒప్పుకోని –చెప్పినాడు.

"చూపించ చూపరానిది – ఎలా చూపినాడు"– ఈ విధముగా వాదలన్ని వున్నావి. ఇప్పుడు– వారు గురువులు కాదు; శిష్యులు కాదు; నిజముగా–ఎవరికి–అధికారికి చూపమని వున్నదో– అధికారి వీడుగా –చిక్కినాడు కనుక– వానికి చూపించినాడు. ఇక:

185.కం॥ నామము రూపము నటన స్తోమము బయలందు లేదు చూడుము నీవా నామము రూపము నటన స్తోమము యెరుకందు గలదు చూడూమి నిజమూ బయలెరుకాల చూచి చూడకుమూ పే మారు నే సెంత విన జెప్పినా గాని ఈ మార్గమే తప్ప ఇక లేదు రెండోది చూడూ మి నిజమూ బయలెరుకాల చూచి చూడకుమూ॥ 25

భావార్థము: ఇక–రెంటియొక్క పరస్పర ధర్మాలిని గురించి చెప్పుతున్నాడు. **"నామము రూపము నటన – స్తోమము బయలందు లేదు చూడుము"**– అని బయలును చూపించినారు. నీవు ఎలా వుండావంటే **"నామము; రూపము; నటన; స్తోమము; యెరుకందు గలదు"**–అంటే నీయందు కలదు.

"చూడరాము నిజమూ" "బయలెరుకాల చూచి చూడకుమూ"– ఈ నిజాన్ని విచారించిన తర్వాత– మరి వాటిని విచారించాలనే–అవసరము నీకు లేదు. **"పే మారు నే నెంత విన చెప్పినా గాని –ఈ మార్గమే"**– ఎన్ని సార్లు చెప్పినప్పటికి కూడ– వున్నటువంటివి.

ఈ రెండే కాబట్టి– ఈ మార్గమే కాని– ఇక లేదు రెండోది లేదు అని చెప్పి; ఆయన పరిపూర్ణ బోధలో– మల్లా ఏమైన కొత్త–కొత్త భావాలు ప్రవేశ పెట్టతారేమోనని అనుకుంటావేమో–అది ఎప్పుడు వుండదు– వున్నది ఒకే తత్వమే– అని చెప్పుతూ:

186.కం|| గురుడు గురుబోధ శిష్యునికెరిగించేటి పేళ్ల
శిష్యుడెరిగేటి పేళ్లన్ ఇరువురు పైశ్వానర కర్పూరములవలె
పెలిగి యవల పొడ జూపరోయీ అట్లనే నీ విక్కడ దెలియుమోయీ
పరిపూర్ణ మెరుకాల నెరిగి యీ మీదట యెరుకాను విడ చూటె
గురుబోధంచెరుగూము పొడ జూపరోయీ అట్లనే నీ విక్కడ
దెలియుమోయీ|| 26

భావార్థము: ఇక– ఈ బోధను గురించి చెప్పుతున్నాడు–ఈయున **"గురుడు గురుబోధ– శిష్యునికెరిగించేటి పేళ్ల – శిష్యుడెరిగేటి పేళ్లన్"**– ఎలా వుంటుంది అంటే–అగ్ని కర్పూరము ఏకమైతే అది ప్రకాశిస్తూ– పెలిగి–పెలిగి–పెలిగి–చివరికి ఆ కర్పూరమూ–అగ్ని లేకుండ పోతుందో– ఆ రకముగానే– ఈ

గురుశిష్యుల యొక్క సంభాషణ వినగా–వినగా; **"వెలిగి యువల పొడ జూపరోయీ"**– ఈ బోధలో ప్రకాశించి– ఆ తర్వాత పొడ జూపరు నాయన!

అట్లనే, **"నీ విక్కడ దెలియుమోయీ"**– ఈ బోధలో కూడ ఆ క్రమముగా తెలుసుకో– **"పరిపూర్ణ మేరుకాల నెరిగి – యూ మీదట యెరుకను విడచూటే పరిపూర్ణ బోధ"**–ఈ బోధ ఈ రకముగా వుంటుందని చెప్పుతూ– గురుమంత్ర ప్రతాపములో– ఇక చివరిలో ఎవరిని–ఎవరు ఏ రకముగా వుండారని చెప్పుతున్నాడు:

187.కం॥ సతి కౌంగిట తత్పతి–తత్పతి కౌంగిట సతియు జేరి పవళించ కలన్ మృతి జెంది మేలుకని నుస్థితులై యొక దొకరి కట్టి చేష్ట దెల్పుదురా సిగ్గడలి యూ చేష్ట నిల్పుదురా ప్రతి లేని గురుబోధ స్థితి జెంద్యట్లనే సంతత తిరిగి లేనెరుక గతి యిట్టిదని దాని చేష్టాదెల్పుదురా సిగ్గడలి యూ చేష్ట నిల్పుదురా॥ 27

భావార్థము: ఇది ఒక్క పద్ధతి. భార్య–భర్తలు ఇద్దరు– మరి, కలుసుకొన్న తర్వాత– మిగితా కలలుకంటారు; నిద్ర పోతారు; మేల్కొంటారు–. కాని, మేల్కోని– ఆ తర్వాత– ఎవరు పనులు వారు చేసుకుంటారే గాని; ఆ యొక్క పద్ధతిని గురించి అనుకుంటారా! సిగ్గడలి దాన్నెమన– నిలుపుకుంటారా! అలా నిలుపుకోరు నాయన! ఈ రకముగా వున్నారు..

"ప్రతి లేని గురుబోధ స్థితి జెంద్యాట్లెనే –సంతత తిరిగి లేనెరుక – గతి యిట్టిదని"– ఇక, మల్లా దానియొక్క

స్థితి-గతులును గురించి-వారు తెల్పరు. అని ఈ విధముగా గురుమంత్ర ప్రతాపాన్ని- 27 కందార్ధములుగా చెప్పి- దానియొక్క స్థితిని ముగించినాడు.

ఇతి॥ "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత

పరమతత్వే గురుమంత్ర ప్రతాపంన్నామనవమోధ్యాయంః॥"

సమాప్తి

"ఇక పదో అధ్యాయము-బోధ దృఢీకరణ అనేటివంటిది- కేవలము ఇది- ఐదు కందార్ధాలే వుంటావి. ఇది శిష్యునికి -దృఢము చేసే నిమిత్తమై- నాయన1 అరమరకగా వినడము; అశ్రద్ధగా అది వింటే- అది బోధ దృఢము కాదు; కాబట్టి- దాన్ని ఎట్లా వినవలెనో; ఎలా మంత్రాన్ని జపము చేయాలునో- దాన్ని చెప్పుతున్నాడు ఈయన."

10. బోధ దృఢీకరణం-5

188.కం॥ రానిది పోనిది బయలని లేనిది యీ యెరుక యనుచు లెస్సగ దృఢమౌదానుక నీవి మంత్రము మానక జపి యింపుచుండు మా నీతిశాలి లేనిదీ లేదు మరువకీ జోలీ లేనిది లేదాని పూని నిశ్చయమైతే తానొక్కటుండును గాని యట్లన విను మానీతి శాలీ లేనిది లేదు మరువాకీ జోలీ॥ 1

భావార్థము: నాయన! **"రానిది పోనిది బయలని"**- ఇది బాగ దృఢము చేసుకో- **"లేనిది ఈ యెరుక యనుచు"**- బాగ దీన్ని దృఢము చేసుకో; ఈ రెండు బాగ దృఢమైయ్యేవరకూ- ఈ మంత్రాలిని జపించు; ఎక్కడా చూచిన-అదే పలకాలి; మంత్రము ఎక్కడ చూచినకూడ- శిష్యునికి దాన్నే- మనస్సు లోపల మెదులతా వుంటే- వానికి బాగ దృఢమైతున్నది;

"లేనిది లేదు-మరువాకీ జోలీ"- "లేనిది లేదాని పూని నిశ్చయమైతే"- లేనిది లెదనేటివంటి నిర్ణయము జరిగితే- **"వున్న పరిపూర్ణము ఒక్కటే-వుంటుంది"** నాయన! ఈ విధముగావుండాలి అని చెప్పి -చెప్పుతూ- మంత్ర జపాన్ని ప్రబోధించిన తర్వాత- బోధను గురించి -చెప్పుతున్నాడు ఆయన :

189.కంll ఉన్నది పరిపూర్ణము లేందెన్నటికీ యెరుక యనుచు నిది దృఢమౌ దాకెన్నుము నే బోధించిన తిన్నని యీ బోధ శిష్య తిలకా మరువకుమీ సుజనుల మ్రోల పలుకా పెరువకుమీ నిన్ను కుమతులు వచ్చి నీలో తడిగితే వారికెన్ని విధముల నీ పెరిగింపకిది శిష్య తిలకా మరువకుమీ సుజనుల మ్రోల పలుకా పెరువకుమీll 2

భావార్థము: ఇక- **"ఉన్నది పరిపూర్ణము - లేందెన్నటికీ యెరుక యని"**- ఇది బాగ దృఢమైయ్యేవరకు- ఈ బోధను బాగ అభ్యసించాలి; పెద్దలతో కలిసి మాట్లాడాలి; వాద బేధాలు వుండకూడదు; కుమతులు వచ్చి అడుగుతారు- కుమతులు వచ్చి అడిగి- ఇంతేనా! సాధన లేక పోతే ఎట్లా? సాధన చేసినటువంటి వాళ్లంతా పెర్రివాళ్ల! మీరు అలా వాళ్ళు; ఈ విధముగావాళ్ళు అని- వాడు అంటాడనుకో-విని బుద్ధి చెడిపోతున్నది; కాబట్టి-ఎప్పుడూ కూడ- కుమతుల జోలికి పోరాదు;

"స్వజనుల దగ్గర పలికే దానికి భయపడరాదు"- ఈ విధముగా పెద్దల దగ్గిర మాట్లాడుతూ- కుజనులకు దూరముగా వుంటే- వానికి ఇది బోధ పడుతున్నది; వానికి తెలిపినావంటే- నీవు మనశ్శాంతి లేకుండ అయ్యిపోతావు- కుజనులకు ఎప్పుడూ కూడ- చెప్పకూడదు; అనేటివంటిది ఒక్క సిద్ధాంతము.

190.కంll పరిపూర్ణము నెరుకను నే నెరిగించితి నీవు రెంటి నెరిగితివి గదా యెరుకను గురుదక్షిణగా మరి పేగిరామివ్వు వట్టీ మాటలేమిటికీ యెరుకతో యింక కూటమేమిటికీ పరులు నేనని యేటి భావము భావమై నిరతాము ఒక రీతి నిలచుండు మిక వట్టీ మాటలేమిటికీ యెరుక తో యింక కూటమేమిటికీll 3

భావార్థము: ఇక- పరిపూర్ణమును; యెరుకను నేను ఇట్టిదని యెరిగించినాను; నీవూ కూడ- రెంట్నీ తెలుసుకున్నావు; ఇది ఇట్టిది; అది-అట్టిదని:

ఇప్పుడు- యెరుకను గురుదక్షిణగా ఇవ్వాలి. ముందు తను;

మన;ధనాలు ధార పోసినాడంటే ఆవి గురుఎమి అడిగేటివి కాదు- తను మన ధనాలు; తానే ధారపోయాలి. ప్రక్కన వుండే వాళ్ళు- ముందు ఉపదేశము అయ్యినవారు కొత్తగా శిష్యులౌతున్నా వారికి ధారుపోపియ్యాల; ఇవే- నీ జన్మ హేతువుకు; నీ బంధానికి మూల కారణము- ఈ తను మన ధనాలే కాబట్టి- ఇవి గురువుకు ధారపోసి- ఈ మూటితో గురుసేవ జేసి- బోధ పూర్తి విను.

ఆ తర్వాత, గురువుగారు- బోధ పరిపూర్తియైనాక- గురువు- గురుదక్షిణ-అడుగుతాడు; అప్పుడు, ఏమి అడుగుతున్నాడు- ఇప్పుడు గురుదక్షిణ? – **"యెరుకను గురుదక్షిణగా"**-అంటే **"నిన్నే గురుదక్షిణగా"- "మరి పేగిరామివ్వు – వట్టి మాటలేమిటికి – యెరుక తో ఇక కూటమేమిటికి"**-

"పరులు నేనని యేటి – భావమభావమై"- నాయన! వారు; వీరు; ఆ మతము- ఈ మతము; ఆ గురువు- ఈ గురువు; అనేటివంటి భావాలు వుండ కూడదు; అవంతా అభావమై పోవాల; లేకుండ పోవాలి. **"నిరతాము ఒక రీతి నిలచుండు"**- గురువు యెరుకను గురుదక్షిణగా- ఇప్పించుకొన్న తర్వాత, మిగిలిన శేష జీవితాన్ని; ఎలా గడపాలనో-అది చెప్పుతున్నాడు- నిరతము ఒక రీతి నిలచుండు- నిరతమూ(ఎప్పుడూ)- ఒక్క రీతిగా వుండేటివంటియొక్క స్థితి నీకు కలుగాలి.

అందుకే-గురుడు బోధ చేసిన తర్వాత-స్థితిలో శిష్యుడు వుండాడా- లేదాని పరిశీలించి- స్థితిలో లేని శిష్యుడు చాల దినాలు నిలబడడు- వాడు మల్లా భ్రష్టుడై వెళ్ళి పోతాడు- కాబట్టి- ఈ రకముగా వుండాలని చెప్పి- స్థితిని బోధిస్తా వున్నాడు ఇప్పుడు.

191.కం॥ పరిపూర్ణ మెరుకలివియని గురువరుడెరిగించి యెరుక కూటమి మాన్పన్ గురువుకు గురువెవరనటకు మరి శిష్య నికింక నోట మాట పెళ్ళినా పోయినా యెరుక మళ్ళి మళ్ళీనా గురుశిష్యులని యేటి గురుతెన్నడెరుగాక నిర తాము యొక రీతి నిలుచున్న బయందు మాట పెళ్ళీనా పోయిన యెరుక మళ్ళి మళ్ళీనా॥ 4

భావార్థము: **"పరిపూర్ణ మెరుకలివియని - గురువరుడెరిగించి యెరుక కూటమును మాన్పినాడు"**- యెరుకలో వున్నటివంటి- ఈ రూపమునంతా మాన్పిన- ఇక, ఆ తర్వాత గురువెవరు? ఆ గురువుకు గురువెవరు?

ఆ గురువుకు గురువెవరని- ఈ ప్రశ్నలు వస్తాయా? అంటే, యెరుక కూటము మాన్పినాక- ఇవన్నీ వుండవు- వున్నది ఒక్కటే- **"ఆ స్వరూపము నేను"**- వున్నది పరిపూర్ణమొక్కటే-అది **"శాశ్వతము"- " నేను అశాశ్వతము"**- అనేటివంటి దాని మీద-వుంటాడుగాని; ఇంకొక భ్రాంతి పుట్టదు.

"పోయినా యెరుక మళ్ళి మళ్ళీనా"- "గురుశిష్యులనెయేటి గురుతెన్నడెరుగాక"- వీరు మా గురువుగారు; నేను శిష్యుడును అనేటివంటి గురుతు కూడ లేకుండ- నిరతమూ ఒక రీతిగా వుండు- ఇది బోధ స్థితి. ఎలా వుంటుంది బోధ దృఢీకరణంటే- ఈ రకముగా దృఢము చేసుకోవాలి. ఇక, దీనిని నిష్కర్షణగా చెప్పుతాడు.

192.కం॥ స్థిరమగు పరిపూర్ణము న స్థిరమగు యీ యెరుక సెరుకదెలియు జగములన్ యెరిగినదెరుకే కద సద్గురు కృపచే యెరుక బోతె గురుశిష్యులేరి నోరెత్తాక మరివిన రోరీ గురుని పాదాములాన గురుతు లేనటువంటి పరిపూర్ణ మొకటుండు పలుకరాదట్లుంటే గురుశిష్యులేరీ నోరెత్తాక మరివినరోరీ॥ 5

భావార్థము: అందుకు– **"స్థిరమగు పరిపూర్ణము – న స్థిరమగు ఈ యెరుక – సెరుకదెలియు జగములన్"**– యెరుక; యెరుక తెలిసే జగములు ఇవి అస్థిరములు– ఇవి రెంట్ని యెరిగినది యెరుకే కదా! మరి **"సద్గురు కృపచే యెరుక బోతె – గురుశిష్యులేరి"**–అలా యెరుక పోతే–ఇక గురువని–శిష్యుడని వుండదు.

నాయన! **"నో రెత్తాక మరివిన రోరీ"**– గురుని పాదములాన–వట్టు పెట్టుతున్నాడు– గురుని పాదమలాన– గురుతులేనటువంటి – **"పరిపూర్ణమొకటుండు పలుకరాదట్లుంటే"**–అని చెప్పి–దృఢకరమైనట్టు–ఐదు కందార్థలు చెప్పి– బోధ దృఢీకరన జేసినాడు.

ఇతి॥ "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత

పరమ తత్వేబోధ దృఢీకరణన్నామ దశమోధ్యాయః॥"

సమాప్తి

11. బోధ స్థితి పురుష లక్షణం–6

"బోధ స్థితి పురుష లక్షణం –గురువుగారు చెప్పిన దృఢీకరణకంటే– బోధ స్థితిని పొందిన పురుషుడు ఎట్లుంటాడో– ఈ ఆరు కందార్థాల్లో ఈయన చెప్పుతాడు."

193.కం॥ గురుడచల చలములను తన కెరిగించిన శిష్యు డెరిగి యెరుకై యుండున్ యెరుకను నిల్పకు మనినను యెరుకను విడనాడి శిష్యుడెట్లుండునంటే అట్లనే నేనింకెట్లుండు నంటే పురుషుడు లేనట్టి పొలతి సౌందర్యాము మరిమరి కలిగుండి మరిలేనట్ల నియంటి యెట్లుండు నంటే అట్లనే నే నింకెట్లుండు నంటే॥ 1

భావార్థము: గురుడు అచలమును – చలనములను చూపించినాడు– యెరిగించినాడు– ఇది అచలము– ఇది చలనమని. **"తన కెరిగించిన శిష్యుడెరిగి యెరుకై యుండాడు"**– అంటే, **"నేను అన్నిటిని గుర్తెరిగే–యెరుక నేను"– "అన్నిటికి సాక్షిగా వుండేటివంటి ఆత్మను నేను"**– అని తనస్థితిని తాను తెలుసుకోని వుండాడు–ఎవరు? –శిష్యుడు. ఇక, గురువుగారు ఏమి?– ఇంత తీసుకొని వచ్చి–ఆటికి నిలబెట్టితే మళ్లా అక్కడికి నిలబడితే– జగత్తు వస్తాది–జన్మలు వస్తావియని;

ఇక **"యెరుకను నిల్పక మనినను"**– ఏ రెండు తెలిపి యెరుకను నిలుపవద్దు అంటాడు గురువు– ఊరికనే యెరుక

మాయంయని- అనుకూడదు. **"యెరుకను విడనాడి - శిష్యుడెట్లుండునంటే -అట్లనే నే నింకెట్లుండు నంట- పురుషుడు లేనట్టి పొలతి సౌందర్యము -**

మరిమరి కలిగుండి - మరిలేనట్లనియుంటి"- ఇప్పుడు పురుషుడు చనిపోయిన తర్వాత-ఎంత సౌందర్యముంటే-ఆమెకు ఉపయోగపడుతున్నది- ఉపయోగపడదు కదా!

ఆ రకముగానే- **"ఈ ప్రకృతి అనేటివంటియొక్క స్త్రీకి"- "అహం"**- నేను అనేటివంటి పురుషుడు పోయినాడు- గురువాక్యముచేత- నేననే పురుషుడు పోయినాడు-మరి, ఈ శరీరము; ఈ జగత్తు; మళ్లా **"మరిమరి బాగ కలిగుండి"**- మళ్లా కలిగివున్నది అంటే, వుంటాద అది?

ఆ స్త్రీకి-ఆ పురుషుడు లేనప్పుడు ఎలా లేదో- **"ఈ సృష్టికి మూల కారణమైనటువంటి-అహం పదార్థము"** విడినవాడు- అలా వుంటాడు- కాబట్టి, పురుషునియొక్క స్థితి- ఈ రకముగా రావాలి. కాబట్టి, ఇక్కడ వుండేది ప్రకృతి-అంటే, ప్రపంచ రూపమైన ప్రకృతికి- అది పెండ్లాము; నేననేటివంటిది పురుషుడు. ఈ నేననేటివంటి పురుషుని- గురువాక్యము చేత- తీసి వేస్తే- వాడు లేక పోతే- మరి మరి కలిగుండి- మరి లేనట్లనియుంటి-, మళ్లా ఈ ప్రపంచము కలిగియుండిన- లేనట్లే నాయన! అని చెప్పి అంటాడు. ఇక:

194.కం|| యెరుకను విడనాడిన యా పురుషుని స్థితి
యెట్టిదనిన పొందుగ వినుమీ సరిపడు సరి పడదనకన్ సరిగా వర్తింపు
చుండు సమరస బుద్ధిన్ కార్యములందు సహజ ప్రవృద్ధిన్ పరి పరి
విధముల పరువులు బెట్టాడు మరి వైరాగ్యము చేత మానుకొ
నుండాడు సమరస బుద్ధిన్ కార్యములందు సహజ ప్రవృద్ధిన్||2

భావార్థము: ఇక, ఆ యెరుకని విడచినవాని లక్షణము చెప్పుతున్నాడు. ఆస్థితి ఎలా వుంటాది- పొందుగా విను అది బాగ లేదు; ఇది బాగ లేదు- అది చేయి; ఇది చేయని; వాడు అనడు ఏదైనా- ఈ కాల ప్రవాహములో- అన్ని పోతావి లే అని అంటారు.

అంటే, బోధ స్థితి కుదిరితే- ఏ దాని మీదా వానికి- ఆసక్తికాని భ్రాంతికాని వుండదు. "**సరిగా వర్తింపు చుండు - సమరస బుద్ధిన్ - కార్యములందు - సహజ ప్రవృద్ధిన్ - పరి పరి విధముల పరువులు పెట్టడు**"-అట్లనే మరి వైరాగ్యము చేత మానుకొని-వుండాడు; అలాసమరస జ్ఞానముగా వుంటాడు అని అంటాడు. ఇక:

195.కం|| అనహంకారుండనిమిషుడు గనుకనే విశ్వం బనేటి కలగానడహం బనువాడు సనిమిషుడు గావున విశ్వం బనేటి స్వప్నోద్యోగాము బూనీ చేయుచు యా ఉద్యోగాము మానీ యను నీ స్వప్నోద్యోగమునకు నే కారణ మని తానని మిషుడెన్నడను కోడీ మాట నుద్యోగాము బూనీ చేయుచు యా ఉద్యోగాము మానీ|| 3

భావార్థము: అనిమిషలంటే-దేవతలు; సనిమిషులుంటే- మానవులు; అనిమిషులంటే- పరిపూర్ణ బోధ తెలిసినటువంటి వారు దేవతలు; అంటే రెప్ప పాటు లేనివారు; మరుపు లేని వారు; ఎవరికి మరుపు వున్నదో వారుకు రెప్ప పాటు వున్నది- అలా యెరుక - మరుపులు కలిగినటువంటి వాడు మానవుడే గాని-దేవుడు కాదు.

అందుకే "**అనహంకారుండనమిషుడు**"- అహంకారము లేనివాడు; అహం లేనివాడే- అనిమిషుడంటే- దేవుడు; రెప్ప పాటు లేని వాడు-గనుకనే-"**విశ్వంబున కలగానడు**"- వానికి రెప్పపాటు లేదు కాబట్టి- కలలు రావు; ఇక- సనిమిషుడు రెప్పపాటుకలిగిన

వాడు కాబట్టి, వానికి కలలు వస్తావి; సనిమిషుడు గావున – **"విశ్వంబనేటి స్వప్నోద్యోగాము బూని – చేయుచు యహా ఉద్యోగాము మానీ"**– స్వప్నోద్యాగాముల మునిగి తేలుతుంటాడు.

వీడు స్వప్నోద్యోగము మాని వుంటాడు: **"అను నీ స్వప్నోద్యోగమునకు నేను కారణమని – తాను అనిమిషడెన్నడు అను కోడు"**– అంటే, **"మూలము లేని ఈ గుర్తెరిగే శరీరము ఏమి లేదను"**– గురువాక్యమును తప్పకుండా నమ్మినటువంటి వాడు దేవుడు; వాడు ఎప్పుడూ కూడ– ఈ విశ్వానికి నేను కారణము– నేను వుండానని– అనుకోడు, మరి, ఎవరు అంటారు?

శంకర సిద్ధాంతాన్ని పాఠించిన వారు; ఆత్మ బోధ తెలిసిన వారు– నేనే జగత్తుకు కారణ వస్తువు– నా సన్నిధానములోనే– ఈ జగత్తంతా ఈ విధముగా వ్యవహరము చేస్తా వున్నదని–వాడు అనుకొంటాడు– వాడు సనిమిషుడు; పరిపూర్ణుడు–అనిమిషుడు కాబట్టి, ఈ రకముగా వుంటాదని;

196.కం॥ కలమేలుకొన్న పురుషుడు కల లోపలి బాములెరుక గలిగుండగనే తిలికింప లేవు గురుకృప తెలివొందిన వానికింక తిప్పాలున్నావే తెల్వర కొద్ది గొప్పాలున్నావే తలిదండ్రి దొరదాత కుల దైవమాప్తులు కలబాంధవులు దేశికులని నమ్మితే యింక తిప్పాలున్నావే తెల్వర కొద్ది గొప్పాలున్నావే॥ 4

భావార్థము: "కలమేలుకొన్న పురుషుడు – కల లోపలి బాములెరుక గలగుండగనే – తిలికింప లేవు"– ఇప్పుడు మనకు కలవచ్చింది మేల్కొన్నాము; కల చూచిన జ్ఞానము వున్నది– నాకు పలాన కల వచ్చిందని చెప్పుతున్నాము– ఆ జ్ఞానము వుండగానే– ఆ కల వస్తువులు చూడాలంటే– మరి కనపడలేదు; కల మేల్కొన్న పురుషునికి– కల లోపలి బాములన్ని– యెరుక గలిగుండగనే–

కనపడకుండ పోయినావి; నీవు వుండావు– నాకు వెలాన కల వచ్చిందని చెప్పుతున్నావు. కాని, అది నీకు కనపించకుండ పోయింది.

మరి, గురుకృప చేత– ఈ తెలివి అనే– యెరుకే లాదనే వానికి– ఇక, ఈ కల ఏమి చేస్తాది?– కాబట్టి, ఈ పురుషునికి ఈ కల ఏమి చేయుదు. **"గురుకృప తెలివొందిన వానికింక తిప్పాలున్నావే"**– తెలివి అనే యెరుకే లేదనే వానికి–ఈ తిప్పలుండావ! **"తెల్వర కొద్ది గొప్పాలున్నావే"**–ఇక, **"తలిదండ్రి దొరదాత కులదైవమాప్తులు – కులబాంధవులు"**–అంతా కలాని తెలిసి– గురువాక్యము అనే మేల్కొ పొందిన వానికి– ఇక, ఈ తిప్పలు వుండావ నాయన! ఇక ఏమి అని చెప్పి అంటున్నాడు. అందువలన:

197.కం॥ ఈ రీతి స్థితి గలిగిన సేరూపు శాలితర
జనులనిందా స్తుతులన్ తా రేగిచేయుడెన్నడు వారలు మరి
చేసిరేని వలదానియనడూ చెవియొగ్గి కావలెనాని-వినడూ
వారు మీ వారు మా వారు విరనుకొంచు సారేకు వీధిలో
పోరాడే వారిని వలదాని యనుడూచెవియొగ్గి కావలెనాని-
వినడూ॥ 5

భావార్థము: ఇదిగో బోధ తెలిసినవాడు– ఈ స్థితిని అలవాటు చేసుకోవాల–అలవాటు చేసుకోకుండ–అంతా మాట్లాడుకుంటూ– దబ్బల దబ్బలగా వుంటే– కుదరదు.

"ఈ రీతి స్థితి గలిగిన – సెరుపు శాలితర జనలనిందాస్తుతులన్ – తా రేగిచేయుడు"– ఎప్పుడు కూడ కోపము చేసుకొని చేయుడు; మల్లా, వాడు ఒక వేళ తిట్టెననుకో– వీడు వినడు. మల్లా, నేను ఊరుకే వుంటే– వారు తిట్టుతా వుండారని –వీనికి కోపము రాకూడదు.

మిట్టి పరులును తిట్టకే పరులెన్ని నిన్ను తిట్టినను
మది పెట్టక దిట్టముగా -శేషాచలార్యుల పట్టుగా
సెర నమ్మి మదిలో గట్టిగా నరసింహ దాసిల గుట్టేరిం
గిన యెట్టి భావము సోహమే భావించవే

ఆ రకముగా మిట్టి పరులను- నీవు తిట్టువద్దు నాయన! వారు తిట్టిన- నీవు మదిలో- పెట్టుకోవద్దు ఇదిగో - ఈస్థితి- ఈ రీతి కావాలి. **"వలదని యనుడూ - చెవియొగ్గికావలెనాని- వినడూ"** - వారు మి వారు మా వారు విరు-వాడు ఆ మతము; విడు ఈ మతమని- **"సారెకు విదీలో పోరాడే - వారీని - వలదని యనుడూ -చెవియొగ్గికావలెనాని-వినడూ"**-ఇక- వీడు ఎలా వునికి కలిగి వుంటాడో- చివరి కందార్థము చెప్పుతున్నాడు:

198.కం॥ ధ్వని మొదలగు తన్మాత్రలు గనుగొనగా లేశమైన గాన్పించని చోటును బట్ట బయలుగా గని ధ్వనిముఖ తన్మాత్రలున్న దాన్నేయెరుకగను గని గని యీ రెంట్లో దేన్ని యెరుగకనూ వునికి గలిగిన యట్టి ఘనుని సన్నుతి జేయ జనులాకు శక్యమంచన రాదు వినరాదు దాన్నెరుకగనూ గని ఈ రెంట్లో దేన్ని యెరుగకనూ॥ 6

భావార్థము: శబ్ద; స్పర్శ; రూప; రస; గంధములు లేనటువంటి దానిని- ఇదిగో బయలుగా చూడు-చూసినవాడు-**"గాన్పించని - చోటును బట్ట బయలుగా గని - ధ్వనిముఖ తన్మాత్రలున్న - దాన్నేయేరుకగా గనూ బయలుగా గని- ధ్వనిముఖ తన్మాత్రలున్న దాన్ని - యెరుకగా గనూ"**- ఇప్పుడు ధ్వనిముఖ తన్మాత్రలు ఎవరికి వున్నావి? నాకు వున్నావి.

శబ్ద; స్పర్శ; రూప; రస; గంధాలు; అన్నిటినీ గుర్తెరుగుతా వుండావు. కాబట్టి- నేను యెరుకగా-అది యెరుకగా అర్థము చేసుకొని- ఇక **"ఈ రెంట్లో దేన్ని యెరుగకనూ"**-యదార్థము బోధ పడివున్నది- కాబట్టి, ఈ విధముగా **"ఉనికి కలిగిన యట్టి - ఘనుని నన్నుతి జేయ - జనులాకు శక్య మంచనరాదు - వినరాదు"**-అటువంటి గొప్ప మాహానుభావుల బోధ స్థితి- పురుష లక్షణము కలిగిన వాడు.

ఇతి॥ "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే బోధ స్థితి పురుష లక్షణం నామ ఏకాదశోధ్యాయః॥"

సమాప్తి

12.బోధ పఠన లక్షణం – 14

199.కం॥ నామాట లెస్స వినుమా సామన్యంబనుచు జూడ
జనదీ బోధన్ ప్రేమాతిశయము నంగని పేమారిది గురుని నోట
వినవలె సుమ్మీ నిత్యము జదువు కొనవాలె నమ్మి నామ రూప క్రియ
నటనలు గలిగిన దేమీ వస్తువో దాన్ని యెటు నిల్వనివ్వాదు
వినవలెను సుమ్మీ నిత్యము జదువు కొనవలె నమ్మీ॥ 1

భావార్థము: నాయనా! నామాట లెస్స విను – బాగవిను– ఇది ప్రపంచములో వుండే– బోధలలో– ఇది ఒక్క బోధని– ఇది సామాన్యమైన బోధని– నీవు ఎపుడు కూడ భావించరాదు. **"ప్రేమాతిశయము నంగని"**–అతిశయించిన ప్రేమతో; భక్తి శ్రద్ధలతో కనాలి.

"పేమారిది గురుని నోట వినవలె సుమ్మి"– ఎన్ని సార్లు గురుని నోట వింటే–అంత బోధ– సూక్ష్మ మర్మాలు తెలుస్తాది– అంత దృఢమైతుంది. **"నిత్యమూ ఇదే గ్రంథాన్ని పారాయణము"** చేయాల.చేస్తే, ఫలితము ఏముంటాదని నీవు ప్రశ్నించుతావేమో–దీనికి ఫలితము కూడ– వెంటనే చెప్పుతావున్నాడు –ఈయన.

"నామ రూప క్రియ నటనలు గలిగిన – దేమి వస్తువో దాన్ని – యెటు నిల్వనివ్వాదు"–ఇప్పుడు నామము;రూపము;నటన కలిగినటువంటిది. ఈ యెరుక అంటే– **"నేను అనేటువంటి పదార్థము"**– ఆ ఒక్క యెరుక– సత్యమనే భ్రమను– యెటుకూడ– నిల్వనివ్వదు–దాన్ని ఖచ్చితముగా తీసివేస్తాది.

అందువలన, ఈ బోధను-నీవు జన్మరహితము-బంధ రహితము-కావాల అంటున్నావు. కనుక- ఈ బోధను ఖచ్చితముగా; చక్కగా ఆచరిస్తే- నీకు అది లభిస్తాది. కనుక, ఇది నిత్యమూ చదువుకోవాలి; పేమారు గురుని నోట వినాలి.వింటేనే, నీకు- కూడుకొన్నటివంటియొక్క- యెరుక యొక్క భ్రాంతి-తొలగి పోతున్నది- అని చెప్పుతున్నాడు ఇక:

200.కం॥ నే మొదట నిన్ను గను గొని యే ముక్కలు నీదు చెవులో ఇమిడిస్తినో నీవా ముక్కల మూడింటిని యే మాత్రము మరువకుండ ఈ బోధ నిస్తి అంతకే యింతగా బోధ జేస్తి ప్రేమాతో చదువుమి దే మారెకెప్పుడు కామితార్థము నిచ్చు పోమి ఇంటికి దీవించి బోధనిస్తి అంతకె యింతగా బోధ జేస్తి॥ 2

భావార్థము: అంటే, **"నే మొదట నిన్ను గను గొని - యే ముక్కలు నీదు చెవులో ఇమిడిస్తినో"**- మొట్ట మొదట చూచినప్పుడు- పరిపూర్ణ మొకటి; **"లేనెరుక ఒకటుండు- పరిపూర్ణా- మెరుకల నెరిగి- యెరుకను మాను"**- అని, యేం ముక్కలైతే- నీ చెవులో ఇమిడిస్తినో **"ఆ ముక్కల మూడింటిని"**-నీవు ఎప్పటికి మరచిపోకుండ- అటువంటి స్థితి పొందేదానికే, ఈ ఒక్క బోధను చెప్పితి. అందువలన, దీన్ని-అంతకి ఇంతగా బోధ చేయవల్సి వచ్చింది.

ఇది **"ప్రేమాతో చదువు –ఇది పే మారకు ఎప్పుడు"**- ఎప్పుడు కూడ వదలిపెట్టొద్దు. ప్రేమతో చదివి ఎప్పుడు కూడ వుంటే- నీకు ఏమి కలుగుతుందంటే- **"కామితార్థము లిచ్చు"**- నీవు కోరిన కోరికలన్నీ ఇస్తాది. నీకు ఒకటి ఇస్తాది- ఒక్కటి ఇవ్వదనేది కాదు. నీయొక్క అధికారాన్ని- తారతమ్యాన్ని బట్టి- ఏమేమి నీకి

కోరికలు కలుగుతాయో అవన్నీ ఇచ్చే శక్తి- దీనికి వున్నది. అందువల్ల, **"కామితార్థము నిచ్చు పోమీ ఇంటికి దీవించి - ఈ బోధను ఇస్తినని"-** చెప్పి; బోధను పూర్తి-చేసుకొన్న తర్వాత; శిష్యుని ఇంటికి పంపించే తపడు నాయానా! ఇది మరువ వద్దు- ఇది ఎల్లప్పుడూ- నీవు ఈ రకముగా పెట్టుకో- నీవు కోరిన కోరికలన్ని తీరుస్తాది.

ఈ సద్గురు శక్తియే- కామ దేనువు; ఈ సద్గురు శక్తియే- కల్పవృక్షము; ఇదే చింతామణి అని చెప్పుతూ; ఇక, బోధవింటే ఎలా వుండాలి; తృప్తి ఎలా కలగాలి- అనే దానికి- చక్కనైన ఉపమానాలతో- చెప్పుతున్నాడు-ఈయన:

201.కం॥ అన్నము దిన్నను ఆకలి తిన్నగ నీరంబు ద్రావ తృష్ణయు రోగంబెన్నగనౌషధ సేవను జన్మక్రియన్ యెరుక నిల్వ జాలదోయన్నా ఈ బోధ నీ చౌలాతో విన్నా కన్నూలతో జూచి కడ ముట్ట జదివిన నిన్నెన్నటికి యెదుటనిలచుండి కను గొన జాలదోయన్నా ఈ బోధ నీ చౌలాతో విన్నా॥ 3

భావార్థము: నాయన! దీనియొక్క విషయాన్ని చెప్పుతాను విను- అన్నము తింటే-ఆకలి తీరడము-ఎంత ఖచితమో; ఎంత నిజమో; నీరు త్రాగితే-దప్పిక తీరడము-ఎంత నిజమో; మందు తింటే- రోగము పోవడము-ఎంత నిజమో- ఆ రకముగానే, ఈ బోధ వింటే- నీకు మొుత్తము బాధలన్ని తగ్గిపోవాలి.

"ఈ యెరుక నిల్వజాలదోయన్నా"-ఈ యొక్క బోధ- నీవు వింటే- ఇక, యెరుక సత్యమనే-భ్రాంతి నీలో ఎప్పుడు కూడ వుండదు- ఈ బోధ- నీ చవులుతో విన్నా! **"ఇక కన్నులతో చూచి- కడ ముట్టి జదివిన"-** ఈ బోధను చక్కగా- నీవే చూశ్తూ; దీన్ని కడముట్ట చదివితే- **"నిన్ను యన్నటకీ- యెదుట నిలచుండి**

– కనుగొన జాలదు"–ఇక, ఎప్పుడు కూడ–మల్లా అది సత్యమని– ఎంత మంది మొర పెట్టుకున్నా– మనస్సుకు పట్టదు. కనుక– ఇటువంటి నిజ బోధ సాధించేకి– కోటాను కోట్లలో ఒక్కడు మాత్రమే అదృష్టవంతుడుగా పుట్టుతాడు. ఇక:

202.కం॥ జనన మరణ ప్రవాహము నణచును ఈ బోధ పట్టుడని సాధువులిచ్చిన నొల్లకుండి వారలు జనినపుడా బోధ మీద జనియించి ప్రేమా పెదకెదరట్టి జన చేష్టలేమా యని తోచి నీకునే విన జెప్ప వలసె నీవును ఈ బోధను వల్లననకు దొరకదు మళ్ళీ జనియించి ప్రేమా పెదకెదరట్టి జన చేష్టలే మా॥ 4

భావార్థము: పెద్దలు నీ శ్రేయస్సు కోరి–ఎప్పుడైనా, నీ ఇంటికి వస్తే నాయన! ఇది జనన మరణ ప్రవాహమును అణుస్తాది– ఈ బోధ పట్టుడని సాధువులిచ్చినప్పుడు– అప్పుడు నాకేమి– వద్దులే స్వామి; ఇప్పుడే– ఏమైయ్యింది స్వామి– మల్లా చూచుకొంటాను లే స్వామి–అనే వాళ్లే వుంటారు–అతి దగ్గరి వారు జనినప్పుడు ఆ బోధ మీద–ప్రేమ జనిస్తాద.

వారు ఎక్కడైన పోయినప్పుడో–లేక; ప్రాణము పోయినప్పుడో– దాని మీద ప్రేమ పుట్టుతున్నది. అప్పుడు– అలా ప్రేమ పుట్టి– ఏమి చేస్తావు నీవు?– వున్నప్పుడు; ఇచ్చినప్పుడు–వద్దని; లేనప్పుడు– కోరడము– వెర్రితనము కదా!

అలా **"పెదకెదరట్టి –జన చేష్టలేమా"**–ఆ పిల్ల చేష్టలు ఎందుకు? అని తోచి నీకు నే వినజెప్పవలసె– అందుకే నాయన! నేను గట్టిగా కోరి– చెప్పుతా వుండేది– నీవు వల్లననవద్దు– ఈ బోధ–

మళ్ళీ దొరకదు. ఏ బోధలైనా-దొరకతావేమో కాని; పరిపూర్ణ బోధ- సంపూర్ణముగా చిక్కాలంటే- అనుభవపరులైనటువంటి- గురువుల మాట వింటేనే- గాని: ఇది అన్యులకు సాధ్యపడదు- అని చెప్పుతూ:

203.కం|| మరుపుకు తన్మాత్రలుగల పెరుకకు తన్మాత్రలున్న నీ రెండొకటే పరిపూర్ణమునకు లేవని పరిపూర్ణము యెరుకగాదుమరుపుగా దోయీ పెతకిన దీని సరిది లేదోయీ పరిపూర్ణమెరుకాలపరిశోధించీ గ్రంధము రచించి నీ కిస్తి మరువక చదుపెరుకమరుపుగాదోయీ పెతకిన దీని సరిదిలేదోయీ|| 5

భావార్థము: "మరుపుకు తన్మాత్రలు గలవు"- అంటే, యెరుక తాను- తనను మరచి-స్థూల శరీరమే- నేనని, జీవుడు- నేనని-అనుకొన్న కాలములో- ఈ శబ్ద; స్పర్శ; రూప; రస; గంధ తన్మాత్రలునే అనుభవిస్తావున్నాడు; దాన్నే పొందుతా వుండాడు. తర్వాత, నేను ఆత్మను; నేను బ్రహ్మను; నేను యెరుకను; నేను ఈశ్వరుడు; అని-అన్నప్పుడుకూడ- ఇదే తన్మాత్రలునే అనుభవిస్తూ వున్నాడు;

అంటే, యెరుకలోను తన్మాత్రలు వున్నావి; మరుపులోను తన్మాత్రలు వున్నావి. తన్మాత్రలు ఎక్కడ వుండావో-అవన్నీ, నశించి పోయేటివే- కనుక, పరిపూర్ణమునకు లేవు అవి- పరిపూర్ణము- యెరుక గాదు; మరుపుగాదు. యెరిగితే, దానికి సరైనటువంటిదాని- సరి- సమానమైనటువంటిది లేదు.

కాబట్టి, పరిపూర్ణమును- యెరుకను-వున్నది వున్నట్లు పరిశోధించి- ఈ గ్రంథమును చేస్తి- దీన్ని రచించి- నీకిస్తిని నాయన! దీన్ని ఇక- మరువక చదువు- ఆ రకముగా చదివితే- నీకు యెరుక మరుపులకతీతమైనటువంటి-భావము తెలుస్తాదని చెప్పి- అంటూ ఇక, గ్రంథ పఠనయొక్క ఫలితాన్ని చెప్పుతున్నాడు.

204.కం|| అందముగా సద్గ్రంథము చందము వినిపింతు దాన్ని చదివిన వినినన్ ముందుగ బయలెరుకై యే సందున లేనెరుక లేక జనవలె సుమ్మీ అదే ఇదివిని చదువుమీ నమ్మీ యెందూకు నీకింక ఇతరా శాస్త్రముల జోలందు గుర్తుండి పోదది గాన ఈయెరుక జనవలె సుమ్మీ అదే ఇది విని చదువుమీ నమ్మీ|| 6

భావార్థము: "అందముగా సద్గ్రంథము - చందము వినిపింతు"- నని నాయన! సద్గ్రంథము-దానియొక్క విధాఅము; దాన్ని చెందాన్ని- నేను వినిపిస్తా విను- ఆ గ్రంథమును చదివితే- ముందుగా పరిపూర్ణమైన పరబయలు వున్నదని తెలిసి- మల్లా, ఆ తెలిసినటువంటి- **"యెరుక యేసందున లేనెరుక లేక - జనవలె సుమ్మీ"**- అది ఇక-ఎక్కడ నిలువకుండా పోవాలి.

"అదే ఇది విని చదువుమీ నమ్మీ"-అలా స్థితి- ఈ గ్రంథమే - నీకి కలిగిస్తాది. కాబట్టి, ఈ గ్రంథాన్ని-అలా చదువు- నీకు పరిపూర్ణము తెలియబడతది- యెరుక యేసందున లేకుండ పోతున్నది. కాబట్టి, ఆ గ్రంథము యొక్క విధానము, ఈ గ్రంథమే.

"యెందూకు నీకింక - ఇతరాశాస్త్రముల జోలి"-ఇక, ఇతర శాస్త్రములన్నీ ఎందుకు పట్టుకుంటావు?- నీస్వరూపాన్ని పూర్తిచెప్పవు; పరిపూర్ణ స్వరూపాన్ని పూర్తి చెప్పనటువంటి- గ్రంథాలు నీ కెందుకు నాయన! కాబట్టి, ఇక- ఇతర శాస్త్రముల జోలికి పోవద్దు- అలా పూర్తే-అందుకు గుర్తు అనే- యెరుక వుంటుందిగాని-పోదు- ఆ గుర్తు- పోవాలనేదే- నీ ఉద్దేశము.

కాబట్టి- **"గుర్తుండి - పోదది గాన ఈ యెరుక - జనవలి సుమ్మీ"**- ఆ విధానము నీకు- ఈ గ్రంథములోనే చిక్కుతుంది అనిచెప్పి అంటాడు. ఇక, ఈ గ్రంథాన్ని గాని; ఈ సిద్ధాంతాన్ని గాని; ఈ బోధనుగాని- ఆసాంతము వినకుండ; క్షుణ్ణముగ పరిశీలించుకుండ-మాట వరసకు-రెండు మూడు మాటలు నేర్చుకొని-గ్రంథాలను తప్పులు పట్టేవారు-చాలమంది వుంటారు.

వాడు సంపూర్ణముగా-అర్థము దెలిసి-తప్పులు పట్టితే- ఒప్పుకోవాలి కాని; తెలిసి- తెలియని మాటలతో- తప్పులు పట్టితే- వాని మాటలు మనము లెక్కచేయరాదు. అందుకే, చెప్పుతున్నాడు.

205.కం॥ చక్కెర మెక్కక లోకులు చక్కెర మాధుర్య మెరుగ జాలరటువలెన్ మక్కువతో విని చదువక చక్కగ గ్రంథార్థ మెరుగ జాలెర జనులూ కావున నీవు చాలించి పనూలూ చోక్కా మీ గ్రంథాము చూడూమి కొనవెళ్ళ యిక్కాడితో జన్మమెత్తావు సరి తెలియ జాలేరజనులూ కావున నీవు చాలించి పనులూ॥ 7

భావార్థము: చక్కెర తినకనే- చక్కెర మాధుర్యాన్ని ఎల చెప్పగలుగుతాడు; చక్కెర తింటేనే కదా- అది మాధుర్యము ఎలా వుండేదదని చెప్పేది ఆ రకముగానే- మక్కువతో ఈ గ్రంథాన్ని- వనవడము; చదువడము; బాగ చేయాలి. **"చక్కగా గ్రంథార్థమెరుగ జాలెర జనులూ"** అట్ల చేయకపోతే- ఈ గ్రంథార్థము వున్నది వున్నట్లు తెలిసేదానికి మానవులకు అవుతాదా! **"కావున నీవు చాలించి పనూలూ"**. కాబట్టి, ఇక- నీవు ఆ ఒక్క చేష్టలన్ని- చాలించి- **"చోక్కా మీ గ్రంథము చూడూమి కొనవెళ్ళ"**-ఈ గ్రంథము మొదుటినుండి-చివరవరకు బాగ చూడు-అట్లా చూస్తే ఇక జన్మము ఎత్తవు.

అందుకే, ఎవరైనా పెద్దలు చెప్పితే- తొందర పాటు తనము గని; విని వినకనే-అర్థము కాకనే-అర్థమైనట్లు మాట్లాడడముగాని; అది తాను బాధ పడి- ఇతరులను బాధ పెట్టడమే గాని; అందులో పరమార్థము-ఏమీ వుండదు- అని చెప్పుతూ:

206.కం|| గూఢార్థమెరిగి సతతారూఢుండై నతడు గ్రంథ రుచి గొనడు భువిన్ గాఢతరజ్ఞానంబున మూఢుండై యున్న వాడు మెదటికే వినడూ సుజనులపొడ ముద మొప్ప గనుడూ వాడు వీడనరాని వాడే గ్రంథము వినేవాడు నిశ్చయము మిట్టి వార్త లేరుగని వాడు మొదటికే వినడూ సుజనుల పొడ ముదమొప్ప గనడూ|| 8

భావార్థము: గూఢార్థమెరిగి సకల సందేహ నివృత్తి అయ్యి-ఎప్పుడూ నిర్మలముగా- మాటలన్ని ఉడిగి- నిర్మలముగా వుండేటివంటి- ఆరూఢ పడినవానికి- ఈ గ్రంథము రుచించదు-వాడు ఈ గ్రంథాన్ని చూడడు- మల్లా **"గాఢతరజ్ఞానంబున - మూఢుండైనవాడు"**-కూడ ఈ గ్రంథాన్ని చూడడు. పూర్తి ఆరూఢునికి- నేను ఈ గ్రంథమును చెప్పడము లేదు; పూర్తి మూర్ఖునికి- నేను ఈ గ్రంథము చెప్పలేదు.

ఇక, ఎవరికంటే-వాడు-వీడు అనిరానివాడు ఒక్కడుంటాడు.

అంటే- వీళ్ల మధ్యలో వుండేటివారు- మనట్లవారు అనుకోండి. ఎందుకంటే, ఆరూఢము చేసినటువంటివాడు; మూర్ఖుడు-వీళ్లు ఇద్దరూ ఈ గ్రంథమును-విన్నప్పుడు; ఈ మూర్ఖ స్థానమును వదలి-ఆరూఢ స్థానానికి ప్రయాణము చేసేటివంటి- ఈ జ్ఞాన సాధకులుంటారే-వారలకొరకే- నేను చెప్పినాను.

అందువల్ల, వాడు–వీడు అనిరానివాడే– ఈ గ్రంథమును వినేవాడు– **"నిశ్చయమిట్టి – వార్త లేరుగని వాడు – మొదటికే వినడూ"**–కాబట్టి, నాయన! ఇటువంటివారి కోరికే– సాధకునికి– సిద్ధత్వమును అళవడే దానికి గాను– నేను ఈ గ్రంథమును–చేసినాను కాని; పూర్తి సిద్ధపరునికి– నేను ఏమీ చెప్పలేను. పూర్తి మూర్ఖునికి – నేనేమి చెప్పలేను; అంటాడు.

కాబట్టి, ఈ ఒక్క పద్ధతిని అనుసరించి–ఎవరైతే శాస్త్రముగాని; సాంప్రదాయముగాని; వున్నదివున్నట్లు–అర్థముగాక–పరితాపము చెందెవారికి– ఈ గ్రంథము చక్కగా తోడ్పడును. ఇక– ఆ రకముగానె– ఈ గ్రంథమును చూస్తే– మీరు ఏద్దైన అవుతుందని అనుకొంటారేమో– గ్రంథముతో ఏమీ కాదయ్యా! గ్రంథము నీకు– ఇంతకు ముందు– గురువులు చెప్పిన జ్ఞానము తోడు వుండినప్పుడే– ఈ గ్రంథము నిజాన్ని దానియొక్క అర్థాన్ని ఇస్తాది.

గురువు లేకోకుండ–గురు ధర్మాలు–తెలియకుండ–వట్టి గ్రంథముతోనే– నేను మోక్షము పొందు తా; గ్రంథముతోనే–అన్ని తెలుసుకుంటానంటే–అది కుదరదని చెప్పుతూ:

207.కం॥ తాబేటి తలపు చేతను తాబెల్పిల్లలక్షుదార్తితలగుట తెలియన్ తాబేటి గర్భమందున తాబేలై పుట్టకున్న తరమా ఇతరులకూ సద్గురు బోధట్లరయనితరులకూ యే బాధ లెరుగాని ఈ బోధగలవారిచే బోధబడయాక చేకొన దలచితే తరమా ఇతరులకూ సద్గురు బోధట్లరయాని తరులకూ॥ 9

భావార్థము: కాబట్టి, **"తాబేటి తలపు చేతను"– "తాబెల్పిల్ల లక్షుదార్తితలగుట తెలియన్"**– తాబేలుకు పిల్లలు పుట్టితే–అవి ఆకలిగొన్నప్పుడు తల్లిని స్మరిస్తే– తల్లి సంకల్పిస్తే–

పిల్లలకు ఆకలి తీరుతుందంట-అంటే, ఇలా- ఆకలి తీరేటివంటి గుణము- కని పెట్టాలంటే-అది తాబేలు కడుపులో పుట్టునటువంటి పిల్లలకే-సాధ్యమౌతున్నది.

కాని; ప్రక్కన వారలకు-అది సాధ్యము కాదు కదా! అట్లనే- ఈ సాంప్రదాయ గురుమూర్తి దగ్గర- ఉపదేశము పొంది ఆ యొక్క -ధర్మ-మర్మాలు విన్నటివానికే- ఇది-అర్థమైతున్నది కాని, లేకపోతే కాదు.

"తాబేలై పుట్టకున్న-తరమా ఇతరులకూ - సద్గురు బోధట్లరయనితరులకూ"-ఈ గురు బోధ కూడ- ఆ రకముగానే- వారి గర్భములో పుట్టితేనే-తెలుస్తాది-**"యే బాధ లెరుగాని ఈ బోధ గలవారిచె బోధబడయాక చేకొన దలచితే తరమా ఇతరులకూ"**-మరి, ఏ బాధ లేదు.

నిజమైనటువంటి పద్దతిలో ఎన్నో రకాలైనటువంటి సాధనలు చెప్పి-చెప్పి; అంతు చిక్కక- చివరికి గమ్యములేక- ఇటికే పరమార్థమని-

సరిపుచ్చుకొని; ఎంతోమంది అర్థాంతరముగా-చని పోయిన వారు ఎందరోవున్నారు.-అటువంటి వాళ్ళయొక్క-పద్ధతిని అనుసరించకుండ- అటువంటి బాధలు లేకోకుండ- ఈ బోధ వున్నది వున్నట్లు-చెప్పేటివంటి లక్షణము-నీకు అర్థము కావాలంటే-వారల గర్భములోనే- పుట్టాలి- ఇది విషయము.

ఇక అట్లనే ఊరికెనే- అపేక్ష వుండి సాహాసము చేయకుండ; ఉపదేశము తీసుకోకుండ వుండేవారు- కొందరు వుంటారు. వారును గురించి- చెప్పుతున్నాడు ఈయన:

208.కం॥ ఈతాపేక్షను మనుజులు నూతి దరింజేరి నిల్చి నోటగొలిగినన్ యీతేల వచ్చువారికి చేతులతో నీళ్ళమీద చేరీ ఈదకనూ మును నేర్పిన వారీదించకనూ ఈ తీరుగనే దేశికేంద్రుడు తెల్పాక చాతుర్యమున బోధ సాధించనయ్యినా చేరి ఈదకనూ మును నేర్పిన వారీదించకనూ॥ 10

భావార్థము: ఇక – ఈతా పేక్షను మనుజుడు– బావి దగ్గర పోయి గడ్డ మీద నిలబడతాడంటు–ఆ ఈతాడే వాళ్లను–చూడడమే తప్ప వీడు సాహసము చేసి దిగడు; వారుతో నేర్పించుకోడు–అలా వుంటే వానికి ఈత ఎలా వస్తాది? అటువంటివానికి ఈత రాదు కదా! ఏ నాడైన, వానికి జలగండము తప్పదు.

జలగండమునుండి తప్పించుకోవాలంటే– వాడు ఈత నేర్చు కోవాలి. అట్లనే, జనన మరణాలును తప్పించుకోవాలంటే– ఈ బోధ నేర్చుకోవాల. కాబట్టి, నూతి దరిన –బాయి గడ్డ మీద కూర్చొని– ఇట్లా చేతులంటే ఈ విధముగా అవుతున్నది; ఇట్లా కాళ్ళంటే–ఈ విధముగా అయ్యితున్నది. అని వట్టి మాట్లంటే ఎలా వానికి ఈత వస్తాది? కాబట్టి, విడు సహాసము చేసి– నీళ్ళకు ధుముకాలి(బావికి) ముందు నేర్చినటువంటి వారు పట్టుకొని– వానికి ఈత నేర్పించాలి. అట్లైతేనే, వస్తాది కాని; ఇది ఊరకే రాదు.

"మును నేర్పిన – వారీదించకనూ – ఈ తిరుగానే – దేశికేంద్రుడు తెల్పాక –చాతుర్యమున బోధ సాధించనాయ్యానా"– నిజగురుడు, ఈ క్రమమును చెప్పక పోతే– విని తెలివి తేటలుతో; విని చాతుర్యముతో ఈ బోధ– సాధించేకి అవుతుందా నాయన!

కాబట్టి–ఆ రకముగా వుండాలి–అంటూ; మరి వట్టి ఆశాల వ్యవహారాలతో– ఇవి కూడవని చెప్పి– ఇక, నిజమైనా భక్తుడు ఎలా పొందుతాడో అనేదాన్ని చెప్పుతూ వున్నాడు ఈయన:

209.కం|| ప్రవిమల చిత్తుడు శిష్యుడు సవి–నయమున దేశికునకు శరణాగతుడై త్రివిధ ప్రసాదముల గొని భవనాశ స్థితులు లేని పద్ధాతి వినినన్ తిరిగి రాని పద్ధాతి గనినన్ భువిలో వాని సాటి బోల్ప నెవ్వరు లేరు అవిరాళా భక్తి నీవారీతి నుండేవి పద్ధాతి వినసన్ తిరిగి రాని పద్ధాతి గనినన్|| 11

భావార్థము: **నాయన!** "ప్రవిమల చిత్తుడు శిష్యుడు–సవి–నయమున దేశికునకు శరణాగతుడై"– "ప్రవిమల చిత్తుడు"– **కేవలము విమల చిత్తుడంటేనే సరిపోతున్నది. ప్రవిమల చిత్తుడంటే, విశేషమైనటువంటి – మలినము లేనివాడు; విశేషమైనట్టు మాలిన్యమును–పోగోట్టుకొన్నటివంటి వాడు; అలా, శిష్యుడు–సవినయముగా–మంచి వినయ విధేయతల చేత– దేశికునకు– సద్గురు మూర్తికి–శరణాగతుడై–** "త్రివిధ ప్రసాదముల గొని గని"– **ముందు చెప్పినటువంటి ఆ మూడు వాక్యాలుయొక్క**–"భవనాశ స్థితులు లేని – పద్ధాతి వినినన్"– **ఆ పరిపూర్ణ మొకటి; లేని యెరుక అనేదోకటి – పరిపూర్ణమెరుకల నెరిగి– యెరుకను మానుము.**

ఈ మూటికే– నిష్కర్షనటువంటియొక్క వాక్యాలను చెప్పించుకొని; **"భవనాశ స్థితులు"**– భవము; నాశము; స్థితి–సృష్టి; స్థితి–లయములు లేని పద్ధతి వింటే– **"వినినన్ – తిరిగి రాని వద్ధతి గనినన్"** తిరిగిరానటువంటి పరిపూర్ణ బయలు యొక్క దర్శనము చేసిన– **"భువిలో వాని సాటి – బోల్ప నెవ్వరు లేరు"**– నాయన! భూమండలములో వానికి సాటి చెప్పేదానికింక ఎవరూ లేరు ఆ రకముగా– **"అవిరళ భక్తి"**– విరళము యెరుగకుండ– విసగు చెందకుండ; విరామము లేకుండ– ఆ రకముగా – నీవు గురుభక్తి– చేసితే– నీవు ఆ పద్ధతిలో వుంటావు. **"వద్ధతి"** అంటే, ఆ రకముగా విన్నటివంటి శిష్యుడే నిజమైనటువంటి శిష్యుడు.

అందుకే, ప్రవిమల చిత్తుడు– విమల చిత్తుడు అనుకుండ ప్రవిమల చిత్తుడు. మరి, **"సవి–నయమున దేశికునకు శరణాగతుడై"**– ఏదో– అందరితో పాటు – నేను వచ్చినానని– అనుకోకుండ– శరణాగత తత్వములో కూడ– అత్యంత ఉన్నతమైనటువంటి – భావము కలిగి వుండాలి. ఇక:

210.కం|| ఉపనయనము గాని తానుపనయనము మీది చదువునూహను గొనినన్ విపరీతమగును దానను చపలుడు బ్రాహ్మణుడు గాడు చర్చించి చూడా శూద్రుడు వాన్ని యర్చించరేడా వుపమాచె బోధట్ల ఊహించి నిక్కేటి కపట చిత్తుడు సాధు గణాముతో సమ మౌనే చర్చించ చూడా శూద్రుడు వాన్ని యర్చించరేడా||12

భావార్థము: ఎనిమిది సంవత్సరములు అయ్యినప్పుడు– పిల్లవానికి ఉపనయనము జేసి– ఇప్పటినింటి వేదమును అధ్యయనము చేయమని చెప్పి– బ్రాహ్మణునిగా తయారు చేస్తారు. వేద పఠనముతో– **"విప్రణం"** వేద పఠనముతో–వాడు విప్రుడైతాడు.అంటే, బ్రహ్మ జ్ఞానమును తెలుసుకుంటే బ్రాహ్మణుడైతాడు.

ఈ విధముగా ఈ రకముగా ఉపనయనము కాకుండానే– ఉపనయనము అయ్యినాడు– జేసేటివంటి చదువును– ఊహతో కంటే– అది ఏమైతున్నది? **"విపరీత మగును దానను"**– విపరీత తత్వము వస్తాది; వాడు విపరీత భాధలకు గురైతాడు– వాడు నిజముగా– బ్రాహ్మణుడు కాడు; వాన్ని అర్చించరెవరు; **"చర్చించి చూడా"**–వాడు బ్రాహ్మణుడు కాదని తెలిసి– శూద్రుడని వాన్ని– అర్చించరు– వాన్ని ఎక్కడ కూడ – పూజ చేయరు.

అట్లనే, ఒక్క సద్బ్రాహ్మణుడు- ఉపనయునము కాగానే- **"ఉపనయునము మీది చదువునూహను గొనినన్"**- ఉపనయునము మీది చదువునూహను గొని చేస్తే-వానికి ఎలా విలువ లేకుండా వుంటాదో- అట్లనే **"వుపమానముచే బోధట్ల ఊహించి నిక్కటి"** గురువు దగ్గర చేరి- సేవ చేయకుండ; బోధ గురునోట వినకుండ- ఆ వచ్చిరాని గ్రంథాలు- తప్పులు చదువుకుంటా- విడు ఊహతో- ప్రకటన చేయాలంటెఅవుతుందా! అలా **"కపట చిత్తుడు - సాధు గణముతో సమమౌనే"**- ఆ ఉపనయునము గానివాడు- బ్రాహ్మణుడుతో- సమానము కానట్లు; అర్చనకు పనికి రానట్లు; ఈ రకముగా గురువు దగ్గర చేరకుండ- వట్టి పద్ధతిలో- చేసేటివంటివాడు- నిజముగా వీడు **"సాధు గణముతో సమమౌనే"**- వాడు సమము కాడు.

అందుకే, ఏద్దైన కూడ- ధర్మ బద్ధముగా; నియుమ బద్ధముగావుండాల గాని-ఎట్లాంటే అలా వుండకూడదు. అందుకే, శిక్షణము పొందినవానికి లక్షణమే- వేరుగా వుంటుంది. ఇక:

211.కం॥ మంత్రముచే సంతెట్లగు తంత్రము లేకున్న కాదు తంత్రము చేతన్ మంత్రము లేకనువడుగిల మంత్రము తంత్రంబు రెండు మరి గూడుకోనీ కార్యములన్ని జరిగించు పూనీ మంత్ర తంత్రములాలో మర్మము గురుడెరుగు మంత్ర తంత్రములాలో మరుగెరుగు గురునిచే మరి గూడు కోనీ కార్యములన్ని జరిగించు పూనీ॥ 13

భావార్థము: మంత్రముచే సంత ఎట్లైతాడు?-వట్టి మంత్రముతో సంతుగాడు- తంత్రము అంటే- వడగు వేయాలి- తంత్రము లేక- వట్టి మంత్రముతో కాడు; వట్టి తంత్రముతో కూడ కాడు- మంత్రము వుండాల- తంత్రము వుండాలి.

ఆ రెండు కలిసితేనే వానికి- **"బ్రాహ్మణత్వము సిద్ధించినట్లుగా" "మంత్ర తంత్రములాలో మర్మము గురుడెరుగ"**–మంత్రమంటే ఏమో? తంత్రమంటే ఏమో? గురుడెరుగు. ఈ మంత్ర–తంత్రములలో మర్మము గురునిచే– యెరుగు. అంటే, ఇది కేవలము– ఒక బ్రాహ్మణ జాతికే ఇటువంటి అర్చన ఉపనయనము చేసుకొన్నటివంటివారికి– చెప్పినటువంటిది– కాని నిజముగా బోధలో వుండేటివంటి– మంత్రమంటే ఆత్మ; తంత్రమంటే –శరీరము, ఈ మంత్రము; ఈ తంత్రములలో మర్మము గురుడెరుగు– ఈ మంత్ర– తంత్రములలో– మర్మము గురునిచే– యెరుగమని చెప్పుతూ:

జగమిది మాయులదే తంత్రం జగదాత్మయుదన్
చిన్మయు మంత్రం అగణితమగు బయులందను
చందన్ తగమృషయే కో తంత్రం – మంత్రం

అయ్యా! జగత్తు తంత్రము, చిన్మమయమైన ఆత్మము– మంత్రము, ఈ రెంటిని– ఒక్కటిగా జేసి; **"అగణితము"** ఘునించే దానికి విలు లేనటువంటియొక్క పరిపూర్ణాన్ని చూస్తే– ఈ మంత్రము– తంత్రము; రెండు దబ్బరై పోతావి.

వాద– బేధములన్ వేదం పాదయైు యున్న
దివ్యే నాదం వేదాంతము వివరించన్ వెంచన్
కాదే దబ్బర –వేదం నాదం కాబట్టి ఇవ్విః ఒక్కటే
పరిపరి రూపములే ఖండం పరమాత్మ రూపమే
అఖండం పరిపూర్ణాంబును వెరుగును వరిగను
కరముళ్ళక్కె ఖండామఖండం జగమిది మాయులదే
తంత్రం జగదాత్మయుదన చిన్మయు మంత్రం

అందువలన, మంత్రము- తంత్రములుయొక్క మర్మము గురువుకు తెలుసు. దేహము ఎలా సృజింపపడు వున్నదో; ఏమి చేస్తావున్నదో ఆత్మ ఎలా తోచి వున్నదో; ఏమేమి పని చేస్తావున్నదో; ఈ మరుగంతా- గురువుకు తెలుసు కాబట్టి- ఆ గురువు ద్వారనే- ఇది తెలుసుకో- అని చెప్పి-చెప్పుతూ:

212.కం|| సంకల్పాదిక గుణముల సంకులమీ యెరుకయందు సమ కూడుండున్ సంకల్పాదిక గుణముల సంకుల మచలమునజూడ జాడా లేదన్నా ఈ రెంటకీ యీడు గాదన్నా కొంకాక ఈ రెంట్ని గూర్చి గ్రంధము జేస్తి సంకోచింపక జదువు శంక బుట్టదు శంక జాడ లేదన్నా ఈ రెంటీకీ యీడు గాదన్నా|| 14

భావార్థము: "సంకల్పాది గుణముల - సంకులమి యెరుకయందు సమ కూడుండున్"- ఖచ్చితముగా చెప్పుతున్నాడు నాయన! ఈ సృష్టిలో ఎన్ని కోరికలు; ఎన్ని సంకల్పాలు; ఎన్ని గుణాలు వున్నాయో- అవన్నీ యెరుకయందునే వున్నావి- అంటే, నీయందే వున్నావి.

ఇలా, సంకల్పాదిక గుణముల - సంకుల మచలమునజూడ జాడా లేదన్నా"- ఈ విధముగాసంకుల స్వరూపమైనటువంటి- ఈ యెరుక లక్షణము- అచలములో చూస్తే **"దాని జాడా లేదన్నా - ఈ రెంటికి యీడు గాదన్నా"**- ఈ యెరుకకు- పరిపూర్ణానికి ఎప్పుడు కూడ- ఈడు కాదు.

"కొంకక"- నేను ఏ మాత్రము శంకకుండా- ఈ రెంట్ని గూర్చి; ఈ రెంటియొక్క లక్షణాలునుచక్కగా- వున్నది వున్నట్లు విచారించి- ఈ గ్రంథము చేస్తి- కాబట్టి; **"సంకోచింపక జదువు"**-

నీవు కూడా- సందేహము పడకుండ చదువు ఇక శంక పుట్టదు. శంక జాడ లేదన్నా అని చెప్పుతూ- గురువుగారు- ఆ బోధ లక్షణ పఠన అనే- అధ్యాయాన్ని ముగిస్తా వున్నారు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే బోధ పఠన లక్షణం న్నామ ద్వాదశోధ్యాయః"

"సమాప్తి"

ఈ విధముగాబోధ పఠన- ఇవన్నీ 14 కందార్థాలు సిద్ధాంతాలుగా చెప్పినాడు- ఇక- ఈ గ్రంథము- భద్రాద్ర్యంకితంమని- భద్రాదికి- అంకితం చేసినాడు. ఈ భావము దీంట్లో, ఒక్క గూఢార్థము వున్నది.

13. భద్రాద్ర్యంకితం–8

213.కం॥ అలభద్రాచలమనిన బయలుగా గుర్తెరుగవలయు యెరుకను విష్ణ్వందుల దోచి గురుని కృపచే నిలువక విష్ణ్వగిరి పోతే నిశ్చాయమదెరా కృష్ణదాసు నిశ్చాయమిదెరా యిలమీద యెవరైన ఈ కందార్థముల లోపలి గూఢార్థము దెలియ భ్రమను జెందరువారు నిశ్చాయమదేరా కృష్ణదాసు నిశ్చాయమిదెరా॥ 1

భావార్థము: దీంట్లో, ఒక్క గూఢార్థాన్ని చెప్పుతున్నాడు. అల భద్రాచలమంటే– **"పరి పూర్ణపర బయలుగా– గుర్తెరుగవలయు– యెరుకను విష్ణుందుల దోచి"**–భద్రాదిలో, రాముడు ఎలా వున్నాడో– ఈ యెరుకనేటివంటి విష్ణువు– ఆ అచల పరి–పూర్ణమైన భద్రాదిలో –తోచింది.

"గురుని కృపచే నిలువక"– ఈ **"అహం"** అనేటివంటి విష్ణువు– యెగిరిపోతే– నిశ్చయమదేరా! ఈ కృష్ణదాసు నిశ్చయము కూడ– అదే నాయన! **"యిలమీద యవర్తైన – ఈ కందార్థముల లోపలి – గూఢార్థము దెలియ"**–నిజముగా భద్రాచలమంటే– ఎక్కడో, ఖమ్మము జిల్లాలో వున్నదని అనుకోవద్దండి.

భద్రాచలమంటే–భద్రమైనటువంటిది; చలనము లేనటువంటిది; పరిపూర్ణమైనటువంటి తత్త్వము; అహం అనిసృష్టికి కారణమైనటువంటి యెరుక–విష్ణువు; ఆ ఏమి కానటువంటి–ఆ

పరిపూర్ణ పర బ్రహ్మమందు ఈ విష్ణువనే యెరుకతోచి- సద్గురు కృపచేత- దాని వునికి లేదని తెలుసుకొని- ఆ విష్ణువు యెగిరి పోతే- అదే నిజమైన పరిపూర్ణము;

అదే నిశ్చయము; అదే కృష్ణ-దాసుగారు నిశ్చయమని చెప్పి- ఎవరైనా కందార్థముల లోపలి- గూఢార్థాలిని ఆలోచించాలి- అని చెప్పుతున్నాడు. ఇక, ఆయన తన జన్మ వృత్తాంతాన్ని చెప్పుతున్నాడు.

214.కం॥ భాగవతుల నారాయణ యోగికి జానకి యనేటి యువిదామణికిన్ బాగుగ పుత్రుడనై భూ భాగమునన్ కృష్ణనను చు ప్రభవించినానూ అనంతికి ప్రభువునైనానూ నా గురువు కృపచేత నయమైన యీ బోధ నే గంటి కన్నంత నీకు దెల్పుట కిట్లు ప్రభవించినానూ అనంతికి ప్రభువునైనానూ॥ 2

భావార్థము: ఈయన జన్మ వృత్తాంతము ఎక్కడవరకు వచ్చింది చూడండి- నీకు బోధ చేసేవరకు కూడ- ఆ జన్మ వృత్తాంతాన్ని తీసుకోని వచ్చినాడు.

"భాగవతుల నారాయణ యోగికి - జానకి యనేటియువిదామణికిన్ - బాగుగ పుత్రుడనై - భూ బాగమునన్ కృష్ణుడనుచు - ప్రభవించినానూ" అనంత లక్ష్మికి- ప్రభువైనాను నాయన! అంతే కాకుండ-**"నా గురువు కృపచేత - నయమైనఈ బొధ - నే గంటి కన్నంత - నీకు దెల్పుట కిట్లు"** ఆ రకముగా-వారిద్దరికి పుట్టినాను; అనంతికి ప్రభువైనాను- అంతే, గాకుండ- గురువుగారికి సేవ జేసి- పరి-పూర్ణ బోధ తెలుసుకొని-ఇదిగో, ఇప్పుడు నీకు బోధించే వరకు- నా జీవనయానము నడిసింది.

కాబట్టి నావృత్తాంతము ఇది- అని చెప్పుతున్నాడు. ఇక- అంతే. కాకుండ:

215.కం॥ దేశాటనంబు జేసితి వ్రాసితి గ్రంధముల కొన్ని వరగురు శిష్యుల్ జేసేటి చర్చలు వింటిని రోసితి మోక్షాద్యపేక్ష
రూఢిగా వినుమీ నీ విట్టి యారూఢాతగనుమీ దేశికు దయ బుట్టజేశి శిశ్రూషోప దేశాముగొని యుపదేశామిచ్చితి మెచ్చి రూఢిగా వినుమీ నీ విట్టి యారూఢత గనుమీ॥ 3

భావార్థము: నాయన! దేశాటనంబు జేసితి -కొన్ని గ్రంథాలువ్రాసినాను-అంతేకాకుండ-వర గురువైనటువంటి పెద్దలు - చేసే చర్చలు వింటిని- ఇక, జన్మను- యెరుకను పూర్తి రోసినాను- మోక్షావేక్ష-రూఢీగా వినుమి~- నీవు కూడ **"మోక్షాద్యపేక్ష కలిగి- ఆరూఢ పద్ధతిని వినుమి~-నీ విట్టి యారూఢాతగనుమీ"**- నాయాకట్టే- నీవు కూడ - ఈ ఆరూఢ స్థితిని పొందు;

"దేశికు దయబుట్ట జేశి శిశ్రూష; ఉపదేశము గొని"- ఉపదేశము ఇచ్చినాను నాయన నీకు అని- నిలబెట్టడము వల్ల; ఇవి కొన్ని- తర్క వితర్కాలికి-దారి తీసి; ఆయన చెప్పినటువంటి పద్ధతిలో **"దేశాటనంబు జేసితి"** - వ్రాసితి గ్రంథముల కొన్ని - **"వరగురు శిష్యుల్ - జేసేటి చర్చలు వింటిని రోసితి"**-ఏంది రోసినాడు; యెరుకను రోసినాడు; బంధాన్ని రోసినాడు; నాయన! మోక్షావేక్ష అనేది నీకు కలిగి- నీవు ఇటువంటి- ఆరూఢత పొందు, రోసితి మోక్షాద్యపేక్ష~- అనే పాడు- నిలబేట్టడమువల్ల; ఇక, నీవు రోసినావు- నీ మోక్షావేక్ష- నాకెందుకు పో స్వామి అని-శిష్యుడు వస్తాడా! రాడు

కాని, **"మోక్షాపేక్షరూఢిగా వినుమి"**– మోక్షాపేక్ష కలిగి– నీవు కూడ– ఈ బోధను– క్రమ పద్ధతిగా–వినుమి– నీవు కూడ– ఇట్టి ఆరూఢత గను; నేను ఎలా **"దేశికు దయబుట్ట జేసి– శిశ్రూషోప దేశముగొని"**– నీకెట్లు పుపదేశము ఇచ్చినానో– అదే పద్ధతిని– నీవు అనుసరించు– నాయన! అని చెప్పి–అంటాడు.

216.కం॥ హటమున కుటిలాత్మని జంపుటకై భటకోటి కాజ్ఞ
భూపతి యిడినన్ భటులటువల్ జేసెటి లోపట కుటిలుడు బడినపాట్లు పాటించి కనునా అట్లనే గురుని నోట తా వినెనా ఇటువంటి బోధాను యెటువంటి నరుడైన అటు వెనుక తన చేష్టలెటువంటివో వాట్ని పాటించి కనునా అట్లనే గురుని నోట తా వినెనా॥ 4

భావార్థము: "హటమున కుటిలాత్మని – జంపుటకై భటకోటికాజ్ఞ – భూపతి యిడినన్"– ఒక కుటిలాత్మ డైనటువంటివాడు– వాడు అరాచకము సృష్టిస్తావున్నాడాని తెలుసుకొని; వాన్ని పట్టకోరమ్మని– వానికి ఉరిశిక్ష ఇచ్చినాడు– రాజుగారు ఆ కుటిలాత్మనికి– రేపు సూర్యోదయముతోనే– వాన్ని ఉరివేయాల్సిందిగా రాజుగారు ఆజ్ఞాపిస్తే– ఈ లోపల– ఇప్పుడు నుండి– రేపు సూర్యోదయము లోపల బదుకు వున్నది గదా వానికి! జీవనము వున్నది కదా!

కాని, వీడు ఏమైనముందు జేసేటివి– జేయబోయేటివి అని అనుకుంటాడా! నేను అలా ఘన కార్యము చేస్తి; ఈ విధముగా ఘన కార్యము చేస్తి; రేపు అట్లా చేయాలి–ఎల్లుండి ఈ విధముగా చేయాలానే–కోరికలు వస్తావా! అంటే, ఎట్లైతే– కుటిలాత్మనికి ఉరి

శిక్ష అనే పదము వినగానే వాని చేష్టాలన్ని ఉడిగి పోయి- ఏ రకముగా వుంటాడో-అట్లనే నేను అట్టివానిని; నేను ఇట్టి వానిని; నేను ఈశ్వరుని; నేను బ్రహ్మను; నేను పరిపూర్ణాన్ని- అనేటివన్నీ కూడ ఈ కుటిలు డైనటువంటి- ఈ జగత్రైన- ఈ యెరుకకు గురువుగారు మరణ శిక్ష విధించారు- నీవు లేవురా అని; ఇక, వీడు- ఈ పాట్లలన్నీ అనుకుంటాడా! వెనకలివి; ముందరివి- నేను గుడులు కట్టిస్తిని; నేను గోపురాలు కట్టిస్తిని; అది-ఇది అని! ఇవన్నీ, కలముచ్చట్లుగా జేరి; కలలు మేలుకున్న స్థితి వచ్చినప్పుడు- ఇవన్నీ అనుకోడు. ఆ రకముగానే- గురుని- నోట- ఎప్పుడైతే- ఈ బోధ-వింటాడో- తన పాట్లన్ని- మరచి పోతాడు- తాను, ఈ రకముగా గురువాజ్ఞకు బద్ధుడై-లేక పోతాడాని. అందుకు:

217.కం॥ సకల జనుల సమ్మతిగా నొకరైనను నడువ లేరు నుర్వీ స్థలిపై మకరాంక జననీ జనకాద్య కళంకులలోను నే- నీ వన నేమి గణనా బోధందితర జనులేమి గణనా వికలామా నసుడాపై వెతనొంద బోకు నీవ కుటిల భక్తుడవని తెల్పితీ బోధ నే నీవన నేమి గణనా బోధందితర జనులేమి గణనా॥ 5

భావార్థము: "సకల జనుల సమ్మతిగా - నొకరైనను నడువ లేరు -నుర్వీ స్థలిపై"- ఈ భూమండలములో- ఎవరైనగాని; అందరికీ సమానముగా; అందరికీ, మంచివాడు- అనిపించుకొనేకి ఎవరితోకాదు; ఎట్లా?

"మకరాంక జననీ"- మకరాంకుడంటే- మన్మథుడు. ఆయన్ని కన్నటివంటి- విష్ణువుకు గాని; ఈశ్వరునికిగాని; ఆ ఇంద్రాది దేవతలుకు గాని- ఎవరైన కూడ- సకలజనుల- సమ్మతిగా - నడువలేరు.

"అకళంకులలోన"–ఇలా, అకళంకులగా– గొప్పవారు దేవుడు అనే వారుకు కూడ– నడచేదానికి చేతగాదు– అలాతవుడు– నీవు– నేను ఎలా నడస్తాముర! అందరికీ సమ్మతిగా: అలా – నేను అందరికీ సమ్మతిగా లేనని నీవు వికల మానసుడు కావొద్దు; నీవు ఆ కుటిల భక్తుడవని– నీకు ఈ బోధ చెప్పినాను; కాబట్టి, అందరూ, ఈ బోధ– మెచ్చుకో లేదే! అందరూ, ఈ బోధలో రాలేదే! అందరూ– తెలుసుకో లేదే అని– నేవెందుకు బాధ పడుతావు?– నీ అదృష్టముకొద్ది– నీవు తెలుసుకొని– నీవు తరించాల కాని; అందరి జోలికి పోతే– ఇక అంతే ఎవరికీ కూడ– నీవు ఇరక్కో పోవాల్సిందే– వారు ఎక్కడ ముందరికి రారు.

అదే– అప్పుడప్పుడు అంటూ వుంటారు చూడు: నూరు మతాల్ని ఒక్కటి చేయాలని చెప్పి– లింగ మతము వచ్చెనంట: అందరికీ లింగాలు కట్టుకొంటూ– మతము లోకి చేర్చుకుంటూ; లాస్ట్ కు చేతకాక– ఇది నూటిఒక్కటో మతమైయ్యిందని; అలా అంత ఒక్కటి చేయాలని; అందరూ రావాలని;

ఇప్పుడు కూడ– మన గురువులలో పెద్ద ఆరాటమై పోయింది. జానాలందరూ రావాల; అన్నీ జాతులవారు రావాల; అన్నీ గుణలోళ్లు రావాలని–విడు ఎగరిపడి చెచ్చేకి;

ఇక, వీనికి శాంతి వుండదు– ఏమి వుండదు. నీ మార్గములో నీవు పో– దాన్ని అనుసరించేవాడు– ఎవడైనా– నీ సన్నిధానానికి వస్తే– చెప్పు; అంతేగాని; ఇటువంటి పద్ధతులు చేయకూడదు. అలా **"వికలమానసుడవై పెతనొంద బోకు– నీవ కుటిల భక్తుడవని – తెల్పినాను– ఈ బోధ"**–ఇక, ఎవ్వరు కూడ– అందరికీ, సమ్మతముగా– నడవలేరు నాయన! మరి జాగ్రతగా వుండమని– చెప్పుతున్నాడు.

218.కం॥ బలధన విద్యలు దుష్టులకిల గలిగిన నొరుల నొంతు రీర్ష్యమునన్ బలధన విద్యలు శిష్టుల కిల గలిగిన నొరుల బ్రోతు రెంతో మొదమునా నీవి రెంటి నెరిగి మొదమునా కలలోనసైనా దుష్టుల చెంత జేరాకు మెలమి శిష్టుల చెంత కలసైన వదలాకు యెంతో మొదమునా నీవి రెంటి నెరిగి మొదమునా॥ 6

భావార్థము: బలము;ధనము;విద్య–దుష్టులుకల గలిగితే– అందరినీ బాధ పెడుతా; వాడు గొప్ప అనిపించుకోవాలని–అందరితో బాధ పెట్టే పద్ధతే నేర్చుకొంటాడు వాడు అందు నరులను–ఈర్ష్యతో వంచిస్తారు.

అదే **"బలధన విద్యలు శిష్టులకు గలిగితే–నరుల బ్రోతు"**– ఎంతో బాగ చూస్తారు–ఎన్నో ధర్మకార్యాలు జేస్తారు. ప్రజలందరూ కూడ ఆనందము పడేటట్లు చేస్తారు. అందువలన, ఈ ప్రపంచములో వుంటేటివారు– ఇలా వుండారయ్యా! బల ధన విద్యల–దుష్టులకు గలిగితే–ఆ పని చేస్తారు; శిష్యులకు కలిగితే– ఈ పని చేస్తారు. కనుక నీవు కలోసైన– శిష్యుల చెంత వుండాలగాని; దుష్టుల చెంత చేర కూడదు.

"కలలోనసైనా దుష్టుల చెంత జేరాకు – మెలమి శిష్యుల చెంత – కలసైన వదలాకు"–శిష్యులును ఎప్పుడూ వదలవద్దు; దుష్టుల దగ్గరికి ఎప్పుడూ చేరవద్దు. ఎందుకంటే, జ్ఞాని పరమార్థము విచారించి; ప్రపంచ విషయాలనే కటిన్యానికి తట్టుకో లేక నిర్మలమైన హృదయము; మృదుత్వమైన భావము కలిగివుంటాడు జ్ఞాని. దుష్టుల సహవాసము జేసి; వారు అనేటివంటి– కించజ్ఞ లక్షణాలు; వారు జేసేటివంటి దుష్ట ప్రచారాలుకు– వీళ్ళు తట్టుకోలేరు.

కాబట్టి, నీవు ఎప్పుడు కూడ- దుష్టుల చెంత చేరవద్దు- శిష్టుల చెంత వదలవద్దు-అంటాడు. అందుకే, దీనికి ప్రకృతి సిద్ధముగా- ఉపమానము చెప్పుతున్నాడు.

219.కం॥ అందమగు స్వాతివర్షపు బిందువు లెందెందు బడునో పృథ్విని తద్బిందువులుపాధి వశమున జెందును తగునామరూప చేష్టాధికమునూ అట్లనే నీవు జెందేవిన్ని యునూ మందీతో జతగూడి మాట్లాడినంతాలో అందూకె సహవాస మరయూము తగు దాన్ని చేష్టాదికమునూ అట్లనే నీవు జెందేవిన్నియునూ॥ 7

భావార్థము: అందముగు స్వాతివర్షపు బిందువులు ఎక్కడెక్కడ పడితే-ఆ ఉపాధి వశములో- ఆలక్షణాలు వస్తావి దానికి. ఏడాకుల అరటి చెట్టు మిద పడితే- పచ్చ కర్పూరమైతుందని; చౌటి నేలల పడితే- సవళు నేల అయ్యీతుందని; మత్యపు చిప్పులో- పడితే- ముత్యాలు అయ్యీతావని చెప్పి; ఇక- మంచి భూమిలో పడితే- మంచి నీళ్ళైతావి.

ఇలా, వర్షములో-దోషము లేదు కాని; అది చెందే- ఉపాధులతోనే- ఈ దోషము వస్తావుండేది; అట్లనే, నాయన- నీ స్వభావములో-చక్కని భావాము వుంటుంది. నీవు ఎవరెవరు సహవాసము చేస్తావో- ఆ గుణాలు వస్తావి. కాబట్టి, నీవు చక్కనపైనటివంటి ఉపాధిని ఆశ్రయించి- ఈ స్థితిని పొందు అందుకు- **"మందితో జతగూడి- మాట్లాడినంతాలో"**- నీకి ఈ గుణాలు ఎలా వస్తావి? ఆ జనాలుతో -ఆ పద్ధతిలు తెలిసినప్పుడు వస్తావి- అంటాడు.

ఇక, లోకులకు కొన్ని లక్షణాలు వున్నావి- ప్రతియొక్కరిని- నాలాగానే వుంటారని అంటాడు వాడు.

220.కం॥ జారులకు లోకులందరు జారులవలె తోచ పడుట సహజ గుణంబౌ చోరులకు సకల జనములు చోరకులని మదికి దోచు వునికీ సహజమురా అట్లనే దుష్టాత్మునికి సహజమురా పారాము లేని సంసారాబ్ధి దాటించు వారీని తమవంటి వారీగా గనుటట్టి వునికి సహజమురా అట్లనే దుష్టాత్మునికి సహజమురా॥ 8

భావార్థము: "జారులకు లోకులందరు -జారులవలె తోచ పడుట సహజ గుణంబు"- వ్యభిచారము చేసే వాళ్లకి; సకల జనులూ-అందరూ అంతా వాళ్లె పోవయ్యా; పుట్టింది దానికి- చేసేది అదేగాని; ఎవ్వడు వుండాడు బుద్ధివంతుడు? అలా- జారులకు లోకులందరు- జారులవలె; చోరులకు అందరు కూడా దొంగలే- ఎవడయ్యా దొగతనము చేయని వాడు-అందరూ దొంగలే పో- అని చెప్పి అంటాడు వాడు. వానికి ఇక వాని దృష్టికి ఎక్కడ చూచిన- వాని లక్షణాలే కనబడాతావి.

అట్లనే, దుష్టాత్మునికి సహజమురా! దుష్టులు అనేవారు వుంటారు గురువులుకు దగ్గర దగ్గరలోనే; వారు గురువులును దూషిస్తా వుంటారు; వారు నమస్కారము చేపించుకొంటారు; కాళ్లకు అందరితో- నమస్కారము చేపించుకోని- అందరి పాపాలు పట్టుకొని పోతారు. ఈ నాకొడుకలని చెప్పి- గురువులను వారు తిట్టతానే వుంటారు వారు. అట్లనే దుష్టాత్మునికి సహజము.

"పారాము లేని"- అంటే, అద్దు లేనటువంటియొక్క- ఈ సంసారాబ్ధిని దాటించే వారు- తమవంటివారిగా చెసేటివంటి గుణము-విళ్లకు సహజమురా! అలా సహజమైనటువంటి దృష్టితో- చూచేవారును చూచి- నీవు ఏమి అనుకో వద్దురా! అని చెప్పుతున్నాడు.

ఎందుకు అంటే- ఒక్క మానవుని వేదాంత జీవనము- ఒక్క నడక నడస్తావుంటే- ఆ మార్గములో- తటస్థించే ఈ లక్షణాలాన్నిటిని కూడ- మరి, ఆయన చూచినాడు కాబట్టి- ఆ బావాలన్ని శిష్యునికి కూడ ప్రభోధిస్తా వుండాడు; ఈ రకముగా చెప్పి దుష్టాత్మునియొక్క లక్షణము నీకి వద్దురా అని చెప్పి అంటున్నాడు;

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే భద్రాద్యంకితన్నామ త్రయోదశోధ్యాయః"

సమాప్తి

ఇప్పుడు గురుని లక్షణాన్ని గురించి చెప్పుతున్నాడు. ఇక గురుని లక్షణము; శిష్యుని లక్షణము– మొట్ట మొదట అధ్యాయములలోనే– వ్రాసివుంటే– బాగవుండునని– కొందరు అన్నబు; సరే, ఆయన అభిప్రాయము ఏమో– గ్రంథ కర్త అభిప్రాయమును మనము గౌరవించాలకాని; ఆయనకు అది తెలియదు. మనకు తెలిస్సినట్లుగా భావించరాదు.బోధ చెప్పిన తర్వాత, గురుని లక్షణాన్ని గురించి చెప్పుతున్నారు. గురువులు అనేక రకాలుగా వున్నారు. గురువులు. అందులో– బోధక గురువులు; వేదక గురువులు; నిషిద్ధ గురువులు; కామ్య గురువులు అనేటివంటి గురువులు ఈ ప్రంపంచమునిండా వున్నారు..

ఎన్నో మతాలను స్థాపించుకొని– మత ప్రబోధలు చేసేటివంటి– గురువులు కూడ వున్నారు.; అందులో, ముక్తుడైన వానికి; జన్మ రహితమైన వానికి– ఏ బోధ చెప్పాలునో; ఆ సాంప్రదాయ గురువులు ఎలా వుండాలో– ఆ గురువులు యొక్క లక్షణాన్ని– ఇప్పుడు ప్రబోధిస్తా వున్నారు.

ఇక్కడ: ఏమి చెప్పినవాడు– గురువు? అంటే, యోగము–చెప్పినవాడా! ధ్యానము చెప్పినవాడా! భక్తిని గురించి చెప్పినవాడా! లోకాంతర గమనుమలు చెప్పేవాడా! ఎవుడు గురువు అని చెప్పి– బాగ పరిశీలించి చూస్తే; ఆ గురువులు ఎవరూ గురువులు కాదయ్యా–వారుభ్రాంతికలే గాని; నిజమైనటుంటి వారు కాదని–చెప్పుతూ ఈయున గురుని లక్షణాన్ని ప్రారంభిస్తా వున్నాడు.

14. గురుని లక్షణం -11

221.కం॥ బయలెరుకలు శిష్యునకున్ దయతో గురుడెరుక జేసి తరువాతను సంధియమేమి లేక యెరుకన్ నయమున విడిపించు గురుడు నయశాలి గాదా నీ మదికిది నాటేనా లేదా భయ భక్తి గురు సార్వభౌమూని సేవ నిశ్చయముగా జేసితే జయ మందెదో గురుడు నయశాలి గాదా నీ మదికిది నాటేనా లేదా॥1

భావార్థము: ఏమి చెప్పే వాడు గురుడని-ఈయన మొట్టమొదట కందార్థములో చెప్పుతున్నాడు; **"బయలెరుకలు శిష్యునకున్ - దయతో గురుడెరుక జేసి"**-దయగలవాడైయ్యి-నిజముని చెప్పి- శిష్యుని చెడపని వాడైయ్యి- శిష్యునియొక్క శ్రేయస్సును ఆకాంక్షించి; ఇదిగో నాయన! పరిపూర్ణ బయలు ఇదిగో యెరుకని చెప్పి -దయతో బోధ చేసి; తరువాత సంధియములన్ని విడపించి- యెరుకను విడిపించినటువంటి వాడే- నిజమైన గురుడు- అలాంటి వాడే నిజమైన గురుడని చెప్పాలి. **"విడిపించు గురుడు - నయశాలి గాదా -నీ మదికిది నాటేనా లేదా"**-ఈ ధర్మము- నీ మదికి నాటింద లేదా!

కాబట్టి, ఇంత నిజమును చెప్పి- నీ జన్మ పరంపరలను అన్నీ- లేకుండ చేస్తూ- ముక్తుని చేసేటివంటి- గురు సార్వభౌముడు- ఆయన గురువులందరికీ- చాల గొప్పవాడు. గురువులకే గురుపైన బోధగనుక- ఈ బోధ బోధించే- గురువు కూడ- గురువులందరకూ- గురుపైయ్యే వాడే.

కాబట్టి, ఇటువంటి గురుసార్వభౌముని మీద–భయ–భక్తి చేత– గురుసార్వభౌమునికి సేవ చేయాలి. అలా **"నిశ్చయముగా జేసీతే జయమందెదవు"**– నీవు ఈ మాయ మీద జయము సాధిస్తావప్పా! లేకపోతేగన– ఇది నీకి సాధ్యపడదు– అని చెప్పుతూ– ఇక, ఆ గురుడు బోధించేటివంటి మంత్రాలను గురించి చెప్పుతున్నాడు:

222.కం॥ పదిరెండక్షరములగల పదముల మంత్రార్థ మెరగి సద్గురు కృపచే పదియూరక్షరములు గల యది యెట్టిదో తెలిసే నేని యతడే సద్గురుడూ ఇవిరెండెరుగ నతడేడి గురుడూ మొదటిది పరిపూర్ణమును దెల్పు నెరుకాను తదనంతరపుది బోధను జేయునివి దెలిసి నతడే సద్గురుడూ ఇవిరెండెరుగ నతడేడి గురుడూ॥ 2

భావార్థము: **"పదిరెండక్షరములగల – పదముల మంత్రార్థ మెరగి"**– సదా అమలము– ఎల్లప్పుడూ మలినము లేనట్టు– పరిపూర్ణ పరబయలును సూచించేటి వంటి మంత్రము– పదిరెండక్షరములతో చెప్పబడివున్నది.

మరి, **"పదియూరక్షరములు గల – యది యెట్టిదో – తెలిసే నేని – యతడే సద్గురుడూ"**–పదియూరక్షరములు – మూలము లేని ఈ గుర్తెరిగే శరీరము ఏమీ లేదు అని చెప్పేటివంటి మంత్రము. ఇవి రెండు తెలిసిన వాడేరా గురుడు– **"ఇవిరెండెరుగ నతడేడి గురుడు"**– ఇవి రెండు ఎరగనివాడు– వాడేటి గురుడు ? –భ్రమలు బోధించే వాడు.

కాబట్టి **"మొదటిది పరిపూర్ణమును దెల్పు నెరుకాను –తదనంతరపుది బోధను జేయు"**– మొట్ట మొదటిది పరిపూర్ణ దేవున్ని–చూపిస్తాది; తద నంతరము యెరుకను– విడిపిస్తాది. ఇవి

తెలిసినటువంటివాడే గురుడు. ఇవి రెండు విధానము- తెలిపేటి గురుడు అని చెప్పి- ప్రభుచెప్పుతు; మరి, ఈ మంత్రము కేవలము తెలుగులో చెప్పినారు కదా!

మంత్రాలంటేే- సంస్కృత భాషలో వుండాల- ఆ మంత్రాది దేవతలకంతా- వుండాలంటేే- నిజముగా- మంత్రశాస్త్రాన్ని అనుసరించి- ఈ మంత్రాల సంస్కృతములోనే వున్నావి; పామరులుకు- పండితులుకు- ఒక్కే బోధ చెప్పుతాను పండితులకు ఎలా భాష జ్ఞానముంటాది; పండిత జ్ఞానముంటాది. పామరులుకు తెల్పితేనేఈ బోధ పవిత్రముగా అంతా వ్యాపిస్తుందని; శివరామ దీక్షితులవారు భావించడమువల్ల- పామరుల భాషలోనే- ఈ మంత్రాలును కూడ చేసి దాన్ని సూచన క్రమాన్ని చేసి- దీక్షితుల వారు- దీన్ని ప్రచారము చేసినారు. కాని, ఇది శాస్త్రోక్తమైన పద్ధతిలో- ద్వాదశాక్షరి మంత్రానికి షడాంగాలు వున్నవి. అంటేే:

"అస్యశ్రీ ద్వాదశాక్షరి మహామంత్రస్య అచల ఋషిః అవినాశిచ్ఛంద ః అభవో దేవతా అమృతం బీజం అప్రమేయా శక్తిః అయమాత్మా తత్వమస్యాది జ్ఞానరహిత కీలకం అఖిలకాలేషు పరిపూర్ణమస్తి మాయాసహిత మేతత్ప్రపంచాదికం నాస్తితి నిశ్చయ సిద్ధ్యర్థం ద్వాదశాక్షరి మహామంత్రస్య జపం కరిష్యే"

అంటే ఋషి; చంధస్సు; దేవత; భీజము; శక్తి; కీలకం; అనేటివంటి-ఈ ఆరు అంగములు వుండేటివంటిదే- మంత్రము. ఆ రకముగా మంత్రాన్ని ప్రబోధించి- ఆమంత్రములోవుండేటివంటి విషయాన్ని కూడ-చక్కగా ఆకలింప చేసుకోని వుపదేశములో-దాంటినే చెప్పినాము- మల్లా తెలుగులో చెప్పుతూ- మరి, పద్దలు ఈ రకముగా తీసుకోని వచ్చారు;

మరి, ఆ యొక్క మంత్రానికి షడంగాలు–**"అంగన్యాస–కరన్యాసములు"** కూడ చెప్పి– అంగన్యాస– కరన్యాసములు లేని– మంత్రానికి –దేవతవుండడు. కనుక–అవన్నీ ఖచ్చితముగా ప్రభోదించి; ఆ దెవతను నిరూపించి ధ్యాన శ్లోకాలలో– ఆ దేవునియొక్క స్వరూపాన్ని– ద్యానించేవిధానము కూడ ఈ మంత్రాలుకు పెట్టినారు పెద్దలు;

వాటి నన్నిటినీ కూడ– ఈ మధ్య రాను రాను– ఏ సాధన నీకెందుకు అనే పద్యమును– ముందర వేసుకోడమువల్ల;అందరూ కూడ–ధర్మానికి విరుద్ధముగా– గురుధర్మాలిని ఆచరించకుండా; తమ శిష్యులుతో ఆచరింప చేయకుండ; సోమారిలై; రాత్రి–పగలు వికారమైనటువంటి –లౌకిక మాటలతోనే– కాలము గడపుతూ; ధర్మానికి వ్యతిరిక్తముగా నడుస్తావున్నారు. అది కాకుండా– మన పెద్దలు–ఎట్లా చెప్పినారో– అలా నడస్తానే– మనము సాంప్రదాయమును పోషించిన వారుము అయ్యితాము. అందుకే:

ఏతనిథ్యా అంగుష్ఠాభ్యాం నమః ;
శుద్ధవియత్ – తర్జనీభ్యాం నమః :
కించినాస్తి – మధ్యమాభ్యాం నమః :
ఏతనిథ్యా–అనామికాభ్యాం నమః ;
శుద్ధవియత్ – కనిష్ఠకాభ్యాం నమః :
కించిన్నాస్తి కరతలకరపుష్ఠాభ్యాం నమః :

అని చెప్పి– మనము మంత్రాన్ని–రెండు సార్లుగా – కరన్యాసాన్ని పూర్తిజేసి; ఆ మంత్రానికి– హృదయాది న్యాసం చేయాలి. ఆ మంత్రానికి– ఎక్కడికక్కడ స్థానములు– మన శరీరములో చూపిస్తావున్నామో–ఆయాయు– స్థానములో– ఆ మంత్రము– ఆ రూపములో దిగ్బందముగా వున్నదని భావించాలి. అందుకే:

ఏతన్మిథ్యా హృదయాయ నమః ;
శుద్ధవియత్ - శిరసే స్వహాః ;
కించిన్నాస్తి శిఖాయ ఔషట్ ;
ఏతనిథ్యా- కవచాయ హుం :
శుద్ధవియత్ - నేత్రత్రయాయ ఔషట్ ;
కించిన్నాస్తి హస్త్రాయ ఫట్;

అని చెప్పి ఈ మంత్రానికి; ఈ కరన్యాసము-అంగన్యాసము చేసిన తర్వాత; ఆ దేవుని స్వర్యప్రము ఎలా వున్నాదో- ఆ యొక్క ధ్యాన శ్లోకాలలో -చెప్పుతున్నాడు.

శ్లో॥ అచల మఖిలం సర్వ లోకేషు
పూర్ణం సర్వాతీతం స్వానుభూతావ గమ్యం
సర్వాబాధ్యం సర్వ కతృత్వ శూన్యం
సర్వావేద్యం సర్వ రహితం నమామి

అవాచ్యం హ్యాఖండం హ్యాలక్ష్యం హ్యాభాధ్యం
హ్యాసంగం హ్యావేద్యం హ్యాచింత్యం హ్యారూపం
హ్యాసాధ్యం హ్యానాద్యం హ్యాతీతం హ్యానంతం
హ్యా శుద్ధం హ్యా బుద్ధం హ్యానామం నమామి

మృత్యు జన్మ భయ దుఃఖ వర్జితం సర్వ దృశ్య దృగ్
దృష్ట నాశానం అప్రతర్క్య మమలం నిరామయం
అనుపమాన మచలం నమామ్యహం

నిత్య పూర్ణాయ సత్యాయ నిశ్చలాయ నిరీహ్యాతే
నిర్మలాత్మ స్వరూపాయ నిర్గుణాయ నమో నమః

ఏతనిథ్యా శుద్ధవియత్ కించినాస్తీతి తేమయా
కృపాయాపరమం ప్రోక్తం భజాగ్రేద్వాదశాక్షరం

ఏతన్ మిథ్యా శుద్ధ వియత్ కించి న్నాస్తి
ఈ వుత్త బట్ట బయలు ఏమి లేదు

ఈ రకముగా ద్వాదశాక్షరి మహామంత్రాన్ని- ప్రాచీన మహా ఋషులందరూ- తీసుకోని\ ఆచరించుకోని వచ్చినటువంటి విధానాన్ని -శివరామ దీక్షితులవారు- తనయొక్క సిద్ధాంతాన్ని- ప్రతిపాదించే సమయములో- ఇటువంటివన్నీ కూడ- ఆయన సమకూర్చినాడు. అట్లనే, షోడాశాక్షరి మహామంత్రమును కూడ- ఖచ్చితముగా షడంగాల చేత- చెప్పినారు.

"అస్యశ్రీ నిరూపమాన షోడశాక్షరి మహామంత్రస్య
నిరంజన ఋషిః నిరాహంకార నిశ్చంధః నిరామయ
నిరాకాశో దేవతా నిరావరణ బీజం నిస్త్రైగుణ్య శక్తిః
నిర్గుణ ప్రజ్ఞాన రహిత కీలకం నిఖిల కాలేషు మయా
సహిత షడ్భూతరహిత దశేంద్రియ వంచ ప్రాణ
మనో బుద్ధి సహిత సూక్ష్మ శరీర మహా కారణ
శారీర రహిత సిధ్యర్థం షోడశాక్షరీ మాహామంత్ర
జపం కరిష్యేత్"

అథః కరన్యాసః

నిర్మ్మలం అంగుష్ఠాభ్యాం నమః ;
ఏతత్- తర్జనీభ్యాం నమః ;
జ్ఞానశరీరం - మధ్యమాభ్యాం నమః :
నాస్తి-అనామికాభ్యాం నమః ;
కేవలం - కనిష్ఠకాభ్యాం నమః :

నిర్మ్మలమే తదా జ్ఞాన శరీరం నాస్తి కేవలం కరతలకరపృష్ఠభ్యాం నమః-అంటే, దీనికి- కరన్యాస-అంగన్యాస- అయ్యిన తర్వాత;

అంగన్యాసము:

నిర్మ్మలం హృదయాయ నమః ;
ఏతత్- శిరసే స్వహాః ;
జ్ఞానశరీరం శిఖాయ వౌషట్ ;
నాస్తి - కవచాయ హుం :
కేవల్యం - నేత్రత్రయాయ వౌషట్ ;
నిర్మ్మలమే తదా జ్ఞాన శరీరం
నాస్తి కేవలం - హస్త్రాయ ఫట్-

ఈ రకముగా- దీన్ని చేసుకొ వచ్చినాక; ఈ దేవుడు ఎలా వున్నాడు? ఈ షోడశాక్షరికి దేవత ఎవరు? ఆ అఖండమైనటువంటి; చైతన్యమైనటువంటి- యెరుకను నేనుగా భావించి- దాన్ని ఎలా ధ్యానించినారు? ఇది **"సర్వనిగమ గుహ్యాం"** అన్ని వేదముల్లో రస్యముగా వుండేటి వస్తువిది.

సర్వ నిగమ గుహ్యం- ఇది **"సర్వాతీతం"; **స్వాను భూతికి- అగమ్యమైఅనటువంటిది; **"సర్వాభాద్యం"; **సర్వ కతృత్వ శూన్యం; మొదలైనటువంటి- మహాపదముల చేత- ఈ యెరుక యొక్క - మొట్ట మొదటి స్థానము; **"చేతన బ్రహ్మాన్ని"** గురించి-చెప్పుతారు. ఇలా- షోడశాక్షరి, ద్వాదశాక్షరిమహామంత్రాలు- ఈ రెండు మంత్రాలు విధానము-తెలిసినవాడే గురువు ఇవి తెలియని వాడు గురువు కాదని- చెప్పినాడు ఆయన.

223.కం॥ ఆ మంత్ర యుగము దెల్పద నేనముతో
దలపు ముత్తదీ బట్టబయల్ యేమిలేదని పల్కిన ఈ
మంత్రమేద్వాదశాక్ష రింకోటి వినుమి యెప్పుడు నోట ఇవి
మరువక కనుమి ఈ మూలం లేని గుర్తెరిగే శరీరము యేమి
లేదనియంటె ఇదే షొడశాక్షరి ఇంకోటి వినుమి యెప్పుడు
నోట ఇవి మరువక కనుమి॥ 3

భావార్థము: "ఆ మంత్ర యుగము దెల్పద"- ఆ రేండు మంత్రాలు నేను చెప్పుతాను నాయన! **"వుత్తదీ ఈ బట్టబయలు - ఏమిలేదని వల్కిన"-** ఈ మంత్రమే ద్వాదశాక్షరి అంత కాకుండా - ఇంకొక్కటి వినుమి- ఇవి రెండు- ఎప్పుడు నోట మరవకుండును; మరవకుండ అంటూనే మంత్రసిద్ధి అయ్యోతుంది.

"ఈ మూలం లేని గుర్తెరిగే శరీరము - యేమి లేదనియంటె - ఇదే షోడశాక్షరి"- కాబట్టి, ఇవి ఎప్పుడూ కూడ మరచి పోకుండ అనుమని చెప్పి- మంత జపాన్ని చెప్పుతాడు- అట్లే చెప్పే వాడే గురువు. ఇక మంత్రార్థమును చెప్పుతున్నాడు.

224.కం॥ తొలుమంత్రపర్థమెక్కడ కలదోయని పెతుకనేల కలదంతట యావలి మంత్రపర్థ మెక్కడ గలదోయని చూడనేల కాదా చూచేదీ వినేది అనేది తినేది అల తోల్త దాన్ని నీవవలోకనము జేసి కలకాల మెరుకాలుగల దాన్ని విడు పెరుక గాదా చూచేదీ వినేది యనేది తినేది॥ 4

భావార్థము: నాయన! తొలి మంత్రమైనటు- ఈ బట్ట బయలు తప్ప ఏమి లేదనే- మంత్రానికి అర్థము ఎక్కడ వున్నదో అని- నీవు వెదికే అవసరము లేదు. అది అంతటా వున్నది- ముల్లు కుచ్చేకి సందు లేకుండ యావలి మంత్రపర్థ మెక్కడ గలదోయని - చూడనేల కాదా చూస్తావుండేది; అనేది; వినేది; తినేది; కనేది-అన్ని అదే. అంటే, ఆవలి మంత్రానికి అర్థము నేనైయ్యి వుండాను; యెరుకై వున్నది.

కాబట్టి, నీవు **"అల తోల్త దాన్ని -నీవవలోకనము జేసి"-** ఆ ద్వాదశక్షరి స్వరూపమైన - పరిపూర్ణాన్ని బాగా అవలోకించి- ఆ తర్వాత ఈ యెరుకలగలదాన్ని విడు. **"కలకాలఎరుకాలుగల దాన్ని విడు పెరుక - గాదా చూచేదీ - వినేది అనేది తినేది".**

ఇప్పుడు మంత్రము; మంత్రాది దేవతలును-రెంట్నీ కూడ- ప్రత్యక్షపరిచేటివంటి సిద్ధాంతమిది. ఇక మిగితావన్నీ- శబ్ధ జాలముతో- వర్ణాలతో వుంటాయేగాని; ఆ మాంత్రాది దేవత- వాళ్లకెవరికి కనిపించదు. కాబట్టి, ఈ రకముగా వుంటుంది.

**225.కం॥ ఇది దప్ప యేమి లేదని మెదటిది మొర బెట్టు
చుండు ముదమున వినుమా ఇది ఏమి లేదు పొమ్మని
వదలక రెండోది లెస్స వదరూ చుండునురా బయలెరుకాల
నిది నిశ్చయమురా అదిగాన నీరెంటి నరసి నీవిప్పూడు
విదితాముగా రెంట్ని విడరా మంత్రములిట్లు వదరూ
చుండునురా బయలెరుకాల నిది నిశ్చయమురా॥ 5**

భావార్థము: **"ఇది దప్ప యేమి లేదని - మెదటిది మొర పట్టు చుండు"** వున్నది. ఈ బట్ట బయలు తప్ప- ఏమి లేదని; మొదటి

మంత్రము ఖచ్చితముగా చెప్పుతుంది. **"ఇది ఏమి లేదు పొమ్మని - వదలక రెండోది లెస్స - వదరూ చుండునురా"**-ఇక, మూలము లేని- ఈ గుర్తెరిగే శరీరము ఏమి లేదని- రెండో మంత్రము చెప్పుతుంది కదా!

"బయలెరుకాల నిది నిశ్చయమురా"- ఇది పరిపూర్ణమును; యెరుకను- నిర్ణయముగా చెప్పేటివంటి నిశ్చయమురా ఇది; **"అదిగాన నీరెంటి నరసి"** - నీవు ఈ రెంట్ని అరసి నీవిప్పుడు; ఈ రెంట్ని బాగ తెలిసి; **"విదితముగా రెంట్ని విడరా"**- ఇక, ఆ తర్వాత-అది వున్నదని; ఇది లేదని- ఇక మాట్లాడుకొంటూ కూర్చోవ్వద్దురా అని-చెప్పి అంటాడు ఇక- గురువుయొక్కస్వరూపాన్ని- ఇక ఎంత చక్కగా చూపుతున్నాడు ఇక్కడ:

226.కం॥ పరిపూర్ణమిదుగో యిదుగో యెరుకాని చూపించి లేని యెరుకను లేందంచెరిగించిన గురుడే సరి యెరుకను నిల్పేటి గురుడు యెందూకోయన్నా తద్భోద నీకెందుకోయన్నా శరణన్నవాం మస్తకమందు చేయిబెట్టి తిరమూగ యెరుకాను తీసిపెయ్యనివాడు యెందుకోయాన్నా తద్బోద నీ కెందు కోయన్నా॥ 6

భావార్థము: "**పరిపూర్ణమిదుగో** అని- సూచన **చేయాలి**"- ఇదిగో యెరుకాని నీ స్వరూపాన్ని తెలియజేయాలి. **"యెరుకను లేందంచెరిగించిన వాడే నిజమైన గురుడు"**- మరి **"యెరుకను నిల్పేటి గురుడు - యెందూకోయన్నా"**- ఆ యెరుకను నిల్పి భ్రాంతులు పెట్టె వాడు; నిరంతరమూ –గీతా పారాయణము చేసుకోసేవాడు; లలిత

సహస్రనామము చేసుకోసేవాడు; ఈ రకముగావుంటే- నీకు నిజము ఎప్పుడు తెలిస్తాదిరా! వున్నదంతా ఈ సంసార భ్రాంతిగాదు; గురువు దగ్గర పోతే–వాడు మల్లా– పెద భ్రాంతి తగలించి; భ్రాంతి పెట్టుతాడు–

కాబట్టి- **"ఆ తద్భోద నీకెందుకోయన్నా"**- అలా బోధ- నీకెందుకురా! ఆ బోధ వద్దు. **"శరణన్నవారి మస్తకమందు చేయిబెట్టి"**- ఈయన హస్తమును–ఆ మస్తకముతో–సంయాగము జేసి; **"తిరమూగ యెరుకను తీసిపేసినవాడే"**–గురువు. ఆ బోధ- ఆ గురువు దగ్గర నీవు చేరాలాకాని; ఆ బోధ చెప్పనటువంటి- గురువు దగ్గర నీవు ఎందుకు పోతావురా! **"నీ కెందుకోయాన్నా - తద్భోద"**- అని చెప్పుతూ:

227.కం॥ పరిపూర్ణ బోధ సెరిగిన గురువరుచే బోధగొన్న గొప్ప ఫలంచా పరిపూర్ణ బోధ సెరుగని గురువరుచే బోధ గొన్న గొప్పా ఫలమౌనా అది యెట్లన్న కూడి రతిలోనా పురుషానిచే సంతు పొలతి బడయును బడయ తరమౌన వారికే తమ వంటి వారిచే గొప్పా ఫలమౌనా అది యెట్లన్న కూడి రతిలోనా॥ 7

భావార్థము: ఇక్కడ ఒక్క ఉపమానము చెప్పుతున్నాడు. నాయన! **"పరిపూర్ణ బోధ సెరిగిన- గురువరుచే బోధగొన్న గొప్ప ఫలమైతున్నది"**- నీకు నిజముగా-గురుశిష్య న్యాయము తెలుస్తాది; నిజముగా మోక్షము తెలుస్తాది.

"పరిపూర్ణ బోధ సెరిగిన- గురువరుచే బోధ గొన్న గొప్ప ఫలమౌనా"- ఇక, పరిపూర్ణ బోధ కాకుండ- మాములుగా చెప్పేటివంటి- ఈ బోధలతో- నీకు ఏమి ఫలితము వస్తాది? ఏదో జీవుడు అనుకొంటివ- రేమరచి పోయినావురా! నీవు ఈశ్వరుడనుకో; నేను బ్రహ్మమనుకోని-ఎదో ఒక్కటి-కొత్త పేరు పెట్టడమో- తప్పు; నీ యొక్క స్వరూపము ఎక్కడ తీసివేసినచే దానికి- ఆయన దగ్గర వుండదు.

"అది యెట్లన్న కూడి రతిలోనా - పురుషానిచే సంత పొలతి బడయును"- పురుషుడు-స్త్రీతో కలిసితే- ఆమెకు సంతానమైతున్నది. స్త్రీలు కలిసితే- సంతానమైతాదా! అలా, ఈ భక్తునికి పరిపూర్ణ బోధ తెలిపే గురుడే- పురుషుడులాంటివాడు; యెరుక బోధ తెలిపేవాడంతా- స్త్రీలాంటివాడే.

ఈ పరిపూర్ణ బోధ తెలుసుకోవాలసేటివంటి–ఆసక్తిగల భక్తునికి– అటువంటి స్త్రీకి– పురుషునితో–సంతానము అయ్యినట్లుగా– ఈ పరిపూర్ణ బోధ యెరుకలో– యెరుకను ప్రతిపాదించుతూ– యెరుకలో– యోగ మార్గలాని చెప్పుకూంటూ– యెరుకలో కాలము గడిపితే–స్త్రీలు–స్త్రీలు కల్సే– ఎలా సంతానము గాదో– ఈ యెరుక మార్గస్తులు చెప్పే బోధ చేత– ఈ యెరుక మార్గస్తులకు–జన్మరహితము కాదు.

స్త్రీలకు– పురుషునితో ఎలా సంతానమైతాదో– పరిపూర్ణ బోధ తెలిసున్నటివంటివారితోనే– వీనికి జన్మ రహితమైతున్నది–అని చెప్పుతూ; మరి, కేవలము అట్ల చెప్పి– ఊరికే ఇక– పరిపూర్ణ బోధ తెలియకుండ–ఎంతో మంది గురువులు వున్నారు. కదా! వారలగతి ఏమంటే–వారు ఇద్దరు కలిసి– పరిపూర్ణ బోధ తెలిసినటువంటి గురువు దగ్గర పోవాలని–చెప్పుతున్నాడు ఈయన.

228.కం॥ పరిపూర్ణ బోధ నెరుగని గురు శిష్యులు బోధ కొరకు కోరపని బడున్ గురువర్యు నొకని మరలను హరువరమున బుట్టినట్టి యా శిఖండికినీ భార్యయైనట్టి యబల తండ్రికినీ వరుల నిద్దరిని దేవలె నీ యల్లుడు నేను వరియింతుమని చెప్ప వనితనంపినయట్లుయా శిఖండికినీ భార్యయైనట్టు యబల తండ్రికినీ॥ 8

భావార్థము: చూడండి–శిఖండికి–కాశి రాజుని కూతురును తెచ్చి– పెండ్లి చేసినాడంట; చేస్తే– కొద్దిరోజులలోనే ఈయన మగవాడు కాదు; ఇది నాయట్ల స్త్రీనే– కాబట్టి, వీనితో నాకు సుఖము వుండదని–

ఆమె ఒక్క దాసితో చెప్పి వారల నాయనకి కబరు పంపించింది. నాయన! నీ అల్లుడు మగవాడు కాదు, నీ అల్లుడు కూడ ఒక స్త్రీనే; నీ అల్లునికి ఒక వరుని చూడి–అని ఇద్దరు వరులును చూడమని చెప్పి పంపించింది. అంటే, ఇక్కడ ఏమి అర్థము?

ఆ ఒక్క ఉపమానము ద్వార– మనకి ఏమి తెలియు బడిందంటే– ఇక్కడ పరిపూర్ణ బోధ ఎరుగనటువంటి; గురువు–శిష్యులు ఇద్దరూ కూడ– శిఖండి; శిఖండి భార్యలాంటివాళ్లే. అంటే, ఎలా ఇద్దరకూ మొగుడు కావాలనో ఈ గురువుకు–శిష్యునికి కూడ–నిజ గురువు కానే కావాల. అందు వల్ల ఇద్దరికీ– ఇద్దరు వరులు కావాలయ్యా– అని ఉపమానము చెప్పినాడు– ఎలా ఉపమానమంటే–ఇదిగో, ఈ విధముగా ఉపమానము.

శిఖండి– తన భార్య; అంటే, మాములుగా–స్త్రీగా గుర్తెరిగిందని–విడు బాధపడతావుంటే; అమే– నాకు నీఅల్లునికి ఇద్దరికి వరులు కావాలాన్నట్లుగా; నిజముగా పరిపూర్ణ బోధ తెలుసుకోని; నిజ స్థితిని పొందాలా–అనుకున్నటివంటి గురు–శిష్యులు ఇద్దరూ కూడ–పోవల్సిందే, కాని , వీళ్ళకు అహంకారము; గర్వము; స్వాభిమానము; అడ్డము వచ్చి– మాకెందుకులే– మాదాంట్లోను– ముక్తి అయ్యితుందని: మూర్ఖంబుగా వుండవలిసినదే కాని– వారు– నిష్పక్షపాతముగా భావమును విచారించే వాళ్లైతే–తప్పకుండ– నిజ గురువుదగ్గరికి–ఇద్దరూ కూడ పోవాలి.

అందువలన, శిఖండి భార్య ఎలా చెప్పి– పపించిందో ఇప్పుడు కూడ– ప్రతియొక్క గురుశిష్యులు కూడ; అయ్యా! నీ బోదతో– నాకు జన్మ రహితము కాలేదు– మనము ఇద్దరమూ కూడ– నిజ గురువు దగ్గరికి పోయి–జన్మ రహితము చేసుకుందామని చెప్పి– నిజముగా, ఈ శిష్యులు చెప్పాలి.

అలా చెప్పరు వీళ్ళు; ఏమి? మాది ఒక్క గ్రూప్; ఈ బ్రహ్మాండాములో-ఎన్నో గ్రూపులు వున్నావి- మాది ఒక్క గ్రూప్ వుండని-అనేవాళ్లే గాని; నిజమును మాత్రము తెలుసుకోరు వారు. ఇక:

229.కం॥ దృష్టాంత మెరుకకే దని యొాష్టము గదిలించగానే యొరులు కలనుచున్ ద్రాష్టాంత మడుగ బోధకు స్పష్టముగా కర్పూరము దీపము జూపవోయి ఈ యుక్తి లోపము జేయకోయీ తుష్టినొందె దరిట్లు తోచి చెప్పితి వేని శ్రేష్టామా ఈ బోధచే కొన్న వారు దీపము జూపవోయి ఈ యుక్తి లోపము జేయకోయీ॥ 9

భావార్థము: ఇక, నాయన! ఈ ప్రపంచము ఎలా వచ్చింది? యెరుక ఎలా వచ్చిందని; ఎవరైన, ఒక దృష్టాంతము చెప్పమని- వారు పెదవులు కదలించి అడుగుగానే; కలను దృష్టాంతముగా చెప్పరా! **"దృష్టాంత మెరుకకే దని -యొాష్టప్పము గదిలించగానే యొరులు కలనుచున్ - ద్రాష్టాంత మడుగ బోధకు - స్పష్టముగా కర్పూరము - దీపము జోపవోయి"**- ఇక ద్రాంష్టాంతము వున్నది. **"దృష్టాంతము"**- అంటే, కనపడిన దానిని తీసి వేయడము;

"ద్రాష్టాంతము"- అంటే చూచిండే దానిని తీసివేయడము; ఎండమావుల దృష్టాంతము చెప్పినాము; కలను దృష్టాంతముగా చెప్పినాము; కల వచ్చింది-పోయింది- కలలాగే వస్తాది పోతాదని- తెలుసుకుంటాము; కల వస్తాది- కల పోయిందని తెలుసుకుంటాము- మల్లా కలలో ఏమీ కాలేదా! మళ్ళీ కల వస్తాది.

"ఎందుకు వస్తావి- ఈ కలలు"- అంటే, కలను పుట్టించేవాడుని; కలను చూచేవాడుని- **"నేను"** వున్నాను కనుక. ఇక **"నేనును"** తీసివేస్తే-కలరాదు-గిలరాదు. ఎట్లానేటివంటిదాన్ని ఆలోచన చేస్తే ఇది ద్రాష్టాంతము- **"ద్రష్టను"** తీసివేయడము. దృష్టాంతముతో అందరూ తృప్తిపడ్డారుగాని; ద్రాష్టాంతమును చెప్పినవాడు- ఒక్క పరిపూర్ణ మార్గస్తుడే.

అందుకే, శివరామ దీక్షితులువారు-వరే, కనపడే దాంట్లును మాయ అన్నా- అనుకున్నా- అది వెళ్ళి పోతావున్నది; నీవు కలను- మాయయని అనాలనా! అదే వస్తాది- అదే పోతున్నది; కాని, కలను చూచేటివంటిదానిని- మాయ చేసుకుంటే- కలలన్ని పోతావి.

అందుకు, **"ద్రాష్టాంత మడుగ బోధకు -స్పష్టముగా కర్పూరము - దీపము జూపవోయి ఈ యుక్తి లోపము జేయకోయీ"**- కర్పూర దీపము జూపియ్యి; రెండు ఏకమైతున్నది- రెండు వెలుగుతా; రెండు లేక పోతావి; ఇక, ఆ తర్వాత - ఎవరుతో వుండదు. **"ఈ యుక్తి లోపము జేయకోయీ"- "తుష్టినొందెదరిట్లు తోచి చెప్పితి వేని శ్రీష్టమౌ ఈ బోధచే కొన్న వారు"**- ఈ రకముగా అయ్యితే వారు- తుష్టి పొందుతారు నాయన! అని చెప్పి- ఈ నిజ బోధ తెలుసుకొన్నవారు- తృప్తిగా వుంటారాని- శిష్యునికి చెప్పుతూ; ఇక- గురువుయొక్క సామార్థ్యాన్ని చెప్పుతునాడు ఈయన;

230.కం|| యెరుక భ్రమగల్గు శిష్యుని పరితాపము మాన్పినట్టి పండితుడెతడో గురుడతడే కాని గురువులే గురువులమని పొట్ట కొరకు గొలిగె వారెల్లా వారికీ బోధ తెలియూట కల్లా పరిపూర్ణామును లేని యెరుకా సేర్పడ దెల్పి యెరుకాను విడిపించ నెరుగాక గురువులై గొలిగె వారెల్లా వారికీ బోధ తెలియూట కల్లా|| 10

భావార్థము: "యెరుక భ్రమగల్గు శిష్యుని - పరితాపము మాన్పినట్టి పండితుడెతడో - గురుడతడే"- యెరుక భ్రమ కలిగిన వారు ఎవరు?- అంటే, నిజముగా- దత్తాత్రేయ, ఆది శంకరాచార్యులు; వేదవ్యాసుడు; వశిష్ఠ మాహా ఋషి; వాల్మీకి మహాఋషి; వీళ్లు అందరూ కూడ-వీళ్లు యెరుక భ్రమ కలిగిన వారు.

అంటే, **"నేను బ్రహ్మమైయ్యి వున్నాను"**-నిజముగా నీవు తెలిసిన; తెలియకున్న నీవు నీవే; నీకు- జ్ఞానా జ్ఞానములు రెండు ఆపాదింప పడుతావున్నావి కాబట్టి- తెలియని తనముతో- కొంత కాలము; తెలిసిన తనముతో కొంత కాలము వుంటావు గాని, **"వుండే వస్తువేమో నీవే"**-అలా నీ మీద వున్నటువంటి భ్రమలు- తీసివేసేవాడే- నిజ గురు.

కనుక, **"యెరుక భ్రమగల్గు శిష్యుని - పరితాపము మాన్పినట్టి పండితుడెతడో - గురుడతడే"**- యెరుక భ్రమ కలిగినటువంటి వాడు- శిష్యుడే కదా! గురువుగారు దగ్గరికి వచ్చినాడు- ఘోర సంసార బాధ పడలేక- ఏది యెరుకను; అండ-పిండ-బ్రహ్మాండములుకంతా- నేనే, అధిష్టాన-దేవుడనని తెలుసుకొన్నవానికే-ఘోర సంసారము కాని; ఒక్క శరీర భ్రాంతి వున్నవానికి కాదు; అందువల్ల, వాని ఘోర సంసార బాధను-మాన్పినవాడే – నిజ గురుడు- అతడే గురువు.

"గురువులే గురువులమని - పొట్ట కొరకు గొలిగె వారెల్లా"- గురువులు ఇప్పుడు –సంపాదనకు; పొట్టకొరకు-దేశాలు పట్టుకొని పోతావుండామో కాని, నిజముగా విచారించి చూస్తే-గురువులు-ఆ పని చేయడములే- కాని, ఆ పని చేసినవాడె గురుడని-మనకు పెద్దల ఒక్క వాక్యము వున్నది.

"వారికీ బోధ తెలియాట కల్లా"- అటువంటి గురువులకు ఈ బోధ తెలియదయ్యా! **"పరిపూర్ణమును లేని - యెరుకా నేర్పడ దెల్పి"**-బాగ విడదీసి చెప్పాలి- ఇదిగో పరిపూర్ణము; ఇదిగో యెరుక; దీని లక్షణము ఈ విధముగావున్నది; దీని లక్షణము ఈ విధముగావుంటుందిఅని బాగ తెలిపి;

"యెరుకాను విడిపించ నెరుగాక - గురువులై గొలిగె వారెల్లా"- యెరుకను విడిపించే విధానము తెలియక- గురువులై గొలిగే వారికి- ఈ బోధ తెలియదు- అని చెప్పుతూ ఇక, 11 పదకొండో కందార్థమును- గురు శిశ్రూషాణ లక్షణము \విధానము-శిష్యుని లక్షణములోకి అనుసంధానముగా- ఈ కందార్థాన్ని వ్రాసినారు.

231.కం|| గురు శిశ్రూషనొనర్చుట మెరిగించెద నెట్ల ననిను యేర్పడ వినుమా నరులిష్ట దైవములకున్ పరిచర్య యొనర్చునట్లు భక్తితోడుతనూ గురుమూర్తికత్యుక్తి తోడుతనూ నిరతార మర లేక నీవు సల్పితివేని గురు బోధ మరుగు సద్గురునిచే దెలిసేవు భక్తితోడుతనూ గురుమూర్తి కత్యుక్తి తోడుతనూ|| 11

భావార్థము: అంటే, గురుశిశ్రూష చేసే విధానము చెప్పుతాను- విను నాయన! **"యేర్పడ వినుమా నరులిష్ట దేవములకున్ - పరిచర్య యొనర్చునట్లు"**- తన ఇష్ట దేవునికి- ఎట్లైతే, అన్ని భయ-భక్తిలిని సమకూర్చుకొని; పూజా సామగ్రిలన్ని సమకూర్చుకొని; సాక్షాత్ పరమాత్మ- నా జీవన విధతాని చెప్పి ఎట్లైతే- నమ్మి సేవిస్తామో- ఆ ఇష్ట దైవానికి చేసినట్లుగానే- గురుమూర్తికీ కూడ అదే యుక్తితో చేయాలి; అదే భక్తితో చేయాలి.ఇలా,

"నిరతము అరమర లేక"- మళ్ళి సందేహాలు మధ్యలో- వికల్పాలు లేకోకుండ- **"నీవు సల్పితివేని"**- ఈ రకముగా ఇష్ట దేవునికి చేసినట్లుగా- గురుదేవునికి పూజ చేస్తే **"గురు బోధ మరుగు - సద్గురునిచే దెలిసేవు"**- గురుబోధ మరుగంతా కూడ- ఆ సద్గురుమూర్తి కరణా కటాక్షము చేత- నీవు తెలుసుకొంటావు నాయన! అని చెప్పి- ఈ ఒక్క అధ్యాయాన్ని ముగిస్తా వున్నాడు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే-గురుమూర్తి లక్షణం నామ చతుర్దశోధ్యాయః"

సమాప్తి

"ఇక శిష్యుని లక్షణం గురించి చెప్పుతున్నాడు. గురువుకు ఒక్క లక్షణము–శిష్యునికొక్క లక్షణమంటే– నిజముగా ఎవరు ధర్మము– వారు ఆచరించేకి; ఎవరి లక్షణాన్ని – వారికి చెప్పడమే– మంచిది. గురు గీతలో–ఎన్నో లక్షణాలను చెప్పినారు– గురువాజ్ఞ మీరకూడదని; గురువు నీడ దాటి– నడవగూడదని; గురుడు నిద్రించే ఆసనాన్ని తొక్కరాదని; పాదుకులుకు కాళ్ళు తగలియకూడదని; గురువు భోజనము చేయకనే– భోజనము చేయకూడదని; ఇట్ల గురుడు– నిద్రపోకానే– తాను పరుండకూడదని; ఇటువంటివి– ఎన్నో ధర్మాలు; శిష్యుడు ఎంత వినయ విధేయతలుతో– తనను తాను– నమస్కరించుకొని; తనను తాను ఉద్ధరించుకొనేటివంటి విధానము; ఎన్నో రకాలుగా–గురుగీతలలో చెప్పినారు

కాని. ఇక్కడ ఉత్తమ జాతి గురువు; విద్యావంతుడైన శిషుడు–వీళ్ళు ఎలా ఆ గురు సన్నిధానానికి పోతారో; ఆ ఉత్తమ శిష్యుని లక్షణాన్ని గురించి; ఈ పరిపూర్ణ బోధకు– కావల్సిన లక్షణాలిని గురించి శిష్యుని లక్షణములో చెప్పుతున్నారు."

15. శిష్యుని లక్షణం–16

232.కం॥ తను మన ధనములు గురునకు వినయంబున ధార బోసి పేడ్క గురినిచే అనుపైన బోధ బడసిన ఘనమతి మంతునకు సాటి గలదా ఈ భువినీ లోకులు మ్రొక్కవలదా చౌల వినీ తన నితరులనీ తాన నక యే మాటను వినక పరిపూర్ణతదనరు వానికి సాటి గలదా ఈ భువినీ లోకులు మ్రొక్కవలదా చౌల వినీ॥ 1

భావార్థము: ఎవరున్నారు సాటి– ఈ భువిలో చెప్పుతున్నాడు. **"తను మన ధనములు గురునకు – వినయంబున ధారబోసి"**–అయ్యా! ఒక్క సారి ఆడమనిషికి కాళ్లు కన్యాదానము చేస్తే– ఆమె జీవితమంతా– వారలపేరు మరచిపోయి; మన పేరుకొచ్చి– ఎలా సేవ చేస్తాదో; మన సంతానాన్ని అభివృద్ధి చేసి– మన వంశాన్ని ఎలా నిలబెడతాదో– ఆ రకముగానే, ఒక సారి పాలు పోసి– ప్రమాణము జేసి; ఈ తనువు; ఈ మనసు;ఈ ధనము– గురుదేవా నీకే ధారపోస్తా వుండాను; అని తర్వాత– వాడు ఎలా వుండాడు?

పేడ్కతో ధారపోసి– **"గురినిచే – అనుపైన బోధ బడసిన"**– ఆ గురువుయొక్క తత్వము; గురువు ద్వారా– ఈ నీకు కావాల్సినటువంటి నిజమైన బోధను– తెలుస్కొని, అలా,

"ఘనమతి మంతునకు సాటి - గలదా ఈ భువినీ"- ఈ క్రమ పద్ధతిగా- తనుమనధనాలు ధారబోసి- వేడ్కతో గురుసేవ చేస్తు అనుపైన వంటి-శ్రేష్టమైన బోధను పొందినవానికి- సాటి ఈ భువిలో లేరు.

"సాటి గలదా ఈ భువినీ - లోకులు మ్రొక్కవలదా చౌల వినీ"-వాని పేరును తెలిస్తే నమస్కరించాలి. అటువంటి పుణ్యాత్ముని-దర్శనము చేస్తే- మనము పవిత్రులమైతామని చెప్పి వినిన వానికే- పూజ్య భావము రావాల.

కాబట్టి, **"తన నితరులనే తాననక"**- చూడండి. ఈ స్థితి కుదిరేది శిష్యులకు-చాల కష్టము. ఈ తనను గాని; ఇతరులను గాని; తన్ను పొగడుటకోవడముగాని; ఇతరులును దూషించడము గాని వుండకూడదు. అటువంటి గుణాలు వుండేవాడు -సచ్చినప్పుడు కాడు.

కనుక, అలా ధూషణ-భూషణ తిరస్కారాలు; ఆత్మ స్తుతి-పరనింద; చేయకుండ వుండాలి. కనుకనే, ఆయన, **"వలదా చౌల వినీ - తన నితరులనె తాననక యే మాటను - వినక"**- తాను అనడు; ఒక వేళ-వారు దూషించిన కూడ-దాన్ని వినడు; వాడు ఎట్లుంటాడు?-

పరిపూర్ణ పరబ్రహ్మము ఎలా **వుం**టాదో-అలా- ఏ గుణచాంచల్యము లేకుండ; ఏ భావము లేకుండా- నిర్మలుడుగా వుంటాడయ్యా; అటువంటి వానికి- ఈ భూమండలములో- సాటి లేదు. వానికి సాటి వాడే. సూర్యునికి సాటి- సూర్యుడే కాని, ఇంకొక్కడు లేనట్లు; చంద్రునికి సాటి చంద్రుడే; భూమికి సాటి - భూమే; సముద్రానికి సాటి-సముద్రమే; ఇక, రెండో వస్తువును సాటి చెప్పేకి-విలు లేనట్లుగా వుంటాడు.

అలా సంటి లేని స్థితి- నిజ శిష్యునియొక్క లక్షణము. ఇక, గురువుని ఎలా వుంటాడో; మంచి ఉపమానములుతో చెప్పుతున్నాడు- ఎడబాయకుండ:

233.కం॥ జలము సెడబాయ నొల్లని జల చరముల రీవి బూని సచ్ఛిష్యుడు హృజ్జలజంబను పీఠము పై నిలిపి ఇతరము మాని గురువునే కొల్చు సుమ్మీ తదూ క్తాలనే తల్చు నమ్మీ కలకాల మీరీతి గడుపుచు నే ప్రొద్దు తల్లి దండ్రి దొర దాత దైవమనుచు గురు వునే కొల్చు సుమ్మీ తదూక్త లనే తల్చు నమ్మీ॥ 2

భావార్థము: నాయన! **"జలము సెడబాయ నొల్లని - జల చరముల రీవి బూని"**- జలమును విడిచిపెట్టి- జల చరమైన చాపలు- పక్కలో జీవించేదానికి ఒప్పుకుంటాయా ! వస్తాయా అవి! అంటే, అటువంటి- **"రీవిబూని"**- ఇక, దాన్ని విడిస్తే- నేను లేను; జలమును విడిస్తే- నేను బ్రదుకలేనని;

చాప ఎట్లైతే- జలముసెడబాసే దానికి- వల్లకుండ వుంటుందో; ఆ రకముగానే- నేను గురుని విడిస్తే- నేను లేను; గురు ధర్మమును విడిస్తే- నేను తిరిగి రౌవరవాది నరకము పొందుతాను- అనే భయముండేటివంటి సచ్ఛిశిష్యుడు- ఎప్పుడూ **"హృజ్జలజంబును - పీఠము పై నిలిపి"**- **"హృజ్జలజము"**- జలజమంటే- జలములో జనించినటువంటి కమలము అని అర్థము.

అట్లే, మన హృదయము అనే కమలములో- ఆ గురువుగారి యొక్క పాదములు పెట్టుకొని- వాడు ఈ విధముగా వుంటాడు. **"పీఠము పై నిలిపి -ఇతరము మాని"**- **"ఎప్పుడూ గురువునే**

కొల్పు సుమ్మీ"- "తదూక్తాలనే - తల్పు సుమ్మీ" ఆయన, చెప్పినటువంటి బోధ; ఆయన చెప్పినటువంటి ఉపమానాలు; ఉపమేయాలు; దాంట్లోనే నిరంతరమూ తెలుసుకొని-ఆనందపడుతా వుంటాడు. ఎలా వుంటాడు? ఎంత వరకూ వుంటాడు? **"కలకాల మీరీతి - గడుపుచు నే ప్రొద్దు"**-ఉన్నంత కాలము-ఈ రీతిగానే గడుపుచు-ఎప్పటికీ కూడ- **"తల్లి దండ్రి దొర దాత దైవమనుచు - గురువునే కొల్పు సుమ్మీ"**- తల్లితండ్రి జన్మ హేతువలైన దేవతలు;దొర-పరిపాలకుడు; దాత-దైవము; ఆయన పరిపూర్ణమైన బోధను ధానము చేసినాడు కాబట్టి, మనము తరించ కలుగుతా వున్నాము.

"సాక్షాత్ పరబ్రహ్మము కాబట్టి గురుపే దైవము"- ఏ రూపకముగా చూచిన. నీకు తల్లి రూపములో చూడు; తండ్రి రూపములో చూడు; దాత రూపములో చూడు; దైవ రూపములో చూడు; అంతా **"గురుపే"** కనపడాలి.అటువంటియొుక్క గురుభక్తునికే- ఈ యొుక్క లక్షణాన్ని వర్తింప జేసినారు.

ఇక- ఆంతే కాకుండ- గురువుని ఎప్పుడూ కూడ- బైటికి పోతే- ఎప్పుడు దర్శనమైతున్నది; ఎప్పుడు గురువు సమీపములో- కూర్చోని- వారియొుక్క అమృత వ్యాక్యాలను వింటామో- అనేటివంటి- తపనే తప్ప- శిష్యునికి వేరేది వుండకూడదు-అంటాడు.

234.కం॥ సతి పొరుగూరికి బోయిన పతి రాకడ కోరినట్లు భావములోనన్ మతి మంతుడు సచ్ఛిష్యుడు సతతముగురు రాక గోరు సత్యాము వినరా వానితోటి సాటె వ్వరనరా హితుని రాకడను స్నేహితుడు గోరినయట్లు అతి దరిద్రుడు ద్రవ్యతతిరా గోరినయట్లు సత్యాము వినరా వానితోటి సాటెవ్వరనరా॥ 3

భావార్థము: చూడి ఇక- భర్త పోరుగూరికి పోతే
ఎప్పుడెప్పుడు వస్తాడని భార్య ఎదురు చూచినట్లు; అట్లనే, గురువు దేశాటన పోయి- వచ్చేటపుడు- ఎప్పుడెప్పుడు వస్తాడు అనేటివంటి ఎదురు చూపు - శిష్యునిలో వుండాలి.

అట్లనే, భావము- **"మతి మంతుడు సచ్ఛిష్యుడు - సతతము గురు రాక గోరు సత్యము వినరా"**- ఆ రకముగా మతి మంతుడైనవాడు; బుద్ధిమైనటువంటివాడు-శిష్యుడు నిరంతరమూ ఎప్పుడూ కూడ- గురువురాక రావాలాని; గురువుగారి యొక్క సేవ చేయాలాని; పరితాపము చెందుతాడు.

"వానితోటి- సాటెవ్వరనరా"- అలా వానికి గాని సాటెవ్వరుండారు?**"హితుని రాకడాను స్నేహితుడు గోరినయట్లు"**- హితులు అంటే- మన మేలును- హితాన్ని కోరేవారు, అటువంటి వానిని రాకడను-స్నేహితుడు ఎప్పుడూ కూడ- రావాలాని కోరుతాడు- కదా!

"అతి దరిద్రుడు ద్రవ్యతతిరా గోరినయట్లు"- దరిద్రుడు ద్రవ్యాన్ని ఎలా కోరుతాడో- జ్ఞానదరిద్రులుమైయ్యి సందేహాలుతో- బాధపడుతూ; ఒక ప్రక్కన కాలము తరుముకొని(వెంబడి) వస్తావుంది.

ఇక, నేను పూర్తి తెలుసుకోక పోతినే కాలము మ్రింగుతా వున్నదని చెప్పి- పరితాపము చెంది; దరిద్రుడు ధనము కొరకు- ఎలా ఎదురు చూస్తాడో-అలా గురుడు ఇచ్చేటివంటి- జ్ఞానదనము కొరకు- శిష్యుడు ఎదురు చూడాలి అంటూ- ఈ మూడు కందార్థాలను-చక్కగా చెప్పి;

మరి, ఈ శిష్యుడు- గురువుగారు ముసలివడ్డై- బోధ మానినగాని; తాను మాన గూడదనియొక్క-ధర్మాన్ని తెలియ జేస్తాడు.

235.కం॥ అతిపెల రతి చతురతలా యతి వలచేవారి తం డ్రుల రయరనుచు తత్పుతులరయురే రతి నట్లనే మతి మంతుడు గురుడు బోధ మానిన గాని తద్బోధ తామానాడు పూనీ అతి దరిద్రునిచే విద్యార్జించినత గాడు చతురుడ్డై విత్తామార్జన జేయు పంతూలు మానిన గాని తద్బోధ తా మానాడు పూనీ॥ 4

భావార్థము: "అతిపెల రతి చతురతలా - యతి వలచేవారి తండ్రుల తయురనుచు"- మన తల్లి తండ్రులు ముసిలు వాళ్ళై; స్త్రీ- పురుష సుఖాని వారు విడచి పెట్టినారాని; ఎమాన్నా- ఈ వయస్సుగా వుండేటి పిల్లలు- వదలుతారా! అలా వదలకుండ ఎలా వుంటారో అలానే **"మతి మంతుడు గురుడు బోధ - మానిన గూడ- శిష్యుడు మాన గూడదు"-"అతి దరిద్రునిచే విద్యార్జించినటువంటివాడు"-**

ఈ నాడు ఎంజినీయర్లైయ్యి; డాక్టర్లైయ్యి; విజ్ఞానులైయ్యి; విదేశాలుకు పొయ్యి డబ్బు సంపాదిస్తా లేదా! ఆ రకముగానే, **"గురుడు బోధ - మానిన గాని -తద్బోధ మానకుండ వుండి"**- ఇదిగో, ఈ రకముగా వుండాలి, మా గురువుగారిది- తక్కువ బోధే- కావొచ్చు; తక్కువ శాస్త్రమే చదువిండొచ్చు; ఉపన్యాసము బాగ చెప్పక పోవచ్చు. అయ్యినా! నాకు చాతుర్యముుంటే- మా గురువుగారు చేయనటువంటియొక్క- విధానము నేను-చేయువచ్చు కదా!

దాన్ని నేను భర్తి-చేయవచ్చు కదా! అని భావనచేత వుండాలి. కనుక, తల్లి-తండ్రులు రతి సుఖాన్ని- మానుకొన్నారని; వారల బిడ్డలు; వారల భర్తలు- ఎలా మానుకోరో; ఆ రకముగానే గురుడు- మానుకొన్నాగాని; తాను మానుకోకుండ వుండే విధానాన్ని తెలియ జేసినారు. ఇక, కొంతమంది దుష్ట శిష్యులు వుంటారు. వాళ్లందరిని కూడ- వర్ణంబడి చెప్పుతున్నాడు. ఈయన

236.కం॥ పరిపూర్ణ బోధ దెల్పే పరియంతము సేవ జేసి బహునమ్మికగా గురుమూర్తికి తరువాతను మరి కన్నుల గనని వాని మార్గాము ఛీ ఛీ తల చరాదామాట ఛీ ఛీ ఛీ గురువాజ్ఞ యివ నీదే గురుపై శిష్యుని గూర్చి గురుబోధ దెల్పేటి గురువంచకుని యొక్క మార్గము ఛీ ఛీ తలచరాదా మాట ఛీ ఛీ ఛీ॥ 5

భావార్థము: "పరిపూర్ణ బోధ దెల్పే - పరియంతము సేవ జేసి"- తర్వాత ఇంతే కదా! అంతే కదా! అని చెప్పి- గురువు దగ్గరికి పోకుండ; గురువుగారు దగ్గర మాట్లాడకుండ-వుంటాడు- విడు నిజముగా ఛీ కొట్టా తగినవాడే- అటువంటివాని మార్గము-ఛీ ఛీ-ఆ మాటే తలచకూడదు అంటాడు.

"గురువాజ్ఞ యివ నిదే"- విడు చాటుమాటగా- ఉపదేశాలు చేస్తూ- గురుపైతాడు; విడు ధర్మ విరుద్ధ పరుడు. అంటే, పర్మిట్ లేకనే రూట్ లో తిరిగినట్లు వుంటుంది. ఏ రోజైనా- పట్టుకొనిననాడు అది జరిగే తీరుతున్నది.

కాబట్టి, ఈ రెండు మార్గాలు అనుసరించేవాడు- శిష్యుడు మూర్ఖుడు. పరిపూర్ణ బోధ దెల్పె పరియమ్తము సేవ జేసి; తర్వాత, గురుని చూడనినవాడు; గురువాజ్ఞ ఇవనిదే- గురపై శిష్యులని గూర్చి బోధ దెల్పెవాడు.

237.కం॥ తన శిష్యులు విని తననతి వినయంబున గొల్వు కొరకు వినుతియొనర్చు తన గురువును గురుడింటికి జనుదెంచిన జూచి శిశ్రూష నొనర్చకుండూ లేమిని దెల్పిచను మనుచుండూ వినుము కుచ్చిత శిష్యాగ్రణి విడు విడెట్లు ఘన బోధోక్త స్థితి గనునో గురునకు శిశ్రూష నొనర్చకుండూ
లేమిని దెల్పిచను మనుచుండూ॥ 6

భావార్థము: గురునకు- వీడు శిశ్రూష ఎట్ల చేస్తాడంటే- తన శిష్యులు విని- తనను గొప్పగా పొగడేదానికి; తనకు ధనదాన్య సంపదలు సమర్పించకుండే దానికి; తన గురువును గొప్పగా పొగుడుతాడు; ఇలావాడు; అలావాడు; మా గురువంత విద్యావంతుడు లేడు. ఆచారపరుడు లేడు; మా గురువు మితభాషి; ఆయన కరుణాకరామృత దృష్టి చూస్తేనే- మనకి అన్నీ జరిగిపోతావి;

ఈ విధముగా అన్ని చెప్పుతాడు; సరి, విని కర్మగాని- గురువు ఇంటికి వచ్చినాడనుకో ఇంకేమి చేయుడు వాడు- నమస్కారము చేయుడు. సేవ చేయుడు. ఇలా, **"కుచ్చిత శిష్యాగ్రణి విడు- శిశ్రూష నొనర్చకుండూ - లేమిని దెల్పిచను మనుచుండూ"**- తన దరిద్ర్యాన్ని చెప్పి; నాదగ్గర ఏమి లేదయ్యా; ఒక్క రూపాయి కూడ లేదు; ఇచ్చేదానికి; మరి, అని చెప్పి ఈ రకమైన మాటాలు చెప్పి- పంపిస్తాడంటూ- వీడు కుచ్చిత శిష్యాగ్రణియ్యా వీడు- **"వీనికి ఘన బోధోక్త స్థితి అతకదు"**- ఘన బోధోక్త స్థితి-ఎప్పటికీవానికి పట్టదనిచెప్పి-చెప్పుతూ; ఈ కుచ్చితమైనటువంటి; ఈ వంచన కలిగిన శిష్యులకు- మంచి బుద్ధి చెప్పుతూ వస్తున్నాడు ఈయన. ఇంకా ఒక్క జాతివారు వున్నారు.

238.కం॥ కుటిలాత్ముఁడైన శిష్యుడు యిటువలె తా బలుకు చుండు గురుడు ఇంటికి వస్తే యెటు బోవు చుండి వస్తిరో యిటకిక దర్శనము మళ్లి యెప్పుడయ్యానో యెవరికి దెలుసు ఎప్పూడెమౌనో యెటుదోచదేమైన యి త్తామంచ నుకుంటె తుటుకూన ఒక రాగి దుడ్డైనలేదిప్పుడెప్పుడ య్యానో ఎవరికి దెలుసు నెప్పూడే మౌనో ॥ 7

భావార్థము: వీడు ఒక్క జాతి శిష్యుడు- విడు కుటిలాత్ముడు- వీని ఆత్మ శుభ్రముగా వుండదు. ఈ విధముగాగురువులు వస్తానే- పలుకుతాడంట. **"యెటు బోవు చుండి వస్తిరో స్వామి!** "- నా జన్మ పావనము చేచేదానికి; నా ఇల్లు పావనము చేచేదానికి-వచ్చినావు అనేడు వాడు ఎట్లో- పోతా పోతా వచ్చినావు- నన్ని జ్ఞాపకము జేసుకొని, మల్లా మీదర్శనము ఎప్పుడైతుందో; మళ్ళి మీరు ఎప్పుడు వస్తారో మీరు ఇప్పుడు పోయిన వారు - మీరు అట్లే పోతారో; తిరగి రాకుండ; ఎవరికి తెలుసు స్వామి?

ఎప్పుడు ఏమౌనో-అనిచెప్పి విడు గురువుకి వేదాంతము చెప్పుతాడు- ఈ కుచ్ఛితమైన స్వభావము కలిగినటువంటివాడు- ఎప్పుడు ఎమౌనో అంటాడు. **"యెటుదోచదేమైన స్వామి!"** ఏమైన ఇస్తామంటే - ఒక రాగి దుడ్డు కూడ లేదు. నాదగ్గర. ఈ విధముగాగురుసేవ చేసే శిష్యులు వుంటే- ఆ శిష్యుడు ఎలా వుంటాడు? ఆ గురువు ఎలా వుంటాడు?

ఇవన్నీమాహానుభావుడు దర్శించే వ్రాసినాడు- ఇదంతా, ఇటువంటి శిష్యుడు ఏ కాలములైన వుంటారని- చెప్పుతూ వున్నాడు ఈయన.

239.కం॥ జపములు తపములు సలుపును విపరీత స్మరణ జేయు వేదాంతార్థంబ పరిమితంబుగ జెప్పును కపటాత్ము డు శిష్య కోటి గని మెచ్చు కొరకూ మెచ్చి ద్రవ్యమును ఇచ్చు కోరకూ అపకీర్తి చేతాల కదరి నట్లగువడి ఉపమాచె బ్రతు కుచు నుండు లోకులు తనను గని మెచ్చు కొరకూ మెచ్చి ద్రవ్యమును ఇచ్చు కోరకూ॥ 8

భావార్థము: ఇక, చూడండి- ఇంకొక్క జాతి వారు వీరు. :జపములు తపములు"- సలుపుతాడు. వాడాన్ని సాధనలు పెట్టుతాడు; అద్భుతాలు చెప్పుతాడు; బోట్లు పెట్టు .కోవడము; జుట్లు కట్టుకోవడము; రకరకాలుగ బట్టలు కట్టుకోవడము- వేషధారిగా; ఆకర్షిణీయముగా తయారైపోతాడు విడు.

"వేదాంతార్థము అపరిమితంబుగ"- అంతరార్థాలు; బాహ్యార్థాలు; మధ్యార్థాలాన్ని-చెప్పుతానే కూర్చొంటాడు. విడు కపటాత్ముడైయ్యా- వాని లక్ష్యమేమి-శిష్యులు ధనము ఇచ్చేదానికి; మెచ్చుకోనే దానికే కాని; వాడు తరించేదానికి; వాడు గురువు దగ్గర ధర్మము ఆచరించే దానికి కాదు వాడు అంటాడు.

"మెచ్చిద్రవ్యమును ఇచ్చుకోరకూ"- అమ్మా! తప్పంటే భయపడినట్లుగా; అపకీర్తి పనులకు భయము పడినట్లుగా వుండి; లోపల-అవే చేస్తావుంటాడు వాడు. కాని, వీడొక్క జాతి శిష్యుడు.

కాబట్టి, వీడు కూడ- నిజ గురు బోధకు పనికి రాడు. ఇక నడకను చెప్పుతున్నాడు:

240.కం॥ గురుమూర్తి కెదురహంకృతి దొరకొన్నను దొంగ త్రోవ ద్రొక్కిన చెవులన్ గురునింద వినిన చేసిన నరునకు పరిపూర్ణ బోధ నలవియె తెలియా కూడదు వాన్ని తెలియాక కలియా గురుడు దెల్పని పుస్తక రీతిచే పరిపూర్ణామరసీతినని యెంతో మురసిన ఈ గురు బోధ నలవియె తెలియా కూడదు వాన్ని తెలియాక కలియా॥ 9

భావార్థము: గురుమూర్తికి ఎదురుగా అహంకారముగా మాట్లాడినా! **"హంకృతి - దొరకున్ననను"- "దొంగ త్రోవ ద్రొక్కిన"-** దొంగ త్రోవంటే గురుసన్నిధానానికి రాకుండా- ఇక, మిగితా మతాలలో పారాడడము; **"చెవులుతో- గురునింద వినిన తాను చేసిన!"- "నరునకు పరిపూర్ణ బోధ -నలవియు తెలియా"-** అటువంటి వానికి- పరిపూర్ణ బోధ వరిస్తాదేమిరా! వాడు పరిపూర్ణ బోధలో- పతనమై పోతాడు. **"కూడదు వాన్ని తెలియాక కలియా"**-అలా వాన్ని, నీవు ఎప్పుడూ కూడ- తలచవద్దు నాయనా! ఇంకొక్క పద్ధతి:

241.కం॥ నాలుగు శిశ్రూషణాములు లోలత గావించు కొనుచు లోకాతీతంబాలోకించి గురునిచే ఈ లోకము జోలి విడువు మింతే చాలన్నా నీతో గూడ ఇది మరువకన్నా కీలు దెలియని చదువు చాల జదివెందూకు చాలించి నీ విట్టి కీలు దెలిసితి వేని ఇంతే చాలన్నా నీతో గూడ ఇది మరువకన్నా॥ 10

భావార్థము: "గురుడు దెల్పని పుస్తక రీతిచే - పరిపూర్ణామరసీతినని"- అంటాడు. ఏమి గురువుగారు వ్రాసిందే కదా పుస్తకము! గురువు మనిషాకట్లాగా సేవ ఎందుకు చేయాలి?

పుస్తకములో చూసి తెలుసుకోనే- జ్ఞానముంది కదా నాకు! అని చెప్పి **"గురుడు దెల్పని పుస్తక రీతిచే"** – నేను పరిపూర్ణామును- తెలుసుకుంటానని- ఇంకొక్కడూ ఆనందపడుతాడంట-అలావానిని నీవు కలవద్దురా! అలావానిని ముఖము చూడవద్దు; వాడు ఎంతో మురుసిన- **"గురుబోధ - నలవియు తెలియూ"**- వాడు వాడంతకు- వాడు ఆనంద పడవల్సిందేగాని; గురు బోధ తెలియుదయ్యా- ఇవన్నీ కూడా అపమార్గాలే; ఇదిగో, ఒక్క నిజమైనటువంటి- మార్గాన్ని చెప్పుతా వినుమని అని చెప్పి- చెప్పుతున్నాడు ఈయన:

ఇదిగో, నాయన! కీలు దెలియని ఈ చదువులన్నీ చదువిన ఏమి ప్రయోజనము లేదు కీలు తెలిసే మార్గము; సరియైనటువంటి మార్గాన్ని చెప్పుతాను విను; **"నాలుగు శిశ్రూషణములు లోంత గావించు కొనుచు"** గురువుకు స్థాన సేవ; అంగ సేవ; భావ సేవ; ఆత్మా సేవాని; ఇవి **"లోంత"**- లోపల-బైట చేయాలి; అలా చేసుకుంటూ- ఈ గురుని చేత, ఈ **"పరిపూర్ణ బోధను- ఆలోకించి ఈ లోకము జోలి విడుము"**- అని చెప్పి చెప్పుతూ: **"కీలు దెలియని చదువు చాల చదివెందుకు"**- ఇక అవన్నీ చాలించి- ఈ కీలు తెలిసేటివంటి-చదువునే చదువుమని చెప్పి- ఈ ధర్మాలును ప్రబోధిస్తున్నాడు. ఇక గురువుగారికి స్థాన సేవ:

స్థాన సేవ:గురువుగారు వున్న ప్రదేశాన్ని శుభ్రపరచాలి; గురువుగారికి **"అంగ సేవ"**- స్నాన సంధ్యలు చేపించి; శుభ్రవస్త్రాలు కట్టాలి; గురువుగారికి- **"భావ సేవ"**- గురువు చెప్పినటువంటి బోధను భావించడము; గురువును- తల్లితండ్రి దొర దాత దైవముగా భావించడము; గురునియందు ఎప్పుడైనాగాని; విరక్తి భావాలు కలిగితే- దాంట్లిని తీసివేసకోవడము; ఈ రకముగా గురువుగారికి- భావ సేవ చేయాలి.

ఈ భావ సేవే సక్రమముగా జరగాలి; భావములో వక్రముంటే- ఇక బైట-ఎన్ని జేసిన ప్రయోజనముండదు. అందుకే, భావము కుదిరే సేవ జేస్తేనే- ముక్తుడు అయ్యితాడు. అందువల్ల, భావములో గురుడు చెప్పినట్లు నడసుకోనేటి వంటి విధానము- కోటికి ఒక్కరికి కూడ- ఈ శిష్యులుకు రాదు- అది బాగ అర్థము చేసికొన్న వాళ్లకే- తెలియబడతున్నది. కనుక, ఆ భావసేవను చక్కగా చేయాలి; తర్వాత ఆత్మ సేవ వున్నది:

ఆత్మ సేవ: ఆత్మ సేవ అంటే- గురువుగారి అన్న-పానాలు సమయానికి సమకూర్చడము; ఆయన ఆత్మకు తృప్తి గలిగే విధానముగా నడచుకోవడము చేయాలి; ఈ విధముగాబాహ్యములో గురువుగారు ఇంటికి వెళ్ళినా ఆశ్రమానికి వెళ్ళిన; గురుసన్నిధానానికి వెళ్ళిన; చేయవల్సిన పనులు ఇవి.

ఇక, లోలత గావించు కోవాల లోపల. తనుమనధనాలుగురువు ధారపోసినాము. మనకు సహస్రారము గురువుయొక్క స్థానము; ఆ స్థానములో-శుభ్రత పరచాలి. మనకు ఎక్కడ భావముందో అక్కడ- మనకు పూర్ణ వాసనలు; శాస్త్ర వాసనలు; లోకవాసనలు నిండి నిబిడికృతముగా వుంటావి.

అక్కడ వుండే- కామ క్రోధాది గుణాలును; ధనేషణ; దారేషణాధి ఈషణ త్రయములు; వాసన త్రయాములు; మల త్రయాలు; బంధ త్రయాలు; అన్ని ఒక్కటొక్కటే- ఆ గురువుగారు కరుణచేత శుభ్రము చేయాలి. గురువుగారు వున్నటివంటి ప్రదేశామును - పరిశుభ్రముగా వుంఛాలి.

ఇక **"అంగ సేవ"**- గురువుగారికితనువునుధారపోసినాను. గురువు తన అంగమును ఎలా పట్టికొనివుండాడో; ఎలా సదాచార సంపన్నుడుగా వుండి; ఎలా నిత్యానుష్టానము చేస్తూ వున్నాడో; తాను కూడ- నా గురునిలయము ఇది; నా హృదయమనేటి వంటి

మందిరములో నా గురువు వుండాడు– అనే పద్ధతిని అనుసరించి; విడు ఆ అంగాన్ని ఆ రకముగా సమకూర్చుకోవాలి.

ఇక **"భావ సేవ"** ఇక భావము ఏదాన్ని భావించి; మా గురుడు నిత్యానందానాన్ని అనుభావిస్తా వుండాడో; భ్రాంతి రహితుడై నిర్మలముగా వుండాడో; అదే భావాన్ని నేను అవలంభించి– గురువుగారికి భావ సేవ చేయాల అనేది రావాల.

ఇక **"ఆత్మ సేవ"**–ఆత్మకు ఎప్పుడు పూర్ణత్వము– **"ఆత్మాతీతం కేవలాత్మ ! దేహో నాస్తి కదాచననాస్తీతి కోవేదా నిర్ణయెవా నాస్తి సర్వదా"** ఆత్మకు అతీత మైన– కేవలాత్మమైనటువంటి **"పరిపూర్ణాన్ని దర్శించి"**; ఈ ఆత్మ ఎప్పటికీ లేదనే–దృఢము చేసుకోని; ఆయన **"ఇదే సద్యోముక్తి"** అనేటివంటి ధర్మము క్రింద –గురుడు ఎలా తృప్తిగా వుండాడో; ఆ గురువుకు ధారపోసినటువంటి మనమూ కూడ–అలా తృప్తి పొందడమే– నిజమైన ఆత్మ సేవ.

ఇలా– కీలు తెలిసినటువంటి చదువు చడవాలనేగాని; కీలు తెలియని చదువులు చదివి; గురువుల దగ్గర అహంకారము చేసి; ఎవరైనా – ఇంత గురుధర్మమౌ భక్తిగా ఆచరిస్తా వుంటే– వాన్ని విరక్తిని చేపించి; అవి లేదు–ఇది లేదు అని చెప్పి–వాన్ని పాడు చేసేటివంటి బుద్ధి – పనికి రాదు. అందువలన, కీలు తెలిసేటివంటి చదువు ఇది– ఈ చదువుతోనే– మనము కడ తేరాలి. ఇక–అటువంటి వానిధర్మాలు ఎలా వుంటావని చెప్పుతున్నాడు.

242.కం॥ దేశికుని చరణ తీర్థము కాశీగంగయని గురుని గను గొన్నను విశ్వేశ్వరడని యతడు తనకు పదేశంబోనరించి నట్టుదే తారకమనీ మనుసందు తానీ తీరున గనీ యేసీమ యందున్న కాశి ప్రయాగ రామేశుని పుర మైప్రకాశించు నా సీమ దే తారకమనీ మనుసందు తానీ తిరునగనీ॥ 11

భావార్థము: అది ఎక్కడ వుంటే అది:చూడండి- ఈ పుణ్యతీర్థాలుకు పోయి; పుణ్యము సంపాదించుకొనేది కాదు; విడు ఎక్కడ అడుగు పెట్టితే-అదే పుణ్యతీర్థముగా మారుతున్నది అంటాడు ఎలా వుండేవాడు.

"దేశికుని చరణ తీర్థము - కాశీగంగయని"- గురుపాద జలమే- కాశి గంగగా భావించే వానిని; **"గురువును కనుగొనగానే"-** సాక్షాత్ పరమేశ్వరుడు అని; ఆ పరమేశ్వరుడు- ఉపదేశించిన మంత్రమే- నన్ను తరింప జేసేటివంటి- తారకమంత్రమని; ఇలా- **"మనసందునా"-** గట్టిగా నమ్మినటువటివాడు-శిష్యుడు.

తాను **"తారకమనీ -మనుసందు తానీ తిరున గనీ"-** అలా వుండేటివంటివాడు; **"యేసీమయందున్న కాశి ప్రయాగ - రామేశుని పురమైప్రకాశిస్తాది"-**

ఇక, శైవ పద్ధతిగా గురుసేవ చెప్పి; వైష్ణవ పద్ధతిగా కూడ- ఒక కందార్థము వ్రాసినాడు: ఇది శేషమాంబగారు వ్రాయ అన్నయ్యా అంటే-వ్రాసినారని ఒక కథ వున్నది.

243.కం॥ గురుచరణ జలము గోదావరియని గురుమూర్తి
రామ భద్రుండని తత్పురమును భద్రాచలమని గురు
మంత్రమే తారకమని గురి గలిగి నట్టి తిరిగి రాని
మరుగెరి గి నట్టి నరడున్న చోటే సుందర శేషగిరి భద్రగిరి
రంగనాయక పురమాన దగియుండు గురి గల్గినట్టి తిరిగి
రాని మరుగెరిగి నట్టి॥ 12

భావార్థము: ఇక్కడ చూడండి-అదే పద్ధతిలోనే- **"గురుచరణ జలము గోదావరి నదియని"** అనుకోవాలి. గురుమూర్తిని సాక్షాత్ రామభద్రుడని అనుకోవాలి. ఆ రామభద్రుడు నివశించేటివంటియొక్క స్వరూపము భద్రాచలమని-అనుకోవాలి; ఆ గురుడు చెప్పినటువంటి మంత్రమే- తరింపచేసే తారకమంత్రమని; ఎవరికైతే గురివుంటాదో- అటువంటివాడు- ఆ మంత్రాన్ని ధ్యానిస్తూ- **"తిరిగిరాని మరుగెరిగి నట్టువంటివాడు"**- ఇక, వీడు వున్న చోటు -**"సుందర శేషగిరి భద్రగిరి - రంగనాయక పురమాన దగియుండు"**- వైష్ణవ క్షేత్రాలాన్ని కూడా- ఆ మహానుభావుదుంటేవి అయ్యితావని; ఆ గురుభక్తునియొక్క విశేషాన్ని వర్ణిస్తూ; ఇక ఎప్పుడే కాని;

244.కం|| గురుడు నరుడనుచు దలచిన గురుమంత్రము మరచి యున్న గురుపుత్రుల నాధరణ యొనర్పక యుండిన గురువును విడనాడి రెండో గురునీ జేరిననూ సద్గురు బోధ నెరిగీ దూరిననూ యెరుక మహత్యాముసెరిగీన ఇటువంటి నరునాకు దప్పాదు నరకామునిజమింకో గురునీ జేరిననూ సద్గురు బోధ నెరిగీ దూరిననూ|| 13

భావార్థము: చూడండి గురుడు నరుడనుచు తలవరాదు. **"గురుసాక్షాత్ పరబ్రహ్మామని"**- మొదటి శ్లోకములోన్ చెప్పుతూ; మల్లా నేను ఉచ్చరించిన శ్లోక భావము మరచిపోయి; మల్లా గురుడు- నరుడని; అంటూ వుండానాంటే- ఇక, అంతకంటే మూర్ఖత్వము, అజ్ఞానము వుండదు. కాబట్టి, గురుడు చైతన్య స్వరూపుడని నన్ను తరింప చేసేకి వచ్చినటువంటి అవతారమూర్తి అని భావించాలగాని, ఎప్పుడూ కూడ చిన్న చూపుతో నరడు దృష్టితో-చూడ కూడదు.

"గురుడు నరుడనుచు దలచిన - గురుమంత్రము మరచియున్న - గురుపుత్రుల నాధరణ యొనర్చక యుండిన"-ఇది గురుగీతలలో కూడా చెప్పేది- **"గురుత్యాగే-భవేన్ మృత్యుః"** గురువును విడిచి పెట్టినవానికి అకాల మృత్యువు వస్తాది.

"మంత్ర త్యాగే-దరిద్రతః"- మంత్రాన్ని విడిచిన వానికి దరిద్రము వస్తుంది; **"గురుమంత్ర పరిత్యాగి"**- రౌవరవనరకము చేర్తావు. గురువును - మంత్రమును విడచినవానికి రౌవరవనరకము వస్తుంది నాయన! అని చెప్పి అంటాడు. కనుక, ఈ లక్షణాలన్ని బాగ ఆలోచించి చూచి- గురుపుత్రులను ఆధరణ యునర్చక పోతే- వారు నీయొక్క దుష్ట లక్షణాన్ని అన్నిచోట్లా చెప్పుతారు.

నీకు శాంతి లేకుండ అయ్యితుంది; గురుభక్తులును ఆధరించాలి.వారితో సంభాషణా చేయాలి; వారు చెప్పేటివంటి బోధను జ్ఞాపకములో పెట్టుకోవాలి. వారు నీతో బోధ వినెతటుండే -వారుకు చెప్పి- నీవు ఆనంద పడాలి అంతే గాని; గురుపుత్రును నాధరణ యొనర్చక వుండ కూడదు.

"గురువును విడనాడి రెండో గురునీ జేరిననమా"- మరి, అక్కడేమో-ఏమి చెప్పినారు? పరిపూర్ణ బోధను నెరుగని గురుశిష్యులు బోధ కొరకు- కోరబడదనని- ఇద్దరు పోవాల గురువు దగ్గరికి. రెండో గురువు దగ్గరికి అక్కడా పొమ్మని అక్కడ చెప్పినాడు.

ఇక్కడ గురువును విడనాడి-రెండో గురుని చేరినా! ఇక్కడ రెండో గురువు దగ్గరికి పోవద్దు. అంటాడు. అంటే, పరిపూర్ణ బోధ తెలియునటువంటి గురువుల ఎంతమంది గురువులు దగ్గిరకైన పోవచ్చు- ఇది ధర్మమే- ఎందుకంటే, వానికి పూర్ణ స్థితి కలిగే వరకూ పరిపూర్ణ బోధ తెలిసినాక; ఆ బోధ యొక్క గొప్పతనాన్ని;

విలువను గ్రహించలేక- మల్లా రెండో గురువు దగ్గరికి చేరినాడంటే- వానికి నరకము తప్పదు.

ఎందుకు తప్పదంటే- వానికి యెరుక మహత్యము ఇన్ని తెలుసు. యెరుకలో ఇన్ని వాడు పడిన పాతులన్ని వానికి జ్ఞాపకము వుండాలి. అన్ని బాధలు మల్లా నాకి వస్తావిరా! పరిపూర్ణ బోధ గురువును విడిస్తేననే- భయము లేకుండ-వాడు రెండో గురువు దగ్గరికి పోతే- తిప్పలు తప్పవు. ఇలా- యెరుక మహత్యము నెరిగిన – ఇటువంటి నరునకు- తప్పదురా నరకము; కాబట్టి, రెండో గురువును చేరకూడదు; సద్గురు బోధ నెరిగి-ధూషించ కూడదు. ఇవి ఆచరణాలు.

245.కం|| జ్ఞాన వైరాగ్య భక్త్య సమాననదీ స్నాన దేవమంత్ర పఠన త ధ్యాన మఖ తంత్రములు పరమా నినిరతి గోరు నట్టి మనుజా సంఘముకు బోధను దెల్పు మనిన వారలకూ తాను బోధించూట తగదు బోధించితే తాను సేనను భ్రాంతి తొలగదేలాగట్టి మనుజా సంఘము కు బోధను దెల్పు మనిన వారలకూ|| 14

భావార్థము: జ్ఞాన భావము కావాలానేవాడు; వైరాగ్యము కావాలానేవాడు; భక్తి కావాలానేవాడు; సమానత్వము కావాలానేవాడు; నది స్నానము చేయాలనేవాడు; దేవమంత్ర పఠన గొప్పదనేవాడు; ఆ ధ్యానము-అలా మంత్ర తంత్రములు, యజ్ఞ యుగాదులు చేసేవాడు- ఇవే పరమని ఎప్పుడూ నిరంతరమూ కోరుతాడో అటువంటి మనుజులకు- ఈ బోధ చెప్పవద్దు.

అట్ల వారు చెప్పమనిన- నీవు బోధించవద్దు. అలా బోధించితే నీకాలము వృథా అయ్యితుంది-వారుకు మాత్రము భ్రాంతి తెగదు. వారు అపనులే చేస్తా వుంటారు. కనుక నీవు- నిర్మలముగా వుండాలంటే ఇటువంటి భ్రాంతికులకు ఎవరికీ చెప్పవద్దుఅంటాడు అలా:

246.కం|| ఇంగితము నెరిగి సద్గురు పుంగవుచే నరుడు భుక్తి ముక్తి క్రియలన్ సంగా సంగము లెడలిన శృంగార మే వాని చేష్ట చూచేవారలకూ వాడున్నట్లు తో చే వారలకూ మంగాళ సూత్రమేభంగి శృంగారము శృంగారవతికి యశృంగారవతికట్లు చూచేవారలకూ వాడున్నట్లు తోచే వారలకూ|| 15

భావార్థము: **"ఇంగితము నెరిగి సద్గురు - పుంగవుచే నరుడు భుక్తి ముక్తి క్రియలను చూడండి"** ఇంగితము అంటే- సద్గురువు ఆజ్ఞ ప్రకారము-ఏది చేయాలునో అది చేయాలి; ఏది చేయకూడదో అది చేయ కూడదు, అది ఇంగిత జ్ఞానము.

కాబట్టి, **"సద్గురు - పుంగవుచే నరుడు భుక్తి ముక్తి క్రియలన్"- "సంగా సంగము లెడలిన"-** భుక్తి క్రియలులో మనకి సంగాలు వున్నావి ప్రపంచములో; అన్నపానలునుసంపాదించు కొనేకి ముక్తి క్రియలులో సంగాలు వూడావి; అట్లే దేహ సంగమువున్నది; జీవ సంగము వున్నది; ఈ సంగమ-అసంగము- మొత్తము అన్ని విడిచే విధానము రావాలి.

వాన్ని అవన్నీ వదలి పెట్టి పోవాలి. భుక్తి క్రియలో వున్నటివంటి భార్య బిడ్డలు వనిత తల్లితండ్రులు; ప్రపంచములో వుండేటి వారలయొక్క సంబంధము; అట్లనే దానికై పరితాపము చేసే గుణాలు మనలో;అట్లనే ముక్తి క్రియయందు అనేక రకాలైన సాధనలు; అనేక రకాలైనటువంటి భక్తులు; వాటిని వదలాలి.

ఈ అన్నిటికీ నేను గుర్తెరిగేటివానిని; నేను అన్నిటికీ అసంగడును; అనే భావాన్ని కూడ వదలివేయాలి అన్నిటితో సంగమువుండాలి; అన్ని సంగాలును వదలివేయాలి; నిస్సంగుడుగా వుండాలి; నిస్సంగాన్ని కూడ వదలివేయాలి. ఇలా, ఎరిగినవాడే- ఇంగితమును ఎరిగినటువంటివాడు. **"వారలకూ - వాడున్నట్లు**

తోచే వారలకూ - మంగాళ సూత్రమే భంగి"-అలా గురువాజ్ఞ ప్రకారము- నడుసుకొనేవాడు ఎట్లుంటాడు! అంటే, ఒక్క ఉపమానము చెప్పుతున్నాడు.

ఒక్క ముత్తైదుకు మంగళా సూత్రము వుంటే- ఆమెకు అన్ని వున్నట్లే మట్టెలు; గాజులు; పూవులు; బొట్టు-అన్నీ కూడ; ముత్తైదు లక్షణాలన్ని- ఆమె వెంబడే వుంటావి- ఎక్కడ జూచిన ఆమేకు పూజనీయత వుంటుంది; మరి, **"అశృంగారవతి"** -అంటే, అవి లేనటువంటిది.

ఆ మంగళా సూత్రము లేనటువంటి ఆమె లక్షణము ఎలా వుంటుంది? ఆంటే, ఏమి లేనట్లుగానే వుంటుంది.అట్లనే ప్రపంచములో జీవించేవాడు, **"గురుసూత్రమనే మంగళా సూత్రము ఎప్పుడు ధరిస్తాడో"**- వాడు ఇహములోను; పరములోను- పరమశాంతి పొందుతాడు. ఈ గురుసూత్రమను మంగళ సూత్రము లేనటువంటివాడు -లౌకికుడై నానా విధ బాధల చేత శాంతి లేకుండ జీవిస్తాడు. కాబట్టి, ఈ తెలుసుకోదగినటువంటిది; చేయదగినటువంటిది-గురుసూత్రమును ధరించాలి; వాడే నిజమైన మంగళ సూత్రధారి-అని చెప్పి చెప్పుతూ:

247.కం॥ జనులందరు గురు బోధను గనిరా జనులందు
నేనుగలియక యున్నన్ నను మన్నింతురె వారని మనసున
దలపోస్తే బోధ మర్మమబ్బినా అబ్బినావారి ధర్మామాబ్బినా
జనన మరణములేని ఘనమైన త్రోవ నే గనసైతినని
బోధగనుకున్న ఈ బోధ మర్మామబ్బినా॥ 16

భావార్థము: ఇక, కొందరు వుంటారు- అరే నా స్నేహితులు; మా అమ్మ- నాన విరందరూ గురుబోధ తెలుసుకున్నారు, వారిలో నేను కలియక పోతే-వారు ఏదో నన్ను హీనముగా చూస్తారు అని-

మనస్సులో తలపోసి గురువు దగ్గర చేరితే- వానికి ఈ ధర్మము తెలుస్తాదా! ఈ మర్మము తెలుస్తాద!

"మర్మము"- అంటే "బోధ రహస్యము"- "ధర్మమంటే"- నడక; ఈ నడాకగాని; ఈ బోధ రహస్యాలు గాని; వానికి తెలియదురా! అలా, మనస్తత్వముతో- గురువుదగ్గర ఎవరూ చేరకూడదు.

నిజముగా **"జనన మరణములేని - ఘనమైన త్రోవ - నే గనసైతినని"**- జనన మరణాము లేని- ఈ ఘనమైనటువంటి- ఈ మార్గాన్ని నేను తెలియక పోతినే, నా జన్మ వృథా అయ్యి పోయినే అని చెప్పి- పరితాపముతో- బోధ అబ్బుతుందిగాని; అందరూ జేరి నారు; నేనె చేరక పోతే- ఎట్లేని చేరితే అబ్బుతాదా! అటువంటి వాడు- ఈ బోధకు అర్హుడా! అని చెప్పి- శిష్యుని లక్షణాన్నిఒవరి సమాప్తి చేస్తూ; ఈ అధ్యాయమును ముగించారు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే శిష్య లక్షణం నామ పంచదశోధ్యాయః"

సమాప్తి

"ఇక ఇప్పుడు గురుశిష్య ఉభయ లక్షణంను గురించి చెప్పుతున్నారు. దీంట్లో 12కందార్థములు వున్నావి; గురువు-శిష్యుడు- ఇద్దరూ కలిసితే- వారి యొక్క లక్షణాలు ఎలా వుండాలి? వారు సేవ చేసేతపుడు- సేవ చేయించేకొనేతపుడు గురుడు ఎట్లావుండాలి? శిష్యుడు ఎలా వుండాలి? అని చెప్ప ఇద్దరియొక్క బాధ్యతను గుర్తుచేస్తు ఈ అధ్యాయాన్ని ప్రారంభిస్తూవున్నారు."

16. గురుశిష్యోభయ లక్షణం–12

248.కం|| హృదయ గ్రంథి విడుటకై సదయుత యీ బోధ
దెల్ప జనదా గురుడై వదలక చిత్తములో గురు పదయుగ
ళము దలుపవలదే భక్తుడైనపుడు భ్రాంతి రహితా సక్తుడై
నపుడూ కుదరదు ఇవి రెండు గురు శిష్యులకు లేక కదలిక
లేనట్టి ఈ ఘనబోదోక్త స్థితి భాక్తుడైనపుడూ భ్రాంతి
రహితా సక్తుడైనపుడూ|| 1

భావార్థము: కదలిక లేని ఘనబోధ; ఆ స్థితి విరికి కలగాలంటే– ఇదిగో, ఈ పైన చెప్పినటువంటి ధర్మాలును ఆచరించాలి.

"హృదయ గ్రంథి విడుటకై – సదయుత ఈ బోధదెల్ప జనదా గురుడై"– మంచి దయగలవాడై; శిష్యుని హృదయగ్రంథిని తీర్చేదానికి గురువుగారు రావాలి. హృదయగ్రంథి **"వదలక చిత్తములో – గురుపదయుగళము దలుపవలదే – భక్తుడైనపుడు"**– ఈ గురుపద భ్రాంతి రహితాసక్తుడైనపుడు –ఇక, ఏ దాన్ని దలిస్తే– హృదయ గ్రంథి విడచి పోతాది? ఈ శిష్యునిలో అనేక రూపమైనటువంటి భావాలు; మతతత్వాలు; సాధనలు; భక్తి మార్గాలు–ఎన్నో హృదయములో పేరుకోని వుంటావి.

అవన్నీ సత్యమనేటివంటి ఈ భ్రమకు లోనయ్యె శిష్యుడు వుంటాడు– ఆ గ్రంధిని మాన్పేదానికి ఈ నిజగురుడు రావాలి; మరి

వీడు ఏమి చేయాలి? నిరంతరమూ గురుపాద పద్మములను చింతిస్తూ; గురుపదముల్లైనటువంటి ద్వాదశి; షోడశిని బాగ విచారిస్తూ; నిరంతరమూ స్మరిస్తూ; వీడు ఈ భ్రాంతిని దాటేదానికి ప్రయత్నము చేయాలి. అందుకు, **"వదలక చిత్తములో గురు పదయుగళము దలువవలదే"**– భక్తుడైనప్పుడు– ఈ గురుపదములు అంటే– ఊరకే గురువుగారు బాహ్య పాదాలే సేవించుకుంటూ వుంటే కాదు; ఈ హృదయ గ్రంధి పూర్తి తొలగి– నిర్మల స్థితి కలగాలంటే– ద్వాదశి– షోడశి రూపమైనటువంటి మంత్రాలు– గురువుగారు మంత్రరూపములో బోధించి; హృదయ కమలములో– ఆ పదాలును ఎప్పుడు పెట్టినాడో– ఆ పదాలనే వీడు నిరంతరము చింతిస్తే–వానికి భ్రాంతి రహితమైతున్నది.

కాబట్టి, భ్రాంతి రహితము కావాలానే ఆసక్తివుండే శిష్యుడు– ఈ విధముగానిరంతరమూ గురు పదాలను స్మరించాలి. ఆ గురు పదములలో వుండేటివంటి సారాంశాన్ని ప్రబోధించి; అందులో వున్నటివంటి–సందేహాలనే గ్రంధిని విడిపించాలంటే గురుడు మహా బోధకుడుగా వుండి; చేస్తూ రావాలి–అప్పుడే ఇవి పోతావి.

"కుదరరదు ఇవి రెండు గురు శిష్యులకు లేక"–గురుడు అట్ల బోధించక పోయిన; శిష్యుడు అటువంటి నడక – నడవక పోయిన; ఈ ఘన బోధక్త స్థితి వారుకు కలగదురా! కాబట్టి, నీవు ఈ రకముగా వుండాలి; భ్రాంతి రహితాసక్తుడుగా వుండాలి– అని చెప్పి శిష్యునియొక్కలక్షణాన్ని; గురువుయొక్క లక్షణాన్ని–విడి విడిగా తెలియ జేస్తున్నారు.

అట్లనే, బాహ్య నడకలో కూడ– గురుశిష్యుల భావాలుచెడేదానికి; బాహ్యములో నడచే నడకలు వున్నవి కొన్ని–అవి కూడ అడ్డము వస్తావి– దాన్ని కూడా చెప్పుతున్నాడు ఈయన:

249.కం॥ గురుడాసపదల కుండిన మరి శిష్యుడు ద్రవ్య లోభ మగ్నుండైనన్ మరియాద దక్క దిరువుర కెరిగుండుము వీరలతి హీనులోయన్నా గట్టిగా ధురభిమానులోయాన్నా గురుడు శిష్యుని కన్న కొడుకూగ గనకున్న గురునీపై శిష్యుడా గురి నిల్పకుండీన హీనులోయన్నా గట్టిగ ధురభిమాను లోయాన్నా॥ 2

భావార్థము: చెప్పుతున్నాడు- **"గురుడాసపదల కుండిన"**-అంటే, శిష్యుని ధనము మీద- గురుడు ఆశించరాదు; అంత సంపాదిస్తా వున్నాడు, ఇంత సంపాదిస్తా వున్నాడు, అన్ని కోట్ల ఆస్తివున్నది; నాకు కొంచము ఇస్తే- ఏమీ వాని గంటు పోతుంది. అని చెప్పి ఎప్పుడూ శిష్యునియొక్క ధనాన్ని వర్ణించుకుంటూ; శిష్యునియొక్క ధనమును-కావాలనే, కోరుకుంటూ వుండే గురుడు పనికి రాడు.

ఎందుకంటే, ఆయన- అఖండమండలాకారుడై; సర్వసాక్షిగా వుండే వానికి- ఈ తుచ్ఛమైన ధనాన్ని కోరే గుణమేమిటికి?- మా గురువుగారు మాట దీంట్లో నూటికి నూరు పాలు గొప్పది. వరే నాకు ప్రాప్తము లేదు- వాడెట్లు ఇస్తాడురా? నాకుప్రాప్తముంది-వాడు కాంగ-వాడెట్టు పెట్టుకుంటాడు?- నా సొమ్ము నాకి వస్తాది వచ్చిందే చాలు అనేవాడు.అలా, ఆరూఢ స్థితి కలిగినటువంటివాడు- ఇది బాహ్యాముగా;

అంటే ఆశ అనేటివంటిది; ఆర అనేటివంటిది ఏమి అంటే- **"ఇక్కడ ద్రవ్య లోభమగ్నుండైన"**- అనే పదాన్ని వాడి నాడు కాబట్టి- బాహ్య పదానికి దీన్ని తీసుకోవాలి. **"శిష్యుడు ద్రవ్య లోభమగ్నుండైనన్"**-గురువుగారికి ఇస్తే- పోతున్నది అంటే; మ ఆడెపు రాజు తాతగారు ఒక్క ఉపమానము చెప్తావుండే

"గురువుగారు అలా వస్తావుండరంట- ఇంటి ముందర చూచినాడు! వరే, గురువు ఇంటికి వస్తే-పూజ చేయాల; 5 రూపాయిలో-10 రూపాయిలో డబ్బు ఇవ్వాలని కదాని చెప్పి విడు-వెంటనే, ముందుర ఫోలీసోడు పోతావున్నంట-సార్ సార్ నాకు బేడిలు వేయి అన్నాడు.

ఏమిరా! ఎందుకని చెప్పి అడిగితే- లేదు సార్ వేయండి అన్నాడు. బేడిలు వేసినాక- పొయ్యేటపుడు కొడుకుకు చెప్పినాడు; వరే, గురుతాతగారు ఇంటికి రాకుండ- అట్లేపోతే- నీవు స్టేషనికి రా- నేను విడిపించుకొని-వస్తానని చెప్పి; సరేలే నాయన! అన్నాడు కొడకు. స్టేషనికి పట్టుకొని పోయిరి;

స్టేషనికి పట్టుకొని పోయిన ఐదునిమిషాలికి-కొడుకు వచ్చినాడు-నాయన! గురుతాతగారు ఇంటికి రాలేదు అట్లే పోయినారుఅని చెప్పినాడు. గురువు చూచినాడు వీడేమో మాయ తంతుచేస్తున్నాడు- నా కొడుకు; వాని బాధ వాడే- అనుభావించని; గురుదేవాని! వెళ్ళి పోయినారు.

ఇక, వీడు పోలిసోన్ని అడగినాడు సార్- సార్-నాకు బేడీలు తీసివేయండి అన్నాడు; ఏ ఎందుకురా! నీవు బేడిలు వేయి అంటే వేచేకి తీయంటే తీసేదానికి- నేనేమి గులామేమిరా! అన్నాడు. ఆ లేదు సార్- మా గురువుగారు ఇంటికి వస్తావుండిరి. ఏదో దక్షిణ ఇవ్వాలని- నేను ఈ పని చేసినాను అన్నాడు. వరే మూర్ఖుడా ! గురువుకు ఇంత ద్రోహము చేస్తావా! అయ్యితే- రెండు వందల యాభై రూపాయిలు కట్టితే విదుస్తాను- లేక పోతే లేదన్నాడు అప్పుడు అనుకున్నాడు-రెండు రూపాయిలు ఇచ్చింటే పోయేదానికి- నెత్తి మీద వేసుకొంటిని కదరాని!"

అంటే, **"మరి శిష్యుడు ద్రవ్య లోభమగ్నుండైనన్ - మరియాద దక్క దిరుపురు కెరిగుండుము వీరలతి హీనులోయున్నా - గట్టిగా ధురాభిమానులోయూన్నా"**- దీన బుద్ధి అంటే వాళ్ళదే; ధురభిమానమనులంటే వాళ్ళేరా! నిజముగా గురువుకు-శిష్యునకు ఏ లక్షణాలు వుండాలో చెప్పుతున్నాడు.

"గురుడు శిష్యుని కన్న కొడుకూగ గనకున్న"గురుడు నిజముగా శిష్యున్ని తన కొడుకుగా చూడాలి; తన కొడుకు నుండి ధనమును ఆశించుతాడా- ఏ తండ్రియైనా! వానికే ఇక తీసుకొని వచ్చి ఇస్తాడు కదా! ఆ రకముగానే, కన్న తండ్రి ప్రేమను చూపాలి-శిష్యుని మిద; మరి, శిష్యుడుకూడ గురువు మీద అదే ప్రేమను చూపాలి.

మందిపల హనుమంత దాసుగారు- వెంకటేశ్వర అవధూతగారు- ఇంటికి వస్తానే పాదాలుకు నమస్కారము జేసి; బీరు బీగము చైయ్యిలు(తాళంచెవి) ఆయన చేతులో బెట్టి ఈయన బైటవచ్చి నిలబడకండేవాడాంట.

అయ్యా! ఏనాడు తను మన ధనాన్ని మీకు ధారపోసినోమో- మీ ధనానికి నేను కాపులకాసే-సేవకుడేగాని; ఇది నాకు కాదు; మీకు ఎంత కావాలనో అంత తీసుకొండి అని తాళాలు ఇచ్చి పొయ్యేవాడంట. ఆయన, ఆ బీరువు తీశి-ఏడు అణాలు తీసుకొండాంట; రోజుకు ఆయునకు ఒక అణా ఖర్చు- - ఇక అంతే- అయన ఏడాణాలుకుపైన- ఒక్క నయా పైసా తీసుకోడంట. ఆ ఏడాణాలు తిసుకోని వస్తే- బైటా

ఇలా-చెయ్యిలు దోశులు పెట్టుకోవాడంట శిష్యుడు. **"భృత్యోలె భృత్యుహః"**-సేవకునికి సేవకునిలాగా-అలా పెట్టి; అంటే, ఆయన ఇట్లా వేసేవాడంటూ తాళాలు-చేతులో; అప్పుడు ఈయన కన్నులుకు ఒత్తుకొని తాళాలను లోపలికి తీశుకెళ్ళేవాడంట. అంటే, ఎలా చూడాలి; గురువుకు ఈ విధముగామోసము చేసి-అలా బాధలు పడేదా!

ఈ విధముగా ఏ గురుడు ఏమ్గాన-ఎక్కువ తీసుకుపోతాడ! వాడు బీరువా తాళము చెయ్యిలాన్ని ఇచ్చినడు-వేలువేలు వుండేని కొండా పోతాడా! వాడు కన్న కోడుకుగా చూచేటివంటి స్వభావము రావాలి ఏడాణాలుకు పైన ఒక పైసా- తీసుకు పోడంట ఆ గురుడు ఎంతైన తీసుకొని పోనినని తాళము చెయ్యిలు రెడిగా ఇచ్చినాడు ఈయన,

అలా గురుశిష్యులు ఇద్దరూ భావము తెలిసి-ఎవరికీ బాధలేకుండ నడుక నడవాలగాని; ఒక్కరికొక్కరు బాధ పట్టుకొనేటివంటి నడక నడవరాదు.

250.కం॥ గురు గురు బోధల చేతను పరిపూర్ణము నెరిగి యెరుక బాసిన యతనిన్ గురు తెరుగ నొరుల శక్య మే యెరిగిన నరులిట్టి బోధ నెరిగే రోయన్నా వారెరుగాని మరుగుండదన్నా చిరత పాపని రీతి మరి పైశాచము భాతి తిరుగూచునుండె పెక్కురు మాడ్కి గురుడెట్లు యెరిగే రోయన్నా వారెరుగాని మరుగుండదన్నా॥ 3

భావార్థము: అయ్యా! **"గురు గురు బోధల చేతను"**- అంటే, సాంప్రాదాయ ప్రబోధ ; ఈ గురువు- ఒక గురువు- ఒక గురువు ఎలా మొదటినుండి- మా గురువు వరకూ- వచ్చినటువంటి ఈ బోధల చేత, పరిపూర్ణ బోధను యిరిగినటువంటివాడు. **"పరిపూర్ణము నెరిగి -యెరుక బాసిన యతనిన్ - గురు తెరుగ నొరల శక్యమే"**-ఈ విధముగాగురు గురు బోధలు;

అట్లనే, **"జీవునికి-ఈశ్వర స్థానము-గురువు"**- **"ఈశ్వరునికి-బ్రహ్మ స్థానము"**-గురువు;అట్లనే, **"అహం పదార్థము-సృష్టికిగురుపైతేనాకు గురుపైనటువంటియొక్క-**

పరమార్థమును బోధించి"- పరిపూర్ణమును వున్నది వున్నట్లు జూచి- యెరుకను విడిచినటువంటి వాన్ని;

"గురు తెరుగ నొరల శక్యమే"- అంటే, సామాన్యునికి; అటువంటివానికి- గుర్తెరిగేకి అయ్యేతుందా! అలా వానిని; యెరిగిరి అనుకో- ఇక వారెరుగాని మరుగు ఏదన్నా వారెరుగని మరుగు వుండాదు కదా! అందు వారెరుగని మరుగుండదన్నా! వారు ఎలా **వుంటారంటే;**

"చిరత పాపని"- భావము బైటవారుకు ఎవరికీ- ఎలా తెలియదో; పిశాచమని అనడమే గాని; దాని భావము ఎవరికీ కనపడకుండ; తెలియకుండ వుంటాదో-అలా వుంటారయ్యా! చిరత పిల్లనివానిగా; పిశాచమువలే; తన భావము ఇతరులకు తెలియకుండ వుండేటివంటి- గురువును ఎలా యెరుగుతారు? ఒక వేళ వాళ్లెరిగితే- **"వారెరుగని మరుగుండదు"**-

అంటే, ఈ విధముగా **"చిరత పాపని రీతి -మరి పిశాచము భాతి - తిరుగూచు"**-ఈ విధముగా స్వభావము వుండేవారు కొందరు వున్నారు.. ఆ గురువులుతో-విడు సాధించేది; పొందేది ఏమి వుండదు రాజయోగ ధర్మముగా-అందరితో పాటివుండి; గురురహస్యన్ని తెలిసి; పరిపూర్ణమును యెరిగి- యెరుక బాసినటువంటి వాన్ని; భావముతోనే-ధర్శించాల కాని; బైటికి దర్శించేకి విలువుండదు.

కాబట్టి, అటువంటియొక్క పొలి యెరిగే పద్ధతిలు తెలియదు; తెలిస్తే- వారు ఇక- తెలుసుకోదగిన మరుగు ఇక ఏమి వుండదు. అంత వారు తెలియ జేస్తూన్నారని చెప్పుతూ వున్నారు. మరి, అలా గురువులు దగ్గర వున్నాకూడ- గుర్తెరుగరసేదానికి- ఒక కందార్థము చెప్పుతున్నాడు:

251.కం॥ మలయాద్రి చెంత చెంచులకిల చందన భూరు హముులే ఇంధనమట మిక్కిలి గలుగ బట్టి యట్లనె చులుకన సుమ్మి ఇంట గలుగు సూరి భూషణుడూ బహుమాన్యాడు దూరస్తుడెపుడూతెలియాని వారికి తెలిసేది కఠినాము తెలివిచే దెలిసితె తెలియ జేసును బోధ సూరి భూషణుడూ బహుమాన్యాడూ దూరస్తుడెపుడూ॥ 4

భావార్థము: "మలయాద్రి చెంత చెంచులకిల - చందన భూరుహములే ఇంధనమట"-మలయ మారుత పర్వతము లోపల వుండేటివంటి చోచోళ్లు- గంధపుకట్టెలను పొయ్యిలో పెట్టుకొని వంట చేసుకుంటూరంట అంటే, గంధపు కట్టెల విలువ వాళ్లకి తెలియక అవి ఎక్కువ వుండావి.

కాబట్టి మనము చిన్న గంధపు కట్టె పౌర్ణమి నాడు పూజకు సాధుకొనేకి తీశుకొంటూము.అట్ల మిక్కిలి గలుగ బట్టి-అదే పద్ధతిగా; ఇంటా గలిగినటువంటి- ఈ మహాత్ములైన గురువులు; **"ఈ సూరి భూషణుడూ - బహుమాన్యాడు దూరస్తుడు ఎప్పుడూ"**- ఇంటిలో కలిగిన వారును ఒప్పుకోరు-దూరముగా వుండేవానిని ఒప్పుకుంటూరు.

"తెలియాని వారికి తెలిసేది కఠినాము"-మనము ఇంటిలోనే వుంటూము కాని, వారియొక్క ఆంతర్యము తెలిసి; ఆ భావాన్ని పొందాలనే-

కోరిక మనకు లేకపోతే- వారియొక్క విషయము మనకి తెలిసేది కష్టము.

"తెలివిచే దెలిసీతె తెలియు జేసును బోధ - సూరి భూషణుడూ"-ఇంటిలో వుండేవానిని చులకనగా చూడవద్దురా! వారు మలయాద్రి చెంతచెంచోల్లు అందరూ కూడ; గంధపు కట్టెలనే ఇంధనముగా పెట్టుకొంటారు- పొయ్యిలో; ఆ రకముగానే ఇంటిలో వుండే గురువును- చులకనగా చూచే పద్ధతి పెట్టుకోవద్దండి;

"బహుమాన్యాడు దూరస్తుడు"-అని; దూరముగా వుండేవానిని పెద్దగా పెట్టుకోవాకండి-తెలుసుకుంటే, మికు దగ్గర వుండే- ఈ గురువు కూడ- నీకు ఈ పరమార్థాన్ని తెలియ జేస్తాడని చెప్పి అంటూ:

252.కం|| దూరమున నుండి విన్నను జేరును సజ్జనుడు గురునిచెంతకు బోధను గోరి దుర్జనుడు గోరడు దూరస్థుడు గాక గురునితో గూడియుండి యెట్లనియన్న దూరానసుండీ కోరి తుమ్మెద తమ్మి జేరి తేనీయ గ్రోలు నా రీతి నెరుగావు చేరి కప్పలు తమ్మితో గూడియుండీ యెట్ల నియన్న దూరానసుండీ|| 5

భావార్థము: నాయన! దూరమున నుండినప్పటికీ కూడ- సజ్జనుడు వచ్చి బోధ వింటాడు. దీనికి ఒక్క ఉపమానము చెప్పుతున్నాడు. తుమ్మెద ఎక్కడో వుండి- ఆ పుష్పము దగ్గరికివచ్చి- అపుష్పములో\కమలములో వుండేటివంటి తేనెను ఎలా త్రాగుతాయో; ఆ రకముగా దూరమునుండి-సజ్జనులు అయ్యిన వారు వచ్చి; గురువు దగ్గర-ఈ బోధామృతమును గ్రోలుతారు; మరి, కప్ప- ఆ పుష్పము క్రిందనే- ఆ తామరాకు పుష్పము క్రిందనే వుండిన గూడ- ఆ కప్పకు ఆ గంధము ఆ వాసన తెలియనట్లు; దగ్గిర వున్నటివంటి వారుకూ కూడ ఈ **"గురువుయొక్కరహస్యము"** తెలియదు. వీల్లు కప్ప జాతికి చెందినవారు. గురువు దగ్గర వున్నా తెలుసుకో లేరు.

255.కం|| తన గురుబోధను తా జదివిన విను జనవితతి మదికి వింతై ఈ బోధను నేర్వ కున్న వ్యర్థముజననంబని తోచి శరణు శరణాసెటట్లూ వెంటనే వాండ్లు దరిజేరెటట్లూ ఘనమైన యుక్తి జేసినవాడే శిష్యుడు అనుమానమే మిందు గనరాదు వినవోయి శారణాసెటట్లూ వెంటనే వాండ్లు దరి జేరెటట్లూ|| 8

భావర్థము: తన గురుబోధను తాను చదువుతా వుంటే దేహము మీద వైరాగ్యము కాని; జన్మము మీద వైరాగ్యము కాని; బ్రతుకు మీద వైరగ్యము కాని; ఇంపుగా వాడు- చదువేటివంటి మాటాలు చూస్తే- ఈ జనాలయొక్క మదికి వింతై-అబ్బా! ఈ బోధను నేర్వకున్న –"**ఈ జన్మము వ్యర్థమే**"-అనేటట్లు చేయాలంటే శిష్యుడు చూడు.

శిష్యుని మీడ ఎంత చక్కని నమ్మకము పెట్టుకొని వున్నారు.- గురువుగారు. **"శరణు శరణాసెట్టటట్లూ - వెంటనేవాండ్లు దరిజేరెటట్లూ"** ఇది మల్లా మోసమనుకోవద్దు; **"ఘనమైన యుక్తి జేసినవాడే శిష్యుడు"**- ఈ ఘనమైనటువంటి యుక్తి చేయాలి. వరే

ఎందుకురా! నీవు ఈ విధముగాపరితాపము పొందుతా వుండావు? ఎట్లా- ఎందుకు నీవు అనవసరముగా కాలము గడుపుతా వున్నావు? అజ్ఞాన జీవితము ఎందుకు నీకని చెప్పి- హితము పలుకుతా- వానియొక్క మాటలు వింటేనే-వీళ్ళు దరికి వచ్చేటట్లుగా జనాలకు చేయాలంటాడు.

ఇది శిష్యునికి మంచి పద్ధతి ప్రబోధించారు- అలా చేసినవాడే- నిజమైన శిష్యుడు పైన శిష్యుడు- ఏ వింతలుకనరావని- వాడు ధావంతము నొందుతాడు; ఈశిష్యుడు- ఇదిగో, ఈ రకముగా- ఈ గురుబోధలో వుండే ఆనందాన్ని- నేనే గాదు; నాచుట్టు వుండేటివంటి- ఈ జన సమూహమంతా కూడ ఇదే పొందాలానేటివంటి- ఆశచేత వారుకు రుచి పుట్టిచ్చి, సవి పుట్టించి, చెప్పే లక్షణాము- ఈ శిష్యునిలో వున్నది. ఇక తన దగ్గిరవుండే- గురువుల మిద బుద్ధి నిలవదని అనేదానికి- ఈ క్రింద కందార్థములో చెప్పుతున్నాడు.

256.కం॥ తన భార్య రూపు రేఖులు తన పుత్రుల సద్గుణ ములు తన సంపదయున్ తన పెరటిమందు చెట్టులు తన గ్రామపు సాధుజనులు తన కూ మెప్పోనా యీ ఇలలో యెంతటి వానికైనా వినలేదా నీవాహల్యను జూచి మోహించె ఘన వాహనుండు చక్కని భార్య గలిగుండి తనకూ మెప్పోనా యీ ఇలలో యెంతటి వానికైనా॥ 9

భావార్థము: అయ్యా! ఎవరికైనా కూడ- తన భార్య ఎంత గొప్పదైనా! దాని రూపురాఖాలును ఒప్పుకోడు. ఇక, వేప దానినే చుస్తా వుంటాడు. **"తన పుత్రులసద్గుణములు"**- తన పుత్రుడు- ఊరంతా బాగ నిపించుకొంటాడు- కాని, నీవు అది చేయలే; ఇది చేయలే- నేను చెప్పినట్లు వినలేదని- కొడకు మీద- ఒప్పుకోడు వాడు.

"తన సంపద"- తన దగ్గిర ఎన్ని కోట్లు వున్నా కూడ ప్రక్కని వాని సంపదనే చూస్తాడు. **"తనపెరటిమందు చెట్టు"**- తన దొడ్డిలో ఇంటి వనకాల వున్నటివంటి మందు చెట్టును- జ్ఞాపకము తెచ్చుకోడు- ఎక్కడో డాక్టర్లు దగ్గరికి- మందుకు వదుకులాడుతా పోతాడు.

ఇట్లనే **"తన గ్రామపు సాధుజనులు - తమ కూ మెప్పొనా"-** తన ఊరిలో వుండే- సాధు జనులు తమకు మెప్పుగాదు; ఆ రకముగా; ఎందుకంటే, ఇక్కడ వుండే సాధువుల తప్పులు కనబడతావి; దూరముగా వుండే- సాధువులలో- పూజెలు కనపడతావి. వాడు తప్పులనెవి- ఎవరికైనా వుంటాయిగాని; దగ్గర వుండేవాని మీద- తప్పులు ఎంచుతాడు.**"ఈ యిలలో యెంతటి వానికైనా"-** అందుకు ఒక్క ఉపమానము చెప్పుతున్నాడు;

"వినలేదే నీవాహల్యను జూచి మోహించె - ఘనవాహనుండు"- ఏనుగు మీద ఎక్కి- పెద్ద వాహనము మీద పోయెటివంటి దేవేంద్రుడు; శచిదేవి అందరికంటే- సౌందర్యవతి అయ్యినా కూడ- వాడు మునికాంతైనటువంటి- అహల్య కోసము పోయినట్లుగా; వేరే గురువుల దగ్గరికి- ఈ విధముగాపోతాను అని చెప్పి, ఎన్ని ధర్మాల్లోఆ శిష్యునికి కడతేర్చాల; ఆ శిష్యునికి నిర్మలత్వము ఇవ్వాలంటే- గురుశిష్య ఉభయ లక్షణములో-గురువుకు అలా శిష్యునికిఇలా; ఎన్నో ధర్మాలను తెలియ జేస్తా వస్తావుండాడు.అందుకు, ఈ గ్రంథాని- ఒక పద్ధతిగా చెప్పుతున్నాడు;

257.కం|| జతనముగా దాచి చదువుము రతనముల హార మిదియు రసికుల గళమాయు తనము దీనికి నే బహు యత నము గావించి తెచ్చి యిస్తిర నేడూ బోధకు బందో బస్తార చూడూ రతనా లేట్లారాళ్ళ రతనాలంచనియంటె రతనాలీ పద్యాలే రసికులెరిగెదరివి నీకిస్తిర నేడూ బోధకు బందో బస్తార చూడూ|| 10

భావార్థము: "జతనముగా దాచి చదువుము"- నీవు ఎప్పుడూ కూడ నీయొక్క భావములో-దాచుకోని చదువు; ఎప్పుడూ కూడ దీన్ని వదలి పెట్టవద్దు; ఎందుకంటే, ఇది **"రతనముల హారమిది"**- ఈ రత్నములు అనేటివంటి- పద్యాలు చేత హారము జేసి మీకంఠములో వేసినాను.

కాబట్టి;దీన్ని ఎప్పుడూ కూడ విడవకుండ చదువు. **"రతనముల హారమిది - రసికుల గళమాయు తనము దీనికి"**- దీని భావము; ఈ బోధను; దీనియొక్క అంతర్యాన్ని గ్రహించే రసికులకు- ఇది నిజముగా- హారమే . అటువంటియొక్క వారి గళమే-దీనికి హారము.

కాబట్టి, **"దీనికి - సే బహుయతనము గావించి - తెచ్చి యిస్తిర నేడూ"**- ఎన్నో యత్నాలు జేసి; ఎంతో బోధను- సమకూర్చి; దాన్నికందార్థములుగా తీర్చి తిద్ధి; ఇచ్చినానురా నేడు; ఇది చదివినావంటె- నీ బోధకు బందో బస్తైతున్నది- ఇక నీవు ఎప్పుడు కూడ ఈ బోధను విడువుకుండా- నిర్మలముగా వుంటావు.

అటువంటి బోధ వినాలిగాని; **"రతనా లేట్లౌరాళ్ళ రతనాలంచనియంటె"**-ఇటువంటి భావాలు లేని- పద్యాలాన్ని - అవి రత్నాలంటే- అవి రత్నాలైతావా! అంటే, రాళ్లను రత్నాలంటే అవి రత్నాలు అయ్యితాయా! రత్నాలే రత్నాలుగాని; రాళ్ళు రత్నాలు కానట్లే;

"రతనాలీ పద్యాలే రసికులెరిగెదరు"- దీనియొక్క మాదుర్యము తెలిసినటువంటి పుణ్యాత్ములు దీనియొక్క అంతర్యము తెలుసుకొంటారప్ప ! కాబట్టి, **"నీకిస్తిరా నేడూ"** ఇది నీవు ఈ రకముగా చదివితే- నీబోధకు బందోబస్తైదాని చెప్పి చెప్పుతూ

258.కం॥ వినసేర్చి చెప్పసేర్చిన మనుజలకే దీని లోని మర్మము దెలుసున్ విన జెప్ప సేరకుండిన మనుజులు ఈ బోధలోని మర్మా మెరిగేరా దీనందుండే ధర్మమెరిగేరా జనులే కొబ్బరి కాయ తిన సేర్పుగలవారు తినసేర్చునా కోతి తనకాకాయబ్బిన మర్మమెరిగేరా దీనందుండే ధర్మమెరిగేరా॥ 11

భావార్థము: ఇక దీంట్లో ఒక్క పరమ రహస్యమువుంది. ఈ పద్యము ముందు విన సేర్చుకోవాలి; గురువు దగ్గర బోధ ఎలా వినాలి; విపరీత భావన–అసంభావ భావన; కుతర్కాలు లేకోకుండా; బోధను ఎలా భద్రపరుచు కోవాలి అని– ముందు బాగ వినసేర్చుకొవాలి; ఆ తర్వాత బొధ క్రమాన్ని– వరస క్రమముగా చెప్పేది– సేర్చుకోవాలి; ఈ వినేది–చెప్పేది రానివాని మాటలు–అవివేకము మాటలే– దంటుకు సాలు మూలముండదు.

ఇలా– విన చెప్ప సేరకుండిన– **"మనుజులు ఈ బోధలోని మర్మమెరిగేరా"–** అలా, ఆ రెండూ లేని వాడు – ఈ బోధలో మర్మము ఎరుగుతార! **"దీనందుండే ధర్మమెరిగేరా"**– ఈ స్థితిని పొందుతారా! అందుకు, దీనికి యొక్క ఉపమానము చెప్పుతున్నాడు.

"జనులే కొబ్బరి కాయ – తిన సేర్పుగలవారు"– కొబ్బరికాయి తినాలంటే సేర్పరితనము వుండాలి; దాన్ని చెట్టునింకా ఎలా తీయాలి? ఆ పైన వుండేటివంటి బొబ్బరను ఎలా తీయాలి? తర్వాత– పీచును ఎట్లాతీయాలి? ఆ తర్వాత, దాన్ని ఎట్ల టెంకాయి పగిలుగొట్టి– ఆ మదురమును త్రాగడాము; తినడము– ఎలా చేయాలానేది; ఈ పద్ధతి చేయాలంటే– ఈ సేర్పు గలిగినవాడైన మానవునికే–చెల్లుగాని; కోతికి చెల్లుతుందా!

కాబట్టి, ఈ నేర్పు లేనివారంతా కోతిలాంటివారు. ఈపరిపూర్ణ బోధానే- కొబ్బరికాయ తినే హక్కు వారుకు లేదు. నిజముగా , ఈ కొబ్బరికాయి- తినాలంటే- ఈ విన నేర్చి-చెప్పనేర్చినటువంటి సజ్జనలుకే సాధ్యముకాని; అందరికీ సాధ్యము కాదని చెప్పుతున్నాడు.

కాబట్టి, నాయన! మీరు మల్లా అంతా గ్రంథము చదివితే- ఇట్లే తెలుస్కోని; ఇట్లే ముక్తులైదాము అని తెలుసుకుంటారేమో; ఇంకొక్కమాట చెప్పుతున్నాడు ఈయన.

259.కం|| సే సెంత లెస్స చదివిన దీనిని దెలియంగ గలరే దేశికవర్యున్ పూని సేవించకుండిన మానవులది యెట్లనన్న మరి వినవోయీ నా మాటందు మనసుంచవోయీ వాన కాలంలోని వర్షాము ఒక బిందుపైన మిట్టను నిల్వదది నిశ్ప యమే కదా మరి వినవోయీ నా మాటందు మనసుంచ వోయీ|| 12

భావార్థము: "సే సెంత లెస్స చదివిన"- ఇది గురుసేవ చేసి- తెలుసుకొన్నంత- ఇది వుండదు. **"దేశికవర్యున్ -పూని సేవించకుండిన"**- ఇది పట్టదు. కనుక, మానవులు ఎట్లాంటే- ఒక్క మాట చెప్పుతాను విను; గురుసేవ చేసినవాని హృదయము- తగ్గుగా వుంటుంది; అక్కడికి వర్షపు బిందువులన్ని వచ్చి చేర్తావి; గురుసేవ చేయనటుఅంటి వాని హృదయము మిట్టగా వుంటుంది; అంటే, అక్కడా వానికి- ఆ చినకలు నిలబడావు.

కాబట్టి, వర్షముయొక్క బిందువులు మిట్టలో నిలువవు గదా! అట్లనే, గురుసేవ చేయునివాని దగ్గర- ఈ భావమునిలువదు; గురుసేవ

చేసినవానికి ఈ భావము అంటుంతుందని-చక్కగా చిట్టచివరిలో - గురుశిష్య ఉభయ లక్షణములో - చిట్టచివరి గురుసేవ- చేసినటువంటి వాడే-దీనికి అర్హుడు అని-నిరూపిస్తూ ఈ అధ్యాయాన్ని ముగింప చేస్తున్నాడు

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత

పరమ తత్వే గురుశిష్యోభయ లక్షణం నామ షోడశోధ్యాయః"

సమాప్తి

"గురుని లక్షణము; శిష్యుని లక్షణము; గురుశిష్యోభయంలక్షణము అయ్యిన తర్వాత-గురుదత్తాభయ దానం-అనేటివంటియొక్క అధ్యాయాన్ని వ్రాసారు. ఇక్కడ శిష్యునికి సంపూర్ణ గురువు అధికారమిచ్చి-గురువుగారు శిష్యుని-ఇంటికి పంపిస్తారు. ఇప్పుడు ఇచ్చే తపుడు- అయన ప్రేమ; ఈయన ప్రేమ ఎలా వున్నదో పరస్పరముగా మాట్లాడుకోని; ఆ తర్వాత శిష్యునికి- హితవాక్యాలు చెప్పి; పంపించే విధానము వుంటున్నదిదీంట్లో. ఇక: "

17. గురుదత్తాభయ దానం–11

260.కం|| నన్నాశ్రయించి నావని యన్నా ఈ బోధ నీకు అతుకుట కొరకై యెన్నో యుక్తుల చెప్పితి విన్నావా దీన్ని నీవు విడువకెప్పటికీ నా యాజ్ఞను గడువాకెప్పటికీ నన్ను నీవు నిన్ను నే గన్నా పెళ్ళైట్టిదో నన్ను నీవు విడలేవు నిన్ను నే విడలేను విడవాకెప్పటికీ నా యాజ్ఞను గడువాకెప్పటికీ|| 1

భావార్థము: నాయన! **"నన్నాశ్రయించి నావని"**– ఎన్నో నీకు కావల్సినవంటివన్ని– ఈ బోధ నీకు తెలిపాను; దీనియందు అనేకమైన యుక్తులు; ఉపమానాలు; ఉపమేయాలు; అనేక లక్షణాలును; మనకు–20–22 లక్షణాలు– ఈ గ్రంథములో వుంటుంది–అధ్యాయాల మాదరి– ఇన్నీ రకాలుగ నీకు ప్రబోధ జేసినాను– ఈ బోధ ఎందుకంటే– ఈ బోధనీకు అతుకుటకొరకై– ఎన్నో యుక్తులు చెప్పితి; ఎన్నో నీకు సహజమైనటువంటి భావలతో; ఉపమానాలు; యుక్తులు చెప్పినాను;

కాబట్టి, **"విన్నావా దీన్ని నీవు – విడవాకెప్పటికీ"**–ఇది నీవు విన్నావు కాబట్టి–దీన్ని నీవు ఎప్పుడూ విడవద్దు. **"నా యాజ్ఞను గడువాకెప్పటికీ"** _ నేను చెప్పినట్లుగా; నీ జీవితము వున్నంతవరకూ గురువాజ్ఞ మీరకూడదు.

"నన్ను నీవు నిన్ను నే – గన్నా పెళ్ళైట్టిదో"– **"నన్న నీవు విడలేవు – నిన్ను నే విడలేను"** అంటే, ఎటువంటి శుభ సమయములో కలిసినామో గాని; బోధ క్రమమూ అట్లే సాగించి;

మన ఇద్దర ప్రేమలు అట్లే వుండాయి. కనుక, ఇదే భావము; ఇదే బుద్ధీ ఈ రకముగానే వుండిని; ఎప్పుడూ కూడ- ఇది మధ్యలో తొలగి పోకుండా- చూచుకోమని చెప్పి- శిష్యునికి చెప్పుతూ; నీకి అలా ఏమైన సందేహాలు వుంటే- నన్ను అడగు; నేను నీయొక్క భావాన్ని కని పెట్టి- బోధ చెప్పుతాను. కాని, అడిగే దానికి-సిగ్గు పడరాదు; అడిగే దానికి సందేహము పడరాదని; చెప్పి- బోధ చెప్పుతున్నాడు ఆయన:

261.కం|| పతియైనను- సతియైనను సతి సాహాస పరలు గాక యాంతర్యమునన్ రతి పేళ్ళలజ్జపడ సంతతి గలుగదు చూడుమట్ల తగదు లజ్జించా గురుశిష్యాలు తగు లజ్జ నొంచామతిని నీవిట్లు సమ్మతి జేసి యేయె సంగతి నన్నడు గుము బోధ స్థితి నీకు దృఢ పరతు తగదు లజ్జించా గురు శిష్యాలు తగులజ్జనొంచా|| 2

భావార్థము:పతియైనను సతియైనను - సతి సహాస పరులు గాక కలవక పోతే సంతానము అనేటివంటిది కలగదు కదా! కాబట్టి, అప్పుడు లజ్జ పడితే-సంతతి కలగదు; ఆ పద్ధతిగానే- నీవు చూడుమట్ల తగదు లజ్జించా లజ్జ పడేది నీకు వద్దు

గురుశిష్యాలుతగు లజ్జ నొంచా గురువు -శిష్యులు ఇద్దరూ కూడ- లజ్జను విడిచి పెట్టాలి.కాబట్టి, **"మతిని నీవిట్లు సమ్మతి జేసి"** - నేను చెప్పిన పద్ధతిగా సిగ్గు విడచి- నీ మతిలో- ఏ ఒక్క భావాన్నైతే- సమ్మతి చేస్తావో; ఏ ఏ సంతతి నీకు కావాలనో, అయాయ సంగతి అంతా నన్ను అడుగుము- బోధ స్థితి నీకు దృఢపరతు- బోధ స్థితి కలిగెతట్లు చెప్పుతాను నాయన! అని చెప్పి శిష్యానిలో

సందేహాన్ని ; సంశాయాన్ని- కడగు తోచేటట్లుగా- గురువుగారు
బోధిస్తూ ఇక ఒక్కటి చెప్పుతాడు ఈయన:

262.కం॥ రతి కొరుకుగాదే సతి పతికతి హిత మతి సేవ జేయు నటువలె బోధ స్థితి నీకు కుదురుటకు సమ్మతితో గురుసేవజేయు మా నీతివంతా అభిమానము పోని నీదంతా అతనికి దయవస్తే అర నిమిషమున బోధ స్థితి నీకు కుదిరించు సిగ్గు విడచి కొల్వు మా నీతివంతా అభిమానము పోని నీదంతా॥ 3

భావార్థము: నాయన! పతి సుఖము కోరే-సతి పతికి ఎన్నో రకాలుగా సేవలు చేస్తాది; ఆ భావాన్ని గుర్తెరిగి; నీవు కూడ సందేహము అనేటివంటి దానికి- నీవు సమ్మతితో గురుసేవ చేయి నాయన! **"అభిమానము పోని నీదంతా"**-అందుకు, అభిమానము పోని నీదంతా - నీకు ఏమేమి అభిమానముంది? అనేక అభిమానలు వుండాయి; శాస్త్రాభిమానముంది; దేహాభిమానముంది; లోకభిమానముంది; మతాభిమానముంది; అనేక రకాలైనటువంటి మోక్ష భ్రాంతి తో- వున్నటివంటివి ఏవైతే వుండాయో-అవి అన్నీ వున్నావి;

కాబట్టి, ఆ అభిమానమంతా పోయేవరకూ సేవ చేయి. ఈ గురువాక్యానికి-ఎంత సేవ జేస్తే-అంత దృఢమైతున్నది; అందుకు, స్థితి కుదరేదానికి- సమ్మతితో, ఎప్పుడూ కూడ- గురుసేవ చేయాలి; అభిమానమంతా పోగొట్టుకోవాలి. **"అతనికి దయవస్తే"**- అర నిముషమున బోధ స్థితి- **"నీకు కుదిరించు -సిగ్గు విడచి కొల్వు మా నీతివంతా"**-ఆ గురుదేవునికి దయవస్తే -అరనిముషము చాలు; నీకు పరిపూర్ణ బోధ తెలియ జేస్తాడు.

కాబట్టి, ఆయన చేసేదానికాంటే నీవు ఆ బోధను- ఆ చెప్పేటివంటి వ్యాక్యాన్ని- ఖచ్చితముగా అతికేటట్లు అనుభావాన్ని సంపాదించుకుంటే; ఆయన చెప్పేది ఎక్కువ టైమ్ పట్టదు; ఆ టైమ్ పట్టకుండవుండే దానిని గ్రహించే శక్తి నీకు వుండాలి.

అందువలన, **"అభిమానము పోని నీదంతా"**-అన్ని అభిమానాలంతా వదలి- గురువుకు యురుకయొక్క-స్వరూపాన్ని మొత్తము- గురుదక్షిణగా ధారపోసి; గురువుయొక్క వాక్యాలు వింటే- ఇది నీకు కుదురుతున్నది-అని చెప్పుతూ; ఇక- నేనేమైన దాచి పెట్టుకుంటానేమో అని- అనుకొంటావేమో; అదీ కూడ వుండకూడదని చెప్పుతూ:

263.కం॥ నీ మానసమున సంశయ మే మాత్రము నిల్పబోకు మిక నాతోడే నా మాట నిశ్చయమునే నే మాత్రము దాచ లేదు నీతోడు సుమ్మి ఇంతకు మిక్కలికలేదు లెమ్మి నా మీద తలపుంచు నను మరవకిక నేను నీ మీద దయవుంతు నిజమిందుకిదే ఒట్టు నీ తోడు సుమ్మి ఇంతకు మిక్కలిక లేదు లెమ్మి॥ 4

భావార్థము:ఒట్టు పెట్టుకొని చెప్పుతున్నాడు నాయన! **"నీ మానసమున సంశయు - మే మాత్రము నిల్పబోకు"**- మా గురువుగారు దగ్గర- ఇంకా విద్య దాచి పెట్టుకుంటాడేమోనని చెప్పి సందేహము పడవద్దు. ఇక, **"నాతోడే - నా మాట నిశ్చయము"**- అంటే, నిజముగా చెప్పుతున్నాను.

"నేను మాత్రము దాచలేదు"- ఏది కూడ రహస్యాన్ని- నేను దాచుకో లేదు. **"ఒట్టు -నీ తోడు సుమ్మీ"**- **"ఇంతకు మిక్కలికలేదు లెమ్మీ"**- ఇంతకంటే గొప్పది- ఇక ఎప్పటికీ లేదు.

ఎందుకంటే- గురువుగారు ఈ మాట- చెప్పుత్సింది, గురువు చెప్పిన శిష్యుడు సందేహ రహితముగా-సమాధానము చెప్పితే- గురువుకు బోధ అతికినట్లా-ఎట్లాంటే:

దీక్షితులు ఎనిమిది ఉపమానలుతో సూచన చేస్తారు. నాయన! పరిపూర్ణము- ఆ ఎదురుగా కోడా వున్నటు వుందిరా అంటాడు- గురువు ఆ ఉపమానము పనికి రాదు- ఆ కొండ మందు పెట్టి పేలిస్తే- పగిలి పోతున్నది; అది ఒక చోటే వుంటే ఇంకొక చోట లేదు- కాని, మీరు చెప్పినటువంటిది సకల దేశాలలో వున్నది- దాన్ని ఎప్పుడు కూడ- తేల్చ లేడు; ఎవరూ చేయలేరు- ఆ ఉపమానము పనికి రాదు స్వామి అంటాడు. ఓహో! నా శిష్యునికి చక్కగా అతకిందంటాడు.

అదిగో నాయన! ప్రత్యక్షముగా ఆ సూర్యుడు వున్నట్లు వున్నదిరా! పరిపూర్ణాము అంటాడు. ఆ ఉపమానము కూడా పనికి రాదు స్వామి! సూర్యుడు పగలు వుంటే- రాత్రి లేడు; రాత్రి లేనటువంటి వాడు; పగలు లేని వాడు; ఒక చోటు వుంటేఇంకొక్క చోటు లేడు; అలా పరిచిన్నమైన వస్తువుగాదు-మీరు చెప్పిందే- ఇది సకల కాలాలులో; సకల దేశాలులొ రాత్రి- పగలు అనే- తేడా లేకుండా వున్నది. అంటే, ఏది వున్నది; ఏది లేదు-అనేటివంటి సంగతి గురువు దగ్గర బాగవిన్న తర్వాత, వారుకు ఒక ధృఢమైతున్నది.

అందుకు, నేను ఏ మాత్రము -సందేహము పెట్టుకోవద్దురా! అన్నీ దాచుకోకుండా చెప్పినాను అని గురువు అంటాడు అనుకో- అయ్యెన గాని; వినికి దృఢము కాకపోతే- అదేమో, ఒక సందేహముగా మిగిలుతున్నది.

అందువల్ల, దృఢమైన వాక్యల్నే మల్లా శిష్యునికి చెప్తాడు:
నీవు ఎవరు? వెనకల అడుగుతాడు-ఆ రకముగానే వస్తాది అది. పరిపుర్ణమంటే ఏది? ఆ రకముగానే వస్తాది.

కాబట్టి, **"నీతోడు సుమ్మీ - ఇంతకు మిక్కలికలేదు లెమ్మీ - నా మిద తలపుంచు - నను మరవకిక - నేను నీ మిద - దయవుంతు - నిజమిందుకిదే ఒట్టు"**- ఇక, జీవితమంతా గురుశిష్యులు ఎలా వుండాలి? గురువును మరచి పోకుండా- గురుస్మరణ శిష్యుడు చేయాలి;

గురుడు అనుగ్రహ పూర్వకముగా-శిష్యుని ఎప్పుడూ ఆశీర్వదించాలి- ఇక, ఇంతే- ఎల్ల కాలము బోధ అది- ఇది; అనేటివంటివి- ఇక ఎక్కువ ధర్మమౌ ఇదే నాయన అని చెప్పి అంటాడు.

264.కం|| నీగురు బోధను నీచే బాగుగ విని నిందజేయు భ్రష్టల మాటల్ లోగోనివిడిచే విది నీకే గురుడేలాటి బోధ నెరిగించడోయీ యెరుకలోదె యెరిగించునోయీ ఆ గురు బోధలనన్ని సె దెల నుండి నా గురు బోధనే నయముగా నీకిస్తి యెరిగించడోయీ యెరుకలోదె యెరిగించునోయీ|| 5

భావార్థము: నాయన! **"నీగురు బోధను నీచే - బాగుగా విని"**- ఆ తర్వాత- నింద చేస్తారు కొందరు-భ్రష్టులు; ఆ అది అంతేనా!- ఇది ఇంతేనా! ఈ విధముగామోక్షముందాదని; కాని అటువంటి భ్రష్టుల

మాటాలు నీవు మనస్సులో పెట్టుకొని- నీవు విడిచేవు! నీకు ఏ గురుడు ఇలాంటి బోధ చెప్పడు- ఏమి చెప్పుతాడు? యెరుకలేనిదే- యెరిగించతా వుంటాడు-అది చేయి- ఇదిచేయి- అని చెప్పి; అలా, యెరిగించేటివంటిది నీకి- పనికి రాదు.

"ఆ గురుబోధలనన్ని - నె యెరిగివుండి"- తారకము, సాంఖ్యము; అమనస్కము; అష్టాంగ యోగాలు; మరి కావల్సినటువంటి- ఒక్క యొగ విద్యా; భక్తి జ్ఞాన వైరాగ్యాలు; ఇవన్నీ ఆ విద్యలన్ని- నాకు తెలుసే- నీకు ఈ విద్య చెప్పినాను;

ఆ గురుబోధలు అన్నీ, నే యెరిగియుండి- నాగురు బోధసే- నయముగా నీకిస్తి ఇంత గొప్పగా సంపాదించు కొన్నటివంటి విద్య భ్రష్టల మాటా విని- పోగోట్టు కోవద్దు నాయన! జాగ్రత్తగా పెట్టుకోమని- చెప్పి అంటాడు ఒక్క మాట.

265.కం॥ నిక్కముగ బీర పీచ్చుల చిక్కు సుమ్మి విచ్చరాదు ఛీ ఈ యెరుకన్ మక్కువసే బోధించిన చక్కని బోధాగ్ని చేత సాధించు పోరావిచ్చే చింత చాలించుకోరా చొక్కమౌ ఈ బోధకెక్కాడ ఈడౌను తక్కిన బోధాలె దిక్కు చూడక దీన్ని సాధించు పోరా విచ్చే చింత చాలించుకోరా॥ 6

భావార్థము: "నిక్కముగా బీర పీచుల చిక్కేది"-ఎన్ని రకాలుగా అల్లుకుంటూ వున్నా; మల్లా- అది సందేహాలు పెట్టుకొని వస్తానే వుంటుంది; కాబట్టి- నేను చెప్పినటువంటి- ఈ చక్కని బోధాగ్ని చేత దాన్ని కాల్చివేయి; **"సాధించు పోరా -విచ్చే చింత చాలించుకోరా"**-ఇక, ఇక్కడికి-చింతంతా తీరుపోతుంది;

కనుక, **"చొక్కమౌ ఈ బోధకెక్కాడ ఈడౌను"**- శ్రేష్టమైనది; నిజమైనటువంటి- చొక్కమైన ఈ బోధకు-సమానమైన బోధ- ఈ ప్రపంచములో ఎక్కడ లేదు.

నాయన! **"తక్కిన బోధాల - దిక్కు చూడకు"**- ఇక, మిగితా భోధలన్ని ఏమి కూడ నీవు పాటించవద్దు; చక్కగా దీన్ని

అచరించు; అందువలన- **"నిక్కముగా బీర పీచుల - చిక్కు సుమ్మి విచ్చరాదు"**- ఇది ఒక్క తీసి వేస్తావుంటే- ఇంకొక్క ప్రక్కన పుట్టుతా వుంటుంది.

"ఛీ ఈ యెరుకన్ - మక్కువనే బోధించిన - చక్కని బోధాగ్ని చేత - సాధించు పోరా"- ఆ యెరుకయొక్క లక్షణము- బీరుపీచు చిక్కులాగవుంటుంది- కాబట్టి, ఇక - నేను చెప్పినటువంటి ఈ ధర్మాలన్ని పట్టి-సాధించుకో నాయన! అంటాడు. ఇక మన ఇద్దర ప్రేమ ఎలా కలిగివున్నదో- ఒక్క ఉపమానము చేత చెప్పుతున్నాడు.

266.కం|| అడివి వుశిరికెయు జలనిధి బోడమిన లవణం బటంచు బొగడిన రీతిన్ పుడమిని ఈ స్థలమందున కడుపేడుక నీవు నేను గల సూటవినరా నీ నా ప్రేమ గలసే కన్గొనరా విడలేవు నీవు నన్ను విడలేను నే నిన్ను పొడ జూచి నీవు నేనేక్కడ బోక నిలచెట్లు గలసూట వినరా నీ నా ప్రేమ గలసే కన్గొనరా|| 7

భావార్థము: అంటే, అడవిలో పుట్టిన ఉసిరికాయు; సముద్రములో పుట్టిన ఉప్పు- రెండు కలసి; ఉశరికాయ అయ్యినట్లుగా; ఈ స్థలములో- మరి, దయాసాగరుడైన సద్గురుమూర్తి; సముద్రమునుండి ఉప్పుగ వచ్చి; ఎక్కడో, అడవిలో కోసిన కాయను- ఊరబెట్టి; దానికి గొప్ప రుచిని తీసుకొనివచ్చి పెట్టినాడు; కాబట్టి - ఈ స్థలమందున - మనము ఇద్దరము కలుసుట-చాల గొప్ప విషయము; నీవు- నేను అలా కలసినాము నాయన! అందువలన, **"నీవు నా ప్రేమ గలసే కనుగునరా"** ఈ రకముగా-అడవి ఉశిరికాయి- జలనిధిలో-బొడమినటువంటి ఉప్పు - ఈ రెండు కలిసినట్లుగా కలిసినాము:

కనుక, **"విడాలేవు నీవు నన్ను- విడలేను నే నిన్ను-**
పొడజూచి నివు నే నెక్కడా బోక- నిలచిట్లు గలసూటా వినరాని"- తనరాని సఖ్యతను; తనయొక్క ప్రేమాభిమానాన్ని- గురుదేవుడు- చక్కగా ప్రబోధిస్తూ; ఇక హితవాక్యాలు చెప్పుతున్నాడు:

267.కం|| పెద్దలనిందయోనర్చుకు పెద్దల సేవించు కొరకు పిరిదివయకు యే పెద్దలతో వాదించకు పెద్దలు జీప్పేటి సుద్ధి పెడ చెవుల వినకూ పెద్దలు నడిచే నడక నే మనకూ పెద్దల కన్న నే పెద్దనంచనుకోకు పెద్దల గనుగొన్న ప్రేమముతో మ్రొక్కుము పెడచెవుల వినకూ పెద్దలు నడిచే నడక నే మనకూ|| 8

భావార్థము: ఇవన్నీ హితవాక్యాలు నాయన! ఎప్పుడైనా గాని- పెద్దలను నిందచేయువద్దు; పెద్దలను నిందించే దానికి- అలవాటు పడితే- అదే అలవాటైపోతుంది నీకు, **"పెద్దల సేవించు కొరకు పిరిదివయకు"**-పెద్దలను సేవించేకి, నమస్కరించేకి వారుకు సేవా చేసేకి-ఎప్పుడు కూడా వెనకాడావద్దు.

"యే పెద్దలతో వాదించకు"- ఈ మతస్తుడు ఆ మతస్తుడు అని అనుకాదుగా; ఏ పెద్దలతో, నీవు వాదించకు; **"పెద్దలు జీప్పేది సుద్ధి - పెడ చెవుల వినకూ"**- పరామరికెగా -ఏమీ లేమా బోధ పెద్దది; వాడు చెప్పేది-ఏమిటిది? అని చెప్పి అలా పరామరికెగా వినకూడదు.

"పెద్దలకన్న నే పెద్దనంచనుకోకు"- పెద్దలు నడచే నడక ఏమనకు. పెద్దలుకు కొని అలవాట్లు వుంటాయి. బీడి త్రాగేదో; సిగరెట్టు త్రాగేదో; దాన్ని మనమ్ము తప్పు పట్టుకుంటూ వుంటాము. కాని,

వారలమోక్షానికి; వాళ్ళ బంధానికి ఆ బీడీ-సిగరెట్లు లేమి అడ్డము
గావు. కొందరు సారాయి త్రాగే గురువులు వున్నారు. అవి కూడా వాళ్ళకేమి అడ్డము కాదు.

కాబట్టి, దాని నంత- నీవు తప్పులు పట్టుకొని మాట్లాడకూడదు. ఆ అలవాటే నీ కైతే- భ్రాంది తాగవద్దండి. అని ఎం.పి. లకు ఒకసరి- మొరార్జీ దేశాయి పార్లిమెంటులో చెప్పినాడు. చెప్పితే, ఒక్క ఎం.పి. లేచి మీరు ఒక ఆరు నెలలు కంటిన్యూగ త్రాగండి, తర్వాత మీరు విడిచి పెట్టి- మాకు చెప్పండి; నీకు ఆ సంగతే తెలియదు- నీకేమి తెలసయ్యా! త్రాగుతే బాగుండనసై- చెప్పుతావని అన్నడు. ఇక- చెప్పేది మానుకున్నాడు ఆయన. వరే వరే ఇట్ల వుంటే- మంచిది కాదాని.

ఎందుకంటే, ఆధ్యాత్మిక ధర్మాలులో గురుధర్మాలు వేరు; దేహ తత్త్వముతో; మనో తత్త్వముతో అలవాట్లు వేరు. ఈ అలవాట్లతో- వాళ్లేమి చెడి పోతారని మనమేమి అనుకోకూడదు. అట్లాని,చెడిపోమని; త్రాగమని మనము చెప్పకూడదు. ఎవరికైనా-పెద్దలకు అటువంటి అలవాట్లు వుంటే- వాల్లును మనము ఏమి- అనుగూడదని ఈయన చెప్పేది.

ఎందుకంటే- అనసూయ; అత్రిమహా ఋషికి ముగ్గురు కొడుకులు పుట్టినారు. దత్తాత్రేయుడు సత్వ గుణ సంపన్నుడు.మహాజ్ఞాని. అట్లనే, చంద్రుడు రజోగుణుడు; మహా రాగి- కాముకుడు. దుర్వాసనొడు మహాకోపి; తామసుడు; కాని, వారు గురువు దగ్గరపొందిన- పరమార్థాము సమానముగా వున్నది. కాని, వారలజన్మతో వచ్చిన- లక్షణాలిని వదల లేక- ఒక్కొక్కడు ఒక్కొక్క మార్గములో పోయినారు. కాబట్టి, పెద్దలను తప్పులు పట్టేటువంటి విషయాన్ని పెట్టుకోరాదు.

అందువల్ల, "పెద్దలనిందయోనర్చుకు - పెద్దల సేవించు కొరకు పిరిదివయుకు"- "యేం పెద్దలతో వాదించకు"- "పెద్దలుజేప్పేతి సుద్ధి - పెడ చెవుల వినకూ"- "పెద్దలు నడిచే- నడక సే మనకూ"-"పెద్దలకన్న సే పెద్దనంచనుకోకు"- "పెద్దల గనుగొన్న ప్రియముతో - మ్రొక్కుము"- ఇన్నీ హిత వాక్యాలు.ఎందుకంటే, గురుడు చెప్పితేనే- శిష్యుని హృదయములో- ఆ భావాలు నిలబడి; వాన్ని కాపాడుతా వస్తావి.

కాబట్టి-గురువుగారు చెప్పేటివంటి- ఒక్క లక్షణాన్ని చక్కగా- వినాలి; అట్లనే:

268.కం|| పెత్తనమున యేనుంగిల చెత్తను తినవలసె చిమ చిన్నతనమునే హత్తు కోని తినును చక్కర యిత్తరి ఈ రెంట్లో నీకు ఇష్టామేద్దైతే చేకోను. మదే స్పష్టామిద్దైతే పెత్త నమున చేటే పెంపొందు చుండూను చిత్తములో దెలియు చిన్న తన మే మేలు ఇష్టామేద్దైతే చేకొను మదే స్పష్టామిద్దైతే|| 9

భావార్థము: అని ఇంకా- హితవాక్యాలను చెప్పుతా వున్నాడు ఈయన. నాయన! **"పెత్తనమున"**- పెద్దతనము చేత- ఏనుగ చెత్త తింటాది; చీమ చిన్న తనముతోనే- అద్దుకోని చక్కర తింటాది.

కాబట్టి, ఈ రెంటిలో- నీకు ఇష్టమైదేతే-అది చేసుకో. నీకు పెద్దతనము వచ్చినా నాకు బాధ లేదు- చిన్నతనమైఅనా నాకేమి బాధ లేదు; కాని, నీకి ఏది ఇష్టమో-అది చేసుకో. నా అభిప్రాయము ఏమంటే-

పెద్దతనముతో చేటే వస్తా వుంటుంది. ఎప్పడూ పెద్దల విమర్శలే- వస్తావుంటావి; చేటువస్తాది. **"చిత్తములో దెలియు - చిన్న తనమే మేలు"**- అని గురువుగారు చెప్పి; ఇక -శిష్యులు వస్తే ఎలా చెప్పాలి అనేటివంటి దాన్ని చెప్పుతున్నాడు ఈయన:

269.కం॥ తనకు శరణున్న వారల మనసెట్టిదో తరచి చూచి మరితెల్పదగున్ వినువారికి తగినట్టిది యని రిట్లు మహాను భావులతి చాతుర్యమునా వినికని నీ మనసతి చాతుర్యముల ఘనమైన ఈ బోధ కరుణిస్తి దీన్ని చచ్చినదాక నిదురా వచ్చినదాక మరువాకు మతి చాతుర్యమునా విని కని నీ మనుసాతి చాతుర్యమునా॥ 10

భావార్థము: ఇక- ఈ బోధయొక్క గొప్పతనాన్ని-చెప్పుతాడు ఆయన. నీకు శరణన్న వారులు- తనను శరణన్న వారలయొక్క- మనస్సెట్టిదో చూచి; ఈ బోధకు తగిన అధికరిగా- తయారు చేసుకోని తెలుపాలి. ఏట్లంటే- అలా చెప్పి -నీవు బాధ పడవద్దు.

"మరితెల్పదగున్ - వినువారికి తగినట్టిది - యని రిట్లు మహాను భావులు"- పెద్దలైనవారు-అందరూ కూడా ఈ బోధను కాపాడి; బోధ నీ లోను; వినేవానిలోను- రుచికరముగా వుండాలంటే- ముందు వాని మనస్సు యెరిగి చెప్పాలి. వాడు ఎట్లా- అలా దూర్మార్గుడు వచ్చినా- చెప్పుతాము లే- అంటుగన- అది కుదరదు.

అది గురుత్వము అనుభవము లేని వారు చెప్పే- మాట. గురుత్వము అనుభవించినవాడు- ఎప్పుడు కూడ- ఈ మాట చెప్పడు

అలా మహానుభావులనరి–అతి చాతుర్యమున; “విని కని సి **మనసొంతి చాతుర్యమునా”**–నేను ఈ రకముగనే– నీ మనస్సును బాగవిని కని–”**ఘనమైన ఈ బోధ కరుణిస్తి**”– ఘనమైనటువంటి– ఈ గొప్ప బోధను నీకు కరుణిస్తిని.

కాబట్టి **“నీవు చచ్చినదాక నిదుర వచ్చినదాక – మరువాకు”**– ఇక నాయన! ఇది ఒక్కటే పద్ధతి; **“చచ్చేవరకు– నిదురా వచ్చేవరకు”**– నిద్రవస్తే నీకు బాధ లేదు; చచ్చితే బాధ లేదు. ఇక, ఆ మధ్యలో– నీవు గురువాక్యమును మరిస్తే– **“నీకు మల్లా ప్రపంచ భ్రాంతి వచ్చి తగలుకోతాది”**– అని చెప్పి; గురువుగారు ఒక్క మాటా చెప్పి – ఇక చివరికి ఒక కందార్థమును చెప్పుతున్నాడు ఆయన:

270.కం|| చెప్పదగు గురుడు బోధను చెప్పిన పని చేసె సే ని
శిష్యాగ్రణికిన్ చెప్పదగదు చెప్పిన పని తప్పని వాదించే సేని
దయుదల్పీ బోధా ఇద్దరికుండ దగునిట్టి మేధా చెప్పి ముందు
గ బోధ చెప్పండిపనులన్న చెప్పగూడదు వాన్ని తిప్పాల బెట్టక
దయ దల్పీ బోధా ఇద్దరి కుండ దగునిట్టి మేధా|| 11

భావార్థము: “చెప్పదగు గురుడు బోధ”– గురువుగారు ఎందుకు వున్నారు.? బోధ చెప్పేకే వున్నారు.– దయా సముద్రుడు; ఎవరికైనా చెప్పాలి; కాని, చెప్పిన పని చేసిన శిష్యునికే చెప్పాలి. అలా శిష్యాగ్రణికే చెప్పాలి.

ఇక, చెప్పదగదు ఎవరికి? చెప్పిన పని తప్పని వాదించి; సరే, ఇప్పుడు ముందుగా బోధ చెప్పండి. స్వామి– తర్వాత నేను పని చేస్తాను లే– అనేవానికి చెప్పకూడదు.

అందుకు, **"ఇద్దరి కుండ దగునిట్టి మేధా"**-ఇటువంటి బుద్ధి గురువుకు-శిష్యులు- ఇద్దరికీ వుండాలి;

"చెప్ప ముందుగా బోధ చెప్పండి పనులన్న"- ముందుగా బోధ చెప్పి- మల్లా పనులు చెప్పండంటే- వానికి చెప్పగూడదు తిప్పలు పట్టక. ఇది, నాయన!

నీవు గురువు-ప్రపంచములో తిరిగే తపుడు- ఈ హుషారులు; ఈ జాగ్రత్తలన్ని కూడ- నీవు తీసుకోని జీవించమని చెప్పి; గురుదత్తభయదానము జేసి- ఈ అధ్యాయాన్ని ముగింపు చేస్తావున్నారు..

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే గురుదత్తాభయదానం నామ సప్తదశోధ్యాయః"

సమాప్తి

"ఇక సుజన లక్షణము అనేది ఒక్కటి చెప్పుతున్నాడు. సుజనులు ఎలా వుంటారు? కుజనులు ఎలా వుంటారు? అని దీనికి రెంటికి రెండు అధ్యాయాలు జేసినాడు; నాయన! ప్రపంచములో, సుజన లక్షణాన్ని చెప్పుతాను విను:"

18. సుజన లక్షణం -6

271.కం|| ఇవి విను మనిన సుజనులు జెవియొగ్గిద రివియు సృష్టి జేసి కృతికి బల్ సవి బుట్టింతుర దెట్లన శివుడు కళా నిధిని చక్క జేసేనాలేదా నీ మది శంక బాసేన లేదా అవనిలో శ్రీ రాముడవగుణినాహల్య సెవరేమి యనకుండ సవరించి సుగుణిగా జేసేనా లేదా నీ మది శంక బాసేన లేదా|| 1

భావార్థము: నాయన! సుజనులు- ఎలా వుంటారో చూడు **"ఇవి విను మనినను"-** సుజనులు చెవియొగ్గి వింటారు. అలా వింటారని – **"వారుకు సృష్టి జేసి కృతికి బల్ – సవి బుట్టింతురు"-** అంతే గాకుండ; వినేవారికి రుచి బుట్టేటట్లుగా- దానికి తగిన యుక్తులు జేసి; వారును ఆనందింప చేస్తారు- సవి పుట్టిస్తారు. అది ఏట్లాంటే-రెండు ఉపమానాలు చెప్పుతున్నడు ఈయన:

"శివుడు కళా నిధిని చక్క – జేసేనాలేదా"- దక్షుడు చంద్రునికి శాపము పెట్టితే- ఆ శాప విమోచన జేసి- చంద్రున్ని- శివుడు తలమిద పెట్టుకుంటాడు. అంటే, ఆ చంద్రుని యొక్కకళంకాన్ని పోగొట్టినాడా లేదా!

అట్లెనే, గౌతమును చేత-శాపగ్రస్తులైనటువంటి అహల్య దేవిని రాముడు- తన పాదము సోకించి- నాతిగా చేసి; ప్రపంచములో ఆమేను- గొప్ప ప్రతివ్రతగా తీర్చిదిద్దినాడ లేదా!

ఆ రకముగానే, సుజనులైనటువంటివారు-ఇటువంటి బోధలను-చక్క చేస్తారు. మిగితా వారికి ఇది కుదరదని-చెప్పి; సుజనల- లక్షణములో చెప్పుతున్నాడు. ఇక, అంతే కాదు:

272.కం|| గురుసూచనైన నరులను మరి మరి విను మనుచు జదువు మా పద్యములన్ గురు సూచన యెరుగని యా నరులను విను మనుచు జదువ నగుబాటౌ గదరా అది యట్లన్న ఇదిగోనే దెల్పెదరా పురుషా సంగతి లేని పొలతి కొక్కోక శాస్త్ర మరసి మెచ్చునే దాన్ని యతి ప్రౌఢ సతివలే నగుబాటౌ గదరా అది యట్లన ఇదిగో నే దెల్పెదరా|| 2

భావార్థము: **"గురుసూచనైన నరులను మరి మరి విను మని చదువాలి".** వారలకు, ఆ సూచన ధర్మాలన్ని కూడ తెలుస్తావి. ఆ వింటావుంటే-దృఢముతో వస్తాది.

"గురు సూచన యెరుగని - యా నరులను విను మనుచు -జదువ నగుబాటౌ గదరా"- ఊరకే, గ్రంథము-గురుసూచన కాని వాళ్లను-దగ్గర పెట్టుకొని చదివితే-అదిగో బయలు; ఇదిగో పరిపూర్ణము; ఇదిగో యెరుక లేదు- ఇలాంటివి చెప్పితే-వానికి ఏమి అర్థమైతున్నది?

కాబట్టి, వాడు వినలేడు-**"అది యట్లన ఇదిగో నే దెల్పెదరా".**పురుష సంగతి- లేనటువంటిది ఎలా యెరుగుతున్నది? కాబట్టి, అతి ప్రౌఢ సతి-ఎట్లైతే దాన్ని ఆధరిస్తాదో- కొక్కోక శాస్త్రాన్ని అలా -గురుసూచన అయ్యేవవాడు మాత్రమే. ఈ పరిపూర్ణ బోధను చక్కగ అర్థము చేసుకుంటాడు అని చెప్పుతున్నాడు- ఇక అంతే కాకుండ:

273.కం|| యెవరుంటే యేమి భయముర సవరింతురు
తప్పులుంటే సాధులు విన్నన్ సవరించనివ్వు మిది విని
అవనీతులు నింద జేస్తే అయ్యేదేమోయి యో అందులో
మనది పోయ్యేదేమోయీ భవనాశ స్థితి లేని పద్ధతి ఈ బోధ
చౌరంగ వినిపింతు చాటేల మాటేల అయ్యేదెమోయీ
అందులో మనది పోయ్యేదేమోయీ|| 3

భావార్థము: **"యెవరుంటే యేమి భయముర - సవరింతురు తప్పులుంటే సాధులు విన్నన్"**-మరి తన శిష్యులకు చెప్పుతున్నాడు; పెద్దల ముదర బాగ- నిర్భయముగా చదువమ్మ; ఎవరున్నా భయపడ వద్దండి. మంచి వారు వుంటే- దాన్ని సరి చేస్తారు. చెడ్డవారు మనకి నింద చేస్తే- మనకు అయ్యేదేమి లేదు; అందులో పొయ్యేది ఏమి లేదు.

ఎందుకంటే, ఇది భవనాశ స్థితి లేని పద్ధతి ఈ బోధ. అంటే, జనన- మరణములు లేనటువంటి పద్ధతి- ఈ బోధ.

"చౌరంగ వినిపింతు చాటేల మాటేల"- బాగ యుదార్థముగా; ధైర్యముగా వినిపించు; దీనికి చాటు మాటలు ఎందుకు? దాపరికము ఎందుకని చెప్పి; మరి, చక్కగా ధైర్యాన్ని బోధిస్తా వుండాడు శిష్యులకు.

అట్లనే, కొందరు శిష్యులు- గురువు నేను చెప్పినట్లే- వినాలని- ప్రతిదానికి గురువుగారు దగ్గర-అడ్డము పడుతూ చెప్పుతూ వుంటారు. వాన్ని, గురువుగారు ఏమనలేదు; ఊరికే వాడు నొప్పిపడుతాడు; బాధపడుతాడని; ఊరికే వుంటాడు. కాని, ప్రక్కన వాళ్ళు ఏమేమి అంటారో; తిట్టుతారో -వానికి చెప్పుతున్నాడు ఈయన:

274.కం|| పుట్టింట బిడ్డ బహుగా దిట్టైయుండినను
యెవరు దిట్టరు భువిలో పుట్టింటవారు కోడాలు దిట్టైనను
అత్తవారు దిట్టేరు సుమ్మీ చేతుల కొద్ది గోట్టేరు సుమ్మీ
అట్టుంబలెనె బహు దిట్టైన శిష్యాని తిట్వాడు గురుమూర్తి
అట్టివారు జూస్తే తిట్టేరు సుమ్మీ చేతుల కొద్ది గోట్టేరు
సుమ్మీ|| 4

భావార్థము: ఇక చక్కగా- పుట్టింట్లో బిడ్డ-ఎంత గోపము చేసిన; పనిచేయక పోయిన; పుట్టింటవారు ఏమనరు బిడ్డాను- బాగ-గారభంబుగానే చూచుకొంటారు.

మరి, అదే అత్తింటూవారు అయ్యితే కోడాలను- అలా చూచుకొంటూరా! తిట్టుతారు-చేతుల కొద్ది కొట్టుతారు. అట్లనే, నీవు గురువు దగ్గర గోము; ఆరాము చేసి గురువుగారు; గురవు దగ్గర వుండే-సంగము ఏమి అనరు నాయన!

అదే, ప్రక్కన గురువులు, శిష్యులు- వేరేవారు చేస్తే- ఏమిరా! వాడు గురుభక్తి హీనముగా ఎట్లంటే అట్లు ప్రవర్తిస్తాడు; గురుడు తన ఆజ్ఞలోపల వుండేటట్లుగా వీడు మాట్లాడుతా వుండాడే- వీనికే మైన తెలివి వున్నదా! వీనికేమైన గురుధర్మాలు తెలుసునాని చెప్పి-ప్రక్కన వారు తిట్టుతారు.

అందువల్ల- నీకు మా సాటి పెద్దలు తిట్టుతారాని-భయము కూడ వుండాలి-అని చెప్పుతున్నాడు; ఇక, గ్రంథముయొక్క గొప్పతనాన్ని చెప్పుతున్నాడు:

275.కం॥ అందముగా ఘనులు మెచ్చెద రెందుకు మెచ్చెదరు దీన్ని ఇతర జనంబుల్ చందురుడు దయమందిన సింధువు చెలరేగినట్లు చెలరేగునే చెర్లు కోనేర్లు నూతులు భావులేర్లా మందయానల పొందు మగవారె నుతి జేతు రెందూకు నుతి జేతురిల షండపురుషూలు చెలరేగునే చెరూ కోనేర్లు నూతులు భావులేర్లూ॥ 5

భావార్థము: **"అందముగా ఘనులు మెచ్చెదరు"**- ఎందుకు మెచ్చెదరు? **"ఈ బోధను ఇతర జనంబుల్"- "ఘనులైనటువంటి వాళ్లే- మెచ్చుతారమీట్లాంటే"** చంద్రుడు ఉదయమైతే - సింధువు చెలరేగుతున్నది పూర్ణచంద్రుడు పౌర్ణమి నాడు పుట్టితే- ఆ ఒక్క సముద్రము- ఉప్పొంగుతున్నది;

ఎందుకంటే, అమృతము చిలికే తప్పుడు- మొట్టమొదుట సముద్రములో-చంద్రుడు పుట్టుతాడు. అందువలన, చంద్రుడు- తన కుమారుడు గనుక- పూర్ణా కళలుతో- ఎప్పుడు చంద్రుడు కనబడతాడో-ఆ యొక్క సముద్రము ఉప్పొంగుతున్నది.

అట్లనే, సద్గురు దేవుడు- సచ్ఛిష్యుడు 16 కళాలుతో బోధయందు ఆసక్తిగా- కనబడితే, ఈ గురువుగారు హృదయము కూడ- సముద్రము పొంగినట్లు పొంగి- వానికి సమస్త ధర్మములు చెప్పుతాడు. కాని, చెరువులు, కోనేరులు; బావులు; నూతులు; సెలయేర్లు; ఇలాంటివి పొంగుతావా? పొంగలేవు కదా!

కాబట్టి, సద్గురు దేవునియొక్క హృదయమే పొంగుతుందిగాని; సామాన్యులకు పొంఘదు. కాని, సచ్ఛిష్యుడైనటువంటివాడు- ఈ విధముగాయదార్థముగా వుంటేనే- ఆ గురువులో కూడ- బోధ పొంగి చెప్పుతాడు అనేటివంటి విషయాన్ని చెప్పుతూ:

"అందముగా ఘనులు మెచ్చెద రెందుకు - మెచ్చెదరు దీన్ని ఇతర జనంబుల్"- ఇతర జనులు ఎవరు మెచ్చరు నాయన! చక్కగా - ఒక్క ఉపమానము చెప్పుతాను విను.

"చందురుడు ఉదయమందిన - సింధువు చెలరేగినట్లు - చెలరేగునే చేర్లా కోసేర్ల నూతులు - భావులేర్లా - మందయానల పొందు - మగవారె నుతి జేతు రెందాకు -నుతి జేతురిల షండపురుషాలు"- అందువలన ఈ గ్రంథముయొక్క; ఈ బోధయొక్క గొప్పతనాన్ని - రసికులైనటువంటి వారు; బాగ బోధ తెలిసినవారు; వాళ్లే దీన్ని మెచ్చుతారు.

ఎలా "మందయానల పొందు - మగవారె నుతి జేస్తారు"- షండులు ఏమి జేస్తారు? ఈ విధముగా ఉపమానముతో చెప్పుతూ; ఇక ప్రజలను, గురువులను; ఈ మతకర్తలందరికీ- ఒక్క చులక వేస్తున్నాడు; ఎట్లాంటే:

276.కం॥ కాకంబులు సంపూర్ణ తటాక స్థళ జలంబులెట్లు త్రాగక తృషచే గైకొనునో కుంభజలమట్లే కలియుగమందు దుష్టలింపు మీరగనూ నిల్వరు బోధకంపూ బారిననూ మీకు దీనికేలంక మాకేల ఇట్టి చికాకు కొక్కేకమైతే గైకొందుమందూ రు ఇంపు మిరగనూ నిల్వరు బోధకంపూ బారిననూ॥ 6

భావార్థము: కాకులు వున్నావి కదా! అవి సంపూర్ణమైన చెరువులు; తటాకాలు-అటువంటి చోట నీళ్ళను త్రాగవు. ఇండ్ల దగ్గిర- మునిగి పోయినటువంటి; కుళ్ళి/మురికి పోయినటువంటి- నీళ్ళనే త్రాగుతావి అది వాటిలక్షణము. ఆ రకముగానే, ఈ కలియుగములో- ఇటువంటి దుష్టులు- ఈ బోధను చెప్పితే ఈ రకముగా అంటారు. ఆ మాకేల

ఈ విధముగా వేదాంతము; ఇట్లాంటిది ఎందుకు? కొక్కొర శాస్త్రమంటే ఇవ్వు- దాన్ని గురించి చదువుకొని ఆనందపడుతాము- అని అంటారు.

అంటే, పరిపూర్ణ బోధను; ఆత్మానందాన్ని; పరమార్థాన్ని; ప్రభోధించేటి విద్యను- ఒప్పుకోకుండ- లౌకిక విద్యలు; కామ విద్యలనే కోరుతారు- ఈ ప్రజలు అని; మానవుల స్వభావము- ఈ రకముగా వుంటాదని చెప్పి; ఈ సుజన లక్షణాన్ని ముగిస్తున్నాడు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే సుజన లక్షణం నామ అష్టాదశోధ్యాయః"

సమాప్తి

"ఇక కుజన లక్షణాం ఒక నాల్గుకందార్థలు
చెప్పుతాడు- కుజనుల ఎలా వుంటారని"

19. కుజన లక్షణం–4

277.కం॥ కుచ్చిత మతియగు పురుషుని చెచ్చెర విను మనుచు జదవ శిష్యులవలె తా ముచ్చట పాటుగా వినడివి కుచ్చుల కుళ్లాయి కుక్క కూనాకెందుకురా పిడదుకు దుగ్ధ పానా మెందుకురా హెచ్చైన ముత్యాలు పచ్చాలపతకాము గ్రుచ్చి పేరుగ జేసి తెచ్చి వేసితే కోతి కూనా కెందుకురా పిడదుకు దుగ్ధ పానా మెందుకురా॥ 1

భావార్థము: **"కుచ్చిత మతియగు పురుషుడు"**– వాడు లోపల కుచ్చితము పెట్టుకొని; బైటికి మంచిగా మాట్లాడే స్వభావముండే జనాలు వుంటారు. వాన్ని **"చెచ్చర వినుమని"**– బాగ వినరా ఈ బోధాని: చెప్పితే–**"శిష్యులవలె తా ముచ్చట పాటుగా వినడు"**– మంచివారు విన్నట్లుగా– ముచ్చట పాటుగా వినడు.

యెరుపు–తెరువుల చేతను; అహిష్టాహితముగాను; ముఖము విరచికుంటూ–వాడు వింటాడు. ఇది ఇలాంటిది– ఎలా వుంటుందివాని పద్ధతియంటే– కొన్ని ఉపమానాలు చెప్పుతున్నాడు.

"కుచ్చుల కుళ్లాయి – కుక్క కూనాకెందుకురా" మంచి కుచ్చులు వున్నటివంటి కులాయి; మంఛి టోపి తెస్తే– కుక్కఏమి చేస్తాది? **"పిడదుకు దుగ్ధ పానా మెందుకురా"**– ఇంకా పడుదు

ఆవు పొదుగులోనే వుంటుంది. అలా, అమృతము త్రాగవలసిన- స్థానములో వుండిన కూడ- అది రక్తము త్రాగుతుందో- ఈ విధముగానిజమును వచించే పెద్దల దగ్గర వున్నదిన కూడ- వీళ్లు పిడుదులాగ పీడిస్తారు. ఇది కుజనుల లక్షణము.

"హెచ్చైన ముత్యాలు పచ్చాల పతకాము - గ్రుచ్చి పెరుగ జేసి - తెచ్చి వేసితే కోతి -కూనా కెందుకురా"- మరి, మంచి ముత్యాల పదకము; ఆంజనేయ స్వామికి ఇచ్చిన- ఐదారు కొరికి పారవేసి; రాముడు లేని ముత్యాలు - నాకెందుకు? అని ప్రక్కకు పారవేస్తాడు.

అది అట్ల జ్ఞానవంతుడైన కోతి- చేసిన పనులుగాని; ఇప్పుడు, ఈ కోతులకు- ఈ ముత్యాల పదకము ఎందుకు? ఏమీ చేస్తావి అవి?- ఆ రకముగనే, ఈ ఉపమానములు చెప్పినట్లుగా; ఈ ఉపమానాలికి సుజనులే- అర్హులుగాని; కుజనులు పనికిరారు. అట్లే:

278.కం॥ అక్షయ బోధ స్థితిగల లక్షణ వేత్తలకు మెప్పులైన కృతులలో రక్షకు తప్పులు కుమతి పరిక్షింపుచు నుండునెన్నో రీతూల వినుమీ తద్భావ మీ రీతీది కనుమీ మక్షిక మెప్పుడూ మాని సుగంధాదులీక్షించు వ్రణము ప్రత్యక్షమే కదా యెన్నో రీతూల వినుమీ తద్భావ మీ రీతీదిగనుమీ॥ 2

భావార్థము: "అక్షయ బోధ స్థితిగల - లక్షణ వేత్తలకు మెప్పులైన కృతులు"- ఇవి. అక్షయ బోధ స్థితిగలిగినటువంటి వారు- సాంప్రదాయ పెద్దలు. వారుకు మెప్పుడు కలిగించేటివంటి బోధ ఇది.

"కృతులలో - రక్షకు తప్పులు కుమతి - పరిక్షింపుచునుండు"- కుమతి అయ్యినటువంటివాడు-దీంట్లో కచ్చకు(కక్షకు) కొట్లాడే దానికి; వాదము చేసేదానికి- తప్పులును వెదుకుతా వుంటాడంట. దీనికి ఒక్క ఉపమానము చెప్పుతున్నాడు.

"మక్షిక మెప్పుడూ మాని సుగంధాదులు"- ఈగలు వుండాయే- అవి మంచి సుగంధ ద్రవ్యాలు మీద వ్రాలవు. ఎవరికైనా- కాళ్లలోని; చేతులలోని గాయమునకు లేక వుండు పుట్టింటే- అక్కడ వ్రాలుతావి. అలా, వినకుండ; అటువంటి బుద్ధి-గలిగినటువంటివాడు- ఈ కుచ్చితుడు- కుమతి.

279.కం|| రమ్మని పిలువనిదే పద్యములు చదువంగ వచ్చి యతి నిందించున్ సమ్మతిగాక కుమతి విని యిమ్మహి యది యెట్లనన్న నిట్లానే వినుమి వాని బుధ్యదట్లానే కనుమి బొమ్మలాటలో దిచ్చు బొమ్మ తానొకటి ఛీ పొమ్మాని యనినా హాస్యమొనర్పదే పోక నిట్లానే వినుమి వాని బుధ్యదట్లానే కనుమి|| 3

భావార్థము: ఇంకొక్క ఉపమానము చెప్పుతున్నాడు. రమ్మని ఎవరు పిలవకనే వస్తడు; పద్యాలు చెదివేది వింటాడు; బాగ-అతిగా తప్పులు పట్టి నింద చేస్తాడు-సమ్మతిగాక- ఇది కుమతి చేసేటివంటి కుటిలములు\చేష్టలు దానికి చెప్పుతున్నాడు; **"నిట్లానే వినుమీ - వాని బుధ్యదట్లానే కనుమీ"**-

ఎందుకంటే, బొమ్మలాటలో-దిష్టి బొమ్మ అనేటువంటిది ఒక్కటి వుంటుంది. అంటే, జుట్టు పోలిగాడు అని- బొమ్మలాటలో ఒక బొమ్మనేస్తారు-అది ప్రతిదానికి అడ్డము వస్తావుంటుంది. అలా బొమ్మలాటలో-దిష్టి బొమ్మలాగా- వీళ్లు కొందరు వుంటారయ్యా!

కాబట్టి, గురుడు- ఈ లక్షణాలన్నిటిని-చూచి, తన శిష్యునికి తెలియ జేస్తున్నాడు. నాయన! రాబోయే కాలములో; లోకములో- ఇవన్నీ నీకు ఎదురౌతావి; ఇవన్నిటిని- నీవు ఈ రకముగా తొలగ జేసుకుంటూ- ముందుకు వెళ్లిపోమని; గురువు గారు బోధ చేస్తారు. ఇక, చిట్ట చివరిలో- ఒక్కటి చెప్పుతున్నాడు.

280.కం॥ వటియించిన చన్నులుగల కుటిలాలకి నింద జేయు గుత్తపు రవికెన్ యటువలె తన తప్పెరగక నటు వలె గ్రంధమును మెచ్చడతి దుర్జనుండూ లేనిదే తప్పు పెతుకూ చునుండూ ఇటువంటి బోధనే నెరిగేదట్లనుకోక కటు వాక్య ములు బల్కి ఘనులగాసిల జేయు నతి దుర్జనుండూ లేనిదే తప్పు పెతుకూచునుండూ॥ 4

భావార్థము: ఇక, ఇంకిపోయిన పాలిండ్లువుండే ఆడమనిషికి మంచి రవికె కుట్టిస్తే- రవికెలో తప్పులు పట్టతాదంట. అంటే, తన పరిస్థితి తెలియక రవికె బాగుండే దాన్ని కూడ బాగలేదు అంటుంది.

ఆ రకముగానే- **"యటువలె తన తప్పెరగక -నటువలె గ్రంధమును మెచ్చుడతి దుర్జనుండు"**- పై తెలిపిన ఆడమనిషిలానే ఈ దుర్జనుండు- ఈ రకముగా చెప్పుతాడు.

"లేనిదే తప్పు పెతుకూచునుండూ"- "ఇటువంటి బోధనే -సెరిగేదట్లనుకోక - కటు వాక్యములు బల్కి ఘనుం గాసిల జేయు"- కఠినముగా మాట్లాడి; సజ్జనులైనా పెద్దలను- బాధ పెట్టడమేకాని; వాడు సరిగా వుండడు. నాయన! ఇదిగో- ఇవన్నీ కూడ నీకు- తారసిల్లుతావి- నీ జీవితములో; దోట్లోనుండి- నీవు జాగ్రత్తగా వుండు మని చెప్పి- హెచ్చరించి- కుజన లక్షణాన్ని ముగింప చేసినాడు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత ఎరమ తత్వే కుజన లక్షణం నామైకోనవింశోధ్యాయః"

సమాప్తి

"ఇక, శిష్యుడు విజ్ఞాపన చేస్తూ వున్నాడు. గురువుగారు పరమార్థము చెప్పినాదు; ఇహము చెప్పినాడు; పరి-పూర్ణాన్ని సూచించాడు; యెరుకను నిరూపించి-యెరుకను విడిపించినాడు; మరి మిగిలిన శేష జీవితాన్ని-గురుబోధ చేతను- ప్రయాణము అయ్యినప్పుడు- ఎన్నెన్ని ఇబ్బందులు-ఎట్లా ఎదురైతావో- అవన్నీ చెప్పినాడు;

అహా! నా గురుడు-దయా సముద్రుడై- నాకు ఎన్ని కావాలునో- ఇన్ని చెప్పినాడు కదా! కాబట్టి- గురువును విజ్ఞాపన చేయాలనేటివంటి కోరికె చేత- శిష్యుడు విజ్ఞాపన చేస్తాడు గురువుగారికి. అదే, ఈ అధ్యాయము-20 వ అధ్యాయము; దీనికి 8 కందార్థములు వుంటావి."

20.శిష్య విజ్ఞాపన-8

281.కం|| గురువర మీనాసందున యెరుకను తెరగలిగి యుండే ఇన్నాళ్ళగొలెన్ కరుణారసేక్షణములన్ తెరదీసితి తెరుక మాట దీరెనిక్కడికీ చాలు బోధ దూరేదెక్కడికీ పరి పూర్ణమును లేని యెరుకాను జూపించి యెరుక లేదనియంట్రి యెరుకే లేదాయాను దీరెనిక్కడికీ చాలు బోధ దూరే దెక్కడికీ|| 1

భావార్థము: **"గురువర మీనాసందున - యెరుకాను తెరగలిగియుండే ఇన్నాళ్ళగొవలెన్"**-ఇన్నాళ్ళ గురు-శిష్యుల మధ్యలో- యెరుకానే తెరమీదనే- ఈ నాటకమంతా ఆడుతావున్నది- ఈ జగత్ సృష్టి; కాబట్టి, ఆ యెరుక అనే తెర- నాలో లేకుండ- తొలగిస్తిరి; కనుక, నాకు ఇప్పుడు శంక లేకుండా అయ్యిపోయింది.

అందువల్ల, మీనాసందున వున్నటివంటి యెరుక(మీనాసందున- మీకు- నాకు మధ్యన) **"అహం పదార్థము"**. అహం రహిత బోధ చెప్పినప్పుడు; **"అహంను విడిస్తేనే"**- ఈ బోధ మర్మాలు తెలుస్తావియని- గ్రహించినప్పుడు- ఆ శిష్యుడు గురువుగారికి విజ్ఞాపన చేస్తున్నాడు.

"యెరుకాను తెరగలిగియుండే ఇన్నాళ్ళగొలెన్ - కరుణా రసేక్షణములన్ -తెరదీసితి తెరుక మాట - దీరెనిక్కడికీ - చాలు బోధ దూరేదెక్కడికీ"-చూడండి:

"సూటిగను బోధ- నా మతి నాటినది"- ఇక చాలు
చాలునని- నీకై నీ నోట- నీవు పలుకుదాక; చాటువులను చెప్పుచుందు- సరేనా నా మాటానే- ముందు అన్నాడు. ఆ రకముగానే- ఇప్పుడు శిష్యుడు నోటనుండి-**"చాలు బోధ దూరేదెక్కడికి"** ఇక, ఎక్కడ దోరతాదయ్యా! వున్నది-వున్నట్లు; లేనిది -లేనట్లు; అర్థమైనాక- ఇక, బోధ మీద భ్రాంతి వుంటుందా!

"పరిపూర్ణమును లేని యెరుకాను జూపించి - యెరుక లేదనియంట్రి - యెరుకే లేదాయాను"-ఒక యదార్థమును చెప్పితిరి; పరిపూర్ణమును- లేని యెరుకను రెంటిని నిష్కర్షగా చూపిస్తిరి- తర్వాత- యెరుక లేదనియంటిరి-అదే నాకు నిజమని దృఢమై తోచింది.

కాబట్టి, **"తీరెనిక్కడికి"**-ఇక్కడికి ఇక- నాకు సందేహాలన్ని తీరిపోయినాయి. **"చాలు బోధ దూరేదెక్కడికి"**- స్వామి! ఇక, ఈ బోధ ఎక్కడా దూరుతుందని- ఆ గురువుగారిని- ఇంకా వర్ణిస్తా వుండాడు ఈయన:

282.కం|| ధారుణి కొంత జరించి విచారింతి గాని ఈ విచార ము నే నెవ్వారలు జెప్పగ వినలే దరయ మీ నోట విన్నానా య్యా గురుమూర్తి నా తరమానుతి జెయ్యా మీ కీర్తి సారాస నయన పురారి నీరజ బృందారాక ముఖులైన నేరారు మిము దెలియనయ్యా గురుమూర్తి నాతరమానుతి జెయ్యా మీ కీర్తి|| 2

భావార్థము: అయ్యా! గురుమూర్తి అంటాడు. **"ధారుణి కొంత జరించి - విచారింతి"**- ఈ భూమండలములో- నేను కొంతవరకు- పెద్దలయొుక సాంగత్యము చేసి-విచారించినాను; కాని, ఈ విచారమును- నేను ఎవ్వరులు చెప్పగ వినలేదు- ఈ విచారము

ఎవ్వరూ చెప్పలేదు; నేను వినలేదు; **"అరయు -మీ నోట**
విన్నానాయ్యా గురుమూర్తి"-ఈ నిజ బోధను మీ నోటా విన్నానాయ్యా గురుమూర్తి.

"నా తరమానుతి జెయ్యా మీ కీర్తి" ఇక, నాకు తరమౌతుందా! ఎట్లాంటే,**"సారాస నయన - పురారి నీరజ బృందారాక ముఖులైన - సేరారు మిము దెలియనయ్యా"**-బ్రహ్మ విష్ణుమహేశ్వరులుకు; ఇంద్రాది దేవతలకు-ఎవరికీ కూడ- మీయొక్క స్వరూపాన్ని వర్ణించేకి సాధ్యము కాదయ్యా! నేను ఎంతటివాడును- అని చెప్పి; గురుమూర్తిని స్తుతిస్తూ వుండాడు.

అందుకే, **"నా తరమా"**-అంతటి గొప్ప గొప్పవాళ్లకే- **"ధరలో మీ నుతి జేయుట- హరి హరలకు తరము గాకుండ- నావంటి దాసులెంత"**- అని చెప్పి- పూజా విధానములో గాకుండప్పట్టచివరిలో- బ్రహ్మాది దేవతలందరూ- వారి వారి పనులు జెసుకుంటూ- మీ అనుగ్రహము చేత- మీతో మోక్షము కోరినటువంటివారే- మిమ్ములను పొగడేదానికి చేతకాక పోతే- సామన్య మానవుడు- నేను ఏమి చేస్తాను స్వామి? అని ఈ విధముగా ప్రార్థించుతాడు. కనుక:

283.కం॥ ఘటమెదుట బెట్టి చూపిన యెటువలె బయలు ండ జూపి యతి మాయలచే నటుయింపుచున్న యెరుకను త్రుటిలో విడిపిస్తిరిపుడు దీరెమచ్చంకా ఇక బుట్టాదు యే రీతి శంకా యెటుదోచ కిలుపెళ్ళి ఇటమిమ్ము జూచినప్ప టినుంచి దయ జేసినిప్పటిదాక బోధిస్తే తీరేమచ్చంకా ఇక బుట్టాదు యే రీతి శంకా॥ 3

భావార్థము: ఇక, మీరు చెప్పినటువంటి బోధ– ఎటువంటిదో– విన్నవించుకొంటావు స్వామి. కుండను ఎదురుగ బెట్టి ఇదిగోరా కుండ– అన్నంత ప్రత్యక్షముగా– **"ఘటమెదుట బెట్టి చూపిన – యెటువలె బయలుండ జూపి"**– **"యంతి మాయలంచే – నటుయింపుచున్న యెరుకను"**–ఇక, అనేక మాయలు–అండపిండ– బ్రహ్మాండాలుగా– వ్యాపించినటువంటి– **"నేను అనేటివంటి మాయను"**– కూడ–**"యెరుకను"** చూపించి; దాన్ని కూడ– **"తృటిలో విడిపిస్తిరి"**– ఒక మాటాలోనే విడిపిస్తిరి.

"దీరెమచ్చంకా"–స్వామి! నాశంక; నా సందేహాలన్ని– పోయినావి. **"ఇక బుట్టాదు యే రీతి శంకా"**– ఇక, బ్రహ్మాండ భాండములన్నీ బద్ధలైనా; అనేక మతగురువులు వచ్చి– ప్రాదేయ పడిన– నాకింక సందేహము పుట్టదయ్యా!

"యెటుదోచ కిలుపెళ్ళి – ఇటమిమ్ము జూచినప్పటినుంచి – దయం జేసిప్పటిదాక బోధస్తే"– యెటుదోచక– ఈ రహస్యము తెలియక– నేను ఇల్లు వెడలి వచ్చినప్పటినుండి– ఇంతవరకూ దయతో– నాకు బోధిస్తే– ఈ విధముగా తీరిందయ్యా– నాకొరకు– ఇంత కష్టపడ్డారు–అని చెప్పి; శిష్యుడు విజ్ఞాపన చేస్తున్నాడు; ఆ తర్వాత, గురువుగారు– ప్రశ్న చేస్తున్నాడు; వీడు ఇంతగా పొగుడుతా వున్నాడు– బోధ పట్టిందా లేదాని.

284.కం॥ ఒరులు నే ననక నిండిన దెరుగింపుమదేమొ బయలు యే నొరులనుచు యెరుగు నీవెవరు ఈ లే నెరుకను వున్నావు వుంటే ఇది లేనంచనుకో నేనూ నిను నీ మది నీ లేనునకో యెరిగి యీ లేనెరుక యిట్లా లేకుండితె పరిపూర్ణ మొ దాన్నెపగ దీ గుర్తెరిగేము ఇది లేనంచనుకో నే ను నిను నీ మది ని లేననుకో॥ 4

భావార్థము: **"ఒరులు నే ననక నిండిన - దెరుగింపుమదేమో"**- అన్నాడు గురువుగారు- **"బయలు అన్నాడు శిష్యుడు"- "యే నొరులనుచున్ - యెరుగు నీవెవరు"**-అని అడిగినాడు. నేను- ఒరులు అని- నీవు అందరినీ- యెరుగుతా వుండావు కదా! నీవు ఎవరు? అన్నాడు; సరి, వున్నావు అన్నాడు గురువు.

"వుంటే ఇది లేనంచనుకో"-స్వామి అన్నాడు; మరి, నేను అన్నాడు; నేను గురువుని కదా! నేను నీకు బోధ చేసినవానిని- నేనే ఏమైన- పరిపూర్ణముగా వుంటానేమిరా! అన్నాడు; అంటే నీవు కూడ- నిన్ను లేనమకో స్వామి! నేననుకొనేదే- నువ్వు అనుకోవాలి; నీవు అనుకొనేదే- నేననుకోవలి.

కాబట్టి, నేను- అని గురువు అన్నప్పుడు; **"నిను నీవు నీవది నీ లేనునుకో"- "యెరిగే ఈ లేనెరుక ఈ విధముగాలేకుండితే-పరిపూర్ణమో"**- ఇలా, యెరిగే, ఈ యెరుక ఇలా- నీవు- నేను- లేకుమ్మా పోతే; ఇక, పరిపూర్ణామున్నది కదరా! దాన్ని ఎట్లా?- అన్నాడు,

"దాన్నెపెగ దీ గుర్తెరిగేము"- మనము పోతే చాలుము- అక్కడికి జన్మరహితము పోతున్నది, మల్లా దాన్ని- గుర్తెరిగేది ఎందుకయ్యా భ్రాంతి అన్నాడు- అని తెలుసుకో-అన్నాడు. ఇది శిష్యునిలో దృఢమైన భావము.

అప్పుడు ఏమన్నాడు? **"తానేనకను నుండిన- దెరిగింపుదు"** అని శిష్యుడు అడిగినాదు; అది **"బయలు"** అని గురువు చెప్పినాడు. **"తానేనచును- నేననియేద-నేనెవరు"** అని శిష్యుడు అడిగినాదు; **"నీవు లేని యెరుకవు"**-అన్నాడు; **"అయ్యినా వుంటిని"**- అన్నాడు.

"వుంటే లేసే లేననుమి"- అన్నాడు; "అంటేని అన్నాడు"-

"అంటే, లేసే లేవు సుమ్మీ అన్నాడు"; మరి **"లేసేలేనని సేను లేక పోయిన పెనుక- తనుండు గదా!"** అని శిష్యుడు అడిగినాడు; మనము లేక పోయినాక- దాన్ని వుండే భ్రాంతి ఎందుకురా! **"దాన్నెట్లా యెరిగెదవు అన్నాడు"**- అడె. బోధ " **ప్రాగార్థ చర్మార్థము"**.

ఆ మొదట చెప్పిన అర్థాన్ని- ఏ గురుడు ఉద్దేశముతో- చెప్పినాడో- ఆ ఉద్దేశాన్ని శిషుడు తెలుస్కోని-అదే పద్ధతిలోనే సమాధానము చెప్పుతున్నాడు. గురువ్గారికి ఆనందమైయ్యింది; నిజముగా బోధ విన్నాడంటే-విడేరాని; అప్పుడు అంటున్నాడు- గురువుగారు:

285.కం॥ నా బుద్ధికి సరిపడ్డది నీ బుద్ధేకానీ యెన్ని సేర్పుల గనినన్ ఛీ బద్దల యూ బుద్దులు నా బుద్ధికి మెప్పు రావు నా తండ్రి వినరా శాభాసు నీస్నే తండ్రి గసెరా ఈ బుద్ధి నిక మానకే బుద్ధి బూనాకు యే బుద్ధి బూనిన నీ బుద్ధి చెడి పోవు నా తండ్రి వినరా శాభాసు నీస్నే తండ్రి గసెరా॥ 5

భావార్థము: నాయన! నా బుద్ధికి-సరి పడ్డది- నీ బుద్ధే. **"చంద్రున్ని చీమ ముద్దాడినట్లుగా"**- ఈ ఒక్క పరిపూర్ణ బోధను చెందితివిరా! ఎట్లా? ఇటువంటి బోధను! అందరూ, భ్రాంతి మార్గముగా- కొన్నాళ్లు; ఇట్లా-అలా తారాడి; మల్లాభ్రాంతిలో పోయి- జపాలో; తపాలో; దెవతా భ్రాంతిలో; పటాలుకో; విగ్రహాలుకో- మ్రొక్కుకుంటూ కూర్చొండారుగాని; ఈ విధముగా నిజబోధ నీకెప్పుడు అబ్బిందిరా నాయన! చక్కగా అబ్బిందని అంటాడు.

"ఆ బద్దుల - ఆ బుద్దులు-నా బుద్ధికి మెప్పు రావు"-
ఇక, మిగితా వాళ్ళంతా బద్ధులే కాని- వారు ఆ బుదిమెప్పురారురా! "శాభాసు

నీన్నే తండ్రి గనెరా"- కాబట్టి, నీకు; నిన్ను కన్న తల్లి-తండ్రులు పుణ్యులు; **"ధన్యా మాతా- పితా ధన్యం; గోత్రం ధన్యం- కులోద్భవాహః"- "ధన్యాచ వసుధా దేవి- యంత్రసాత్ గురుభక్తతః"-** అని గురుగీత చెప్పుతుంది. ఇటువంటి నిజబోధ తెలిసినవానిని- కనిన తల్లి-ధన్యురాలు; తండ్రి-ధన్యుడు; వారలకులము-ధన్యము ; వారలగోత్రము-ధన్యము; ఇంత ఎందుకు? వాడు వున్నటివంటి ఈ భూమే- ధన్యమైనటువంటిది- అని ఆ గురుపుత్రుని లక్షణాన్ని; ఆ గురువుయొక్క లక్షణాన్ని; చెప్పుతున్నాడు.

ఇక, గురువుగారు ఏమేమి పెట్టినా! శిష్యుడు ఎలా గట్టిగా వున్నాడో ఒక సారి మళ్లి జ్ఞాపకము చేస్తావున్నాడు శిష్యునికి:

286.కం|| కొట్టితి తిట్టితి శ్రమలన్ బెట్టితి నీ మనవి జెవు లం బెట్టక పెడాచౌ బెట్టితి మొట్టితి పెడలన్ గోట్టితి నీ మనసు దెలియకో-పాములేకా సరే తెలిసె నీ వోపిక పోకా పట్టుమిచ్చెద ఇంక నట్టేమియ ని దయ బుట్టి యిచ్చితి బోధ గట్టివాడ వురోరికోపము లేకా సరే తెలిసె నీ వోపిక పోకా|| 6

భావార్థము: నాయన! కొట్టితి; తిట్టితి; శ్రమలను;బెట్టితి- నీ మనవి జెవులం బెట్టక పెడాచౌతో విన్నను. పెడాచౌ బెట్టితి **"మొట్టితి"**-తలమిద మొట్టినాను; పెడలగొట్టినాను; నీవు ఇంట్లో వుండొద్దు పోరా- నాదగ్గరికి రావొద్దని. ఎందుకంటే నీ మనసు దెలియు కోపములేక; విడు వుంటాడ లేదాని;

"సరే తెలిసె నీ ఓపిక పోకా"- నీ ఓపిక; నీ గొప్పతనము-

నాకు తెలిసిందిరా అని; నాకు కోపముతో- నిన్ను అనలేదు నిన్ను పరిక్షించే దానికే- ఇవన్నీ జేసినాను. **"పట్టుమిచ్చేద ఇంక నట్టేమియని దయ - బుట్టియచ్చితి బోధ - గట్టివాడ వురోరి"**- నీవు, ఈ రకముగా నీవు మప్పించినావు.

కాబట్టి- ఈ బోధ నీకు ఇచ్చినాను నాయన! దీన్ని ఎప్పటికి మరవద్దు. ఇక, నీవు అనిండే మాటలు కూడ జ్ఞాపకము చేస్తాను విను:

287.కం॥ నీ పెంత కొట్టి తిట్టిన నే విడిచే వాడనుగాను నీ చరణంబుల్ చాపైనా పెండ్లైయైనను నే విడువనటంటివట్టి నిజభక్తుడవెరా నే గనుగొంటి నీ నిష్ఠ నౌరా కావున నీ కిట్టి ఘనమైన ఈ బోధ నే వేగ దయ్య జేస్తి నీ విది విడువాకు నిజ భక్తుడవెరా నే గనుగొంటి నీనిష్ఠ నౌరా॥ 7

భావార్థము: చూడండి- ఎటువంటియొక్క మాట చెప్పుతున్నాడు ఆ గురువుగారు. **"నీ పెంత కొట్టి తిట్టిన - నే విడిచే వాడనుగాను - నీ చరణములు"**- అంటివి కదరా! **"చాపైనను సరే పెండ్లైయైనను సరే"**- నేను మాత్రము- భయపడను స్వామి! పూర్తి ఈ బోధను సాధించేవరకు- నేను వదలను- అంటివి.

"నే గనుగొంటి నీ నిష్ఠ నౌరా"- **"కావున నీ కిట్టి ఘనమైన ఈ బోధ - ఏ వేగ దయ జేస్తి"**- నీవు ఇది విడవద్దు. ఈ ఘనమైన బోధను నీకు నీ మనస్సును పరిక్షించి- ఈ బోధను చేసినాను నాయన! అని చెప్పి- అంటాడు. ఇక, అంతేగాక- శిష్యునియొక్క మనోతత్వాన్ని కూడ - గురువుగారు ఎలా చెప్పుతున్నారో చూడండి:

288.కంll నా నోటి మాట వెంబడి తా నెప్పుడు సంచరించె తగనీ చిత్తంబే నదిగని ఈ బోధ నిధానము నీ కిస్తి దీన్ని దాచూకో సుమ్మీ నిత్యము నీవు చూచుకో నమ్మి యే నరుడైన నిన్నీ బోధ నడిగితే వాని మనసరయాక వానికి జూపేవు దాచూకో సుమ్మీ నిత్యము నీవు చూచుకో నమ్మిll 8

భావార్థము: "నా నోటి మాట వెంబడి- నీ మనస్సు వచ్చింది"- ఎందుకంటేే- నేను మాట్లాడే తపుడు- ఆ మాటను అర్థము చేసుకోని; నీవు మధ్య- మధ్యలో మాత్లాడేటివి- నేను గమనిస్తే-వరేవరే- వీడు నా బోధ- నా నోటి మాట వెంబడే- వాని మనస్సు పొరాడుతా వున్నది; వాని మనస్సు-సంచరిస్తా వుండేటివంటి నిజాన్ని; నేను గుర్తెరిగినాను;

కాబట్టి, అది నేను- తగ నీ చిత్తం నేను అది గని- ఈ బోధను నేను- నిధానముగా నీకిస్తే నాయన! ఇక- దీన్ని దాచుకో; నిత్యమూ నీవు చూచుకో; ఇంతకంటే-అధికము లేదు. ఏ నరుడైనా- నీ దగ్గరకి వచ్చి ఈ బోధ అడిగితే- వాని మనస్సు తెలియకుండ- నీవు చెప్పవద్దు.

చూడండి- ఇవన్నీ మల్లా- శిష్యునికి గురువు చేసిన పరీక్షలన్ని- మళ్ళి ఎంత జ్ఞాపకము చేస్తావుండాడు. ఎందుకు శిషునికి జ్ఞాపకము చేయాలి? అంటే, విడు శిష్యుడు- గురువుగారు ఇవి- చేసినటువంటి అన్నీ- వాడు మరచి పోతాడు; వానికి పరమార్థము చిక్కితే చాలాని;

అన్నీ మరచి పోతాడు. కాని, జీవితములో-వాడు గురుపైయ్యే-
యోగ్యత వున్నది. కాబట్టి- ఇటువంటివన్నీ తారసిల్లుతావి- గనుక; నీకు ఈ రకముగా-చెప్పినాను నాయన! అంటూ, ఆయన శిష్య విజ్ఞాపన ముగింపు చేసినాడు.

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైతాద్వైత రహిత పరమ తత్వే శిష్యవిజ్ఞాపనం నామ వింశోధ్యాయః "

సమాప్తి

21. గ్రంథ పూర్తి–3

289.కం॥ కూడి గురుశిష్యులిద్దరు పేడుకతో బయలువున్న విధ మెరిగెరుకన్ వీడిరీది లేనిదని మాటాడుటకిక యెమి దోచదది యేమోకానీ వింటి మిరలిది ఇందులోని జాడ మికెరుకాని పేడీతి వినుమంచు వీరికి సరి ముచ్చటాడూ టాకిక దోచదది యేమోకాని వింటిరే మిరలిది ఇందులోని॥ 1

భావార్థము: సభా విజ్ఞాపన ప్రారంభించి– ఆ సభకు ఈ గురుశిష్యులను కథా నాయకులుగా జేసి; ఇంతవరకూ, బోధ చెప్పి; ఆ సభకు– ఇక చివరికి ముగింపు విజ్ఞాపన చెప్పుతున్నాడు.

ఏమయ్యా! మీరు ఇంతవరకూ–సభలో కూర్చున్నారు కదా! **"కూడి గురుశిష్యులిద్దరు–పేడుకతో బయులువున్న–విధ మెరిగెరుకన్ – విడిరీది లేనిదని"**–ఇది మనకు ఈ కథలో తేలిన సారము. కాబట్టి, ఇక–**"మాటాడుటకిక యెమి దోచదది"**–ఇక, మాట్లాడుదానికి అవకాశము లేదు.

"అది యేమోకానీ – వింటిరే మీరలిది – ఇందులోని – జాడ వీమికెరుకాని – పేడీతి వినుమంచు – వీడికి సరి – ముచ్చటాడూటాకిక –దోచదు"–అక్కడ సభా విజ్ఞాపన ప్రారంభించి– ఇక్కడికి బోధ పరిపూర్తి చేసి; సభను ఆనందింప

చేసినటువంటి గ్రంథమిది. కాబట్టి, ఇది వ్రాసినటువంటి తారీఖు కూడ చెప్పుతున్నాడు ఈయన:

290.కం|| శరశాస్త్ర స్వర హిమకర 1765 పరిమితమైనట్టు శాలివాహనశకమందరయుగ శోభకృదను వత్సరమార్గశిరంబు కృష్ణ చవితి నాటికినీ పద్యాల్పది దక్కువ మున్నూటికినీ మురయూచు జేస్తి సెవ్వరు వినిన చదివిన పరిపూర్ణమెరుకై లేనెరుక లే కుండానే చవితీ నాటికినీ పద్యాల్పది దక్కువ మున్నూటికినీ|| 2

భావార్థము:"శరశాస్త్ర స్వర హిమకర"- ఇవి శాలివాహన శకానికిచెప్పుతాడు ఈయన. శరములు=అంటే- మన్మథ భాణాలు-5 శాస్త్రములు=అంటే- షట్ శాస్త్రములు-6; స్వరములు=అంటే-7; హిమకరుడు=అంటే చంద్రుడు-1; ఈ విధముగా1765-సంవత్సరానికి సరిపడ- శాలివాహన శాకములు; శోభకృదనువత్సరమపుడు మార్గశిర కృష్ణ చవితి నాటికి పద్యాలు అయ్యిపోయినావి అన్నాడు.

ఇప్పుడు- మార్గశిర పంచమి అదే మాసములోనే దీనికి భావార్థము కూడ-చెప్పడము జరిగింది; కాబట్టి, ఈ రకముగా- ఆయన ఒక్క అడ్రస్సు; ఆయన ఒక్క కాలప్రమాణాన్ని అంతా ఇలా- తెలియ జేసినాడు.

దీంట్లో -ఎవరైనా వినిన, చదువిన **"పరిపూర్ణమెరుకై"**- అంటే, పరిపూర్ణము తెలియబడి- లేనియెరుక- లేకుండును; ఎట్లా- ఆ చవితి నాటికి ఏట్లైయ్యింది?- ఇప్పటికి కూడ- అట్లే అయ్యితుంది.

ఇక- పూర్తి చేస్తున్నాడు ఈయన:

291.కం॥ ఏ పురుషుడు గురువర్యుని శ్రీ పాదము బట్ట
లేదో సేలుగ నా తండీ పుస్తకమును జూచిన యే పట్టున
నిలువకేగు నిది నిజమయ్యా నరులార మీ మది దెలియర
య్యా ఈ పరమ గోప్యాము యెవరెరుగరోరయ్యా నా
పల్కు మదిలోన నా టీనవారికే ఇది నిజమయ్యా నరులార
మీ మది దెలియరయ్యా॥ 3

భావార్థము: "ఏ పురుషుడు గురువర్యుని - శ్రీ పాదము బట్టలేదో"- శ్రీ పాదమంటే సాక్షత్ పరబ్రహ్మస్వరూపమైన- గురుపాదము ఎవరు పట్టలేదో –గురువు అనుగ్రహము ఎవరు పొందలేదో; గురుసూచన ఎవరికి- కాలేదో; అటువంటివాడు- ఈ పుస్తకమును జూస్తే-"యే పట్టున నిలువకేగుతాడు"- "ఓ నరులార ఇటుగనరయ్యా ఈ పరమ గోప్యము యెవరెరుగరోయుయ్యా - నా పల్కు మదిలోన నాటీనవారికే ఇది నిజమని చెప్పి"-ఈ గ్రంథము యొక్క గొప్పతనము- గురువు ద్వారానే- తెలుసుకొండి;

గురువు వినః వేరే రకముగా- తెలుసుకొనే-వేరే ప్రయత్నము చేయొద్దండి-అది సరియైన మార్గముకాదు; సరియిన అర్థముకాదు; సరియైనటువంటి భావము కాదని చెప్పి –చెప్పుతూ; మరి ఆయన ఇప్పుడు గ్రంథ పూర్తి జేసి; గ్రంథ సమాప్తిగా- ఒక కందార్థము చెప్పుతున్నాడు: చూడండి ఎవరు గ్రంథాలు వ్రాసిన; ఏమి చేసిన; మీకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు వస్తావి;

అష్ట-ఐశ్వర్యాలు వస్తావి; ఇంద్ర- లోకము వస్తాది; స్వర్గలోకము వస్తాది; వైకుంఠము వస్తాది; మండోలనములు-అంటే- పల్లక్కి సేవలు వస్తావి; అశ్వగజాల మీద మీరు ఊరేగుతారు; అందువల్ల, ఈ గ్రంథము

చదువండి-అని- అందరూ వారల-వారల గ్రంథాలకు ఫలితాలు
చెప్పుతారు. ఈయన చెప్పుతున్నాడు-ఒక్క ఫలితాన్ని; గ్రంథ సమాప్తి:

292.కం॥ ఎరుక నెరుంగని బయలలో గురుడును శిష్యుండు వారి గొడవయు నే మీకెరిగించినవన్నియు మీ రెరిగినవన్నియును మీరు లేనునుళ్ళుక్కి వుళ్ళుక్కి తానెప్పుడూళ్ళుక్కి మరి యింక మాటాడ మాటనే లే దాయాను సరి పాయ సరిపోతే సరిపాయ మీరు లేనునుళ్ళుక్కి వుళ్ళుక్కి తా నెప్పుడూళ్ళుక్కి॥ 1

భావార్థము: సరి- నేను- మీరు- ఉళ్ళుక్కి; ఉళ్ళుక్కి తాను ఎప్పుడూ ఉళ్ళుక్కి. ఈ ఫలితాన్ని-అంటవే, నిజముగా ఫలితమంటే ఇదే. పండితారాధ్యుల దగ్గరికి- ఈ గ్రంథమును తీసుకొని పోతానే- ఈ వెనకల కంధార్థము జూసినాడు; ఫలశృతి ఏమి వ్రాసినాడో; చదివే వారు ఏదాన్నిపొందుతారో నని.

ఈయన- ఈ కంధార్థమును చూచి- ఈ గ్రంథమును విసరి బైటికి పారేసినంట. గ్రంథాన్ని బైటికి పారేస్తే- ఏమీ మామ అట్ల జేస్తివి అంటే- ఏడుందిరా ఫలశృతి ! **"ఎరుక నెరుంగని బయలలో - గురుడును శిష్యుండు వారి గొడవయు- నే మీకెరిగించినవన్నియు - మీ రెరిగినవన్నియును - మీరు లేనునుళ్ళుక్కి"**- అంటే -ఎవడురా చదువుతాడు? ఎవనికి కాబట్టి- పారేసినాను.

మామా! నేను వున్నది చెప్పినాను; నీవు స్వర్గము వస్తాది; వైకుంఠము వస్తాదని- నీవు చూచినావా! మీ తాత చూచినాడ. అపద్ధలు చెప్పి లోకాన్ని నమ్మిస్తా వుండారే గాని, నిజము చెప్పితే-అంత నిష్టూరమా! అట్లనే మల్లా తెచ్చినాడంట పారవేసిన గ్రంథమును.

అలా- మహానుభావులు- ఏ ఫలశ్రుతి అంటే- **"నిజముగా పరిపూర్ణడునికి ఇదే"**- ఎందుకు ంటే- ఈ బోధ పూర్తి తెలుసుకుంటే- **"బట్టబయలందు - యెరుక పుట్టలేదని- తెలుస్తది"- "పుట్టని- యెరుకకు -గిట్టలేదు"**- గిట్టాలేదు- మల్లా పుట్టుక లేదు, మల్లి పుట్టుతున్నది- మల్లా గిట్టతున్నది; మల్లా పుట్టుతున్నది- మల్లా గిట్టతున్నది; అని భ్రమలు గల్పించి- ఆ భ్రమలయొక్క వాక్యాలు- శిష్యుని హృదయములోనుండి - పెకలించే దానికి ఇంత బోధ చేస్తే- ఇప్పుడు చిట్ట చివరిలో-ఏమంటూ వున్నాడు?

అసలు జనన- మరణాలు వున్నావి అనే కథ అక్కడ పారివేయి; నేనే పుట్టలేదు- నేనే లేను అనేవానికి ఇక- జననము ఎక్కడనుండి వస్తాది?మరణము ఎక్కడనుంటి వస్తాది? ఎందుకయ్యా! ఈ అభూత కల్పనలు; ఈ అపద్ధాలు నమ్ముతారని చెప్పి- ఇక, ఈ భావము చివరవరకూ- ఎపుడు-గురుపాదము పట్టి- చదువుతాడో - వానికి ఇక జనన- మరణాలంటే- వాడు చెవులో కూడ- పనికి మాలిన మాటలు లే అంటాడు, అంత నిజ స్థితిని కలిగించుతున్నది.

ఎప్పుడు వింటే-అప్పుడే; ఎప్పుడు గంటే అప్పుడే నాని; ఎప్పుడు వింటే- అప్పుడే లేకోకుండా పోయేటివంటి యొక్క బోధ; ఇప్పుడు నేను పుట్టలేదు అని-తెలుసుకొన్నాక- మల్లా- నీవు చచ్చినాక; నీకు జన్మరహితమైతాది అంటే ఆ మాటలో- ఈ బోధకు ఏమైన సంబంధముందా!

ఎప్పుడు నేను లేదన్నవో-అప్పుడేనీవు చచ్చినావు; మల్లా- ఇక- మల్లా పుట్టేది ఏమి?-అంటే, అంత దృఢముగా ఆలోచన చేయాల; ఒక మాట అలాని; ఒక మాట ఇలానేది కాదు; ఆలోచన అంతవరకూ చేస్తే- ఈ గ్రంథము – ఈ రకముగా వుంటుంది;

అసలు యెరుక పుట్టిందనేది; పుట్టినట్లు; మల్లా పుట్టుక పోయినట్లు- ఇవన్నీ నీవు భ్రమించడమే తప్పు- నిజముగా అవి ఏమి? లేవు; ఇప్పుడు రోజూ- కలలో ఎన్నో జన్మలు పుట్టుతా వున్నావి; చచ్చుతా వున్నావి- దానికి ఎవుడైనా - అనుకుంటావుండా! ఆ రకముగా- కలవలే- ఈ నిజాన్ని కూడ నీవు-చూచినప్పుడు- మల్లా అవి పుట్టుతావి- చచ్చుతావని ఎలా అనుకుంటాడువాడు?

కాబట్టి ,ఎప్పుడూ కూడా- ఆ స్మరణే దగ్గరికి రాకోకుండ ఆ మాటే- ఆయున మొదలు చెప్పినాడు- నాయున! **"జనన-మరణములను-తొలగన్ త్రోయ జాలు"**- జనన- మరణాలు వుండావని భ్రాంతి-ఎవని హృదయములో బాగనాటుకొనివున్నదో- వాడు ఈ బోధ వింటే- వాని భావములోనుండి- తీసి ప్రక్కకు పారివేస్తాం.

ఈ బోధ.అటువంటిది- ఈ ఘనమైన బోధ. ఈ బోధ విన్నవారికి-అప్పుడే లేదు గాని; ఎప్పుడో వుండేది కాదు. ఇప్పుడు వుండి- మల్లా లేదనేది తప్పు; లేనిది ఎప్పుడూ లేదనాలి- అది సరెయ్యేనటువంటి పద్దతిగా వుంటాదని చెప్పి. ఇలా:

ఇతి "శ్రీమద్భాగవత కృష్ణ విరచిత ద్వైత్వాద్వైత రహిత పరమ తత్వే గ్రంథసమాప్తి నామ ద్వావింశోధ్యాయః"

సమాప్తి

"కంధార్థములు సంపూర్ణము"

జై సద్గురు ప్రభు మహరాజుకీ జై

1.ధీర సంతతనిర్వకార నిర్మల నిర్విచార నిత్యా
నిరాకార శరీరార సారా విహీన సంసార విదూర
అవికార నిర్విషయు । ప్రచార నిరాధారా మంగళమూ
మంగళం సద్గురు దేవా మంగళమూ మంగళం

2.పుట్టి-గిట్టకయున్న యెట్టి ద్వయ రహిత పైనట్టి ద్వాదశీ
వస్తు గుట్టు దయ బుట్టి అట్టే శిరమున చెయ్యి బెట్టి
జన్మము కడ ముట్ట యెరుకను విడా గొట్టిన ప్రభురాయా
మంగళమూ మంగళం సద్గురు దేవా మంగళమూ మంగళం

3.ఎన్నడేమియూను గాకున్న బయలెందురుక పున్నదన్న మాట
సొన్న పరిపూర్ణమున్నది స్వప్నమందెన్నో దోచిన రీతి
ఎన్నడీ జగము లేదన్న సద్గురు రాయా మంగళమూ మంగళం
సద్గురు దేవా మంగళమూ మంగళం

4.కాలా కాలము నొక్క లీలా నిలచియుండే చాలక కల
యెరుకకు అవలైయ్యే వేళ మూలామూ లేకా గుర్తెరిగే
శరీరామే కాలము లేదని కీలు దెల్పినా తండ్రీ మంగళమూ
మంగళం సద్గురు రాయా మంగళమూ మంగళం

5.సాటి లేని కృప తోటి బయలును జూపి పెటి యెరుకను
గోటా మిటి ధరమేటి కోటి లింగయాకోయీ సూటి
నెరిగించిన దీటులేనేల్సు సూరి కోటేశ్వర ప్రభు మంగ
ళమూ మంగళం సద్గురు దేవా మంగళమూ మంగళం

మంగళం గురు దేవాయా మహనీయు గుణాత్మనే
సర్వలోక శరణ్యాయా సాధు రూపాయా మంగళం

జై సద్గురు ప్రభు మహరాజుకీ జై

శ్రీ నిర్మాలానంద నాగయ్యార్య స్వగురు పరమగురు
పరమేష్ఠి గురు; సద్గురు; జగద్గురు; నిజగురు; అచల గురు;
పరిపూర్ణ గురు పరబ్రహ్మణే నమః

సర్వం సద్గురు- చరణావిందార్పణామస్తు
సర్వ విఘ్నాప శాంతిః శాంతిః శాంతిః

కృష్ణ ప్రభులవారే- తాను రచించినటువంటి తత్వాన్ని ఒక్కటి చెప్పుకుందాము:

ఏమని నుడువుదునూ నా భాగ్యమును నే నెంతాని పొగడుదునూ

1.ఏమని నుడువుదునూ నా భాగ్యమును నే నెంతాని పొగడుదునూ భామిని మణి - బుచ్చి వెంకమ్మ భర్త పరు శురామ సీతా రామదేశిక వరుడు నన్నిటు రారయెని దీక్షాత్రయమ నిడె ఏమని నుడువుదునూ నా భాగ్యమును నే నెంతాని పొగడుదునూ

2.సాధనలు బోధించి సంసారమున గల బాధలన్ని యడంచీ శ్రీధరుడు విధి శివుడు గురుడని సేవా జేయుచు పంచముద్రలు శోధ చేయుము పైన జ్ఞానపు శుద్ధినీ కెరుగింతునన్నై ఏమనీ నుడువుదునూ నా భాగ్యమును నే నెంతాని పొగడుదునూ

3.మిన్ను మొదలైనట్టు భూతములకుండే వన్నెలైదట బుట్టి వున్న కమలపు మధ్యమందున వెన్నవలే వెలిగేటి పాపను నిన్నుగా గనవోయియనిన కన్నులకు కనిపించ జేసను ఏమని నుడువుదునూ నా భాగ్యమును నే నెంతాని పొగడుదునూ

4.అంగమూవారణామని విక్షేప శక్యన లింగమగ్గు తెలియూ మనీ అంగలింగము సంగమున గల ఇంగితంబెరిగించి రెంటిని మ్రింగి పేడ్కను మదిని నీవు పొంగచుండువటంచు దెలిపెను ఏమని నుడువుదునూ నా భాగ్యమును నే నెంతాని పొగడుదునూ

5. చరణ తీర్థంబిచ్చి త్రివిధ ప్రసాదములు భరపడగా నాందించి మరచి పోయిన స్వస్వరూపము మరల నా మదికి దెరుగ చేసియూ స్థిరముగా పరిపూర్ణా బోధను శరణనిన కరుణించ మురయుచు ఏమని నుడువుదునూ నా భాగ్యమును నే సెంతాని పొగడుదునూ

6.నన్ను నిలపక పాయూ నే నుండగా నే అన్నీ మాయూ మాయూ వున్నది వున్నట్టుండే లేనిది యెన్నటికీ లేదాయు కనుగొన అన్నది విన్నది కన్నది వున్నదనరాదా ఆహా - ఆహా - ఏమని నుడువుదునూ నా భాగ్యమును నే సెంతాని పొగడుదునూ

7.కలను దృష్టాంతంముగా నీవుండ జూచి అచలమును మేలుకువుగా తెలుసుకుంటే చాలు మిదట కులము గోత్రము పేరు దెంపను కలవరింతలు సమయు దీనికి ఫలమిదింతకు ఎక్కుపేదని ఏమని నుడువుదునూ నా బాగ్యమును నే సెంతాని పొగడుదునూ

8. నే గలను నీ తృష తీర్చుటకు వినుమూ బాగవతుల కృష్ణవేగ కనిపించ మనవిని విని నివేడినా వినిపిమ్పునన్నియూ ఓ గుణాడ్యుల్లులార! ఓ పురుషోత్తమోత్తములారా ఇకనే ఏమనీ నుడువుదూను నాబాగ్యమును నే సెంతాని పొగడుదునూ

9.భామిని మణి బుచ్చి వెంకమ్మ భర్త పరుశురామ సీతారామదేశిక వరుడు నన్నిటు రారయెని దీక్షాత్రయము నిడె ఏమని నుడువుదునూ నా బాగ్యమును నే సెంతాని పొగడుదునూ

తత్వము

వినవే దెల్పెద రుక్మిణీ సద్గురు బోధ కనవే సద్గుణ మానినీ
వినవె దెల్పెద వివరముగా నీ మనముననుంగల కోర్కె దీరగ
ఘనుడగూ సాంధీప గురునిచే గనిన పూర్ణ భావమి
పుడూ వినవే

ఏంచ ఈ యాత్మయందూ ఉదయించెను పంచ భూతములు
ముందూ అంచితము పోషధులు అన్నము మంచిగా నరులాది
సకల సంచితాది కర్మ జగములు చక్కగా
నుత్పత్తియాయేను వినవే

జ్ఞాన మనో బుద్ధియూ చిత్తాంకారమను అంతరేంద్రియములూ
వ్యాన ప్రాణముదానాపాన సమానమును ప్రాణేం
ద్రియంబులు ఘ్రాణ శ్రోత్రము త్వక్కు చక్షువు జిహ్వాయును
జ్ఞానేంద్రియంబులు వినవే

రసగంధ రూప స్పర్శా శబ్దంబాను విషయేంద్రియా పంచకం
రచనగా వాక్పాణి పాదము గాంచగా కర్మేంద్రియంబులు
ముసురుకొని ఈ ఐదులైదై మురికి దేహంబాయె కనుమేదే
వినవే

సరసిజ నేత్రి వినుమూ సౌఖ్యంబిదియే చక్కగా మదినుంచు
మూ విరివిగా తారకము దెల్పెద నరయు త్యాగులు
యోగివర్యులు మురయుచను నా మునులు ఋషులు ముక్తి
చెందిరి మూల మెరిగియూ వినవే

ఆధార స్వాధిష్ఠామూ మణిపూరక అనాహత విశుద్ధమూ
అందముగా ఆగ్నేయ చక్రము నందు ఆనందంబు బొందిన
సదానందబందు సహస్రారమందున చేరువారికి వినవే

పరహంస సంచారమూ పావని వినుము పూర్వ దళమున
పుణ్యమూ అరయుగా ఆగ్నేయ ధళమున అంది నిద్రాలాస్య
మొందు విరివిగా దక్షణము క్రూరము నైరుతిని పాపంభు
జెందునువినవే

పశ్చిమము క్రీడాసక్తి వాయువ్య గమనం పరగా ఉత్తర
రతియుక్తి నిశ్చయము ఈశాన్యమందున నిలచి దానము
జేయుచుండును స్వచ్ఛముగ మధ్యే విరాగము దీక్ష జెందును
దివ్యముగను వినవే

అణువుగా కేసరిలో జాగ్రత జెందు కర్ణికలో స్వప్నమొందూ
వినయముగా లింగంబునందున చనువుగా సుషుప్తి జెందును
పోని పద్మత్యాగమందున మానకా తోర్యంబు జెందును వినవే

ఇదియే అమనస్కంబుగూ యోగనిద్ర ఇదియే సమాధియుగూ
ఇదియే శివజీవైక్య మందురు ఇదియే నిర్నిద్రయనుచు
దెలియుము విధితముగా మాహావాక్యములనా
వివరమంతయు పేగదెల్పద వినవే

అయమాత్మ బ్రహ్మంబగు తత్త్వమసి అహంబ్రహ్మాస్మియునూ
నయముగా ప్రజ్ఞాన బ్రహ్మంబాయె మహావాక్యంబులన్నియు
రయమునా బ్రహ్మంబు నేనని రమ్యముగా బోధించు చుం
డును వినవే

తరుణీ సాదనంబులూ నన్నియు జేయు తరియించది జన్మ
మూ అరయగా పరిపూర్ణ బోధను యెరుగకను హరిహరలు
కైన యెరుక దొలగదు యెన్నటికి యూ మరుగు దెలిసితే
మమత జెందరు వినవే

ఈ వృత్త బట్ట బయులూ ఏమియులేదు ఇదే పరిపూర్ణా
బ్రహ్మమూ యన్నాగా ఈ బ్రహ్మమంతట ఏమిగాకను నిండి
యున్నది యెరుక యన్నది లేనేలేకను ఏకమై తానంత
టున్నది వినవే

మూలము లేని గుర్తెరిగే శరీరాము మొదటికి లేదాను
చూ చాలగా మది నమ్మియుండిన ఏల ఈ శాస్త్రంబులన్ని


యు కీలు గురునిచే మరుగు దెలిసిన కాలిపోవును
కర్మబంధము వినవె

ధరణిశికింద్రపురా మందిప్పాల వర హనుమద్దేశికేంద్రా గురుని
పాదము గొలచి వేగమే పూర్ణ బోధను జెంది యెరుకను తిరిగి
చూడకు మనుచు దెలిపెను స్థిరముగనుపొన్నాల రాజయ్యా
వినవె

ఓం సహనాభవతు సహనౌ భునక్తు సహ
విర్యం కరవావహై తేజస్వినావధీతమస్తు
మా విధ్విశావహై


ఓం శాంతిః ఓం శాంతిః ఓం శాంతిః

జై సద్గురు ప్రభు మహరాజుకీ జై
జై శ్రీ దక్షిణామూర్తి ప్రభు మహరాజుకీ జై
జై శ్రీ శివరామ దీక్షిత సద్గురు ప్రభు మహరాజుకీ జై
జై శ్రీ నిర్మాలనంద నాగ్యయ్యార్య సద్గురు ప్రభు మహారాజుకీ జై
జై శ్రీశ్రీశ్రీ పరమగురు
శ్రీవివేకానంద బంఢారు సుబ్బర్యార్య ప్రభు మహారాజుకీ జై























































శ్రీ వివేకానంద భండారు సుబ్బయార్యులు



అ|| జ|| శ్రీ పూర్ణానంద వీరభద్రార్యులు

శ్రీ వీరభద్రయ్యగారి మాతా పితృలు



శ్రీ వెంకటప్ప, శ్రీమతి వెంకటమ్మ



శ్రీ ఎస్.వి. వీరభద్రయ్యగారు



శ్రీ పవన్ కుమార్ శ్రీమతి చైత్ర



శ్రీ బోధానంద రామమోహనాచార్యులు శ్రీమతి లక్ష్మీబాయి



శ్రీ సత్యానంద మహం కరిబసవారాధ్యులు శ్రీమతి మణాలమ్మ



శ్రీ నిర్మలానంద పటేల్ శాస్త్రోద్ధార్యుల కుటుంబ సభ్యులు




శ్రీమతి సంధ్యా & శ్రీ అశోక్



శ్రీ లోకనాథ రెడ్డి మరియు & శ్రీమతి మంగళమ్మ, నారాయణకెరె



శ్రీ ఆనందగిరి రెడ్డి & శ్రీమతి నీలమ్మ, సిరిగుప్ప, బళ్ళారి



శ్రీ పరిపూర్ణ బోధానంద పిరివేలు శ్రీ రామచంద్రార్యులు



శ్రీ విర్మలానంద నాగరాజార్యులు



శ్రీ బోదానంద గంగిరెడ్డార్యులు



శ్రీమతి గాజుల నాగమల్లమాంబగారు



శ్రీ విజగురు గోప్యానంద శ్రీవివాహార్యులు
శ్రీమతి రత్నమ్మ, వైట్ ఫీల్డ్



శ్రీ సత్యానంద క్రిష్ణారెడ్డిస్వాములు
శ్రీమతి అంకమ్మ



శ్రీ జ్ఞానానంద సంతోజియార్యులు
శ్రీమతి అంబూబాయి



యోరుకాతీత యోరుకలయ్యార్యులు



శ్రీ సమరసానంద చిన్నప్పార్యులు
శ్రీమతి ఇంద్రాణి



శ్రీ కృష్ణారెడ్డి
శ్రీమతి సుగుణాంబ రత్నమాంబ



శ్రీ యల్లప్ప
శ్రీమతి పాపమ్మ



శ్రీ నారాయణప్ప శ్రీమతి కనకమ్మ



శ్రీ నిర్మలానంద రామాచార్యులు



శ్రీమతి వెంకటమ్మ, నడవత్తి



శ్రీ వెంకటేశ్, శ్రీమతి అంజన



శ్రీ నాగరాజ శ్రీమతి నాగరత్న



శ్రీ భాస్కరాచార్, శ్రీమతి లలితమ్మ



డా|| కె. వర్మ, డా. శ్రీమతి సులక్షణాంబ డా. జయలక్ష్మమ్మ



శ్రీ బాలు నాయుడు శ్రీమతి మధుమ్మాలాంబ వనజాక్షమ్మ



శ్రీ పూర్ణానంద బ్రహ్మానంద రెడ్డి స్వాములు



శ్రీ శ్రీనివాసయ్య



శ్రీ విశ్వలానంద బంధారు రాజేంద్ర ప్రసాద్
శ్రీమతి శ్యామలాదేవి



శ్రీ అచలానంద మఠం రవిచంద్రాచార్యులు
శ్రీమతి గాయత్రి



శ్రీ బోధానందాచార్యులు శ్రీమతి విర్మలాంబ కలావతమ్మ



శ్రీ అమలానంద మంజునాథాచార్యులు శ్రీమతి వాణిశ్రీ

శ్రీ సదానంద మంత సాయినాచల స్వాములవారి ప్రియశిష్యులు



శ్రీ శాంత సమేత మిట్టా వీరేశంగారు బీమండి, బాంబె



శ్రీ దేవేంద్ర నాయుడు శ్రీమతి హిమాకుమారి



శ్రీ చంద్రశేఖర రెడ్డి, శ్రీ పూర్ణానంద చౌడప్పర్యాలు



శ్రీ సత్యానంద రామారెడ్డార్యులు



శ్రీ కృపానంద నరసింహార్యులు



శ్రీ సత్యానంద పంచాచారి వీరి ధర్మపత్ని



శ్రీ అచలానంద శ్రీనివాసార్యులు, శ్రీమతి సుమిత్ర పూర్ణానంద



శ్రీ ఆనంద్ శ్రీమతి లత



శ్రీ సదానంద కృష్ణయార్యులు శ్రీమతి రమామణి



శ్రీ జయప్రకాశ్ శ్రీమతి విజయప్రకాశ్



శ్రీ వెంకటేశ్, శ్రీమతి రూప



శ్రీ శివరామయ్య శ్రీమతి చంద్రమ్మ



అచల పరిపూర్ణ ప్రబోధక బిరుదాంకితులు



శ్రీ గురుసేవానంద పంజాబాచార్యులు



శ్రీ విష్ణులానంద బండి చక్రపాణిస్వాములు

శ్రీ వీరభద్రయ్యగారికి కర్నాటక అభినవ దీక్షిత బిరుదు ప్రధాన సమారంభ సందర్భము





